# ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధి వ్యూహాలు: తెలుగు

## Language Development Strategies in the era of Globalization: Telugu

National Seminar Proceedings

Editor

Dr. PAMMI PAVAN KUMAR

**Department of Telugu**
**School of Humanities**
**University of Hyderabad**
**HYDERABAD – 500046, TS.**

**February, 2017.**

***Language Development Strategies in the era of Globalization: Telugu***
**(National Seminar Proceedings)**

**Edited by:**
**Dr. Pammi Pavan Kumar**

**Genre: Telugu Language/Linguistics.**

**© Editor**
*Reproduction of this proceedings in any manner or measure without obtaining written permission from the editor for commercial purposes will be deemed to be an offence under law. Critics, reviewers and researchers are free to quote herefrom by acknowledging the editor.*

**Editor's Address:**
Dr. Pammi Pavan Kumar,
Assistant Professor,
Department of Telugu,
University of Hyderabad,
HYDERABAD – 500046,
Telangana State, India.
e-mail: ppksh@uohyd.ernet.in
alt. e-mail: pavankpammi@gmail.com

**Month and Year of Publication: February, 2017 (online)**

**Online version of the Proceedings can be accessed at:** www.languageinindia.com

## ISSN 1930-2940

**Published from the USA.**

**Language in India** www.languageinindia.com is an international online monthly research journal, and is indexed in four major international databases; EBSCOHost, ProQuest (Linguistics and Language behaviour Abstracts), MLA International Bibliography and Gale Research. The journal is also part of the Directory of Open Access Journals, Sweden. The journal is included in the Cabell's Directory, USA.

Board of editors of Language in India consists of distinguished linguists with many years of contributions to Indian Linguistics. Articles/Research Writings published in Language in India are peer reviewed by one or more members of the board of editors or an outside scholar who is a specialist in the related field.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| (i) | సంపాదకీయం | 6 |
| (ii) | గౌ. జస్టిస్. శ్రీ ఎన్. వి. రమణగారి సందేశం | 9 |
| (iii) | గౌ. వైస్ ఛాన్సలర్ గారి సందేశం | 10 |
| (iv) | అధ్యక్షుల ప్రసంగ పాఠం | 11 |
| (v) | ముఖ్య అతిథి ప్రసంగపాఠం | 15 |
| (vi) | కీలకోపన్యాసపాఠం | 19 |
| (vii) | సమాపనోత్సవ ప్రసంగపాఠం | 28 |

## పత్రాలు

1. భాష – ఆర్థిక వ్యవస్థ – సామాజిక సంబంధాలు
– ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు 35

2. ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధి వ్యూహాలు: పద సంపద
– ఆచార్య జి. అరుణకుమారి 61

3. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు భాషాభివృద్ధి సాధ్యమయ్యేనా?
– ఆచార్య ఎ. ఉషాదేవి 63

4. తెలుగు భాషా పరిరక్షణ సమాలోచనలు
– ఆచార్య బి. వేంకటేశ్వర్లు 69

5. ప్రత్యామ్నాయ పదకల్పనం: సాధక బాధకాలు
– ఆచార్య వి. నిత్యానందరావు 77

6. ప్రాంతీయభాషల వాడకం: విధానాల రూపకల్పన
– ఆచార్య ఐ. రామబ్రహ్మం 85

7. ప్రపంచీకరణ నేపథ్యంలో బోధన, పరిశోధనల్లో విమర్శ పదజాలం
– డా. దార్ల వేంకటేశ్వరరావు 89

8. తెలుగు భాషాభివృద్ధి వ్యూహంగా అనువాదం
– డా. బి. భుజంగరెడ్డి 95

9. తెలుగు పత్రికల భాష–అభివృద్ధి వ్యూహాలు
– డా. జి. బాలశ్రీనివాస మూర్తి 101

10. తెలుగు పదమాలిక (WordNet): ఒక అంతర్జాల పర్యాయ పదకోశం
– డా. ఎం. చెన్నకేశవమూర్తి 106

11. ఢిల్లీలో తెలుగు భాషాభివృద్ధి వ్యూహం: సంఘర్షణ, సహజీవనం
– డా. జి. వేంకటరామయ్య 115
12. డిగ్రీ స్థాయిలో బోధన భాషగా తెలుగు: అభివృద్ధి వ్యూహాలు
– డా. అరుణ, గంధం. 126
13. ప్రసారమాధ్యమాలు – భాషాభివృద్ధి వ్యూహాలు
– డా. కోలా అరుణజ్యోతి 129
14. ప్రసార మాధ్యమాలలో తెలుగు భాష – ఆధునికీకరణ
– డా. లింగాల మంగమ్మ, డా. నూనావత్ రాంబాబు 135
15. ప్రసార మాధ్యమాలు – తెలుగు భాషాభివృద్ధి
– డా. బదుగుల వనిత 144
16. జీవశాస్త్రభాషాను వాదాలు –పాఠ్యాంశ బోధనా సమస్యలు
– డా. కె. గౌరీశ్వరరావు 150
17. భాషాభివృద్ధి వ్యూహంగా పద్య గణితం
– డా. కప్పగంతు రామకృష్ణ 157
18. న్యాయస్థానాల్లో తెలుగు అమలు అవరోధాలు – సూచనలు
– డా. ఎ. రవీంద్రబాబు 164
19. ప్రపంచీకరణ నేపథ్యంలో తెలంగాణ భాష– అభివృద్ధి– కొన్ని వ్యూహాలు
– శ్రీ డి. ప్రకాశ్ 170
20. ప్రపంచీకరణ యుగం: ప్రభుత్వ పాలనారంగంలో తెలుగు భాష అమలు, అభివృద్ధి వ్యూహాలు – శ్రీ ఎస్. చంద్రయ్య 179
21. తెలుగు బోధనలో మాండలికాల వాడుక : అభివృద్ధి వ్యూహాలు
– శ్రీ మల్లేశ్, మంత్రి. 189
22. అర్థశాస్త్ర బోధన, తెలుగు అభివృద్ధి వ్యూహాలు
– శ్రీ మల్లిపూడి రవిచంద్ర 196
23. అంతర్జాలంలో సమగ్ర తెలుగు భాషా నిఘంటువు, ఆవశ్యకత
– శ్రీ టి. సతీశ్ 202
24. అభివృద్ధివ్యూహంగా భాష – డా. పమ్మి పవన్ కుమార్ 208

**English:**

25. Strategies for Development of Machine Translation Systems
- Sri. Ch. Ram Anirudh, and Prof. K. Narayana Murthy – 215

26. Development of ILCI-Telugu Corpus
- Dr. S. Arulmozi 223

27. A note on developing Telugu as a technical language
- Ms. K. Anuradha, and Dr. Ch. Rajyarama 230

28. Translating from global to glocal: vernacular turn on the internet
- Mr. Arnav Keyur Anjaria and others. 234

*****

# సంపాదకీయం

తెలుగు భాషాసాహిత్యాల సృజన, అధ్యయనం వేల సంవత్సరాలుగా జరుగుతోంది. విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న భాషాసాహిత్య పరిశోధనలకు 87 సంవత్సరాల చరిత్ర ఉంది. బోధన, అభ్యసన పరిశోధనలు నిరంతరం జరుగుతున్నా, ఎక్కడో ఒక చోట ఆగి, సాధించిన ప్రగతిని సమీక్షించుకోవడం అవసరం. ఈ సమీక్ష, గడిచిన కాలం మనకు ఇచ్చిన భాషాసాహిత్య సంపదలను దృష్టిలో ఉంచుకొని చేసేదే అయినప్పటికీ, వర్తమాన అవసరాలను గుర్తించడానికి, భవిష్యత్తును అంచనా వేయడానికి ఇది ఎంతగానో సహకరిస్తుంది. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో జరిగే సదస్సులు, కార్యశాలలు ఇదే లక్ష్యంతో నిర్వహించబడుతుంటాయి.

మా శాఖ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటిదాకా ముప్పైకిపైగా జాతీయ సదస్సులను నిర్వహించింది. ఓ సందర్భంలో, విద్యావిషయిక చర్చలో– ఈ విద్యాసంవత్సరం *ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధి వ్యూహాలు: తెలుగు* అన్న అంశంపై జాతీయ సదస్సును నిర్వహిస్తే బాగుంటుందని అన్నాను. 'అలాగే కానిద్దా'మన్నారు మా శాఖాధ్యక్షులు. పని ప్రారంభించాం. 25 ఆగస్టు, 2016న ప్రారంభమై, అక్టోబరు 20, 21 తేదీలలో సదస్సు నిర్వహించడంతో ఆ మహాక్రతువు ముగిసింది. సదస్సులో చర్చించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని, తమ పత్రాలలో మార్పులు, చేర్పులు చేసుకోడానికి అవకాశం ఇవ్వమని కొందరు పత్ర సమర్పకులు కోరిన మీదట, మొదటగా వారికి మూడువారాల సమయాన్ని ఇచ్చాం. అదికాస్తా మూడునెలలు కొనసాగి, మార్చి, 2017కు ఈ రూపాన్ని సంతరించుకొంది. వెరసి, 2016, 17విద్యా సంవత్సరంలో జాతీయసదస్సు నిర్వహణ, సంకలన కూర్పులకు ఆరునెలలు పట్టింది. ఈ కాలమంతా సహకరించిన సహ ఆచార్యులకు, పరిశోధక, విద్యార్థిమిత్రులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

తెలుగుభాష అభివృద్ధికి దోహదపడే అంశాలను, పథకాలను ఆచరణాత్మకమైన కోణంలో ఆవిష్కరించే వేదికగా ఈ సదస్సు నిర్వహించబడింది. 1. మానవీయ శాస్త్రాల బోధనలో భాష వాడుక, అభివృద్ధి వ్యూహాలు. 2. సామాజిక శాస్త్రాల బోధనలో భాష వాడుక, అభివృద్ధి వ్యూహాలు. 3. శాస్త్రాల బోధనలో భాష వాడుక, అభివృద్ధి వ్యూహాలు. 4. బోధన, పరిశోధనల్లో తెలుగు భాషాభివృద్ధి వ్యూహాలు. 5. ప్రసార మాధ్యమాలలో తెలుగు భాషాభివృద్ధి 6. కొత్త/సామాజిక మాధ్యమాలలో తెలుగు భాషాభివృద్ధి 7. పాలనలో తెలుగు భాషాభివృద్ధి 8. న్యాయ, తదితర రంగాలలో తెలుగు భాషాభివృద్ధి వ్యూహాలు. 9. మన తరాల వారికోసం తెలుగు భాషాభివృద్ధి వ్యూహాలు, తెలుగు భాషాభివృద్ధి వ్యూహాలకు సంబంధించిన ఇతర అంశాలు... అన్న ప్రధాన ఉపవిభాగాలను సూచిస్తూ ఆచార్యులను, పండితులను సదస్సులో పత్ర సమర్పణ చేయవలసిందిగా ఆహ్వానించాం.

మా ఆహ్వానాన్ని మన్నించి ఎందరో పండితులు స్పందించారు. నిజానికి, మేం ఊహించిన దాని కన్నా ఎక్కువ స్పందన లభించింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పండితులతో పాటు, విదేశాలలో ఉంటూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తోన్న పండితులు కూడా ఈ సదస్సులో పత్రసమర్పణ చేసారు. మా శాఖలోని ఆచార్యులు, పరిశోధక విద్యార్థి మిత్రులు ఎంతో ఉత్సాహంగా ఈ సదస్సులో పత్రాలు సమర్పించారు.

భాష, భాషాభివృద్ధి అన్న అంశాలను సంప్రదాయ పద్ధతిలో కాకుండా ప్రపంచీకరణ ప్రభావాలకు గురవుతోన్న సమాజాల అవసరాల దృష్ట్యా సమీక్షిస్తూ సమర్పించిన పత్రాలు ఈ సంకలనంలో ఉన్నాయి. భాషకు ఉన్న ఆర్థిక, సామాజిక కోణాలను హేతుబద్ధంగా చర్చించి ఆ అంశాలను గణాంకాలతో సహా వివరించిన సుదీర్ఘమైన పత్రం ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావుగారిది. భాషకు సంబంధించి విధానాల రూపకల్పన, పాలన, న్యాయస్థానాలు, మాధ్యమ వ్యవస్థల్లో భాష వాడకం, మాండలికాల వాడకం... మొ॥. ఏ విధంగా భాషాభివృద్ధికి తోడ్పడతాయో చర్చించిన పత్రాలు దీనిలో ఉన్నాయి. వీటితోపాటు, అనువాదం, యంత్రానువాదాల తోడ్పాటు, జీవ, అర్థ, గణిత శాస్త్రాల బోధనలో తెలుగు భాషను ఎంత సార్థకంగా వినియోగించుకోవచ్చో వివరించిన పత్రాలు ఈ సంకలనంలో ఉన్నాయి.

'ఎంచుకొన్న అంశానికి దూరంగా జరగడం', 'పునరుక్తి' అన్న రెండు అంశాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని పత్రాలను కుదించవలసి వచ్చింది. పత్రసమర్పకులు, పాఠకులు ఈ విషయాన్ని సహృదయతతో అర్థంచేసుకోగలరని భావిస్తాను. సదస్సులో పాల్గొని పత్ర సమర్పణ చేసిన వారంతా పరిశోధకులు, విద్వత్సంపన్నులు. అందువల్ల, సూక్ష్మాంశాల విశ్లేషణ జోలికి పోకుండా, రాసి సమర్పించిన పత్రాల దృక్కోణాన్ని మాత్రం తలస్పర్శగా మీకు పరిచయం చేశాను. – అసలు విషయాన్ని నేరుగా వీరి పత్రాల నుంచి గ్రహించమని పాఠకుల్ని కోరుతున్నాను.

ఈ సదస్సు లక్ష్యాన్ని విని, ఎంతో సంతోషించి, విలువైన సూచనలుచేస్తూ, ప్రోత్సాహపూర్వకమైన సందేశాన్ని చక్కని తెలుగులో రాసి పంపి, తెలుగుపట్ల తమ మమకారాన్ని చాటుకొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు గౌ. జస్టిస్. ఎన్. వి. రమణ గారికి మా శాఖ తరపున, విశ్వవిద్యాలయం తరపున హృదయపూర్వకంగా కృతజ్ఞతలను, నమస్సులను ఆవిష్కరిస్తున్నాం.

ఈ సదస్సు నిర్వహణకు అనుమతించి, కావలసిన ఆర్థిక వనరులను మంజూరుచేసి, సందేశాన్ని, శుభాకాంక్షలనుకూడా అందించిన మా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య. పొదిలె అప్పారావుగారికి మా శాఖ తరపున నిండుమనస్సుతో కృతజ్ఞతలు, నమస్సులు తెలియజేస్తున్నాం.

ఈ సదస్సు ప్రారంభ, ముగింపు సమావేశాలలో పాల్గొని తమ కీలక ప్రసంగాల ద్వారా విద్యార్థులను, పరిశోధకులను ఉత్తేజ పరిచిన డా. ఎ. బి. కె. ప్రసాద్ గారికి, ఆచార్య పరిమి రామనరసింహం గారికి మా శాఖ తరపున గుండెనిండుగా కృతజ్ఞతలు అందిస్తున్నాం. వీరి ప్రసంగ పాఠాలను సంకలనానికి ముందు చేర్చాం. వీటితో పాటు, ఈ సమావేశాలకు అధ్యక్షత వహించిన, ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఆచార్యుల అభిప్రాయాలను కూడా ప్రసంగ పాఠాలుగా కూర్చి ఈ సంకలనంలో చేర్చాం. మా విశ్వవిద్యాలయం యు.పి.ఇ-2 పథకంలో భాగంగా ఈ సదస్సును నిర్వహించుకొనే ఆర్థిక వెసులుబాటు కల్పించిన ఆచార్య ఆనంద్ కుమార్ కొండపి గారికి, కార్యాలయ పాలనాధికారి శ్రీ విజయ్ గారికి, మా శాఖ తరపున కృతజ్ఞత తెలియజేస్తున్నాం.

సదస్సు నిర్వహణ భారాన్ని నాకు ఇచ్చి, కార్య భారాన్ని తాను మోస్తూ మమ్మల్ని ముందుకు నడిపించిన మా శాఖాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణగారికి గౌరవపూర్వక కృతజ్ఞతలు, నమస్సులు. సదస్సు నిర్వహణలో పాలుపంచుకొని, పత్ర సమర్పణ చేసిన మా శాఖలోని ఆచార్య బృందానికి, పరిశోధక మిత్రులకు, విద్యార్థి మిత్రులకు నమస్సులు, ప్రియ శుభాకాంక్షలు.

సదస్సు నిర్వహణలో మాతోపాటు శ్రమించిన తెలుగు శాఖ కార్యాలయ సిబ్బంది శ్రీ కె. భవాని శంకర్, శ్రీ రాంబాబు, శ్రీ గణేష్, శ్రీ బలరామ్ గార్లకు, మానవీయ శాస్త్రాల విభాగం కార్యాలయ సిబ్బంది శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ నాగరాజన్, శ్రీ ఆనంద్, శ్రీ రెడ్డి గార్లకు, హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

విద్యాత్మక ప్రసంగాలలో ఒక అంశాన్ని గురించి చర్చిస్తూ, దూరాన్వయం కలిగిన ఇతర విషయాలను కూడా ప్రస్తావిస్తుంటాం. ప్రసంగాలను రాతలోకి కుదించేటప్పుడు ఆ ఇతర విషయాలను తగినంత మేరకు తగ్గించుకోడంవల్ల, ప్రసంగ కర్త చెప్పదలుచుకున్న అసలు విషయం పాఠకులకు నేరుగా అందుతుంది. ఈ సంకలనంలో చేర్చిన ప్రముఖుల ప్రసంగ పాఠాలను రాతలోకి కుదించడంలో ఈ పద్ధతిని పాటించాం. ప్రసంగ పాఠాలకు మొదట, చివర ఉంచిన ఒంటి ఉల్లేఖనాలను దృష్టిలో ఉంచుకొని వీటి నుంచి విషయాన్ని గ్రహించమని పాఠకులను కోరుతున్నాం. ఈ ప్రసంగ పాఠాల ప్రాథమిక ప్రతులు తయారు చేసిన పరిశోధక విద్యార్థి మిత్రులు శ్రీ యస్. చంద్రయ్య, శ్రీ మంత్రి మల్లేష్‌లకు ఈ సందర్భంలో శుభాకాంక్షలు.

ఈ సంకలనాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులందరికి అందుబాటులోకి తేవాలని సంకల్పించాం. అభిరుచి కలవారు ఈ సంకలనాన్ని www.languageinindia.com అనే వెబ్ చిరునామా నుంచి పొందవచ్చు.

21-02-2017 — **డా. పమ్మి పవన్ కుమార్**

హైదరాబాదు — సంపాదకుడు

JUSTICE N. V. RAMANA
JUDGE

SUPREME COURT OF INDIA
TILAK MARG
NEW DELHI - 110 201
Phone : 011-23794772

# సందేశం

భాష మనుషుల మధ్య ఉద్వేగ వారధి. వ్యక్తులూ వ్యవస్థల మధ్య సాన్నిహిత్యం పెరగడానికీ, సమాచార మార్పిడికీ అవసరమైన భాష నాగరిక సమాజపు ప్రధాన లక్షణం. భాషాబంధాల పైనే నవీన సమాజం ఆవిష్కారమైంది. భాష ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడటమే ఇందుకు తార్కాణం. ప్రపంచీకరణ నేపథ్యంలో మాతృభాషను మనం విస్మరించినా, దైనందిక జీవితంలో మాత్రం వాడుకభాష పాత్ర కొనసాగుతూనే ఉంది. మారుతున్న ప్రజల జీవనశైలితో బాటు భాష తన స్వరూపాన్ని మార్చుకుందేగానీ, ఉనికిని కోల్పోలేదు. పైగా సులువైన పలుకుబడిని సంతరించుకుని ప్రజల భాషగా తన విలువను పెంచుకుంది. అయితే వచ్చిన చిక్కల్లా అధికారిక కార్యకలాపాల్లో, ముఖ్యంగా న్యాయస్థాన వ్యవహారాల్లో మాతృభాషను ఉపయోగించకపోవడమే! చట్టాలూ, చిక్కుముడులతో ముక్కిమూలుగుతున్న కోర్టు వ్యవహారశైలి పరాయిభాషలో కొనసాగడం సామాన్య కక్షిదారుడికి మింగుడుపడని అంశం. ఇదే కోర్టులకూ, కక్షిదారుడికీ దూరం పెంచుతోంది.

న్యాయశాస్త్రం విశ్వవ్యాప్త విజ్ఞానం. అయితే ఈ విజ్ఞానం ప్రజల భాషలో లభ్యమయితే మంచిదికదా! తెలుగుభాషలో ప్రామాణిక న్యాయగ్రంథాలూ, చట్టాలూ; వాడుకభాషలో సమానార్థాలను సూచించే న్యాయపదకోశాలూ, నిఘంటువులూ వెలువరించాల్సిన అవసరం ఉంది. మాతృభాషను అమలు చేయాల్సిన వ్యవస్థలోని భాగస్వాములు నిబద్ధతతో కృషిచేయాలి. ప్రజలు మాట్లాడుకునే పదాలను ప్రామాణికం చేసి తెలుగుభాషను వృద్ధిచేయాలి.

ఈ నేపథ్యంలో హైదరాబాదు విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న 'ప్రపంచీకరణయుగంలో భాషాభివృద్ధి, తెలుగు' జాతీయసదస్సు ఒక సందర్భోచిత ప్రయత్నం. అందునా సదస్సులో చర్చకు సూచించిన తొమ్మిది అంశాలూ సరైనకోణంలో చర్చిస్తే తెలుగుభాష అభివృద్ధికి తగిన పరిశోధనలకు దారితీస్తాయి.

తల్లిఒడిలో ఉగ్గుపాలతో మనం నేర్చుకున్న మాతృభాషను ఒక వారసత్వ సంపదగా కొనసాగిద్దాం. తెలుగు తేజస్సు తెలుగు మాట్లాడే మన రెండురాష్ట్రాలకేకాక, ప్రపంచమంతా విస్తరించాలనీ, తెలుగు తియ్యదనాన్ని విశ్వవ్యాప్తంచేసి 'తెలుగు' ప్రపంచ భాషగా కీర్తించబడాలనీ ఈదిశగా జరిగే ఈ జాతీయ సదస్సు విజయవంతం కావాలనీ మనసారా ఆకాంక్షిస్తున్నాను.

భవదీయ,

జస్టిస్ నూతలపాటి వెంకటరమణ

3, Janpath, New Delhi-110 011

आचार्य अप्पा राव पोदिले
FASc, FNASc, FNAAS
कुलपति
Prof. Appa Rao Podile
FASc, FNASc, FNAAS
Vice-Chancellor

हैदराबाद विश्वविद्यालय
University of Hyderabad

सందేశం

తెలుగు భాష, సాహిత్యాభిమానులందరికీ నమస్కారం.

ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధి వ్యూహాలు: తెలుగు అన్న అంశంమీద మా తెలుగుశాఖ జాతీయసదస్సును నిర్వహించిందని తెలుసుకొని సంతోషించాను. సదస్సులో సమర్పించిన పత్రాలన్నిటిని ఈ రూపంలో మీ అందరి అందుబాటులోకి తెస్తున్నందుకు తెలుగుశాఖను, నిర్వాహకులను ముందుగా అభినందిస్తున్నాను.

ప్రపంచీకరణ ప్రభావానికి గురికాని రంగం అంటూ నేడు లేదు. అందులోనూ సమాచార సాంకేతిక పరిజ్ఞానం అన్ని రంగాలలోనూ వేగాన్ని పెంచి, గమనాన్ని మారుస్తున్నది. ఒకప్పుడు స్థానిక భాషలుగా చెప్పుకొన్నవి నేడు, ప్రపంచవ్యాప్తంగా వాడుకలోకి వస్తున్నాయి. మరికొన్ని అనేక కారణాలవల్ల కనుమరుగైపోతున్నాయి. ఇటువంటి సందర్భంలో మన భాషల అభివృద్ధి వ్యూహాలను గురించి చర్చించడం సముచితమైన, సందర్భోచితమైన విషయం. ఈ సంకలనం విద్యార్థులు, పరిశోధకులు, ప్రపంచవ్యాప్తంగాఉన్న తెలుగు భాషాభిమానులలో కొన్ని కొత్త ఆలోచనలను కలిగించగలదని విశ్వసిస్తున్నాను.

భాషాభివృద్ధికి సంబంధించి, వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన ముప్పైమందికి పైగా విద్వాంసులు ఈ సదస్సులో పత్రాలు సమర్పించారని తెలుసుకొని సంతోషిస్తున్నాను. వీటి ఫలితాలను అందుకొని, పరిశోధనలను కొనసాగించవలసిన బాధ్యత కొత్త తరం విద్యార్థులదీ, పరిశోధకులదీ. సదస్సును నిర్వహించడంతో సరిపెట్టకుండా, పత్రాలకు ఇలా సంకలన రూపం ఇచ్చి, అంతర్జాలంద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులందరికీ అందుబాటులోకి తెస్తున్న సంపాదకులనూ, తెలుగు శాఖాధ్యక్షులనూ, శాఖలోని ఆచార్యులనూ, విద్యార్థులనూ, పరిశోధక విద్యార్థులనూ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

శుభాకాంక్షలతో

పొదిలె అప్పారావు.

(ఆచార్య పొదిలె అప్పారావు)

आचार्य सी.आर. राव मार्ग, केंद्रीय विश्वविद्यालय डाकघर, गच्चीबौली, हैदराबाद - ५०० ०४६, (तेलंगाना) भारत
Professor C. R. Rao Road, Central University P.O., Gachibowli, Hyderabad - 500 046. (Telangana) India
Phone: +91-40-2301 0121, 2313 2000; Mobile: 0 94907 49922 / 9100655777; Fax: +91-40-2301 1090
Email : vc@uohyd.ac.in, Web: www.uohyd.ac.in

# అధ్యక్షుల ప్రసంగ పాఠం

(ఆచార్య తుమ్మల రామకృష్ణ, అధ్యక్షులు, తెలుగు శాఖ,
సదస్సు ప్రారంభోత్సవంలో చేసిన ప్రసంగ పాఠాన్ని ఇక్కడ ఇస్తున్నాం.)

'ఈ విద్యాసంవత్సరం(2016-2017) హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సు ఇది. ముఖ్యంగా ఆధునిక యుగంలో ప్రపంచీకరణ అనేది ఎంత ప్రభావాన్ని చూపిందో మనందరికీ తెలుసు. అందుకనే ఇది ప్రపంచీకరణ యుగంగా మారిపోయింది. ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధి వ్యూహాలు: తెలుగు అనే అంశంపైన రెండు రోజులు జాతీయ సదస్సు నిర్వహించాలని చాలా తక్కువ సమయంలోనే అనుకున్నాం. ఈ విశ్వవిద్యాలయంనుంచి మనకు కొంత ఆర్థిక సహాయం అందింది. ఇక్కడున్నటువంటి వాళ్ళను దృష్టిలో పెట్టుకుని, వివిధ ప్రాంతాలనుంచి ఆయా రంగాలలో నిష్ణాతులైనవారిని పత్ర సమర్పణ చేయమని కోరటమైంది. అలాగే ఈ సమావేశంలో కీలకోపన్యాసం ఎవరిది ఉంటే బాగుంటుంది అని అనుకున్నప్పుడు అందరికీ కనిపించిన వ్యక్తి ఒకే ఒకరు– డా. ఏ. బి. కె. ప్రసాద్ గారు. నిజానికి ఆయన గురించి ఎవరైనా పరిచయం చేస్తే అది మనల్ని మనం తక్కువ చేసుకున్నట్లవుతుంది. ఆయన ఒక ఐదు, ఆరు దశాబ్దాలు పత్రికారంగానికి ఎనలేని సేవచేసి, బహుశా చాలా పత్రికల ఆవిర్భావానికి, వాటి వికాసానికి, వాటి ఉన్నతికి దోహదపడినటువంటి మహానుభావుడు. ఎక్కడా రాజీపడనటువంటి వ్యక్తి. అలాగే సోదరుడు జంధ్యాల ప్రభాకర రావు గారు ముఖ్య అతిథిగా రావటం సంతోషాన్ని కల్గిస్తోంది. మనకు ఈ సదస్సులో భాషాశాస్త్రాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన పెద్దలు రామనరసింహం గారు, ఉషాదేవి గారి లాంటి వారు ఉన్నారు.

శాస్త్రం అనేమాటను పక్కనపెట్టి భాష అనే మాటను తెలుసుకున్నట్లయితే, మనకు ఈ భాష అనేది ఎంత ముఖ్యం అంటే- బహుశా భాష అనేదే లేకపోతే ఈ మానవ ప్రపంచంలో మానవ సంబంధాలనేవి ఉండేవి కాదేమో. భాష అనేదే లేకపోతే ఈ అభివృద్ధనేది ఉండేది కాదేమో. భాషనే లేకపోయినట్టయితే మనం ఊహిస్తున్న ఈ మొత్తం ప్రపంచాన్ని మనం అర్థం చేసుకునేవాళ్ళం కాదేమో. ఎందుకంటే భాష ఒక వినియోగ సాధనం. ఒక వ్యక్తినుంచి ఇంకోవ్యక్తికి సమాచారాన్ని అందించే ఒక గొప్ప సాధనం. ఇక ప్రపంచీకరణ యుగంలో ఈ భాషాభివృద్ధికి ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి అనుకున్నప్పుడు, ఎక్కడో ఏదో జరిగింది. జరగకపోతే ఎందుకీ వ్యూహాలు. నిజానికి, ఏ భాషైనా ఆ భాష అస్తిత్వం ఆ భాషకుంటుంది. ఆ భాషావ్యవహర్తలు ఈ భూమ్మీద ఉన్నంత వరకు ఆ భాష బతికుంటుంది. భాషను బతికించేవి ఈ గ్రంథాలు, లేదా శాస్త్రాలు అని నేను ఇప్పటికీ అనుకోవటం లేదు. భాషను బతికించేది ప్రజలు. అందువల్లనే ప్రపంచ దేశాలన్నీ చూసినప్పుడు మనం స్థూలంగానైనా అభివృద్ధి చెందిన దేశాలన్ని కూడా అమెరికా, రష్యా, చైనా, జపాన్, జర్మనీ వీరందరూ కూడా వాళ్ళ వాళ్ళ మాతృభాషల్లో విద్యను అభ్యసిస్తూ ఉంటే, మొత్తం వ్యవహారాలన్నీ వాళ్ళ మాతృభాషల్లో జరుపుతూ ఉంటే, కేవలం భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో విభిన్న

జాతులు, విభిన్న సంస్కృతులు, విభిన్న ఆచార వ్యవహారాలు ఎన్నో సంక్లిష్టతలున్నటువంటి భారతదేశంలో ప్రత్యేకించి ఒక భాష లేకపోవటం వ్యవహారంలో, ప్రతి ఒక్కరు దేశీయ భాషల్లో ఉన్నటువంటి పరిజ్ఞానం ఇతరత్ర రంగానికి ఉపయోగపడదు అని ఒక ముద్ర వేయటంతో ఇక్కడ కొంతకాలం సంస్కృతం, ఆ తర్వాత ఆంగ్లం మొత్తం జీవితాన్ని ప్రభావితం చేసింది. అందువల్ల ఈ భాష అనేది ఎవరికోసముంది? ముఖ్యంగా ప్రజలకోసం ఉందా? ప్రజలకోసమే అయితే మొత్తం శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలు ఇవన్నీ కూడా ఆ భాషలో లేకపోవటం. ఇప్పటికీ మనకు ఏదైనా ఒక ఆధారం, ఒక అంశాన్ని నిరూపించాలి అని అనుకుంటే మనం ఎక్కన్నుంచి చూస్తాం మనం వేదాలంటం, పురాణాలంటం, లేదా కావ్యాలంటం, ఇతిహాసాలంటం, లేదా ప్రబంధాలంటం. నిజానికి ఇవన్నీ కూడా రాయబడింది తెలుగువాళ్ళ భాషలో కాదు.

తెలుగు భాష చచ్చిపోతుందని ఒక పక్క ప్రచారం జరుగుతోంది. భాష చచ్చిపోతుందనే మాట నేను ఈ రోజుకూ ఒప్పుకోను. ఇంకోరోజుకు కూడా. మనకు నగరాలు, పట్టణాలు, పల్లెలన్ని మొత్తం జనాభా ప్రపంచవ్యాప్తంగా ఏ భాషలో వాళ్ళు వ్యవహారం నడుపుతున్నారు. ఎంతమంది అమెరికాలో సెట్లయ్యారు. ఎంతమంది ఆంగ్లంలో మాత్రమే వ్యవహారాలు నడుపుతున్నారు. ఇట్ల చూసినపుడు మన వ్యూహాలు ఎందుకు మార్చుకోవాలి అన్నప్పుడు సమకాలీన సమాజానికి అనుగుణంగా మనం భాషను అభివృద్ధి చేసుకోకపోతే వెనుకబడిపోతాం. నిజానికి ఆంగ్లం ఎందుకు ముందుకొచ్చిందంటే, ఆంగ్లంలో చదువుకున్నవాళ్ళకు ఉద్యోగావకాశాలు ఉన్నాయి అని, బ్రిటీషు ప్రభుత్వం ప్రకటించడంవల్ల ఆంగ్లాన్ని అందరూ ఒక వ్యామోహంతో చదువుకున్నారు. చదువుకుంటే అన్నీ వస్తాయి రాకుండా ఏమీపోవు. అలాంటి ప్రయత్నం మన ప్రభుత్వాలు చేయకపోవడం. అలాంటి ఆలోచన మన ప్రభుత్వాలకు రాకపోవటం. ముఖ్యంగా మానన జీవితాన్ని ఎక్కువ ప్రభావితం చేసేటటువంటి రాజకీయాలు, రాజకీయ నాయకులు వీరందరూ కూడా ఈ సమాజం పట్ల, ఈ ప్రజల పట్ల, ఈ విద్యావిధానంపట్ల, ఈ ఉద్యోగావకాశాల పట్ల శ్రద్ధచూపకపోవటం.

కేవలం భాష అంటే ఒక సాహిత్యానికి సంబంధించిందేనా? మనం చరిత్ర పాఠాలు ఎలా చదువుకుంటున్నాం? ఆర్థిక, రాజకీయ, భౌతిక, రసాయన, గణిత శాస్త్రాలు ఎలా చదువుకుంటున్నాం? కొంతవరకు మాతృభాషలో చదువుకుంటున్నాం. ఆ తరువాత మాతృభాషలో మనకు తగినటువంటి గ్రంథాలు లేవు అనే అభిప్రాయంతో ప్రతి ఒక్కరు కూడా ఆంగ్ల విద్యను అనుసరించక తప్పడంలేదు. ఇలా అనుసరిస్తూ వెళ్ళినప్పుడు మనవాళ్ళందరికీ కూడా... పోనీ మనవాళ్ళందరూ ఆంగ్లం నేర్చుకొని మహాకవులు ఒక షెల్లీ, కీట్సుల్లాగా అయ్యారా? ఓ బైరన్, షేక్స్ పియర్లాగా, ఓ జాన్సన్లాగా, లేదా ఓ బెర్నాండ్ షా లాగా తయారయ్యారా? లేదూ ఇంకా ఓ గొగోయ్ లాగానో, టాల్స్టాయ్ లాగానో, ఓ తుర్గినోవ్ లాగానో, ఓ గోర్కి లాగానో, ఓ మొపాసా లాగానో ఏమైనా తయారయ్యారా? బహుశా మన జీవితాలు రెంటికి చెడ్డ రేవళ్ళలాగా తయారయ్యాయి. అటు ఆంగ్లంలోనూ, ఇటు మాతృభాషలోనూ నిష్ణాతులు కాలేకపోయాం. అందువల్ల మాతృభాషల్ని మనం అభివృద్ధి చేసుకోవాలి. ఇప్పటికీ మనం ప్రార్థన సమయంలో సంస్కృత శ్లోకాలమీదనే

ఆధారపడుతున్నాం. గురజాడ రాసిన ఒక దేశభక్తి గీతాన్ని మనం పాడడం లేదు. మన వ్యామోహం ఎలా ఉందంటే అప్పటికే తయారుచేయబడ్డ ఒక నిర్మాణాన్ని మనం దిగుమతి చేసుకోవడంలోనే ఉన్నాం. నిజానికి మనకు ప్రపంచవ్యాప్తంగా జరగాల్సినటువంటి అనువాదాలు జరగలేదు. శాస్త్రమూ కానీ, కళలూ కానీ, ఏ రంగమూ జరగలేదు. కేవలం ఒక జిజ్ఞాసతో కొన్ని ముఖ్యమైన గ్రంథాలు మాత్రమే మనకు అనువాదమయ్యాయి. అవికూడా కొంతమందికి మాత్రమే పరిమితమైపోయాయి. అలాకాకున్నా మొత్తం మానవ ప్రపంచానికి సంబంధించిన జ్ఞాన సారమంతాకూడా మాతృభాషలో లభ్యమైతే మాతృభాషలో నేర్చుకోవడం చాలా సులభం. ఇప్పటికీ మనందరం కూడా leave letter రాస్తే, I am suffering with fever. So, I am unable to attend the class. Kindly permit ... అని రాస్తాం. ఈ చిలుక పలుకులు తప్ప అయ్యా! నా బాధ ఇది, నా కష్టమిది. నా దుఃఖమిది. నా కన్నీళ్ళివి. అని స్వతంత్రంగా అభివ్యక్తం చేయలేకపోతూ ఉన్నాం.

భాషను వివిధ ప్రసార మాధ్యమాల్లో మనకున్న రేడియో, టెలివిజన్, పత్రికారంగం, అనేకం ఇవన్నీ కూడా ఎంతో శరవేగంగా వచ్చేసాయి. మనకు తెలియకుండానే మనం పరాయీకరణకు లోనవుతున్నాం. ప్రపంచీకరణ యుగంలో భాషా వ్యూహాన్ని, భాషా అభివృద్ధిని ఎలా చేసుకోవాలి?. గ్రామీణ స్థాయినుంచి, భాషావ్యవహర్తలనుంచి పదసేకరణ జరగాలి. మండల స్థాయినుంచి ఆయా మండలాల్లోని ప్రత్యేక పదప్రయోగాలను అన్నింటినీ తెచ్చుకోవాలి. జిల్లాస్థాయినుంచి నిఘంటువులు రావాలి. ఒక్కో జిల్లాకు ఒక్కో నిఘంటువు రానేలేదు. ఒక్కో జిల్లాకు ఒక్కో విజ్ఞానశాస్త్రం వస్తే తప్పేమీ లేదు. ఎప్పటికప్పుడు మనం మారేటటువంటి సమాజంలో మన అభిరుచుల మేరకు, ఇష్టాల మేరకు మన ఆలోచనల మేరకు... కనీసం ఉపాధి లేకపోతే ఏ విద్యకూడా బతుకదు. అందువల్ల విద్యలన్నీ కూడా ఉపాధి పరంగా ఉండాలి. మన సిలబస్‌లు కూడా ఎప్పటికీ ఇదే సిలబస్‌లు. ఇరవై, ముప్పై, నలభై, యాభై, అరవై ఏళ్ళుగా ఎక్కడ ఏ పాఠ్యాంశాలు మారడం లేదు. ఇవన్నీ మారనంతవరకు మన జీవితాలు ఇలాగే ఉంటాయి. అందుకే ఇలాంటి సదస్సులు నిర్వహించి ఎలాంటి వ్యూహాలతో మనం ముందుకు వెళ్ళాలో నిర్దేశించుకొవాల్సి ఉంటుంది.

ఇప్పుడే ప్రభాకర్ గారు ఓ మాటన్నారు. అయ్యా! ఆన్‌లైన్లో బయటి దేశాల్లో ఉన్నవాళ్ళకు తెలుగును బోధించకూడదా?– అని. తప్పకుండా బోధించవచ్చు. ఎందుకంటే మాధ్యమాలు మారినప్పుడు మనం కూడా మారాలి. మనం వీటినన్నింటినీ అధిగమించి కొంచెం మన సమాజాన్ని మన పిల్లలకు ఇంకొంత మెరుగ్గా అందించాలంటే మనమేం చేయాలి?. అందుకునే ఒక సమాజాన్ని అర్థం చేసుకోవాలంటే– ఒక కన్నడ సమాజాన్నో, తమిళ సమాజాన్నో, మళయాళ సమాజాన్నో లేదా ఒక సమూహాన్నో, ఆ ప్రజలను అర్థం చేసుకోవాలంటే మనకున్న ప్రధాన ఆధారం ఒకటే– సాహిత్యం. కాబట్టి ఈ జాతీయ సదస్సులో కొన్ని ఆలోచనలను మీ ముందు పెట్టాను. ఇవన్నీ నా మనసులో ఉన్నటువంటి ఆలోచనలు. నేను సంఘర్షణ పడుతున్నటువంటి ఆలోచనలు. వీటిని ఏయే రంగాలు ఎట్లా వృద్ధి చేయాలి? ఇప్పుడే ప్రాథమిక, మాధ్యమిక,

ఉన్నత స్థాయిల్లో దీన్ని పరిరక్షించే వ్యక్తులు లేరు. ఒక జవాబుదారీతనం మన వ్యవస్థలో లేకుండా పోయింది. అది రానంతవరకు కూడా గొప్ప ఫలితాలను సాధించలేము.  మనకు ముందు జీవించిన మహాశాస్త్రవేత్తలు కానీ, మహాకళాకారులు కానీ ఇవన్నీ మనకు ఇచ్చిపోయారు. వాటిని మనమంతా నిలబెట్టుకోవాలి. మనకు అనుకూలంగా అంటే మనం ముఖ్యంగా భాషను, రాయడానికా? మాట్లాడటానికా? చదవటానికా? వ్యవహారాలు నడపటానికా? పండిత వర్గాన్ని తయారు చేయటానికా? ముందు ఆ వ్యూహాలన్నింటినీ మనం నిర్మించుకోవాలి. దానికి తగ్గట్టుగా సిలబస్‌ను తయారు చేసుకోవాలి. ఇంతకన్నా నా దగ్గర ఏమీలేవు కాబట్టి, మనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య జి. ప్రభాకర రావు గారు తన ఉపన్యాసాన్ని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను'

*****

# ముఖ్య అతిథి ప్రసంగపాఠం

(ఆచార్య జె. ప్రభాకర రావు, డైరెక్టర్, సెంటర్ ఫర్ ది స్టడి ఆఫ్ ఫారిన్ లాంగ్వేజెస్, హైదరాబాదు విశ్వవిద్యాలయం, సదస్సు ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. వారి ప్రసంగ పాఠాన్ని ఇక్కడ ఇస్తున్నాం.)

'వేదిక మీదున్న పెద్దలకు, అలాగే మిత్రులు, సహచరులందరికీ, విద్యార్థినీ, విద్యార్థులందరికీ నమస్కారాలు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఎటువంటి వ్యూహాలను అనుసరించాలి? ముఖ్యంగా తెలుగు భాషకు సంబంధించి– అనే అంశంమీద ఇవ్వాళ జాతీయ సదస్సు జరగటం, దానికి మన విశ్వవిద్యాలయ తెలుగు విభాగం ముందుకు రావడం చాలా సంతోషించదగ్గ విషయం. ఎందుకంటే భారతీయ భాషలన్నీ కూడా తెలుగుతోపాటు ఇవాళ ప్రపంచీకరణ నేపథ్యంలో కనుమరుగయ్యే అవకాశం ఉంది. దానికి కారణాలు అనేకం.

మన భారతదేశంలో మన భాషలనే కనుక తీసుకుంటే, గత వందేళ్ళ చరిత్రలో మనం మూడు దశలను ముఖ్యంగా చూడవచ్చు. ఒకటి బ్రిటీష్ వారున్నప్పటి భారతీయ భాషలు, స్వాతంత్రానంతరం పారిశ్రామికీకరణ నేపథ్యంలో భారతీయ భాషలు, ఇవాళ ప్రపంచీకరణ నేపథ్యంలో భారతీయ భాషలు. మనందరికీ తెలుసు– బ్రిటీష్ వారి కాలంలో వాళ్ళ అవసరాల కోసం అనండీ, ఇంకోదానికోసమనండీ– భారతీయ భాషలకు వ్యాకరణాలు రాయటం, తయారుచేయించటం మొదలైనవాటిపై కొంత కృషి జరిగింది. తరువాత, పారిశ్రామికీకరణ వచ్చేటప్పటికే, ఎక్కువ public sector under taking ను పెట్టడం, మన భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఎక్కువగా స్థాపించటం, అలాగే మనవాళ్ళు ఎవరైతే– టాటా అనండీ, బిర్లా అనండీ... వీళ్ళందరూ కూడా ఎక్కువ సంస్థలను స్థాపించడంవల్ల భారతీయ భాషలకు పెద్ద threat అంటామే... అటువంటిదేమీ రాలేదు. అయితే ఇవాళ ప్రపంచీకరణ నేపథ్యంలో ఎప్పుడైతే Capital అనేది హద్దులు దాటి వెళుతుందో, అలాగే మనదేశంలో కూడా ఇప్పుడు Foreign Direct Investments (F.D.I) లు చాలా ఊదరగొడుతున్నాయి, మేము ఇస్తాము, మీరందరూ వచ్చేసెయ్యండి మాదగ్గరకు అని. ఇవన్నీ వస్తున్న నేపథ్యంలో భారతీయ సంస్కృతికి కానివ్వండీ, భారతీయ భాషలకు కానివ్వండీ, వీటిని అభివృద్ధి చేయవలసిన అవసరం – ఇవాళ్టి పరిస్థితులకు అనుగుణంగా– ఏర్పడింది.

అలాగే మనకు టెక్నాలజీ కూడా మారుతోంది. ఈ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మన భాషల్ని, భాషా విధానాల్ని, ఇవన్నీ కూడా మార్చుకోవలసిన అవసరం ఉంది. మీకందరికి తెలుసు, ఈ మధ్యలో భారత ప్రభుత్వం New education policy అని ఒకటి తీసుకొచ్చింది. దానిమీద చర్చలు దేశమంతా కూడా బాగానే జరిగాయి. అయితే ఆ పాలసీలో భాషా విధానం గూర్చి చాలా తక్కువ చర్చ జరిగింది. నేను

అనుకోవటమైతే ఏ education policy కి అయినా ముఖ్యం–భాషా విధానం. భాషా విధానాన్ని మనం సరిగా రూపొందించుకోకుండా, ఏ education policy అయినా మనం చేసామంటే అది అసంపూర్తే. అయినాగానీ మన పాలకవర్గాల దృష్టి వేరుగా ఉంది. కాబట్టి, ఒక మన మాట వాళ్ళు వినలేదు. ఇప్పుడు భారతీయ భాషలకు మనకు Central Institute of Indian Languages (CIIL) అనేది ఒకటి పెట్టారు. మొదట్లో దాంట్లో మంచి కృషి జరిగింది. కానీ, ఇవాళ దాన్ని దాదాపు మూసేసే పరిస్థితి వచ్చింది. దానికి కారకులు ఎవరు? పాలకులు కారణం. మనమూ కారణం! ఎందుకంటే ఇదివరకు భారతీయ భాషలకు సంబంధించి అనేక అధ్యయనాలు ఆ CIIL లో జరిగాయి. రాను రాను ఇవాళ దాన్ని ఏంచేయాలో తెలియని పరిస్థితి. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు Human Resource Development (HRD) లో చాలాసార్లు చెప్పాను. దాన్ని పూర్తిగా మార్చాలి. మళ్లీ దానికి ఓ కొత్తదనాన్ని తీసుకురావాలి అని. మనం ఎంతచెప్పినాగానీ వాళ్ళు వినరు. నేను ఎవరినీ ఏమీ నిందించడం లేదు. ఢిల్లీలో ఒకరకమైనటువంటి అభిప్రాయం ఉంది. ఏమంటే–వేదాలు, ఉపనిషత్తులు.. అంతే! దాని మూలాన ఏమౌతుంది? మరి హింది ఇనిస్టిట్యూట్స్ అన్నీ బాగా నడుస్తున్నాయే. Central Institute of Hindi... ఇంకా హిందీకి సంబంధించిన అనేక సంస్థలున్నాయి. అవన్నీ బాగానే నడుస్తున్నాయే. CIIL మాత్రమే ఎందుకు నడవదు. అదో ప్రశ్న.

అయితే ఇదే ప్రపంచీకరణ నేపథ్యంలో, మనం యూరప్ భాషల్ని తీసుకుంటే వాటిల్లో ఏం జరుగుతుంది. వాళ్ళు యూరోపియన్ యూనియన్ ఒకటి పెట్టుకున్నారు. యూరోపియన్ యూనియన్‌లో దాదాపు 26 భాషలున్నాయి. యూరోపియన్ యూనియన్ ఏ డాక్యుమెంటైనా ఈ 26 భాషల్లోకి అనువదించాల్సిందే. అది తప్పనిసరి. దానికోసం ఈ అనువాదం కోసం యూరోపియన్ యూనియన్ మొత్తం బడ్జెట్‌లో 16% ప్రతీ సంవత్సరం వెచ్చిస్తుంది. ఎందుకని–యూరోపియన్ యూనియన్‌లో చిన్న దేశాలు, పెద్ద దేశాలు అన్నీ ఉన్నాయి. అయినా గానీ ప్రతివాళ్ళకు కూడా వారి భాషమీద, వాళ్ళకు మక్కువ ఎక్కువ. ఎందుకంటే భాషను వాళ్ళొక మానవ హక్కుగా పరిగణిస్తారు. నా భాషలో చదువుకోకుండా నా భాషలో మాట్లాడ్డం తప్పు. దాన్ని ఎవరూ కాదనలేరు. అదొక మానవ హక్కు. యునెస్కో రికగ్నిషన్ ప్రకారం 'It is the human right. Education in mother tongue is human right' అని. దాన్ని ఎవరూ కాదనటానికి వీల్లేదు. కాకపోతే మన పాలకుల దగ్గరకు వచ్చేసరికి, కారణాలు ఏవైనాకానీ మొత్తం తుంగలో తొక్కారు. తొక్కి వాళ్ళు ఏమంటున్నారు? మొత్తం రెండు తెలుగు రాష్ట్రాల్లోకూడా గవర్నమెంట్ స్కూళ్ళన్నీ ఇంగ్లీషు మాధ్యమంలో మొదలుపెట్టారు. సరే దీనికి అనేక రకాలైన సామాజిక, ఆర్థికమైనటువంటి డిబేట్స్ ఉన్నాయి. దానిలోకి పోదలుచుకోలేదు. నా దృష్టిలో ఈ డిబేట్‌కు కారణంకూడా ప్రభుత్వాలే. ఎందుకంటే మమ్మల్నందర్నీ తెలుగు నేర్చుకోమంటున్నావు. ఉద్యోగాలకు వెళ్ళేటప్పటికి ఇంగ్లీషు కావాలి మాకు. మేమెప్పుడు ఇంగ్లీషు నేర్చుకోవాలి? తెలుగులో మేమెందుకు చదవాలి? అది గవర్నమెంట్ స్కూలుగానీ, ప్రైవేట్ స్కూల్ గానీ, ఏదైనా గానీ, ఎందుకు చదవాలి? ... అంటే ఏమిటి? తెలుగు రాష్ట్రాలకు ఒక సరైన భాషావిధానం లేకపోవటంవల్ల వస్తున్న సమస్యలివి. ఆ భాషావిధానం గూర్చి ఆచార్య ఉమామహేశ్వరరావు మొదలైన వాళ్ళు

కొంత కృషిచేసారు. కాకపోతే ఏమౌతుందంటే, దేనికెళ్ళినాగానీ ఆర్థికమే మూలం. అది ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా! ఇవాళ మనకు F.D.I. లు రావాలి. కాబట్టి మనం అందరం ఇంగ్లీషు నేర్చుకోవాలి. దానికి కూడా పోనీ ఏదైనా సమగ్ర విధానాన్ని అవలంబించారా అంటే అదీ లేదు. అక్కడున్న టీచర్లను ఒక ఆర్నెల్లో, మూణ్ణెల్లో ఇంగ్లీషులో ట్రైనింగ్ ఇచ్చి, ఇంగ్లీషు చెప్పమన్నారు– అదేదో సినిమాలో చూపించినట్టు. జీవితాంతం నేర్చుకుంటేగానీ భాషరాదు. ఏ భాషనైనా టాల్‌స్టాయ్ గానీ, షేక్స్ పియర్ గానీ మేం భాషలో నిష్ణాతులం అని ఎప్పుడూ చెప్పలేదు.  వీళ్ళకు భాష నేర్పడం ఎలా వస్తుంది? ఎందుకు చేశావంటే, చేశాం. అయిందంటే అయింది. దానిమూలంగా ఏమౌతుంది? పాపం ఇవాళ ఉద్యోగానికి వెళ్తే మనవాళ్ళకు ఇంగ్లీషు రావటంలేదని మల్టీనేషనల్ కంపెనీవాళ్ళు  వెనక్కు పంపించివేస్తున్నారు. అంటే ఏమిటి? ఇందాక రామకృష్ణ గారు చెప్పినట్టు రెంటికీ చెడ్డ రేవళ్ళమయ్యాం మనం. ఇటు తెలుగు రాదు, అటు ఇంగ్లీషు రాదు. మనందరికీ తెలుసు– మాతృభాష వస్తేగానీ ఏ విదేశీ భాషను సరిగ్గా నేర్చుకోలేవు. పూర్వం మన వాళ్ళందరూ కూడా తెలుగు బాగా మాట్లాడగలిగేవారు కనుక వారికి ఇంగ్లీషు కూడా బాగా వచ్చింది. ఆ రకంగా కనీసం చెబితే మనం, తెలుగుకీ కొంతవరకు సహాయంచేసినవాళ్ళమవుతాం. వాళ్ళకు ఇంగ్లీషూ వస్తుంది.  ఉద్యోగమూ వస్తుంది.

ఇంకో విషయం నేను ప్రస్తావించదలుచుకున్నదేమిటంటే– ప్రాచీన భాషను ఒకటి పెట్టాం మనం. అసలది ఎందుకు పెట్టామో తెలియదు. సరే! ఒక రాష్ట్రం బాగా గట్టిగా పట్టుపట్టింది. ఆ రాష్ట్రం చాలా ప్రభావవంతమైన రాష్ట్రం కాబట్టి. రాజకీయంగా పలుకుబడి ఉన్న రాష్ట్రం కాబట్టి. వాళ్ళకు వాళ్ళ భాష కావాలని చేసారు. అదృష్టవశాత్తు మనకు కూడా వచ్చింది. వచ్చిందాంట్లో మనం ఎంతవరకు దాన్ని ఉపయోగించుకుంటున్నాం? ఇంతవరకు మనం తమిళంగానీ, కన్నడ వాళ్ళుగానీ తీసుకున్నట్టుగా ప్రాచీన భాషకు సంబంధించిన పరిశోధనలను ఇంతవరకు మనం సరిగ్గా నిర్వహించలేకపోయాం. అంటే ఒక సమగ్రమైన పరిశోధన చేయలేకపోయాం. ఆ నిధులను వినియోగించుకోలేకపోయాం. దాంట్లో కూడా తప్పు మనదే అవుతుంది. అసలు ఆ పరిశోధన ఎలా జరగాలి? అనే దానిమీద ఏ రకమైన అభిప్రాయమూ, ఏకాభి ప్రాయమూ అనే మాట అటుపెట్టి అసలు అభిప్రాయం లేదు మనకు. ప్రాచీన భాష పరిశోధన అంటే ఏ విధంగా జరగాలి? ఇప్పుడు జర్మన్ గానీ, రష్యన్ గానీ, ఫ్రెంచ్ గానీ వీళ్ళందరూ కూడా ప్రాచీన భాషల్లో పరిశోధనను ఏ రకంగా చేసారు? అనేదాన్ని ఒకసారి మనం వాళ్ళ అనుభవాన్ని, అది ఎంతవరకు మనకు ఉపయోగపడుతుందో అంతవరకు  ఉపయోగించుకొని పరిశోధన చేయాలి. ఆ రకమైన ప్రయత్నం ఇంకా మనం చేయటంలేదు. అది ఒక Academic activity గానే ఉండాలా? దానికి ఇవాళ్టి భాషకు అనుసంధానం చేసి ఇవాళ భాషను ఎలా అభివృద్ధి చేయాలి? అనే దానిమీద ఆలోచించగలగాలి. అయితే ఒక్క ప్రాచీన భాషను ఎప్పుడో 11 వ శతాబ్ద భాషను అనుసంధానించి దాంట్లో ఉన్నటువంటి, ఆ పరిణామ క్రమం ఎలా జరిగిందని మనం ఆలోచించి, భాషా నవీకరణం గూర్చి మాట్లాడుతున్నాం కాబట్టి, అని మనం అనుసంధానం చేసుకోలేకపోయినప్పుడు దానివల్ల ఉపయోగం ఏమీ ఉండదు.

ఉమామహేశ్వర రావు గారిలాంటివాళ్ళు సైబర్ స్పేస్‌ను ఉపయోగించి, భాషల్ని కొంతవరకు మనం కాపాడొచ్చు అని అంటున్నారు. నిజమే, చేయొచ్చు కొంతవరకు. అలాగే ఇందాక తుమ్మల రామకృష్ణగారు చెప్పినట్టు ఆన్‌లైన్ కోర్సెస్ అవన్నీ వచ్చాయి ఇవాళ. టెక్నాలజీని ఉపయోగించి మనం ఇవాళ భాషల్ని కాపాడుకునే అవకాశం ఉంది. భాషల్ని ప్రచారం చేసే అవకాశం ఉంది. ఇవన్నీ మనకు ప్రపంచీకరణ యుగంలో భాషల్ని కాపాడుకోవటానికి కొత్త వ్యూహాలు. అంటే యు.కె.జి. నుంచి 10 వ తరగతి వరకు తెలుగుండాలి. ... ఇవన్నీ మామూలువే! ఇప్పటివరకు మనం పెడుతూవస్తున్న డిమాండ్లు! అవన్నీ ఉండాలి. ఇవి ముఖ్యమని నేను చెప్పడంలేదు. వాటికి తోడు వస్తున్న సాంకేతికతను ఉపయోగించుకొని, మనం కొన్ని కొత్త వ్యూహాలను అనుసరిస్తే భాషల్ని పరిరక్షించుకునే అవకాశం ఉంది. భాషల్ని ప్రచారం చేసే అవకాశం ఉందని నా అభిప్రాయం. ఈ అవకాశం ఇచ్చినందుకు తెలుగు శాఖకు కృతజ్ఞతలు చెప్తూ ముగిస్తున్నాను'

*****

# కీలకోపన్యాసపాఠం

(డా. ఏ. బి. కె. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం పూర్వ అధ్యక్షులు, ప్రముఖ జర్నలిస్ట్, సదస్సు ప్రారంభ సమావేశానికి విచ్చేసి కీలకోపన్యాసం ఇచ్చారు. ఆ ఉపన్యాస పాఠాన్ని ఇక్కడ ఇస్తున్నాం.)

'విద్యార్థి యువకులకు, పెద్దలకు వందనాలు. ప్రపంచీకరణ– భాషలపై దాని ప్రభావం అనేవి ఒక పట్టాన తేలే వ్యవహారాలు కావు. చాలా విస్తారమైనటువంటి విషయమిది. అనేక దేశాల భాషల్ని ప్రభావితం చేస్తున్నది ప్రపంచీకరణ. నా ముందు మాట్లాడిన ఇద్దరు మిత్రులు చెప్పిన దాన్ని బట్టి, ఒక అవగాహన మీకు వచ్చి ఉంటుంది. అయితే, ప్రపంచీకరణ వెనుక ఉన్నటువంటి నేపథ్యం కూడా చాలా లోతైనది. అయినప్పటికీ స్థూలంగా చెప్పాలంటే, ఇప్పుడున్న ఆర్థిక వ్యవస్థను అది పూర్తిగా తారుమారు చేసింది. సాధారణ వ్యాపార, వర్తక సంబంధాలు వేరు. భాషలు వేరు. కానీ, ఇప్పుడొచ్చిన గ్లోబలీకరణ లేదా ప్రైవేటైజేషన్ లేదా నవీకరణ ఇలా చాలా పేర్లతో పిలుస్తున్నా, దాని అసలు రహస్యం ప్రపంచవ్యాపితంగా ఆర్థిక వ్యవస్థలకు ఏర్పడిన ప్రమాదాన్ని వాళ్ళకు వాళ్లుగా చేతులారా తెచ్చుకున్నది. పెట్టుబడిదారీ విధానాల్ని అనుసరించినపుడు తెచ్చుకున్న సంక్షోభం ఇది. దాన్ని, 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్టుగా మొత్తం ప్రపంచంమీద రుద్దటం అనేది ఇప్పుడు జరుగుతున్న పని. ముఖ్యంగా 2005–2007 సంవత్సరాల మధ్య ఇది జరిగింది. 2007, 2008 సంవత్సరాలకు వచ్చేసరికి, అమెరికా, యూరప్ దేశాలు ఇవన్నీ కూడా తీవ్రమైన ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్న దశ ఉండేది. పతనమవుతున్నటువంటి తమ ఆర్థిక స్థితినుంచి తప్పించుకోవటం కోసం ఈ గ్లోబలైజేషన్ ను ముందుకు తెచ్చాయి.

అమెరికా చెప్పినట్టు లేదా దాని ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి ఈ మూడు కూడా వర్ధమానదేశాల్లో గ్లోబలైజేషన్ పేరుమీద గందరగోళాన్ని సృష్టించాయి. ఇప్పుడిప్పుడే స్వాతంత్రం పొందిన వర్ధమాన దేశాలు తమ తమ ఆర్థిక వ్యవస్థల పరిధిలోనే ముందుకు వెళుతున్నటువంటి దశ ఇది. జాతీయ పద్ధతుల్లో తమకు నచ్చినటువంటి పద్ధతుల్లో ముందుకు వెళుతున్న సందర్భంలో, పారిశ్రామిక, ఇతరత్రా అభివృద్ధి పేరుతో ముందుకొస్తున్న దశలో వాటి యొక్క ఉత్పత్తులను (విదేశాల) మనమీద రుద్దే అవకాశం ఉంది. కాబట్టి మనమే ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు వీటిని వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థల నుంచి వచ్చే ఎగుమతుల్ని కానీ, వీటిన్నింటినీ 'స్టాల్' చేసేసి, మొత్తం పాశ్చాత్య దేశాల ముఖ్యంగా అమెరికా, యూరోపియన్ దేశాల యొక్క ఎగుమతుల్ని మన సంతలమీద రుద్దేసి, మన సంతల్ని, సృష్టించుకనే ఉత్పత్తుల్ని ఎదగకుండా చేయటమనేది దీనిలోని ముఖ్యాంశం. ఆ పద్ధతిలోనే ఇప్పుడివన్నీ జరుగుతున్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత నూతన ఆర్థిక వ్యవస్థ ఎక్కుపెట్టడం ముఖ్యమని చెప్పి, దాని చాటున ముందుగా అమలుచేసింది ఏంటంటే, 'న్యూ ఇన్ఫర్మేషన్ ఆర్డర్' తీసుకురావటం. నూతన సమాచార

వ్యవస్థ నెలకొల్పాలి మనం. ఆ నూతన సమాచార వ్యవస్థ ఆధారంగా, నూతన ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్ని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్ని చేపట్టాలని పెట్టుబడిదారీ దేశాల మొక్క లక్ష్యం. దానికి ప్రధానమైన న్యాయకత్వం అమెరికా. అందుకనే సైనిక వ్యవస్థ లేకుండా పారిశ్రామిక వ్యవస్థ నడవదు. పారిశ్రామిక వ్యవస్థ లేకుండా సైనిక వ్యవస్థ నడవదు. అందుచేత అమెరికాలో ఉన్న 'Massachusetts Institute of Technology' (MIT)లో జరుగుతున్న ప్రయోగాలు కనుక చూస్తే... అది, మరి, – మన అధ్యాపక వర్గం ఎప్పుడైనా మీకు చెబుతుందో లేదో – ఆ వైపు వెళితే ఉండేటటువంటి ఆంక్షలు కూడా వాళ్ళకు తెలుసు కాబట్టి, దాన్ని అసలు ముట్టుకోరు. నోమ్ చామ్స్కీ లాంటి మహావిద్యావేత్తకూడా MIT నుంచి వచ్చినవాడే! అయినప్పటికీ, దానిలో జరుగుతున్న 'తంతు'ను అనేక సందర్భాల్లో వెల్లడిచేసారు. ఎందుకంటే, టెక్నాలజీ బేస్‌తో వాళ్ళు చేస్తున్న పనేమిటంటే, మిలిటరీ వ్యవస్థ ద్వారా పారిశ్రామిక వ్యవస్థను నిలబెట్టడం. పారిశ్రామిక వ్యవస్థ ద్వారానే దాన్ని అమలు జరిపేటటువంటి టెక్నలాజికల్ డెవలప్‌మెంట్ అంతా కూడా వారివద్ద సిద్ధంగా ఉంది. వర్ధమాన దేశాల స్థితిగతుల్ని అధ్యయనం చేయటం, స్థానికంగా ఉన్నటువంటి అవసరాలను తెలుసుకోవడం వారి ప్రధాన విధుల్లో ఒకటి.

ఈ రకంగా విశ్వవ్యాప్తంగా వారి ఉత్పత్తులను లేదా యుద్ధతంత్ర వ్యవస్థ ఆధారంగా మొత్తం ప్రపంచాన్ని చుట్టుముట్టడం వారి నీతి. కారణమేమంటే, ప్రపంచంలో 150 దేశాల్లో అమెరికా స్థావరాలున్నాయి. ఆ స్థావర వ్యవస్థను చూపించి వర్ధమాన దేశాలను జడిపించటమనేది వారి వ్యూహాల్లో ఒక భాగం. ఇక, మన సంతల్ని దోచుకోవడం కోసం, మనం ఉత్పత్తి చేసుకునే దేశీయ సరుకుల్ని అక్కడికి ఎగుమతి చేయకుండా చూడటం. దాన్నేమో World Trade center (W.T.O) నియంత్రిస్తుంది. World bank, International Monitory Fund (I.M.F) అనే ఈ రెండు సంస్థల ఆధారంగా అమెరికా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మీద పట్టు సాధించింది. అనేక రకాలుగా ఇవాళ జరుగుతున్నటువంటి ఐ. టి. ఇండస్ట్రీస్‌లో టెక్నలాజికల్ డెవలప్‌మెంట్‌కు ఎంత పాజిటివ్ అవకాశం ఉందో, అంత విరుద్ధ సమస్యలుకూడా ఉన్నాయి. కానీ, మనవాళ్ళు అది గమనించకుండా చేస్తున్న పనేమిటంటే, ఐ. టి. వచ్చినకొద్దీ మనకు బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందంటున్నారు. అభివృద్ధి జరుగుతుంది కానీ, రెండోవైపున జరుగుతున్న ప్రమాదాన్ని కూడా మనం గమనించాలి. అది స్థానికంగా మన భాషాభివృద్ధికి సంబంధించిందిన ప్రమాదం. ఎందుకనీ– మానవ సమాచార వ్యవస్థను ప్రవేశ పెట్టడంలో భాగమే ఇంటర్నెట్ ఇవన్నీ కూడా.

నిన్నగాక మొన్న ఒక ఐ.టి. రంగంలో ఉన్న పెద్దమనిషి రాస్తున్నాడు– దీనివల్ల డెబ్బై లక్షల మందివో, తొంభై లక్షల మందివో ఫిగర్ (సంఖ్య) అంతగా గుర్తులేదు. వారి సమాచారమంతా కూడా ఎక్కడో పదిలంగా ఉందని! వారు తమ కంప్యూటర్లలో నిక్షిప్తం చేసుకున్నదంతా కూడా... ఈ సమాచారం ఎక్కడకు వెళుతుందంటే, ఇవాళ ఉన్న సర్వర్స్ అన్నింటికీ కూడా మీట అమెరికాలోనే ఉంది. నీ కంప్యూటర్‌ను ఆపుచేయాలంటే, నీ మొత్తం ఐ. టి. ని పనిచేయకుండా చేయాలంటే వాటిని నియంత్రించే సర్వర్స్ అన్నీ కూడా

అక్కడే ఉన్నాయి. ఆ సర్వర్స్ కు సంబంధించిన టెక్నాలజీని వాడు మనకు అందించడు. అందుచేత ఈ రకమైనటువంటి పరోక్షమైన ఒత్తిడులవల్ల మన సమాజాలు ఎటుపోతున్నాయన్నది మనం ఆలోచించుకోవాలి. ఇప్పుడు ఆధార్ కార్డ్ మనకు ఉంది కదా! ఆధార్‌కు కూడా ఆధారం ఆ అమెరికాయే! – అది మరిచిపోకండి! ఎందుకనీ? – ఈ Identification Number, – ఇది మామూలు సెల్‌ఫోన్స్ కొనుక్కోడానికి, విద్యకు, తినుబండారాలు తెచ్చుకోడానికి ఆ నంబర్ అవసరంలేదు. ఇప్పుడు ప్రతివాడు ఆధార్ కార్డే. ఇది 'Intelligence Services' కి సంబంధించినది. – అది మరిచిపోవద్దు.

జస్టిస్ పొట్లస్వామి అన్నాయన – కర్నాటకకు జస్టిస్‌గా చేసి రిటైర్ అయిన తరువాత, ఈ ఆధార్ మనదేశంలో ప్రవేశపెట్టిన తర్వాత, సుప్రీంకోర్టులో 'రిట్' వేసాడు. ఆ రిట్ సారాంశం ఏమిటంటే, దీనివల్ల మొత్తం వ్యక్తిగత రహస్యాలను కానీ, ఆలోచనలను కానీ, వీటన్నింటిని తీసుకెళ్ళి అమెరికాకు అందించటం. ఇందులో ఎవరు టెర్రరిస్టులో లేకపోతే ఎవరు ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకమో లేదా ఇతరత్రా కార్యక్రమాలకు పూనుకుంటాడో వీటన్నింటినీ గమనించేందుకు ఆ ఆధార్ నంబరు. ఆ నంబరు సరాసరి అమెరికాకు పోతుంది. కాబట్టి సుప్రీంకోర్టు ఈ ఆధార్‌ను వాడటానికి వీలులేదన్నది. సరుకులు కొన్నప్పుడుగానీ, విద్యావ్యవస్థలో గానీ, ఇతరత్రాగానీ ఈ నంబర్‌ను వాడటానికి వీలులేదు అని చెప్పింది. వ్యక్తిగత స్వేచ్ఛకు, రాజ్యాంగం గుర్తించిన ప్రాథమిక హక్కులకు ఇది విరుద్ధమైంది అని – ఆయన జస్టిస్ కాబట్టి ఇదంతా చదివి తెలుసుకొని రిట్ వేసాడు. అప్పుడు సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొని ఇది వాడటానికి వీల్లేదని తీర్మానం చేసింది. ఇది మీరంతా గమనించే ఉంటారు పత్రికలు మొదలైన వాటివల్ల. మాకు జర్నలిజం అనేది ఒక సర్వాంతర్యామి. అందులో కొంతభాగంలోకన్నా మీకు ప్రవేశం ఉంటే, – పత్రికలు చదవటం అలవాటు చేసుకోవడం, ఆ తరువాత ఇతరత్రా సోషల్ మీడియాలో ఏమేమి వస్తున్నాయో తెలుసుకోవటం – ఇవన్నీ కూడా అవసరం, ఇటువంటి ప్రమాదాలను గురించి తెలుసుకోడానికి.

1991లో ప్రపంచబ్యాంక్ సంస్కరణల (World bank reforms) మీద పెద్ద చర్చ ప్రారంభమైంది. అప్పట్లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్, ప్రధాన మంత్రిగా పి. వి. నరసింహారావు వీరంతా పనిచేస్తున్న సమయంలో ప్రపంచబ్యాంక్ సంస్కరణలను ఈ దేశంలో ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణలమీద సంతకాలు చేస్తేనే మీకు సౌకర్యాలుగానీ, ఆర్థికంగాగానీ ఎఫ్. డి. ఐ. లు (Foreign Direct Investments–F.D.I.) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, అమెరికానుంచి రావడానికి మేము అంగీకరిస్తాం, లేకపోతే లేదు– అని అంటే సంతకం పెట్టవలసి వచ్చింది. పి.వి. గారు దానిమీద సంతకం చేసారు. ఇది 'యూత్'ను చెడగొట్టే ఒక కార్యక్రమంతో ప్రారంభమైంది. ఆ కార్యక్రమానికి అంగీకరిస్తే, ఎఫ్. డి. ఐ. లు భారతదేశానికి వస్తాయి. అవి ఏమిటంటే Hollywood pictures censorship లేకుండా, అంటే– ఆ సెన్సార్‌ను రద్దుచేసి హాయిగా మేము ఏ సినిమాను పంపిస్తే, ఆ సినిమాను మీరు ఎలాంటి ఆంక్షలు విధించకుండా విడుదల చేయాలి– అనే నిబంధన పెట్టారు. అది ప్రపంచబ్యాంక్ సంస్కరణల్లో మొదటి డాక్యుమెంట్. ఆ డాక్యుమెంట్ మీద సంతకం చేసారు.

అంతే అక్కన్నుంచి No censorship. అభ్యుదయకరమైన సినిమాలు మనం తీస్తే అడ్డుకోవడానికి మాత్రం మన సెన్సార్ పనికొస్తుంది. అక్కడ, నైతికంగా, సాంస్కృతికంగా యువతమీద ప్రభావం నెరిపేటటువంటి పిచ్చి సినిమాలను విడుదల చేయడంద్వారా యువతను చెడగొట్టారు. ముందు యువతను చెడగొట్టడంవల్ల ఎక్కువ లాభం జరుగుతుందని వారు ఆశించారు. దానికి ప్రతిఫలనంగా ఎటువంటి వ్యవహారాలు, వ్యాపకాలు జరుగుతున్నాయో మనకు ప్రత్యక్షంగా ఇక్కడ తెలుస్తూనే ఉంది.

ఈ ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సంస్కరణలు ఆచరణలోకి రావడానికి జాతీయస్థాయిలో మూడు, నాలుగు సంవత్సరాలు పట్టింది. ఈ మూడు, నాలుగేళ్ళలో దూసుకొచ్చిన వాటిలో వ్యాపారానికి సంబంధించినటువంటి విషయాలతోపాటు, మన మాతృభాషలకు సంబంధించినవికూడా చాలా ఉన్నాయి. వ్యాపారరీత్యా అయితేనే వాళ్ళు భాషలను ప్రోత్సహిస్తారు. ఇందాక మాట్లాడిన ప్రభాకరరావు గారు భాషలను చెడగొట్టేటటువంటి కార్యక్రమంలో భాగంగానే ఇవన్నీ వచ్చాయి అని అన్నారు. ఏ రకంగా?

ఇంగ్లీషు ప్రధాన మాధ్యమంగా చేసుకొని, దాని ద్వారానే ఈ సంస్కరణలన్నింటిని అమలుచేయాలి. మన వర్తక వ్యాపారాలన్నీ నడపాలి. ఆ మేరకే మనం ఎఫ్.డి.ఐ.లు అంగీకరిస్తాం, అని చెప్పి ప్రాథమిక దశనుంచే– ఒకటి నుంచే ఇంగ్లీషును మాధ్యమంగా చేయడం ప్రారంభించేశారు. అట్లా అయితేనే మన సరుకులనన్నింటినీ గ్రామసీమల వరకు తీసుకెళ్ళటానికి వీలవుతుంది. ఆ రకంగా ప్రారంభమైనదే ఈ యాత్ర. భాషల్ని దెబ్బతీసే ఈ సన్నివేశం. ఎడ్వర్డ్ ఎస్ హెర్మన్, రాబర్ట్ డబ్ల్యు మెకస్నె అనే ఇద్దరు రచయితలు 1994లో రాసిన *The Global media* అనే గ్రంథంలో దీనికి సంబంధించి, ముఖ్యంగా పి. వి. నరసింహారావుగారి కాలంలో జరిగినటువంటి విషయాన్ని గూర్చి చర్చించారు. The New missionaries of the corporate capitalism అని పేరు పెట్టి, ఈ గ్రంథంలో ఆ ఇద్దరు రచయితలు ఢిల్లీలో జరిగిన తంతును వివరించారు. అంటే; ఇప్పుడు, – మీరంతా ఇంగ్లీషు ప్రియులే కాబట్టి, మాతృభాష సంగతికి తరువాత వస్తాను.

1991 నుంచి ఇవి అమల్లోకి రావడానికి ప్రయత్నించాయి. కానీ, జాతీయస్థాయిలో అమల్లోకి రావడానికి 1994 వరకు పట్టింది. కానీ, అంతకుముందు భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రపంచబ్యాంక్ సంస్కరణలను భుజాన వేసుకున్నది. మొత్తం భారత రాష్ట్రాల్లో మొట్టమొదట Experiment చేసింది చంద్రబాబుగారే! – ఈ రకంగా తీసుకొచ్చినటువంటి వ్యవస్థ అది.

మన గ్రామసీమల వరకు కూడా ఫారిన్ సరుకుల్ని చేర్చాలంటే ఒక్కటే మార్గం అని ఆ తరువాత కొన్నాళ్ళకు ఆలోచించారు. ఒకపక్క వ్యతిరేకత వస్తోంది. మన భాషలో వ్యవహారాలు జరక్కుండా, నీ ఇంగ్లీషు భాషవల్ల మాకు అర్థంగానటువంటి Titles వ్యవహారం వస్తున్నాయి, అని అంటే– వాళ్ళు వ్యూహం మార్చేసారు. ఇప్పుడు, ఏదో వచ్చీరాని తెలుగు అయినా సరే, మొత్తమ్మీద ఈ ఉత్పత్తి ఇందుకు

ఉపయోగపడుతున్నదని ప్రజలు తెలుసుకోడానికి సహకరిస్తోంది. అయితే, మాతృభాషను వ్యాపారంగా మార్చారు. అది ఉండవలసిన రీతిలో ఉండదు. అదీ ఇప్పుడు జరుగుతున్న విషయం.

అదే విధంగా భాషలకు సంబంధించి, బ్రస్సెల్స్‌లో యూరోపియన్ దేశాలలో, అమెరికాలో బిజినెస్ మాగ్నెట్స్ వీళ్ళందరూ కూడా సమావేశమై కొన్ని సమస్యలను గుర్తించగలిగారు కానీ, మన నాయకులు – కేంద్రంనుంచి రాష్ట్రాల వరకున్న పాలకులు – మాత్రం గుర్తించే దశలో లేరు. వాళ్ళు ఏమన్నారంటే; మనం దెబ్బతింటాం! మనం భారతదేశంలో సరుకుల్ని అమ్మేసి సొమ్ము చేసుకోవాలంటే ఇందుకు మార్గం మాతృభాషలో చిన్న చిన్న హెడ్‌లైన్స్ పెట్టడం, ఆ భాషలు వాడడం మొదలైనవన్నీ చేయాల్సి ఉంటుంది. లేకపోతే మనమనుకున్న వ్యూహం నెరవేరటం కష్టమవుతుంది అని. అంతేకానీ, మాతృభాష ఒక భాషగా అసంఖ్యాక ప్రజల యొక్క మాధ్యమంగా ముందుకు వెళ్ళటానికి తగినంత ప్రోత్సాహాన్ని మాత్రం వాళ్ళు ఇవ్వడంలేదు. సరే, మన పాలకులు కూడా దానినే అనుసరించారు. దానికి తగ్గట్టుగా ప్రైవేటు స్కూల్స్, కళాశాలలు ఈ ఒరవడిని ముందు అందుకున్నాయి.

మనం దేనికీ కూడా – ఇంగ్లీషు కానీ, మరో భాషగానీ నేర్చుకోవటానికి వ్యతిరేకులం కానేకాదు. అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషాసంఘం నుంచి కూడా మనం అన్నిచోట్ల చెబుతూ వచ్చాం. నిజామాబాదులో ఒక సదస్సులో మాట్లాడుతూ ఉంటే, స్థానిక భాషలో ఏదైనా తెలిసిన పదం వాడితే మమ్మల్ని వాడనివ్వడం లేదు. మ్యానుస్క్రిప్టులోగానీ, ప్రభుత్వ డాక్యూమెంట్స్ తయారుచేసేప్పుడుగానీ తెలుగును వాడనివ్వడం లేదు అని అక్కడి వారు చెబుతూ వచ్చారు. అందువల్ల తెలుగు రాష్ట్రాల్లో కలిసి ఐదు లక్షల వరకు ఉన్న బంజారాలుకూడా మాకు స్క్రిప్టును వృద్ధిచేసి పెట్టండి అని ఎప్పటినుంచో అడుగుతున్నారు. అంటే ఈ రోజుల్లో గిడుగు రామమూర్తి పంతులులాంటి వారు ఎవరూ లేరు. ఆయన సవర భాష అభివృద్ధికి స్క్రిప్టు తయారుచేసి, వ్యాకరణం రాసి ఆ లిపి ఆచరణకు వచ్చేట్టు తోడ్పటినటువంటి మహానుభావుడు. అందుకనే భారతీయ భాషాశాస్త్రవేత్తల్లో ఆయనను మొదటి లిపి సంస్కర్తగా నిర్ధారణ చేసారు.

ఇప్పుడు ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. బ్రిటీషు వారి కాలంలో కూడా ఉంది. కాని వారి కాలంలోని S.S.C. చదివిన వాళ్ళు కూడా మాకు, మాకంటే ముందు తరగతి వాళ్ళు కూడా ఇంగ్లీషులో అద్భుతంగా మాట్లాడుతారు. ఇప్పటి M.A. Students కంటే కూడా అప్పుడు చదివిన వాళ్ళు, ఇంగ్లీషు బాగా మాట్లాడుతారు. కారణమేమిటంటే మాతృభాషలోనే వాళ్ళ విద్యాబోధనలన్నీ అమలయ్యాయి. ఎటు తిరిగి మధ్యలో – మెకాలె విద్యావిధానం వచ్చిన తరువాత చాలా మార్పులు జరిగాయి. ఎందుకంటే ఆయన ఒక సూత్రీకరణ చేసాడు, మాతృభాష వికాసం సంగతి అవతల పెట్టి. ఇక్కడ జరిగిందేందంటే బ్రిటీషువాళ్ళ– సామ్రాజ్యమంతా మనదే కాబట్టి ఇక్కడ నడవాల్సినదంతా ఇంగ్లీషే. మన ఇంగ్లీషు భాషకు అలవాటుపడిన

భారతీయులు లేదా మన ఇంగ్లీషు వస్తువులకు, మన తిండికి, ఆహార్యానికి అలవాటుపడిన భారతీయుడు మనకు శాశ్వతంగా బానిసగా ఉంటాడు – అన్నదే ఆ సూత్రీకరణ. – అక్కన్నుంచి పరిస్థితులు వేరైపోయాయి.

స్వతంత్ర ప్రభుత్వం వచ్చిన తరువాతా, ఈ ప్రపంచీకరణకు ముందూ, కొంతవరకు ఈ ప్రపంచబ్యాంకు సంస్కరణలు వచ్చేవరకు, కొంతమేరకు మాత్రమే మాతృభాషల స్థితి, ఔన్నత్యం బాగుంది. కానీ, ఆ తరువాత Investments కోసం తహతహలు పెరిగిపోయాయి. ఈ Investment తహతహ వల్ల, దేశీయ పెట్టుబడిదారీవర్గం, – ఇంకాపూర్తిగా వృద్ధి చెందనటువంటి ఒక దశలో – వాళ్ళకు; Foreign Investors కల్గిస్తున్నటువంటి సౌకర్యాన్ని మాకు కూడా కల్పించండి– అని దేబిరించాల్సిన పరిస్థితి వచ్చింది. అంటే వీళ్ళను విదేశీయులు సమ ఉజ్జీలుగా చూడటంలేదు.

వస్తు సామాగ్రికి కానీ, ఇతరత్రా సౌకర్యాలకు కానీ అలవాటుపడినటువంటి వర్గం అంతా కూడా అనేక ప్రయత్నాలు చేసారు. ఇది టాటా బిర్లాస్ Economic plan. అందువల్లనే నెహ్రూగారు కూడా ఒక మాట రాసారు. "స్వాతంత్రం వచ్చిన తరువాత విదేశీయ పెట్టుబడిదారి వర్గాన్ని మనం అడ్డుకోకపోతే, ఆపకపోతే దేశం అభివృద్ధి చెందదు. దేశీయ పెట్టుబడిదారి వర్గం కూడా అభివృద్ధి అయ్యే పరిస్థితి లేదు" – అని నెహ్రూ అంటే, భగత్‌సింగ్ ఏమన్నాడంటే– "స్వాతంత్రం వచ్చిన తరువాత దేశీయ, విదేశీయ పెట్టుబడిదారీ వర్గాలు రెండూ కలిసి దేశాన్ని నాశనం చేస్తాయ"న్నారు. సరిగ్గా ఇప్పుడు అదే జరుగుతోంది. ఇవాళ మనకు స్వతంత్ర నిర్ణయాధికార శక్తిలేదు. మన భావస్వేచ్ఛను అడ్డుకోవటానికి మాత్రం అనేకమైన వ్యూహాలు రచింపబడుతున్నాయి.

ఇందాక ప్రభాకర్ గారు కూడా New education policy గురించి ప్రస్తావించారు. జాతీయస్థాయిలో చూసినట్టయితే ఐ.ఏ.ఎస్. సర్వీసుల్లో కూడా, తెలుగు బాగా చదువుకున్న వాళ్ళున్నారు. అలాగే బాగా తమిళం నేర్చినవాళ్ళు తమిళదేశంలో ఉన్నారు. అలాగే కర్ణాటకలో కన్నడం. వీళ్ళంతా కూడా బాగా చదువుకున్నవారు. కానీ, వీళ్ళకు జాతీయస్థాయి పరీక్షలు వాళ్ళ మాతృభాషల్లో రాసి నెగ్గటానికి మాత్రం వీలులేనటువంటి పరిస్థితి ఉంది. తద్వారా ఏం జరుగుతుందీ? అటు ఉత్తరాదివాళ్ళు, లేకపోతే కేవలం ఇంగ్లీషు నేర్చుకున్నవాళ్ళకు మాత్రమే ఉద్యోగావకాశాలు దక్కుతున్నాయి. తక్కినవారంతా ఏమై పోవాలి? ఒక్క మన రాష్ట్రంలోనే Employment exchanges లో రిజిస్టర్ చేసుకున్నవాళ్ళు లక్షలమంది ఉన్నారు. వీరంతా మామూలు కార్మికులే కాదు. బాగా చదువుకున్నటువంటి వాళ్ళున్నారు. గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. వీళ్ళందరినీ ఏంచేద్దాం? బోలెడంత శక్తిని వినియోగించుకునే వ్యవసాయాన్ని పక్కన పెట్టారు. ఐ. టి.ని తీసుకొచ్చాం. అమెరికాలో, లండన్‌లో సెటిలయ్యేవాళ్ళ సంఖ్య పెరిగిపోయింది. కాని, అక్కడేంటి? ఆ కారిడార్స్ పూర్తిగా ఓపెన్ కావడంలేదు. అందుకే, అక్కడివాళ్ళు కూడా నిరుద్యోగాన్ని ఎదుర్కొంటున్నారు. అయితే, చౌకబారు వ్యవహారంగా – వారికి మన శ్రమ కావాలి కాబట్టి, ఆ పనులన్నిటినీ ఇక్కడకు తోసారు.

అంతకుముందు అక్కడ ఎగబడిజేసారు. కానీ, ఎక్కువ జీతాలు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి, మీరు ఇండియాలోనే ఉండి నేర్చుకోండి– అని చెప్పి ఇక్కడకు పంపారు. ఇప్పుడేమైంది? నిన్నగాక మొన్న ఐ.టి. ఇండస్ట్రీస్ కొన్ని తొమ్మిది, పదివేల మందిని ఉద్యోగంలోంచి తీసేయడం ప్రారంభించాయి. వీరంతా ఏమవ్వాలి? ఐ.టి. వస్తే, ఉద్యోగాలొస్తాయనేది ఒక పెద్ద భ్రమ. మొత్తం భారతదేశంలో చూసుకుం,టే మహా ఉంటే కోటిమంది ఉన్నారో లేదో – ఆ కోటిమంది కూడా ఎక్కువే! – నాలుగు సంవత్సరాల క్రితం చదివినపుడు, నలభై వేలమంది కానీ ఇప్పుడు కోటిమంది ఉన్నారంటున్నారు. ఈ కోటిమందిని కాదు, కోట్లాది మందిని వినియోగించుకునే శక్తిగల వ్యవసాయరంగాన్ని పక్కనపెట్టారు. – ఈ రకమైనటువంటి స్థితిలో ఇవాళ ఉన్నాం!

అదే విధంగా భాషా విషయంకూడా! దాన్ని ముందుకు కదలకుండా చేయడానికి ఇదొక కారణం. ఇందాక వారు చెప్పారు– విదేశాల్లో, యూరప్‌లో ఎన్నో దేశాలలో వాళ్ళ మాతృభాషల్ని అభివృద్ధి చేసుకోటానికి కృషిచేస్తున్నారని. చైనావాళ్ళు, జపాన్‌వాళ్ళు అందరూ వారి వారి మాతృభాషలగురించి జాగ్రత్తలు తీసుకొంటున్నారు. చివరకు ఇపుడు బ్రిటన్, అమెరికా ఏ స్థితికి వచ్చాయంటే చైనీస్ ఎకానమీ 2020లోపు నంబర్ వన్ అవుతుందన్నారు. జపాన్ ఇప్పుడు రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు మూడోస్థానంలో ఉన్న చైనా ఎకానమి, జపాన్ స్థానాన్ని దాటుకొని ఇంకా నాలుగైదు ఏళ్ళల్లో Number–1 Economy in the world అవబోతోంది.

మనమేమో ఇంగ్లీషుతో కొట్టుకుంటున్నాం. జర్మనీ, బ్రిటన్, అమెరికాల్లో చైనీస్ భాష నేర్పే ఐదు వందల స్కూళ్ళ చొప్పున ఇటీవలే తెరిచారు. చైనీస్ భాష నేర్చుకోడానికి. అంటే అదొచ్చినప్పటికీ కూడా వ్యాపారరీత్యా, కావలసినటువంటి భాషను నేర్చుకోడానికి బ్రిటన్, అమెరికాల్లో ఆసక్తి చూపిస్తున్నారు. అది వాళ్ళు గ్రహించారు. కాబట్టి ఇప్పటికీ కూడా పోస్ట్ గ్రాద్యుయ్యేషన్ అన్నీ కూడా చైనీస్ భాషే. కానీ ఇంగ్లీషు కూడా నేర్పుతున్నారు. ఎందుకంటే ప్రస్తుతం అమెరికన్ ఎకానమీ సాగుతోంది కాబట్టి. పోస్ట్ గ్రాద్యుయేషన్ అన్నీ కూడా చివరకు M.B.B.S. కూడా వాళ్ళు చైనీస్ భాషలోనే రాస్తున్నారు. అది దేశంమీద ఉన్న ప్రేమకు ప్రతిఫలం.

కాబట్టి, మన భాషను మనం రక్షించుకోవటమనేది మనకు చాలా ముఖ్యమైంది. ఎందుకంటే భాష లేకుండా ఏ జాతి అభివృద్ధి సాధ్యంకాదు. నువ్వు అమెరికా, ఇంగ్లండ్ వెళ్ళి సెటిల్ అయినప్పటికీ కూడా నేను తెలుగు వాణ్ణి అని భావించుకుంటే బతకలేవు. అమెరికాలో ఉన్నటువంటి అందరు కూడా ఇక్కడున్న భాషకు, సంస్కృతికీ దూరంగా ఉండటంవల్ల వారికి మక్కువ ఎక్కువై తెలుగు కళలు, నృత్య ప్రదర్శనలు అక్కడ ఏర్పాటుచేసుకుంటున్నారు. అంటే ఈ తెలుగువాడు, విదేశాల్లో స్థిరపడితే తప్ప మోక్షంలేదా? అని నాకనిపిస్తోంది– ఈ పరిస్థితినుంచి కూడా మనం బయటపడవలసిఉంది. ఇక, ఒకటి, రెండు సందర్భాలు చెప్పి నేను ఆపుతాను. News information order ఎందుకొచ్చిందంటే వాళ్ళకు మార్కెట్లు కావాలి. మార్కెట్టే

రాజకీయాలను శాసించాలి. ఆర్థిక వ్యవస్థను గానీ, సామాజిక వ్యవస్థను గానీ మార్కెట్టే శాసించాలి. – ఈ రకమైన మార్పులు మనకు చాలా ప్రమాదకరమైనవి. మన భాషలకు ప్రమాదముందని గమనించేటప్పటికే చాలాదూరం వెళ్ళిపోయాం. ఇకనుంచి step back అవటం అనేది, – ఎందుకంటే – ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉంది కాబట్టి, Foreign investments మీద ఆధారపడి ఉంది కాబట్టి, సాధ్యపడకపోవచ్చు. వాళ్ళు రానివ్వరు. మన భాషను ముందుకు వెళ్ళనివ్వరు. తూర్పు పాకిస్థాన్, అంటే– ఇప్పటి బంగ్లాదేశ్ అప్పుడు పాకిస్థాన్‌లో ఉన్నటువంటి సమయంలో, అది స్వాతంత్రం కోసం పోరాడుతున్న దశలో, బెంగాలి భాషనే మాకు మాతృభాషగా ఉండాలని పెద్దయెత్తున విద్యార్థి, ఉపాధ్యాయ ఉద్యమాలు నడుస్తున్నటువంటి దశలో కాల్పులు జరిగాయి. ఆ కాల్పుల్లో దాదాపు అరడ సుమంది చనిపోయాక యు. ఎన్. కూడా మేల్కొని, మాతృభాషా దినోత్సవంగా ఆ రోజును ప్రకటించింది – మొత్తం ప్రపంచానికి. – కాబట్టి అందరూ జాగ్రత్తపడాలి. మాతృభాషల సంరక్షణకు ఎక్కడికక్కడ కార్యక్రమాలు చేయాల్సిందిగా ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక సంస్థ అందరికి విజ్ఞప్తి చేయవలసినటువంటి పరిస్థితి వచ్చింది. ఇప్పటికీ కూడా హెచ్చరికలు చేస్తూనే ఉంది. ఎందుకంటే అదే వర్ణించినట్టుగా–'ప్రపంచభాషలు అనేటటువంటివి పాలపుంతలోని నక్షత్రాల వంటివి. కాబట్టి, మనం జాగ్రత్తపడాల్సిన అవసరం ఉంది.

ఇకముందు జరిగే ఐ.ఏ.ఎస్. పరీక్షలు మాతృభాషల్లో జరగాలి. మీరు ఎంపిక కావాలి. అటువంటి సందర్భంలో మాతృభాష మరింత వేగంగా ముందుకెళ్తుంది. కర్ణాటకలో, అదే విధంగా తమిళనాడులో, మహారాష్ట్రలో ఇటువంటి పద్ధతులు అమల్లో ఉన్నాయి. కర్ణాటకలో చూస్తే మనకున్నటువంటి ఏ.పి.పి.ఎస్.సి. అప్పుడు చాలా మంచి నిర్ణయం తీసుకుంది. ఈ ఏ.పి.పి.ఎస్.సి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తెలుగులో రాసినప్పటికీ కూడ వారికి ప్రత్యేకత ఉంటుంది. ఉద్యోగాల్లో ప్రత్యేక అర్హత ఉంటుంది అని చెప్పింది. అదే విధంగా, తరువాత కర్ణాటకలో ఈ ప్రైవేట్ స్కూల్స్ మీద కర్ణాటక ప్రభుత్వం 'కన్నడ భాష తప్పనిసరిగా ఉండవలసిందే' అని తీర్మానం చేస్తే, కొందరు దాన్ని సుప్రీంకోర్టుకెళ్ళి అడ్డుకున్నారు. సుప్రీంకోర్టులో ఉన్నవాళ్ళంతా గొప్ప గొప్ప పండితులు కదా. కానీ అదే సుప్రీంకోర్టు ఉత్తరాదిన ఉన్నటువంటి నాలుగు రాష్ట్రాలను కంట్రోలు చేయకుండా, అక్కడున్న నాలుగు రాష్ట్రాల్లో ఉన్న హైకోర్టులు వాళ్ళ స్థానిక భాషల్లో తీర్పులివ్వటం, మాతృభాషల్లో వాదప్రతివాదాలు జరగటం, తీర్పులివ్వటాన్ని అంగీకరించింది. అదే అఖిల భారతస్థాయిలో ఎందుకు అమలు జరగదు? అని ప్రశ్నించేవాళ్ళు లేరు. కర్ణాటక మాతృభాషా నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేస్తే, కన్నడ ప్రభుత్వం ఏం చేసిందంటే– ఇలా కాదని పరోక్ష పద్ధతుల్లో వెళ్ళింది. గ్రామీణ వ్యవస్థ ఆధారంగా కన్నడంలో రాసి ఉత్తీర్ణులైనవారందరికీ కూడా 5% ఉద్యోగాలు ఇవ్వడానికి నిర్ణయించింది. అప్పుణ్ణుంచీ అక్కడ agitations కూడా లేవు. చాలా తగ్గిపోయాయి. అంతే! మనకొచ్చేసరికి మన పాలకులు లొంగిపోయారు. ఇక్కడి పాలకులు అటువంటి ఒత్తిడి తేలేదు. అందుకని ఇక్కడ మాత్రం హైకోర్టు ఒక దశలో అనుకూలమైన తీర్పిచ్చింది. కానీ దాన్ని అమలు చేయలేదు. ఈ రకమైన పరిస్థితులున్నాయి. కాబట్టి, ఇప్పుడొచ్చినటువంటి విద్యావిధానంలోకూడా ఆ విధమైనటువంటి విధానాలను నర్మగర్భంగా అమలు

జరుపుతున్నారు. ఎందుకంటే అనంత వైదిక సంస్కృతంలో దాని యొక్క ఆవిర్భావాన్ని క్రీ. పూ. 1000 సంవత్సరాలుగా పండితులు నిర్ణయించారు. కానీ, తెలుగు, ఇతర ద్రావిడ భాషలన్నీ కూడా దాదాపు 3000 సంవత్సరాల నాటివే. దాన్ని పెంచి, పోషించుకోవటం మన చేతుల్లో పని. కానీ, దాన్ని ఎదగనివ్వకపోవటమనేది ఇతరుల కార్యక్రమమైంది.

మనకున్నటువంటి అనేక రకాలైన ఇబ్బందులను ఒక ఉద్యమరూపంలో ఎదుర్కొంటే తప్ప మార్పు అనేది రాదు. ఎందుకంటే చాలా ముందుకు, ఇంగ్లీషు వైపుగా వెళ్ళిపోయాం. ఏ భాషలోనూ నిష్ణాతులు లేని, ముందుకు జరగలేని పరిస్థితి. ఇవాళ, గట్టిగా మాతృభాషలో చదువుకున్నటువంటి విద్యార్థులు ఐ. ఏ. ఎస్. పరీక్షలో బాగా నెగ్గగలుగుతున్నారు. ఇది మనకు కొంతలో కొంత ఊరటనిచ్చే అంశం. ఏ.పి.పి.ఎస్.సి.లో కూడా అంతే. శాతం కొంత తక్కువ ఉండవచ్చుగానీ ఇప్పటికీ కూడా వాళ్ళే ఎక్కువ ముందు స్థితిలో ఉన్నారు.

కాబట్టి, విద్యార్థులందరుకూడా మీ మాతృభాషలో మాట్లాడటం, రాయడం ఇవన్నీ అలవాటు చేసుకోవాలి. అయితే మీ ముందున్నటువంటి అవకాశాలు, వ్యాపకాలు వాటిని ముందుకు తీసుకెళ్ళటానికి permit చేయడంలేదు. కానీ, మీరు కృషిచేసి సాధించుకోవలసిన అవసరం ఉంది. ఇతర దేశాల వాళ్ళంతా వాళ్ళ వాళ్ళ మాతృభాషలను ముందుకు తీసుకెళ్ళాలని ప్రయత్నం చేస్తుంటే, మనం వెనకడుగు వేసే స్థితి ఉంది. ఇంగ్లీషు ఇంగ్లీషు అని మీరంతా అంటున్నారు. మన భాషలకు ఇంగ్లీషు ఇప్పుడు ప్రతిబంధకంగా ఎలా తయారైందో, అలాగే, ఇంగ్లాండులో ఇంగ్లీషు స్థిరపడటానికి దాదాపు 300 సంవత్సరాల ప్రయత్నం జరిగింది. డచ్చి, ఫ్రెంచి, గ్రీకు భాషల ప్రభావం వల్ల చివరకు 16, 17 శతాబ్దాల్లోగానీ పార్లమెంటును సమావేశపరిచి ఇంగ్లీషును జాతీయ భాష చేయడానికి వీలులేకపోయింది అక్కడ.

బ్రిటీషు ప్రజలు వారి భాషారక్షణకోసం 300 సంవత్సరాలు జరిపినటువంటి పోరాటం ఎలాంటిదో మనం జరుపుతూ వచ్చిన పోరాటంకూడా అదే. కాబట్టి, మిత్రులందరూ ఆ బేసిక్సును అర్థంచేసుకొని జాగ్రత్తగా ఉండవలసిందిగా మరొక్కసారి మనవి చేస్తున్నాను. వెనుకటితరం వేరు. ఇప్పటితరంలో ఉన్నటువంటివారు వేరు. మాతృభాషయొక్క పునాది అంతగట్టిది కాబట్టి, అప్పటివాళ్ళు నాలుగేసి, ఐదేసి భాషలు నేర్చుకోగలిగారు. మాతృభాషలో వాక్య నిర్మాణం ఇంగ్లీషు భాషను నేర్చుకోవటానికి ఉపయోగపడుతుంది. ప్రయత్నించి మీరంతా సఫలమౌతారని ఆశిస్తున్నాను. మీ అందరికీ కూడా శుభాశీస్సులు తెలుపుతూ, ఈ అవకాశం ఇచ్చిన పెద్దలందరికీ, అదే విధంగా విద్యార్థి సోదరులకు నమస్కారం'

*****

# సమాపనోత్సవ ప్రసంగపాఠం

(ఆచార్య పరిమి రామనరసింహం, తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు, హైదరాబాదు విశ్వవిద్యాలయం., పూర్వనిర్దేశకులు, ఆర్. జి. యు. కె. టి. నూజివీడు, – సమాపనోత్సవంలో *భాషా పరిశుద్ధ వాదం–అభివృద్ధి కోణం* అనే అంశంపై ప్రసంగించారు. వారి ప్రసంగ పాఠాన్ని ఇక్కడ ఇస్తున్నాం.)

సభాధ్యక్షులు డా. పిల్లలమర్రి రాములుగారు, తెలుగు శాఖ అధ్యాపకులు, మిత్రులు, ఇతర అధ్యాపక మిత్రులు, విద్యార్థినీ విద్యార్థులారా! ఈ సదస్సుకు అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న డా. పిల్లలమర్రి రాములు ఒక మంచి విషయాన్ని ప్రస్తావించారు. భాషకు, సాహిత్యానికి కూడా సమానమైన ప్రాధాన్యం ఇచ్చే అధ్యాపకులు కావాలి. సాహిత్యం, భాష రెండూ జోడెద్ల బండిలాగా నడవాల్సిన అవసరం ఉంది. భాషను అధ్యయనం చేసేవారు సాహిత్యాన్ని పట్టించుకోకుండా, అలాగే సాహిత్యాన్ని అధ్యయనం చేసేవారు భాషలో వచ్చే పరిశోధనలకు తగిన గుర్తింపు, విలువ ఇవ్వకుండా కొంతకాలం గడిచింది. భారతదేశంలో అన్ని Language Departmentsలోనూ ఈ పరిస్థితి కొంతకాలం ఉంది. అయితే ఇటీవలి అవగాహనలో మార్పు వచ్చింది. ఇటీవలి కాలంలో పరిస్థితులు అనుకూలిస్తూ ఉండటంవల్ల, మీడియా కానివ్వండీ, ఇతర అనువాద రంగాలు, శాస్త్ర విజ్ఞానం వీటిల్లో వినియోగం బాగా పెరగడంవల్ల భాషలకు గౌరవం పెరిగింది.

భాషలో తగిన కృషి చేయకపోవటంవల్ల కొంత ఇబ్బందికరమైన పరిస్థితి అందరికీ ఏర్పడటం మనం గుర్తిస్తున్నాం. చాలామంది అనువాదం చేసేవారు 'మాకు సరియైన నిఘంటువు లేదండి!' అని చెప్పటం దీనికి కారణం. ఇలాంటి పరిస్థితులు భాషల్లోని అధ్యయనాన్ని, దాని ప్రాధాన్యాన్ని చాలామంది గుర్తిస్తున్నారు. భాష, భాషలో పనిచేసేవాళ్ళ వీరందరూ కూడా సాహిత్యాన్ని ప్రధానమైనటువంటి పరికరంగా, భాషను అధ్యయనం చేయవలసిన ప్రాధాన్యతను గుర్తిస్తున్నారు. ఉదాహరణకు; కొన్ని మాండలికాల్లోని భాషను మనం అధ్యయనం చేయాలనుకోండి. వెళ్ళి, అదంతా తిరిగి అక్కడ ఫీల్డ్‌వర్క్ చేసే బదులు, ఆయా రచయితలు తమ రచనల్లో మాండలిక భాషను ప్రవేశపెట్టడాన్ని మనం ఈనాడు స్వాగతిస్తున్నాం. వారి భాషను మనం ఒక పరికరంగా తీసుకునే అనుకూలత ఏర్పడుతున్నది అని నేను భావిస్తున్నాను.

సాహిత్యంలో భాష, భాషకు సంబంధించిన అధ్యయనంలో సాహిత్యానికి గుర్తింపు – అనేవి చాలా మంచి పరిణామాలు. ఆ విషయాన్ని ఈ సమావేశంలో రాములుగారు మనకు జ్ఞాపకం చేయడం సముచితంగా ఉంది. చాల ముఖ్యమైనటువంటి అంశంకూడా. సాహిత్యం వల్లనే భాష నిలుస్తుందనే చాలా విలువైన విషయాన్ని చెప్పారు. ఇందుకు వారు రెండు మంచి ఉదాహరణలను ఇచ్చారు. సంస్కృతం, తమిళ సంగీతజ్ఞులు

తెలుగును అధ్యయనం చేయడమనేది! ఇది ఒక గొప్ప అంశం! కనుక, సాహిత్యం విశ్వజనీనమై ఉన్నప్పుడు మాత్రమే నిలుస్తుంది. సార్వజనీనత మానవత్వానికి సంబంధించిన విలువలు ప్రపంచం అంతటా ఒకటే. ఎక్కడివారైనా మానవుల బాధలు, వారి ఆవేశకావేశాలు, వారి మమకారాలు ఇవన్నీ... మానవుడు అన్న తర్వాత అందరికీ ఒకటిగానే ఉంటాయి. దాన్ని తట్టిలేపేటటువంటి సాహిత్యం ప్రపంచంలో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. దానికి గుర్తింపు ఏర్పడుతుంది. గొప్ప గొప్ప కవులు– తిక్కనాదులు, గురజాడ, శ్రీ శ్రీ వంటి కవులు మానవజాతికి కావలసినటువంటి ఒక సిద్ధాంతపరమైన నేపథ్యంతో హృదయస్పర్శి సాహిత్యాన్ని అందించారు. అందువల్ల అవి బాగా నిలిచాయి. దానివల్ల భాషకు పరిపుష్టి ఏర్పడింది.

ఈ సందర్భంలో నా ప్రసంగం కూడా ఆ అంశానికి ప్రోద్బలం చేసేదే. కొంత దూరాన్వయం కూడా ఉంది. నా ప్రసంగం 'భాషా పరిశుద్ధ వాదం– అభివృద్ధి కోణం' అనే విషయంమీద. భాషలో పరిశుద్ధి ఉండాలి. భాషలో ఇతర భాషా పదాలు కలపకూడదు. భాషలో ఉన్న ఇతర భాషా పదాలు తొలగించాలి అనే ఒక కొత్త ఆలోచన మళ్ళీ తలెత్తున్నది తెలుగునాట. పూర్వం ఒకసారి వచ్చింది. తమిళనాట 60 సంవత్సరాల క్రితం అంతకంటే బలంగా వచ్చింది. అది కొంతకాలం అలాసాగి ఆగిపోయింది. ఈ అంశాన్ని నేను ప్రస్తావించదలుచుకున్నాను. ఒక పాయింటు మాత్రమే మీ ముందుకు తీసుకొస్తాను. ఇందాక మన మిత్రుడు 'P.P.T. ఉందా'? అని అడిగారు. – Power point presentation. – I don't have any power but, I have a point to make అని చెప్పాను.

ఒక పాయింటు మాత్రమే నేనిక్కడ ప్రధానంగా ముందుకు తీసుకొస్తాను. అలంకారంతో భావోద్వేగపూరితంగా చెప్పటం ఇక్కడ నా ఉద్దేశం కాదుకానీ, భాషలో ఆలంకారికతకు కూడా స్థానం ఉంది. అదే భాషను కవిత్వీకరించటానికి తోడ్పడుతుంది. అందులో విశ్వజనీనత ఉన్నప్పుడది శాశ్వతంగా నిలుస్తుంది. అయితే అభివ్యక్తిలో కూడా ఆలంకారికతకు ఒక సులువు ఉంది. అందుకని నా ఉపన్యాసాన్ని ఒక దృష్టాంతంలో మొదలుపెడుతున్నాను. పుట్టినచోట చిన్న జాలుగా మొదలై, మరెన్నో చిన్నాచితకా జాళ్ళను, వాగులను, కమ్మలను, మరికొన్నింటిని కలుపుకొని, ఒక మహానదిగా మారి, ఎడతెగక పారుతూ సాగిపోయే ఒక నదిని భాషకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సహజంగా అట్లా పారేనదిని ఇతర ప్రయోజనాలు ఆశించి ఒక ఆనకట్ట కట్టి దాని ప్రవాహ శీలతను నిలుపుదలచేసినట్లుగా, ఒక భాషలో, అప్పటికి ఏర్పడిన సాహిత్యం ఆధారంగా ఆ భాషకు వ్యాకరణాలు, నిఘంటువులు తయారుచేసి ఆ భాషయొక్క పరిణామశీలతను నిలుపుదల చేయటం జరుగుతుంది. కనుక, నదికి కట్టిన ఆనకట్టల వెనుక నిలిచిన తటాకాలవంటివే వ్యాకరణాలు, నిఘంటువులు. మళ్ళీ ఆ తటాకంలోని నీరు పైనుంచి వచ్చే నీటితో కలిసి, ఆనకట్ట యొక్క సన్నని దారులగుండా వెలువడి, ఒక సన్నని జాలుగా బయలుదేరి, ఆయా జాలులలో వచ్చి కలిసే వాగులను, వంకలను కలుపుకుంటూ పెద్ద ప్రవాహంగా మారి, మళ్ళీ నదీరూపాన్ని ధరించి ముందుకు సాగిపోయే నది వంటి పరిస్థితే భాషలోనూ చూడవచ్చు.

వ్యాకరణాలవల్ల, నిఘంటువులవల్ల స్థిరత్వాన్ని సంతరించుకున్న భాష, గ్రాంథిక భాషగా గుర్తింపబడి అందులోనే రచనలు కొనసాగుతూ ఉండగా, వాటి జోరు తగ్గి వాడుక భాషలోని అవసరాలనుబట్టి, ఇతర భాషల్లోని నుడికారాలనూ, పదసంపదను తనలో కలుపుకుంటూ వ్యావహారిక రచనా భాషగా గుర్తింపు పొంది పరిణతమైన ఆధునిక భాషగా రూపుదిద్దుకుంటుంది. ఆనకట్ట తరువాత, నది మళ్ళీ నిండుతనంతో ప్రవహించినట్టుగా, ఈ కొంతకాలంలో వచ్చిన వ్యాకరణంవల్లా, నిఘంటువుల వల్లా స్థిరత్వం పొందినా – ఆగిపోవటం కాదు – స్థిరత్వం పొందిన భాష, మళ్ళీ పరిణామశీలతను పుంజుకుంటుంది. అటువంటి పరిస్థితుల్లో, భాషా పరిశుద్ధివాదం భాషకు మేలు ఏమైనా చేస్తుందా? కృష్ణానది సముద్రంలో కలిసేచోట నాకు కృష్ణానీరే కావాలి. ఇందులోనుంచి మూసీనది వంటి ఇతర నదుల నీరు తీసిపారేసి కేవలం కృష్ణానది నీరు కావాలంటే వస్తాయా? అది ఒక ప్రశ్న.

20వ, శతాబ్ది అరవయ్యవ పడిలోని తొలి యేళ్ళలో తెలుగులో తొలిసారి తలయెత్తి, అప్పటికి సమసిపోయి, మళ్ళీ రెండుమూడేళ్ళుగా తెలుగు రాష్ట్రాల్లో షికార్లు చేస్తూ, తెలుగులోని ఇతర భాషాపదాలను ముఖ్యంగా సంస్కృత పదాలను తొలగించి, వాటి స్థానంలో అచ్చ తెలుగు పదాలను వాడాలంటున్న వాదాన్ని భాషా పరిశుద్ధ వాదం అని అంటున్నాం. శతాబ్దాలనాడే వాడుకనుంచి తొలగిపోయిన కొన్ని తెలుగు మాటలను తవ్వితీసి, కొన్ని మాటలను కృతకంగా సృష్టించి, వాటినే వాడాలని ఈ వాదం చెబుతుంది. ఇంకా చాలా ఉన్నాయి. ఇక్కడ నా పత్రంలో మాటలు, వాటి విశ్లేషణ ఉంది. అవి ఎలా ఏర్పర్చారు? దాన్ని మాత్రం ప్రస్తుతం ఇక్కడ అందించడంలేదు.

'అగవు' అంటే క్రియ. ఇప్పుడు మనం వ్యాకరణంలో వాడే క్రియాపదంఅన్న మాటను తొలగించి 'అగవు' అని పెట్టుకోవాలి. 'కట్టడ' అంటే సూత్రం. 'అనిక' 'అను' అనే ధాతువుకు '–ఇక' అనే కృత్ప్రత్యయం చేర్చి 'అనిక' అనే మాటను తయారుచేసారు. 'అనిక' అంటే 'వాచకం' లేదా 'వచనం.' 'మాసి అనిక' అంటే ప్రథమ పురుష అవుతుంది. 'మాసి' అంటే తెలియదు. మరి ఆ మాట ఎలా వచ్చిందో పరిశోధించాలి. 'పెడ' అంటే విభక్తి. విభక్తి అనే మాట సాధారణంగా విభజనకు సంబంధించింది. తమిళంలో 'వేట్రుమై' అంటారు. తమిళంలో కూడా అదే అర్థం. అంటే వేరుచేయునది. అంటే, నామవాచకం ఎన్నో పాత్రల్ని ధరిస్తుంది వాక్యంలో. వాటి స్వరూపాన్ని విభజించి చూపేది విభక్తి. దాన్ని అంతర్లీనంగా, అంతర్గతంగా వ్యక్తంచేయటానికి ఈ విభక్తి అనేది ఉపయుక్తమవుతుందని వ్యాకరణంలో మనం తెలుసుకుంటాం.

విభక్తి అనే మాటకు బదులుగా 'పెడ' అనే మాటను వాడాలని అంటున్నారు. అలాగే 'అంటిక' అంటే సమాసం అని అర్థం. ఇలా వాడాలని ప్రతిపాదనలు ఉన్నాయి. ఇంకా చాలా ఉన్నాయి. వీటి మీద కొంత చర్చ ఉంది. ఇప్పుడు ఈ ప్రసంగంలో మిగతా వాటిల్లోకి వెళ్ళకుండా వాటిని పక్కన పెడుతున్నాను. ఇలాంటి

పదజాలాన్ని (ఉన్నవాటిని) తొలగించి, – ఎందువల్లంటే – అవి సంస్కృత పదాలు కనుక, వాటిని తొలగించి ఇవి వాడాలనేది ఇక్కడ భాషాపరిశుద్ధ వాదం.

భాష సంస్కృతిలో భాగం. సంస్కృతులు స్వచ్ఛంగా ఉంటాయా? ఇచ్చిపుచ్చుకోవటాలు ఉండవా? జీవన విధానాలలో వచ్చిన మార్పులను బట్టి సంస్కృతుల్లో మార్పులు చోటుచేసుకోవా? అసలు సంస్కృతి అనే మాటకు జీవన విధానంలో వచ్చిన మార్పు అని కదా అర్థం. సంస్కృతి అంటే ప్రకృతి. ప్రకృతి అంటే ఉన్నదున్నట్టుగా ఉండటం. మనందరం కూడా ప్రకృతిగా ఉండాలంటే జంతువులు ఉన్నట్టే ఉండాలి. మనమేం చేసాం? సంస్కృతి, ఈ వస్త్రధారణ, ఇలా ఇళ్ళు కట్టుకోడం, ఇలా ఉండటాలు, చదువుకోడాలు ఇవన్నీ మనం అలవర్చుకున్నాం. అంటే ఇది సంస్కృతి. సంస్కృతి అంటే మార్పు. బి. హెచ్. కృష్ణమూర్తిగారు మన సంస్కృతిపై రాసారు. సంస్కృతి అంటే సమాజపు జీవనంలో వచ్చిన మార్పు అని కదా! నూనె దీపాలు పోయి విద్యుద్దీపాలు రావటం ఒక మార్పు. ఇది సంస్కృతిలో భాగం అవుతుంది. కావాలి కూడా.

యూరోపియన్ దేశాలవారు అమెరికాకు వలసపోయి, అక్కడ స్థిరపడిన తరువాత వారి జీవన విధానంలో పాత యూరోపియన్ పద్ధతుల్లో – అక్కడ పాటించటానికి వీలులేనివి జారిపోగా – అక్కడికి తగిన కొత్త విధానాలు ఏర్పడి American culture అనే కొత్త సంస్కృతి ఏర్పడింది. కొత్త మార్పులు ఏర్పడి అవి వారి పాత సంస్కృతిలో కొన్నిటితో కలిసి, కొత్త సంస్కృతిగా అది కొనసాగుతుంది. అలాగే భారతదేశంనుంచి మారిషస్ లాంటి చిన్న చిన్న ద్వీపాలకు Colonial period లో తీసుకుపోబడినటువంటి ప్రజలందరూ కూడా ఇప్పుడు అక్కడ కొత్త సంస్కృతిని అలవర్చుకొని, వారి జీవన విధానంలో వచ్చిన కొత్త మార్పులను కొత్త సంస్కృతిగా వారు గ్రహించి, చక్కగా ముందుకు వెళుతున్నారు. ఇలా సంస్కృతిలో కొత్త మార్పులను ఆహ్వానించటం, అంగీకరించడం, ఆచరించడం వల్లనే ఇతర దేశాల్లో స్థిరపడిన భారతీయులు అభివృద్ధిని సాధించారు.

కొత్త జీవన విధానంలో ఇమడని పాత సంస్కృతికి చెందిన పద్ధతులు మారకపోతే అభివృద్ధి కుంటుపడటాన్ని ఎన్నో సమాజాల్లో మనం చూడవచ్చు. ప్రధానంగా ఆదిమ సమాజాల్లో, సంస్కృతిలో వచ్చే మార్పులు వస్తు సంస్కృతిలో ఎక్కువగానూ, ఆచార సంస్కృతిలో తక్కువగానూ ఉంటాయి. అయితే భాష, ఆచార సంస్కృతికి చెందినది కనుక, మార్పులు తొందరగానూ, ఎక్కువగానూ ఏర్పడవు. వాటిని ప్రజలు కూడా అడ్డుకుంటారు. దీనికి కారణం ఆచార సంస్కృతే నిజమైన సంస్కృతి అని భావిస్తారు. వస్తు సంస్కృతిలో వచ్చే మార్పులను అడ్డుకోవటానికి ప్రయత్నించరు. బస్సులు, రైళ్ళు ఆపేసి ఎడ్లబండ్లలో ప్రయాణం చేయాలని అనుకోరు. ఆ విధంగా సంస్కృతిలో వచ్చే మార్పును మనం స్వాగతిస్తాం. స్వాగతిస్తేనే మనం అభివృద్ధి సాధిస్తాం. కనుక ఈ పత్రంలో నేను చెప్పదలుచుకున్న అభివృద్ధి వ్యూహం ఏమిటంటే ఈ పరిశుద్ధి వాదాన్ని మనం గణించకూడదు అనేదాన్ని ఒక వ్యూహంగా భావించాలి.

గత శతాబ్ది మొదటి భాగంలో తమిళంలో వచ్చినటువంటి భాషా పరిశుద్ధ వాదం, ఆర్య జాతి వ్యతిరేకతవల్ల, సంస్కృత భాషమీద వ్యతిరేకతవల్ల వచ్చింది. తెలుగులోనూ దాని మూలాలు అటువంటివిగానే కన్పిస్తున్నాయి. నిరూపణ కాకుండానే బహుళ ప్రచారం పొందిన ఆర్యుల దండయాత్ర సిద్ధాంతం తెచ్చిన తంటాలు ఇవి. తమిళంలో వచ్చిన పరిశుద్ధి వాదం తమిళంలో ఉన్న సంస్కృత తద్భవాలను ఎంతవరకు తొలగించగలిగిందో పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. ఒక గంటసేపు తమిళంలో ప్రసంగిస్తే అందులో ఎన్ని సంస్కృత పదాలు ఉన్నాయో గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. సంస్కృత పదాలు అంటే; మనం తత్సమాలనే సంస్కృత పదాలనుకుంటాం సాధారణంగా. మన ప్రాచీన వ్యాకర్తలు కూడా తద్భవాలను అచ్చ తెలుగులో భాగంగా గ్రహించారు. 'సంస్కృత సమేతరంబగు భాష అచ్చయనంబడు' అని ఆచ్చిక పరిచ్చేదంలో మొదటి సూత్రంలో చెప్పారు. అంటే తద్భవాలు తెలుగు పదాలుగానే గ్రహించబడ్డాయి. తెలుగులో జీర్ణించుకుపోయిన పదాలుగా గ్రహించబడ్డాయి. కాబట్టి, అవి ఇతర భాషలనుంచి గ్రహించటమనేది ఒక వెసులుబాటు. అది అభివ్యక్తిలో వచ్చిన మార్పులను తనలో చేర్చుకొని ప్రయోగించటానికి అది ఒక సులువు. దాన్ని మనం కాదంటే ముందుకు పోలేం. కాబట్టి, ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యవహర్తలు అవి సంస్కృత తద్భవాలు అనే తెలివిడి లేకుండానే వాటిని విరివిగా వాడటం మనం చూడొచ్చు.

నిజానికి, వాడుకలో ఉన్న ఆంగ్ల, సంస్కృత పదాలకు బదులుగా వాడుకలో ఉన్న తెలుగు పదాలను ఉపయోగించటం ఆహ్వానించదగిందే. ఉన్న పదాలను కాదని 'పుడ్డు తినొస్తాను' ఇట్లాంటి మాటల్ని మనం అడ్డుకోవాలి. మనం చక్కగా వాడుకునేటటువంటి 'అన్నం' కానివ్వండి, 'బువ్వ' కానివ్వండి... ఇలాంటి వాడుకలో ఉన్న మాటలను కాదని, మనం కొత్తగా మాటల్ని తీసుకురావక్కర్లేదు. కాకపోతే కారు, బస్సు ఇలాంటివి వాటిని, ఇవాళ మనం కాదు అని అనలేం. ఆ వస్తువు మనకు వచ్చినప్పుడు వాటికి మనం కొత్తపదం పెట్టుకోని ఉండవలసింది. అప్పుడు ఆ వస్తువుతోపాటు ఆ పదంకూడా మనలో జీర్ణించుకుపోయేది. అలా జరక్కపోవటంవల్ల ఇవాళ మనం కళ్ళు తెరుచుకొని అయ్యో! చాలా ఇంగ్లీషు మాటలు వచ్చి చేరిపోయాయే అంటూ, వీటికోసం మళ్ళీ కొత్త తెలుగు మాటలను తయారుచేయటమనేది సరైన పద్ధతి కాదని నా భావం. కనీసం ఆంగ్ల, సంస్కృత పదాలకు బదులుగా వాడుకలో ఉన్న తెలుగు పదాలను ఉపయోగించటం ఆహ్వానించదగిందే. అది కనీసం ఏదో ఒక ప్రాంతంలోనైనా వాడుకలో ఉండటం అనుకూలంగా ఉంటుంది. ఎక్కడో చోటుండాలి. అంతేకానీ ఇవాళ కావాలని మనం ఆ ధాతువును ఒకటి ఇంకా ఏదో కృత్ప్రత్యయం అతికించి 'అనిక' ఇలాంటి వాటిని తయారుచేయటమనేది సమంజసం కాదు. సరికాదు. భాషయొక్క నడివడికకు అది కృత్రిమత్వాన్ని చేకూరుస్తుంది. అంతేతప్ప సౌకర్యాన్ని కల్గించదు. తెలుగులో పదాలున్న సందర్భంలో కూడా, పాండిత్య ప్రకర్షకోసమో, మరేతర కారణాలవల్లనో సంస్కృత పదాలను వాడటాన్ని వ్యతిరేకచవలసిందే. అదే విధంగా ఆంగ్ల పదాల వాడకాన్ని కూడా. సులువుగా తెలుగు మాట వాడటానికి అవకాశం ఉన్నప్పుడు, కావాలని ఇంగ్లీషు మాట వాడటాన్ని అడ్డుకట్ట వేసుకొని ఆపుకోవచ్చు. అంతేకానీ

కావాలని మనం ఇంగ్లీషు మాటల్ని ప్రమోట్ చేయడం కొరకే వాడుతున్నట్లో, లేకపోతే నాకు ఇంగ్లీషు వచ్చు అని చెప్పుకోవటం కొరకు వాడుతున్నట్లు ఉండకూడదు.

ఇక, ఆధునిక యుగంలో ఇతర భాషలనుంచి పదాలను తీసుకోని భాషలు లేవనే చెప్పాలి. ఆధునిక భాష అంటే, ఆధునిక జీవన విధానం కలిగిన సమాజాల భాష. మిక్కిలిగా అభివృద్ధి చెందిన ఆంగ్లానికి పదాలను అందించని భాష లేదు ప్రపంచంలో. కనుక, ఆ పదాలనన్నింటినీ ఇప్పుడు తొలగిస్తే ఇంగ్లీషులో అసలు పాఠం కూడా చెప్పలేరు. సైన్స్ పాఠాలు అసలు చెప్పలేరు. ఇంగ్లీషును తీసి అవతల పారేయవలసిందే. అవన్నీ పోతాయి. బహుశా ఈ పరిశుద్ధవాదం ఇంగ్లీషులో ఉన్న పదాలను తొలగించాలని పెడితే, అప్పుడు ఇంగ్లీషును వదిలేసి మన తెలుగులో మనం పాఠాలు చెప్పుకోడానికి ఉపయోగించొచ్చేమో! అందుకు ఉపయోగపడుతుందేమో అందరూ కలిసి అలా ప్రయత్నం చేస్తే!

అన్నం, సాయంత్రం, ప్రాణం, దేవుడు, రైలు, బస్సు, కారు మొదలైన పదాలు వాడేవారిలో అవి పరభాషాపదాలు అనేటటువంటి స్పృహ ఉండదు. అసలు పదాలు మాత్రమే కాదు. భాషలోని అభివ్యక్తిలో కూడా కొత్త కొత్త మార్పులు చోటుచేసుకుంటాయి. వాటికి కూడా సమాజంలో వచ్చిన కొత్త అవసరాలతో పాటు ఇతర భాషలలోని అభివ్యక్తులే కారణం. సాధారణంగా భాషలోకి వచ్చిన ఇతర భాషా పదాలు చాలావరకు ఆ భాషల్లోని ఉచ్చారణా మర్యాదలకు అనువైనవిగా ఉంటాయి. తెలుగులో మహాప్రాణాలు లేవు అనేది ఒక అపవాదం. అయినా మహాప్రాణ వర్ణాలున్న తత్సమ పదాలన్నింటికీ తద్భవాలు కూడా ఉన్నాయి. ప్రకృతి, వికృతులు అనేవి చిన్నప్పుడు స్కూళ్ళలో చెప్పేవారు. వాటిని కూడా కావ్యాలలో వాడటం చాలా గౌరవప్రదంగా గ్రహించటం జరిగింది. తద్భవాలు తగ్గించాలి. తద్భవాలు వాడకూడదు. తద్భవాలు వాడితే కావ్య గౌరవం తగ్గుతుందని ఎవరూ ఎక్కడా చెప్పలేదు.

సంస్కృత సమాసం అయిన తరువాత మంచి తెలుగు పలుకుబడి పద్యంలో కనుక కనిపించినపుడు మనం ఎంతో ఆహ్లాదాన్ని అనుభవిస్తాం. అంటే ఒక రిలీఫ్ అన్నమాట. 'తల్లిమదేక పుత్రక రెండు కళ్ళు కానదు మూడుకాళ్ళ ముసలి' ఈ విధంగా సంస్కృతంలో సమాసాలతో నింపేస్తూ రాసేటటువంటి శ్రీనాథుని రచనల్లో అక్కడక్కడ మనకు ఇట్లాంటివి కనిపిస్తాయి. అప్పుడు చాలా రిలీఫ్ పొందుతామే తప్ప, అరే! ఇక్కడ తెలుగు వాడాడు. ఈ పద్యానికి గౌరవం తగ్గించాలి, అని ఎవరూ ఏ కాలంలోనూ ఎప్పుడూ అనుకోలేదు. అయితే అలాంటి సంస్కృత ప్రయోగాలకు కారణమేమిటి? కొంత ప్రకర్ష కావచ్చు. దాన్ని మనం ఇవాళ కొందరు అలా రాసినా, కొందరి కావ్యాల్లో చక్కని తెలుగు, సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా రాసినటువంటి ఇటీవలి కావ్యాలున్నాయి. ప్రాచీన కావ్యాలున్నాయి.

మహాప్రాణ వర్ణాలున్న తత్సమ పదాలన్నిటికీ అల్పప్రాణాలతో తద్భవాలు కూడా ఏర్పడి ఉన్నాయి. వ్యాకర్తలు తద్భవాలను అచ్చ తెలుగుగానే గ్రహించటాన్ని మనం గుర్తుచేసుకోవాలి. తమిళంలో ఉన్నటువంటి

భాషావాదం ఆ కాలంలో ఎలా ఊపందుకుంది? తరువాత ఎందుకు వీగిపోయింది? తమిళంలో ఈనాడు తద్భవాలను, వాళ్ళకు తెలియకుండానే ఏ విధంగా ఉపయోగిస్తున్నారో కొంత వివరించేప్రయత్నం చేశాను. ప్రస్తుతం ఉన్న భాష అభివృద్ధి చెందాలంటే, సులువుగా అందరికీ అర్థమయ్యే విధంగా ఉండాలంటే, తెలుగు కానివ్వండీ, తెలుగులో జీర్ణించుకుపోయిన ఇతర భాషా పదాలు కానివ్వండీ, అవి తెలుగు పదాలుగానే గ్రహించి వాటిని వాడుక చెయ్యాలి. అంతేకానీ, ఇవాళ పరిశుద్ధవాదం అనే పేరుతో, భాషలో ఉన్న ఇతర భాషల పదాలనన్నింటినీ తొలగించాలనుకోవటం భాష అభివృద్ధికి ఏ విధంగానూ తోడ్పడదు అనే అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.'

*****

# 1.భాష - ఆర్థిక వ్యవస్థ - సామాజిక సంబంధాలు

ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు
అనువర్తిత భాషాశాస్త్రం మరియు అనువాద అధ్యయన కేంద్రం, (CALTS)
హైదరాబాదు విశ్వవిద్యాలయం.

*భాషలు ప్రపంచ సాంస్కృతిక వారసత్వ ఆనవాళ్లు.*
*జనం ఆలోచనలనూ జీవన విధానాన్నీ ప్రతిబింబించేవి భాషలే.*
*చారిత్రిక సాంస్కృతిక వైవిధ్యంలో భాషల పాత్ర కీలకం.*
*భాషాధ్వంసం జీవ ధ్వంసమే.*
*జీవ వైవిధ్యంతోనే సృష్టి మనుగడ, భాషావైవిధ్యంలోనే మానవ మనుగడ.*
*భాషావైవిధ్యం ఉపాధి అవకాశాలను పెంచుతుంది.*
*అమ్మ నుడితోనే ఆకలి అంతం.*

**1.0 పరిచయం:**

సమాజంలో భాషకూ సంపదకూ అవినాభావ సంబంధం ఉంది. భాషతో సంపదను సృష్టిస్తాం. ఇది, భాషను ప్రత్యేక పరిస్థితులలో వాడే ఉపాధ్యాయులూ, రచయితలూ, పాత్రికేయులూ, నటులూ మొదలైనవారికి మాత్రమే పరిమితం కాదు. భాషను వాడేవారందరికీ సంబంధించినది. బతకడానికి చేసే ప్రతి పనీ సంపద సృష్టితో ముడిపడివున్నదే. ఈ నేలపై బతికేవారందరూ సంపద సృష్టిలో పాలుపంచుకొనేవారే. సంపద సృష్టికి భాష ఒక ప్రధాన సాధనం. భాషలు సమాజంలోని ఆర్థిక లావాదేవీలను ప్రభావితం చేస్తాయని చెప్పడానికి వేరే రుజువులు అవసరంలేదనుకుంటాను. అదేవిధంగా, సమాజంకూడా భాషకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలపై ప్రభావం చూపించవచ్చు. ఇంకా చెప్పాలంటే సమాజంలోని వ్యక్తుల ఆర్థిక పరిస్థితి భాషతో ముడిపడివుంటుంది. ఈ సందర్భంలో భాషల ఆర్థిక విలువల గుర్తింపు అవసరం. ప్రతి భాషకూ దాన్ని మాట్లాడే సమాజంలో అంతర్లీనంగా ఒక నిర్దిష్ట విలువ ఉంటుంది. ఒక ప్రత్యేక దృక్కోణంలో, భాషను వ్యక్తి ఆర్థిక సామర్థ్యానికి ప్రతీకగానూ సామాజిక శక్తిగానూ పరిగణించాలి.

భాషాపరమైన విలువలలో అనేక ఆర్థిక అంశాలు ముడిపడి ఉన్నాయి. ప్రతి వ్యక్తికీ భాష ఒక నిధి వంటిది. భాష వ్యక్తినీ సమాజాన్నీ కలిపివుంచుతుంది. సామాజిక వ్యవస్థకు భాషే పునాది. వ్యక్తికీ ఆర్థికవనరులకూ మధ్య సంబంధాలలో భాషకు సంబంధించిన విధి విధానాలు ఉన్నాయి. ఒక క్రమబద్ధమైన రీతిలో భాషకూ ఆర్థికవ్యవస్థకూ మధ్య అనుబంధం ఉంటుంది. ఇందులో ఒక సైద్ధాంతిక భావన ఉంది. కొన్ని భాషలు మరికొన్ని భాషల కంటే ఎందుకు ఎక్కువ అవసరం అనిపిస్తాయి? కారణం వాటిమధ్యనున్న ఆర్థిక

వ్యత్యాసాలు కావచ్చు. భాషలమధ్యనున్న ఈ ఆర్థిక వ్యత్యాసాల ప్రభావం ఆ సమాజాలపై ఉంటుంది. భాషల ఎంపికలో సూక్ష్మ ఆర్థిక ప్రయోజనాలు ఇమిడి ఉంటాయి. భారతదేశంలాంటి మిశ్రమ సామాజిక నేపధ్యంలో, సమాజంలోని చిన్నా పెద్దా ఆర్థిక విషయాలూ వాటి ప్రయోజనాలు విభిన్న భాషా సమూహాల పరస్పర ఆమోదంతో వ్యక్తం చేయబడతాయి. భిన్న భాషా సమూహాల పరస్పర ఆమోదం ఫెడరల్ వ్యవస్థకు ఆయువుపట్టు. అట్లాగే, భాషలకు సంబంధించిన ఆర్థిక విధానాలు సమాజాలలోని జాతులూ – భాషల సహజీవనాన్ని ప్రభావితం చేస్తాయి. జాతులూ తెగల వైవిధ్యాన్నీ, అల్పసంఖ్యాక భాషల ప్రోత్సాహానికి దోహదం చేసేవీ భాషలమధ్యనున్న ఆర్థిక సంబంధాలే. సమాజపు ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభం భాష. భాషలకు వాణిజ్యపరమైన సామర్థ్యం ఉంటుంది. అంటే సమాజంలో స్థానిక వాణిజ్య శక్తులు బలపడడానికి స్థానిక భాషల ఆర్థిక స్థాయి పెరగాలి. స్థానిక భాషల ఆర్థిక స్థాయిలో పెరుగుదల ఆ సమాజపు ఆర్థిక శక్తికి నిదర్శనం. సమాజంలోని విస్తృత ఆర్థిక వ్యవస్థకు పరోక్షంగా భాషే ఆధారం. సమాజంలోని వ్యక్తులమధ్య సంబంధాలు భాషా పరంగా ముడిపడి ఉంటై. అంటే సమాజపు ఆర్థిక వ్యవస్థకు భాషే పునాది. భాషా సంస్కృతులు ఒక సమాజపు ఆర్థిక పురోభివృద్ధిని ప్రభావితం చేయగలవు. బహుళ సాంస్కృతిక సమాజాలలో, భాషా ప్రణాళికలూ భాషా ప్రయోజనాలూ సామాజిక ఆర్థిక కోణంలో ప్రత్యక్ష సంబంధాలకు సాధనాలుగా ఉపయోగపడుతున్నాయి.

## 2.0 అశాస్త్రీయ బోధనాపద్ధతి – ఇంగ్లీషు మాధ్యమం:

బోధన అనేది మాతృభాషలో జరగడం సహజం. అట్లాకానిది అసహజం. మాతృభాషలో లేని బోధన అశాస్త్రీయం, అనాగరికం. బోధన మాతృభాషలోనే ఉండాలి అనేందుకు కారణాలు అనేకం ఉన్నాయి. విద్యార్థులు మాతృభాషలో నేర్పు, పటిమ కలిగిఉంటారు. మాతృభాషలో మాట్లాడేందుకు ఎట్లాంటి అరమరికలూ, బెరుకు ఉండవు. మనోనిబ్బరం, ఆత్మవిశ్వాసం కలిగిఉంటారు. మాట్లాడేటప్పుడు తత్తరపాటు సిగ్గుపడటం ఉండదు. ప్రశ్నించడం మాతృభాషతోనే మొదలవుతుంది. మనోవైజ్ఞానిక భాషాశాస్త్ర సిద్ధాంతాల ప్రకారం పసివయసులో నేర్చిన భాష విద్యాబోధనకు అన్ని విధాలా అనువైనది. ఇక బోధనా భాషగా అధిక సంఖ్యాకుల మాతృభాష ఉండటం సహజం. ప్రజల భాషలో బోధన ప్రజాస్వామిక భావనకు ఆలంబన. దీనికి విరుద్ధ భావనే పరభాషలో విద్యాబోధన. విదేశీభాషలో విద్యాబోధన అనుచితం. ఇప్పటివరకూ అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలోనూ పాఠశాలవిద్య మాతృభాషలోనే కొనసాగిస్తున్నారు. ఇదే సామాజిక, పౌర న్యాయ సూత్రాలకు అనుగుణంగా నడిచే పద్ధతి. ఐక్యరాజ్యసమితి విద్యా, వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ కూడా ప్రభావశీలకమైన, ప్రయోజనకారకమైన విద్యకు మాతృభాషా మాధ్యమమే కీలకమని చెబుతోంది. అంతేకాదు, పాఠశాలలో బోధనా భాషగా మాతృభాష లేనప్పుడు, పిల్లలు బడిమానేయడం లేదా మొదటి తరగతులలోనే తప్పటం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా, ఇప్పటివరకూ జరిగిన ఎన్నో పరిశోధనలు, పిల్లలు తల్లి ఒడినుండి బడికి చేరేటప్పుడు చదువుకు సరైన భాష మాతృభాషే అని నిరూపిస్తున్నాయి (యునెస్కో, *2008* ఎ). తల్లిదండ్రుల డిమాండు ఉందంటూ, కొన్ని విద్యా వ్యవస్థలలో కొన్ని సార్లు మాతృభాషకాని భాషలలో

బోధన నిర్ణయం సమర్థనీయంకాదు. ఇట్లాంటి బోధన పద్ధతులు, మాతృభాషలను మినహాయించడం కాదు ఆ భాషలను మాట్లాడే పిల్లలనుకూడా బోధననుండి తప్పిస్తున్నట్లు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా అన్నమాటలు మనం ఇక్కడ గుర్తుంచుకోవాలి, *"మీరు ఎవరికైనా వారికి అర్థమయ్యే భాషలో చెప్పితే, అది వారి తలకు ఎక్కుతుంది! నిజమే, కానీ మీరు వారి భాషలో చెప్పితే మాత్రం గుండెలకు హత్తుకుంటుంది."*

ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో ఉన్నత విద్యా మాధ్యమంగా మాతృభాషకు బదులు పరిధులు లేని ప్రత్యామ్నాయంగా నేడు ఆంగ్ల భాషను ఎంపిక చేసుకోవడం రేపటి ఒక చారిత్రక తప్పిదం అవుతుంది. సామాజిక, మానవీయ శాస్త్రజ్ఞులూ విద్యావేత్తలూ, పరిశోధకులూ ప్రాథమిక విద్యా మాధ్యమంగా ఆంగ్లాన్ని మాతృభాషా స్థానంలో నిల్పే ప్రయత్నం తప్పు అని భావిస్తుండగా కొందరు మాత్రం ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యనూ ఎప్పటికప్పుడు విస్తరిస్తున్న ఆంగ్ల మాధ్యమ పాఠశాలలనూ చూపించి ఇంగ్లీషుమాధ్యమాన్ని సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, ప్రభుత్వాలు కేవలం డిమాండు–సరఫరా విధానాన్ని అమలుచేసే సంస్థలుగా కాక భవిష్యత్తులో సమాజానికి ఏది మంచిదో అది ఆలోచించి చేసే సంక్షేమ ప్రభుత్వాలుగా ఉండాలి. ధూమపానం, మద్యం వినియోగం వంటి అనారోగ్య అలవాట్లకు అత్యంత అధిక డిమాండ్ ఉన్నా మనం వాటిని నియంత్రణలో పెట్టను వెనుకాడడం లేదు గదా. మరి భాషావిధానంలో సహజ సూత్రాలకు విరుద్ధంగానూ సమాజ సంక్షోభానికి దారితీసే అనారోగ్య పద్ధతులను ఎందుకు అనుమతిస్తున్నట్లు. భాషా సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం కోసం ఎందుకు సంప్రదించటం లేదు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఆంగ్లభాషా మాధ్యమంతో ఏక భాషావిధానాన్ని అమలుపరచడం ప్రభుత్వాల హ్రస్వదృష్టి విధానానికి ఇది నిదర్శనం. ఇది ఒక దేశం పట్ల ఆ దేశ ప్రజల పట్ల అనాలోచిత ప్రవర్తనే.

**2.1 ముందుచూపు మందగించిన ప్రభుత్వవిద్యావిధానం:**

గత ప్రభుత్వాలు, విద్యా విభాగంలో తమ బాధ్యతను తగ్గించుకొనేందుకు ప్రైవేటు యాజమాన్యంలో ఇంగ్లీషు మీడియంకు అపరిమితంగా ముందూ వెనుకలు చూడకుండా అనుమతులు మంజూరు చేశాయి. 2003 నుండే మునిసిపాల్టీ, ప్రైవేటు యాజమాన్య స్కూళ్లలో ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టేందుకు మొదలు పెట్టారు. ఇప్పటికే ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న 95 శాతం స్కూళ్లు ఇంగ్లీషుమీడియంలోనూ, 98 శాతం ప్రభుత్వ స్కూళ్లు తెలుగుమాధ్యమంలోనూ నడుస్తుండగా, వాటిల్లో ప్రైవేటు (ఇంగ్లీషు మీడియం) స్కూళ్లు అన్నీ పట్టణాలలోనూ, తెలుగు మీడియం స్కూళ్లలో చాలాభాగం పల్లెటూళ్లలోనూ ఉన్నాయి. ఐతే, పల్లెటూళ్లలో ఉన్న చిన్నకారు రైతుకుటుంబాలూ వ్యవసాయ కార్మిక కుటుంబాలూ సాంప్రదాయవృత్తులవారూ షెడ్యూల్డు కులాలూ తెగల కుటుంబాలకూ చెందినవారు ఆంగ్లభాషామాధ్యమంలో చదివే సదుపాయం లేనందువలననూ, అట్లాంటి ఆంగ్లభాషా మాధ్యమ సదుపాయాన్ని పల్లెటూళ్లకు విస్తరించే విధంగా ప్రభుత్వ స్కూళ్లలో కూడా ఆంగ్ల

మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలనుకున్నారు. ఈ ఆలోచన వచ్చిందే తడవుగా 'సక్సెస్' ప్రణాళిక పేరుతో ఇంగ్లీషు మీడియంను అమలుచేసేందుకు వీలుగా, ఉన్న ఇంగ్లీషు మీడియమ్ స్కూళ్ల పని బావుంది అంటూ తీర్మానించారు. కానీ ఇట్లాంటి కీలక తీర్మానానికి ముందస్తుగా ఎలాంటి నివేదికనూ తయారుచేయించినట్లు లేదు. దీనికి అనుగుణంగా, 2008 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక జి.ఓ.ను (ఎమ్.ఎస్.నం. 76) విడుదలజేసింది. దాని ప్రకారం, 6500 స్కూళ్లలో ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలి అని నిర్ణయించింది. ప్రైవేటు యాజమాన్యంలో వచ్చే ఉద్యోగావకాశాలను అందుకునేందుకు వీలుగానూ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకొనేందుకు వీలుగా ఆంగ్లమాధ్యమం అవసరం అంటూ తేల్చేసింది.

## 2. 2 ఆంగ్లమాధ్యమంతో విద్యాబోధన- అక్షరాస్యతకు అడ్డుగోడ:

తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 2011–12 గణాంకాల ప్రకారం 1 వ తరగతిలో 15 లక్షలకు పైగా పిల్లలు ప్రవేశం పొందుతుంటే 8 వ తరగతికి చేరుకొనేటప్పటికి 15%, 10 వ తరగతికి 28%, 12వ తరగతికి చేరుకొనేటప్పటికి 46% మంది బడి మానేస్తున్నారు. 6, 9, 11 తరగతులలో చాలా స్కూళ్లలో ఇంగ్లీషు మాధ్యమం ప్రవేశపెట్టడమే బడిమానేసేవారి సంఖ్య పెరుగుదలకు కారణం. అంటే మన జనాభాలో 1వ తరగతినుండి 12వ తరగతివరకూ చదివేవారు మొత్తం 1 కోటీ 87 లక్షలకుపైగా ఉండాల్సివుండగా వీరిలో బడిమానేసేవారు షుమారు 40 లక్షలమంది వరకూ ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో బడిమానేసెయ్యడానికి బలవత్తరమైన కారణాలలో ఒకటి ఇంగ్లీషు మాధ్యమం. 2003–4 సంవత్సరాలలో 6, 9, 11 తరగతులలో ప్రవేశపెట్టిన ఇంగ్లీషు మాధ్యమమే ప్రధానకారణం. లక్షలాదిగా బడిమానేసిన పిల్లలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకూ, పట్టణ మురికివాడలలో ఉంటున్న పేద కుటుంబాలకు చెందినవారు అని గణాంకాలు తెలుపుతున్నాయి. అయితే, అక్షరాస్యత తక్కువ ఉన్న ఇతర రాష్ట్రాలలోకూడా బడిమానేసే పిల్లలు ఎక్కువ ఉన్నచోట ఆంగ్లమాధ్యమాలు ఎక్కువ ఉండడం కనిపిస్తోంది. ఆంగ్లమాధ్యమం– బడిమానేయటం– నిరక్షరాస్యతల మధ్య ఒక సూత్రప్రాయ సంబంధం ఉన్నట్లు కనబడుతోంది. ఇది వెనుకబడిన వర్గాలూ, పేద కుటుంబాల పిల్లలు ఇంగ్లీషు మీడియం క్లాసునుండి ఇంటికి వచ్చినతర్వాత మళ్లీ క్లాసుకు వెళ్లేవరకూ వారు ఇంగ్లీషులో నేర్చినవిషయాలకు ఎట్లాంటి సహాయక ప్రోత్సాహకాలు అందకపోవడమూ, క్లాసులోనే నాణ్యతలోపించిన ఇంగ్లీషు మాధ్యమ బోధనలూ కారణాలు.

తెలుగు రాష్ట్రాలలో వివిధ మాధ్యమాలలో విద్యాబోధనకూడా ఇదే విషయాన్ని గుర్తుచేస్తోంది. 5వ తరగతినుంచి 6వ తరగతిలోకి ప్రవేశించే విద్యార్థుల సంఖ్యలో తెలుగు మాధ్యమంలో గణనీయమైన తరుగుదల కనిపిస్తోంది. ఐతే ఇందులో ఒక విశేషం ఏమంటే ఈ తరుగుదలకు సమాంతరంగా ఆంగ్లమాధ్యమంలో ప్రవేశంపొందుతున్నవారి సంఖ్య పెరుగుదలకు దరిదాపుల్లో ఉంది. అంటే ఆరవతరగతిలో తెలుగు మాధ్యమ ప్రవేశాలు తగ్గించివేశారన్నమాట. తెలుగుమాధ్యమ బడులను తగ్గించడమూ తెలుగుమాధ్యమ ప్రవేశాలను

కుదించివేయడంతో ఇంగ్లీషు మాధ్యమ ప్రవేశాలు ఊపందుకున్నాయి అని చెప్పాలి. దీన్ని ఈ కింది పట్టిక నిరూపిస్తోంది. అంతే కాదు ఆంధ్ర ప్రదేశ్లో 5వ తరగతినుండి 6వ తరగతికి తెలుగు మాధ్యమంలో ప్రవేశానికిలో 24 శాతం పైగా తరుగుదల ఉంటే అదే ఇంగ్లీషు మాధ్యమంలో 21 శాతం పెరుగుదల కనిపిస్తోంది. తెలంగాణలో అయితే తెలుగు మాధ్యమంలో 17 శాతం తగ్గితే ఇంగ్లీషు మాధ్యమంలో 11 శాతం పెరిగారు. తెలుగు మాధ్యమంలో తరుగుదల, ఇంగ్లీషు మాధ్యమంలో పెరుగుదల, తగ్గిన తెలుగు మాధ్యమ పాఠశాలలనూ, ప్రవేశాలనూ సూచిస్తుంది. ఈ అంచనా సరైనదేనని 6వ తరగతినుంచి 10వ తరగతికి తెలుగు మాధ్యమంలో ప్రతి ఏడాదికీ తరుగుదల గణనీయంగా తగ్గితే, ఆంగ్ల మాధ్యమంలో మాత్రం తరుగుదల గణనీయంగా పెరిగింది. ఆంధ్ర ప్రదేశ్లో తెలుగు మాధ్యమంలో 6 నుంచి 10వ తరగతి వరకు 14 శాతం దాకా తరుగుదల కనిపిస్తే ఇంగ్లీషు మాధ్యమంలో మాత్రం 31 శాతం పైగా తరుగుదల కనిపిస్తోంది. అంటే ఇంగ్లీషు మీడియంలో చేరినవాళ్ళు 30 శాతందాకా మధ్యలో ఆపేసి వెళ్లిపోతున్నారన్నమాట. ఇదే వైపరీత్యం తెలంగాణలో ఇంకా ఎక్కువగా కనబడుతోంది. తెలంగాణలో తెలుగు మాధ్యమంలో తరుగుదలకు బదులు పెరుగుదల, ఇంగ్లీషుమాధ్యమంలో తరుగుదల ఇంకా పెరిగి 35 శాతానికి ఎందుకు చేరిందో మన విద్యా ప్రణాళికలు మదింపు చేసే అధికారులూ నాయకులూ ఆలోచించాలి.

పట్టిక-1 తెలుగు మాట్లాడే రాష్ట్రాలలో ★తరగతులవారీ మాధ్యమాల వారీ

విద్యార్థుల ప్రవేశాలు (2013-14)

| క్ర.సం. | | తరగతి | తెలుగుమాధ్యమం | ఆంగ్లమాధ్యమం | ఇతరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ | I | 453708 | 300861 | 16242 | 770811 |
| 2. | | II | 476043 | 277364 | 16944 | 770351 |
| 3. | | III | 481262 | 273150 | 17573 | 771985 |
| 4. | | IV | 491540 | 263428 | 17106 | 772074 |
| 5. | | V | 477155 | 272458 | 16499 | 766112 |
| 6. | | VI | 359994 (-24.55%) | 345669(+21.18%) | 8273 | 713939 |
| 7. | | VII | 369884(+2.74%) | 332898(-03.69%) | 8198 | 710980 |
| 8. | | VIII | 363447(-01.74%) | 302318(-09.19%) | 7152 | 672917 |
| 9. | | IX | 358279(-01.42%) | 268370(-11.23%) | 6250 | 632899 |
| 10. | | X | 312188(-12.86%) | 245033(-08.70%) | 5339 | 562560 |
| 11. | | XI | 3749 | 15216 | 0 | 18965 |
| 12. | | XII | 3882 | 6657 | 0 | 10539 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 13. | | మొత్తం(I-XII) | 4151131 | 2903422 | 119576 | 7174129 |
| 14. | | % | 57.86 | 40.47 | 1.67 | 100.00 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | తెలంగాణ రాష్ట్రం | I | 352356 | 333237 | 26095 | 711688 |
| 2. | | II | 309425 | 299629 | 25575 | 634629 |
| 3. | | III | 309505 | 295000 | 25587 | 630092 |
| 4. | | IV | 308654 | 284959 | 24582 | 618195 |
| 5. | | V | 304065 | 285015 | 23274 | 612354 |
| 6. | | VI | 250345(-17.66%) | 320874(+11.17%) | 18571 | 589790 |
| 7. | | VII | 262035(+04.67%) | 307753(-09.09%) | 18494 | 588282 |
| 8. | | VIII | 265791(+01.50%) | 277486(-09.83%) | 16910 | 560187 |
| 9. | | IX | 267879(+01.43%) | 247966(-10.64%) | 14729 | 530574 |
| 10. | | X | 254137(-05.13%) | 228759(-07.75%) | 12391 | 495287 |
| 11. | | XI | 1361 | 14437 | 0 | 15798 |
| 12. | | XII | 2036 | 6360 | 0 | 8396 |
| 13. | | మొత్తం(I-XII) | 2887589 | 2901475 | 206208 | 5995272 |
| 14. | | % | 48.16 | 48.40 | 3.44 | 100.00 |

★16-17 వయసులోని ఇంటరు విద్యార్థులు ఇందులో చేరలేదు; బ్రాకెట్లలోని +/- తో మొదలయ్యే సంఖ్యలు ప్రతి ఏడాదీ విద్యార్థుల సంఖ్యల పెరుగుదల/తరుగుదలలో వచ్చిన మార్పులను తెలుపుతాయి.

### 2.3 ఆంగ్లమాధ్యమం అమలు-సమాజంలో సంక్షోభం:

ప్రతి సంవత్సరం శైశవస్థాయి పరిచయ తరగతి, ఆపైన 1 వ తరగతినుండి 12 వ తరగతివరకు చదివే పిల్లల సంఖ్య తెలుగు రాష్ట్రాలలో మొత్తం రెండుకోట్లు ఉంటుంది అన్నాం. ఈ రెండు కోట్ల మంది 12 వ తరగతి పూర్తిచేసుకోడానికి 23 ఏండ్లు పడుతుంది. అంటే 23 ఏండ్లలో 2 కోట్లమంది ఇంగ్లీషు మాధ్యమంలో మాత్రమే చదివినవారు తయారవుతారు. ఇక ఊహించండి ఏం జరుతుందో. పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో చదువుతుంటే తల్లిదండ్రులు వాళ్ల పిల్లలకోసం ఇంగ్లీషులోనే మాట్లాడడానికి ప్రయత్నిస్తారు. ప్రతి విషయంలోనూ అన్ని సందర్భాలలోనూ ఇంగ్లీషును వాడే ప్రయత్నం చేస్తారు. నానమ్మలూ అమ్మలూ,

తాతయ్యలూ సొంత ఇంటిలోనే తెలుగు మాట్లాడేవారు ఎవరైనా ఉన్నారేమోనని వెతుక్కోవాలి. లేదంటే బిక్కుబిక్కుమంటూ ఒంటరిగా కూర్చోవాలి. ఒక వేళ ఎవరైనా దొరికినా ఏ గోడ చాటుకో పోయి మాట్లాడుకునే కాలం దాపురిస్తుంది. ఇంగ్లీషు పుస్తకాలనే కొంటారు. తెలుగు పుస్తకాలు రాసేవాళ్లూ కొనేవాళ్లూ ఉండరు. ఇంగ్లీషు సినిమాలకే అలవాటు చేస్తారు. తెలుగు సినిమాలు తీయరు. తీసినా ఆడవు. ఆడినా ఇంగ్లీషు టైటిల్సుతోనో లేక డబ్బింగు చేసో ఆడించాలి. ఇంట్లో ఇంగ్లీషు టీవీచానెళ్లే నడుస్తాయి. ఇంగ్లీషు వార్తా పత్రికలే అమ్ముడుబోతాయి. ఇంగ్లీషులో చెప్పగలిగినవారి ఉద్యోగ అవసరాలే తీరతాయి. మాళ్లూ, మార్కెట్లూ, హాళ్లూ, హోటళ్లూ, షాపులూ అన్నింటా డబ్బు నీళ్లలా ఖర్చయ్యే ప్రతి చోటా ప్రతివారూ మరొకరిని మెప్పించటానికి ఇంగ్లీషు వాడే ప్రయత్నం చేస్తారు. దీనితో ఊహించరాని వేగంతో ఇంగ్లీషు వరద ముంచెత్తుతుంది. అయితే ఇదంతా ఉన్నత, మధ్యతరగతి వర్గాలకు మాత్రమే పరిమితం అవుతుంది. ఇది సమాజంలో అనేక ఉద్రిక్తతలకు దారి తీస్తుంది. సమాజం పూర్తిగా ఇంగ్లీషును వాడేవారూ అసలు ఇంగ్లీషును వాడనివారు అని రెండు భాగాలుగా చీలిపోతుంది. ప్రభుత్వ బడులలో ఇంగ్లీషు మాధ్యమంలో చదివే బడుగు, బలహీన, కింది – మధ్యతరగతి వర్గాలకు ఇది పిడుగుపాటు లాంటిదే. కార్పొరేట్ స్కూళ్లలోనూ ప్రైవేటు బడులలోని ఇంగ్లీషు మాధ్యమంలో చదివే ఉన్నత మధ్య తరగతివారి పిల్లలతో పోటీ పడలేక ప్రభుత్వబడులలోని ఆంగ్లమాధ్యమ విద్యార్థులు పూర్తిగా నష్టపోయే పరిస్థితులు ఎదురవుతాయి. బడుగు వర్గాల పిల్లల తల్లిదండ్రులు తలతాకట్టు పెట్టైనా తమ పిల్లల్ని ప్రైవేటు స్కూళ్లకు పంపటానికి ప్రయత్నిస్తారు. మళ్లీ ప్రభుత్వ బడులకు విద్యార్థులు రావటంలేదని చెప్పి మూసేసే పరిస్థితి వస్తుంది. అంటే మెల్లగా విద్య ప్రైవేటు పరమై పోతుంది. ఉన్న ఉద్యోగాలు అన్నీ ప్రైవేటు పరమైపోతాయి. బడుగువర్గాలవారు విద్యలోనూ ఉద్యోగాలలోనూ అవకాశాలు తగ్గి రిజర్వేషన్లు అమలు చేసే అవకాశాలుకూడా అడుగంటుతాయి. అప్పటికి స్థానికభాషల ఆధారంగా పనిచేసే పరిశ్రమలూ మూతపడతాయి. దీనితో సమాజం సంక్షోభంలో పడుతుంది.

## 2.4 ఆంగ్లమాధ్యమం ఎందుకు ఉండకూడదు?

ఇంగ్లీషు అత్యధిక ప్రజల మాతృభాష కాదు. ఇంగ్లీషు ఈ దేశంలో ఎక్కువమందికి తెలిసిన భాషకాదు. 2001 జనాభా గణాంకాల ప్రకారం ఇంగ్లీషు కేవలం 2.3 లక్షలమంది భారతీయులకు ప్రాథమిక భాషగా ఉంది. ఐతే, 8.6 కోట్ల మంది తమ ద్వితీయ భాషగానూ మరో 3.9 కోట్ల మంది తమ మూడవ భాష గానూ జనాభాలెక్కల సేకరణలో చెప్పుకున్నారు. అంటే ఈ లెక్కన, భారతదేశంలో ఎంతోకొంత ఇంగ్లీషును వాడగలిగేవారి సంఖ్య మొత్తం 12.5 కోట్లు అంట. వీరిలో ఎంతమందికి వాడకానికి అవసరమైనంత ఇంగ్లీషు వచ్చో? దీనిని ఎవ్వరూ కొలిచి మదింపుచేసే ప్రయత్నం చేయలేదు. కొన్ని ఇంగ్లీషు పదాలు మాట్లాడగలిగినంత మాత్రాన ఆ భాష వచ్చినట్లగాదు. ఆ లెక్కన మన దేశంలోనూ మరికొన్ని దేశాలలోనూ అందరికీ సంస్కృతం వచ్చినట్లే. మన దేశంలో ఉన్నత విద్య అంటే గ్రాడ్యుయేషన్ ఆపైన చదువుకున్నవారి సంఖ్య, 2011 జనాభా

లెక్కల ప్రకారం 8.15% మంది మాత్రమే. వీరిలో 30% పైగా గ్రామీణ ప్రాంతాలవారే. అందులోనూ అరవై శాతంపైగా విజ్ఞానసాంకేతిక రంగాలుకాని భారతీయ భాషా సాహిత్యాలూ సామాజిక శాస్త్రాలు చదివినవారే.

ఇంగ్లీషు భాషలో నైపుణ్యం ఉన్నవారు అతి తక్కువమంది. నూటపాతిక కోట్లమందికి ఇంగ్లీషు నేర్పే సమయంగానీ వనరులుగానీ మనకు లేవు. ఒక భాషను నేర్చుకోవడం అంటే ఆ భాష వ్యాకరణాన్ని నేర్చుకుంటే చాలదు ఆ భాషకు సంబంధించిన ఎంతో కొంత సాంస్కృతిక వారసత్వాన్ని వంటబట్టించుకోవాలి. ఇక్కడే వచ్చింది చిక్కు. **ఈ పరిస్థితులలో నేర్చుకున్న భాషలో సృజనాత్మక విలువలున్న రచనలు చేయగలగడం అసాధ్యం**. భారతదేశంలో ఉన్న వందలాది విశ్వవిద్యాలయాలలోని వేలాదిమంది ప్రొఫెసర్లు దశాబ్దాలతరబడి పనిచేస్తున్నా వీరిలో బహుతక్కువమంది మాత్రమే ఆంగ్లంలో టెక్స్టుబుక్కులు రాస్తున్నారు. కానీ, ఇంగ్లండు, అమెరికా సం.రా. లలోని జూనియర్ ప్రొఫెసర్లుకూడా అతి తేలికగా విరివిగా టెక్స్టుబుక్కులు రాయడానికి కారణం ఇంగ్లీషు వారి మాతృభాష కావటమే. వచ్చీరాని ఇంగ్లీషు మాధ్యమం ద్వారా నేర్చిన విద్యతోనూ ఇంగ్లీషులో ప్రావీణ్యం లేకపోవడంతోనూ అడుగడుగునా తత్తరపాటుతో ఆత్మవిశ్వాస లోపంతో అన్నింటా వెనకడుగువేయడం జరుగుతోంది.

అత్యంతవేగంతో అభివృద్ధి చెందుతున్న ఆధునిక సమాచారసాంకేతిక యుగంలో ఇంగ్లీషు మాధ్యమ విద్యాబోధనతో రెండు దశాబ్దాలలో స్థానిక భాషల ఆధారంగా నడిచే **దేశీయ పరిశ్రమలు అంతరించిపోయే ప్రమాదం** ఉంది. ఉదాహరణకు, సృజనాత్మక రచనలూ, పుస్తక ప్రచురణలూ, ముద్రణ, చిత్రపరిశ్రమ, టీవీ, తరతరాల వారసత్వ జ్ఞానసంపద ఆధారంగా నడిచే వృత్తి వ్యాపారాలూ మొదలైనవి. ఈ పరిశ్రమలు అంతరించడంతోబాటు వాటి ఆధారంగా ఉపాధి పొందుతున్న లక్షలాది పనివారు వీధిన బడతారు. భారతదేశ జనాభాలో 68% గ్రామీణులే. వీరిలో అధిక శాతం ఇప్పటికీ సాంప్రదాయ వృత్తులు చేసుకొనేవారే. ఇవే వారి జీవికకు ప్రధాన ఆధారం. ఇంగ్లీషు విద్యతో ఇవి అర్థరహితం ఔతాయి. ఇంగ్లీషు మాధ్యమంలో చదువుకున్నవారితో మన సమాజంలో కొత్త అంతరాలు మొలకెత్తి మన ఉనికికి స్పందించని కొత్త పోకడలున్న తరం తయారౌతుంది.

### 3.0 బోధనా మాధ్యమాల స్థితి-గతి:

మన దేశంలో ఉన్న మొత్తం గ్రాడ్యుయేట్ల (పోస్టుగ్రాడ్యుయేట్లూ, ఇంజనీర్లూ, డాక్టర్లూ, డాక్టరేట్లూ) సంఖ్య పదమూడు కోట్ల అరవై అయిదు లక్షలకు పైనే (13,65,77,942) ఉంది. తెలుగు రాష్ట్రాలలో అయితే, గ్రాడ్యుయేట్లు కోటీ పదకొండు లక్షలకు పైగానే (1,11,54,774) ఉన్నారు; మన గ్రాడ్యుయేట్లలో 60% ఆర్ట్సు సామాజికశాస్త్రాలకు చెందినవారే. తెలుగు రాష్ట్రాలలో (2011) 5–17 సంవత్సరాల వయస్సువారి జనాభా రెండు కోట్లకు పైగానే (2,02,00,638) ఉండగా, 18–23 సం. వయస్సువారి జనాభా తొంభై లక్షలకు పైనే

(90,28,047) ఉంది; రెంటినీ కలుపుకుంటే ఏడాదికి  మూడు కోట్లమంది విద్యార్థుల వరకూ  ఏదో ఒక చోట చదువుకుంటూ  ఉంటారు. ఐతే, తెలుగు రాష్ట్రాలలో పాఠశాల విద్యలోనూ జూనియర్ కాలేజీ విద్యలోనూ రెండు కోట్లమంది వరకూ ఉంటే ఉన్నత విద్యలో మిగిలిన కోటిమందీ ఉంటారు. షుమారుగా  గ్రాడ్యుయేటు స్థాయిలో అత్యధికంగా  అంటే 34% శాతం ఆర్ట్సులోనూ ఆపైన ఇంజనీరింగూ టెక్నాలజీలో  19%, కామర్సులో 14.5% , సైన్సులో 12%, మిగిలిన పది శాతం ఇతర విషయాలలోనూ చేరుతున్నారు. భారతదేశంలో మొత్తం 17 లక్షల 40 వేల 614 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 10 లక్షల 31 వేల 361 స్కూళ్లు ప్రాథమిక పాఠశాలలే.  ఐతే 4,72,350 ప్రాథమికోన్నత పాఠశాలలూ 1,74,240 మాధ్యమిక పాఠశాలలూ, 62,663 మాత్రమే ఉన్నత పాఠశాలలు ఉన్నాయి (8వ అభాపావిస, 2015). 8వ సర్వే ప్రకారం పాఠశాల విద్యలో 86.62% శాతం మాత్రమే మాతృభాషలో బోధన జరుగుతోంది. ఇది 7వ సర్వే నుంచి 5.55 శాతం తరుగుదల. పట్టణప్రాంతాలలో మాతృభాషలో బోధన ఇంకా తగ్గి 81 శాతానికి పడిపోయింది (7వ సర్వే లో 90  శాతం పైనే).

| పట్టిక–2 భారతదేశంలో మాతృభాషామాధ్యమంలో ప్రాథమిక విద్యాబోధన | | | | |
|---|---|---|---|---|
| క్ర.సం. | ★అభాపావిస. | మొత్తం | పట్టణప్రాంతం | గ్రామీణప్రాంతం |
| 1. | 8 (2009) | 86.62% | 80.99% | 87.56% |
| 2. | 7 (2002) | 92.07% | 92.39% | 90.39% |
| 3. | 6 (1997) | 91.65% | 91.32% | 91.70% |

★అభాపావిస= అఖిలభారత పాఠశాల విద్య సర్వేక్షణ

ఇంగ్లీషుమాధ్యమంలో పాఠశాల విద్యాబోధన 1997 లో ప్రాథమిక విద్యాబోధనలో 5శాతం ఉండగా 2002కి అది 13శాతం అయి 2009కి 15.50 శాతానికి చేరింది. ఇంగ్లీషుమాధ్యమంలో ఉన్నతపాఠశాల విద్యాబోధన 33 శాతానికి చేరుకోవడం ఏమంత సంతోషించదగ్గ విషయం కాదు. ఇక్కడే అసలు సమస్య మొదలవుతోంది. ఇంగ్లీషుమాధ్యమంలో పాఠశాల స్థాయిలో విద్యాబోధన అంచెలంచెలుగా పెరగడం సరిగ్గా ప్రాథమిక స్థాయినుండి  ఉన్నత పాఠశాల స్థాయివరకూ  బడిమానేసే విద్యార్థుల పెరుగుదలతో సమాంతర నిష్పత్తిలో ఉండటం ఆలోచించవలసిన విషయం.

| పట్టిక–3 భారతదేశంలో ఇంగ్లీషుమాధ్యమంలో పాఠశాల విద్యాబోధన | | | | | |
|---|---|---|---|---|---|
| క్ర. సం. | అభాపావిస. | ప్రాథమికస్థాయి | ప్రాథమికోన్నత స్థాయి | మాధ్యమిక స్థాయి | ఉన్నతస్థాయి |
| 1. | 8 (2009) | 15.49% | 21.08% | 28.73% | 33.06% |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2. | 7 (2002) | 12.98% | 18.25% | 25.84% | 33.59% |
| 3. | 6 (1997) | 4.99% | 15.91% | 18.37% | 28.09% |

ప్రజాప్రభుత్వాలు ప్రజల భాషలో పరిపాలన, విద్యాబోధన చేయవలసివున్నా ఎలాంటి శాస్త్రీయ సైద్ధాంతిక ఆధారాలు లేకుండా ఇంగ్లీషు మాధ్యమాన్ని అమలు జేయడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నాయి? దీనివలన భవిష్యత్తులో దేశ ఆర్థికవ్యవస్థ ఎంత ఛిన్నాభిన్నమైపోతుందో ఆలోచించే ప్రయత్నం ఎందుకు చేయటం లేదు. తేట తెలుగనీ, తీయనిదనీ, అమ్మనుడి అనీ, అధిక సంఖ్యాక ప్రజల భాష అనీ, వేల ఏండ్ల చరిత్ర, సంస్కృతి గలదనీ చెబితే వినే రోజులు కావు ఇవి. వాస్తవాలను మరుగుపరిచి, ఇంగ్లీషు నేర్చితేనే ఉపాధి ఉద్యోగావకాశాలు వస్తాయని భ్రమలు కల్పించి ఆంగ్ల మాధ్యమం వైపు చూసేవారికి, ఒక శాస్త్రీయమైన ఆలోచనా విధానంలో తెలుగూ తదితర దేశ భాషల శక్తి సామర్థ్యాలను-ఆర్థిక కోణంనుండి చూపించాల్సిన అవసరం ఉంది.

ఆధునికత, అభివృద్ధి, ఉద్యోగాల పేరుతో ఇంగ్లీషు మాధ్యమాన్ని తవ్వి తలకెత్తుకుంటున్నాం. ఊహాజనిత ప్రకటనలూ కథనాలద్వారా యువతకు ఇంగ్లీషు మాధ్యమంపై విపరీతమైన ఆశలను కల్పిస్తున్నాం. ఇంగ్లీషుకు లేనిపోని గొప్పతనాన్ని అంటగడుతున్నాం. మంచి విద్యావిధానం అంటే ఇంగ్లీషు చదువేనన్నట్లుగా వ్యాఖ్యానించటం అలవాటయింది. తెలుగుమాధ్యమ విద్యను అన్ని విధాలా ఆగమాగంచేసి ప్రభుత్వ బడుల్లో నుంచి కూడా తరిమేస్తున్నాం. ఇంగ్లీషు పేరుతో విద్యను వ్యాపారంగా మలిచి సమాజంలో కింది వర్గాలవారికి అందరాని మానిపండుగా చేశాం. ఇంగ్లీషు మాధ్యమంలో నేర్చితేనే ఉద్యోగావకాశాలు వస్తాయనీ, అధిక సంపాదనకు ఆస్కారం ఉంటుందనే భ్రమను కల్పిస్తున్నాం. విద్యార్థులకూ, తల్లిదండ్రులకూ ఆ భాషపై మోజు పెరగడానికి ఇదే కారణం. ఈ కథనాల జాబితాలో ఎంత నిజం ఉందో, చెప్పేవాళ్లల్లో ఎంత నిజాయతీ ఉందో ఎప్పుడన్నా ఎవరన్నా శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించి చూశారా? భారతీయ ఆర్థిక వ్యవస్థకు ఇంగ్లీషూ తదితర భారతీయ భాషల ఆర్థిక సామర్థ్యాన్నీ వాటిద్వారా సమాజానికి ఉద్యోగాల రూపంలో కలుగుతున్న ఆర్థిక ప్రయోజనాలనూ మనం ఒక్కసారి బేరీజు వేసి చూసుకోవాలి. మాతృభాష వాడకం మన జన్మ హక్కు. మాతృభాష ఆర్థిక స్వావలంబనకు ఆధారం. ఈ స్థానాన్ని మరొక భాష ఆక్రమణకు అవకాశం కల్పించడం మన హక్కులను కాలరాయడమే ఔతుంది. భాషా హక్కులను గుర్తించి వాటిని పరిరక్షించే బాధ్యత ప్రజా ప్రభుత్వాలదే. అట్లా జరగనప్పుడు జనభాషలు న్యాయం చేయండి అంటూ జనతా గ్యారేజీ ముందుకు రాకతప్పదు.

అదే ఇప్పుడు తెలుగు భాష లేక జననుడికి వచ్చిన సమస్య. ఈ సమస్య పరిష్కారానికి అవసరమైనది కొన్ని విషయాల వివరాలూ వాటిపట్ల అవగాహన. ఈ అవగాహనను తెలుగు మాట్లాడే వాళ్లందరికీ కల్పించాలి. ఈ అవగాహనకోసం కొన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాలి.




1. వాణిజ్య వ్యాపార రంగాలలో స్థానిక భాషల వాడకం ఎంత?
2. స్థూల జాతీయోత్పత్తిలో మాతృభాషల భాగస్వామ్యం ఏమిటి?
3. వివిధ రాష్ట్రాలలో స్థూల రాష్ట్ర ఉత్పత్తులలో మాతృభాషల భాగస్వామ్యం ఏమిటి?
4. ఉద్యోగ ఉపాధి రంగాలలో భారతీయభాషల భాగస్వామ్యం ఎంతెంత?
5. ప్రాథమిక స్థాయినుండి ఉన్నత విద్యాస్థాయి వరకూ ఏ స్థాయిలలో భారతీయ భాషల వాడకం ఎంతెంత?

ఈ పై ప్రశ్నలకు రాబట్టిన సమాధానాలే మన మాతృభాష పట్ల సమాజంలో దాని స్థానంపట్ల మన అవగాహనను ఒక శాస్త్రీయ పద్ధతిలో తర్కబద్ధంగా ఆలోచింపజేస్తుంది.

## 4.0 విరుద్ధ వాదనలూ ప్రతికూల ఆధారాలూ:

2011 జనాభా లెక్కల ప్రకారం నాటి ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభా 8 కోట్ల 45 లక్షల 8 వేల 777 మంది (ఇప్పటి ఆంధ్రప్రదేశ్లో : 4, 93, 86,799; నేటి తెలంగాణలో: 3, 52, 86,757). వైశాల్యంలో 2,75,045 చ. కిమీ. లేక 1,06,195 చదరపు మైళ్ళు (ఇప్పటి ఆంధ్రప్రదేశ్: 160,205 చ. కిమీ., 61,855 చ.మై.; నేటి తెలంగాణ: 114,840 చ. కిమీ., 44,340 చ.మై.). జనాభా సాంద్రతలో చదరపు కిలోమీటరుకు 308 మంది లేదా చదరపు మైలుకు 796 మందితో (ఇప్పటి ఆంధ్రప్రదేశ్: చ. కిమీ.కి 308, చ. మై.కి 800; నేటి తెలంగాణా: చ.కిమీ.కి 307, చ.మై.కి 800). సగటు భారతదేశ జనసాంద్రతకంటే తక్కువే. తెలుగు రాష్ట్రాల జనాభాలో షుమారు 11 శాతం 6 ఏండ్ల లోపువారే. 67 శాతం అక్షరాస్యులతో దేశంలో అట్టడుగు స్థానం మనది. ఆంధ్ర ప్రదేశ్ (తెలుగు రాష్ట్రాల)లో చదువుకున్నవారూ చదువులేనివారూ, చిన్నా పెద్దా ఉద్యోగస్తులు అనే తేడాలేకుండా (అధ్యాపకులూ, లాయర్లూ, డాక్టర్లూ, ఇంజనీర్లూ, వ్యాపారస్తులూ అందరినీ, ఇంటిపనీ బైటిపనీ అన్నీ కలుపుకొని) కార్మిక శ్రామిక శక్తి మొత్తం సంఖ్య 3,48,93,859 మంది. ఇది మొత్తం భారత

దేశంలో పనిచేసే జనాభాలో 8.67%. వీరిలో అక్షరాస్యులు 1 కోటీ 50 లక్షలమంది అంటే 42.85%. ఐతే కొద్దోగొప్పో ఇంగ్లీషు వాడగలిగినవాళ్లు (గ్రాడ్యుయేట్లూ పోస్టుగ్రాడ్యుయేట్లూ) 16 లక్షల 86 వేల104 మంది అంటే 4.85% మాత్రమే. తెలుగు రాష్ట్రాలలోని మొత్తం పనివారిలో 80.74 శాతం గ్రామీణ ప్రాంతాలకు చెందగా 19.26 శాతం మాత్రమే పట్టణ ప్రాంతాలవారు. స్థూల జాతీయ ఉత్పత్తికి తోడ్పాటునందించే పనివారిలో 34.33 శాతం గ్రాడ్యుయేట్లు గ్రామీణ ప్రాంతంనుండే. భారతదేశంలో ప్రతి ఏటా 15 లక్షలమంది ఇంజనీర్లు తయారవుతున్నారు. ఐతే వారిలో 20% మాత్రమే ఉద్యోగాలు పొందగలుగుతున్నారు. భారతదేశంలో 2011-12 సంవత్సరంలో మొత్తం నిరుద్యోగులలో 30 శాతం మంది గ్రాడ్యుయేట్లే ఉన్నారు. భారతదేశంలో పనివారిలో నిరుద్యోగ రేటు 9.4 శాతం కాగా, యువతలో ఇది 20% గా అంచనా. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో షుమారు 80% మంది నిరుద్యోగులే. భారతదేశపు 2013 జాతీయ ఉపాధి నివేదికలో ఇంజనీర్లలో 21% మాత్రమే వాస్తవానికి ఉద్యోగాలు పొందినవారు. భారతదేశంలో యూనివర్సిటీ విద్యార్థులలో 16% మాత్రమే సాంకేతిక విద్యను అభ్యసించినవారు. ఆంగ్లం-మాట్లాడే జనాభా పెద్దగా ఉందనుకుంటున్న భారతదేశం, వ్యాపార వాణిజ్యసేవలతోపాటు సమాచార సాంకేతిక సేవలకూ, సాఫ్ట్వేర్ కార్మికులకూ ప్రధాన ఎగుమతిదారు. ఆయితే ఈ సేవలకు ఇంగ్లీషు మాట్లాడే దేశాలకంటే ఇంగ్లీషేతర దేశాలే ప్రధాన ఆధారం.

స్థూలజాతీయోత్పత్తి ఆధారంగా (2011-12) దేశంలో నాల్గవ అభివృద్ధి చెందిన రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి ప్రధానంగా వ్యవసాయం, పరిశ్రమలూ సేవా రంగాల ద్వారా జరుగుతుంటుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆహార ప్రాసెసింగ్, సాఫ్ట్వేర్ ఎగుమతులు, ఆర్థిక సేవలూ, ఎలక్ట్రానిక్స్, విద్యుత్తు, వస్త్రాలూ పర్యాటక రంగాలు ప్రధానమైనవి. ప్రస్తుతం స్థూలరాష్ట్రజాతీయోత్పత్తి 464, 184 కోట్లు. వ్యవసాయాధారిత ఉత్పత్తులద్వారా 87,096 కోట్లూ (19.04%), పరిశ్రమలు గనుల తవ్వకంద్వారా 1,08,000 కోట్ల రూపాయలు (23.61%), సేవారంగంద్వారా 2,62,256 కోట్ల రూపాయల (57.34%) సంపదను మన పనివారు సృష్టిస్తున్నారు. సుమారు వెయ్యి కిలోమీటర్ల పొడవున్న తీరప్రాంతంతో భారతదేశ మొత్తం సముద్ర ఉత్పత్తులలో ఆంధ్ర ప్రదేశ్ భాగస్వామ్యం 22 శాతంపైగానే (7500 కోట్లు), స్థూలజాతీయోత్పత్తి దేశ ఆర్థిక వ్యవస్థకు అద్దంపడుతుంది. మొత్తం స్థూలజాతీయోత్పత్తికి వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు అనేవి మూడు ప్రధాన అంగాలు. వ్యవసాయ అనుబంధ ఆర్థిక వనరులకింద పాడిపంటలూ, చేపలపెంపకం, అడవులూ, గనుల తవ్వకం మొదలైనవాటినుంచి వచ్చే రాబడి కాగా పరిశ్రమలకింద వస్తువుల తయారీ, విద్యుత్ ఉత్పత్తి, నిర్మాణాలు మొదలైనవి ఉంటే, సేవలకింద ప్రభుత్వ కార్యకలాపాలు, సమాచార, రవాణా, ఆర్థిక, ఇంకా వస్తూత్పత్తి లేని ఇతర ఆర్థికవనరులకుసంబంధించిన కార్యకలాపాలు ఉంటాయి.

జాతీయ నమూనా అధ్యయన కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఓ) 2011-12లో నిర్వహించిన సర్వే ప్రకారం భారతదేశంలో మొత్తం శ్రామిక శక్తి (అన్ని వర్గాల ఉద్యోగస్థులను కలుపుకొని) 47.41 కోట్లు. ఐతే, వీరిలో 40 కోట్లకు పైగా గ్రామీణ ప్రాంతంలోనే ఉన్నారు. ఇది ప్రపంచంలోనే 2వ స్థానం. వృత్తి పరంగా చూస్తే, వీరిలో 49% వ్యవసాయంలో, 20% పరిశ్రమలలో, 31% సేవారంగంలో ఉన్నారు. భారతదేశంలో గ్రామీణ జనాభా 68.84%. వ్యవసాయాధారిత స్థూల జాతీయ ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న దేశం మనది. 2014 సిఐఏ ఫాక్టుబుక్ ప్రకారం, భారత దేశపు వ్యవసాయ రంగంలో స్థూల జాతీయ ఉత్పత్తుల విలువ 25 లక్షల కోట్ల రూపాయిల పైనే. ఇది మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో సుమారు 18 శాతం. పరిశ్రమల రంగంలో స్థూల జాతీయ ఉత్పత్తుల విలువ 33 లక్షల కోట్ల రూపాయిలు అంటే స్థూల జాతీయోత్పత్తిలో 31 శాతం పైనే. ఇక సేవారంగంలో స్థూల జాతీయ ఉత్పత్తుల విలువ 79.46 లక్షల కోట్ల రూపాయిలు ఇది స్థూల జాతీయోత్పత్తిలో 51 శాతం.

### 4.1 అక్షరాస్యత-భాష-స్థూలజాతీయఉత్పత్తి:

2011 జనాభా లెక్కల ప్రకారం, 125 కోట్ల మంది ఉన్న మన దేశంలో అక్షరాస్యుల సంఖ్య 56.1 కోట్లు. వీరిలో 52% 'ప్రాథమిక' స్థాయి దాటనివారే. అట్లాగే, 30.20%మంది సెకండరీ స్థాయిని మించనివారు. ఇక మొత్తం అక్షరాస్యులలో 4 కోట్లమంది మాత్రమే 'పట్టభద్రులు'. అంటే, భారతదేశం మొత్తం జనాభాలో వీరు 6.59% శాతం మాత్రమే. సాంప్రదాయికత మేళవించిన ఆధునిక వ్యవసాయం, హస్తకళలూ, విస్తృత ఆధునిక పరిశ్రమలూ పలు రకాల సేవలూ కలిగిన వైవిధ్య భరితమైన భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే బహు అరుదు. మన శ్రామిక వర్గంలో సగం వ్యవసాయంలోనే ఉంది. ఐతే మన ఆర్థికాభివృద్ధికి వ్యవసాయేతర సేవలు ప్రధాన కారణమవుతున్నాయి. మన శ్రామికశక్తిలో ఒక వంతు ఉద్యోగులతో భారతదేశపు స్థూలజాతీయ ఉత్పత్తిలో దాదాపు నాల్గింట రెండు వంతులవరకూ సేవారంగంద్వారా సమకూడుతోంది. శ్రామిక శక్తిలో మిగిలిన ఒక వంతు వివిధ పరిశ్రమలలో వస్తూత్పత్తిలోనూ గనులతవ్వకంలోనూ ఉంటూ స్థూలజాతీయ ఉత్పత్తికి నాలిగింట ఒక భాగాన్ని అందిస్తున్నారు.

ఆర్థిక శాస్త్ర సిద్ధాంతాలలో 'మూడు విభాగాల సిద్ధాంతం' అని ఒకటి ఉంది. అది ఆర్థిక వ్యవస్థను మూడు విభాగాలుగా విభజిస్తుంది, మొదటిది ప్రాకృతిక వనరులనుండి ముడి పదార్థాల వెలికితీత, రెండవది ముడిపదార్థాలనుండి ఉత్పత్తుల తయారీ, మూడవది సేవలు:

ఆర్థిక వ్యవస్థకు మొదటి రంగంలో జీవనాధారమైన వ్యవసాయం, పాడి ఇతర ఆహార ఉత్పత్తులూ. అటవీ వనరులు, వేట, మేత, ఆహార సేకరణ, చేపలపెంపకం, గనులతవ్వకం మొదలైనవి ఉన్నాయి.

ఆర్థిక వ్యవస్థ రెండవ రంగంలో వస్తూత్పత్తి ప్రధానం. వస్తువుల తయారీ, ఉత్పాదనా ప్రక్రియలతో నిర్మాణాలూ, లోహాలనుంచి వస్తు వాహనాల తయారీ, వస్త్ర ఉత్పత్తి, రసాయన, ఇంజనీరింగ్ పరిశ్రమలలో వస్తువుల తయారీ, విద్యుత్తు తయారీ దానీ వినియోగాలు, మద్యపానీయాల తయారీ, నౌకానిర్మాణం, భవన నిర్మాణాలూ మొదలైనవి ఉన్నాయి.

ఆర్థిక వ్యవస్థ తృతీయ రంగం సేవా పరిశ్రమగా గుర్తించవచ్చు. ఈ రంగం సాధారణ జనాభాకూ భిన్న వ్యాపారాలకు కావాల్సిన సేవలను అందిస్తుంది. ఈ రంగంలో కార్యకలాపాలు చిల్లర, టోకు అమ్మకాలు, ముద్రణా, రవాణా, పంపిణీ ఇంకా వినోదం (చలనచిత్రాలు, టెలివిజన్, రేడియో, సంగీతం, సినిమాహాళ్లు మొదలైనవి), గుమస్తా సేవలు, ప్రసారమాధ్యమాలూ, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, పర్యాటకం, రెస్టారెంట్లూ హోటళ్లూ, ఆరోగ్యం-సంరక్షణ, విద్య ఇంకా న్యాయసంబంధ లావాదేవీలు ఉంటాయి. అభివృద్ధిచెందుతున్న దేశాలలో ఉద్యోగావకాశాలు పెరుగుదలకు ఈ రంగమే ప్రధాన ఆకర్షణ.

మన చుట్టూతా ఉన్న ఆర్థిక వనరుల ఆధారంగా శ్రమ శక్తితో సంపదను సృష్టిస్తాం. సంపద సృష్టికి మనం చేసే ప్రతి పనిలోనూ ఏదో ఒక జ్ఞానం ఎంతో కొంత అవసరం అవుతుంది. సంపదను సృష్టించే ప్రతి పనిలోనూ శ్రమే ప్రధాన సాధనం. ఈ శ్రమకు ఆధారం జ్ఞానం. ఆ జ్ఞానం మనకు అనుభవంద్వారా వస్తుంది. ఈ అనుభవం ఇంటా బైటా, చదువుతోనూ చదువులేకుండానూ సంపాదించవచ్చు. సాంప్రదాయకంగానూ వారసత్వంగానూ వచ్చిన జ్ఞానానికి చదువు తోడైతే వచ్చే జ్ఞానంతో తక్కువకాలంలో ఎక్కువ సంపదను సులువుగా సృష్టించే వీలు కలుగుతుంది. ఈ చదువుకి భాష ఆధారం. అంటే భాషతో జ్ఞానార్జన జరుగుతుంది. ఈ భాష మన మాతృభాష అయితే జ్ఞానార్జన సులువు అవుతుంది. ఇది మళ్లీ నేర్చుకోవాల్సిన అవసరం ఉండదు. దీనితో తరగతి గది సహజంగా అనిపిస్తుంది. మన రాష్ట్రంలో పనిచేస్తున్నవారు ఏయే భాషలు వాడుతూ సంపద సృష్టిస్తున్నారో తెలుసుకోవడానికి ఈ కింద చూపిన పట్టిక చూస్తే తెలుస్తుంది. ఈ పట్టికలో ఇచ్చిన ఆర్థిక వనరులూ (నిలువుగడి-2), సంఖ్యలూ (3-10 నిలువగడులలో) 2001-2011 సంవత్సరాల జనాభా గణాంకాలనుండి తీసుకున్నవి. ఈ పట్టికలో మన తెలుగు రాష్ట్రాలలో స్థూల రాష్ట్ర ఉత్పత్తీ, దాన్ని సృష్టించిన పనివారూ (వ్యవస్థిత అవ్యవస్థిత రంగాలలోనూ), ఆ పనివారల చదువుల స్థాయికి సంబంధించిన గణాంకాలూ ఉన్నాయి.

వీటి ఆధారంగా ఎవరెవరు ఎంతెంత సంపదను సృష్టించారో తేలికగా కనుక్కోవచ్చు. మొత్తం పనివారిలో నిరక్షరాస్యులు 32.50 శాతం. గ్రాడ్యుయేషనూ అంతకంటే ఎక్కువచదివిన పనివారి శాతం 15.48 మాత్రమే. వివిధ ఆర్థిక వనరుల కార్యకలాపాలలో పాల్గొన్న గ్రాడ్యుయేట్లైనవారి సంఖ్యలూ శాతాలు 8వ నిలువగడిలో కనిపిస్తాయి. గ్రాడ్యుయేట్ అయిన పనివారు తాము చేసేపనిలో ఎంతో కొంత ఇంగ్లీషును వాడివుంటారు. అంటే 15.48శాతం మంది తాము చేసేపని ఇంగ్లీషు వాడి చేసివుంటారని అనుకుందాం.

ఇక, తెలుగు రాష్ట్రాల ఆదాయానికి షుమారు లక్షన్నర కోట్లు సంపాదించిపెట్టే వ్యవసాయ అనుబంధ ఆర్థిక వనరులలో నేలను చదును చేసి, దుక్కి దున్ని, నీరు పెట్టి, నారు పోసి, నాట్లు వేసి, కలుపు తీసి, ఎరువు వేసి, మందు చల్లి, పంట కోసి మార్కెట్లకు తరలించే పనిచేసే పనివాళ్లు తెలుగునో మరో మాతృభాషనో వాడతారు కానీ ఇంగ్లీషు కాదు. ఈ రంగంలో గ్రాడ్యుయేట్లైనవారుకూడా మాతృభాషలను వాడతారేగానీ ఇంగ్లీషును వాడరు. ట్రాక్టరుతో దున్నినా, రసాయనిక మందులు వేసినా, ఆధునిక ఎరువులు వేసినా అన్నీ మాతృభాషలను వాడుతూనే గానీ ఇంగ్లీషుని వాడుతూ పనిచేయరు. ట్రాక్టరుతో దున్నడానికి ఇంగ్లీషు అవసరంలేదు. ఈ పనిలో ఇంగ్లీషునుంచి అరువు తెచ్చుకున్న కొన్ని పదాలు వాడినంతమాత్రాన ఇంగ్లీషు వచ్చు అని కాదు. అయితే, ట్రాక్టరు తయారీలో ఇంగ్లీషు వాడలేదా అంటే వాడివుండవచ్చు కానీ అది తయారీ మరమ్మతుల కింద వస్తుంది. అక్కడ దాని తయారీలో పాలుపంచుకున్న ఇంజనీర్లూ సైంటిస్టులూ 5.43 శాతంమంది(3వ వరుస) ఇంగ్లీషు వాడినవారిలో భాగమే.

పటం-2 తెలుగురాష్ట్రాలలో ఆర్థికకార్యకలాపాల వాడుక భాషలు




తెలుగురాష్ట్రాలలో ఉన్న మొత్తం 1 కోటీ 7 లక్షల 77 వేల 950 మంది ఉద్యోగులలో 32.50 శాతం మంది నిరక్షరాస్యులే. ఇక మిగిలిన 67.50 శాతం అక్షరాస్యులలో 15.48 శాతం మాత్రమే గ్రాడ్యుయేటూ ఆ పైన చదువుకున్నవారు. అంటే నిరక్షరాస్యులనూ గ్రాడ్యుయేట్లుకాని అక్షరాస్యులనూ(52.02%) కలుపుకుంటే మొత్తం 84.52 శాతం ఉద్యోగులు మాతృభాషను మాత్రమే వాడగలిగినవారు. వీరిలో మెట్రిక్ చదివిన 22.95 శాతం మందికి మాత్రమే కొద్దోగొప్పో ఇంగ్లీషు భాషతో పరిచయం ఉంది. ఇక స్థూలరాష్ట్ర ఉత్పత్తికి తోడ్పడుతున్న ఉద్యోగులలో గ్రాడ్యుయేట్లను(15.48%) మాత్రమే కొంతవరకూ ఇంగ్లీషు వాడగలిగినవారిగా గుర్తించవచ్చు. ఐతే, వ్యవసాయ అనుబంధ శాఖలలోనూ, తయారీ మరమ్మత్తులలోనూ, నిర్మాణరంగంలోనూ, హోటళ్లు – రెస్టారెంట్లలోనూ, టోకు వ్యాపారం, చిల్లర వర్తకం, ఇంకా రవాణా, నిల్వలూ సమాచార ప్రసారాలు మొదలైనరంగాలలో గ్రాడ్యుయేట్లైన పనివారు కూడా తెలుగే వాడతారని అనుకోవడం సమంజసమే. ఎంతలేదనుకున్నా గ్రాడ్యుయేట్ పనివారలలో మూడింటి ఒక వంతు (15.48%/3 = 5.16%) తెలుగే (మాతృభాష) వాడతారనుకుంటే, తెలుగురాష్ట్రాల స్థూలరాష్ట్ర ఉత్పత్తి

షుమారు 90 (=84.52+5.16%) శాతం తెలుగుభాష వాడుక ద్వారానే సమకూరుతోందని అని ఈ పట్టిక నిరూపిస్తోంది.

ఇక కింద చూపిన పట్టిక, భారతదేశంలో వివిధ ఆర్థిక కార్యకలాపాలలో పాలుపంచుకొని మాతృభాషలూ ఇంగ్లీషూ ఎంతెంత వాడి ౪౮ లక్షల ౭౮ వేల కోట్ల విలువ (2010-11 మార్కెట్ ధరలలో దీని విలువ 78 లక్షల 77 వేల 947 కోట్లు) చేసే దేశ స్థూలజాతీయోత్పత్తి సృష్టికి కారణమయ్యారో తెలుపుతోంది. 2010-11 స్థూల జాతీయోత్పత్తి సాధనలో పాల్గొన్న మొత్తం పనివారలలో గ్రాడ్యుయేట్లైన పనివారు 14.83 శాతం కాగా నిరక్షరాస్యుల మొత్తం 25.50 శాతం. ఇక మిగిలినవారు (ప్రాథమిక విద్య, సెకండరీవిద్యా స్థాయి వారు 59.63 శాతం. గ్రాడ్యుయేట్లు కాక మిగిలినవారు మొత్తం 85.13 శాతం. స్థూల జాతీయోత్పత్తిలో వీరి మొత్తం తోడ్పాటు 82.73 శాతం. అంటే స్థూల జాతీయోత్పత్తిలో 17.26 శాతం మాత్రమే ఇంగ్లీషు ద్వారా సమకూరుతోంది.

ఆర్థిక కార్యాచరణ ద్వారా (2004-05 స్థిరాంక ధరలలో) ★స్థూలజాతీయోత్పత్తి= స్థూజాఉ ముందస్తు అంచనాలు కోట్ల రూ.లలో (2011). వ్యవసాయ అను.= వ్యవసాయం, పశుపాలన, చేపల పెంపకం. గ్రా. ఐన= గ్రాడ్యుయేట్లు ఐన; గ్రా. కాని= గ్రాడ్యుయేట్లు కాని; గ్రా.ఏతర= గ్రాడ్యుయేట్లు కాక మిగిలిన పనివారు;

**అక్షరాస్యతలో వెనుకబాటుతనం:**

36 రాష్ట్రాలూ కేంద్రపాలితప్రాంతాలలో మనది 32వ స్థానం. అది భారత సగటుకంటే 7 స్థానాల కింద. అక్షరాస్యతలో వెనుకబాటుతనానికి రాష్ట్ర ఆర్థిక వెనుకబాటుతనం కారణంకాదు. తెలుగు రాష్ట్రాల స్థూలజాతీయోత్పత్తి భారతరాష్ట్రాలలో రెండు మూడుస్థానాలకు పోటీపడుతోంది. తెలుగు రాష్ట్రాలలో ఇంగ్లీషు మాధ్యమం 1981-1991 మధ్యన ప్రవేశపెట్టడం మొదలుపెట్టారు. అప్పటిదాకా మధ్యస్థంగా ఉన్నా 1991 నుండి నానాటికి తీసికట్టుగా మారి జాతీయ సగటు కంటే తగ్గి ప్రతి దశాబ్దం కిందికి జారుతూ ఇప్పుడు తెలుగురాష్ట్రాలు దక్షిణాది రాష్ట్రాలన్నిటికంటే తక్కువ అక్షరాస్యత కలిగివుండడమే గాక, అక్షరాస్యతలోనూ అభివృద్ధిలోనూ అట్టడుగునవున్న బీమారు (బీహారు, మధ్యప్రదేశ్, అరుణాచలప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్) రాష్ట్రాలవరుసలో చేరింది. ఇంకా చెప్పాలంటే మనపక్కనే ఉన్న ఒడిశా కంటే తక్కువలోకి దిగిపోయాం. మరి కారణం ఏమిటోనని వేదికితే అక్షరాస్యతలో మన తగ్గుబాటు ఇంగ్లీషు మాధ్యమం ప్రవేశంతో మొదలైనట్లు తెలుస్తోంది. అంటే అక్షరాస్యతలో తక్కువ ఆర్థికంలో ఎక్కువను ఎట్లా అర్థంచేసుకోవాలి.

పట్టిక-6 తెలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్) అక్షరాస్యత స్థాయి భారతదేశ సగటు అక్షరాస్యత స్థాయితో తులనం

| జనాభా దశకం | భా.దే. అక్షరాస్యత% | సగటు రాంకు | తె.రా.ల లో అక్షరాస్యత% | తె.రా.ల రాంకు | దేశ–రాష్ట్ర రాంకుల తేడా |
|---|---|---|---|---|---|
| 1951 | 18.33 | (10) | – | – | – |
| 1961 | 28.30 | (14) | 21.19 | (21) | –06 |
| 1971 | 34.45 | (15) | 24.57 | (25) | –10 |
| 1981 | 43.57 | (18) | 35.66 | (23) | –05 |
| 1991 | 52.21 | (24) | 44.08 | (28) | –04 |
| 2001 | 64.84 | (23) | 60.47 | (29) | –06 |
| 2011 | 74.04 | (25) | 67.66 | (32) | –07 |



పటం–3 రాష్ట్రాలవారీ అక్షరాస్యతా గతి 1951–2011

అక్షరాస్యతలో అట్టడుగున నిలిచిపోవడానికి కారణం, విస్తరిస్తున్న ఇంగ్లీషు మాధ్యమమేనని తెలుస్తోంది. పాఠశాలవిద్యలో తెలుగురాష్ట్రాలలో (2002) ప్రతి పది ప్రాథమిక పాఠశాలలలోనూ ఒకటి ఇంగ్లీషు మాధ్యమంకాగా (7,490 :: 74,654), ప్రాథమికోన్నత పాఠశాలలలో ప్రతి ఐదింటిలోనూ ఒకటి ఆంగ్లమాధ్యమమే (5258 :: 26075). ఇక, మాధ్యమిక పాఠశాలలలో ప్రతి నాలిగింటిలోనూ ఒకటి ఇంగ్లీషు మాధ్యమంకాగా (3,063::11,801), మాధ్యమికోన్నత పాఠశాలలలో ప్రతి రెండింటిలోనూ ఒకటి ఆంగ్ల మాధ్యమ పాఠశాలే (1,445::2,689). భారతదేశపు సగటు అక్షరాస్యత కంటే తక్కువలో ఉన్న రాష్ట్రాల జాబితాలో తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం పది ఉండగా, ఈ పదిలో ఏడు ఆంగ్లమాధ్యమాన్ని అతిగా విస్తరించుకుంటున్నవే (బిహార్, ఝూరఖండ్, ఆంధ్ర ప్రదేశ్, జమ్మూకశ్మీర్, మధ్య ప్రదేశ్, అస్సాం, ఒడీశా). అంటే అక్షరాస్యత తగ్గుదలకూ ఇంగ్లీషు మాధ్యమ విస్తరణకూ సాపేక్ష సంబంధం కనబడుతోంది. దీనికి ప్రధాన కారణం అంచెలంచెలుగా ప్రాథమిక స్థాయినుండి ప్రాథమికోన్నత, మాధ్యమిక, మాధ్యమికోన్నత స్థాయికి వెళ్లే ప్రతిచోటా బడిమానేసే పిల్లల శాతం(15%, 28%, 46%) గణనీయంగా పెరిగిపోతోంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఇంగ్లీషూ–మాతృభాషా మాధ్యమ పాఠశాలల నిష్పత్తీ, అక్షరాస్యత, స్థూలజాతీయోత్పత్తి,

జనాభా స్థాయి కొలమానాలను పోల్చిచూస్తే రాష్ట్రాలలో అక్షరాస్యత తరుగుదలకు కారణాలలో ఒకటి విస్తరిస్తున్న ఇంగ్లీషు మీడియం అని కింద ఇచ్చిన పట్టికలో చూస్తే తెలుస్తుంది. జనాభాలో పెద్దవి కావటం, స్థూలజాతీయోత్పత్తిలో తక్కువగా ఉండటం జాతీయ స్థాయిలో అక్షరాస్యత తరుగుదలకు కొంతవరకు కారణమయినా, ఇంగ్లీషు మాధ్యమ విస్తరణకూడా ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దేశ అక్షరాస్యత సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్న 11 రాష్ట్రాలలో 10 (బిహార్, రాజస్థాన్, ఝూరఖండ్, ఆంధ్ర ప్రదేశ్, జమ్మూకశ్మీర్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఛత్తీసగఢ్, అస్సాం, ఒడీశా) అధిక జనాభా గలిగిన (I వ శ్రేణి) రాష్ట్రాలే. ఆయితే సగటు స్థాయికంటే ఎగువ స్థాయిలో ఉన్న రాష్ట్రాలలో కూడా 10 (కర్ణాటక, గుజరాతు, పంజాబు, మహారాష్ట్ర, పశ్చిమబంగ్లా, ఉత్తరాఖండ్, హర్యాణా, ఢిల్లీ, తమిళనాడు, కేరళ) I వ శ్రేణి జనాభా రాష్ట్రాలు ఉన్నాయి. ఇక అక్షరాస్యత తక్కువ ఉన్న రాష్ట్రాలలో కూడా స్థూలజాతీయోత్పత్తి లో పైస్థాయి రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్లు ఉన్నాయి. అంటే అధిక జనాభాగానీ స్థూల జాతీయోత్పత్తి స్థాయి గానీ అక్షరాస్యత తరుగుదలకు నిర్ణయాత్మకం కాదని తెలుస్తోంది.

ఇం.మా. = ఇంగ్లీషు మాధ్యమం, మా.మా.= మాతృభాషామాధ్యమం; I=కోటి జనాభా దాటిన రాష్ట్రాలు; II=కోటి జనాభా దాటని రాష్ట్రాలు; III=పదిలక్షల జనాభాదాటని రాష్ట్రాలు; స్థూజాఉ= స్థూలజాతీయోత్పత్తి లక్షలకోట్లలో;

ఫిలిఫీన్సు సాహితీవేత్త శాన్ జువాన్ ఇంగ్లీషుభాష గురించి చెబుతూ, ఇంగ్లీషు మధ్యవర్తిత్వం ద్వారానే ఫిలిప్పిన్సు అమెరికీకరణం జరిగిందని అంటారు. ఇదంతా అక్షరాలా విద్యా, వ్యాపార, ప్రభుత్వ రంగాలలో అధికారిక మాధ్యమంగా ఆంగ్లం విస్తరించటం ద్వారానే జరిగింది. సామాన్య పౌరులను, వారి మూలాల నుండి విడగొట్టి ఆంగ్లో-సాక్సన్ ఆధిపత్యానికి తలవంచి సేవలు అందించే మధ్యతరగతి బుద్ధిజీవులను సృష్టించేందుకు వీలుగా ఆంగ్లభాష ఒక ఉపకరణంగా ఆశ, ఆకాంక్షలే ఆలంబనగా ఆంగ్ల మాధ్యమ బోధనా వ్యూహం రూపొందించబడింది.

### 4.2 వలసవాదాలు- భారతదేశంలో వలసలు:

భారతదేశంలో వలసలగురించిన జనాభా గణాంకాలు (భారతదేశం, 2001 ప్రభుత్వం) కొన్ని ముఖ్యమైన నిజాలను తెలుపుతున్నాయి. వలసల గురించిన అనేక విషయాలు భాషాపరమైన పునరావాసం వారి స్థితిగతులగురించి అర్థం చేసుకోడానికి ఎంతో ముఖ్యమైనవి. బహుభాషా దేశంగా పేరుపొందిన మనదేశంలో, భాషకు సంబంధించినంతవరకూ జనాభా వలసల అధ్యయనం దేశంలోని వివిధ ప్రాంతాల్లోని భాషలూ వారితో పాటు సమాజ స్థితిగతులను అర్థం చేసుకోవడానికి పనికివస్తుంది. దేశంలో, ముఖ్యంగా పలు రాష్ట్రాల్లో వేగవంతమైన ఆర్థికాభివృద్ధి, ముఖ్యంగా వస్తువుల తయారీ, సమాచార సాంకేతిక, సేవా రంగాలలో పనిచేసేందుకు వలసవెళ్ళే జనం వారి భాషలగురించిన సమాచారం సందర్భోచితం

అవుతుంది. భారతదేశంలో వలసపోయేవారు ఎక్కువనీ, అందుకని ఇంగ్లీష్ వంటి ఒక సాధారణ ఉమ్మడి భాష ఒకటి అవసరమనీ తరచు మనం వింటుంటాం. అయితే, జనాభా గణాంకాల (2001) ప్రకారం, ఈ వలసలలో సుమారు 85% రాష్ట్ర పరిధులకే పరిమితంకాగా రాష్ట్రాల మధ్య వలసలు 13% మాత్రమేనని తెలుస్తోంది. ఇక దేశం వెలుపలి నుండి వలసలు 2% మాత్రమే. మరొక అధ్యయనంలో అంతర రాష్ట్రీయ వలసలు పొరుగునున్న రాష్ట్రాలకే ఎక్కువ పరిమితం. పనీ లేదా ఉపాధి అనేది 3% సందర్భాల్లో మాత్రమే వలసలకు కారణంగా ఉంది. ఇట్లాంటి వాస్తవాలు వలసదారుల భాషలలో ఎట్లాంటి గణనీయమైన మార్పునూ కలిగించటంలేదు. అందుకే, విద్యాబోధనలో ఒక సాధారణ ఉమ్మడి మాధ్యమంగా ఆంగ్లం అవసరం అనే వాదనకు ఎట్లాంటి ఆధారమూ లేదు.

### 4.3 అంతర్జాతీయ వలసలు:

విదేశీయ భారతీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MOIA) ప్రకారం, భారతదేశం ప్రపంచంలోకెల్లా రెండవ అతి పెద్ద ప్రవాసుల దేశం. దాదాపు 110 దేశాలలో 25 మిలియన్ల మంది నివసిస్తున్నారు. ప్రవాస భారతీయులలో దేశాంతరం వెళ్లిన భారతీయులు, భారత సంతతివారు అని రెండురకాలు. ఇటీవల వలసలలో అధిక నైపుణ్యం గలిగిన విద్యావంతులు కొంతవరకూ ఉన్నా నైపుణ్యం లేనివారూ, ఎంతోకొంత వృత్తి నైపుణ్యం కలిగినవారే ఎక్కువ శాతం. ప్రవాసభారతీయులనుండీ భారతదేశానికి వచ్చే రాబడిలో వీరిదే ఎక్కువ శాతం. భారతదేశం నుండి అంతర్జాతీయ వలసలు: ప్రధాన ప్రాంతాలవారీగా కింది పట్టికలో చూడవచ్చు.

| క్ర.సం. | పట్టిక–9 భారతదేశం నుండి అంతర్జాతీయ వలసలు | ప్రాంతాలవారీ % |
|---|---|---|
| 1. | గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ | 42% |
| 2. | ఇతర దక్షిణాసియాదేశాలు | 21% |
| 3. | యునైటెడ్ స్టేట్స్ | 12% |
| 4. | కెనడా | 4% |
| 5. | యునైటెడ్ కింగ్డమ్ | 5% |
| 6. | సంయుక్తఐరోపా (మహాబ్రిటన్ కాని) | 2% |
| 7. | ఇతరులు | 14% |

పేజీ 10, భారతదేశంలో బదలాయింపు మార్కెట్, 2010–12




ప్రస్తుతం చాలామంది అనుకొనేది ఇంగ్లీషులో మాధ్యమంలో చదువుకుంటే అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్ లాంటి విదేశాలకు వెళ్లి అక్కడ ఉద్యోగాలు చేయవచ్చునని. కానీ ఈ వాదనలో ఉన్న లొసుగును తెలుసుకుంటే ఇది ఎంతటి అర్ధరహితమైన వాదనో తెలిసిపోతుంది. ప్రతి ఏడాదీ అమెరికా వెళుతున్నవారిలో 95% మందికి పైగా తాత్కాలికంగా వెళ్లివస్తున్నవారే. వీరివలన అమెరికాకు విపరీతమైన రాబడీ అక్కడి మార్కెట్లకు ఇబ్బడిముబ్బడిగా పెరిగే కొనుగోళ్లూ. ఇదీ అమెరికా వీసా పిచ్చి. చదువుకోసం వెళ్లే మనవాళ్లు ఖర్చుపెట్టేది లక్ష కోట్ల రూపాయలకు పైగానే. గత సంవత్సరం (2015) అ.సం.రా. ఒక కోటీ పధ్నాలుగు లక్షలకు పైగా వీసాలు ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తే అందులో 95.35 శాతం తాత్కాలిక వీసాలే. అంటే వివిధ దేశాలనుండి జనం అధికార అనధికార పర్యటనలకో, విద్యా వాణిజ్య వ్యాపారాలకోసమో పోతున్నారు. శాశ్వత వలసవీసాలు వీటిలో 4.65% మాత్రమే. వీటిలో విద్యార్థి వీసాలు (ప్రపంచవ్యాప్తంగా) 6.77లక్షలు (6%) మాత్రమే (ఇక వీటితో ఏటా అమెరికాకు వచ్చే ఆదాయం రెండున్నర లక్షల కోట్లకు పైనే). ఐతే, ఈ మొత్తం వీసాలలో 25% జనాభా కలిగిన ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలూ యూరపు, యూరేశియా దేశాలకు 50 శాతం వీసాలు ఇచ్చి ప్రపంచ జనాభాలో 26% ఉన్న భారతదేశంతో కూడిన దక్షిణమధ్య ఆసియాకు 8.72% వీసాలు మాత్రమే ఇవ్వటం అంటే అమెరికావారి పక్షపాతానికి నిదర్శనం. ఇక విద్యార్థి వీసాలలో 10 నుంచి 15 శాతం (60–70 వేలు) భారత దేశానికి దక్కుతున్నాయి. ఇట్లా అమెరికా వెళ్లగోరే విద్యార్థులలో,

ప్రపంచంలోని పది అగ్రగామి పట్టణాలలో ఎనిమిది మనదేశంలోనివే. ఐతే, ఆశ్చర్యం కలిగించే విశేషం ఏమంటే, మొదటి ఐదింటిలో నాలుగు తెలుగు రాష్ట్రాలలోనే ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాదు, సికింద్రాబాద్, పూనే, టెహరాన్, బెంగళూరు, కోల్కత, ఢాకా మొ. ఇక మనదేశంనుంచి విద్యార్థులుగా వెళ్లేవారిలో సగంమందికైనా స్కాలర్షిప్పులు వచ్చినా మిగిలినవారి ఫీజులకూ ఉండటానికీ అయ్యే ఖర్చు మొత్తం లక్షకోట్లరూపాయలకుపైనే.

"భారతీయ విద్యార్థులకు ... ఇంగ్లండులో స్కాలర్షిప్పులు పొందడం ఊహించనంతగా కష్టమేకాక ఒక యు.కె. పౌరుడు చెల్లించినదానికంటే మూడు రెట్లు ఎక్కువ రుసుము చెల్లించాలి. అందుకనే ఎక్కువమంది అమెరికా సంయుక్తరాష్ట్రాలకు వెళ్లడానికి ఇష్టపడతారు", అని భారతదేశం యొక్క వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి, నిర్మల సీతారామన్, ఈ నెల లండన్ లో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ అన్నారు.

| క్ర.సం. | పట్టిక-10 అమెరికా సంయుక్తరాష్ట్రాల వీసావిధానం (2015) | | |
|---|---|---|---|
| 1. | మొత్తం వీసాలూ-ప్రాంతాలూ | వర్గాలవారీ వీసా పంపిణీ (శాతం-లోటు) | ప్రపంచంలో ప్రాంతాలవారీ జనాభా |
| 2. | మొత్తం వీసాలు | 1,14,23,208 | – |
| 3. | తాత్కాలిక వీసాలు | 1,08,91,745 (95.35%) | – |
| 4. | వ్యాపారవాణిజ్య వీసాలు | 85 లక్షలకుపైగా (85%) | – |
| 5. | విద్యార్థి వీసాలు | 6.77లక్షలు (6%) | – |
| 6. | శాశ్వత వలస వీసాలు | 5, 31,463 (4.65%) | – |
| 7. | ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలు | 44,82,630 (39.24%+26.24) | 13% |
| 8. | యూరపు, యూరేశియా | 11,15,116 (9.76%-2.25%) | 12% |
| 9. | మధ్యధరా దేశాలు | 6,39,413 (5.60%,+0.6%) | 5% |
| 10. | తూర్పుఆసియా పసిఫిక్-దేశాలు (25ల. చైనాతోసహా) | 32,81,441 (28.73%-3.27%) | 32% |

| | | | |
|---|---|---|---|
| 11. | దక్షిణమధ్యఆసియా (భారతదేశం8.50ల.) | 9,95,672 (8.72%-17.28%) | 26% |
| 12. | ఆఫ్రికా దేశాలు | 3,59,569 (3.15%-8.85%) | 12% |

**4.4. విదేశాలనుంచి రాబడి:**

ప్రపంచవ్యాప్తంగా సుమారు యాభై లక్షల మంది భారతీయ పనివారు విదేశాల్లో పనిచేస్తున్నారు వీరిలో 90% గల్ఫ్ దేశాలలోనూ ఆగ్నేయ ఆసియాలోనూ ఉన్నారు. ఇక, 2014 లెక్కలప్రకారం దాదాపు 8.04 లక్షల మంది పనివారు భారతదేశం నుండి విదేశాలకు వలస వెళ్లారు. వీరిలో 3.29 లక్షలమంది సౌదీ అరేబియాకు, 2.24 లక్షలమంది సంయుక్త అరబ్బు అమీరేట్లకు(యు.అ.ఎ.), 0.75 లక్షలు ఖతర్ కూ, 0.51 లక్షలమంది ఒమాన్ కు, 0.22 లక్షలమంది మలేషియాకు వెళ్లారు. మిగిలిన ఒక లక్షా మూడు వేలమంది అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, మొదలైన దేశాలకు వెళ్లారు. ఇట్లా వెళ్లినవారిలో ఎక్కువగా ఉత్తర ప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, బీహార్, కేరళ, తమిళనాడు, మొదలైన రాష్ట్రాలవారే ఉన్నారు.

మనదేశంనుండి విదేశాలకు భారతీయ సేవల ఎగుమతుల గణనీయమైన పాత్ర చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. ఐతే విదేశాలలోని భారతీయులు దేశానికి పంపే ఆర్థికవనరుల సంపదను అంతగా ఎవరూ పట్టించుకోలేదు. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక వలసవాసుల చెల్లింపులను స్వీకరించే దేశాలలో ఒకటిగా ఉంది. వ్యక్తిగత చెల్లింపులూ లేక బదిలీలు స్థూల జాతీయోత్పత్తికి నికరంగా 4% సంపాదించిపెడుతున్నాయి.

2012 లో భారతదేశానికి చేరిన నికర వ్యక్తిగత చెల్లింపులు సుమారు 4 లక్షల74 వేల 565 కోట్ల వరకూ ఉంది. ఇది తెలుగురాష్ట్రాల స్థూలజాతీయోత్పత్తిలో సగం.

ఈ విషయంలో, సాంప్రదాయకంగా గల్ఫ్ దేశాలనూ ఉత్తర అమెరికాని రెండు ఆర్థిక ప్రాబల్యంగల ప్రదేశాలుగా గుర్తించాలి. ఉదాహరణకు 2008-09లో భారతదేశానికి వచ్చిన చెల్లింపుల-స్వీకరణ సర్వే ఆధారంగా చేసిన అంచనాలు ఇట్లా ఉన్నాయి:

| క్ర.సం. | పట్టిక-11 ప్రవాస భారతీయుల వలస దేశం | చెల్లింపుల % |
|---|---|---|
| 1. | గల్ఫ్ దేశాలు | 30.80% |
| 2. | ఉత్తర అమెరికా | 29.40% |

| | | |
|---|---|---|
| 3. | యూరోప్ | 19.50% |
| 4. | ఇతర దేశాలు | 20.30% |

అయితే, అ.సం.రా. కెనడా, యూరోప్ వలసపోయినవారు అధిక నైపుణ్యం కలవారు అనీ మరోవైపు, గల్ఫ్ దేశాలకు వలసపోయినవారు ఎక్కువగా అర్ధనైపుణ్యం లేదా నైపుణ్యతపెద్దగా అవసరం లేని పెట్రోలియం, నిర్మాణం మరియు సేవలూ పరిశ్రమలలో నిమగ్నమై ఉన్నట్టుగా కొంతమంది నమ్మకం. ఐతే, ఈ మొత్తంలో సాఫ్ట్వేర్, ఐటీ నిపుణుల భాగస్వామ్యం సంఖ్యాపరంగా 26% ప్రముఖంగా కనిపిస్తున్నా ఇతర వృత్తులవారి చెల్లింపులే ఎక్కువగా (74%) కనిపిస్తున్నాయి. వృత్తి సాఫ్ట్వేర్ నిపుణుల భాగస్వామ్యం వివిధ దేశాలవారీ ప్రాతినిధ్యం ఇట్లా ఉంది:

| క్ర.సం. | పట్టిక-12 సాఫ్ట్వేర్ వృత్తి నిపుణుల దేశాలవారీ ప్రాతినిధ్యం | భాగస్వామ్యం |
|---|---|---|
| 1. | దుబాయ్ | 16.70% |
| 2. | అ.సం.రా | 16.40% |
| 3. | షార్జా | 11.20% |
| 4. | యు.కె. | 11.20% |
| 5. | ఖతర్ | 10.40% |
| 6. | కెనడా | 02.20% |
| 7. | ఇతరులు | 31.90% |

గల్ఫ్ దేశాల్లో సాఫ్ట్ వేర్-సంబంధిత సేవల నియామకం అమెరికా కంటే గణనీయమైన పరిమాణంలో ఉండటాన్ని గమనించండి. అమెరికాపై ఇప్పటివరకూ మనకున్న అవగాహన ఈ ఆధారాలను బట్టి ఎట్లా అర్థంచేసుకోవాలి.

### 5.0 స్థానిక భాషల ఆధారిత పరిశ్రమలు:

**భాషా పరిశ్రమ ఒక పెద్ద వ్యాపారం.** గత 15 సంవత్సరాలుగా ఈ ప్రపంచీకరణ స్థానికీకరణ సందర్భాలలో భాషా సేవలూ ఉత్పత్తుల పరిశ్రమ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ. అనువాదం, భాషా శిక్షణ, యంత్రానువాదం, బహుభాషీయ అంతర్జాలానికి సంబంధించి ఉత్పత్తులూ సేవల ఆవశ్యకత గణనీయంగా విస్తరించింది. అనేక పరిశ్రమల రంగాల్లో వ్యక్తులూ సంస్థలూ ప్రభుత్వం, సాంకేతిక, వైద్య, చట్టపరమైనకార్యకలాపాలలోనూ, ఆర్థిక శాస్త్ర విధులలోనూ, ఆసుపత్రులూ, న్యాయస్థానాలూ, పాఠశాలలూ

విశ్వవిద్యాలయాలూ, ప్రభుత్వ కార్యాలయాలూ, సైనిక స్థావరాలలో అనువాదకులూ, వ్యాఖ్యాతలూ భాషా సాంకేతిక తంత్రజ్ఞులూ, శిక్షకులూ ఇతర భాషాసేవల నిపుణుల అవసరాలు ప్రత్యేకమైన గుర్తింపు పొందాయి.

భాష ఒక పరిశ్రమగానూ పెద్ద వ్యాపారంగానూ పరిణామం చెందింది. భాషా సేవలు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లో 5.52% వార్షిక రేటు చొప్పున పెరుగుతున్నాయి. కొత్తతరం స్థానీకరణ కేంద్రం స్థానికీకరణాన్ని అమెరికా సంయుక్తరాష్ట్రాలలో 4 వ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమగా పేర్కొంది. ఇంకా, కొత్తగా వ్యాపారం మొదలుపెట్టేందుకు భాషా పరిశ్రమ నేటి అగ్రశ్రేణి వ్యాపార పరిశ్రమల జాబితాలో ఒకటిగా గుర్తింపుపొందింది. ఈ పరిశ్రమ భిన్న సాంకేతిక పద్ధతులపై ఆధారపడి నడుస్తోంది. రోదురోజుకూ పెరుగుతున్న దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగానూ ప్రాంతీయంగానూ రెండు ఆర్థికవ్యవస్థలపైనా కనబడుతోంది.

2016 లో మొత్తం ప్రపంచ భాషా పరిశ్రమ సేవలూ ఉత్పత్తుల విలువ షుమారు 2 లక్షల 70వేల కోట్ల రూపాయలు. ఏడాదికి వృద్ధి రేటు అంచనా 6.5–7.5% గా ఉంది. ఇంకా, భాషా సాంకేతిక పరిశ్రమ షుమారు 2 లక్షల కోట్ల రూపాయల వరకూ ఉండవచ్చని అంచనా. సంయుక్త ఐరోపా డైరెక్టర్ జనరల్ నివేదిక ప్రకారం, 2012 లో, ప్రపంచవ్యాప్తంగా సుమారు 3 లక్షల30 వేల భాషా సాంకేతిక నిపుణులు భాషా పరిశ్రమలో పనిచేస్తున్నారని లెక్కగట్టింది. బహుభాషా దేశమైన భారతదేశానికి భాషావైవిధ్యాన్ని కాపాడుకోవటానికీ భాషావైవిధ్యంతో ఉపాధీ ఉద్యోగావకాశాలను విస్తృతంగా అందించే పరిశ్రమగా ప్రభుత్వాలు గుర్తించాలి. ఆంగ్లమాధ్యమ విస్తరణ భారతీయభాషలను కబళించే దిశలో నడుస్తోంది. ఇది మన భవిష్యత్ ఉపాధీ ఉద్యోగావకాశాలను దెబ్బతీస్తుంది.

### 5.1 ముద్రణా పరిశ్రమ:

భారత ముద్రణా మార్కెట్ అత్యంత వేగంగా అభివృద్ధిచెందుతున్న ఆర్థిక రంగం. భారతదేశం లో సుమారు 2 లక్షల 50వేల ముద్రణదారుల ఉన్నారు. అచ్చు పరిశ్రమ గత దశాబ్దంలో గణనీయంగా ఆధునీకరణ చెందింది. భారత ముద్రణా మార్కెట్ 2016 కి 2 లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే వ్యాపారానికి చేరింది. ఇది మన దేశ జిడిపి వృద్ధి వేగాన్ని అధిగమించింది. భారతదేశం లో ప్రింటింగ్ పరిశ్రమ – వార్తాపత్రికలు(70,000 పైనే), పుస్తకాలు, తదితరాలతో అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారయింది. ఈ పరిశ్రమలో 25 లక్షలకు పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. భారతదేశంలో ముద్రణా రంగం బహుముఖీన వ్యాపారంతో దినదినాభివృద్ధి చెందుతోంది. సరకుల ప్యాకేజీకాగితాల ముద్రణ15 శాతంవరకూ, ప్రకటనా లేబుళ్ల ముద్రణ 10 వేల కోట్ల రూపాయల వ్యాపారంవరకూ చేరింది. ప్రకటనల ముద్రణ 18 వేల కోట్ల రూపాయల వ్యాపారంవరకూ చేరింది. వీటిలో 60 శాతం పైగా ముద్రణ భారతీయ భాషలలోనే.

## 5.2 సినిమా పరిశ్రమ:

ఒక లక్షా 15 వేల కోట్ల రూపాయల వ్యాపారంతో( ఫిక్కి 2014), భారతదేశంలో ఆర్థిక పరిపుష్టికి తోడు శక్తివంతమైన ఆకర్షణ కలిగిన వినోద మాధ్యమ పరిశ్రమ. 600 పైగా టెలివిజన్ ఛానళ్లు, 10 కోట్ల పే-టీవీ గృహాలు, ఏటా 1,000 పైగా చిత్రాలతోనూ, 10,000 కుపైగా సినిమాహాళ్లతోనూ ఆకర్షణీయమైన అభివృద్ధి అవకాశాలతో సరళీకృత ఆర్థిక విధానాలతో రెండంకెల వార్షిక వృద్ధితో అంతర్జాతీయ విపణిసీమను ఆకర్షిస్తోంది. సినిమాహాళ్ల సంఖ్యలో అసంరా. (40,194), చైనా (36, 112) తర్వాత ఇండియా 10,189 తో మూడవస్థానంలో ఉన్నా ముందుముందు పెరగడానికి విపరీతమైన అవకాశాలు ఉన్న రంగం ఇది. ఇంకా, ఇటీవల సంవత్సరాల్లో, శీఘ్రగతిని పెరుగుతున్న మధ్యతరగతి జనాభా, నూతన బహుళజాతి కంపెనీలు దేశంలోకి పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వనరులు విరివిగా ఉన్న నాటు భాషలపై ఆధారపడిన దేశీ పరిశ్రమ ఇది. ఏడాదికి పదివేల కోట్ల రూపాయల బాక్సాఫీసు కలెక్షన్లతో ప్రపంచంలో 5వస్థానంలో ఉంది. ఐతే సినిమా ప్రేక్షకుల సంఖ్యలో 300 కోట్లు దాటింది. (ప్రపంచంలో అత్యధికంగా అసంరా. 130కోట్లు). డజన్లకొద్దీ కథా, గీత రచయితలూ, గాయకులూ, దర్శకులూ, నిర్మాతలూ, వందలాది నటీనటులూ, వేలాది సాంకేతిక సిబ్బందితో దేశంలోనే అత్యంత ప్రభావశీల పరిశ్రమగా పేరుపొంది 20 లక్షలమందికి జీవనోపాధినికల్పిస్తోంది. ఇది పూర్తిగా దేశీయ భాషలపై ఆధారపడి లక్షలాదికి జీవనోపాధి కల్పిస్తున్న పరిశ్రమ.

## 6.0 ముగింపు:

ప్రస్తుతంచదువుకోడానికీ, ఉద్యోగావకాశాలకూ సాంప్రదాయ పిరమిడ్ విధానాన్ని అనుసరిస్తున్నాం. అంటే ఈ విధానంలో అవసరాలు అత్యధికంగానూ పంపిణీ అత్యల్పంగానూ ఉన్నప్పుడు పిరమిడ్ విధానం ఏర్పడుతుంది. ఉన్న కొన్ని అవకాశాలు కొందరికే సమకూడుతాయి. అందరికీ అవకాశాలు సమస్థాయిలో అందేటట్లుగా చేయాలంటే అవకాశాలను పెంచాల్సివుంటుంది. దీన్ని సరిచేసే మార్గాలలో ఒక్కటి వైవిధ్యీకరణం. అంటే మనం చేసే పనులలో వీలైనన్ని రకాల మార్పులు తీసుకురాగలగడం. ప్రపంచీకరణ అంటే ఆంగ్లీకరణ కాకుండా స్థానికీకరణ జరగాలి. అంటే ప్రపంచంలోకి కొత్తగా వచ్చే ప్రతిదీ అందరికీ అందుబాటులోకి రావాలి. ఒక వస్తువును గురించిన సమాచారం స్థానిక భాషలో ఉండాలి. ఉదాహరణకు, రకరకాల అంగళ్లూ, దుకాణాలూ కొట్లూ షాపులూ సంస్థల పేర్లు తప్పనిసరిగా ఆయా రాష్ట్రాలను బట్టి రెండూ అంతకంటే ఎక్కువ భాషలలో ఉండాలి అనే చట్టం వలన పేర్లపలకలు తయారీలో ఉద్యోగావకాశాలు రెట్టింపు అవుతాయి. అట్లాగే మనం తయారుచేసే దిగుమతులద్వారా వచ్చే ఉత్పత్తులు గానీ తప్పకుండా స్థానిక భాషలలో ప్రకటనల లేబుళ్లు ఉండాలనే చట్టంతో స్థానిక భాషలో అనువాదకులకూ, రాసేవారికీ, అచ్చువేసేవారికీ ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ప్రపంచంలోని ఎక్కడి ఉత్పత్తి అయిన వస్తువైనా ఇక్కడ అమ్మాలంటే ఇక్కడి భాషలో తప్పక ఉండాలి అనేది మన వాణిజ్య విధానం కావాలి. ఇప్పటివరకూ 2లక్షలకోట్ల వ్యాపారంలో 15శాతం మాత్రంగా ఉన్న ప్రకటనా లేబుళ్ల ముద్రణా వ్యాపారం ఇబ్బడిముబ్బడిగా పెరిగి

ఉద్యోగావకాశాల్ని పెంచుతుంది. ఇదంతా భాషావైవిధ్యం ద్వారానే సాధ్యం. పాఠశాల స్థాయిలో ఇంగ్లీషుమాధ్యమం ఈ వైవిధ్యాన్ని నాశనం చేస్తుంది. అంతేకాదు వందలాది స్థానీయ సాంప్రదాయ వృత్తివ్యాపారాలను ఆధునీకరించి వేలాదిమందికి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు మాతృభాషలద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. స్థానిక భాషలలో విద్యాబోధన, వృత్తివ్యాపారాలూ వాణిజ్యం, పరిశ్రమలను చవకగానూ, సులువుగానూ ఎక్కువమందిని కలుపుకుంటూ నిర్వహించే వీలు కలుగుతుంది.

2026 కి, భారతదేశం జనాభాలో 80%పైగా 15-59 మధ్య వయస్కులే ఉంటారు. అప్పటికి ప్రపంచ పనివారిలో 25% మంది భారతీయులే ఉంటారు. అంటే ప్రతి నలుగురిలో ఒకరు భారతీయులే. ఉద్యోగాలకోసం విపరీతమైన ఒత్తిడి తప్పదు. భాషావైవిధ్యాన్ని కాపాడుకుంటేనే విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మాతృభాషామాధ్యమంతో వ్యవహార నైపుణ్యాలనూ ఇంగ్లీషూ ఇతర భాషలలో నైపుణ్యాన్నీ సంపాదించటం సులువు అవుతుంది.

*****

# 2. ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధి వ్యూహాలు: పద సంపద

ఆచార్య జి. అరుణ కుమారి

తెలుగు శాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

ఆర్థిక సరళీకృత విధానంలో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలలో భాష నవీకరణ పొందుతుంది. ప్రపంచీకరణ యుగంలో అనేక నూతన పద కల్పనలకు తావిస్తూ అనేక పదాలను పోగొట్టుకుంటూ భాష ముందుకు సాగిపోతుంది. పంచకట్టు కట్టిన మానవ జాతి ఈనాడు ఆధునిక పోకడలకు అలవాటుపడినట్టే భాషలోను నూతన పదజాలానికి యువత అలవాటుపడుతుంది.

నూతన పద స్వీకరణకు మరొక కారణం ఉచ్చారణ సౌలభ్యం. సౌలభ్యం ఉన్నచోట భాషైనా, వ్యక్తైనా మొగ్గుచూపటం సహజం. రెండవ కారణం సంజ్ఞా సౌలభ్యం. భాష అనేది ఒక సంజ్ఞా వ్యవస్థ. అనేక సంజ్ఞలతో కూడిన ఒక సంక్లిష్ట వ్యవస్థను భాష అని అంటున్నాం. వినూత్న పద ప్రదర్శనం అపరిచయీకరణానికి దారితీస్తుంది. ఇది ఒక వస్తువుని లేదా ప్రపంచాన్ని ఒక కొత్త కోణంలో ప్రదర్శించి ఒక వినూత్న దర్శనాన్ని కలిగిస్తుంది. ఆ నూతనత్వం అపరిచయీకరణకు దారితీస్తుందనే వారు నూతనత్వంతో ఇమడలేని వారు, కొందరు నూతనత్వాన్ని స్వాగతీకరించేవారు, భాషను సౌందర్య దృష్టితో చూడాలనుకునేవారు, సంప్రదాయాన్ని ప్రేమించేవారు.... ఇలా పలు వాదోపవాదాల్లో నలిగి భాష ఒక రూపాన్ని సంతరించుకోవటానికి ప్రసవవేదనలతో ప్రసారమౌతుంది.

పత్రికలలోని కొన్ని సందర్భాలలో అనుచిత ప్రయోగం కనిపిస్తుంది. దిగ్భ్రాంతి, ఉక్కుపాదం, అత్యాచారం..... వంటి ప్రయోగాలు కనిపిస్తాయి. నిష్పూచీతనం పూచీవహించు, బాధ్యత వహించు అనే అర్థమిచ్చే పదానికి వ్యతిరేకార్థంలో ప్రయోగించిన పత్రికా భాష ఇది. దిగ్భ్రాంతి అనే పదాన్ని వ్యక్తి మరణించిన ప్రతి సందర్భంలోను ప్రయోగిస్తున్నారు. ప్రమాదాలకు గుర్తై మరణించిన వారు, చిన్న వయసులోనే మరణించిన వారు, ఊహించని మరణం సంభవించినవారిని గురించి విన్నప్పుడు దిగ్భ్రాంతి కలగడం సహజం. కాని తొంబ్బైఏళ్ళ ముదుసలి మరణించినా పత్రికల వారు ఎందుకో దిగ్భ్రాంతి చెందుతుంటారు. పత్రికలే అనేక పాఠకులకు సమాచార దీపిక. ఆ దీపిక పాఠకులను తప్పుదారి పట్టించకూడదు.

తెలంగాణ కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయంలో పోలింగ్ బూత్ అనే పదానికి ప్రభుత్వ ప్రసూతి కేంద్రం అని పత్రికలు ప్రయోగించాయి. పత్రికలు వహించవలసిన బాధ్యత గణనీయమైనది. కొన్ని పదాలను సందర్భోచితంగా ప్రయోగించక పోవడం వలన ఆయా పదాలు సంకుచితార్థంలో నిలిచిపోతాయి. ఉదాహరణకు దిగ్భ్రాంతి. అత్యాచారం, ఉక్కుపాదం... వంటివి.

ఈ ప్రపంచీకరణ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అవసరమే. విద్య, పారిశ్రామిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సాంకేతిక నైపుణ్యం అవసరం. అన్య భాషాపదాలైనా మన భాషలో చేర్చుకోవడం అవసరమనేది గుర్తించాలి. వృత్తి విద్యలకు సంబంధించిన పదజాలాన్ని తెలుగు భాషలో కల్పించాలన్న కొన్ని సందర్భాలలో సాధ్యపడదు. ఇంగ్లీషుపదాలనే ప్రయోగించవలసి ఉంటుంది. ఉదాహారణకు ఎల్ అండ్ కీ. ఈ పనిముట్టు ఇంగ్లీషు అక్షరం ఎల్ ఆకారంలో ఉంటుంది. ఈ సందర్భంలో ఈ పదాన్ని తెలుగులోకి అనువదించడం కుదరదు. ఇటువంటివే స్క్రూడ్రైవర్, స్పానర్ మొదలైనవి. స్పానర్ పదం ప్రజల నోళ్ళలో నలిగి నలిగి పానా అనే రూపాన్ని సంతరించుకుంది.

తెలుగు భాషాభివృద్ధి వ్యూహాలలో భాగంగా కేవలం యువత కోసం మాత్రమే కాదు అన్ని స్థాయిల వారిని గురించి భాష శాస్త్రవేత్తలు, పత్రికలు విద్యార్థులు ప్రణాళికలు వేయాలి. పదకేళి(పజిల్) భాష సంపదను పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. ఇవి అన్ని స్థాయిల వారిని పరిగణనలోనికి తీసుకొని రచించుకోవాలి. బాలలు, యువత, వయోవృద్ధులకు తగినట్టుగా తెలుగు భాషా స్థాయిని సులభం, మధ్యంతరం, కఠినం, నిష్ణాత స్థాయిని దృష్టిలో పెట్టుకుని భాషాప్రయోగాన్ని చేయవచ్చు.

ఇంగ్లీషులో ఉన్న కీ బోర్డును ప్రయోగించి బాలలకు అల, కల, ఊయల వంటి తెలుగు పద ప్రయోగాలతో పద సంపద ఆటలను స్కూలు స్థాయిలో ప్రయోగించవచ్చు. వయోవృద్ధులు, వృద్ధాశ్రమావాసులు, విశ్రాంత ఉద్యోగుల కోసం తెలుగు పద సంపదను ద్విత్వ సంయుక్తాక్షరాలతో సమకూర్చగలిగితే భాషాభివృద్ధే కాదు మనోవికాసం, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మాండలిక ప్రయోగాలకు తావిచ్చేదిగా ఉండటం వలన పద సంపద సమకూరేందుకు ఇదొక ఆధారమౌతుంది.

ఆంధ్ర భాషకు వర్ణంబు లేబదియైదు అని అన్నారు ప్రౌఢవ్యాకర్త. తమిళ భాషలో ప్రతి వర్గానికి రెండక్షరాలుంటాయి. క, జ, చ, ఞ, ట, ణ, త, న, ప, మ…అనేవి వర్గాక్షరాలు. వేటూరి ప్రభాకర శాస్త్రి గారు వర్ణమాలను గురించి వివరిస్తూ పిల్లలు తెలుగులో అచ్చులు నేర్చుకోవడానికి ఒత్తిడికి గురౌతున్నారని ఆ రోజుల్లో వర్ణమాలను కుదించే ప్రయత్నం చేసి సూచించారు. హ్రస్వ, దీర్ఘాలుగా ఉన్న అక్షరాలకు హ్రస్వాక్షరాన్ని మాత్రమే రాసి వాటిపై నిలువు గీత (।) కానీ లేదా దీర్ఘాన్ని సూచించే ా ఈ గుర్తును ప్రయోగించి దీర్ఘాక్షరాలను ప్రత్యేకంగా నేర్చుకోవలసిన అవసరం లేదని సూచించారు. ఈ ప్రయత్నాన్ని అమలులో పెడితే నేటి తరానికి సౌలభ్యత చేకూరుతుందని ఆశిస్తున్నాను.

*****

# 3. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు భాషాభివృద్ధి సాధ్యమయ్యేనా?

ఆచార్య అయినవోలు ఉషాదేవి

పూర్వ ఆచార్యులు, తెలుగు విశ్వవిద్యాలయం. హైదరాబాదు.

"ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధి వ్యూహాలు: తెలుగు" అని తెలుగుశాఖ నిర్వహిస్తున్న ఈ సదస్సులో పాలుపంచుకోవడం నాకెంతో ఆనందంగా ఉంది. భాషను గురించిన ఏ సదస్సు నిర్వాకులైనా నన్ను పిలిస్తే, వీలుకాని సందర్భాలలో తప్ప, రాకుండా ఉండలేనంతగా నాకు భాషాసాహిత్య రంగాలపై అభిమానం. అందువల్ల, ఈ సదస్సుకు నన్ను ఆహ్వానించిన డా. పమ్మి పవన్ కుమార్‌కు, తెలుగుశాఖకు, ముందుగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

చారిత్రకంగా తెలుగు భాషాపరిణామ స్వరూప స్వభావాలను అధ్యయనం చేస్తూ వస్తున్న నాబోటి వాళ్ళకు కొన్ని విషయాలు కొరుకుడు పడడంలేదు. ఇటీవలి సాంస్కృతిక ధోరణులూ, భాషపట్ల సామాజిక, ఆర్థిక, రాజకీయ దృక్పథాలూ మొదలైనవన్నీ ప్రస్తుత పరిస్థితులలో ఏం మాట్లాడగలం అనే ఒక నిర్వేదాన్ని కలిగిస్తున్నాయి. అయినప్పటికీ, మనం ప్రేక్షకులవలె ఉండటం కూడా సరియైనది కాదు; మన అభిప్రాయాలను నలుగురితో పంచుకోవటం, అలాగే నలుగురి అభిప్రాయాలను వినటం వల్ల అందరం కలిసి భాషాభివృద్ధికి ఇప్పటిదాకా జరిగిన ప్రయత్నాలతోపాటు, కొత్త ఆవిష్కరణలేమైనా సాధ్యమవుతాయో ఆలోచించవచ్చు.

భాష ఎప్పుడు ఎట్లా పుట్టిందో ఎవరికీ తెలియదు; సమీప భవిష్యత్తులోనైనా తెలుస్తుందన్న నమ్మకమూ లేదు. అయినా మనందరికీ ఒకటి మాత్రం కచ్చితంగా తెలుసు. అది మానవ సమాజాలన్నింటికీ భాష అతిముఖ్య (core) మనుగడగా ఉన్నది అన్న సంగతి. అయితే భాషా సమాజాలు ఎక్కడెక్కడ, వేటికవిగా బతకలేదు, బతకలేవు కూడా.

అడమ్ స్మిత్ తాను రాసిన "Wealth of Nations" అనే గ్రంథంలో కొన్ని విలువైన విషయాలు చెప్పాడు. – 'వస్తువుల పరస్పర మార్పిడి అనే ప్రవృత్తే ప్రాచీన కాలం నుండే మినోవా, ఫానీషియో వంటి నాగరికతలను అభివృద్ధిపరిచి, సముద్రాధిపత్యానికి పురికొల్పింది. నిజం చెప్పాలంటే భారతదేశం కూడా ప్రాచీనకాలంలో సముద్ర మార్గాలలోనే వర్తక వాణిజ్యాలు నిర్వహించి, గొప్ప గొప్ప ఓడరేవులను కలిగి ఉండేది. ఈ కాంక్ష పరిణామమే ఈ నాటి బహుళరాజ్యాల ఆధిపత్యాలు.'

తెలుగు భాషాసాహిత్యాల పరిణామ క్రమాన్ని తెలిపే గ్రంథాలు ఎన్నో వచ్చిన్నటికీ, స్పష్టంగా అర్థంకాని ప్రశ్నలెన్నో ఇప్పటికింకా మిగిలిపోయే ఉన్నాయి. జరిగిన పరిశోధనలు మనకెంతో కీలక సమాచారాన్ని అందించాయి. అంత గాఢమైన, విస్తృతమైన పరిశోధన కావ్య భాషపై ఇంకా జరగాల్సి ఉంది.

లభ్యమవుతున్న సమాచారం మేరకు తెలుగు భాషలో మనం కొన్ని ముఖ్య ఘట్టాలను – అందరికీ తెలిసినవే– గుర్తించవచ్చు. అందులో కొన్నింటిని ఇక్కడ ప్రస్తావించుకోవాలి.

1. అన్ని ప్రధాన భారతీయ భాషలలోవలెనే తెలుగులోనూ 'మార్గ–దేశీ' సంప్రదాయాలున్న విషయం.
2. మార్గ మార్గాన్ని అనిసరించిన వాళ్ళు, సంస్కృత, తత్సమ పదాలనూ, పదబంధాలనూ ఎక్కువగా వినియోగించగా, దేశీ సంప్రదాయానికి చెందినవారు తెలుగుకు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చారు. (దీనికి ఉదాహరణగా– పోతనగారి 'కొందరికి తెలుగు గుణమగు, కొందరికి సంస్కృతంబు గుణమగు...' అన్న పద్యాన్ని చెప్పుకోవచ్చు.)
3. మార్గ అయినా, దేశీ అయినా, వాటిలోని వ్యాకరణ వ్యవస్థ లిఖిత/గ్రాంథిక/కావ్య సంప్రదాయానికి చెందిందికాగా, శాసనాల కాలం నుండే, ఆ వ్యాకరణంతోపాటే వ్యవహార/మౌఖిక తెలుగు వ్యాకరణ సంప్రదాయంలో కూడా భాషావినియోగం కన్పిస్తుంది. అంతే వ్యక్తులు అంగీకరించని భాషాప్రయోగాలు మనకు శాసనాలకాలం నుండి కనిపిస్తూనే ఉన్నాయి. ఇవి కావ్యాలలో కూడా అరుదుగా తొంగిచూశాయి.
4. లిఖిత/గ్రాంథిక సంప్రదాయంతోపాటు భద్రపరిచి, మౌఖిక సంప్రదాయంలో ఎంతో సాహిత్యం వైవిధ్యభరితంగా ఉన్నది. పాల్కురికి, నన్నెచోడుడు వంటి వారి వల్ల మనకు ఈ సంగతి తెలుస్తోంది.
5. పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో, సృజనాత్మక సాహిత్యంలో వ్యవహార భాష చాలా మటుకు నిలదొక్కుకుంది.
6. కానీ పరిపాలన, న్యాయ, విద్య రంగాలలో చోటు దక్కించుకోలేకపోయింది. విద్యారంగంలో గురజాడ అసమ్మతిపత్రం డిసెంట్ నోట్ రాయాల్సి వచ్చింది.
7. సి.పి.బ్రౌన్ నిఘంటువులు, వ్యాకరణాలలో వచ్చిన 1850లలోనే చిన్నయసూరి బాలవ్యాకరణం కూడా రావడంవల్ల, వ్యవహార భాషావాదాలు కూడా ఆ ప్రవాహంలో కొట్టుకపోయాయి.
8. పాఠశాలస్థాయి నుండీ, విశ్వవిద్యాలయం వరకూ చిన్నయసూరి సూత్రాలే. గత 150 సంవత్సరాలుగా (ఇంచుమించుగా) వ్యాకరణ బోధనలో స్థానం పదిలపర్చుకున్నాయి.

ఇట్లా కొనసాగుతున్న దశలో తెలుగు భాషలో, సమకాలీన ఇతర భాషలలోవలెనే ఒకరకమైన మార్పుచోటుచేసుకుంది. అది పాశ్చాత్యులు ఈ భాషలను నేర్చుకుని (పరిపాలనకోసం) వీటికి వ్యాకరణాలూ, నిఘంటువులూ తయారు చేయటం. తెలుగు నేర్చుకునే క్రమంలో వాళ్ళంతా పండితులు నేర్పే భాషకూ, జనవ్యవహారంలోని భాషకూ చాలా తేడా ఉందని గ్రహించారు. గ్రంథస్తమైన భాష కాకుండా జన వ్యవహార భాషనే పరిపాలనా, న్యాయ రంగాలలో వినియోగించాలని భావించారు. ఆనాటికి అభివృద్ధిచెందిన సామాజిక, రాజకీయ పరిణామాలలో గ్రాంథికం పనికిరాదనేవాళ్ళు. తమ గ్రంథాల పీఠికల్లో గట్టి వాదనలు

చేశారు.  దీన్ని అందిపుచ్చుకున్న గిడుగు–గురజాడలు వ్యవహార భాషనే అన్ని రంగాలలో వినియోగించాలని ఉద్యమించారు.

ఫలితం అందరికీ తెలుసు. తెలుగు భాష వినియోగంలో ఎన్నో వాదోపవాదాల తర్వాత, ఎందరో హేమాహేమిలు, దిగ్గజాలు హోరాహోరీ పోరాడాక వ్యవహారవాదం నెగ్గిందనిపించారు. ఐతే ఈ వాదం ఒకవిధంగా నెగ్గింది; మరోవిధంగా నెగ్గలేదు.

విశ్వవిద్యాలయాలు కొన్ని కొంతకాలం, చాలాకాలం సైద్ధాంతిక వ్యాసాలను గ్రాంథికంలోనే రాయనిచ్చేవి.  చిన్నయసూరి రాసిన బాలవ్యాక్రణానికి ప్రత్యామ్నాయంగా వ్యావహారిక తెలుగుపై ఏ వ్యాకరణమూ రాకపోవటం అప్పటికి ఒక ప్రధాన కారణం.  ఆనాటికి తెలుగు వినియోగం వివిధ రంగాలలో పెరుగుతూ వచ్చినా, విద్యాబోధన రంగాల్లో తీవ్రమైన పరిణామాలనూ, ఒక విధంగా వ్యతిరేఖతనూ ఎదుర్కోవాల్సివచ్చి, తెలుగుభాషకు మాధ్యమభాషగానూ, బోధనలోనూ, శాస్త్రసాంకేతిక భాషగానూ ఎదగలేని దుస్థితి ఏర్పడిపోయింది. గిడుగును కీర్తిస్తూనే, ఈ పరిస్థితిని చక్కదిద్దుకోలేకపోయిన, గత డెబ్బై సంవత్సరాల భాషాసాహితీవేత్తల ఈ ద్వంద్వ వైఖరివల్ల మనం, మన పాలకులు 60 దశకాలలో ప్రారంభమైన "మాతృభాషలో విద్యాబోధన" –  రెండు దశాబ్దాలు దాటకుండానే తల్లిదండ్రుల, పాలకుల ఆదరణ కోల్పోయింది. దానికి తోడుగా "ఉపాధి" అవసరాలకు స్వంతభాష/భాషలు మాత్రం దోహదపడటం లేదన్న 'వాస్తవ' పరిస్థితులూ తోడయ్యాయి.

వాస్తవానికి భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలు బహుముఖీయ బహు సంస్కృతుల వ్యవస్థలతో కొన్ని ఏళ్ళుగా జీవిస్తున్నాయన్న నిజాన్ని మనం, మన పాలకులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నాం. అందువల్ల స్వీయ భాషను గురించిన ప్రేమ వేరు, ఆర్థికావసరాలకోసం కావాల్సిన భాషవేరు అన్న భావం బలపడిపోయాయి. దేశీయ భాషల్లో విద్యాబోధన 'చెత్తబుట్ట' పాలైంది.

నిజానికి గత 30, 40 సంవత్సరాల భాషాశాస్త్ర పరిశోధనలు భాషా సముపార్జనపై ఎన్నో కొత్త విషయాలను వెలికి తెచ్చాయి.

1. ఒక భాషావ్యవహారప్రాంతంలో పుట్టి పెరిగే పిల్లలు ఆ భాషను అలవోకగా నేర్చుకుంటారు.

2. ఒకటికంటే ఎక్కువ భాషలు మాట్లాడే తల్లిదండ్రులూ, సమాజాలు ఉన్నచోట పుట్టి పెరిగే పిల్లలు ఆ "అనేక" భాషలను (12 శాతం కంటె ఎక్కువ) "ఒక్కసారే" ఏకకాలంలో నేర్చుకుంటారు. ఇవన్నీ కూడా భాషాసముపార్జనగానే పరిగణిస్తారు. ఎందుకంటే శిశువులకు వీటిని వీరు బోధించరు.

3. కానీ ఆ శిశువులే 4 సంవత్సరాల తర్వాత ఆయా భాషలనే "తరగతి గదుల్లో" నేర్పినవాళ్ళకు శిశువు తనకు అప్పటివరకూ ఉన్న "సహజ"మైన వాతావరణంలోకి అడుగుపెడ్తడు. అక్కడ ఏకభాషా వ్యవహర్త అయినా, బహుభాషా వ్యవహర్త అయినా, ఆయా దేశాలలోని భాషా విభాగాల ప్రకారం ఒక భాషను మొదటి భాషగానూ, మరో భాషను రెండోభాషగానూ, ఇంకో భాషను మూడో భాషగానూ "నేర్చుకోవాల్సి" వస్తుంది. ఈ నేర్చుకోవడంలో చదవడం, రాయడానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అందువల్లనే మన టెక్నాలజీ విభాగాలు "మాట్లాడే నైపుణ్యాలలో" సరియైన శిక్షణ కొరతవల్ల ఇంగ్లీషు మాధ్యమంలోనే చదివినా, మాట్లాడటంలో వెనకబడుతున్నారు.

4. భాషార్జనలో మరో ముఖ్యమైన అంశం; ఒకే భాష (ఒకవేళ) నేర్చుకొంటే , భాషావైవిధ్యాలు ఎక్కువగా ఉన్నచోట తక్కిన, అవసరమైన వాటిని నేర్చుకుంటారు. కానీ సాధారణంగా ఒక వ్యవస్థీకృత విద్యాబోధనలో ప్రపంచంలో అనేకచోట్ల అనేక భాషలను నేర్పడం జరుగుతోంది. వీటికితోడు బోధనల్లో అనేక రంగాలు... విద్యారంగంతో ముడిపడ్డ పరీక్ష విధానాలు... ఇవి మరో సమస్య.

5. ఇప్పటికీ మనం 100% అక్షరాస్యత సాధించలేదు. అయినా మన దేశంలోని విద్యావిధానం అంతటా "ఆంగ్ల మాధ్యమం" ప్రాచుర్యం పొందింది. దీన్ని వ్యతిరేకించటం నిజానికి సరియైన విధానం కానేకాదు. పాలకులే ప్రోత్సహించి, (రాజరాజనరేంద్రుడు), పాలకులే స్వయంగా పూనుకుంటే (శ్రీకృష్ణదేవరాయలు, రఘునాథనాయకుడు) తప్ప మెరుగైన మార్పులు రావన్నది అంగీకరించక తప్పదు. కానీ, సమాజం కూడా తన వంతు కృషిగా ఏం చేస్తోంది? ఏం చేయాలి అన్నది ప్రశ్న!

ప్రస్తుతం విదేశాలలోని NRI ల పల్లెల్లో మనం రెండు రకాల ధోరణులు చూస్తున్నాం. ఒకటి సాంస్కృతికంగా నృత్యం, సంగీతం నేర్చుకోవటం. ఈ రెంటికీ భాషావగాహన, భాషోచ్చారణ అవసరమే, కానీ అక్కడ భాషపై కృషి తక్కువగా కనిపిస్తుంది. సంగీతంలో కూడా "ఆయా ఐటమ్" వరకూ భాషను నేర్చుకుంటున్నారు. కానీ, నిజంగా వాళ్ళకు భాషనేర్చుకోవటంపై ధ్యాస చాలా తక్కువ.

ఇలాంటి పరిస్థితుల్లో ఏం చెయ్యాలి? ఏం చెయ్యగలం?

1. ఇక్కడ ఒక ఉదాహరణగా, "హీబ్రూ" భాషను ఎలా అభివృద్ధి చేసుకుని – కనుమరుగైన భాషను 19వ శతాబ్దంలో 5 మిలియన్ల ప్రజల "మాతృ భాషగా" అభివృద్ధి చేసుకున్నారో గమనించాలి.

2. మనకింకా అంతర్జాలం (Internet)లో ఎంతో సమాచారం దొరుకుతుంది. అంటే భాషను అభివృద్ధి చేసుకోవాలన్న 'పట్టుదల' ఏర్పడితే, సాధ్యంకాకపోవడం అన్నదిలేదు.

3. మనకున్న మరో ప్రశ్న- శాస్త్రసాంకేతిక రంగాలలో పరిభాష. ఇప్పటివరకూ దీనిపై స్పష్టత ఏర్పడలేదు. ఆయా సబ్జెక్టులలో నిపుణులైనవారు తాము స్వయంగా తెలుగులో ఆలోచించి వ్యాసాలూ, గ్రంథాలూ రాస్తే తప్ప దేనికి పరిష్కారం దొరకదు.

4. భాషాశాస్త్రంలో చేరాగారూ, పిఎస్ఎస్‌గారి కృషి, పరిభాషకోసం వీరుపడ్డ కష్టం మనం ఒక్కసారి తలుచుకోవాలి. – తద్వారా, ఎంతో భాషాశాస్త్ర పరిభాష ఏర్పడటం మనకు తెలిసిందే.

5. తెలుగులో 10వ తరగతి పాఠ్యపుస్తకంలో అర్థశాస్త్ర విభాగానికీ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషనర్‌వారి ఆర్థికశాస్త్ర విషయాలపైనా ఆచార్య జె. మనోహరరావు రాసిన పాఠ్యాంశాలలో పరిభాషకోసం చేసిన కృషి, పలువురు విద్యార్థుల, పాఠకుల నుండి మన్ననలు పొందిన విషయం నాకు ప్రత్యక్షంగా తెలుసు. అంటే, పరిభాష ఎవరో నిర్మించి ఇవ్వడంలేదు. ఆయా రంగాలలోని వారు రాస్తే సరియైన పరిభాష అభివృద్ధి చెందుతుంది. చదువరులకు అర్థం కాకపోతే, రచయితలే మార్చుకుంటారు. ఎక్కువమంది రాస్తూ ఉంటే, భాష, పరిభాషలలో మంచి మార్పులు జరుగుతాయి.

6. అయితే, ఇప్పటివరకూ ఉన్న ఎంతోమంది పరిభాష కూడా సంస్కృత, తత్సమ పరభాషభూయిష్టంగా ఉందనీ, అందువల్ల తేటతెలుగులో రాయాలనీ ఒక వాదన ఇటీవల ప్రారంభమైంది. దీనిపై కూడా ఏ ప్రయత్నమూ చేయకుండానే వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. మాండలికాలలో రాసిన సృజనాత్మక తెలుగు సాహిత్యాలలో దశాబ్దాలుగా, తరాలుగా ఆదరణకు నోచుకొన్న కన్యాశుల్కం, రావిశాస్త్రి, కేశవరెడ్డి, నామిని, అప్పలనాయుడు, అల్లంరాజయ్య, కాళోజీ వంటి ఎందరెందరో మనకు దారి చూపారు. ఒకవేళ శాస్త్ర, సాంకేతిక రంగాలలోకూడా మనం ఆ విధంగా రాసి, జ్ఞానాన్ని అందించగలిగితే, అది ఆహ్వానించదగ్గదే. అయితే, నేను అధ్యయనం చేసినంత మటుకు ఈ విధమైన పరిణామం ఏ భాషలోనూ కనిపించలేదు. కావాలంటే మనకు తెలిసిన ఇంగ్లీషులోనే బొటానికల్, మెడికల్ పరిభాషను ఒకసారి పరిశీలించవచ్చు. అయినా పుంఖానుపుంఖాలుగా వ్యాసాలూ, గ్రంథాలూ వస్తే తప్ప ఈ విషయంపై ఇప్పటికిప్పుడు "జడ్జిమెంట్" ఇవ్వడం సాధ్యంకాదు.

ఈ విషయంలో మన మేధావులు చెప్పే "excuses" కొన్ని ఉన్నాయి. అవి:

a. నాకు తెలుగు సరిగ్గా రాదు, అందువల్ల ఇంగ్లీషులో మాట్లాడతాను.

b. అబ్బే! తెలుగులో రాస్తే ఎవరు చదువుతారు?

c. అసలు రాసామే అనుకోండి–అచ్చువేసేదెవరూ? కొనేదెవరూ? ఇట్లాంటి ప్రశ్నలకు మాత్రం నా దగ్గర సమాధానాలు లేవు. నా విద్యార్థి దశనుండే నేను వింటున్నట్లు తెలుగుకు ఒక 'సమగ్ర ఆధునిక నిఘంటువూ, ఒక ఆధునిక వ్యాకరణమూ "ఇంకా రావాల్సి ఉంది" అన్న మేధావుల 'ఉద్ఘాటన' వలెనే మన ఆలోచనలు కూడా "ఆచోటే" ఆగిపోయాయి.

******

# 4. తెలుగు భాషా పరిరక్షణ సమాలోచనలు

ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు
తెలుగుశాఖ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి.

భావోద్వేగాలను రెచ్చకొట్టడానికి భాషను మించిన సాధనం లేదు. ఇది దక్షిణభారతంలో స్పష్టంగా కనిపించే లక్షణం. భాషాప్రయుక్త రాష్ట్రసాధన వెనుక దాగిన సూత్రమిదే. అయితే రాష్ట్రసాధనకు, సమైక్యాంధ్ర ప్రదేశ్ కు మూలసూత్రంగా నిలిచిన భాషే రెండు రాష్ట్రాలుగా విడిపోవడానికి కూడా దోహదం చేసింది. సరే! ఆ రాజకీయ విన్యాసం గురించిన చర్చ అనవసర విషయం. ఎందుకంటే మనకు జాతి సంక్షేమాన్ని కాంక్షించే నాయకులు రాజకీయాలలో లేరు. భాషా సంస్కృతుల విషయంలో వాళ్ళ అవగాహనాలేమిని ఎన్నిసార్లు చెప్పుకున్నా మిగిలేది మనస్తాపమే! ఈ భాష ఎటుపోతే ఎవడికి కావాలి? రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఇండస్ట్రీలు నిర్వహించే ధనికస్వామ్యం, డాలర్లుగా విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే వ్యవహారాలు... ఇవి చాలు మనకు! లాభం వచ్చే వ్యాపారం చేసే వణిక్ప్రముఖులు మన రాజకీయ నాయకులు. వాళ్ళకు తెలిసింది వ్యాపార సంస్కృతే. జాతిహితము, సాంస్కృతిక వికాసము అంటే ఏమిటో వాళ్ళకు తెలియదు. అసలు ఆ పదాలకు అర్థం కూడా వాళ్ళకు తెలియదు. అయితే ఇటువంటి నిరభిమానం, నిర్లిప్తత ప్రజలలో పేరుకుపోవటాన్ని గురించే ఇప్పుడు మనం మాట్లాడుకోవాలి.

### 1. ఎందుకు తెలుగు మీడియం ధ్వంసమైంది?

తెలుగునాట పాఠశాల స్థాయిలో తెలుగు, తెలుగు మీడియం కుడిఎడంగా ఎనభైవ దశకం వరకు పచ్చగానే పరిఢవిల్లింది. స్వతంత్ర భారతదేశంలో ఉన్నతవిద్యాబోధన మాతృభాషలలోనే జరగాలని చేసిన ఎన్నో ప్రయత్నాలు భారతదేశవ్యాప్తంగా ఫలవంతమై పరిఢవిల్లే దశలో మళ్ళీ ఆంగ్లమాధ్యమం పెత్తనం చేయటం ప్రారంభించింది.

70వ దశకం వరకు పటిష్టంగా కొనసాగిన తెలుగుమీడియం, ఎనభైవ దశకం చివరినుండి ధ్వంసం కావటం ప్రారంభమైంది. ఆంగ్లేయుల కాలంలో ప్రవేశపెట్టిన విద్యావిధానంలో ఇంగ్లీషుమీడియం ప్రారంభమైనప్పటికీ, దేశీయభాషల్ని అందులో విద్యాబోధనను అసలు పట్టించుకోకుండా వదలివేయలేదు. ప్రాంతీయభాషలలో ప్రారంభమైన విద్యాబోధన, క్రమంగా విద్యావ్యాసంగాల నిమిత్తం అనువాదాల్ని, పారిభాషిక పదకల్పనలను, శాస్త్రవచనశైలిని రూపొందించే ప్రయత్నం చేసింది. 1968 నుండి ఇంటర్, డిగ్రీ కోర్సుల్ని తెలుగుమీడియంలో బోధించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియకు వెన్నుదన్నుగా నిలవటానికి తెలుగు అకాడమీని స్థాపించి, పాఠ్యగ్రంథాన్ని రూపకల్పన చేయటం, అనువాదాల ద్వారా తెలుగు బోధనావసరాల్ని తీర్చడం, పదకోశాల రూపకల్పన వంటివి చేయవలసిన బాధ్యతల్ని అప్పగించారు. తెలుగు అకాడమీ తెలుగు మీడియానికి అపురూపమైన కృషిని చేసింది. తెలుగు భాషా వినియోగం తెలుగు మాధ్యమం

ద్వారా గణనీయంగా విద్యారంగంలో పెరిగింది. ఈ సందర్భంలో ప్రభుత్వాల నుండి అందవలసినంతగా చేయూత ఉద్యోగరంగంలో ప్రవేశించటానికి తెలుగుమీడియం విద్యార్థులకు లభించలేదు. ఇంగ్లీషు మీడియంలో చదువుకున్న వాళ్ళకున్నన్ని అవకాశాలు తెలుగుమీడియం వాళ్ళకు లభించలేదు. పి.జి. స్థాయిలో, వృత్తివిద్యాకోర్సులలో నామమాత్రపు ప్రయత్నాలే తప్ప చెప్పుకోదగ్గ ప్రయత్నాలు జరగలేదు. ఇటువంటి నేపథ్యంలో ప్రభుత్వాల ప్రణాళికారాహిత్యం, సంకల్పశుద్ధిలేని వ్యవహారాల వల్ల ఎంతో ప్రయోజనకరంగా సాగుతున్న తెలుగు మీడియం ఇంగ్లీషుమీడియంతో పోటీపడలేకపోయింది.

90 వ దశకంలో ప్రారంభమైన ప్రపంచీకరణ ప్రభావం కొట్టినదెబ్బ తెలుగుమీడియం మూలాలనే ప్రశ్నార్థకం చేసింది. పాఠశాల విద్యనుండి విద్యావ్యవస్థ మొత్తం ఆంగ్లంలోనే సాగే దిశగా కార్యకలాపాలు సాగి, తెలుగుమీడియం నిర్వీర్యమైంది. ఇంగ్లీషుమీడియం పెరగటంతో తెలుగు ప్రకార్యభాషగా నిలదొక్కుకోలేకపోయింది.

విద్యార్థి కుటుంబ వాతావరణం, పరిసరాలు, సామాజిక వాతావరణం, పాఠశాల బోధన స్థితిగతులు ఇవన్నీ తెలుగుకు అనుకూలంగా ఉన్నప్పటికీ తెలుగు మీడియాన్ని ఎందుకు కాపాడుకోలేకపోయాం? అన్నది ఇక్కడ మనం తెలుసుకోవాలి. ఆధునిక సమాజపు అవసరాల్ని ఇంగ్లీషు తీర్చగలిగినంతంగా తెలుగు తీర్చలేకపోతోంది. నేర్చే విద్యకు, చేసే ఉద్యోగానికి రెండింటికీ ఇంగ్లీషు మీడియం అవసరమైనప్పుడు సమాజం అటువైపు వెళ్ళటంలో ఆశ్చర్యం ఏముంది? ఇది అనివార్యమైన స్థితి. నిశితంగా పరిశీలిస్తే విద్యారంగంలోని భాషే అన్ని రంగాలకు ప్రేరకమవుతుంది. ఆధునిక సమాజంలోని వివిధ రంగాలకు ప్రాథమిక శిక్షణ విద్యారంగం నుండే లభిస్తుంది. దానివలన సమాజంలో ఇంగ్లీషు డామినేట్ చేసే స్థితికి వచ్చింది. ఇంగ్లీషు చదవటం, రాయటమే తెలివితేటలకు గీటురాయి అయినప్పుడు, ప్రతీచిన్న ఉద్యోగానికి ఇంగ్లీషు ప్రొఫిషియన్సీ (ఆంగ్ల సామర్థ్యం) తప్పనిసరయినప్పుడు తల్లిదండ్రులు మాత్రం భిన్నంగా ఎందుకు ఆలోచిస్తారు. దీన్ని మరింత ప్రచారం చేసి కార్పోరేట్ విద్యాసంస్థలు వ్యాపారాన్ని నిరవధికంగా సాగించి, తెలుగు మీడియాన్ని తెలివిలేని మీడియమనే స్థితికి తెచ్చాయి.

తెలుగు మీడియాన్ని కూల్చడానికి కార్పోరేట్ విద్యాసంస్థలు ఎంతకారణమో, ఆ మీడియాన్ని కాపాడవలసిన ప్రభుత్వ సంస్థల్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వాల కార్యకలాపాలు అంతే కారణం. కాలేజీలలో ఇంగ్లీషు మీడియం పిల్లలు తెలుగుమీడియం పిల్లలకంటే తక్కువ సంఖ్యలో ఉండేవాళ్ళు. ఇటీవల ప్రభుత్వం తెలుగు మాధ్యమంలోనున్న పాఠశాలల్ని ఆంగ్లమాధ్యమంలోకి మారుస్తున్నారంటూ గొడవ చేస్తున్నది ప్రజలుకాదు. ఆ పాఠశాలల్లో ఉద్యోగిస్తున్న అధ్యాపకులు. తెలుగును ఒక అంశంగా, అంటే– తెలుగు సబ్జెక్ట్‌ను చదువుకున్నవాళ్ళు మాత్రమే! వీళ్ళకుతోడు భాషాభిమానంగల పెద్దతరం వాళ్ళు అంటే యాభై పైబడినవాళ్ళు

వీళ్ళు గొడవ చేస్తున్నారు! వీళ్ళకు ప్రజల అండదండలు ఎంత ఉందన్నది ప్రశ్నార్థకమే? వాస్తవానికి తెలుగునాట ఏ భాషా ఉద్యమమూ ప్రజా ఉద్యమంగా సాగలేదన్నది చరిత్ర చెబుతున్న సత్యం!

ఆంగ్ల మాధ్యమంలోకి పాఠశాలల్ని మారుస్తున్నారంటూ గగ్గోలు పెట్టేవాళ్ళు, తెలుగు పాఠశాలలు గతకొన్ని దశాబ్దాలుగా జాతినిర్మాణంలో వహించిన పాత్ర ఎంతన్నది ఎందుకు ఆత్మవిమర్శ చేసుకోలేకపోతున్నారు? ఎందుకు తెలుగు మీడియం పాఠశాలలు ధ్వంసమైనాయనే విషయాన్ని ఆలోచించలేకపోతున్నారు. ఎందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, అన్ని అర్హతలుండి కూడా విద్యార్థుల్ని ఆకర్షించలేకపోతున్నారు? ఇంటర్మీడియట్లో, డిగ్రీలో తెలుగు మీడియం, తెలుగును ద్వితీయభాషగా చదువుకునే విద్యార్థులు ఉండేవాళ్ళు. ఇక్కడ చేరటానికి భయపడే వాతావరణం కలగటానికి కారణం ఏమిటి? ఇక్కడ చేరే పిల్లల్ని కార్పోరేట్ కాలేజీలకు డైరెక్ట్‌చేసి, కార్పోరేట్ సంస్థల కమీషన్లనందుకునే టీచర్లు ప్రిన్సిపాళ్ళూ, ఇక్కడ ఉద్యోగిస్తూనే కార్పోరేట్ కాలేజీల్లో శ్రమించి పాఠాలు చెప్పి, జీతం తీసుకునే సంస్థలోని విద్యార్థుల్ని పట్టించుకోకపోవటం వంటి సవాలక్ష కారణాలున్నాయి. మరి వీళ్ళను నియంత్రించలేని ప్రభుత్వ ఉదాసీనతను, ఉదాసీనంగానే భరించటానికి అలవాటు పడిన ప్రజానీకాన్ని ఎవరు సంస్కరించాలి! బెల్లుకు, బిల్లుకు, బ్యాలెన్స్ షీట్లుగా మారిన ప్రభుత్వ అధ్యాపకులనే పూర్తి కారణంగా చెప్పలేం గాని, టీచర్లను కూడా ఊపిరాడకుండా వివిధరకాల సర్వేల పేర్లతో బోధనకు తరచుగా ఉపయోగించుకునే, ప్రభుత్వ కార్యక్రమాలు కూడా అంతే కారణం. ప్రభుత్వపరంగా, వ్యవసాయపరంగా ఎంత సంక్లిష్ట వాతావరణం ఉన్నప్పటికీ భా విజగతికి పంతులే గతి. ఈ విషయంలో ముందు, ప్రాథమిక స్థాయినుండి ఉన్న పాఠశాల విద్యను సంస్కరించాలి. ప్రభుత్వ వ్యవస్థలోని ఇంగ్లీషు మీడియం సైతం ఫలాంతమవుతుందని చెప్పలేం! ఏకోపాధ్యాయ పాఠశాలలు, అయిదు తరగతులకు ఒక్కడే టీచర్, ఏ ఎలిమెంటూలేని వాడు ఎలిమెంటరీ టీచర్‌గా నియమించబడటం వంటి సవాలక్ష కారణాలున్నాయి.

ఈ వేళ బ్రతుకు తెరువును చూపించలేని విద్యను చదవటానికి విద్యార్థిగాని, చెప్పించటానికి విద్యార్థి తల్లిదండ్రులుగాని సిద్ధంగా లేరు. మనం అంగీకరించినా, అంగీకకరించకున్నా కాదనలేని సత్యం. సమాజంలో ఉన్నతంగా జీవించటానికి అవసరమైన ఏ విద్యనైనా చదువుకోనీయండి. కాని, తెలుగు భాషా సంస్కృతులను నేర్వటానికి అవసరమైన space ఉండేలా మన విద్యప్రణాళికల్ని రూపకల్పన చేయాలి.

విద్యావ్యవస్థలో ప్రాథమిక విద్యే పునాది. దీని మీదే భవిష్యత్ విద్య అంతా ఆధారపడి ఉంటుంది. మన యూనివర్సల్ విద్యకు కనీసస్థాయి ఇదే కాబట్టి దీనికి ప్రాధాన్యత ఉంది. ప్రాథమిక విద్యలో భాషాబోధన చాలా ముఖ్యం. ప్రతి వ్యక్తికీ సమాజంలో తన వ్యవహారాలనన్నీ సమర్థంగా నిర్వహించుకోవటానికి అవసరమైన భాషాపరిజ్ఞానం కావాలి. అది కనీసావసరం. పరిమితస్థాయిలో దైనందిన వ్యవహారానికి అవసరమయ్యే మౌఖిక పరిజ్ఞానం అందరికీ ఉంటుంది. చదవటం, రాయటం వస్తే ఈ వ్యవహార సామర్థ్యం మరింత పెరుగుతుంది.

విస్తరిస్తుంది. ప్రాథమిక విద్యతోనే విద్యార్జన ముగించేవారికి, పై చదువులు చదివే వారికి కూడా ఈ భాషాజ్ఞానం అవసరమే. ప్రాథమిక విద్య బలంగా ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది.

కాని ఈ వేళ ఉన్నత పాఠశాల స్థాయిలో కూడా కనీసం రెండో భాషగానయినా తెలుగు నేర్పటానికి ఇంగ్లీషు మీడియం పాఠశాలలు సన్నంద్ధంగా లేవు. ప్రభుత్వమే తెలుగు మీడియాన్ని రద్దుచేస్తే ఇక దిక్కేముంది?

**ప్రభుత్వ పాలనావ్యవహారాలు:**

పాలనాభాషగా తెలుగును అమలు చేయటానికి కావలసింది చిత్తశుద్దేకాని విత్తశుద్ధికాదు. సెక్రటేరియట్ ఎదురుగా తెలుగుబోర్డును, అమరావతి రాజధాని శంఖుస్థాపన తెలుగులో పెట్టటానికి తెలుగు భాషాభిమానులు అప్రకటిత యుద్ధాన్నే చేయవలసి వచ్చిందంటే మన ప్రభుత్వాల భాషాభిమానం ఏపాటిదో అర్థమవుతుంది.

ప్రజలభాషలో పాలన సాగించడం ద్వారా పదకల్పనలు, అనువాదాలు వంటి రూపంలో భాషబలోపేతమవుతుంది.ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, కష్టాలు వంటివి స్పష్టంగా ప్రభుత్వానికి తెలియటంతోపాటు, వాటిపట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు తెలుస్తాయి. జి.వోలు, లేఖలు, ప్రకటనలు, న్యాయస్థానంలో వాదప్రతివాదనలు, తీర్పులు, అభ్యర్థనలు, నిర్ణయాలు, ఆదేశాలు మొదలైనవి ప్రజలభాషలో ఉన్నప్పుడు ప్రజల భాగస్వామ్యం సహజంగానే సిద్ధిస్తుంది. e-Procurement Notices, బ్యాంకులు చేసే తనఖా కార్యకలాపాలు, కోర్టు నోటీసులు వంటివన్నీ తెలుగులో వస్తే ప్రజలకు మరోవ్యక్తి అవసరం లేకుండానే పబ్బం గడుస్తుంది. అధికార భాషా సంఘం ఉన్నదే అందుకు. కొన్ని ప్రయత్నాలు మన భాషాసంఘం చేయకపోలేదు.

ఎప్పటికప్పుడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి భాషా విషయంగా నవీకరణ ప్రక్రియను చేపట్టి, నమూనాలను ఇంగ్లీషు నుండి స్వీకరిస్తూనే అనువాదాలు కొనసాగించి పారిభాషిక పదాల్ని సిద్ధం చేయించుకొని పరిపాలనలో వినియోగించుకోవాలి. పాలనా పదకోశాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించే నాథుడేడి? పట్టించుకునే పాలకుడేడి? ఈ అలసత్వాన్ని దుమ్ముదులిపే చిత్తశుద్ధి కావాలి. పోలీసు, న్యాయ, రెవెన్యూ శాఖలలో ఈ వినియోగం పెరిగితే సగం బలం చేకూరినట్లే. న్యాయ విభాగంలో కొన్ని పదకల్పనలు, అనువాదాలు జరిగాయి కూడా? కానీ పట్టించుకునే వాడేడీ? ఎక్కడో ఒకటో అరో తీర్పులు తెలుగులో వస్తే చంకలు గుద్దుకుంటున్నాం. అవన్నీ సర్వత్రా వ్యాపించాలి.

**వర్తక వాణిజ్య రంగాలు:**

మానవ బలహీనతలు, సున్నితత్వాలు, భాషా సునిశితత్వం వీళ్ళకు తెలిసినంతగా ఇతరరంగాల వాళ్ళకు తెలియదంటే ఆశ్చర్యమే! ఇవి ఎంత ప్రభుత్వపు నియంత్రణతో నడిచినప్పటికీ ప్రభుత్వాన్ని శాసిస్తున్నది ఇవే! మనం ఉపయోగించే మందుల మీద తెలుగుభాష ఉండదు. జీవనాన్ని ప్రసాదించే మందుల విషయమే ఇలా అఘోరిస్తే మిగిలిన విషయాలు చెప్పవలసిన పనిలేదు. మందుల ప్రభావానికి ఉపయోగించే తెలుగు, మందుల మీద ఉండదు. వాటి బిల్లులు, కరపత్రాలు, Invoice లు వగైరాలన్నీ తెలుగులో ఉండేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. సాధారణ తెలుగు పదాల స్థానంలో వాణిజ్యరంగం ఇంగ్లీషు పదాలనే వాడుతోంది. ఆ విషయంగా ప్రభుత్వంతో ఆలోచన చేసేవాళ్ళు కావాలి.

**ప్రసార మాధ్యమాలు:**

ఒక విధంగా తెలుగును ఈ వేళ బతికిస్తోంది ప్రింటు మీడియాలే. ఎలక్ట్రానిక్ మీడియా వెకిలివేషాలతో భాషను ధ్వంసం చేస్తుంటే, ప్రింటు మీడియాలో ఈనాడు వంటి పత్రికలు భాషను సజీవంగా చైతన్యభరితం చేస్తున్నాయి. అనువాదాలు, నూతన పదకల్పనలు, పారిభాషిక పదనిర్మాణం వంటి వాటినన్నిటినీ నిర్వహించి భాషను సుసంపన్నం చేస్తున్నాయి. ఎలక్ట్రానిక్ మీడియా ముఖ్యంగా ఛానళ్ళు ఆ పనిని సమర్థంగా చేయలేకపోతున్నాయి. సోషల్ మీడియా వెబ్సైట్లు, వాట్సాప్‌లు వంటివి తెలుగులో వస్తున్నాయి. పరోక్షంగా భాషాసేవ చేస్తున్నాయి. ఇవి కూడా భాషను చైతన్యభరితం చేస్తున్నాయి.

విద్యారంగంలో ప్రధాన పాత్ర వహించేవాళ్ళు ప్రభుత్వం, సమాజం, తల్లిదండ్రులు, విద్యార్థులు. ప్రభుత్వాలు విద్యను అంగట్లో సరుకులాగా చేసి, ఎవరి దగ్గర డబ్బుంటే వాళ్ళు కొనుక్కునే స్థితిని కల్పించింది. ప్రజా సంక్షేమానికి చెందిన విద్యారంగం తమది కాదన్నట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తుంటే ఇక దిక్కెవరు? ఇక సమాజాన్ని గమనిస్తే ఎన్ని రకాల చీలికలు, పేలికలుగా చేయాలో అన్ని రకాలుగా చీలిపోయి, ఉమ్మడి ప్రయోజనాలకు ఉమ్మడి బాధ్యత వహించే స్థితిలో సమాజం లేదు. తల్లిదండ్రులలో పిల్లల్ని బాధ్యతాయుతమైన పౌరులుగా, తీర్చిదిద్దాలని, స్వీయవ్యక్తిత్వ సంపన్నులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చదివించే ధోరణిలేదు. పోటీపడి ఎక్కువ డబ్బును, అధికారాన్ని ఎలా సొంతం చేసుకోవాలి? సామాజిక వనరుల్ని ఎలా సొంత చేసుకోవాలి? అనే లక్ష్యంతోనే పిల్లల్ని చదివించే తత్త్వంతో ఉన్నారు. ఇందుకు వాళ్ళ అవగాహనాస్థాయి, లోకం పోకడ దోహదం చేస్తున్నాయి.

విద్యార్థి స్థానంలో తల్లిదండ్రులు, కాదంటే పాఠశాలలోని అధ్యాపకులు నిర్ణయాధికారులవుతున్నారు. దీనికి కారణం విద్యార్థికి ఎంచుకునే స్వేచ్ఛలేకపోవటమూ అవగాహనస్థాయి లేకపోవటం. వృత్తి–ప్రవృత్తి ఏకం చేసుకొని, ఎటువంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా లెక్కచేయకుండా తమశక్తి సామర్థ్యాలనన్నిటినీ తమ

విద్యార్థుల కోసమే వృత్తికోసమేనని భావించే అధ్యాపక వర్గము పరిమితమే. ఇటువంటి సంక్లిష్ట వాతావరణంలో తెలుగుకోసం తహతహలాడిపోతున్నాం. ఓట్లకోసమే ప్రభుత్వాలు పనిచేసే ధోరణిలో మార్పు రానంత వరకూ, పరిస్థితులలో పెద్దమార్పులుండవు.

ఏ దేశపు నాగరికతనైనా నిర్దేశించేది ఆదేశపు విద్యావ్యవస్థే. దేశపు అవసరాలను బట్టి విద్యావిధానాన్ని, ఆ విద్యద్వారా చేరవలసిన గమ్యాన్ని నిర్దేశించుకొని, వాటిని అమలు చేసే కార్యక్రమాలను ఆ దేశపు అధికార వ్యవస్థ రూపొందించుకుంటుంది. అంటే విద్యాత్మక కార్యక్రమాలు (Academic Programmers) విద్యా ప్రణాళికలు (Academic Policies) ను అనుసరించి రూపొందించబడతాయి. ప్రతితరమూ ఎదుర్కొనే సమస్యల్ని గమనిస్తూ ఆ తరపు అవసరాల్ని తీరుస్తూనే భవిష్యత్తరాన్ని దృష్టిలో పెట్టుకొని తాత్త్విక దృక్పథంతో శాశ్వత మూల్యాన్ని సమకూర్చి పెట్టుకోవటం ప్రణాళికల లక్ష్యంగా ఉండాలి.

ఈ తరం దురదృష్టమేమిటంటే మన ప్రభుత్వాలకుగాని, నాయకులకుగాని నిర్ణయాధికారంలో ఉన్న వ్యక్తులకు గాని ఈ దృష్టి లేదు. విద్య అంటే కేవలం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లనో, మెడికోలనో, మరో శాస్త్రవేత్తనో తయారుచేయటమే. పోనీ అదయినా నిర్మాణాత్మక ప్రణాళికాబద్ధంగా ఉందా? అంటే అదీ లేదు. ఎం.సి.ఏ. లు, ఎంటెక్‌లు చదివిన వాళ్ళు ఏడెనిమిదివేల రూపాయల కాంట్రాక్టు ఉద్యోగాల కోసం లక్షల సంఖ్యలో ఎగబడుతున్నారు. మానవీయ మూల్యాలు వీటితో సంతులనం చేస్తూ సాగే శాస్త్ర సాంకేతిక విద్య ఆచరణలో మనకు లేదు.

వ్యక్తి వికాసానికి, మనసు దినుసును పరిమళింపజేయటానికి ఉపయోగపడే సాధనం 'భాష'–అని చెప్పే విద్యావ్యవస్థ అసలే లేదు. తెలుగులో మాట్లాడితే శిక్షలు వేసే కార్పోరేట్ కల్చర్‌లో బతుకుతున్నాం. తల్లిదండ్రులు కూడా ఈ 'కల్చరల్ మాఫియా'–లోనే చిక్కి వివేచన చేయలేకపోతున్నారు.

ఈ సందర్భంలో తెలుగు భాషకు సంబంధించి ఆచరణాత్మకంగా చింతించవలసిన అవసరం ఉంది.

- ఆంగ్లాన్ని తిరస్కరించకుండానే మాతృభాషను కాపాడుకునే పద్ధతుల్ని అన్వేషించాలి.
- శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన ఏ చదువు చదివినా, తన సంస్కృతికి ప్రతిబింబం మాతృభాషేనన్న అవగాహన కలిగించాలి.
- తెలుగు భాషను విజ్ఞానాత్మక భాషగా తీర్చిదిద్దే బృహత్ ప్రయత్నాల్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే తెలుగును బోధన మాధ్యమంగా ఏ స్థాయివరకైనా చేయటంలో ఔచిత్యం ఉంటుంది.
- భాషా నవీకరనకు నిరంతరం శ్రమించే యంత్రాంగం ఉండాలి.
- బోధన మాధ్యమంగా తెలుగును కనీసం ఉన్నత పాఠశాల స్థాయివరకైనా తప్పనిసరి చేయించేలా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలి.

- తెలుగు సమాజంలోని అన్ని రంగాలలోని వ్యక్తులు, మాతృభాషలో ఆలోచించే ధోరణిని అలవాటు చేయాలి.
- తెలుగు మాతృభాషగా కలిగిన శిశువు ప్రాథమిక పాఠశాలలో ప్రవేశించేనాటికి భావవ్యక్తీకరణలో అన్నిరకాల వాక్యాల్ని నిర్మించగలుగుతున్నాడు. మరి జనం పాఠశాలలో తెలుగు పేర్లతో చెప్పవల్సిందేమిటి? అభివ్యక్తి నైపుణ్యాల్ని, లేఖన సామర్థ్యాల్ని పెంచటం. భాషద్వారా సంస్కృతిని సాహిత్యాన్ని తెలియజెప్పటం. అందుచేత ప్రాథమికస్థాయి పాఠ్యగ్రంథాలు నిర్వహిస్తున్న పాత్రను ఈ దిశగా మనం పునర్నిర్మించుకునే ప్రయత్నం చేయాలి.
- తెలుగు పేరుతో కృతక భాషను, పదాలను వెగటుకొట్టేలా ప్రజలపై రుద్దే ప్రయత్నాలను చేయకుండా ఉండటం.
- సైబర్ స్పేస్‌ను తెలుగు భాషాభివృద్ధికి ఉపయోగించుకునే ప్రయత్నాలు ఇబ్బడిముబ్బడిగా సాగాలి.
- తెలుగు మాధ్యమంలో కోర్సుల్ని ఆన్‌లైన్ నిర్వహించే పద్ధతి వంటి వాటిని అనుసంధానం చేసుకోవాలి.
- తెలుగును సర్వసమర్థమైన భాషగా తీర్చిదిద్దే ప్రక్రియ నిరంతరం కొనసాగాలి.

ఇటీవల సైన్స్ కాంగ్రెస్ కు వచ్చిన సుందర్‌పిచ్చై 'గూగుల్ సేవలు ప్రాంతీయ భాషలకు విస్తరింపజేసే ప్రయత్నం మరింత ముమ్మరం చేస్తున్నాం' అని వివరించారు. ఇటువంటి అవకాశాలను తెలుగు భాషా పరిశోధకులు అందిపుచ్చుకొని తెలుగు భాషాభివృద్ధికి తీసుకోవలసిన కృషిని మరింతగా చేయాలి. మార్కెటింగ్ సేవలతో భాషను లింక్ చేసే ప్రయత్నాన్ని వెంటనే చేపట్టాలి.

ఇంతవరకు చెప్పిన ఈ వ్యూహాలన్నీ కేవలం ఊహలకే పరిమితమైతే అవి ఉబుసుపోని కబుర్లుగానే మిగిలిపోతాయి. మన పాఠశాల స్థాయి నుండి, విశ్వవిద్యాలయాల స్థాయి వరకు ఉన్న పాఠ్యప్రణాళికలన్నీ ఈ దిశగా నవీకరణ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మన పాఠ్యనిర్ణాయక మండళ్ళన్నీ ఏదో ఒక పాఠ్యాంశాన్ని మార్చి పాతకాలపు సిలబస్‌తోనే కాలక్షేపం చేస్తున్నాయి. ఏదో ఒక కవితా ఖండికనో, ఒక కథనో పాఠ్యాంశంగా పెట్టే విషయంలో పరస్పరం కలహించుకునే మన పాఠ్యనిర్ణాయక మండళ్ళు భాషను నవీకరించుకునే విషయంలో ఏపాటి శ్రద్ధను కనపరచకపోవటం దయనీయమైన విషయం. కాలానుగుణంగా ఈ దిశగా ఆలోచించే పాఠ్యాంశాలను మార్పుచేయకపోతే, అధ్యాపకులు తాము మారకుంటే రానున్న తరాలను మోసం చేసినట్లే అవుతుంది.

ఈ పైన ప్రస్తావించిన అంశాలన్నీ ఎవరు చేయాలి? అనే ప్రశ్న మన కళ్ళముందు సాక్షాత్కరిస్తూనే ఉంటుంది. ఇవన్నీ ఎవరో వచ్చి చేసేవి కాదు. తెలుగును చదువుకుని తెలుగు పాఠాలు బోధించే అధ్యాపకులు, తెలుగు అకాడమీలుఇ, విశ్వవిద్యాలయ తెలుగు శాఖలు, తెలుగు విశ్వవిద్యాలయం వంటివన్నీ చేయవలసిన పనులివి. భారతీయ భాషల కేంద్రం వంటి సంస్థలు, వాటిలోని భాగాలు భాషా నవీకరణ కోసం నిరంతరం

శ్రమించే యంత్రాంగాన్ని ఒకప్పుడు సన్నద్ధంగా ఉంచుకునేవి. ప్రభుత్వపు ఆధ్వర్యంలో ఉన్న ఏ సంస్థ కూడా ఆశాజనకంగా లేదన్నది ఈనాటి సత్యం. ప్రభుత్వ ఆధీనంలో భాషావిషయకంగా ఉన్న సంస్థలనన్నిటినీ బలోపేతం చేయకుంటే నానాటికీ తీసికట్టుగానే భాషావ్యవహారం సాగుతుంది.

*****

# 5. ప్రత్యామ్నాయ పదకల్పనం ; సాధక బాధకాలు

ఆచార్య వెలుదండ నిత్యానందరావు
అధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియావిశ్వవిద్యాలయం, హైదరాబాదు, తెలంగాణ.

దేశ కాలమాన పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. మారిపోవడానికి ఉద్యమాలు, యుద్ధాలు, అభిరుచులు, అవసరాలు, చదువులు, ఉపాధిఅవకాశాలు, పాలనలో మార్పులు, కొత్త కొత్త వైజ్ఞానికావిష్కరణలు, మత సాంస్కృతిక స్థితులు మొదలైనవి ఎన్నెన్నో కారణాలవుతుంటాయి. ఈ మార్పు అనేది సజీవత్వానికి, చైతన్యానికి ప్రతీకనే తప్ప అన్యం కాదు. కాకుంటే అది ప్రతికూల చైతన్యం కావచ్చు. అనుకూల చైతన్యం కావచ్చు. మిశ్రమ చైతన్యం కావచ్చు. పాత రక్తకణాలు పోయి కొత్త రక్త కణాలు శరీరంలో చోటు చేసుకొన్నట్లే పాతపదాలు, పాత వాక్య విన్యాసాలు, రచనా రీతులు పోయి కొత్తపదాలు, కొత్త వాక్య విన్యాసాలు, కొత్త రచనారీతులు భాషలో చోటు చేసుకుంటాయి.

పాతవ్యవస్థ, పాత వస్తుజాలం వినియోగంలో నుండి పోయి నప్పుడు వాటిని సూచించే పదజాలం సైతం మరుగున పడక తప్పదు. నావుడు, అనవుడు, మోడు, కపిల సిడి, జాంబు లాంటి వన్నీ ఇలా అంతర్ధానమైనవే. తిక్కన వీటినే “ పాతపడ్డ మాటలు” అన్నాడు. కొత్తగా ప్రజల వినియోగంలోకి వచ్చిన వస్తుజాలానికి కొత్తపేర్లతో పాటు పాతవ్యవస్థలోని పదాలను కూడా వాడుకొని ప్రయోజనం పొందడం భాషలో ఎప్పుడూ ఉండేదే. ఏ సమాజంలో ఒక వస్తువు పుడుతుందో అక్కడే దాని నామ రూప గుణ విశేషాదులు కూడ అవిభాజ్యంగా పుడుతాయి. ఏ భాషయినా అన్ని రకాల భావజాలాలను, వస్తువులను వ్యక్తీకరించగలిగిన సామర్థ్యం కలిగినదే. ఏ భాషా సుందరమైందీ కాదు. వికారమైందీ కాదు. కాని అన్యసమాజాల్లోని వస్తుజాలాన్ని, భావజాలాన్ని ఈ సమాజంపై రుద్దినపుడు స్థానికభాష దాన్ని వ్యక్తీకరించేందుకు అసమర్థమవుతుంది. అప్పుడు ఆ మూలపదాన్నే యథాతథంగా వాడుకోవచ్చు. మూలపదాన్ని ఈ భాషలో ఉచ్చారణ పద్ధతులకు అనుగుణంగా కొద్దిపాటి మార్పులు చేసుకొని వాడుకోవచ్చు. మూలపదం బాగా నలిగేంతదాక ఉచ్చారణలో అటూ ఇటూ ఉండి నలిగాక స్థిరపడవచ్చు. వెనుకటి పుస్తకాల్లో రుష్యాదేశం అని కనిపించేది. అది తరువాత రష్యాదేశం గా మారింది. అది కూడ ఇప్పుడు పోయింది. ఇంగ్లీషు వార్తల్లో కడపను కుడప్ప(Cuddapah) అని స్పెల్లింగ్ ప్రకారం చదవడం గమనించవచ్చు. పోర్చుగీసు వారిని బుడతకీచులు అనీ, ఈస్టిండియా కంపెనీని కుంఫిణీ అని పిలిచారు. సైనికులన్న అర్థం ఉన్న సోల్జర్లు అన్న శబ్దాన్ని ఆనందరంగరాట్ఛందంలోను ( 1757), దిట్టకవి నారాయణ కవి రంగరాయ చరిత్రలోను సోల్దార్లు అని ప్రయోగించడం గమనించవచ్చు.

**సమరోజ్జృంభిత శౌర్యధుర్యులగు సార్జంతుల్, మయూరుల్, కుమం
దములున్, వీరులు, సోలుదారులు, సుబేదారుల్ మొదల్గల్గు, సై
న్యము లాత్మీయులు గొల్వ నుద్ధతుల ముల్కాఖ్యామహాఖ్యాతి ఉ
త్సవసముద్రగ్ర ప్రతిభా విభాసి యగు మూసాబాసీ యుల్లాసియై**

అన్న రంగరాయచరిత్ర (1-147) పద్యాన్ని పరిశీలిస్తే ఎన్నో విశేషాలు తెలుస్తాయి. ఈ రోజు ఆంగ్లభాషాప్రభావంతో ఉచ్చారణ స్థిరమైన పదాలను ఆనాడు రంగరాయకవి ఫ్రెంచి భాషా ఉచ్చారణకనుగుణంగా రచించాడు. ఇంగ్లాడ్ వారి కన్నా ఫ్రెంచివారు ముందు వచ్చారు కనుక. కవివారి ఉచ్చారణను విన్నాడు. ( కొత్తపల్లి వీరభద్రరావు (1986) తెలుగు భాషపై ఆంగ్ల ప్రభావం – పుట 44)

Sergeant సార్జంటు - సార్జంతు

Major మేజర్ - మయూరు

Commandant కమాండెంట్ – కుముందాన్

సోల్జర్ – సోల్డట్

మిస్టర్ బుస్సీ అనేది ముసాబుసేగా మారింది. ఈ మూసా అనేది Monsieur అనే ఫ్రెంచి రూపానికి రూపాంతరం. తెలుగులో బూచి, బూచాడు పదాలకు మూలం బుస్సీయేనని చెప్తారు.

ఈ వస్తు ధర్మాన్ని సూచనా మాత్రంగా నైనా వ్యక్తీకరించ గలిగే స్థానిక భాషాపదంతో పిలవవచ్చు. రేడియో – ఆకాశవాణి. మూల భాష స్వీకృత భాషా కలగలిసి కొత్త పదం సృష్టించబడి ప్రజల్లో విడదీయలేనంతగా కలిసిపోవచ్చు. వీలునామా అనే పదం ఆంగ్ల ఉర్దు పదాల కలయికతో వచ్చింది. వారసత్వం ఫార్సి సంస్కృతాలతో ఏర్పడింది. అన్య భాషా ప్రత్యయాదులను, ఇంచుగాగమాదులను కలుపుకొని ఏర్పడేవి. వినియోగదారుడు – కొనుగోలుదారుడులోని దారు ఉర్దూ ప్రత్యయం. బానిసత్వం – ఉర్దుపై వచ్చిన సంస్కృత ప్రత్యయం. పనిమంతుడు – తెలుగు పై వచ్చిన సంస్కృత ప్రత్యయం.

ఇక యథాతథంగా అనువదించి వినియోగించుకోవచ్చు. బ్లాక్ మార్కెట్ నల్లబజారు లాంటివి.

ఈ ఆంగ్లపదానికి ఈ తెలుగు పదం సమానార్థకమని స్థిరపడేంత వరకు రకరకాల పదాలతో, రూపబేధాలతో వ్యవహృతం కావచ్చు. Divorce కు విడాకులు అనేది నేడు స్థిరపడింది. కాళ్ళకూరి నారాయణ రావు వరవిక్రయం నాటకంలో విడియాకులు అన్న ప్రయోగం కనిపిస్తుంది. బ్రౌన్ నిఘంటువులో వివాహమోక్షం అన్న అర్థం కనిపిస్తుంది. (?) నన్నెచోడుని కుమారసంభవములో పెడయాకులు అని ప్రయోగించాడు. ఇలాగే మరెన్నో తీరులుగా ఉండవచ్చు.

ప్రజలకు ఆ పదం నచ్చితే దాన్ని స్వీకరిస్తారు. లేకుంటే ఎంత గొప్పవాడు చేసిన అనువాదమైనా ఆ రచయిత అభిరుచికి నిదర్శనంగా నిలుస్తుందే తప్ప మూల పదాన్ని తొలగదోసి నిల్చే శక్తిశాలిని గాదు.

తిక్కన కవి, మంత్రి, మహాభారతానువాదంలో ఎన్నో సంస్కృత పదాలకు తెలుగు అనువాదాలు చేశాడు.

తమ్మిమొగ్గరం = పద్మవ్యూహం

ఎరుగమి చీకటి = అజ్ఞానాంధకారం

పొలికలను = యుద్ధభూమి

కాని తెలుగు అనువాదాలు గాలికి పోయాయి. సంస్కృత పదాలే నిలిచిపోయాయి. తిక్కన ఒక మంత్రిగా రాచరిక వ్యవస్థలో ముఖ్యస్థాన మాక్రమించిన వ్యక్తి, భారతంలో అతి విస్తృత భాగాన్ని అనువదించిన వ్యక్తి. తెలుగుభాషలో సాహిత్యసృజనం, కావ్యరచనం స్థిరమైన కాలంలో పుట్టిన వ్యక్తి అయినా తిక్కన ప్రయోగాలు నిలువలేదు. తిక్కనకున్నన్ని అవకాశాలు లేకపోయినా నన్నయ ప్రయోగాలు నిలిచాయి. ఇక అచ్చ తెనుగు కావ్యాలు ప్రయోగానికి పనికి వచ్చాయే తప్ప ప్రయోజనానికి పనికి రాలేదు.

కనువినుకలి నెలవు పుట్టువు= వాల్మీకి( యమాతి చరిత్ర 3– 40)

బంతి తేరుల రేడు= దశరథుడు ( అచ్చ తెలుగు రామాయణం)

జముపట్టు= యముని నివాసమైన నరకం (అచ్చ తెలుగు రామాయణం)

సంస్కృతసమాస నిర్మాణంలో ధైర్ఘ్యానికి అవకాశం ఉంది. దాని వల్ల క్లుప్త నిర్మాణం, సౌందర్యాపాదనం, అర్థస్పష్టత వస్తుంది. తెలుగు సమాస నిర్మాణానికి దీర్ఘత పనికి రాకపోవడం వల్లనే పైన పేర్కొన్న సమాసాలు కృతకంగా తయారయి ప్రజల్లోకి వెళ్ళలేదు.

ఇటీవల నడుస్తున్నచరిత్ర పత్రికలో తెలుగు పదాలను సృష్టించాలని ఆ మిత్రులు యత్నిస్తున్నారు. ముఖ్యంగా సా.వెం. రమేశ్. వారి చిత్తశుద్ధిని అభినందిస్తూనే, వారి అత్యుత్సాహాన్ని కూడ గమనించకతప్పదు.

| | |
|---|---|
| కుట్టురం – వ్యాసం | పొలవరులు – పండితులు |
| పెనగువ – వాదన | ఒడమి – ఆర్థిక |
| మెలన – చరిత్ర | పలు చదువిలు – విశ్వవిద్యాలయం |
| విసాగు సొత్తో – సాంస్కృతిక బంధం | అనికిడి – భావం |
| పుడోలు – ప్రపంచం | ఎసిదరు – శాస్త్రవేత్త |
| అరయిక – పరిశోధన | అనిడి – స్వతంత్రం |

ప్రోలిమి – నాగరికత కవరము – వ్యాపారం

ఎడాటము – విషయం

(తెలుగు నుడి కలిమి ( వ్యాసం) స. వెం. రమేశ్ నడుస్తున్న చరిత్ర నవంబర్ 2012)

డ్రైవరును తోలరిగా, క్లీనరును తోమరిగా నడుస్తున్న చరిత్రలో ఎవరో అనువదించారు. చాల బాగుంది. కాని ప్రజలు వాడేదెలా ?

పూర్తిగా జనజీవితంలో కలిసిపోయి, అందరూ అలవోకగా వాడుతున్న వాటి స్థానంలో వాటిని తీసేసి కొత్త పదాలను స్థిరపరచాలని ఉబలాటపడడం వృథా ప్రయాస. సంస్కృత పదాలకే కాదు ఇంగ్లీషు పదాలకు కూడా ఇదే వర్తిస్తుంది. మన జాతికున్న స్వభావంలోనే సంస్కృతాదరణం ఉంది. ఆపైన అన్యభాషాపదాలను అక్కున చేర్చుకునే తత్త్వముంది. ఇది విజ్ఞతతో కూడిందే. ప్రయోజనాత్మకమైందే. అది గుర్తించకుండా నన్నయ భారతం రాసి తెలుగుభాషను చెడగొట్టాడు. అనీ; మరొకడు భాషకు అడ్డుకట్ట వేశాడు. అని కొందరు మేధావులు వాదిస్తు తమ ఇగోను సంతృప్తి పరుచుకుంటున్నారు.

అసలు ప్రత్యామ్నాయపదకల్పన, సమానార్థక పద కల్పన ఎందుకు? మూల భాషా పదాన్నే తీసుకుంటే సరిపోదా? అన్న ప్రశ్న ఉదయించడం కూడ సహజం. మనం వస్తురూప గుణాలతో ప్రయోజనాలను పొందుతున్నాం అలా పొందడానికి మనకు అభ్యంతరం లేదు. కంప్యూటర్ ఏ సమాజంలో పుట్టినా దాన్ని ఉపయోగించుకొని ప్రయోజనం పొందడానికి మనకెలాంటి అభ్యంతరంలేదు. కాని దాని పేరు యథాతథంగా వాడుకోవడానికి మాత్రం ఇష్టం లేదు. ఇది మన అస్తిత్వ ప్రకటనం కోసం పడుతున్న ఆరాటం మాత్రమే. ఇది అసహజమేమి కాకపోయినా సహజం కూడా కాదేమో. పెన్ను, పెన్సిల్, లారి, బస్సు, కారు, కాలేజి, ఫోను, సెల్ ఫోను లాంటి పదాలను ప్రజలు సాదరంగా స్వీకరించారు. ప్రయోజనం పొందుతున్నారు. పండితులు మాత్రం వాటికి సమానార్థకాలు తయారు చేయాలని తలలు బద్దలు కొట్టుకుంటున్నారు.

ఒక ఆంగ్లపదానికి సమానార్థకంగా తెలుగుపదం స్థిరపడి అందరూ వాడుతున్నప్పుడు సైతం సమాజం ఆలోచనారీతుల్లో కలిగిన మార్పుల కారణంగా మరో ఆంగ్లపదం సృష్టింప బడుతుంది. దానికి మళ్ళీ సమానార్థక తెలుగు పదాన్ని సృష్టించాలి. అట్లాగే అందరూ వాడుతున్న తెలుగు పదాలకు కాలక్రమంలో న్యూనత్వం ఆపాదింపబడి సభ్యోక్తులు(Euphemism)గా ప్రత్యామ్నాయ తెలుగు పదాలు కూడా తయారవుతాయి.

Physically handicappedకు శారీరక వికలాంగులు Mentally retorted కు మానసిక వికలాంగులనే సమానార్థకాలు స్థిరపడ్డాయి. కాని ఇప్పుడు సమాజపు ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. దానితో Physically handicapped పదం పోయింది. దానికి బదులు Physically Challenged

(People with Special need) పదం వచ్చింది. దాని కోసం మరొక కొత్తతెలుగు పదం సృష్టించాలి. ఇంత వరకే వచ్చిందో ఏమో కూడ. ఇక్కడ వస్తువు మారలేదు. వస్తుస్థితిగతిలో మార్పులేదు. మారింది మన ఆలోచన విధానం. తత్ఫలితంగా మరో కొత్త పదం పుట్టవలసిన స్థితి. అట్లాగే కులవాచకాలను సంస్కృతీకరించడం, భార్యాభర్తలను జీవనసహచరీసహచరు లని వాడడంలో నున్న ఆంతర్యం వస్తుస్థితిలో మార్పు కాకుండా మన ఆలోచనల్లో మార్పు రావడమే.

ప్రత్యామ్నాయ పదకల్పన దేనికి అవసరం ? యథాతథ స్వీకారం దేనికి అవసరం అన్న విషయంలో నాకో ఆలోచన వస్తుంది.

ప్రాచీన యుగ శాసనాలు ఎక్కువగా ప్రాకృత సంస్కృతాల్లో వచ్చాయి . కాని వ్యక్తుల పేర్లు గ్రామాల పేర్లు మాత్రం యథాతథంగా దేనికవే తీసుకున్నారు. ఇది వాస్తవిక కోణం.

అచ్చ తెలుగు కావ్యం యయాతి చరిత్ర రాసిన పొన్నగంటి తెలగన వ్యక్తి స్థల నామాలను, బిరుదులను కృత్రిమమైన పద బంధాలతో తెనిగిస్తే అందం చెడుతుందని యథాతథంగా వాడారు.

**తెనుగునకు మాఱు పేళ్ళిడి**
**పెనచిన వినగూడదనుచు బిరుదులు పేళ్ళున్**
**మును వేల్పుబాస వెంబడి**
**నునిచెద కాదనకుడయ్య యుల్లములందున్**

ఇది వాస్తవిక దృక్పథం. తెలుగు భాషలోకి ఇమడగలిగేవి, సులువుగా పలకగలిగేవి, మూడు నాలుగు అక్షరాలను మించనివి అయిన ఆంగ్లవస్తు వాచకాలు, నామవాచక శబ్దాలనే మనం కూడ నిరాక్షేపంగా స్వీకరించవచ్చు. అయితే వీటికి వేసే విశేషణాలు తెలుగువి ఉండాలి. క్రియలు, కాల వచన లింగప్రత్యయాలు తెలుగులో ఉండాలి. వాక్యనిర్మాణమంతా తెలుగులో ఉండాలి. ప్రజల్లో ఆ వస్తువు బాగా వాడుకలోకి వచ్చినప్పుడు ప్రజలు మూలపదాన్నే వాడుతున్నారా ? ఏదైనా కొత్త పదాన్ని కల్పించి గానీ, పాత పదానికే ఈ కొత్త అర్థాన్ని ఆపాదించి గానీ, పాక్షికంగా మార్పులు చేసి వాడుతున్నారా? అనేది గమనించి ఖాయం చేయవచ్చు.

అన్నీ సామాన్య జన వ్యవహారంలో ఉంటాయనుకోవడం అత్యాశ. ఇంగ్లీషులో సైతం ఓ 1500 పదాలు నోటికి వస్తే జీవిత వ్యవహారాలు అన్నీ సజావుగా సాగిపోతాయి. కాని సామాన్య జన వ్యవహారంలో కాకుండా పండిత లోకంలో, శాస్త్రలోకంలో. ప్రత్యేక భావనా ప్రపంచంలో ఉండే పదాలకు సమానార్థకాలు

సృష్టించడం, అన్ని సందర్భాల్లో అదే ఆంగ్లపదానికి, అదే తెలుగు పదాన్ని వాడడం పండితులు, రచయితలు, విజ్ఞులు చేస్తారు. అధశ్చేతన, అజహల్లక్షణ, ద్రవ్యోల్బణం, కిరణజన్య సంయోగక్రియ, సమాధి, పరకాయప్రవేశం లాంటివి సామాన్య జనవ్యవహారంలో ఉండవు. కాని ఆయాశాస్త్రాల్లో వాటి ప్రాధాన్యాన్ని కాదనలేం.

ఒక పుస్తకాన్ని అనువదించేటప్పుడు ఆ ప్రత్యేక పదానికి ఇది తెలుగు మాట అని ఆ పుస్తకం అంతా వాడి చివర Glossary లో చెప్పుకోవచ్చు. హనీమూన్ కు మధుచంద్ర అనీ, ఎయిర్ హోస్టెస్ కు గగనసఖి అని కన్నడిగులు అనువదించుకున్నట్లు అనువదిస్తే అవి ప్రజల్లోకి పోయినా, పోకపోయినా ఆ పుస్తకం వరకు ప్రయోజనాన్ని సాధిస్తాయి.

ప్రాచీన సాహిత్యంలో ఈ భావాన్ని వ్యక్తీకరించే పదాలు లేదా వ్యుత్పత్త్యర్థం ద్వారా ఈ భావం సిద్ధించే పదాలు ఉండవచ్చు. వాటిని మనం గుర్తించి ప్రయోగించవచ్చు. అటువంటప్పుడు ప్రస్తుతం సమానార్థకంగా వాడబడుతున్న పదాన్ని తీసివేయాలని భావించకుండా అలాగే వాడుకోవాలి. ప్రాచీన ప్రయోగంలో ఒక అర్థంలో వుండి ఇప్పుడు మరొక అర్థంలో ఉంటే మాత్రం అర్థ విపరిణామాన్ని గుర్తించి ఎట్టి పరిస్థితుల్లో మూలార్థంలో ఆ పదాన్ని ప్రయోగించకూడదు.

కౌటిల్యుడు అర్థశాస్త్రంలో వాడిన కొన్ని పదాలను ఇందుకు లక్ష్యప్రాయంగా పేర్కొంటాను.

"నగరాధిపతి" ని నాగరికుడు అని కౌటిల్యుడు వ్యవహరించాడు. ఈ రోజు "సివిలైజ్డ్ పర్సన్" అన్న అర్థంలో నాగరికుడు వాడబడుతుంది.

అత్యధికంగా స్తుతించడాన్ని కానీ, నిందించడాన్ని కాని "అతివాదం" అన్నాడు. కాని నేడు "తీవ్రవాదం" అన్న అర్థంలో అతివాదం పదం వాడబడుతుంది.

ఆచూకీ లేకుండా రహస్యంగా చంపడాన్ని "ఎన్ కౌంటర్" చేయడంగా వ్యవహరిస్తున్నాం. దీనికి సరియైన తెలుగుపదం ఇంకా ఏర్పడలేదు. కౌటిల్యుడు అర్థశాస్త్రంలో "ఉపాంశుదండనం" అని వ్యవహరించాడు. దాన్ని వాడుకోవచ్చు. పత్రికల వారు ప్రచారం చేయవచ్చు. కానీ ఉపాంశుదండనం కన్నా ఎన్కౌంటర్ ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందింది.

"ప్రేతాభినివేశం" అని కౌటిల్యుడు వాడిన పదానికి ఈనాడు "మరణ వాఙ్మూలం" అనే పదం స్థిరమైంది. కనుక మన పాండిత్య ప్రకటన కోసం ప్రేతాభినివేశం అని వాడకూడదు.

"ప్రత్యక్ష సాక్షులు" అనే పదం జనంలో స్థిరమయ్యాక, కౌటిల్యుని తృప్తిపరచడానికి "ఉపశ్రోతలు" అనకూడదు.

Used, Inflated అనే అర్థంలో కౌటిల్యుడు వాడిన ప్రణీత శబ్దానికి రచింపబడింది ( నన్నయ ప్రణీతం) అన్న అర్థం నేడు స్థిరమైంది. వాయుమార్గం, జలమార్గం, రోడ్డు (భూ)మార్గం అని ఇప్పుడు అందరం వాడుతున్నాం గాలి దారి, నీటి దారి, నేలదారి అని  ప్రయోగాలు చేయకూడదు. కౌటిల్యుడు అంసపథ (A LAND ROUTE) అన్నాడు. ఇప్పుడది అనవసరం. టోల్ టాక్స్ కు దారి సుంకం అన్ని పత్రికలవారు ప్రయోగిస్తున్నారు. ప్రచారం చేయవచ్చు.

కౌటిల్యుడు అధికారిని అయుక్త, అనీ, కిందిస్థాయి అధికారిని ఉపయుక్త అని వాడాడు. బహుశ ఇప్పటి లోకాయుక్తకు ఉపలోకాయుక్తకు ఇదే మూలమేమో !

స్మగ్లింగ్ – అతి సారణం

పెనాల్టీ – అత్యయం

Contracting a debt by mortgaging some property ఏదైనా ఆస్తి తాకట్టు పెట్టి ఋణానికి ఒప్పందం చేసుకోవడాన్ని "అధికర్ణ గ్రహణం" అన్నారు. ఉత్సవ సమయాల్లో తీసుకునే బహుమతులకు "ఉత్సంగం" అని వాడాడు. సంచారం నిషేధించిన రాత్రి సమయాల్లో సంచరించినందుకు వేసే జరిమానాను "అక్షణం" అన్నాడు. సంచార విషయంలో నిషేధంలోని రాత్రిని "చారరాత్రి" అన్నాడు.  ప్రవేశం నిషిద్ధమైన ప్రాంతాలకు "అకృత ప్రవేశాలనీ", అనుమతి లేకుండా ప్రవేశించడానికి "అభిగమనం" అని కౌటిల్యుడు వాడాడు. ఇలా పరిశీలిస్తుపోతుంటే ఎన్నో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తాయి.

వెనుకటికి లేని సౌకర్యాలు ఇప్పుడెన్నో వచ్చాయి. ప్రత్యామ్నాయ పదాలు మీడియా ద్వార, సృజనాత్మక రచనల ద్వార ప్రచారం చేయవచ్చు. కొంత కాలం తర్వాత ఆ ప్రత్యామ్నాయ పదాలు పండితలోకంలోనే నిలిచిపోయాయా? అధిక జనోపయోగకారకాలయ్యాయా ? అనేది గుర్తించాలి. కంప్యూటర్ కు సంగణక యంత్రం అన్న ప్రత్యామ్నాయ తెలుగు పదం జనంలోకి రాలేదు. కాని ఇంటర్ నెట్ కు అంతర్జాలం  అన్న పదం జనంలోకి సులువుగా చొచ్చుకెళ్ళింది. సంగణకయంత్రం ఉచ్చరించడంలో కన్నా అంతర్జాలం పదోచ్చారణలో సౌలభ్యం, ఇంపు ఉన్నాయి. మొదటితరం కంప్యూటర్ లు లెక్కల కోసం వచ్చినవి. ఆ అర్థంలోనే  కంప్యూటర్, కంప్యూటేషన్ లు ఉన్నాయి. కాని తర్వాత కంప్యూటర్ రంగంలో వచ్చిన  తీవ్ర అభివృద్ధి పరిణామానికి సైతం కంప్యూటర్ అనే పదాన్ని వాడుతున్నారు. అంటే కంప్యూటర్ కు అర్థవ్యాకోచం సిద్ధించిందన్నమాట . సంగణకంలో సైతం లెక్కలు అనేదే స్ఫురిస్తుంది. అందు వల్ల ఆ పదం కన్నా కంప్యూటర్ అనే పదం స్థిరమైంది.

భాషాభివృద్ధికి, పదాల జీవనానికి ఏకైక మార్గం వినియోగించడమే తెలివి తేటలు శక్తి సామర్థ్యాలు, డబ్బు వృథా అయినట్లే వినియోగించని పదజాలం, భాష అంతర్ధానం కాకతప్పదు. పండితలోకం నిరంతరం నూతన పద కల్పన వైపు దృష్టిపెట్టయత్నిస్తుండాలి. అది వారి పాండిత్య ధర్మం, ఉద్యోగధర్మం, సామాన్య జనం ప్రయోజనాపేక్షితులు. వారు తమకు నచ్చినవే స్వీకరిస్తారు. వారికి వ్యుత్పత్త్యర్థాలు, శాస్త్ర బద్ధత, వ్యాకరణబద్ధత అక్కరలేదు. మన నిర్బంధాలు పనికి రావు. 'పదుగురాడు మాట పాడియై ధరజెల్లు', – భాషకు సంఘమే శరణ్యం. దానిననుసరించే పండితలోక గమనం.

*****

# 6. ప్రాంతీయభాషల వాడకం: విధానాల రూపకల్పన

ఆచార్య ఐ. రామబ్రహ్మం

ఆచార్యులు, రాజనీతి శాస్త్రం, హైదరాబాదు విశ్వవిద్యాలయం.

'ఈ సమావేశ అధ్యక్షురాలు ఆచార్య శరత్‌జ్యోత్స్నారాణి గారు, పెద్దలు, సహ అధ్యాపకులు, విద్యార్థులారా! ఈ సదస్సు దృష్టి రెండు రకాలుగా ఉంది. ఒకటి, విద్యకు సంబంధించిన విధానం గూర్చి; రెండోది– నాకు ఉండే ఇంట్రస్ట్, – అది పాలిటిక్స్.

భాషాభివృద్ధి అనేది అనేకమైన అడ్డంకులను ఎదుర్కొంటోందన్నది నేను 25 సంవత్సరాలుగా చూస్తూ వస్తున్నాను. ఇంకా ఎక్కువే! విధానాలను సమర్థిస్తూ వచ్చిన వారిలో నేనున్నా కూడా భాషకు సంబంధించి ఎప్పుడూ కూడా ఒక పవర్‌ఫుల్ లాబీ లేదు. పార్లమెంట్‌లోనూ లేదు, అసెంబ్లీలోనూ లేదు. అంటే మీరు చూస్తున్నది, మనం భాషాభివృద్ధి కోసం మనం చాలా చేయాలి అని.

ఈ ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు లేపోతే విద్యాశాఖమంత్రులు చేస్తున్న ప్రకటనలు, లేకపోతే పెద్దయెత్తులో తెలుగు మహోత్సవాలు వాటన్నింటినీ పక్కన పెట్టండి. ఇందాక ప్రొఫెసర్ ఉషాదేవిగారు చెప్పినట్టు; ఇది పాలిటిక్స్‌లో భాగం. తెలుగుకోసం చాలా కృషి చేస్తున్నామని చెప్పటం పాలకులు, భాషా రాజకీయాలు, కంటిన్యూయస్‌గా గడచిన 30, 40 సంవత్సరాల నుంచి జరుగుతోంది. అయితే, రెండు పరిణామాల్లో నేను చూసిందేమిటంటే, తెలుగు అభివృద్ధికి బడ్జెట్ ఎవరూ కేటాయించలేదు – గత పదిహేనేళ్ళుగా. అది మరి empirical (భావనాత్మకంగా)గా నేను మీముందు ప్రవేశపెడుతున్నాను. తెలుగుకు ప్రత్యేకంగా ఒక బడ్జెట్ లేదు. ప్రభుత్వం దగ్గర ఒక విధాన పత్రం కూడా లేదు.

విధానపత్రంనుంచే ఒక వ్యూహం వస్తుంది. రాజనీతిశాస్త్ర విద్యార్థిగా నేను ఏంచూస్తానంటే, ఎటువంటి ప్రాధాన్యతలను విధాన పత్రాల్లో పేర్కొన్నారు? ఆ ప్రాధాన్యతలను సాధించటానికి అమలుచేసే వ్యూహాలు ఏమిటి? – ఈ రెండింటి మధ్యన చాల గ్యాప్ ఉంది. ఆ టాపిక్ లోకి ఎక్కువ వెళుతున్నకొద్దీ, మీకు పెద్దగ ఇంట్రస్ట్ అనిపించకపోవచ్చు. ఇవాళ, పవన్ కుమార్ సెమినార్‌కు వెళితే కొత్తగా ఏం చెప్పాలి? అని అనుకుంటున్నాను. ఈ భాషకు సంబంధించి నాకన్నా ఎక్కువగా వాళ్ళకే తెలుసు. భాషాభివృద్ధికి సబంధించిన వ్యూహాలను ఇప్పటికే చాలామంది చర్చించి ఉంటారు. ఉమామహేశ్వర రావు గారి లాంటివారు చాలా రోజులనుంచి ఈ రంగంలో పనిచేస్తున్నారు. Domine Names in vernacular is the next best

thing అని ఇప్పుడు నేను చూసాను. పొద్దున ఎవరైనా చర్చించారో లేదో నాకు తెలియదు. ఎందుకంటే ఈ రంగంలో మేము గత ఆరేడు నెళ్ళనుంచి online learningలో Political public Administrations లో కొన్ని lessons generate చేసాం. ఆన్‌లైన్లో మరి ఈ సబ్జెక్ట్స్ కు స్టూడెంట్స్‌ను మొబిలైజ్ చేస్తే ఎలా ఉంటుంది? U.P.S.C. లో మేమున్న కమిటీలో ఇది ఇవ్వచ్చు కదా, తెలుగు మీడియంకూడా ప్రవేశపెట్టవచ్చుకదా అని మా ప్రయత్నం.

అయితే, ఈక్రమంలో నేను చూసినదేమిటంటే ఒక రకమైన vocabulary develop చేస్తున్నారని. త్వరలోనే మాకు యాక్సెస్ వస్తుందని భావిస్తున్నాను. మిషన్ ట్రాన్స్‌లేషన్ వంటి .. కంప్యూటర్ అప్లికేషన్లలో ఇటువంటివి త్వరగా సాధించవచ్చేమో! ఈ సందర్భంలో నేను భాషాశాస్త్ర నిపుణులతో అనేక మందితో చర్చించాను. పరిమి రామనరసింహంగారికి కూడా ఇందులో ఇంట్రెస్ట్ ఉండొచ్చు. ఇందులో ప్రాబ్లం ఏమొస్తుందంటే Higher stages లోనేమో సబ్జెక్ట్స్ లో తెలుగు మీడియం అడుగుతున్నారు. వాటికి రెడీగా మెటీరియల్సు మన భాషలలో అందుబాటులో లేవు. లోయర్ క్లాసెస్‌లోనేమో ఇంగ్లీషు మీడియం అడుగుతున్నారు. ఈ రెండింటికీ మధ్యన policy consensus ఎక్కడా కుదరటం లేదు.

ఈ సందర్భంలో తెలంగాణ గవర్నమెంట్ ఒక మీటింగ్ పెట్టింది. పెట్టి, తెలుగును ప్రమోట్ చేయడం ఎలాగ? ఏం చేయాలి? – అని. మేము అడుగుతున్నదేమిటంటే– తెలుగును ప్రమోట్ చేయాలనుకుంటే ఇంగ్లీషు మీడియం పాఠశాలలను మీరెందుకు తెరవాలి. 10,000 పాఠశాలల్లో తప్పనిసరిగా ఇంగ్లీషును ఈసారి ప్రవేశపెట్టి, అనేక ఉద్యోగావకాశాలు మీరు కల్పిస్తున్నారు. తెలుగు పరిస్థితి ఏంటి? అని అడిగాను . అది ఒకటైతే రెండోది నిరుత్సాహపరిచేది మరొకటి ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఆనేక స్కూళ్ళల్లో వేల తెలుగు ఉద్యోగాలు ఖాళీలుగా ఉన్నాయని కోర్టుకు వెళ్ళారు. కోర్ట్ ఏమని డైరెక్షన్ ఇచ్చిందంటే, ప్రభుత్వాలు ఇన్ని వేల తెలుగు పోస్టుల్ని నింపకుండా ఎందుకున్నాయో ఆరు వారాల్లో చెప్పమని సంజాయిషీ అడిగింది.

అందుకే నేను మొదట చెప్పింది ఏంటంటే– విధాన పత్రంలో పేర్కొన్న అంశాలకు, ఆచరణకు సంబంధం లేకుండా పోతోంది అని. ఇవేకాదు తెలుగు భాషమీద ఉండే ఇంట్రస్టు 1965 నుంచి 1986 వరకు ఒక పద్ధతిలోనూ, ఆ తర్వాత మరింత వేగంగానూ తగ్గుతూ వస్తున్నది. ప్రతీవాళ్ళు ఏమంటారంటే, గ్లోబలైజేషన్ నేపథ్యంలో ఇంగ్లీషు నేర్చుకోవడం అనివార్యమైంది. కనుక, తెలుగుకు ఉన్న ప్రాధాన్యత తగ్గిపోతూ వస్తున్నది అని. మొన్నే ఈ సదస్సు సంచాలకులు పమ్మి పవన్ కుమార్‌ను తెలుగు పత్రికల సర్క్యులేషన్ ఎలా పెరుగుతుందో ఎలా తెలుస్తుంది అని అడిగితే, ఆయన సోర్సెస్ చెప్పాడు. తెలుగు పత్రికల రీడర్‌షిప్, సర్క్యులేషన్ బాగా పెరుగుతోంది. కొత్త పత్రికలు కూడా పుట్టుకొస్తున్నాయి. స్కూళ్ళలోనే ఇది ఎందుకు తగ్గిపోతోంది అన్నది ఒక Impartent research question. వాళ్ళు అంటున్నది ఏంటంటే, తెలుగులో చెప్పడంవల్ల, తెలుగు బోధనలో అనేక రకాలైన సమస్యలొస్తున్నాయి కాబట్టి, ఇంగ్లీషులో బోధనైతేనే మంచిది

అని. ఎటువంటి సమస్యలొస్తున్నాయి? అని అడిగితే pedagogical issues చెప్పారు. తరువాత Psycho motor issues చెప్పారు. ఇలా అనేక ఇతర సమస్యలన్నీ చెప్పుకుంటూ వస్తున్నారు. అయితే బి.ఏ. Programme లో మీరు గమనిస్తే, గత 15,16 సంవత్సరాలనుంచి భాషను బోధించే స్కిల్స్ మారలేదు. అంటే ప్రభుత్వ విధానాలకు, బి.ఏ. ప్రోగ్రాముకు సంబంధం లేకుండా పోయింది. అక్కడ

గత 1968 విద్యా విధానం, 1986 విద్యా విధానం, 1992 విద్యా విధానాలు తీసుకుంటే ఈ మూడు విధానాల్లోనూ హిందీ చాలా ప్రామినెన్స్ ఉంది. దానికి చాలా ఒక పవర్‌ఫుల్ లాబీయింగ్ కూడా ఉంది. తెలుగులో పవర్‌ఫుల్ లాబీయింగ్ ఎక్కడా లేకపోవడంవల్ల, ఇందాక చెప్పినట్టు, గ్రాడ్యుయల్‌గా దీనికి ఆదరణ పడిపోయి, తెలుగు అకాడమీ... వంటి సంస్థలకు, విశ్వవిద్యాలయాల్లోని శాఖలకు ఇస్తున్న ఫండింగ్ కూడా బాగా తగ్గిపోతూ వచ్చింది. ఎందుకంటే ఆ ప్రాజెక్ట్ క్లోజ్ అయిపోయింది. అది క్లోజ్ అయ్యాక డిపెండెన్స్ స్టేట్ గవర్నమెంట్ మీద ఉండబట్టి, సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ సీజ్ అయిపోయాయి.

ఇది ఎందుకు జరిగింది? ఎందుకంటే- మాక్రో లెవల్‌లో చూస్తే, 1976లో Constitution emainment చేసాక, విద్య అన్నది రాష్ట్రాల జాబితా నుంచి కంకరెంట్ లిస్టుకెళ్ళిపోయింది. దాంతో భాషాభివృద్ధి నిధులు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. పూర్వం అయితే బడ్జెట్ ప్రామినెన్స్ స్టేట్ గవర్నమెంట్ చేతిలో ఉన్నంతకాలం కొంతలోకొంత, ప్రెషర్ గ్రూపు వర్క్ చేస్తూ ఉండేది. ఎప్పుడైతే ఈ సెంట్రల్ గవర్నమెంట్ చేతిలోకి విద్య అనే అంశం కంకరెంట్ లిస్టులోకి వెళ్ళిందో రీజినల్ లాంగ్వేజెస్‌కు సపోర్ట్ తగ్గిపోతూ వస్తోంది. తరువాత 'తమిళం'. – తన లాబీయింగ్ పవర్ అంతాపెట్టి క్లాసికల్ స్టేటస్ తీసుకొచ్చి లాంగ్వేజ్ డెవలప్‌మెంట్ కోసం కృషిచేస్తూ వస్తోంది. కానీ తెలుగుకు ఏమైంది క్లాసికల్ స్టేటస్ అంశం?

ఈ మూడు విధానాల్లో నేను చూసింది ఏంటంటే, మాతృభాషాభివృద్ధికి రాష్ట్రాలే అంటే ముఖ్యంగా సదరన్ స్టేట్స్ ఎక్కువగా కృషిచేస్తున్నట్టు కనిపిస్తుంది. ఈ క్రమంలో జాతీయస్థాయిలో నేను ఇన్‌ఫార్మల్ ఎంక్వైరీస్ కొన్ని చేశాను. బెంగాలి, ఒరిస్సా భాషలకు చాలా స్ట్రాంగ్ లాబీయింగ్ ఉంది. ఆ తరువాత గుజరాతీకి కూడా ఉంది. తెలుగుకు లేదు. కన్నడకు నాకు తెలియదు. మలయాళానికి కూడా స్ట్రాంగ్ లాబీ ఉంది. ఎందుకంటే ఆ పేపర్లో 10% of the surplus money – I mean, profits ఏదైతే ఉందో, దాన్ని Language developmentకు ఖర్చు పెడుతున్నారు. తరువాత ప్రతి రాష్ట్రంలోనూ Non telugu IAS officersకు ఎప్పుడైతే ఎక్స్ కాడర్ ఇచ్చారో, వాళ్ళు వచ్చిన రెండేళ్ళలో Telugu proficiency ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు.

మీరు IAS లాబీని కన్విన్స్ చేయకుండా, ఈ దేశంలో ఏం జరగదు. వాళ్ళ సపోర్ట్ మలయాళీలకు ఉంది. తమిళానికి స్ట్రాంగ్‌గా ఉంది గానీ, తెలుగుకు నాకు ఎక్కడా కనబడలేదు. దీనిని బట్టి నాకు

ఏమనిపిస్తుందంటే– వ్యూహం చేసే ముందర స్ట్రాంగ్ లాబీ ఉండాలి. ... సంక్షిప్తంగా చెప్పమన్నారు. ... ముగిస్తున్నాను. వ్యూహాలు మార్కెట్‌కు అనుగుణంగా ఉంటేనే వాటికి చాలా ప్రాముఖ్యత వస్తుంది. ఈ తెలుగు పాసైన తరువాత ఎటువంటి ఉద్యోగాలు చేయవచ్చు? ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ఎమర్జింగ్ ఎడ్యుకేషన్ కాబట్టి వీటిల్లో మనం చేయగలిగితేనే మనకు భవిష్యత్తు. అది మనం అడ్రస్ చేయకుండా, సంప్రదాయ వ్యూహాలు సక్సెస్ అవుతాయా అంటే – నాకా నమ్మకం లేదు. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.'

*****

# 7. ప్రపంచీకరణ నేపథ్యంలో బోధన, పరిశోధనల్లో విమర్శ పదజాలం

డా. దార్ల వెంకటేశ్వరరావు

అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

<vrdarla@gmail.com>

మనం ఈ సదస్సులో– ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధికి తోడ్పడే వ్యూహాలెలా ఉన్నాయని పరిశీలిస్తూనే, తెలుగు భాషాసాహిత్యాల స్థితి గతుల గురించి అధ్యయనం చేయాల్సిన అంశాల్ని చర్చించుకోవాలి అనుకుంటున్నాను.

సాహిత్యం సమాజ స్థితిగతులకు దర్పణంగా నిలుస్తుంది. సమాజంలో మార్పులు వస్తున్నప్పుడల్లా సాహిత్యంలో వాటి ప్రతిఫలనం కనిపిస్తుంది. నేడు మనం ప్రపంచీకరణ యుగంలో ఉన్నాం. ప్రపంచవ్యాప్తంగా సాహిత్య పరిశోధన, విమర్శ రంగాల్లో దీనికి అనుగుణమైన నూతన పారిభాషిక పదాలను ఎన్నింటినో ప్రయోగిస్తున్నారు. ప్రగతిశీల, చైతన్యవంతమైన సమాజం వాటిని వేగవంతంగా అందుకోగలుగుతుంది. ప్రపంచీకరణ ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను కొన్ని భాషల్లో వెలువడుతున్న సాహిత్యం త్వరితగతినే స్వీకరించింది. తెలుగు సాహిత్యంపై కూడా ఈ ప్రభావం కొంతవరకు కనిపిస్తున్నా, ఆ పదజాలాన్ని స్థిరీకరించుకోవడంలో తర్జనభర్జనలకు గురవుతున్న పరిస్థితి ఉంది. అందువల్ల ఆ పదాలను యథాతథంగా స్వీకరిస్తున్న వాళ్ళు కొంతమందైతే, వాటిని సాధ్యమైనంత స్థానీకరించుకొనే ప్రయత్నం చేస్తున్న వాళ్ళు మరికొంతమంది కనిపిస్తున్నారు. అటువంటి పదాలకు సాధ్యమైనంతగా తెలుగులో ఏకీకృత అంగీకారంతో పారిభాషిక పదాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. దీని వల్ల తెలుగు భాషాభివృద్ధిని సాధించడానికి మరింతగా అవకాశం కలుగుతుంది. వీటిని నా పత్రంలో పరిశీలించాలనుకుంటున్నాను.

తెలుగు సాహిత్యం బోధన, పరిశోధన, విమర్శ రంగాల్లో ప్రగతిని సాధించాలంటే సమకాలీన సమాజంలోని ధోరణులను అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అది సాహిత్య విమర్శకు మరింత అవసరం కూడా! వివిధ సామాజిక శాస్త్రాల్లో అధ్యయనాంశాలుగా ఉన్న సిద్ధాంతాలు సాహిత్య విమర్శ మూల్యాంకనకు అవసరమవుతాయి. అలాంటి వాటిలో మార్క్సిజం, పోస్ట్ మోడర్నిజం, 'ప్రపంచీకరణ' మొదలైనపారిభాషిక పదాలు సాహిత్య బోధన, పరిశోధన, విమర్శల్లో అనివార్యంగా చర్చించుకోవాల్సి వస్తుంది. అటువంటి కొన్ని పారిభాషిక పదాలను, వాటిని తెలుగు సాహిత్య బోధన, విమర్శలలో అవగాహన చేసుకుంటున్న తీరు తెన్నుల్ని ఇక్కడ వివరించే ప్రయత్నం చేస్తాను.

Orientalism గురించి జరిగిన అధ్యయనం సందర్భంలోనే ప్రపంచ భాషాసాహిత్యాలకు ప్రపంచీకరణ కొన్ని పారిభాషిక పదాలను, నూతన భావజాలాన్ని అందించింది. Modernity (ఆధునికత), Colonialism (వలసవాదం), Colonial literature (వలస సాహిత్యం), Post-colonial literature (వలస వాదానంతర సాహిత్యం, వలసవాదోత్తర సాహిత్యం), Post Modernism (ఉత్తరాధునిక వాదం, ఆధునికోత్తర వాదం, అత్యాధునికత, పోస్టు మోడర్నిజం), Diaspora literature (డయాస్పోరా సాహిత్యం), Deconstruction (విఘటన వాదం, వినిర్మాణ వాదం) మొదలైనవి వాటిలో ముఖ్యమైనవి. ప్రపంచ సాహిత్యం (World literature) లో ప్రయోగంలో ఉన్న ఈ పదాలు కొన్ని తెలుగు భాషా సాహిత్యాల్లోను ప్రవేశించాయి. కానీ, వాటిలో కొన్ని పారిభాషిక పదాలను స్థిరీకరించడంలో సాహితీ వేత్తల్లో ఏకాభిప్రాయం కనపడ్డం లేదు.

Post –Colonial literature అనే ఆంగ్ల పదం **వలస వాదానంతర సాహిత్యం, వలసవాదోత్తర సాహిత్యం, ఉత్తర వలస వాద సాహిత్యం** అనే పారిభాషిక పదాలతో తెలుగు పరిశోధన, విమర్శ రంగాల్లో వ్యవహారంలో ఉంది.

సమకాలీన తెలుగు సాహిత్యంలో సామ్రాజ్యవాద ప్రభావ సాహిత్యం, ప్రపంచీకరణ సాహిత్యం, వలసవాదోత్తర సాహిత్యం అనే పారిభాషిక పదాలను వాడేవాళ్ళెలా వీటిని అర్థం చేసుకుంటున్నారనే దిశగా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది.

Modern అనే ఆంగ్ల పదానికి ఫ్రెంచిలో Modernus, ఇటాలియన్ లో Modernus పదాలు లాటిన్ లోని Modo నుంచి వచ్చింది. వీటన్నింటికీ 'ఇప్పుడు' అని అర్థం. ఆంగ్ల భాష ప్రారంభంలో ఈ పదం 'సమకాలీన' అనే అర్థానికి దగ్గరగా ఉంది. పదిహేడు, పద్దెనిమిదో శతాబ్దం నుంచి ఆధునికత, ఆధునికతావాదం అనే పారిభాషిక పదాలు ప్రయోగంలోకి వచ్చాయి. పారిశ్రామిక విప్లవానంతరం నుండీ ఈ 'ఆధునికత' అనే పదం విస్తృతమైన వాడుకలోకి వచ్చింది.( బి.తిరుపతిరావు, 3)

### The Death of the Author (రచయిత మరణం):

సంప్రదాయ సాహిత్య విమర్శకు ఒక కొత్త సవాలుగా నిలుస్తూనే, సరికొత్త ఆలోచనను అందించిన భావన డెత్ ఆఫ్ ఆథర్. దీన్ని ఫ్రెంచి సాహితీవేత్త Ronald Barthes (1915 –1980) 1968లో ప్రతిపాదించాడు. సాహిత్య విమర్శ చేసేటప్పుడు రచనను విశ్లేషించేటప్పుడు ఆ రచన రాసిన వారి జీవితాన్ని, ఆ రచన నేపథ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలనేది సంప్రదాయ సాహిత్య విమర్శలో ఒక పద్ధతి. అయితే, రోనాల్డ్ బార్త్ ప్రకారం ఒక రచన వెలువరించేవరకే రచయితకు సంబంధం ఉంటుంది. తర్వాత ఆ రచనను

అతడు చదివి విమర్శించినా రచయితతోను, రచనా నేపథ్యంతోను సంబంధం లేకుండా రచనను మాత్రమే విశ్లేషించాలి. అంటే రచన వెలువడిన తర్వాత రచయిత ఆలంకారికంగా మరణించినట్లేనని, అందుకే దీన్ని Death of author అనే పారిభాషిక పదంతో పిలవవచ్చనీ ఆయన అభిప్రాయపడ్డాడు. Text కి ఉండే అనేకమైన అర్థాలు అర్థం చేసుకోవడానికి ఈ విధానం ఎంతగానో తోడ్పడుతుందనీ, సాహిత్య విమర్శలో వస్తుగత సత్యాన్ని ఆవిష్కరించడానికి తోడ్పడుతుందనీ భావించే విమర్శవిధానంగా చెప్పుకోవచ్చు. సీతారాం (తెలంగాణ కవిత్వం) , అద్లూరి రఘురామరాజు ( మైదానం లోతుల్లోకి) జిలుకర శ్రీనివాస్ మొదలైన విమర్శకులు తెలుగులో దీన్ని ప్రచారం చేసే ప్రయత్నం చేశారు.

**Magical realism ( మాంత్రిక వాస్తవికత)**

''విరోధాభాసమైన అంశాలను గాని చిత్ర విచిత్ర రూపాలను గాని పక్కపక్కనే నిలబెట్టి, మామూలు వస్తువులను మార్మికత్వం ఆవిష్కరించే కోణంలోంచి చూపుతూ ఒక అవాస్తవిక, స్వాప్నిక అనుభూతిని స్ఫురింపజేయడం, ఛాయాచిత్ర సదృశ వస్తు స్వాభావికతను ఒక స్వాప్నిక దృశ్యంలాగా ప్రతిబింబించడం ఈ ప్రక్రియ లక్షణంగా విమర్శకులు ( ఆడెపు లక్ష్మీపతి, తెలుగు సాహిత్య విమర్శదర్శనం, 999) భావిస్తున్నారు. అంతేకాకుండా దీనిలో accurate detail, smooth photographic clarity, and portrayal of the 'magical' nature of the rational world. It reflects the uncanniness of people and our modern technological environment.[1] ఉంటాయని కూడా వివరిస్తున్నారు.

''ఒక సమాజంలో రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక పరమైన మార్పులు చోటుచేసుకుంటున్నప్పుడు మనిషి నిజ అస్తిత్వస్థితికి సంబంధించిన సరిహద్దు రేఖలూ చెరిగిపోతాయి. అప్పటి సంక్లిష్టవాస్తవికతను సంపూర్ణంగా చిత్రించేందుకూ, సంధికాలంలోని సదరు సమాజపు సంక్షుభిత చైతన్యాన్ని ప్రతిఫలింపజేసేందుకూ ఇలాంటి శిల్పపద్ధతులను పాటిస్తారని విమర్శకులు భావిస్తున్నారు.

**Discourse –Counter Discourse ( ప్రవచనం – ప్రతిప్రవచనం):**

పోస్టుమోడర్నిజం వల్ల సాహిత్యంలో డిస్ కోర్స్ అనే పారిభాషిక పదానికి విశేషమైన ఆదరణ లభిస్తోంది. ఏదైనా ఒక విద్యావిషయకమైన అంశంపై లోతుగా చర్చించడాన్ని Discourse అంటారు. కొన్ని భావాలతోనే కొనసాగించే ఒక ఆలోచనాధార అనూచానంగా కొనసాగుతూ ఉంటుంది. దీన్ని 'ప్రవచనం' అని కూడా అనువాదం చేసుకోవచ్చునేమో. సాహిత్యంలో సంప్రదాయ భావాలతోనే చూడాలనేదొక డిస్ కోర్స్ గా చెప్పొచ్చు. అలాగే, సాహిత్యం ద్వారా సాంస్కృతిక సంబంధాలను పరిగణనలోకి తీసుకొనేటప్పుడు మార్క్సిస్టులు గతితార్కిక, చారిత్రక భౌతిక వాద దృష్టితో చూస్తుంటారు. ఇక్కడ చూడ్డం అనేది దాన్ని

---

[1] Bowers, Maggie Ann (November 4, 2004). *Magic(al) Realism*. New York: Routledge. ISBN 978-0-415-26854-7.

విశ్లేషించడం, అధ్యయనం చేయడం, అనువర్తించడం మొదలైన భావాలతో అవగాహన చేసుకోవాలి. మార్క్సిజం, మోడర్నిజం, పోస్ట్ మోడర్నిజం మొదలైనవి వచ్చిన తర్వాత 'Discourse' అనే పారిభాషిక పదానికి సాహిత్య విమర్శలో లోతైన అర్థం ఏర్పడింది.

**ద్రవాధునికత (Liquid Modernity):**

ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు సాహిత్య పరిశోధన, విమర్శల్లో ఆధునిక, ఉత్తరాధునిక వాదాల గురించిన చర్చ కనిపిస్తుంది. దీనితో పాటు ద్రవాధునికత (Liquid modernity) అనే పారిభాషిక పదం కూడా వ్యవహారంలోకి వచ్చింది. దీన్నే గతించిన ఆధునికత అనే అర్థంలో Late modernity అనే పదంతో ప్రయోగిస్తున్నారు. ఇది ప్రపంచీకరణ నేపథ్యంలోనే వచ్చింది.

పోలెండ్ కి చెందిన సామాజిక శాస్త్రవేత్త జిగ్మంట్ బౌమన్ (Zygmunt Bauman, (1925-) *Liquid Modernity అనే పుస్తకం*[2] *(2000) ద్వారా ఈ భావన వచ్చింది. బౌమన్ సుమారు 57 పుస్తకాలు రాశాడు. వాటిలో అత్యధిక శాతం ప్రపంచీకరణ (Globalization), ఆధునికత (Modernity), ఉత్తరాధునికత ( Post Modernity) లకు సంబంధించినవే.*

మారుతున్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి ఘనాధునికత((Solid Modernity), ద్రవాధునికత (Solid Modernity) అనే పారిభాషిక పదాలను వాడుకున్నాడు. ఈ పదాలు అర్థం కావాలంటే ఆధునికత ముందుగా అర్థం కావాలని విమర్శకులు అంటున్నారు. భౌతికంగా పారిశ్రామిక విప్లవం, భావజాలపరంగా ఫ్రెంచి విప్లవం తర్వాత ఆధునికత కనిపించసాగిందనేది ఒక అభిప్రాయం. కానీ, భౌమన్ ఆలోచనలో స్థలకాల సంబంధంలో మార్పు ఆధునికతకి ప్రారంభ బిందువు. మనిషి జీవనాభ్యాసం నుంచి స్థలకాలాలు విడివడటంతో, అవి పరస్పరం విడివడటంతో ఆధునికత మొదలైందంటాడు.

"ద్రవాధునికతలో ప్రపంచీకరణ ఉంది; వలసలున్నాయి. సంచార జీవనం ఉంది; అంతర్జాలం ఉంది; సెల్‌ఫోన్లు ఉన్నాయి. జీవితంలో మర్పు అనేది ఇవాళ 'శాశ్వత' పరిస్థితి. మార్పు లేని గానుగెద్దు పద్ధతి ఇంక కుదరదు. ఏదో ఒక గత ఉదాహరణని అనుసరించటం 'మంచిది' కాదు. జ్ఞానం సంపాదించి, దానిమీదనే ఆధారపడటం ఇవాళ 'తెలివైన ప్రతిపాదన' కాదు. అంటే ఏవో కొన్ని స్థిరమైన అభిప్రాయాలను అంటిపెట్టుకొని బ్రతకటం గాక ఎప్పుటికప్పుడు మారే పరిస్థితుల కనుగుణంగా మారుతూ పోవటమే నేటి జీవన విధానంగా బౌమన్ గుర్తించాడు" అని పరిశోధకులు వివరిస్తున్నారు.

---

[2] Zygmunt, B. (2000). Liquid modernity. Polity, Cambridge. ISBN 9780745624099

**ముగింపు:**

**Postmodernism:**

ఈ పదాన్ని అత్యాధునికవాదం, ఉత్తరాధునికవాదం, ఆధునికానంతరవాదం మొదలైన పారిభాషిక పదాలుగా వ్యవహరిస్తున్నారు. ఉత్తర ఆధునిక వాదం ( సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ, పుట: 32)

**Structuralism:** నిర్మాణవాదం. భాషాశాస్త్రం నుంచి తీసుకున్న కొన్ని సూత్రాల ప్రకారం సాహిత్యాన్ని, సమాజాన్నీ, సంస్కృతినీ విశ్లేషించే పద్ధతి (సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ, పుట: 95),

**Poststructuralism**: ఉత్తర నిర్మాణ వాదం (సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ, పుట: 36),

**Super structuralism:** ఉపరితల ప్రాధాన్య వాదం (సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ, పుట: 41),

**Reductionism:** ఏకైక కార్య కారణ సంబంధ వాదం (సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ, పుట: 45) సాహిత్య రచనలోని సంక్షితలను ఏదో ఒక కారణాన్ని ముందుంచుకుని దాని ద్వారానే రచనని విమర్శించడం, రచనలోని సంక్లిష్టతలన్నింటికీ అదే కారణంలా కుదించి చెప్పే ధోరణి గా సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ, పుట: 45 వివరిస్తుంది.

**Autobiographical fiction:** ఒక్కొక్కసారి రచయిత తన జీవితంలో జరిగిన సంఘటనలకే కొన్ని కల్పనలు జోడించి రాసే ఆత్మకథను 'కాల్పనిక ఆత్మకథ'గా (సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ, పుట: 52) భావిస్తున్నారు.

**Eco criticism:** (పర్యావరణ విమర్శ)

ఇంకా ఇటువంటి పారిభాషిక పదాలెన్నో తెలుగుసాహిత్యంలో కనిపిస్తున్నాయి.

ప్రపంచీకరణ నేపథ్యం వల్ల తెలుగు సాహిత్య బోధనలోను, పరిశోధనలోను, విమర్శలోను నూతన పారిభాషిక పదజాల ప్రయోగాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ఇవి తెలుగు భాషాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని భావించవచ్చు.

**ఆధారాలు:**


1. నరసింహమూర్తి, యు.ఎ. విశిష్ట విమర్శకుడు: సంపత్కుమారాచార్య (వ్యాసం), http://eemaata.com/em/issues/201101/1671.html?allinonepage=1
2. నళిని. ఎస్. ఎస్. *సాహిత్య విమర్శ పదాల డిక్షనరి*. హైదరాబాద్: రమేశ్ పబ్లికేషన్స్, 1999.
3. నాగేశ్వరరావు, కె. (సంపా.). *భారతదేశ ఆర్థిక వ్యవస్థ–సంపుటి–1*. హైదరాబాదు: తెలుగు అకాడమి, 2016. ( ప్రథమ ప్రచురణ: 2014).
4. తిరుపతిరావు, బి. పోస్ట్ మోడర్నిజం. హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్,1999.
5. పవన్ కుమార్, పమ్మి. *భాష: ప్రపంచీకరణ, స్థానికీకరణ, ప్రపంచ స్థానికీకరణల సంబంధం* (వ్యాసం). https://sites.google.com/site/teluguparishodhana/5

6. మృణాళిని. సి., ఆనందన్.కె., చెన్నకేశవరెడ్డి.జి. (నిర్వాహక సంపాదకులు), లక్ష్మణ చక్రవర్తి (సం.పా.). *తెలుగు సాహిత్య విమర్శ దర్శనం* (విజ్ఞాన సర్వస్వం, పదకొండవ సంపుటం). హైదరాబాద్: కొమర్రాజు వేంకట లక్ష్మణరావు విజ్ఞాన సర్వస్వ కేంద్రం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2016.
7. వీరభద్రరావు, కొత్తపల్లి., రాఘవాచార్యులు. డి. వి. కె., వీరభద్రశాస్త్రి, ముదిగొండ, (సంపాదకులు.). *విశ్వసాహితి* (విజ్ఞాన సర్వస్వం, ఐదవ సంపుటం). హైదరాబాద్: కొమర్రాజు వేంకట లక్ష్మణరావు విజ్ఞాన సర్వస్వ కేంద్రం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1994.
8. వెంకటేశ్వరరావు, దార్ల. *పునర్మూల్యాంకనం.* హైదరాబాదు: సొసైటి అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు, 2011.
9. వెంకటేశ్వరరావు, దార్ల. *బహుజన సాహిత్య దృక్పథం.* హైదరాబాదు: సొసైటి అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు, 2012.
10. మంజుశ్రీ, ఎం. దళిత కవిత్వం, కథల్లో ప్రపంచీకరణ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం: పిహెచ్. డి. సిద్ధాంత గ్రంథం (అముద్రితం), 2014.
11. *Ramana* Kanakasabha. *Post-Colonial Socio-Cultural Reflections in Telugu Literature.* http://waset.org/publications/10291/post-colonial-socio-cultural-reflections-in-telugu-literature
12. Robertson, Roland., Scholte, Jan Aarte, (Ed.) *Encyclopedia of Globalization* (1-4 Volumes), New York: Routledge, 2007.

*****

# 8. తెలుగు భాషాభివృద్ధి వ్యూహంగా అనువాదం

డాక్టర్ బాణాల భుజంగరెడ్డి

అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

<bbredy65@gmail.com>

## 1.0. ఉపోద్ఘాతం:

ఏ భాషైనా రెండు విధాలుగా అభివృద్ధి చెందుతుంది. ఒకటి: తనలోని ప్రకృతి, ప్రత్యయాల నూతన కలయికల ద్వారా కొత్త పదాలు ఏర్పడుతాయి. కృదంతాలు, తద్ధితాలు, శబ్దపల్లవాలు ఇలా ఏర్పడినవే. రెండు: ఇతర భాషా పదాలను ఆదానం (borrowing), చేసుకోవడంవల్ల, అనువాదం (translation), చేసుకోవడంవల్ల, నూతన పద సృష్టి (lexical coining) వల్ల కూడా నూతన పదాలు ఏర్పడతాయి. లారీ, బస్సు, కారు, హోటలు, మోటరు మొదలైనవి ఆదానం ద్వారా తెలుగులో చేరాయి. నల్లధనం (black money), శ్వేతపత్రం (white paper), పచ్చజెండా (green signal) మొదలైనవి అనువాదం ద్వారా తెలుగులో చేరాయి. రాష్ట్రపతి, ఉపకారవేతనం, ద్రవ్యరాశి, గరిమనాభి మొదలైనవి నూతన పద సృష్టి ద్వారా ఏర్పడినవి.

భాష అభివృద్ధి చెందే విధానాన్ని గురించి ఇద్దరు భాషావేత్తలు చెప్పిన ఈ కింది మాటలు ఈ సందర్భంలో గమనించదగ్గవి. “ ఏ భాష అయినా రెండు విధములుగా పెరుగుతూ ఉంటుంది. 1. సహజముగా దానికి గల శక్తిని బట్టి; 2. ఇతర భాషల ప్రభావము, సంపర్కమును బట్టిన్నీ. సహజశక్తి అనగా, క్రొత్త భావములను వ్యక్తము చేయుటకు అదివరకున్న మాటలకు ప్రత్యయములను గాని అనుబంధములను గాని చేర్చుకోగల శక్తి.....ఇతర భాషల సంపర్కమువల్లనుగానీ, ప్రభావము వల్లనుగాని భాషాభివృద్ధి ఎట్లు కలుగునంటే – చిన్న జెలగా పుట్టిన ఊటగడ్డ మహానదిగా ప్రవహించుటకు శాఖానదులు తోడ్పడును. అట్లే విదేశీయ పదములు భాషాభివృద్ధికి తోడ్పడుతవి. ” (సీతాపతి 1970: 39) అని గిడుగు సీతాపతిగారు అన్నారు. “ మానవ సమాజంలో అనునిత్యమూ పెరుగుతున్న అవసరాల దృష్ట్యా భావావిష్కరణ విధానాలలో ప్రధాన సాధనమైన భాష పెరుగుతుంది. సరికొత్త మలుపులతో మారుతుంది. **అది సొంత వనరులతో కొంత ఎదగవచ్చు, పరభాషల సంసర్గంతో మరికొంత పెరగవచ్చు**. ఆ యా భాషా వ్యవహర్తల అవసరాలపరమైన మౌలిక దృష్టీ, స్వస్థాన వేష భాషా ప్రియత్వమూ, పాలక పాలిత సంబంధాలూ, పరభాషలపట్లగల వ్యామోహ వైముఖ్యాలూ మున్నగు అనేకాంశాలపై ఏతద్భాషల పరమైన ఆదాన వైవిధ్యమూ, అభివృద్ధి విధానమూ ఆధారపడి ఉంటాయి. (దొణప్ప 1988: 67) అని తూమాటి దొణప్పగారు అన్నారు. “అహేహ్యమన్య దేశీయం యత్తదేవ ప్రయుజ్యతే” అని అన్యదేశి పదాల ప్రయోగానికి మన లాక్షణికులు అనుమతించారు (దొణప్ప 1988: 79). “You cannot

keep out foreign words as you keep out foreign manufactured goods. Perhaps Telugu accepts them more easily than any other Indian language and this will certainly help to make it a rival to Hindi in teaching science, medicine and engineering" (quoted by kusumakumari 2012 :86). కాబట్టి, ఆదానాలద్వారాగానీ, అనువాదాలద్వారా గానీ తెలుగులో చేరిన అన్యదేశి పదాలు తెలుగు భాషాభివృద్ధికి కారణమయ్యాయనే చెప్పాలి.

**భాషా ప్రణాళిక:**

ఏ భాషైనా కాలక్రమంలో సొంత వనరులతోనూ, పరభాషల ప్రభావంతోనూ సహజంగానే అభివృద్ధి చెందుతుంది. కాని, దానికి చాలా కాలం పడుతుంది. ఏదైనా భాషను ప్రయత్నపూర్వకంగా తక్కువ సమయంలో కూడా అభివృద్ధి చెయ్యవచ్చు. ప్రభుత్వంగానీ, ప్రభుత్వేతర సంస్థలుగానీ, వ్యక్తులుగానీ ఇలా ఒక భాషను ప్రయత్న పూర్వకంగా తక్కువ కాలంలో అభివృద్ధి చెయ్యడానికీ, దాని వాడుకను విస్తరించడానికిగానీ చేసే ప్రయత్నాలనే భాషా ప్రణాళిక (Language Planning) అంటారు. ఈ భాషా ప్రణాళిక రెండు రకాలు. ఒకటి: స్థాయి / హోదా ప్రణాళిక (Status planning), రెండు: వనరుల/ సామగ్రి ప్రణాళిక (Corpus planning).

**1.1.1 స్టేటస్ ప్లానింగ్:**

ఒక భాషను ప్రయోగించే పరిధిని విస్తృతంచేసి దాని స్థాయిని పెంచితే అది స్టేటస్ ప్లానింగ్. ఉదాహరణకు, మాండలికంగా కేవలం నిత్యవవహారంలో మాత్రమే ఉపయోగిస్తున్న భాషను ప్రామాణిక భాషగా నిర్ణయించి పాఠ్యపుస్తకాల్లోనూ, పరిపాలనలోనూ, ప్రసార సాధనాల్లోనూ అధికార భాషగా అమలు చేయడాన్ని స్టేటస్ ప్లానింగ్ అంటారు.

**1.1.2. కార్పస్ ప్రణాళిక:**

కార్పస్ ప్లానింగ్ లో మూడు అంశాలుంటాయి .1 .Graphization, .2 Standardization,.3 Modernization. ఒక భాషకు కొత్తగా లిపిని ఏర్పరచడాన్నిలేదా ఇదివరకే వాడుకలో ఉన్న లిపిలో , మార్పులుచేసి సంస్కరించడాన్నిలిపి సంస్కరణ )గ్రాఫైజేషన్( అంటారుఒక ప్రాంతంలో అనేక . మాండలిక◌ాలు ఉన్నప్పుడు వాటిలో ఏదో ఒక మాండలికాన్ని ప్రమాణ భాషగా గుర్తించి దాని రూపాన్ని స్థిరీకరించడాన్ని ప్రామాణీకరణ )Standardization( అంటారు ఒక ప్రాంతం .మాండలికాన్ని ప్రమాణ భాషగా రూపొందిన తరువాత ఈ భాషను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి ఆధునికీకరించడమే Modernization. కార్పస్ ప్లానింగ్ లో ఇదే అత్యంత కీలకమైంది,ఎందుకంటే . ఒక భాషను ఆధునికీకరించడం అంటే ఆధునిక అవసరాలకు తగినట్లుగా భాషలో నూతన పదజాలాన్ని సృష్టించడం ,పాత పదాలకే కొత్త అర్థాలను కల్పించడం ,నూతన వ్యాకరణాలు రాయడం ,భాషలోని మొత్తం పదజాలానికీ.సామెతలకూ నిఘంటువులు తయారు చెయ్యడం ,పదబంధాలకూ , "Language

development is the series of ongoing planned actions that a language community takes to ensure that its language continues to serve its changing social, cultural, political, economic and spiritual needs and goals.") Suh Joseph Che(2011 అని Suh Joseph Che అన్న మాటలు ఈ సందర్భంలో గమనించదగ్గవి .

**2. నూతనపద కల్పన పద్ధతులు:**

తెలుగు భాషాభివృద్ధిలో 7 రకాల నూతన పద కల్పన పద్ధతులు కనిపిస్తున్నాయి. అవి. 1. ఆదానం (borrowing), 2. మిశ్ర ఆదానం (loan blends), 3. ఆదాన అనువాదం (loan translation), 4. పాక్షికానువాదం (partial translation), 5. నవీనార్థ కల్పన (semantic re-interpretation), 6. అర్థవిస్తరణ (semantic expansion), 7. నూతనపద సృష్టి (lexical coining) (Krishnamurti 1984: 101-106) వీటిలో ఆదాన అనువాదం, పాక్షికానువాదం, భావానువాదం అనే పద్ధతులతోపాటు అనువాద ప్రక్రియ తెలుగు భాషాభివృద్ధికి ఎలా తోడ్పడిందో వివరించడమే ఈ పత్రం ఉద్దేశం.

**3. అనువాద ప్రక్రియ – తెలుగు భాషాభివృద్ధి:**

నన్నయ కాలం నుంచి ఇప్పటివరకు జరిగిన తెలుగు భాషాభివృద్ధిని పరిశీలించినట్లయితే, నన్నయ కాలం నుంచే అనువాదం తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడినట్లు మనకు తెలుస్తుంది. సంస్కృత మహాభారతాన్ని తెలుగులోకి అనువదించే సమయంలో నన్నయ, తిక్కన, ఎఱ్రన మహాకవులు సంస్కృతంలోని అనేక పదాలనూ, పదబంధాలనూ తత్సమాల రూపంలో తెలుగు భాషలోకి ప్రవేశపెట్టి తెలుగు భాషకు స్థిర రూపాన్నీ, ప్రామాణిక రూపాన్నీ కల్పించి తెలుగు భాషాభివృద్ధికి బాటలు వేశారు. మారన, పోతన, శ్రీనాథుడు, పెద్దనాది ప్రబంధకవులు కూడా సంస్కృత కావ్యాలను తెలుగులోకి అనువదించేటప్పుడు సంస్కృతంలోని అనేక పదాలనూ, పదబంధాలనూ తత్సమాల రూపంలో తెలుగు భాషలోకి ప్రవేశపెట్టారు. ప్రాచీన తెలుగు కవుల కావ్యానువాదాలవల్ల తెలుగు సాహిత్యమూ, దానితోపాటు తెలుగు భాషా అభివృద్ధి చెందాయి. మహ్మదీయ రాజులైన కుతుబ్షాహీల, అసఫ్జాహీల పరిపాలన సమయంలో పరిపాలనకు సబంధించిన అనేక అరబ్బీ, పారసీ, తుర్కీ పదాలు ఆదానాల రూపంలోనూ, అనువాదాల రూపంలోనూ తెలుగులో చేరి తెలుగు భాషకు పుష్టినిచ్చాయి. కరారునామా, కౌలునామా, చిరునామా, రాజీనామా, ఫౌజ్దారు, జమీన్దారు, అమీన్సాబ్, మొదలైన పర్షో అరబిక్ పదాలు తెలుగులో చేరాయి. ఖురానును తెలుగులోకి అనువదించడంవల్ల ఖురాను, ప్రవక్త, మసీదు, నమాజు, అజా, అల్లా లాంటి పదాలు తెలుగులో చేరి తెలుగు భాషను సుసంపన్నం చేశాయి. అలాగే, బ్రిటీషు వారు మనదేశానికి వచ్చి మనల్ని పరిపాలించడం మొదలుపెట్టిన తరువాత ఇంగ్లీషు భాష తెలుగు భాషను నిరంతరాయంగా ప్రభావితం చేస్తూ తెలుగు భాష అభివృద్ధికి తోడ్పతున్నది. ఇంగ్లీషు బైబిలు అనువాదం ఇంగ్లీషు భాషాభివృద్ధికి తోడ్పడినట్లుగానే తెలుగు బైబిలు అనువాదాలు కూడా తెలుగు భాషలో కొత్త పదాలనూ, పదబంధాలను ప్రవేశపెట్టి తెలుగు భాషాభివృద్ధికి తోడ్పతున్నాయి. బాప్తిజం, జ్ఞాన స్నానం, స్వస్థత

కూటాలు, సువార్త, ఎహోవా, ఏసు క్రీస్తు, బిషప్, ఫాదర్, చర్చి మొదలైన పదాలు బైబిలు అనువాదాల ద్వారా తెలుగులో చేరాయి.

ఇంగ్లీషు – తెలుగు ద్విభాషా నిఘంటు నిర్మాణంలో కూడా అనువాదం ఎంతో ఉపయోగపడింది. నిఘంటువులూ, పదకోశాలూ నిర్మించడం భాషాభివృద్ధిలో భాగమే. తెలుగు అకాడమి Concise Oxford Dictionary ని తెలుగులోకి అనువదింపజేసింది. భౌతిక, రసాయన, జీవ, భాషాది శాస్త్రాలకు పారిభాషిక పదకోశాలను ద్విభాషా నిఘంటువుల రూపంలో తయారుచేయించింది. ఆంగ్లంలోని అనేక శాస్త్ర గ్రంథాలను అనువాదం చేయించి తెలుగు భాషాభివృద్ధికీ, ఆధునికీకరణకు కృషి చేసింది, చేస్తున్నది. ద్రావిడ విశ్వవిద్యాలయంలోని ప్రసారాంగ శాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ప్రచురణల విభాగం, నేషనల్ బుక్ ట్రస్టు, కేంద్ర సాహిత్య అకాడమి, నేషనల్ ట్రాన్స్లేషన్ మిషన్, రష్యాలోని రాదుగ, ప్రగతి ప్రచుణాలయాలతోపాటు అనేక ప్రచురణ సంస్థలు ఇతర భాషలనుంచి అనేక గ్రంథాలను తెలుగులోకి అనువదింపజేసి ప్రచురించి తెలుగు సాహిత్యంతోపాటు తెలుగు భాషాభివృద్ధికి పాటుపడుతున్నాయి. తెలుగు దిన, వార, పక్ష పత్రికలు, రేడియో, టీవీ ఛానళ్ళు ప్రతిరోజు అనేక అంతర్జాతీయ వార్తలనూ, కథనాలనూ ఇంగ్లీషునుంచి అప్పటికప్పుడు శరవేగంతో అనువాదం చేసి ఎన్నోనూతన పదాలను కల్పించడం ద్వారా తెలుగు భాషాభివృద్ధికీ, ఆధునికీకరణకూ ఇతోధికంగా సహాయపడుతున్నాయి.

భాషా సాహిత్య రంగాలతోపాటు గణిత, భౌతిక, రసాయన, జీవశాస్త్ర రంగాల్లోనూ, సామాజిక శాస్త్రాల రంగంలోనూ, మానవీయ శాస్త్రాల రంగంలోనూ, పరిపాలనా, న్యాయ రంగాల్లోనూ, వైద్యరంగంలోనూ, పత్రికా రంగంలోనూ, సినిమారంగంలోనూ, క్రీడా రంగంలోనూ, ఇంకా అనేక ఇతర రంగాల్లోనూ నూతన పద కల్పనకు అవకాశం కల్పించి తెలుగు భాష అభివృద్ధికి అనువాదం ఎంతగానో తోడ్పడుతున్నది. ఇక్కడ పేర్కొన్న రంగాలలో ఆదాన అనువాదం, పాక్షికానువాదం, భావానువాదం పద్ధతిలో కల్పించబడిన నూతన పదాలు మచ్చుకు కొన్ని:

### 4.1 ఆదాన అనువాదం (loan translation / calquing):

ఇతర భాషల్లోని పదబంధాలను పద పదానువాదం చెయ్యడంమే ఆదాన అనువాదం. ఉదాహరణలు: సామాజిక భాషా శాస్త్రం (Socio linguistics), అనువర్తిత భాషాశాస్త్రం (Applied linguistics), భాషా ప్రణాళిక (Language Planning), ప్రామాణీకరణ (Standardization), ఆధునికీకరణ /నవీకరణ (Modernization), పర్యాయ పదకోశం (Dictionary of synonyms), వ్యుత్పత్తి పదకోశం (Etymological dictionary), గుప్తనిర్మాణం (deep structure), వ్యక్తనిర్మాణం (surface structure), సామాన్య వాక్యం (simple sentence), సంయుక్తవాక్యం, (compound sentence).

**నుడికారాల ఆదాన అనువాదం ( loan translation of idioms):**

ఆదాన అనువాద పద్ధతిలోనే నుడికారాలను అనువాదం చెయ్యడం. ఉదాహరణలు: కలంపోటు (pen stroke), కుంటి సాకులు (lame excuses), మొసలి కన్నీరు (crocodile tears), సుడిగాలి పర్యటన (whirlwind tour), కాగితం పులి (paper tiger), బాల్చీ తన్ను (to kick the bucket), తెల్ల ఏనుగు (white elephant), పూల పాన్పు (bed of flowers) మొదలైనవి.

**4.2 భావానువాదం (conceptual translation):**

ఇంగ్లీషు పదాలకు భావ సమానార్థకాలను కల్పించడమే భావానువాదం. ఉదాహరణలు: విజ్ఞాన సర్వస్వం (Encyclopedia), పదప్రయోగ కోశం (Concordance), సంబంధి పదకోశం (Thesaurus), విశ్వవిద్యాలయం (University), సంపాదకుడు (Editor), నామ్నీకరణం (Nominalization), బీజగణిత (Algebra), కలనగణితం (Calculus), ప్రమేయాలు (Functions).

**నుడికారాల భావానువాదం (conceptual translation of idioms):**

తల దూర్చు (poke one's nose), చేయి తడుపు (grease one's palm), కాకమ్మ కథలు / పిట్టకథలు (cock and bull stories), నిరసన దినం (black day), కొరకరాని కొయ్య (hard nut to crack), ఒక్క మాటలో / క్లుప్తంగా (in a nutshell) గొప్పలు / బడాయిలు (tall talk) మొదలైనవి.

**4.3 పాక్షికానువాదం (partial translation):**

మూలభాషలోని పదబంధంలో ఉన్న ఒక పదాన్ని ఆదానం చేసుకోవడం, మరో పదాన్ని అనువాదం చెయ్యడాన్ని పాక్షికానువాదం అంటారు. ఉదాహరణలు: పార్లమెంటు సభ్యుడు (member of parliament), ప్రపంచ బ్యాంకు (world bank), ఐదు నక్షత్రాల హోటల్ (five star hotel), చిన్న తరహా పరిశ్రమ (small scale industry), చిన్న మొత్తాల పొదుపు (small savings) మొదలైనవి.

**నుడికారాల పాక్షికానువాదం (partial translation idioms):**

టీ కప్పులో తుఫాను (storm in a tea cup) మొదలైనవి.

**పాక్షిక భావానువాదం (conceptual partial translation):**

మూల భాషలోని పదబంధంలోని ఒక పదాన్ని పదానువాదం చెయ్యడం మరొక పదాన్ని భావానువాదం చెయ్యడం. ఉదాహరణలు: ప్రచ్ఛన్న యుద్ధం (cold war), అంతర్యుద్ధం (civil war)

**ముగింపు:**

వివిధ రంగాల్లో అనువాదం ద్వారా తెలుగు భాషలో ఎన్ని నూతన పదాలూ, నుడికారాలూ తెలుగు భాషలో చేరాయో పైన పేర్కొన్న ఉదాహరణల వల్ల తెలుస్తుంది. పైన పేర్కొన్న ఉదాహరణల జాబితా సమగ్రం కాదు, మచ్చు మాత్రమే. పై ఉదాహరణల్ని చూస్తుంటే, అనువాదం లేకుండా తెలుగు భాషాభివృద్ధి అసాధ్యమేమో అనిపిస్తున్నది. అనువాదం అనేది మనకే కాదు ఏ జాతికైనా ఎంత అవసరమో ఈ కింది Paul Engel గారి మాటల్ని చదివితే తెలుస్తుంది. "As the world shrinks together like an aging

orange and all people in all cultures move closer together (however reluctantly and suspiciously) it may be that the crucial sentence for our remaining years on the earth may be very simply TRANSLATE OR DIE"

**ఉపయుక్త గ్రంథ సూచి:**


1. దొణప్ప, తూమాటి. 1988. ***ఆకాశభారతి.*** హైదరాబాదు: సుధారా పబ్లికేషన్స్.
2. సీతాపతి, గిడుగు వెంకట. 1970. ***సాహిత్యోపన్యాసములు-1.*** హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.
3. Kaplan B., Robert, and Richard B. Baldauf Jr. 1997. ***Language Planning from Practice to Theory.*** Clevedon: Multilingual Matters ltd.
4. Krishnamurthi, Bh. And Aditi Mukherjee. 1984. **Modernization of Indian Languages in News Media**. Hyderabad: Department of Linguistics, Osmania University.
5. Suh Joseph Che. **"The Role of Translation in the implementation of Language Policy in Cameron"** in *Translation Journal.* Volume 15, No. 3 July, 2011 at http://translationjournal.net/journal/57cameroon.htm


*****

# 9. తెలుగు పత్రికల భాష-అభివృద్ధి వ్యూహాలు

డా. జి. బాలశ్రీనివాసమూర్తి
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ విశ్వవిద్యాలయం, డిచ్‌పల్లి.

ఈ పత్రంలోని అసలు సంగతిలోకి వెళ్ళేముందు– ప్రస్తుత ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిక్షణ ప్రభంజనంలో పత్రికలు ఎట్లా వచ్చాయి? ఈ తుపాను ముందు ప్రింట్ మీడియా తట్టుకొని నిలబడుతుందా? అనే సందేహాలకు కొన్ని సమాధానాలు చెప్పుకోవాలి. ఆ మధ్యకాలంలో ఒక బ్రిటన్‌దేశపు సీనియర్ పాత్రికేయుడు ప్రకటించిన వ్యాసం ప్రకారం; మన దేశంలో 2000–2010 సంవత్సరాల మధ్య దినపత్రికల విక్రయం బాగా పెరిగింది. ప్రపంచ వార్తా పత్రికల సంఘం అంచనాలను ఉటంకిస్తూ ఈ అభిప్రాయాన్ని వెల్లడించారాయన. మన దేశంలో అనునిత్యం 63 కోట్ల మంది ఏదో ఒక స్థాయిలో దిన చదువువుచున్నారు. ప్రకటించిన దశాబ్దికాలంలో కాలంలో పత్రికల సర్క్యులేషన్ రమారమి 46 శాతం పెరిగింది. ఇరువై నాలుగు గంటల వార్తా ఛానాళ్ళు ఉధృతమైన కాలంలోనూ దిన పత్రికల సర్క్యులేషన్ తగ్గక పోవడం గొప్ప విశేషం. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిణామం లేదు. భారతదేశంలో మాత్రం దినపత్రికల స్థానం చెక్కు చెదరలేదు. ఇంటర్‌నెట్ పత్రికలు నామమాత్రమే అయిపోతే, ఇంటింటికి ఉదయమే చేరే పత్రికలు మాత్రం తమ కీలక భూమికను కాపాడుకుంటున్నాయి. ఇదీ దినపత్రికాభిమానులందరూ హర్షించదగిన పరిణామం. 2000–2010 మధ్య కాలంలో తెలుగులో రెండు దిన పత్రికలు ప్రారంభమయ్యాయి. అందులో ఒక పత్రిక రెండవ అత్యధిక సర్క్యులేషన్ గల తెలుగు పత్రిక స్థాయిని అందుకున్నది. ఇదే కాలంలో మూతబడిన మరో రెండు పాత తెలుగు దిన పత్రికలు పునరుద్ధరణ కూడా జరిగింది. ఈ రెండింటిలో ఒకటి మన పూర్వ వైభవాన్ని సైతం అధిగమించి సర్క్యులేషన్‌లో మూడవ స్థానాన్ని చేరింది. నాలుగు దశాబ్దాలుగా అత్యధిక ప్రతుల సర్క్యులేషన్‌లో కొనసాగుతున్న మరొక తెలుగు దిన పత్రిక ఆ దశాబ్ది కాల వ్యవధిలో పలు నూతన ఎడిషన్లను ప్రారంభించింది. పత్రిక ప్రధాన పుటల్లో గుణాత్మకమైన మార్పును తీసుకొచ్చింది.

గ్రామీణ నిరుపేదలు మొదలుకొని పట్టణలలోని మధ్యతరగతి, ధనిక వర్గాల వరకు అందరూ దినపత్రికను చదువుతున్నారు. వార, మాస, పక్ష పత్రికలు చూపించని భాషా సంబంధ ప్రభావాలు దిన పత్రికల ద్వారా కలుగుతాయి. పాఠకుడు పత్రికలోని భాషలో ప్రధానంగా ప్రభావితుడై ఇంట్లోనూ, బయట ఉద్యోగ–వ్యాపార వ్యవహారాలలోనూ దానినే ప్రయోగిస్తారు. గత కొంత కాలంగా తెలుగు పత్రిక భాషపై కొంతమంది మేధావులు, భాషావేత్తలు, పరిశోధకులు, సాధారణ పాఠకులు కూడా విమర్శలు వినిపించడం తెలిసిందే. పత్రికా భాష లిఖిత భాష నుండి మౌఖిక భాషకు చేరుకున్నదనీ, అన్యదేశ్య పదవినిమయం విచ్చలవిడిగా

కొనసాగుతున్నదనీ, లేఖన దోషాలు అంత తీవ్రస్థాయికి చేరుకున్నాయనీ ఆ విమర్శల కోలక సారాంశం. నిజమే, అయితే ఇటీవల కాలంలో తెలుగు పత్రికా భాషలో కనబడుతున్న గుణాత్మక పరిణామాల్ని విమర్శకులు నిజంగా గుర్తిస్తున్నారా? ఒకవేళ విమర్శకులే కనుక నిశితంగా దృష్టి పెడితే ప్రశంసనీయమైన అంశాలూ కనబడతాయి.

ఎంతో జటిలమైన ఆంగ్ల సాంకేతిక పదాలను చక్కగా అనువదించడం ప్రశంసనీయమే కదా! ఇటీవల కాలంలో ఇటువంటి ఎన్నో అనువాదాలు కనబడుతున్నాయి. ఇంగ్లీషులో ఇటీవలికాలంలో బాగా ప్రచారాన్ని పొందుతున్నమాట "వైఫై" దీన్ని తెలుగు పాత్రికేయులు "నిస్తంత్రజాలం" అని అనువదించారు. ఇక– ఇంటర్నెట్‌ను "అంతర్జాలం"గా అనువదించడమూ అది తెలుగులో ఇంటర్నెట్ స్థాయిలో వినిమయాన్ని అందుకోవడమూ అను భావంలో ఉన్నవే. ఎంతో కాలంగా అనువాదానికి అందకుండా ఉన్న సంప్రదాయిక ఆంగ్లపదాల్నిసైతం తెలుగు పాత్రికేయులు ఔచితీవంతంగా అనువదించారు. ప్రోటోకాల్‌ను "శిష్టాచారం" అన్నారు. ఎంతటి భావస్ఫోరక అనువాదం!

మరొక ప్రశంసనీయమైన పరిణామం వార్తా శీర్షికల కూర్పులో కనబడుతోంది. లలో భాషా రహస్యాలు తెలిసిన విద్వాంసులు తెలుగు దినపత్రికలలో కీలకస్థాయుల్లో ఉన్న రోజుల్లో పతాక శీర్షికలు యాంత్రిక పద్ధతిలో ఉండడం కనబడుతుంది. బహుశా, ఇంగ్లీషులో .....న్యూస్ ఏజన్సీల నుండి ఉన్నది ఉన్నట్టుగా వార్తల్ని అనువదించడం వల్ల ఈ స్థితి ఏర్పడి ఉంటుంది. అయితే 1990ల నుండి వార్తా శీర్షికల్లో యాంత్రికత పోయి ఆలంకారిక పద్ధతి వచ్చింది. అది ఈ శతాబ్ది ఆరంభం నుండి మరింత అందంగా వికసిస్తూ వచ్చింది. ప్రసిద్ధ పత్రికా సంపాదకుడు, రచయిత నండూరి రామమోహనరావు మరణించినపుడు ఒక దినపత్రిక "నవావతారం సమాప్తం" అని శీర్షికను ఏర్పర్చిన నండూరివారి ప్రసిద్ధ రచనల్లో నరావతారం ఒకటి.ప్రసిద్ధ కవి, విమర్శకులు వేగుంటమోహన్ ప్రసాద్ కన్ను మూసినపుడు "నువ్వే" "మో" వెళ్ళిపోయావు" అని ఒక పత్రిక వార్తా శీర్షిక వేసింది. వేగుంట మోహన్ ప్రసాద్ 'మో' అన్న కలంపేరుతోనూ ప్రసిద్ధులు. ఇట్లాంటి మరిన్ని ఉదాహరణల్ని కూడా పేర్కొనవచ్చు. ఇదంతా ప్రసంశనీయత తాలూకు పార్శ్వం.

తెలుగు పత్రికల భాషలో దోషాలు వెలువడుతున్నాయన్నది అంగీకరించవలసిన సత్యమే. నాటి పత్రికలతో పోల్చి నేటి తెలుగు దినపత్రికల భాషా లోపాల్ని సమీక్షించడంలో ఆక్షేపించవలసినది లేదు. అయితే నాటి–నేటి దినపత్రికల నిడివికే, నాటి సాంస్కృతిక వాతావరణాన్ని కూడా ఇక్కడ గుర్తు చేసుకోవాలి. అప్పటి హైదరాబాద్ సంస్థానంలో 1940లలో మీజాన్ పేరుతో ఒక దినపత్రిక మూడు భాషల్లో ప్రచురణ పొందేది. అందులో తెలుగు మీజాన్‌కు ప్రముఖ సాహితీవేత్త అడవి బాపిరాజు సంపాదకులు. ఆయన కవి, పండితులు కూడా. ఇప్పటి జిల్లా టాబ్లాయిడ్‌లో సగం కన్నా తక్కువ్వ పుటలతో వెలువడిన ఆ పత్రికకకు రాంభట్ల కృష్ణమూర్తి, తిరుమల రామచంద్ర, విద్వాన్‌విశ్వం, శ్రీనివాస శిరోమణి... వంటి ఉద్దండ పండితులు ఉప

సంపాదకులు. నార్ల వెంకటేశ్వరరావు ఆంధ్రజ్యోతి సంపాదకత్వాన్ని చేపట్టిన రోజుల్లో దాదాపు ఆయనకు సమవుజ్జీ అయిన నండూరి రామమోహన్ వంటి పలువురు సహాయకులుగా ఉన్నారు. ఆ రోజుల్లో పత్రికలో ప్రచురణ పొందిన ప్రతిపదంపైనా పాత్రికేయులకు గట్టి పట్టింపు ఉండేది. ఒక పదాన్ని ప్రయోగించేముందు పాత్రికేయుల మధ్య చర్చలు జరిగేవి. పద ప్రయోగంపై పాఠకుల్లోనూ ఆసక్తి ఉండేది. అపప్రయోగాలుగా భావించిన మాటల్ని పండితులైన పాఠకులు ఎంతమాత్రం సహించనిరోజులవి. ఇటువంటివి పత్రికలో కనబడిన వెంటనే సంపాదక వర్గానికి పాఠక లేఖలు వెళ్ళాలి. ఇప్పుడు అంతటి స్పందన ఎకబాకైనా కనబడుతోందా? దిన పత్రికలో అన్నీ కలిపి డజన్లకొద్ది పుటలు, వాటిని తీరికగా అమర్చే సమయం ఉండదు. సిబ్బంది సంఖ్యకూడా చాలా సందర్భాల్లో తక్కువ. పాత్రికేయులుగా వృత్తిలో చేరుతున్న వారికి తెలుగు సాంస్కృతిక భాషా సాహిత్య నేపథ్యం బలంగా ఉంటుందన్న విశ్వాసం లేదు. ఈ క్రమంలో బాగా దోషాలు తప్పడంలేదు.

పత్రికా భాషలో ప్రమాణాలు పతనమవుతున్నాయన్న విమర్శ బలపడేందుకు కొన్ని కారణాలు కనబడతాయి. ఇదివరకే ఈ అంశాల్ని ప్రస్తావించినా, మరింత వివరంగా చర్చించడమూ అవసరమే.

1. 1991 తరువాత మనదేశంలో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలు సమాజపు ఆలోచనల్లో సంచలనమైన మార్పుల్ని తీసుకొని వచ్చాయి. రమారమి అదే కాలంలో ప్రారంభమైన ప్రపంచీకరణ ప్రక్రియ ఈ మార్పుల్ని బలపర్చింది. గతంలో చదువు విజ్ఞాన సాధనకు మార్గంగా భావించేవారు ప్రపంచీకరణ తరువాత దాన్ని, ధన సంపాదనలకు వాహికగా భావించడం పెరిగింది. దీనిలో నిబద్ధతతో సాహిత్యాన్ని చదివేవారి సంఖ్య తగ్గుముఖం పట్టింది. క్రమేపి సాహిత్యాన్ని చదివే యువపాఠకుల సంఖ్య కూడా బాగా పెరుగుతోంది. ఇటువంటి సమయంలో ప్రపంచీకరణ తరానికి చెందినవారే కనుక బాగా బలహీనతల ప్రభావం అనివార్యంగా మారింది. అయితే పత్రికా ప్రచురణలో తగిన సాంకేతికతను వినియోగించుకోవడంలో ఇదే యువ పాత్రికేయవర్గం అద్భుతాల్ని సృష్టిస్తోంది.

2. తెలుగు దినపత్రికలో (ఒకటీ అరా మినహాయించి) ప్రత్యేకంగా భాషను సరిదిద్దే యంత్రాంగం లేదు. దీనితో భాషా దోషాల పట్ల వ్యవస్థీకృతమైన దృష్టి కరువైపోయింది.

3. భాషా దోషాలు ఎన్ని వెలువడినా సంఖ్యాధిక పాఠకుల నుండి స్పష్టమైన స్పందన కొరవడడంతో అవి తిరిగి తిరిగి కనబడుతున్నాయి.

4. యువ పాత్రికేయులు పలువురు టెలివిజన్ ఛానళ్ళలో పనిచేస్తున్న మౌఖిక భాషను వినియోగించడం అలవాటుగా మారుతుంది. అక్కడ అదే భాషారీతి అవసరం. అయితే వారే దినపత్రికలలో చేరితే, టెలివిజన్

ఛానళ్ళలో వాడిన భాషా ధోరణిని మార్చుకోవాలి. అది జరగడం లేదు. అందుకే ధోరణి బాగా బలహీనపరుస్తుంది.

5. ఇంగ్లీషు భాషను ఔచిత్యంతో సంబంధం లేకుండా దినపత్రికల్లో వాడుతున్నారు. తెలుగు పదాలు ఉన్నప్పటికీ ఇట్లా ఇంగ్లీషు భాషను వినియోగించడంవల్ల సుదీర్ఘకాల వ్యవధిలో భాశకు ప్రమాదం కలుగుతుంది.

ఇక తెలుగు పత్రికా భాషలో ప్రమాణాల పెరుగుదలకోసం అనుసరించవలసిన అభివృద్ధి వ్యూహాలు గురించి చర్చిద్దాం. (ఇక్కడ ప్రస్తావించిన అభివృద్ధి వ్యూహాలు కేవలం ఆదర్శాలుగా ఉండకుండా ఆచరణాత్మకం చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని గుర్తించాలి.)

1. ప్రముఖ పాత్రికేయుడు కె. రామచంద్రమూర్తి ఇటీవలి కాలంలో రచించిన ఒక వ్యాసంలో గతకాలపు చక్కని ప్రయత్నాన్ని గుర్తుకు తెచ్చారు. పొత్తూరు వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఉన్న కాలంనాటి ప్రయత్నమది. పొత్తూరి సంపాదకులు, భాషావేత్తలతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగా తెలుగు దిన పత్రికల్లో వాడుకలోకి వస్తున్న మాటలను పరిశీలించి, రూఢి చేసి ఒక .....లాగా సంపాదకులకు పంపించే వారట. అయితే కొద్దిరోజుల్లోనే కృషి ఆగిపోయింది.
2. ప్రతి పత్రిక ఒక "రీడర్స్ ఎడిటర్"ను ఏర్పాటు చేసుకోవాలి. ప్రముఖ ఇంగ్లీషు దినపత్రిక "ది హిందూ" మొట్టమొదట ఈ తరహాలో నియామకాన్ని జరిపినట్లు చెబుతారు. తమ పత్రికలో వచ్చిన భాషా సంబంధమైన దోషాల్ని ఎవరైనా గుర్తిస్తే వాటి విశ్లేషణ జరపడం. భాషా దోషాలు పునరావృతం కాకుండా చూడడం రీడర్స్ ఎడిటర్ బాధ్యతలయ్యాయి.
3. ప్రతి పత్రికలోనూ ఒకరిద్దరు విద్వాంసులతో కూడిన భాషా విభాగం ఉండడం అవసరం. పదవీ విరమణ పొందిన ప్రసారమాధ్యమాల నిపుణులను, రిటైర్డ్ ఆచార్యులను ఈ విభాగానికి ఎంపిక చేసుకోవడం మంచిది.
4. ప్రతి పత్రిక విధిగా తనదైన శైలీ పత్రాన్ని తయారు చేసుకోవాలి. తప్పకుండా ఈ శైలీపత్రం ప్రకారమే వార్తా, వ్యాఖ్య, సంపాదకీయ రచనలు రూపొందాలి. శైలీ పత్రాన్ని అనుసరించడం అనివార్యంగా భావించాలి. నార్లవెంకటేశ్వరరావు, నండూరిరామమోహనరావు, రాంభట్ల కృష్ణమూర్తి వంటి మొన్నటి తరం పాత్రికేయ మేధావులు శైలీ పత్రరచనలో గొప్ప ఆదర్శాల్ని నెలకొల్పారు.
5. పత్రికా ప్రచురణలో వాడుకలో ఉన్న మాటలను స్వీకరించడం మంచిది. ఈ సందర్భంలో బహు భాషావేత్త, భారత మాజీ ప్రధాని గౌ. పాములపర్తి వెంకట నరసింహరావు చెప్పిన అంశాల్ని ప్రస్తావించుకోవాలి. టెలివిజన్ అనే మాటకు వెలుగు పదాన్ని ఏర్పర్చాలనుకుంటే, ఆ టెలివిజన్‌ను గ్రామం మధ్యలో పెట్టి ఎక్కువమంది ప్రజలు ఏ పదాన్ని పలుకుతారో చూడాలి. దాన్నే సిసలైన పదంగా వాడుకోవాలి. పలు సందర్భాలకు నరసింహరావుగారు చేసిన సూచన చక్కగా భాషాభివృద్ధి సూత్రంగా ఉపకరిస్తుంది.

తెలుగు పత్రికల ప్రారంభాల దశలో దినవర్తమాని అనే పత్రిక "టెలిగ్రామ్"ను మెరుపు తపాలా ఈ అనువదించిందట. నిజంగా ఎంతమంది అనువాదం ఇటువంటి ప్రయోగాలలో భాషా అనూహ్య స్థాయిలో అభివృద్ధి చెందుతుంది.

అత్యంత కృతక అనువాదాలను తగ్గించడం ద్వారా పాఠకుల భాషాభిరుచిని తగ్గించవద్దని సామాన్య పాఠకులు అభిప్రాయ పడడం ఈ వ్యాస రచయిత స్వయంగా పరిశీలించాడు. "ఔటర్ రింగ్‌రోడ్"ను "బాహ్యవలయ రహదారి" అనీ, రైల్వేట్రాక్‌ను "ఇనుపదారి" అనీ అనువదించడం అతికృతక అనువాదాల కోవలోకే చేరుతుంది.

పత్రికా సంస్థల నిబద్ధత, పాఠకుల స్పందన, పాత్రికేయుల అభ్యసన సాధనల ద్వారా తెలుగు భాష ఆదర్శవంతమైన రీతిలో అభివృద్ధి చెందుతుందని అంచనావేయడం అత్యాశ ఎంతమాత్రం కాదు.

*****

# 10. తెలుగు పదమాలిక (WordNet): ఒక అంతర్జాల పర్యాయ పదకోశం

M C కేశవ మూర్తి, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

<kesavamurty.mc@gmail.com>

**పదమాలిక గురించి**

తెలుగు పదమాలిక ఒక అంతర్జాల పదకోశ భాండాగారం. ఇది ఒక మానసిక భాషాశాస్త్ర సూత్రాలను అనుసరించి రూపొందించిన అకారాది నిఘంటువు. ఇది పదసంబంధమైన అర్థాలను సవివరంగా అందిస్తుంది. పదాల మధ్య ఉన్న వివిధ రకాలయిన సంబంధాలను తెలియజేస్తుంది. తెలుగు పదమాలిక అనేది ద్రావిడ పదమాలికలో అంతర్భాగం. ద్రావిడ పదమాలిక అనేది ఇండోవర్డ్‌నెట్ లో ఒక భాగము. ఇండోవర్డ్‌నెట్ అనేది ఒక భారతీయ వర్డ్‌నెట్‌ల సముదాయము. తెలుగు పదమాలిక, హిందీ పదమాలిక **విస్తరణ పద్ధతి** ఆధారంగా అభివృద్ధిపరచబడుతున్నది. ఈ పదమాలిక ఐ.ఐ.టి బాంబే వారు ఇచ్చిన టూల్స్ సహాయంతో అభివృద్ధిపరచబడుతున్నది.

ఎవరైనా వినియోగదారు ఈ పదమాలికను ఉపయోగించి తెలుగు పదాన్ని శోధించి దాని అర్థాన్ని పొందవచ్చు. దీనికితోడు వెతికిన పదానికి సంబంధించిన వ్యాకరణాంశాలైన నామవాచకం, క్రియ, విశేషణం, లేదా క్రియావిశేషణాలను పొందవచ్చు. ఒక పదానికి ఒకటికంటే ఎక్కువ వ్యాకరణాంశాలు ఉంటే ఆ వ్యాకరణాంశాలు వివిధ అర్థచాయల్లో ఉండొచ్చు. తెలుగు పదానికి సంబంధించిన ఈ కింది సమగ్ర సమాచారం ఈ పదమాలికలో పొందుపర్చబడ్డాయి.

1. పదం యొక్క అర్థము
2. ఆ పదం ఉపయోగించి ఉదాహరణ వాక్యం
3. పర్యాయ పదాలు

ఈ వెబ్‌సైట్‌లో యూనికోడ్ తెలుగు ఫాంట్స్ ఉపయోగించడం జరిగింది. వెబ్‌సైట్‌లో ఇచ్చిన కంప్యూటర్ పైన కనిపించే ఆన్ స్క్రీన్ కీబోర్డును ఉపయోగించి పదాన్ని పొందుపర్చవచ్చు. డేటా ఎంట్రీ కొరకు కీబోర్డును ఉపయోగించాలనుకుంటే సపోర్ట్ కొరకు మీ కంప్యూటర్‌లో యూనీకోడ్ ఇన్స్టాల్ చేసుకోవాలి.

ఒకే అర్థం కలిగి ఉన్న అన్ని పదాలు ఒక తరగతిగా కూర్చబడ్డాయి. పర్యాయ పదాలు పదమాలిక యొక్క ప్రాతిపదికలు (basic blocks). ప్రతి పదానికి దాని పర్యాయ పదాల సమూహం (Synset) ఉండి దాని భావం (Concept) ఒకటే ఉంటుంది. తెలుగు పదమాలికకు అధివ్యాప్తి (Hyperlink) కూడా ఉంది.

**విస్తరణ పద్ధతి (Expansion Approach):**

ఇది పదమాలిక అభివృద్ధికి ఉపయోగించే ఒక విధానం. ఇతర భాషలలో అభివృద్ధిపరచిన పదమాలిక ప్రయోజనాలను, వాటి సహాయాన్ని తీసుకుంటుంది. ఈ పద్ధతిలో ఐ.ఐ.టి బాంబే వారు అభివృద్ధిపరచిన హిందీ పదమాలిక నిఘంటుకారుడు సూచించిన పర్యాయపదాలు ఉన్నాయి. మూలంనుండి స్వీకరించబడిన ప్రతి పదం యొక్క భావన అర్థం చేసుకోవడానికి ఆ పదం నిఘంటుకారునిచేత బాగా పరిశీలింపబడి చేర్చబడింది. తర్వాత అతడు ఎంపిక చేయబడిన భాషకు ఉపయోగపడేటట్లు ఆ పదానికి సంబంధించిన పర్యాయపదాలను సమకూరుస్తాడు. తర్వాత అతడు ఎంపిక చేయబడిన భాషకు ఒకేవిధమైన భావనను సమకూర్చేవిధంగా పదాలను ఎంపిక చేస్తాడు. దీనివలన హిందీ పదమాలిక మరియు లక్ష్యభాషలోని వర్డ్ నెట్లోని పదాలు ఒకేవిధంగా ఉంటాయి. సాధ్యమైనంతవరకు ఉదాహరణలు ఒకేవిధంగా ఉండేటట్లు చూస్తారు.

**అర్థ సంబంధాలు:**

ఒక భాషలో అర్థ సంబంధాలు పదాలకు లేదా భావనలకు సంబంధించి ఉంటాయి. అందులో కొన్ని సంబంధాలు ప్రాముఖ్యమైనవిగాను, సాధారణమైనవిగాను, హైపెర్నిమీ hypernymy, హైపోనిమీ hyponymy, మెరోనిమీ meronymy, హోలోనిమీ holonymy, ట్రోపోనిమీ troponymy, మొదలైనవి ఉంటాయి. ఈ అర్థ సంబంధాలు భాషల్లో పదాలకు కాకుండా భావనలకు సంబంధించినవిగా ఉంటాయి.

మానసిక భాషాశాస్త్రం: మానసిక భాషాశాస్త్రం లేదా భాషయొక్క మనోవిశ్లేషణ అనేది మానసిక మరియు న్యూరోబయలాజికల్ గా మానవులు అర్థం చేసుకొని ఉపయోగించడానికి, తిరిగి సొంతంగా కొత్తపదాలను ఉత్పత్తి చేసే పద్ధతిని అధ్యయనం చేసే శాస్త్రంగా చెప్పవచ్చు.




పదమాలికలో పొందుపర్చబడిన ప్రతి పదము ఈ క్రింది మూలాలను కలిగి ఉంటుంది.

## Synset:

ఇది ఒక పర్యాయ పదాల సమూహం. ఉదా: "పాఠశాల, బడి, విద్యాలయము, స్కూలు" ఇవన్నీ విద్యార్థులు చదువుకొనే సంస్థలు. ఈ పర్యాయపదాలు వాటి వాడుక యొక్క పౌనఃపుణ్యం (frequency) ప్రకారం అమర్చబడి ఉంటాయి.

ఇప్పటిదాక 21,000 synsets మేము తయారుచేశాము. 400 దాకా తెలుగుకే ప్రత్యేకమైన (pan-indian) పదాలుకూడా పోగుచేశాము.

1. **వ్యాఖ్యానం Gloss:** ఇది పదం యొక్క భావనను (concept) తెలియజేస్తుంది. ఇది రెండు భాగాలుగా ఉంటుంది.
   I. **వాక్య నిర్వచనం (Text definition):** ఇది పర్యాయపదం ఇచ్చిన భావనను తెలియజేస్తుంది ఉదా: "విద్యను ఆర్జించు ప్రదేశము". అంటే అన్నీ విద్యా సంస్థలే అనే భావనను స్పష్టంచేస్తున్నది.
   II. **ఉదాహరణ వాక్యం (Example Sentence):** ఇది వాక్యంలో పదాల ఉపయోగాన్ని తెలియజేస్తుంది. సాధారణంగా వాక్యంలో పర్యాయపదాలను మార్చవచ్చు. ఉదాహరణకు, "మా పాఠశాలలో పన్నెండు గదులున్నాయి.
2. **Position in Ontology:** వస్తువుల ఆకారాలను కాక స్వభావాన్ని అధ్యయనం చేసే శాస్త్రం. ప్రత్యేకంగా పదాలయొక్క స్థితిగతులను వర్గీకరిస్తుంది. ప్రతి వాక్యనిర్మాణ వర్గాలైన నామవాచక, క్రియ, విశేషణం మరియు క్రియా విశేషణాలకు ఒక ప్రత్యేక అస్తిత్వ సోపానక్రమం ఉంటుంది. ప్రతి పదానికీ ఒంటోలజీలో ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. పాఠశాల అనే పదం ప్రాతినిధ్యం వహించే భావాలను క్రింది చిత్రంలో చూడవచ్చు.

ఆంటొలాజికల్ వివరాలు (Ontological Details) కింద చర్చించబడ్డాయి.




అర్థ మరియు నైఘంటిక సంబంధాలు (Semantic & Lexical relations) కింద చర్చించబడ్డాయి. ఇక్కడ మినిమాలిటీ, కవరేజ్ మరియు రీప్లేసబిలిటీ అనే సూత్రాలను అనుసరించి ప్రతి పదం చేర్చబడింది.

- **కనిష్ఠత (Minimality):** ప్రత్యేకంగా గుర్తించబడిన పర్యాయపదాల సమూహంలోని కనీస పదాలతో ఉపయోగించే అర్థాన్నిబట్టి పర్యాయపదాలు రాయబడ్డాయి. ఉదా, {ఇల్లు, గది} (room) ఇల్లు – ఒక గది భావనను సూచించడానికి ఈ పదం సందేహాస్పదంగా ఉంది. గది అనే పదానికి పూర్తి అర్థాన్ని ఇచ్చే పర్యాయపదాన్ని మనకు తెలియజేస్తుంది.

- **వ్యాప్తి (Coverage):** ఒక పదం ఒక నిర్దిష్ట అర్థాన్ని సూచించే అన్ని పర్యాయపదాలు ఉంటాయి. పదం కలిగియున్న అర్థాల ఫ్రీక్వెన్సీని బట్టి పదాల అమరిక ఉంటుంది. {ఇల్లు, గృహము, గది,} (room)
- **మార్పిడి/బదలాయింపు (Replaceability):** ఈ పర్యాయపదాల ఏర్పాటు ఒక ప్రత్యేక సందర్భం వచ్చినపుడు పరస్పరం మార్చడానికి అనువుగా ఉండాలి.

**పదమాలికలో ఉన్న సంబంధాలు:** పదమాలిక అనేది పదాల అర్థాలను తెలియజేసే ఒక అంతర్జాలవవస్థ. ఇందులో ముఖ్యంగా పదంయొక్క పర్యాయపదాలు ఉంటాయి. పదమాలికలోని ప్రతి పదము యొక్క అర్థానికి సంబంధించిన నిఘంటువు ఇతర పదాలతో సంబంధం కలిగి ఉంటుంది. ఇది నిఘంటు విజ్ఞానాన్ని ఆధారం చేసుకొని తయారు చేయబడుతుంది. నిఘంటువుకు పదానికి గల సంబంధాలు క్రింద చర్చించబడ్డాయి.

**నైఘంటిక సంబంధాలు:**

**వ్యతిరేకార్థక పదాలు (Antonymy):**

రెండు పదాలమధ్య ఉన్న వ్యతిరేక అర్థాలను తెలియబరుస్తుంది. ఇది నైఘంటిక సంబంధం కలిగి ఉన్న రెండు పదాలమధ్య ఉన్న సంబంధాలను తెలియజేస్తుందిగాని పదంయొక్క పూర్తి సమాచారాన్ని ఇవ్వదు. ఇది రెండు పదాల మధ్య నైఘంటిక బంధాన్ని చూపిస్తుంది.

**ఉదాహరణ Example:**

లావు, దుబ్బ, మందం, స్థూలకాయం ==> పలుచ, బక్క, సన్న, బక్కపలుచ

## గ్రేడేషన్ Gradation:

**గ్రేడేషన్ అనేది నైఘంటుక సంబంధాలను తెలియజేస్తుంది.** ఇది రెండు వ్యతిరేక భావనల మధ్యనున్న సంబంధాలను తెలియజేస్తుంది. క్రింద ఇచ్చిన పటం మూడు పదాల మధ్య ఉన్న గ్రేడేషన్ సంబంధాలను ప్రత్యక్షపరుస్తున్నది.

## 5. Derived From:

ఈ సంబంధం ఆ పదం ఎక్కడి నుండి ఆవిర్భవించిందో ఆ పదంయొక్క ధాతువును తెలియజేస్తుంది. ఈ సంబంధం నామవాచకం నుండి విశేషణం అదేవిధంగా నామవాచకం నుండి క్రియ మరియు విశేషణాలకు మారవచ్చు ఇది నైఘంటిక సంబంధము.

**ఉదాహరణ Example:**

క్రమక్రమంగా, అంచెలంచెలుగా

## SEMANTIC RELATIONS

1. **హైపోనిమీ మరియు హైపర్నిమీ : Hyponymy and Hypernymy** (is a kind of): హైపెర్నిమీ అనేది రెండు పర్యాయ పదాల మధ్య అర్థాలకు సంబంధించిన Super-set బంధాన్ని సూచిస్తుంది. అదేవిధంగా హైపోనిమీ కూడా పర్యాయ పదాల మధ్య Sub-set బంధాన్ని సూచిస్తుంది. **ఉదా:**






## 2. మెరోనిమి మరియు హోలోనిమి Meronymy and Holonymy (Part-whole relation):

ఇది రెండు పర్యాయ పదాల మధ్య అర్థాలకు సంబంధించినది. ఒకవేళ ఎ మరియు బి ల సంబంధములో ఎ అనేది బి వర్గానికి చెందినది. అప్పుడు ఎ బికి మెరోనిమ్ అవుతుంది. మరియు బి ఎ కి హోలోనిమ్ అవుతుంది.

**ఉదాహరణ Example:**

మొదలు, అడుగుభాగము ==> పొద, వృక్షము

ఇక్కడ మొదలు అనేది పొదలో ఒక భాగం

## Entailment:

ఇది రెండు క్రియలమధ్యగల సంబంధాలను తెలియజేస్తుంది. Entailment refers to a relationship between two verbs. Any verb A entails B, if the truth of B follows logically from the truth of A. The relation of entailment is unilateral, i.e., it is one way relation.

**ఉదా:** గురక ==>నిద్ర

## ట్రొపోనిమి: Troponymy:

ట్రోపోనిమ్ మరొక క్రియయొక్క Troponym denotes a specific manner elaboration of another verb. ఇది క్రియ యొక్క విధానాన్ని తెలుపుతుంది. It shows manner of an action, i.e., X is a troponym of Y if to X is to Y in some manner.

**Example: ఉదాహరణ**

చిరునవ్వు ==>నవ్వు

ఉపయోగించడానికి మార్గాలు (మార్గదర్శకాలు)

తెలుగు పదమాలికను ఎలా ఉపయోగించాలి? కంప్యూటర్ లో ఉండవలసిన ప్రోగ్రాములు మరియు వాటిని ఎలా ఉపయోగించాలి?

ఈ పదమాలికను ఉపయోగించడానికి మీ కంప్యూటర్లో ఉండవలసిన ప్రోగ్రాములు:

మీ కంప్యూటర్ ఇంటర్నెట్ 6+ / ఫైర్‌ఫాక్స్ 9+/ ఒపేరా 8 లో విండోస్ 2000 మరియు విండోస్ ఎక్స్.పి. లైనెక్స్ ను ఉపయోగించవచ్చు. కాని ఎక్కువగా ఇది అన్ని యూనీకోడ్ లో ఉన్న బ్రౌసర్స్ అయిన ఫైర్ ఫాక్స్ 1.5+ ఒపేరా లో పనిచేస్తుంది. ఫలితం ఒక్కొక్కసారి సరిగా రాకపోవచ్చు కాబట్టి ఎజాక్స్ మీకు ఉపయోగపడవచ్చు.

ఒక పదాన్ని వెదకడానికి అంతర్జాల తెలుగు పదమాలిక లోనికి వెళ్ళి మనకు కావలసిన పదాన్ని అక్కడ ఉన్న బాక్సులో టైప్ చేసి శోధించు అన్న దానిపై క్లిక్ చేయాలి.

మీరు మీ కంప్యూటర్ కీబోర్డుగాని, తెరపై కనిపించే కీబోర్డును గాని ఉపయోగించి పదాన్ని టైప్ చేయవచ్చు.

ఒకసారి పదాన్ని వెదకిన తర్వాత భాషాభాగాలకు సంబంధించిన పదాలయొక్క ఐ.డి లు కనిపిస్తాయి. అక్కడ కనిపించిన ఐ.డి మీద క్లిక్ చేస్తే ఆ పదంయొక్క సమాచారం మనకు కనిపిస్తుంది ఫలితం కనిపించకపోయినట్లయితే దానికి తగిన కారణాలు తెలియజేయబడతాయి ఆ పదం ఏ భాషాభాగానికి చెందిందో కూడా తెలియజేస్తుంది. అవి నామవాచకం, క్రియ, విశేషణం మరియు క్రియావిశేషణం.

ఆ పదాలమధ్య ఉన్న సహసంబంధాలను కూడా ఇక్కడ మనం తెలుసుకోవచ్చు.

మీరు అక్కడ కనిపించే ఏ పదంపై క్లిక్ చేసినా ఆ పదం యొక్క వివరాలను కొత్తగా మీకు అందిస్తుంది. మంచి ఫలితాలకొరకు కంప్యూటర్ అంతర్ముఖంలో అపాచి టామ్‌కాట్ వర్శన్ 7 మరియు html, jsp, జావాస్క్రిప్ట్ మరియు ajax లు ఉపయోగించబడ్డాయి. డాటాబేస్ లో Mysql ఉపయోగించబడింది మరియు Fedora Core Linux machine హోస్ట్ చేయబడింది.


Firefox
localhost/wordnetcms/public/webcontent/webcontent.php?langid=16&id=30
Telugu WordNet
A Lexical Database for Telugu
Presentation Language : Telugu
2:58 PM
31-Oct-13


Firefox
localhost/wordnetcms/public/wordnet/wordnet.php?langid=16&id=22
Telugu WordNet
A Lexical Database for Telugu
Presentation Language : Telugu
Telugu WordNet
Verb
8436 8938
Hypernymy
Category: VERB.
2:58 PM
31-Oct-13





*****

# 11. ఢిల్లీలో తెలుగు భాషాభివృద్ధి వ్యూహం: సంఘర్షణ, సహజీవనం

డా. గంపా వెంకటరామయ్య
సహాయ ఆచార్యులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మోడర్న్ ఇండియన్ లాంగ్వేజెస్ అండ్ లిటరరీ స్టడీస్,
ఢిల్లీ విశ్వవిద్యాల్యం. ఢిల్లీ.
<gvramaiah@gmail.com>

ఢిల్లీలోని తెలుగు పాఠశాలల్లో తెలుగు బోధన తీరుతెన్నులను పరిశీలించి తెలుగు భాష, సాహిత్యాభివృద్ధికి అనుసరించవలసిన వ్యూహాలను వివరించడం ఈ వ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**వ్యాస రచనకు అనుసరించిన విధానం**

వ్యాస రచన కోసం ఢిల్లీలో తెలుగు పాఠశాలల్లో పని చేస్తున్న కొంతమంది తెలుగు ఉపాధ్యాయులను, తెలుగు విద్యార్థులను, సాహితీవేత్తలను కలిసి, వారి నుంచి సమాచారం సేకరించి విశ్లేషించడం జరిగింది.

"ఆంగ్ల భాష నుండి తెలుగు భాషను రక్షించుకోవడానికి తెలుగు రాష్ట్రాలతో పాటు తెలుగేతర ప్రాంతాల్లో కూడా తెలుగు భాషా పరిరక్షణ ఉద్యమం జరుగుతూవుంది. 'తెలుగు భాషకు గత వైభవ కీర్తిని తీసుకొస్తాం' అని కొందరంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?" అని ఒక సాహితీ మిత్రుణ్ణి అడిగాను. ఆ ప్రశ్నకు అతను చాలా సుదీర్ఘంగా సమాధానం చెప్పారు. తెలుగు భాష ప్రస్తుత పరిస్థితి అనగానే.. కొద్ది సంవత్సరాల్లో తెలుగు భాష కనుమరుగవుతుందని కొందరు ఆందోళన చెందుతున్నారు. 'భాషను పరిరక్షించుకుంటాం', 'తెలుగు భాష గత వైభవ కీర్తిని కాపాడుకుంటాం' అంటారు. తెలుగు భాష గతవైభవ కీర్తి అనగానే వందల సంవత్సరాల క్రితం నాటి నన్నయనో, తిక్కననో కీర్తిస్తాం. కొంత అత్యుత్సాహాన్ని ప్రదర్శించి కృష్ణదేవరాయలవంటి వారి పంచశతాబ్ది ఉత్సవాలను కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టి జరుపుతాం. పుష్కరాల సందర్భంలో లక్షలు ఖర్చు పెట్టి భువన విజయం నాటకమో, పాండవోద్యోగం నాటకమో ప్రదర్శిస్తాం. భాష అంతరించి పోతుందేమోననే భయంతో రేపటి గురించి ఆలోచించి తెలుగు భాషను పదవతరగతి, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరూ తప్పనిసరిగా చదివేలా చట్టం చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తాం. కానీ, ప్రస్తుతం పదవ తరగతి చదివే విద్యార్థులకు తెలుగు భాషలో ఉన్న ప్రావీణ్యం ఎంత? అని ఆలోచించం. హిందీ భాషను దేశవ్యాప్తంగా విద్యార్థులందరూ చదవాలని త్రిభాషా సూత్రం ఉంది. కానీ దక్షిణ భారతదేశంలో పదవతరగతి చదివిన విద్యార్థులకు ఎంత మందికి హిందీ భాష చదవటం, రాయటం, మాట్లాడటం వచ్చు? అని అడిగితే సమాధానం చెప్పటం చాలా కష్టం. అదే పరిస్థితి తెలుగు భాషకూ ఉంది. తెలుగు పాఠశాలల్లో, తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు కూడా పదవ తరగగతిలో తెలుగు సబ్జెక్ట్‌లో ఫెయిల్ అవుతున్నారు. ఇటువంటి విషయాల్లో ఎవరిది తప్పు అని చెబుతాం.

ఇక భాషా పరిరక్షణ, సేవ అనే మాటల విషయానికి వస్తే.. ఎటువంటి ప్రచారం, ఆర్భాటం లేకుండా తెలుగు భాషాభివృద్ధికి గొప్పగా సేవ చేస్తున్నవారూ ఉన్నారు. ఉదాహరణకు ఖమ్మంలోని కొత్తగూడెంలో బాలోత్సవ్ నిర్వాహకులు. వారు నిర్వహించే బాలోత్సవ్‌లో ప్రతి సంవత్సరం దాదాపు పదివేలకు పైగా పాఠశాల విద్యార్థులు వివిధ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వారు ఈ కార్యక్రమాన్ని దాదాపు రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించారు. ముఖ్యంగా బాలోత్సవ్‌లో పాల్గొన్న విద్యార్థులు.. అక్కడి సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల స్ఫూర్తితో భవిష్యత్‌లో కనీసం కొందరైనా రచయితలుగానో, కవులుగానో లేదా మరో మంచి స్థానంలో ఉండి తెలుగు భాష ఔన్నత్యాన్ని అందరికీ తెలియజేయవచ్చు. అదే వారు భాషకు చేసే సేవ. ఇటీవల కాలంలో బాలోత్సవ్‌ను స్ఫూర్తిగా తీసుకొని రాజమండ్రిలోనూ అటువంటి కార్యక్రమాలు చేయటం ప్రారంభించారు. విశాఖపట్నంలాంటి చోట పాఠశాల విద్యార్థులకు సాహిత్య అంశాలలో మెలకువలు నేర్పించడానికి సాహిత్య కార్యశాలలు (వర్క్‌షాప్స్) ఏర్పాటు చేశారు. ఇవన్నీ కూడా నిజమైన భాషా పరిరక్షణ చర్యలే. భాష పరిరక్షణ అంటే మాటకు రూపాన్ని ఇవ్వటం. మాటకు రూపాన్ని ఇచ్చే యువకులను గుర్తించి, మన సాహిత్య వారసత్వ సంపదను ముందుకు తీసుకెళ్ళే యువసాహితీవేత్తలుగా తయారు చేయటం అనేది భాషా పరిరక్షణలో అత్యుత్తమ పద్ధతి. అలా కాకుండా కేవలం భాషాను కాపాడుకోవాలి.. భాషాను కాపాడుకోవాలి.. అని చెప్పడం ప్రచారార్భాటమే అవుతుంది తప్ప మరొకటి కాదు" అని సాహితీ మిత్రుడు అన్నారు. భాష పరిరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో అందులో కొంత సమాధానం దొరికింది.

తెలుగు భాష పరిరక్షణ పేరుతో ఇలా ఉద్యమం చేయడానికి కారణం ప్రపంచీకరణ. భాష వినియోగంలో చిన్నచిన్న మార్పులు రావడానికి శతాబ్దాల కాలం పట్టింది. గ్రాంథిక భాషను కాదని వ్యావహారిక భాషలో రచనలు చేయటం, సామాన్య పాఠకులకు అంతగా అర్థంకాని పద్య రచనల స్థానాన్ని వచన రచనలు ఆక్రమించడం వంటి విషయాలలో మార్పు రావడానికి చాలా సంవత్సరాలు పట్టింది. కానీ ఈ రోజు పద్య రచనలు, వచన రచనలు.. అసలు తెలుగు రచనలను చదవడం అనే విషయాన్ని పక్కన పెడితే.. ప్రస్తుతం విద్యార్థులకు తెలుగు చదవడం, రాయటం కూడా రాదనే అభిప్రాయం ఉంది. ఇలానే కొనసాగితే మరో రెండు మూడు శతాబ్దాల్లో తెలుగు భాష ఉనికినే కోల్పోతుందేమోననే అనుమానం కలుగుతోంది. భాషాభిమానులు జరగబోయే అనర్థాలను ముందే ఊహించి భాషా పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలను రూపొందిస్తున్నారు.

భారతదేశంలో ఆంగ్ల విద్య ప్రవేశించి దాదాపు రెండు శతాబ్దాలు అయ్యింది. ఆంగ్లభాషను తెలుగు వారు విద్య, ఉద్యోగాభివృద్ధికి ఉపయోగించుకున్నారు. గతంలో ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో కూడా తెలుగు భాషను బోధించేవారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు ఉన్నత విద్యను అభ్యసించినవారికి ఆంగ్ల భాషతో పాటు తెలుగు భాషపై కూడా సాధికారత ఉండేది. కానీ 1992 తరువాత తెలుగు ప్రాంతాలతో పాటు తెలుగేతర ప్రాంతాల్లో కూడా విద్యావిధానంలో మార్పులు వచ్చాయి. ముఖ్యంగా గత రెండు దశాబ్దాల కాలంలో ఆంగ్ల

పాఠశాలల్లో కొత్తకొత్త విధానాలు ప్రారంభమయ్యాయి. ఇంగ్లీష్ మీడియం పాఠశాలల స్థానంలో టెక్నో స్కూల్స్ , ఇంటర్నేషనల్స్ స్కూల్స్, కాన్సెప్ట్ స్కూల్స్ ప్రారంభమయ్యాయి. వీటి ప్రధాన లక్ష్యం ఒక్కటే. పిల్లలను అంతర్జాతీయ స్థాయి విద్యార్థులుగా ఎదగడానికి కావలసిన శిక్షణనిచ్చి విదేశాలలో స్థిరపడేలా తీర్చిదిద్దడం, అందుకు అవసరమైన ఆంగ్ల భాషను నేర్పించడం. ఆ ఆలోచనల ఫలితంగా పాఠశాలల్లో ఆంగ్లం తప్ప మరొక భాష మాట్లాడకూడదని అనధికారిక నియమం పెట్టుకున్నారు. ఒకవేళ ఎవరైన పిల్లలు మాతృభాషలో మాట్లాడితే పిల్లలను శిక్షిస్తున్నారు. కానీ వాస్తవానికి పరిశోధకులు చెప్పే విషయాలు మరొకరకంగా ఉన్నాయి. “All program staff and parents must wholeheartedly believe that children benefit from growing up with more than one language. Research shows that bilingual children have cognitive advantages over monolingual children in tasks which require selective attention, meta-linguistic awareness, and mental flexibility. (Barbara Zurer Pearson & Rebecca Burns. 2008. P.1)

**ఢిల్లీలో తెలుగు భాష : నాడు – నేడు**

ఢిల్లీలో దాదాపు ఆరు దశాబ్దాల కాలం నుంచి తెలుగు పాఠశాలలున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం ఆరు తెలుగు పాఠశాలలు తెలుగువారి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఢిల్లీలో ఉన్న (దాదాపు ఎనిమిది లక్షలమంది) తెలుగువారి సౌకర్యార్థం తెలుగు పాఠశాలలను ప్రారంభించారు. ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధన జరుగుతున్నప్పటికీ తెలుగును కూడా ఒక భాషగా బోధిస్తున్నారు. తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం తెలుగు భాషను బోధించడమే కాకుండా తెలుగు సంస్కృతి పట్ల ఆసక్తి పెంపొందేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తెలుగువారి పండుగలు, కళలను విద్యార్థులకు పరిచయం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు తెలుగులో వ్యాస రచన, వక్తృత్వం, చర్చ (debate), కవిత్వం, చిన్న కథల రచన పోటీలు మొదలైన అంశాలలో అంతర్ పాఠశాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నారు. సంక్రాంతి, ఉగాది వంటి ముఖ్యమైన పండగల సమయంలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇచ్చి వారిచేత పాఠశాలల్లో ప్రదర్శనలిప్పిస్తున్నారు.

తెలుగు పాఠశాల యాజమాన్యం వేసవి సెలవుల్లో తెలుగు నేర్పించడానికి ప్రత్యేక శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తూంది. ఈ శిక్షణా తరగతులు దాదాపు నెల రోజుల పాటు కొనసాగుతాయి. తెలుగు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న వారందరు శిక్షణా తరగతుల్లో పాల్గొనవచ్చు. శిక్షణ పూర్తి చేసినవారికి పాఠశాల యాజమాన్యం ధ్రువీకరణ పత్రం(సర్టిఫికెట్) కూడా ఇస్తుంది. వీటితోపాటు ఢిల్లీలో ఉండే తెలుగువారికి వివిధ సందర్భాల్లో సాహిత్య సాంస్కృతిక పోటీలు నిర్వహించి సాహిత్య, సాంస్కృతిక అభివృద్ధికి పాటుపడుతున్నారు.

నాణేనికి రెండు వైపులు ఉన్నట్లు పైన పేర్కొన్న అంశాలు ఒక వైపు అయితే మరొక వైపు తెలుగు భాషకు సంబంధించిన చేదు నిజాలూ ఉన్నాయి.

ఢిల్లీలో ఆరు తెలుగు పాఠశాలలు ఉన్నాయి. ప్రతి పాఠశాలలో సగటున వెయ్యిమంది విద్యార్థులున్నారు. గతంలో పాఠశాలలో అధికశాతం మంది తెలుగు విద్యార్థులు, చాలా తక్కువ మంది తెలుగేతర విద్యార్థులున్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది. ఇప్పుడు పాఠశాలల్లో అధికశాతం మంది తెలుగేతర విద్యార్థులుకాగా చాలా తక్కువ సంఖ్యలో తెలుగు విద్యార్థులున్నారు. ప్రారంభంలో తెలుగువారు వారి మాతృభాషను పిల్లలకు నేర్పించాలనే ఆలోచనతో తెలుగు పాఠశాలల్లో తమ పిల్లల్ని చేర్పించేవారు. క్రమంగా తెలుగు పాఠశాలల్లో తెలుగు పిల్లల సంఖ్య తగ్గిపోతూవుండగా.. తెలుగేతర పిల్లల సంఖ్య పెరుగుతూవస్తూంది. ముఖ్యంగా కార్పోరేట్ పాఠశాలల ప్రాముఖ్యత పెరిగిన తరువాత అధికశాతం మంది తెలుగువారు వారి పిల్లల్ని తెలుగు పాఠశాలల్లో చేర్పించడానికి ఇష్టపడటం లేదు. తెలుగు భాష మీద ప్రేమ కంటే పిల్లల భవిష్యత్ బాగుండాలంటే కార్పోరేట్ పాఠశాలల్లోనే చదివించాలనే భావన నెలకొనివుంది. దీనితో ఢిల్లీలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన తెలుగు పిల్లలకు మాతృభాషలో చదవటం, రాయటం రావటం లేదు. ఢిల్లీలో స్థిరపడిన మొదటితరం వారి పిల్లలకు తెలుగులో మాట్లాడటం వరకు వస్తుంది. చదవటం, రాయటం రాదు. తరువాత తరం దగ్గరకు వచ్చేటప్పటికి తెలుగు భాష మాట్లాడటం కూడా రావటం లేదు. పాఠశాల ఉపాధ్యాయుల సూచన మేరకు తల్లిదండ్రులు పిల్లలతో హిందీలోనో, ఇంగ్లీషులోనో మాట్లాడుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలకు తెలుగు భాషను నేర్పించాలనే ఆలోచనే మానేశారు. మరికొందరి తెలుగువారి పరిస్థితి మరొక విధంగా ఉంది. కొందమంది తెలుగువారు తెలుగేతరులను వివాహం చేసుకున్నప్పుడు వారు మాతృభాషను పక్కన పెట్టి హిందీ లేదా ఆంగ్లభాషను నిత్యజీవితంలో ఉపయోగిస్తున్నారు. వారి మాతృభాషను వారి పిల్లలకు నేర్పించడానికి ఆసక్తి చూపటం లేదు.

ప్రారంభంలో ఢిల్లీలోని అన్ని తెలుగు పాఠశాలల్లో తెలుగు భాషా ఉపాధ్యాయులు ఉన్నారు. అయితే ప్రస్తుతం ఆరింటిలో మూడు పాఠశాలల్లో మాత్రమే తెలుగు భాషా ఉపాధ్యాయులున్నారు. తక్కిన పాఠశాలల్లో తెలుగు భాషను తెలుగు ఉపాధ్యాయులు కాకుండా వేరే సబ్జక్ట్ వారు బోధిస్తున్నారు. పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల బోధన కొనసాగుతుందని కొందరి అభిప్రాయం. ప్రశ్న, సమాధానం అనే మూస పద్ధతిలో బోధించడం వలన విద్యార్థులు పాఠ్యాంశం యొక్క మౌలిక విషయాన్ని అవగతం చేసుకోలేరు. తత్ఫలితంగా విద్యార్థులకు పాఠ్యాంశాల పట్ల ఆసక్తికంటే, అనాసక్తే ఎక్కువగా ఉంటుంది. పరీక్షల సమయంలో విద్యార్థులు కొన్నిప్రశ్నల సమాధానాలను బట్టీపట్టి చదవి పరీక్షల్లో నెట్టుకొస్తున్నారు.

తెలుగు రాష్ట్రాలలోని సిలబస్‌తో పోల్చినప్పుడు దాదాపు పాఠ్యాంశాల రూపకల్పన ఒకే విధంగా ఉన్నప్పటికీ బోధన విధానంలోనూ, విద్యార్థుల తెలుగు భాషా సామర్థ్యంలోనూ భేదం ఉంది. కొన్ని

పాఠ్యాంశాలు ఢిల్లీ విద్యార్థుల తెలుగు స్థాయిని దృష్టిలో ఉంచుకొని తయారు చేసినట్లుగా చాలా సరళంగా ఉన్నాయి. ఈ పాఠ్యాంశాలను చదవటం వలన ఉన్నత తరగతి విద్యార్థులు భాషకు సంబంధించిన కొత్త విషయాలను నేర్చుకునేదేమీ ఉండదు. విద్యాభివృద్ధితో పాటు, సమాజంలో ముందుకు వెళ్లడానికి భాషా ప్రయోగ దక్షత (Communicative competence) అనేది చాలా ముఖ్యమైనటువంటిది. సందర్భానుకూలంగా నడుచుకోవడంతో పాటు మాట్లాడటం కూడా చాలా అవసరం. సందర్భానుసారంగా భాషను వ్యక్తీకరించడం అనేది ఒక కళ. ఆ కళ అనేది భాష మీద సాధికారత ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. ముఖ్యంగా మాతృభాషపై సాధికారత ఉన్నప్పుడు తక్కిన భాషలపై కూడా పట్టు లభిస్తుంది. ప్రాథమిక దశలో తెలుగు భాషను బోధించే ఉపాధ్యాయులు లేకపోవడం వలన పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడానికి సరిపడా మార్కులు వస్తున్నాయి కానీ భాషపై పట్టు రావడం లేదు. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఢిల్లీలోని డిగ్రీ కళాశాలలో చేరినప్పుడు వారికి తెలుగు బోధించడం చాలా కష్టమవుతుందని కళాశాల అధ్యాపకులు చెబుతున్నారు. డిగ్రీ స్థాయి విద్యార్థులు వారికి నచ్చిన అంశాన్ని గురించి తెలుగులో రాయలేకపోతున్నారనేది అధ్యాపకులు వెలిబుచ్చిన అభిప్రాయం. ముఖ్యంగా డిగ్రీ సిలబస్‌ను విద్యార్థులను దృష్టిలో వుంచుకొని చాలా సరళంగా, సులభంగా ఉండేలా మార్చారు.

**ఢిల్లీలోని పాఠశాలల్లో తెలుగు భాషాభివృద్ధికి అనుసరించవలసిన వ్యూహాలు**

**విద్యార్థుల తెలుగు భాషా సామర్థ్యాన్నిబట్టి బోధన చేయడం**

తెలుగు ప్రాంతాల విద్యార్థులతో పోల్చి చూసినప్పుడు ఇక్కడి విద్యార్థుల తెలుగు అంత స్పష్టంగా ఉండదు. ఢిల్లీలోని తెలుగు విద్యార్థులు ప్రాథమిక దశలో భాష విషయంగా కొంత అయోమయానికి లోనవుతున్నారు. ఇక్కడ విద్యార్థి ఇంటి భాష, పాఠశాల భాష వేరువేరుగా ఉంటాయి. తరగతి గదిలో ఆంగ్ల భాషలో బోధన జరుగుతూంది. తరగతి గది బయట విద్యార్థులు తమ సంభాషణలను హిందీలో కొనసాగిస్తున్నారు. ఇంట్లో మాతృభాష మాట్లాడుతున్నారు. దీంతో విద్యార్థి కొంత గందరగోళానికి లోనవుతున్నాడు. ఏ భాషలో కూడా పూర్తిగా పట్టులేదు. భాషమీద పట్టు సంపాదించడానికి చాలా సమయం పడుతున్నది. ముఖ్యంగా విద్యార్థులు భాష మీద సాధికారత కోసం ఆంగ్లం, హిందీ ట్యూషన్స్ చెప్పించుకొని ఆయా భాషల్లో ప్రావీణ్యం సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ తెలుగు భాష విషయం వచ్చేసరికి పాసు మార్కులు వస్తేచాలు అనే భావన ఉంది. తెలుగు విద్యార్థులు మాట్లాడితే అందులో అధిక శాతం హిందీ లేక ఆంగ్ల పదాలు ఉంటున్నాయి. వాక్యం తెలుగులోనే ఉందని సంతోషపడాల్సిన పరిస్థితి నెలకొనివుంది. మరికొంత మంది పూర్తిగా తెలుగు మాట్లాడమే మానేశారు.

ఇటువంటి విద్యార్థులకు తెలుగు భాషాను బోధించడానికి ఒక ప్రత్యేక పద్ధతి అవసరం. సాధారణంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తరగతినిబట్టి పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. మిగిలిన పాఠ్యాంశాలను బోధించినట్లే

తెలుగును కూడా బోధిస్తున్నారు. అలాకాకుండా తెలుగు విద్యార్థుల తెలుగు భాషా సామర్థ్యాన్నిబట్టి తెలుగు భాషా తరగతులను ప్రత్యేకంగా నిర్వహించాలి. ప్రాంతానికి, కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా బోధనలోనూ మార్పులు వస్తున్నాయి.

ఢిల్లీలోని తెలుగు విద్యార్థులను (తెలుగువాళ్ళ పిల్లలు) మూడు విధాలుగా వర్గీకరించవచ్చు.

1. తెలుగు భాష బాగా మాట్లాడటం వచ్చినా.. తెలుగు రాయడం రాని విద్యార్థులు
2. తెలుగు భాష విని అర్థం చేసుకున్నా.. పూర్తిగా తెలుగులో మాట్లాడలేని విద్యార్థులు
3. అసలు తెలుగు భాషే రాని విద్యార్థులు.

తెలుగు భాష బాగా మాట్లాడటం వచ్చిన విద్యార్థులకు తెలుగు భాషలో రాయటం, చదవటం నేర్పించడం కొంత సులభం. తెలుగు భాష అర్థం చేసుకుని తిరిగి మాట్లాడటం రాని విద్యార్థులకు కొంత ప్రత్యేక శ్రద్ధతో తెలుగు నేర్పించాలి. ఇక మూడవ వర్గానికి చెందిన వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలి. అలా కాకుండా తరగతిలోని తెలుగు విద్యార్థులందరికీ ఒకే రకమైన బోధన చేయడం వలన పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడంలో విద్యార్థులు కొంతవరకు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ప్రాథమిక దశలో కంటే పై తరగతుల విద్యార్థులు ఈ విధానం వలన చాలా ఇబ్బంది పడుతున్నారు. డిగ్రీ, విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. అదే తరహా పద్ధతిలో ఢిల్లీలోని తెలుగు పాఠశాలల్లోని తెలుగు విద్యార్థులకు బోధించాలి. విద్యార్థులు తెలుగు భాషకు సంబంధించిన పదజాలంతో పాటు, వారి పాఠ్యాంశాలకు సంబంధించినంత వరకు కావలసిన ముఖ్యమైన పదాలను ఉపాధ్యాయులు పరిచయం చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా వ్యాకరణానికి సంబంధించిన అంశాలను కూడా పరిచయం చేయాలి.

**ప్రణాళికాబద్ధమైన భాషా విధానం**

తెలుగేతర ప్రాంతాల్లోని తెలుగు పాఠశాలల్లో తెలుగు భాషాభివృద్ధికి ప్రత్యేకమైన భాషా విధానం ఉండాలి. అమెరికావంటి దేశాల్లో ప్రాథమికస్థాయిలోనే ఆంగ్ల విద్యను పరిచయం చేయాలనేది ఒక తప్పనిసరి విధానం. ఆంగ్లేతర భాషకు చెందిన పిల్లలతో పాటు, వారి తల్లిదండ్రులకు కూడా ప్రత్యేకంగా శిక్షణాతరగతులు ఏర్పాటు చేస్తున్నారు. పిల్లల తల్లిదండ్రులు ప్రతి సంవత్సరం రెండు నెలల పాటు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులకు హాజరవుతారు. ఆ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులకు కావాల్సిన ఏర్పాట్లన్నీ కూడా ప్రభుత్వమే చూస్తుంది. పిల్లల ప్రయోజనాల కోసం తల్లిదండ్రులు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకుంటున్నారు కానీ వారి మాతృభాషను మాత్రం వదిలిపెట్టడం లేదు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను విద్యార్థులకు ఇంటిదగ్గర బోధించడానికి మాత్రమే ఆంగ్ల విద్యను ఆంగ్లేతరులు నేర్చుకుంటున్నారు. ఇక్కడ ప్రభుత్వాన్ని, ఆంగ్లేతరులను అభినందించాలి. అలాగే తెలుగేతర ప్రాంతాల్లోని తెలుగు పాఠశాలలకు సంబంధించిన విషయంలో తెలుగు రాష్ట్రాల

ప్రభుత్వాలకు ఒక భాషా ప్రణాళిక ఉండాలి. భాషా పరిరక్షణకు ప్రత్యేక భాషా విధానాన్ని రూపొందించాలి. తెలుగు భాష బోధనకు ప్రత్యేక విధానాలు అమలు చేయాలి. తెలుగు విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రత్యేక భాషా కార్యక్రమాలు రూపొందించడం, పుస్తకాలను ముద్రించడం, విద్యార్థులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించడం, తెలుగును ఒక భాషగా చదివిన విద్యార్థులకు ప్రత్యేకంగా విద్యా, ఉద్యోగాల్లో అదనపు మార్కులు కలపడం వంటి ప్రోత్సాహాలు ఇవ్వాలి.

తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాధికారులు ఢిల్లీలో ఉన్నారు. వీరు పలు సందర్భాల్లో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఢిల్లీలోని తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాధికారులు, ఢిల్లీ తెలుగు పాఠశాలల యాజమాన్యం సంయుక్తంగా సంవత్సరంలో ఏదో ఒక సందర్భంలో బాలోత్సవ్ తరహాలో ఢిల్లీ తెలుగు విద్యార్థులకు సాహిత్య సంబంధ విషయాలపైన తెలుగులో పోటీలు నిర్వహించి ప్రోత్సహించాలి. ప్రభుత్వం కూడా సాహిత్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వలన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. దీనితో అధిక సంఖ్యలో ఢిల్లీ తెలుగు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

తెలుగు రాష్ట్రాలలో చదివినవారు ఆయా ప్రాంతాలలో చదివిన ప్రదేశాన్ని బట్టి అక్కడ స్థానికులుగా పరిగణింపబడుతున్నారు. తెలుగేతర ప్రాంతాల్లో పాఠశాల విద్య పూర్తి చేసిన తెలుగు వారు తెలుగు రాష్ట్రాలలో స్థానికులుగా పరిగణించబడటం లేదు. అలా కాకుండా తెలుగేతర ప్రాంతంలో పదవ తరగతి లేదా ఇంటర్ మీడియట్ వరకు తెలుగు చదివిన తెలుగు విద్యార్థులను వారి తల్లిదండ్రుల ప్రాంతాలను బట్టి స్థానికులుగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పరిగణించాలి. భాష పరంగా ఎటువంటి ప్రోత్సాహం లేకపోతే తెలుగేతర ప్రాంతాల్లో ఉన్న తెలుగువారు క్రమంగా తెలుగు భాషకు, తెలుగు నేలకు దూరమై పోతారు.

**ఉపాధ్యాయుల బోధనా పద్ధతిని సమీక్షించడం**

ప్రతి సంవత్సరం ప్రతి రంగంలోను అనేక కొత్త కొత్త పద్ధతులు అమలులోకి వస్తున్నాయి. అదే విధంగా ఉపాధ్యాయ బోధనలోనూ కొత్తకొత్త పద్ధతులు అనుసరిస్తున్నారు. బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్నారు. బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా మరింత ఆకర్షణీయంగా పాఠం చెప్పవచ్చు అనేది కొందరి నిపుణుల అభిప్రాయం. ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాన్ని చదివి, వివరించి చెప్పడం అనేది ఇప్పటి వరకు కొనసాగుతున్న ప్రామాణిక పద్ధతి. అయితే తెలుగు భాషా బోధనలో ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న నూతన బోధనా పద్ధతులు ఏమిటనే విషయాన్ని యాజమాన్యం సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా తెలుగుకు సంబంధించిన పలు రచనలు వీడియో, ఆడియోల రూపంలో లభిస్తున్నాయి. వాటిని ఉపాధ్యాయులు విద్యార్థులకు వినిపించడం, చూపించడం ద్వారా పాఠం

చెప్పవచ్చు. పలువురు తెలుగు సాహితీవేత్తలు ఢిల్లీకి వస్తుంటారు. వారితో ప్రత్యేక ప్రసంగాలు చేయించడం లేదా ముఖాముఖి కార్యక్రమాలు ఏర్పాటు చేయవచ్చు.

### విద్యార్థులకు సాహిత్య పఠనాసక్తిని పెంపొందించడం

ప్రతి మనిషికి విద్యార్థి దశ అతి ముఖ్యమైనది. బాల్యదశలో అలవడిన మంచి గుణాలు జీవితం చివరివరకు కొనసాగుతాయి. విద్యార్థి దశలోనే సాహిత్యాన్ని పరిచయం చేయాలి. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఇంట్లోని బామ్మ, తాతయ్యలు రామాయణ, భారతాలతో పాటు వివిధ రకాలైన కథలను పిల్లలకు చెప్పేవారు. దీనివలన పిల్లలు తెలియకుండానే సాహిత్యం పట్ల ఒకరకమైన ఆసక్తి పెంచుకొనేవారు. తరువాత ఆ ఆసక్తి సాహిత్య పుస్తకాలను చదవడానికి ప్రేరకంగా పనిచేసేది. పుస్తక పఠనం వలన మాతృభాషపై పట్టు లభించేది. కానీ ప్రస్తుతం ఢిల్లీలాంటి నగరాలల్లో ఉమ్మడి కుటుంబాలే కనుమరుగవుతున్నాయి. దీనికితోడు తల్లిదండ్రులు ఇద్దరూ వారివారి ఉద్యోగాలతో ఖాళీ సమయం లేకుండా గడుపుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సాహిత్య విషయాలు చెప్పడం సంగతి పక్కనపెడితే వారితో తెలుగులో నాలుగు మంచి విషయాలు చెప్పడానికి కూడా సమయాన్ని కేటాయించలేకపోతున్నారు. పిల్లలకు వారి పుస్తకాలను చదవడానికి, హోమ్‌వర్క్ చేయడానికి సమయం ఉండటం లేదు. ఇక సాహిత్య విషయాలను చదివే సమయమేలేదు.

గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక గ్రంథాలయం ఉండేది. ముఖ్యంగా గ్రంథాలయాల్లో పాఠ్యపుస్తకాలతో పాటు సాహిత్య పుస్తకాలు ఉండేవి. వారంలో ఒకటి రెండుగంటలు ప్రతి తరగతి విద్యార్థులకు గ్రంథాలయంలోని పుస్తకాలను చదవుకోవడానికి అనుమతినివ్వడంతో పాటు ఇంటికి తీసుకెళ్ళడానికి అనుమతినిచ్చేవారు. ఢిల్లీ పాఠశాల గ్రంథాలయాల్లో తెలుగు సాహిత్య పుస్తకాలు ఉన్నాయి. తెలుగు ఉపాధ్యాయులు ఆ పుస్తకాల గురించి విద్యార్థులకు వివరించి, పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగేలా చేయాలి.

### బాల సాహిత్యాన్ని పిల్లలకు పరిచయం చేయడం

ఆంగ్ల విద్యా వ్యాప్తి వల్ల పిల్లలకు ప్రత్యేక పత్రికలు, పుస్తకాలు వ్యాప్తిలోకి వచ్చాయి. బాల సాహిత్యం పిల్లలు చదవడానికి, అర్థం చేసుకోవడానికి సులభంగానూ ఉంటుంది. బాలసాహిత్యాన్ని విద్యార్థులు చదవటం వలన తెలుగు భాషపై సాధికారత ఏర్పడటమే కాకుండా మారుతున్న సమాజంలో విద్యార్థుల్ని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్ది, వారిలో నైతికాభివృద్ధి పెంపొందించడానికి దోహదపడుతుంది. కందుకూరి వీరేశలింగం పంతులు వంటివారు *నీతి కథామంజరి, నీతి దీపిక* వంటి పుస్తకాలను శతాబ్దం క్రితమే రాసి బాల సాహిత్యాన్ని పిల్లలకు చేర్చేలా చూశారు. బాలల అకాడమీలు బాలల సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్నాయి. సాహిత్య అకాడమీ వంటి సంస్థలు బాలల సాహిత్యానికి అవార్డులు కూడా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. కానీ బాల సాహిత్య

పుస్తకాలు మాత్రం కేవలం ప్రభుత్వ గ్రంథాలయాల్లో తప్పిస్తే పాఠశాలల్లో, ఇళ్ళల్లో కనిపించడం లేదు. బాలల పుస్తకాలను పాఠశాలలు తెప్పించి, పిల్లల చేత చదివించే ప్రయత్నం చేయటం లేదు.

బాలల రచనలను కేవలం పిల్లలచేత వైయుక్తికంగా చదివించడం కాకుండా ఒక సమూహానికి సంబంధించిన పనిగా కేటాయించి పిల్లలతో చర్చించాలి. పిల్లలకు ఆ పుస్తకంలో, ఆ ప్రత్యేక పాఠంలో తనకు నచ్చిన అంశాలు ఏమిటి? నచ్చని అంశాలు ఏమిటి? నచ్చితే ఎందుకు నచ్చాయి? నచ్చకపోతే ఎందుకు నచ్చలేదు? మొదలైన వాటిని వివరణాత్మకంగా తెలియజేసేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలి. దీని వలన పిల్లల్లో ఒక రచనను లోతుగా పరిశీలించే దృక్పథం అలవడుతుంది. ''Sharing books individually or in small groups with children significantly influences their language development'' (Zurer Pearson & Burns, 2008. p.1)

**సాహిత్య కార్యశాలలు (లిటరరీ వర్క్‌షాప్స్) నిర్వహించడం**

విద్యార్థులకు సాహిత్య కార్యశాలలు నిర్వహించడం అనేది చాలా అవసరం. సాహిత్య కార్యశాలల్లో సాహిత్య విషయాల పట్ల అవగాహన ఏర్పరచటంతో పాటు, సులభమైన ప్రక్రియల్లో రచనలు చేసేలా శిక్షణ ఇవ్వవచ్చు. చిన్నచిన్న కవితలు, ఏక పుట కథలు రాయటం వంటి విషయాల్లో పిల్లలకు సులభంగా శిక్షణ ఇవ్వవచ్చు. సాహిత్య విషయాల్లో శిక్షణ ఇవ్వటం ద్వారా పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలుగులోకి తెచ్చినట్లవుతుంది. ఇటీవల కాలంలో ఇటువంటి ప్రయత్నాలు కొన్ని తెలుగు ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయి. కొంతమంది కవులు, రచయితలు చొరవ తీసుకొని కొన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో సాహిత్యం పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసుకొని వారితో కలిసి సాహిత్య కార్యశాల (లిటరరీ వర్క్‌షాప్) ఏర్పాటు చేశారు. ప్రజాస్వామిక రచయితల వేదిక (ప్రరవే), మహిళా చేతన, సంస్కృతి గ్లోబల్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో *'పండువెన్నెల నవతరంతో యువతరం'* అనే పేరుతో సాహిత్య కార్యశాల ఏర్పాటు చేశారు. ప్రముఖులైన సాహితీవేత్తలు ఎంపిక చేసిన విద్యార్థులతో కలిసి సాహితీ కార్యశాలలో చురుగ్గా పాల్గొని రచయితల అనుభవాలు, పిల్లల సాహిత్య రచనలను కలిపి *'పండు వెన్నెల'* పేరుతో పుస్తకంగా ప్రచురించారు. పిల్లలకు కేవలం గదిలో కాకుండా వారికి బయటి ప్రాంతాలను చూపించి, అక్కడున్న ప్రజల జీవితాలను పరిచయం చేశారు. అప్పటి వరకు కేవలం తరగతి గదికి, ఇంటికి మాత్రమే పరిమితమైన విద్యార్థులకు ఒక కొత్త అనుభూతి ఏర్పడింది. అక్కడి సమస్యలను చూసిన విద్యార్థులు స్పందించి చిన్న కథలు, కవితలు రచించారు. పాఠశాలల్లో జరగవలసిన సాహితీ కార్యశాలల భవిష్యత్ గురించి కోయిలాడ బాబు కొన్ని సూచనలు కూడా చేశారు. వారు పేర్కొన్న సూచనలు:

“1. పాశ్చాత్య దేశాలతో పోల్చుకుంటే, పాఠశాలల్లో లిటరరీ క్లబ్బులు లేదా స్టోరీ టెల్లింగ్ వర్క్‌షాపులు, జానపదాలకు, కథలకు ఘనచరిత్ర ఉన్న మనదేశంలో తగ్గుముఖం పడుతున్నాయి. ఇలాంటి సాహితీ కార్యశాల వంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాల చేయాల్సివుంది.

2. సాహిత్య సంఘాలు రెగ్యులర్‌గా నిర్వహించే సభలకు పాఠశాలలు, కళాశాలలను వేదికగా చేసుకోవాలి. విద్యార్థులకు సాహిత్యం పట్ల ఈ విధంగా కొంత అవగాహన కల్పించవచ్చు.

3. మరీ ముఖ్యమైనది పిల్లల్ని చైతన్యవంతుల్ని చేయడం. రేపటి పౌరులుగా వారు తీసుకోవాల్సిన బాధ్యతలను గురించి చెప్పడం. అందుకు తగ్గ సాహిత్యాన్ని వారికి అందివ్వడం లేదా వారినే సామాజిక సమస్యలపై స్పందించేలా చేసి, చిన్నారులు రాస్తున్న సాహిత్యాన్ని బ్లాగులు ద్వారా అంతర్జాలం ద్వారా వెలుగులోకి తీసుకురావడం. ఇలా చేయడం వల్ల వారికంటూ సమాజం పట్ల ఒక అవగాహన ఏర్పడుతుంది. మనమూ ప్రోత్సహించినట్లవుతుంది.

4. ఇంకా కథల ద్వారా పిల్లలకు సైన్సు బోధించడం, రచయితలే వారానికో గంట చొప్పున విద్యార్థులకు ఏదో ఒక అంశంపై క్లాసు తీసుకోవడం. ఇలాంటివన్నీ కూడా అంటే పాఠశాలల్లో క్రీడలకు ఎంత ప్రాధాన్యమిస్తున్నారో సాహిత్యానికి అంతే ప్రాధాన్యమివ్వడమన్నమాట’’. (మల్లీశ్వరి. 2016. పుట–70)

ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సూచనలు ఢిల్లీలో చదువుతున్న సాహిత్య విద్యార్థులకు ఉపయోగకరమైనవి. ప్రస్తుతం ఉన్న ఆరు పాఠశాలలనుంచి సంవత్సరానికి కనీసం ఒకరిద్దరు విద్యార్థులను వెలుగులోకి తీసుకొచ్చినా, వారు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారు. ఢిల్లీలో సాహితీవేదిక వంటి సంస్థలు సాహితీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ప్రతి నెలా కొంతమంది సాహితీ మిత్రులు కలిసి సాహితీ సంబంధ విషయాలపై చర్చిస్తున్నారు. ఈ చర్చల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనేలా చూడాలి. ఉపాధ్యాయులు, సాహితీ మిత్రులు విద్యార్థులకు సాహితీ విషయాల పట్ల ఆసక్తి కలిగేలా కార్యక్రమాలు రూపొందించాలి. ఇందుకోసం సాహితీ మిత్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం చొరవ తీసుకోవలసిన అవసరం వుంది.

**పాఠశాల వార్షిక పత్రికలను కొనసాగించడం**

ప్రతి సంవత్సరం ఢిల్లీలోని తెలుగు పాఠశాలలు వార్షిక దినోత్సవం జరుపుతాయి. ఈ వార్షిక దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు సాహిత్య విషయాల పట్ల ఆసక్తి కనబరిచేలా ప్రోత్సహించాలి. విద్యార్థుల చేత చిన్నచిన్న కథలు, కవితలు మాతృభాషలో రాసేలా ప్రోత్సహించాలి. తద్వారా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలుగులోకి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. వార్షిక పత్రికను ప్రచురించడం ద్వారా తెలుగు విద్యార్థులు ఎంత వరకు తెలుగు నేర్చుకుంటున్నారు? తెలుగు భాషలో విద్యార్థులకు గల ప్రావీణ్యం ఎంత? తెలుగులో సొంతంగా రాయగలుగుతున్నారా? లేదా? ఎంత మంది విద్యార్థులు సాహిత్య విషయాల పట్ల ఆసక్తి చూపుతున్నారు? సాహిత్యంపై ఆసక్తి చూపే విద్యార్థులకు

ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వలన భవిష్యత్‌లో వారు సాహిత్యంతో సహవాసం చేయగలరా? అనే విషయాలు తెలుస్తాయి.

**ఉపయోగించుకున్న పుస్తకాలు**


1. ధనలక్ష్మి, పసుపులేటి.1986. ***తెలుగులో బాలల నవలలు***. శ్రీకాళహస్తి : మోహనరూప పబ్లికేషన్స్.
2. మల్లీశ్వరి, పద్మ, నిశాంత్. 2016. ***పండువెన్నెల***. విశాఖపట్నం: సంస్కృతి పబ్లికేషన్స్.
3. Barbara Zurer Pearson & Rebecca Burns. 2008. ***Promoting Language Development from Birth to 5 in One Language or Two: A Short Guide to Program Planning***. Accessed on 6/10/2016.


*****

# 12.డిగ్రీ స్థాయిలో బోధన భాషగా తెలుగు అభివృద్ధి వ్యూహాలు

డా. అరుణ, గంధం.

"ప్రపంచ గ్లోబల్ విలేజ్", "విద్య ప్రవేటీకరణ" మొదలగు వాటి వైపు మూడవ ప్రపంచ దేశమైన ఇండియా కూడ పరుగులు తీస్తుంది. ఇండియాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా పై విషయాలలో ముందే ఉంది. ఒక వైపు విదేశీ విశ్వ విద్యాలయాలను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం కమిటీ వేస్తుంది. మరో వైపు ఇంజనీరింగ్, వైద్య ఇంటర్ మీడియట్ ప్రవేటు కళాశాలలు పెరిగిపోయి, విద్య ఒక వ్యాపార వస్తువుగా మారిపోయింది. ఐ.ఐ.టి. కంప్యూటర్ విద్యలాంటి కోర్సులకు విలువపెరిగింది. అయితే ఇటువంటి కోర్సుల్లో ఆర్ధికంగా ఉన్నవారు మాత్రమే ప్రవేశిస్తున్నారు. సాధారణంగా ఆర్ధిక స్థాయిలో పైనలేని వాళ్ళు, ఎక్కువగా వెనుకబడిన కులాల వాళ్ళు మామూలు డిగ్రీ, పి.జి. కోర్సులు చేస్తున్నారు.

ప్రభుత్వ నియమాల ప్రకారం డిగ్రీ స్థాయిలో ఆయా రాష్ట్రాలు తమ భాషను, సాహిత్యాన్ని మొదటి రెండు సంవత్సరాలలో ఒక్కొక్క పేపరుగా బోధించేటట్లు చేయాలి ఇంగ్లీషు మొదటి రెండు సంవత్సరాలు తప్పనిసరి సబ్జెక్టులు. ఇది సాధారణ డిగ్రీ చదివే వారికి సంబంధించిన విషయం. ఇలా కాకుండా మరో రెండు విధాలుగా కూడ డిగ్రీ స్థాయిలో తెలుగును విద్యార్థులు చదువుతున్నారు.

చరిత్ర, భౌతికశాస్త్రం, తత్వశాస్త్రం, రాజనీతిశాస్త్రం మొదలైన గ్రూపు సబ్జెక్టులవలె తెలుగును కూడా ఒక లాంగ్వేజిగా కాకుండా ఒక స్పెషల్ సబ్జెక్ట్ గా కూడ చదవవచ్చు. వీరు డిగ్రీ మూడు సంవత్సరాలు స్పెషల్ తెలుగు పేరుతో ఒక సబ్జెక్ట్ గా నేర్చుకుంటారు. ఇంతే కాకుండా రాష్ట్రంలో కొన్ని ప్రాచ్య కళాశాలలు ఉన్నాయి. ఇక్కడ పదవ తరగతి అయిన తర్వాత చేరితే ఐదు సంవత్సరాలకు డిగ్రీ పూర్తవుతుంది. అంటే ప్రీ డిగ్రీ, డిగ్రీగా ఇక్కడ కోర్సు విభాగం ఉంటుంది. ఈ కళాశాలల్లో సంస్కృతం తెలుగు సబ్జెక్టులో డిగ్రీ పొందే అవకాశం ఉంది. తెలుగు, సంస్కృతంతో పాటు కొంత చరిత్రను, సాధారణ డిగ్రీ స్థాయిలలో వలే ఇంగ్లీషును చదువుకుంటారు ఇక్కడి విద్యార్థులు.

నేటి కాలంలో ప్రాంతీయ భాషలకు కాలం చెల్లిందనీ, ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లంలో బోధన ఉండాలని వాడివేడి చర్చ జరుగుతుంది. ఒకవైపు చదవడం విదేశాలకు వెళ్లడం కొరకు, ధన సంపాదన కొరకే అన్న సగటు మనిషి ఆలోచనలు వాస్తవాలని విద్యావ్యవస్థ రుజువు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు కోసం తెలుగు ప్రాచీన భాష అని నిరూపించడానికి పండితులు తెలుగు విద్వాంసులు నేటికి నానా బాధలు పడుతున్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో మార్కుల కోసం సంస్కృతాన్ని విద్యార్థులు చదువుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో డిగ్రీ స్థాయి తెలుగు పాఠ్య ప్రణాళిక ఎలా ఉంది? పై మూడు స్థాయిలో బోధిస్తున్న

తెలుగు ఎలా ఉంది? అది చదివిన విద్యార్థుల భావి జీవితం ఎలా ఉంటుంది? తెలుగు సిలబస్ లో మార్పులకు సంబంధించిన అంశాలు మొదలైన వాటిని నేటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

డిగ్రీ స్థాయిల్లో పైన చెప్పుకున్నట్లు లాంగ్వేజ్ గా రెండు సంవత్సరాలలో ఉన్న సిలబస్ ఎనిమిదవ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు చదువుకున్న సిలబస్ కు పెద్దగా తేడా ఉండదు. అదే ప్రాచీన సాహిత్యం నన్నయ నుండి దక్షిణాంధ్రాయుగం వరకూ కొంత మంది కవుల కావ్యాల నుండి పద్యాలు ఉంటాయి. ఆధునిక కవిత్వం అని గురజాడ నుండి నేటి మైనారిటీవాదం వరకూ వస్తున్న కొంత మంది ముఖ్యకవుల కవిత్వం సిలబస్ లో ఉంటుంది. మిగిలిన గద్య భాగంలో భాషకు, వివిధ సాహిత్య ప్రక్రియలకు, తెలుగు సంస్కృతికి జానపదానికి యాత్రా చరిత్రలకు మొదలగు అంశాలకు సంబంధించిన పాఠాలు ఉంటాయి. ఛందస్సు, అలంకారాలు, పాఠ్యాంశాలలోని సంధులు, సమాసాలు కొన్ని అన్ని మామూలే. దీనికి తోడు విద్యార్థులు కూడా తెలుగు పరీక్ష అంటే ముందు రెండు రోజుల నుండి గైడో, టెస్ట్ పేపరో ఒకసారి చదివి పరీక్ష రాయటం మామూలైపోయింది. డిగ్రీ స్థాయిలో తెలుగును స్పెషల్ సబ్జెక్టుగా మూడు సంవత్సరాలు చదివే విద్యార్థుల సిలబస్ విషయానికి వస్తే పైన చెప్పుకున్నట్లే మొదటి సంవత్సరంలో నన్నయ నుండో లేక ప్రబంధాల నుండో లేక శతక ప్రక్రియ నుండో ప్రాచీన సాహిత్యం కొంత ఉంటుంది. భావ, అభ్యుదయ సాహిత్యోద్యమాలకు సంబంధించిన ప్రముఖ కవుల కవిత్వ ఖండికలు ఉంటాయి. నీతి చంద్రిక, సాక్షి మొదలగు వచన సాహిత్య విభాగాలతో పాటు కొంత విపులంగా ఛందస్సు అలంకారాలు ఉంటాయి. ఈ సిలబస్ కు డిగ్రీ లాంగ్వేజ్ తెలుగుకు అంతగా మౌలికాంశాలలో భేదం కనబడదు.

రెండు మూడు సంవత్సరాలలో తెలుగు సాహిత్య చరిత్ర, కొంత తెలుగు భాషా చరిత్ర ఉంటుంది. తెలుగు సాహిత్య విమర్శతో పాటు ఏదో ఒక ప్రాచీన నాటకాన్ని ఈ విద్యార్థులు చదవవలసి ఉంటుంది. బాల వ్యాకరణంలోని కొంత భాగాన్ని కూడా ఈ స్పెషల్ తెలుగు చదివిన వారికి తెలుగు పట్ల ఒక అభిప్రాయం ఏర్పడుతుందని చెప్పవచ్చు అనడం విడ్డూరమే. ఇక ఐదు సంవత్సరాల తెలుగు కోర్సులో సాహిత్యం అంటే ప్రాచీన సాహిత్యమే అన్నట్లు పద్యాలను బట్టీయం పెట్టడం, బాల ప్రౌఢ వ్యాకరణాలను కూలంకుషంగా నేర్పడం, సంస్కృతానికి సంబంధించిన ప్రత్యయాలు, ధాతువులు శ్లోకాలు నేర్పడం ఉంటుంది. సిలబస్ లో ఏదో కొంత ఆధునిక సాహిత్యంలో కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, విశ్వనాథ అంటూ పరిచయం చేయటం ఈ కోర్సులో కనిపిస్తుంది. ఈ కోర్సు చదివిన వారికి మిగిలిన ఏ ఇతర సబ్జెక్టులతో సంబంధం లేకపోవటమే కాక మీరు ప్రస్తుత సమాజ పరిజ్ఞానానికి కూడ దూరం కావటం సహజం. నేటి శాస్త్ర, సాంకేతిక ప్రగతిని, ప్రసార మాధ్యమాలను దృష్టిలో ఉంచుకొని తెలుగు సిలబస్ ఒకసారి పరిశీలించి మార్చవలసిన అవసరం ఉంది. ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన కవులు, కావ్యాలు వంటివి కొంత తెలుసుకోవలసి ఉన్నా అవే సాహిత్యంగా విద్యార్థులకు బోధించడంలో మార్పురావాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆయా ప్రాంతీయ, సాంస్కృతిక మౌలికాంశాలు దూరం అవుతున్నాయి. జానపద కళలు, గ్రామీణ సాహిత్యం ప్రజల శ్రమలో భాగములైన పాటకు కొంత

ప్రాముఖ్యం సిలబస్ లో ఇవ్వాల్సిన అవసరం ఉంది. వ్యాకరణం, చంధస్సు వంటి వాటి స్థానంలో నేటి వ్యవహారిక భాషా ప్రాముఖ్యాన్ని తెలుపుతూ, ప్రతీకల భాషను సరిపడే ఆధునిక వ్యాకరణ నియమాలకు సంబంధించిన సిలబస్ ను నేటి డిగ్రీ విద్యార్థులకు బోధించడం కొంత అవసరం దీని వలన తర్వాత వారికి అవకాశం కలుగుతుంది. నేటికీ డిగ్రీ అయిపోయినా సరిగా తెలుగు వాక్యం రాయలేని వాళ్ళు చాలా మంది ఉన్నారు. మాతృభాష తెలుగులో శాస్త్ర, సాంకేతిక వ్యాసాలే కాదు సాంస్కృతిక వ్యాసాలను కూడా ఒక గ్రాడ్యుయేట్ సరిగా రాయలేక పోవడం గోచనీయం. అందువలన ఈ విధమైన శిక్షణ డిగ్రీస్థాయి విద్యార్థులకు ఇవ్వడం వలన వివిధ రంగాలకు సంబంధించిన అంశాలు కూడా తెలుగులో వచ్చి ఎక్కువమంది తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

నేడు కంపూటరీకరణ చెందుతున్న పరిస్థితుల దృష్ట్యా డిగ్రీ కాలేజీలలో తెలుగు కంప్యూటరీకరణకు సంబంధించిన ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం వలన తెలుగు చదివిన వారు కొంత అత్యాధునిక పరిజ్ఞానానికి దగ్గరవుతారు. ముందే చెప్పినట్లు నేడు తెలుగును వెనుకబడిన కులాలు, జాతుల వాల్లే ఎక్కువగా చదువుతున్నారు. నేటి ఆర్థిక వెనుక బాటే ఇందుకు కారణం. వీరు ఉద్యోగాది విషయాలలో పై స్థాయిని అందుకోవాలంటే తెలుగు ప్రాధాన్యతను వివిధ రంగాలలో గురించి పంచడమే కాకుండా విద్యారంగంలో కూడా తెలుగును ఆధునీకరణ చేసి వారికి అందించాలి.

అదే విధంగా మాండలికాల ప్రాధాన్యాన్ని, సజీవ భాష స్వభావాన్ని తెలిపే విధంగా సిలబస్ ఉండాలి. తెలుగు చదివిన వ్యక్తి భావి జీవితంలో ఏ విధంగా అది ఉపయోగపడగలదో అది యోచించాల్సిన అవసరం నేటి వృత్తి విద్యా కోర్సుల మధ్య ఎంతైనా ఉంది. తెలుగు చదివిన విద్యార్థి యం.ఎ. తెలుగు చదవడానికి, లేదా పండిట్ ట్రైనింగ్ చేసి టీచర్ గా స్థిరపడటానికే ఎక్కువ ఉత్సుకత చూపుతున్నారు. దీనికి సంబంధించిన సామాజిక, విద్యాది రంగాలకు సంబంధించిన కారణాలను తెలుసుకొని సరిద్దాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా నేటి ప్రసార, ప్రచార మాధ్యమాలలో అతనికి అవకాశం కలిగేలా డిగ్రీ స్థాయి సిలబస్ లో కొన్ని మార్పులు ఉంటే విద్యార్థులకు, తెలుగుకు ఉపయోగం. అన్నింటిని మించి నేటి సమాజంలో ప్రముఖంగా లోపిస్తున్నది మానవీయత, నైతిక విలువలు, సృజనాత్మకత వీటిని సాహిత్యం చదవడం ద్వారా మనిషి మనసులో పెంపోందించవచ్చు. మానసిక ఉత్సాహాన్ని, ప్రశాంతతని భాష, సాహిత్యం ద్వారా నేటి యాంత్రిక మనిషికి నేర్పవచ్చు. తెలుగును డిగ్రీ స్థాయిలో బోధనాంశంగా పై అంశాలను దృష్టిలో ఉంచుకొని బంధించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా సిలబస్ ను అన్ని విశ్వవిద్యాలయాలు నేటి సమాజ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

*****

# 13.ప్రసారమాధ్యమాలు – భాషాభివృద్ధి వ్యూహాలు

డా. కోలా అరుణ జ్యోతి

నేను ఈ వ్యాసాన్ని నా పాత్రికేయ అనుభావాల నుంచి ప్రారంభిస్తాను. ఎందుకంటే అనుభవాన్ని మించిన జ్ఞానం లేదంటారు కదా! చేనేత కార్మికులకు గత 40 ఏళ్లుగా ప్రోత్సాహాన్ని అందిస్తున్న ఉప్పాడ, పైధాని, వెంకటగిరి, ఖాదిల్లోని చేనేత పరిశ్రమలో తన ప్రత్యేకతను నిలుపుకున్న ఓ వ్యక్తిని ముఖాముఖి (ఇంటర్వ్యూ) చేయడానికి వెళ్లాను. యాంకర్, ఇద్దరు కెమెరామెన్లు, అసిస్టెంట్లు, లైటింగ్... సరంజామా అంతా సిద్ధం చేశాం. ముందుగానే యాంకర్‌కు ఇంట్రో రాసిచ్చాను. చదువుకోమని కూడా చెప్పాను. ఇక అప్పుడు విషయాన్ని వివరించి, అడగవలసిన ప్రశ్నలు సూచించాను.

యాంకర్ మొదటి ప్రశ్న అడిగింది – మీరు చేనేత రంగంలో ఎన్నేళ్లుగా కృషి చేస్తున్నారు అని అడిగింది. నాకే కాదు, అక్కడ ఉన్న వాళ్లందరికీ నవ్వు వచ్చింది. చేనేతి కాదు, చేనేత అని చెప్పి మళ్లీ రెండో టేక్ తీసుకున్నాను. ఆ ఒక్క ప్రశ్నే కాదు... అలాంటివి నాలుగైదు మాటలు యాంకర్ కు తెలియక పోవడం వల్ల షూటింగ్ గంట ఆలస్యంగా పూర్తైంది.

మరో ఉదాహరణ చెప్తాను. విజయవాడ దగ్గరున్న మంగళగిరికి వెళ్లి, చేనేత కార్మికుల మీద ప్రత్యేక కార్యక్రమాన్ని షూట్ చేస్తున్నాం. రంగుల అద్దకం తర్వాత, దారాలను వార్పు పెట్టి గంజి అద్దుతారు. అది చిత్రించాము. తర్వాత యంకర్ నేత పనివారితో మాట్లాడాలి. "దారాలకు గంజి పెట్టి బిర్రుగా గుంజలకి బిగిస్తాం గంజి ఆరాక దారాలను మగ్గాలకు పంపిస్తాం" అని వాళ్లు చెప్పారు. కానీ యాంకర్ మాత్రం "గుంజలని గట్టిగా బిగించి మగ్గాలకు పంపిస్తారట" అని ముగింపు ఇచ్చేసింది. అంటే ఆమెకు గుంజకు, గంజికి ఉన్న తేడా తెలియలేదు. మరి మన తెలుగు పదాలు, మన సంస్కృతిని, వృత్తిని తెలిపే పదాల మీద ఆమెకున్న అవగాహన అది. ఇలాంటి ఉదాహరణలు ఎన్నెన్నో ఎదురవుతంటాయి. ఎందుకంటే ప్రసార మాధ్యమాలలో పనిచేసే వారికి భాషపై పట్టు లేకపోతే ఇంతేమరి.

లైవ్ షోలో యాంకర్లు తెలుగులో మాట్లాడం వింటుంటే... వాళ్లు మాట్లాడేది తెలుగా, ఆంగ్లమా, హిందీనా అనేది అర్థం కాదు. ఉదాహరణకు– ఒక యాంకర్ ఫోన్ చేసిన వారితో మాట్లాడుతూ– "యా చెప్పండి, మీ టేస్ట్ నేను క్యాచ్ చేశాను. ఇలాగే కంటిన్యూ అవ్వడి. మీకు మంచి ఫ్యూచర్ ఉంది." వాక్యం మాత్రం తెలుగు, కాని పదాలు మాత్రం టెంగ్లీష్. తెలుగు, ఇంగ్లిష్ పదాల కలగలపు భాషను టెంగ్లిష్ అని అంటన్నారు ఈ మధ్య. ఇది ఎక్కువగా వ్యాప్తిలోకి వచ్చేసింది.

భాష సమాచారాన్ని ఒకరి నుంచి మరొకరికి చేరవేయడానికి ఉపయోగపడే మాధ్యమం. తమను తాము వ్యక్తం చేసుకోడానికి భాష ఓ సాధనం. అందుకే ప్రసార మాధ్యమాల మనుగడ భాషపైనే ఆధారపడి ఉంది. ప్రాంతాన్ని బట్టి, జాతిని బట్టి సాంకేతిక, వినిమయ రంగాలు ఆయా భాషలపై ఆధారపడి ఉంటాయి. ఒకప్పుడు గ్రాంథిక వాసనలతో, సంస్కృత పదాలతో నిండిన భాష ఆ తర్వాత వ్యవహారిక భాషగా, ముద్రణా గ్రంథాల్లోకి, వార్తా పత్రికల్లోకి వచ్చేసింది. నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో కొత్త సవాళ్లను ఎదుర్కొంటుంది. కానీ తన అస్తిత్వాన్ని కోల్పోతే ప్రమాదం. నాగరికతా వికాసం, మానవాభ్యుదయం, సంస్కృతిసంప్రదాయాల కొనసాగింపు, కళల సంరక్షణ, వృద్ధి, మనిషికి మనోల్లాసాన్ని కలిగించే ఆనందం అన్నీ ఒక్క భాష వల్లే సాధ్యం.

అంతేకాదు భాష ప్రవహించే జీవనది లాంటిది. ఆ ప్రవాహానికి వ్యవహారం, వ్యవహర్తలు రెండు ప్రధాన చక్రాలు. అలాగే సాంకేతిక, వైజ్ఞానికంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ప్రసార మాధ్యమాలు కూడా భాషా వినిమయంలో ప్రత్యేక భూమికను పోషిస్తున్నాయి. ముద్రణ, శ్రవణ, దృశ్య శ్రవణ మాధ్యమాలు భాషను జీవనదిగా మార్చడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నాయి. భాషకు వేరువేరు స్వభావాలు, కాలాలు, సందర్భాలు ఉన్నట్లే వినియోగించే మాధ్యమాన్ని బట్టి భాషా స్వరూపం, స్వభావం మారుతుంది. ముద్రణా మాధ్యమంలో పాఠకుడికి చదివే అంశాన్ని బట్టి సందేహాలను నివృత్తి చేసుకునేలా ఉంటుంది. శ్రవణ మాధ్యమంలో శ్రోత వినడం ద్వారా విషయం ఆకళింపు అయ్యేలా ఉంటుంది. ఇక దృశ్య, శ్రవణ మాధ్యమం అయిన టీవీలలో దృశ్యాన్ని బట్టి భాష వ్యవహారికంలో, ప్రజా బాహుళ్యానికి సులభంగా చేరేలా ఉంటుంది.

**ప్రసార మాధ్యమాలు - పరిణామం**

ఎలక్ట్రానిక్ మాధ్యమాలలో మొదట ఆకాశవాణి 1936లో ప్రసారాలను ప్రారంభించింది. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి ఆకాశవాణి దేశవ్యాప్తంగా పది కేంద్రాలు మాత్రమే ఉండేవి. ఇక ఇప్పుడు ప్రభుత్వ,ప్రైవేటువి కలిపి 250కి పైగా ఉన్నాయి. దృశ్య, శ్రవణ మాధ్యమం అయిన టీవీ 1965లో ఢిల్లీలో మొదలైంది. ఆతర్వాత అతి వేగవంతంగా అన్ని ప్రాంతీయ భాషల్లో వ్యాపించి విస్తృతంగా ఛానళ్లు వచ్చేశాయి.

ఈ మాధ్యమాలలో భాష మొదట శిష్టవ్యవహారికంలో ఉండేది. అదే ప్రామాణికమని పత్రికల్లో కూడా రాసేవారు. కానీ క్రమంగా ప్రజల మాటలకు చేరువ కావాలని, ప్రేక్షకులను ఆకర్షించాలని నియమ రహితంగా, వ్యాకరణ విరహితంగా, నిర్జీవంగా మర్చేసారు. మార్పు మంచిదే కానీ, అందరికీ ఆహ్వాన యోగ్యం అయ్యేటట్లు ఉండాలన్నది మర్చిపోయారు. మాతృభాషల అస్తిత్వాన్ని దెబ్బతీసే స్థాయికి వెళ్లిపోయారు. తెలుగులో ఉన్న పదజాలాన్ని వదిలేసి పరభాషలోని పదాలను కావాలని అరువు తెచ్చి అదే పనిగా వాడుతున్నారు. ఇందుకు పత్రికలు కొంతవరకు మినహాయింపు అని చెప్పలేం.

**ఆంగ్లభాషా వ్యామోహం**

పూర్వం తెలుగు భాష సంస్కృతమయమని, సంస్కృతం లేని తెలుగు వాడాలని అనేవారు. మన తెలుగు పదాలను ఏరికోరి వాడమని నియమం కూడా పెట్టేవారు. కానీ నేడు ఆస్థానాన్ని ఆంగ్లం ఆక్రమించింది. ఆంగ్లం నుంచి తీసుకొని వాడే పదాలు పూర్తిగా తెలుగును ఆక్రమించేస్తున్నాయి. లిఖిత మాధ్యమాలైన పత్రికల్లో కన్నా దృశ్య, శ్రవణ మాధ్యమాలలో అదుపు, పొదుపు లేకుండా ఉపయోగిస్తున్నారు. సమానార్థకాలైన తెలుగు పదాలు ఉన్నా ఆంగ్ల పదాలనే యథేచ్ఛగా వాడేస్తున్నారు. దాంతో మన భాష మనది కాకుండా పోతుంది.

ఇక వ్యాకరణం గురించి ఆలోచిస్తే– భాషకు సమగ్ర రూపాన్ని ఇచ్చే సంధులు, సమాసాలు, జంట పదాలు, సామెతలు, జాతీయాలు, విభక్తులు అన్నీతారుమారై పోతున్నాయి. ఆంగ్ల పదానికి తెలుగు విభక్తి చేరుస్తున్నారు. తెలుగు ఆంగ్లం కలిపి జంటపదాల్ని ప్రయోగిస్తున్నారు. వాక్యాన్ని ఆంగ్ల పదాలతో నింపి గ్రామాలలో, పట్టణాలలో ఉండేవారికి, చిన్నారులకు కూడా నిజమైన తెలుగుభాష అంటే ఆంగ్లంతో కూడిన తెలుగే అని నిఖార్సుగా బోధిస్తున్నారు.

ఇక ఈ రంగంలోకి వచ్చేవారికి ఒకప్పుడు భాషా జ్ఞానం అపారంగా ఉండేది. నార్ల వెంకటేశ్వరరావు, చక్రపాణి, తాపి ధర్మారావు వంటి పెద్దలెందరో ఆంగ్లపదాలకు సమానార్థకాలైన తెలుగు పదాలను కనిపెట్టి మరీ ప్రయోగిస్తే... నేటి పత్రికాధిపతులు, టీవీ యాజమాన్యాలు, అందులో పనిచేస్తున్న పాత్రికేయులు తెలుగు పదాలను వదిలేసి ఆంగ్లపదాల వెంట పరుగులు తీస్తున్నారు. పత్రికల్లో, టీవీలలో పతాక శీర్షికలకు కూడా అరువుభాషనే వాడుతున్నారు.

**సంధాన కర్తలు – భాష**

దృశ్య శ్రవణ మాధ్యమమైన టీవీలలో సంధాన కర్తల పాత్ర చాలా ప్రధానమైంది. అందరికీ తెలిసిన భాషలో చెప్పాలంటే యాంకర్ పాత్ర చాలా కీలకం అన్నమాట. యాంకర్ కు భాషా నైపుణ్యం, విషయ పరిజ్ఞానం, ఉచ్ఛారణపై మంచి పట్టు ఉండాలి. వీటిలో ఏ ఒక్కటీ లేకపోయినా మంచి వ్యాఖ్యాతగా రాణించలేరు. నేడు మనం టీవీలలో చూస్తున్న వ్యాఖ్యాతల్లో చాలా మందికి వీటిలో ప్రధానమైన భాషపై సరైన అవగాహన ఉండడం లేదు. ఆహార్యం మీద పెట్టిన ధ్యాస భాషపై పెట్టడం లేదు. అవకాశాలు పెరిగే కొద్దీ శ్రమించి భాషా నైపుణ్యాలను పెంచుకోవడం లేదు. వ్యాఖ్యాత భాషా విధానం పేలవంగా ఉంటే కార్యక్రమం రక్తి కట్టదు. చెప్పాలను కున్న విషయం ప్రేక్షకులకు చేరదు. కనిపించే దృశ్యాన్ని ప్రేక్షకులకు చేరవేయడానికి అనువైన భాషను ప్రయోగించాల్సిన వ్యాఖ్యాత అందుకు తగిన పదజాలాన్ని వాడకపోతే కార్యక్రమాన్ని నిర్వహించే నిర్మాత నుంచి, స్క్రిప్టు రాసిన రచయిత నుంచి, దృశ్యాలు సేకరించిన కెమెరామెన్ నుంచి, ఎడిటింగ్ చేసిన ఎడిటర్ వరకు అందరు చేసిన శ్రమ వృధా అయిపోతుంది.

అయితే కేవలం యాంకర్ ను మాత్రమే తప్పు పట్టి మిగిలిన వారిని వదిలేయలేం. ఒక కార్యక్రమంలో భాష విషయంలో అందరూ శ్రద్ధ పెట్టినప్పుడే మాతృభాషలో ఆ వార్తకానీ కార్యక్రమం కానీ ప్రేక్షకులకు చేరుతుంది. అంటే టీవీలలో తెలుగు భాషను కాపాడాలంటే ఛానళ్ల యాజమాన్యం నుంచి యాంకర్ వరకు బాధ్యత ఉందన్నమాట.

## సమకాలీన తెలుగుభాషా పరిస్థితి

"ఒకతరం తమ భాషను తర్వాతి తరానికి వారసత్వంగా అందించే స్థితిలో లేనప్పుడు ఆ భాష తీవ్ర ప్రమాదంలో పడినట్టే" నని ఐక్యరాజ్య సమితి యునెస్కో నివేదికలో పేర్కొంది. క్రమక్రమంగా తెలుగు ఆ దుస్థితికి చేరుకుంటుందని భాషావేత్తలు, అభిమానులు చెప్తునే ఉన్నారు. అందుకు ఇంకొద్దిగా ఆజ్యం పోస్తున్నట్లు వ్యవహరిస్తున్నాయి తెలుగు ప్రసార మాధ్యమాలు. మనకు తెలియకుండానే భాషను హననం చేసే స్థితిని కల్పిస్తున్నాయి. ఒకప్పటి తెలుగు వర్ణమాలలోని 56 అక్షరాల్లో కొన్ని కనుమరుగై పోయాయి. నేడు తెలుగు భాష కు కూడా పెనుముప్పు ఉందనిపిస్తోంది. పాఠశాల స్థాయి నుంచి తెలుగు నేర్చుకోని వాళ్లు, తెలుగు పదాలకు అర్థాలు తెలియని వాళ్లు, తెలుగు వాక్యాలు సరిగా రాయడం, మాట్లాడడం రాని వాళ్లు తెలుగు ప్రసార మాధ్యమాల్లోకి వచ్చేస్తున్నారు. ముందే చెప్పుకున్నట్లు వాళ్లు తెలుగు, ఇంగ్లిష్ కలిపి టెంగ్లిష్ రాస్తున్నారు. తెలుగు రాని యాంకర్లు, మాతృభాషా పదాలను కూడా సరిగా ఉచ్చరించడం రాని సంధానకర్తలు వాటినే బట్టీపట్టీ లేదా ప్రామ్ టర్ ద్వారా చదివేస్తున్నారు, చెప్పేస్తున్నారు. "ఎవరికి రాయడం రాదో వారు స్క్రిప్టు రాసినట్లు, ఎవరికి మాట్లాడడం రాదో వారు ఇంటర్వ్యూ చేసినట్లు" అనే నానుడి నేడు నిజం అయిందనిపిస్తుంది.

ప్రేక్షకులను ఆకర్షించడానికి, టీఆర్పీ రేటును పెంచుకోడానికి ఛానళ్ల యాజమాన్యాలు ఇవేవి పట్టించుకోవడం లేదు. ఈ ప్రమాదకరమైన పరిణామంలో విచిత్ర పద ప్రయోగాలు తెలుగు భాషగా సామాన్య వ్యవహారంలోకి వెళ్లిపోతున్నాయి. ప్రేక్షకులు ముఖ్యంగా తెలుగు యువతీ యువకులు ఆ భాషనే తమ మాతృభాషగా భావించి మాట్లేడేస్తున్నారు. ఇంకొంత కలగలిపి సొంత ప్రయోగాలు చేస్తున్నారు. ఇక గ్రామాల్లో ఉన్న సామాన్య ప్రేక్షకులు కూడా ఈ ప్రసార మాధ్యమాల భాషలో పడి, ఇదే ప్రమాణిక భాషగా భావించి అనుకరించడానికి ప్రయత్నించడమే కాదు, మాట్లాడుతున్నారు కూడా. ఇది నేటి తెలుగు భాషకు ప్రసార మాధ్యమాల ద్వారా పట్టిన దుస్థితి.

## ప్రసార మాధ్యమాల భాధ్యత

శ్రవణ శుభగమైన భాష మన తెలుగు. మరి అటువంటి భాష పాలకుల నిర్లక్ష్యం, ప్రపంచీకరణ ప్రభావం, ఆంగ్లభాషపై వ్యామోహం, కొత్తతరం నిరాదరణ, ప్రసార మాధ్యమాల అశ్రద్ధ వలన ఆందోళన కలిగించే స్థితికి చేరింది. ఇదే ఒరవడి కొనసాగకుండా చూడాల్సిన బాధ్యత ప్రసార మాధ్యమాలపై చాలానే ఉంది.

వార్తా పత్రికల్లో బాగా రాసేవారిని వారికి మంచి పెన్నుంది అంటారు. అదే టీవీలలో అయితే మంచి పలుకుంది అంటారు. అందుకు ఈ రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరు భాషకై చిత్తశుద్ధితో పనిచేయాలి. తెలుగును కాపాడేందుకు కంకణం కట్టుకోవాలి. తెలుగు ఇప్పటికిప్పుడు కొడిగట్టే దీపం కాకపోవచ్చు, కానీ దీపానికి కొంత తైలం చేర్చి ఎప్పటికీ అఖండజ్యోతిలా వెలిగించాల్సిన బాధ్యత ఈ రంగాల్లో పనిచేసే ప్రతి ఒక్కరి మీదా ఉంది.

ఛానల్స్ నిజంగా భాష విషయంలో తమ ధోరణి మారాలని ఒప్పుకొని మారడానికి ప్రయత్నించాలి తప్ప వాటిని ఎవరో ఒకరు మార్చాలని ప్రయత్నిస్తే మారేవికావు. జనం భాషలోనే ప్రసారాలు అందిస్తున్నామా అని ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. అప్పుడే దిద్దుబాటు మొదలవుతుంది. భాష మీద కనీస స్థాయిలో అయినా పట్టు ఉన్న వాళ్లకే పాత్రికేయవృత్తిలో అవకాశం ఇవ్వాలి. ఇక వ్యాఖ్యాతల విషయంలో అందానికి కొంత ప్రాధాన్యత ఉన్నా ఉచ్చారణ, భాషపై పట్టు ఉన్నవాళ్లకే అవకాశాలు ఇవ్వాలి. ప్రేక్షకులకు అర్థమయ్యే తేలిక పదాలతో, తక్కువ పదజాలంతో వ్యాఖ్యాత మాట్లాడగలగాలి. అలా ఆయా ఛానళ్ల యాజమాన్యాలు తర్ఫీదు ఇవ్వాలి.

**ప్రసార మాధ్యమాలు ముఖ్యంగా టీవీలు భాష విషయంలో నిబంధనలు ఏర్పరుచుకొని పాటించాలి.**

1. కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు తెలుగులోనే సాగాలి.
2. భాషా శైలిలో కూడా మార్పు రాకూడదు.
3. కనిపించే దృశ్యానికి అనుకూలమై, ఎక్కువ మంది తెలుగువారికి అర్థమయ్యే భాషనే ప్రయోగించాలి.
4. రచయిత రాసే స్క్రిప్టులో కాని, వ్యాఖ్యాత మాట్లాడే ఉచ్చారణలో కానీ దోషాలు ఉండకూడదు.
5. ఉద్యోగస్తులు, వ్యాఖ్యాతల ఎంపికలో యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
6. భాషపైనే ఆయా ఛానళ్లు బతికి బట్టకడుతున్నాయన్న విషయాన్ని మర్చిపోకుండా, తెలుగు భాషకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.

ఇలాంటి పలు నియమ నిబంధనలు ఏర్పరచుకొని పాటించాలి. ప్రసార మాధ్యమం అనేది పరిమితుల్లేని వ్యవస్థ అయినప్పటికీ భాష విషయంలో పరిమితులు తప్పనిసరి.

**ఉపయుక్త గ్రంథ సూచి**


1. కృష్ణమూర్తి, భద్రిరాజు (సంపా.). **తెలుగు భాషా చరిత్ర**. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
2. చక్రధరరావు, లంకసాని. **తెలుగు వ్యుత్పత్తి కోశము**. విశాఖపట్నం: ఆంధ్ర విశ్వకళా పరిషత్తు.

3. **తెలుగు పత్రికలు ప్రసార మాధ్యమాల భాషాస్వరూపం**. 2016. హైదరాబాదు: తెలంగాణ సారస్వత పరిషత్తు.
4. ప్రతాపరెడ్డి, సురవరం. **సురవరం ప్రతాపరెడ్డి వ్యాసావళి**. హైదరాబాదు: తెలంగాణ సారస్వత పరిషత్తు.
5. భావ నారాయణ, తోట. **టి. వి. జర్నలిజం.**
6. NWMI – summery of Hyderabad chapter – 2005, Andhra Pradesh.
7. CNN –Media language guide lince.
8. Ahn Durant, Marina lamburan – **Language & media –** 2009.
9. Lev Manovich – The Language of new Media –2001.

*****

# 14. ప్రసార మాధ్యమాలలో తెలుగు భాష – ఆధునికీకరణ

డా. లింగాల మంగమ్మ, డా. నూనావత్ రాంబాబు.
పోస్టు–డాక్టొరల్ పరిశోధకులు, తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం.

**పరిచయం :**

క్రీ.శ. 1900 నుంచి తెలుగు భాష వ్యవహారికం పేరుతో పరిణమిస్తూ వస్తున్నది. ఈ పరిణామంలో గ్రాంధికం, సరళ గ్రాంధికం, వ్యావహారికం, శిష్ట వ్యావహారికం, ఆధునికం, అనంతర ఆధునికం అనేవి ఆయా దశలలో, ఆయా పదాలలో భాషకు పెట్టుకున్న పేర్లు. ఆయా దశలకు, ఆయా వాదాలకు కారణం భాషలో వస్తున్న మార్పులు. ఈ మార్పులు ఆధునికీకరణపై ఆధారపడి వచ్చినవే. సమాజం, సంస్కృతి మారుతున్నప్పుడు భాషలో ఆధునికీకరణ జరగడం ఒక నిరంతర ప్రక్రియ. భాషాభివృద్ధి కూడా ఆధునికీకరణలో నిరంతరం కొనసాగుతున్న ప్రక్రియ.

భాష వివిధ మాధ్యమాల ద్వారా సమాజ అవసరాలను తీరుస్తుంది. ఈ మాధ్యమాలు అనేక విధాలుగా ఉంటాయి. ప్రస్తుతం సాంప్రదాయక మాధ్యమాలతోపాటు ఎలక్ట్రానిక్ మాధ్యమాలు కూడా ప్రజా ఉపయోగంలోకి వచ్చాయి. ఇవి చాలా శక్తివంతమైనవే కాక, వేగవంత మైనవికూడా. అయితే ఒక్కో దానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ప్రస్తుతం వైజ్ఞానిక, సాంకేతిక యుగంలో మానవుడు జరుగుతున్నసమాచారాన్ని తెలుసుకోడానికి ప్రధానంగా పత్రికలు, రేడియో, దూరదర్శన్, ఇంటర్నెట్ ఈ మధ్య ఆధునిక సమాచారాలైన ఫేస్ బుక్, వాట్సప్, ట్విట్టర్ వంటి వాటిపై ఆధారపడుతున్నాడు. ఇవి మానవ జీవంతంలో బాగా పెనవేసుకుపోయాయి. వైజ్ఞానిక, సాంకేతిక పరిజ్ఞానం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో ఆ పరిజ్ఞానాన్ని ప్రజా బాహుళ్యానికి వేగంగా అందించే కమ్యూనికేషన్ మీడియాను ప్రసార మాధ్యమాలు అంటాం. భాష ఆధునికీకరణ సమాజ ఆధునికీకరణపై ఆధారపడి ఉంది. అభివృద్ధి చెందిన సమాజంలోని అన్ని అంశాలను అభివృద్ధి చెందుతున్న సమాజంలోని భాష వ్యక్తం చేయగలిగిన స్థితిని సాధిస్తే అది ఆధునికీకరణ అవుతుంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఆధునికీకరణలో భాగంగా భారతదేశాన్ని డిజిటల్ ఇండియాగా చేయాలనే సంకల్పంతో ఉంది. ఇది కూడా ఆధునికీకరణలో భాగమే. ప్రస్తుతం పత్రికా ప్రసార మాధ్యమంలోని తెలుగు భాషా ఆధునికీకరణను తెలియజేయడమే ఈ పత్ర ఉద్దేశం.

ఆధునికీకరణ విషయంలో ప్రసార మాధ్యమాలు అనుసరిస్తున్న పద్ధతులు వేరుగా ఉన్నాయి. కొంతమంది పండితులు తెలుగులో శాస్త్ర విషయాలను వివరించవలసి వచ్చినప్పుడు ప్రాచీనులు అనుసరించినకొన్ని పద్ధతులను పునరాలోంచి కొనసాగించడం అవసరమని భావిస్తున్నారు. కంప్యూటర్లు

వాడుకలోకి వచ్చిన తర్వాత ప్రింటింగ్ విషయంలోగాని, ప్రాసెసింగ్ విషయంలోగాని ప్రాచీన అర్వాచీన భాషల్లో సామాగ్రిని మెరుగుపెట్టి ఆధునిక భాషా పరిశోధకులకు, ఆధునిక భాషా బోధకులకు అనువైన విధంగా తెలుగు లిపి, శబ్దజాలాన్ని మలుచుకోవాలని ఒత్తిళ్ళు తెస్తున్నారు. అంతర్జాతీయ భాషల పోకడల విధానం నేపథ్యంలో తెలుగు భాషను ఆధునికీ కరించుకోవాలనే తపన పరిశోధకుల్లో తీవ్రతరమవుతున్నది. ఇది ఉద్యమ స్ఫూర్తిని దాల్చింది.

**తెలుగు భాష ఆధునికీకరణ – ఉద్యమ స్ఫూర్తి :**

క్రీ.శ. 1900 నాటికి తెలుగు భాష ఆధునికీకరణకు ఉద్యమ స్ఫూర్తి దాల్చింది. ఈ ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు సారథ్యం వహించారు. సామాజిక, రాజకీయ రంగాలు, వార్తాపత్రికలు, సృజనాత్మక సాహిత్య ప్రక్రియలు – నవల – కథానిక – వ్యాసం – జీవిత చరిత్రలు మొదలైనవి, రేడియో, సినిమా మొదలైన సాంకేతిక రంగాలు తెలుగు భాష ఆధునికీకరణ ఉద్యమంలో భాగస్వామ్యం వహించాయి. భాషా సంస్థలు, సాహిత్య సంస్థలు అందుకు దోహదం చేశాయి. నూతన పాఠ్య ప్రణాళికలు, పాఠ్య గ్రంథాలు రూపొందాయి. ఆధునికుల అభిరుచులు, అవసరాలు తీర్చే విధంగా రచనలు, ప్రసార మాధ్యమాలు వచ్చాయి. మానవ జీవన విధానానికి, సమాజ నాగరకతకూ, ఆధునికతకు అవినాభావ సంబంధాలు ఉంటాయి. ఆధునికత మొదట నగర జీవన విధానంలో పుడుతుంది. తర్వాత ఇతర ప్రాంతాలకు విస్తరిస్తుంది. ప్రసార సాధనాలు ఆధునికతను విస్తరించడానికి కారకాలు అవుతాయి.

భాషా నిర్మాణంలో కాలాన్ని అనుసరించి ఎన్నో మార్పులు జరుగుతాయి. జరిగిన మార్పులను దృష్టిలో పెట్టుకొని ఆయా కాలాలలో ఆయా భాషా రూపాలు ఆధునికీకరణ ప్రక్రియలో ప్రామాణికం అవుతాయి. ఒకనాడు ఉన్న ప్రామాణికం ఆ తర్వాత కాలంలో ప్రామాణికం కాకపోవచ్చు. గతంలో అప్రామాణికం అనుకొన్న భాష ఆధునిక కాలంలో ప్రామాణికం కావచ్చు. ఆయా కాలాల్లోని సామాజిక అంశాలను బట్టి భాషా ప్రమాణాలు మారతాయి.

**తెలుగుభాష ఆధునికీకరణ –మౌలికాంశాలు:**

భాష ప్రామాణికం విషయంలో కొన్ని భాషా లక్షణాలను గుర్తించవచ్చు. ఈ లక్షణాలే భాష ఆధునికీకరణకు మౌలికాంశాలు అవుతాయి

- సమాజాలు అభివృద్ధి చెందుతున్నప్పుడు ఏర్పడే ఆధునిక భావజాలాన్ని ఆవిష్కరించడానికి ఆధునిక భాషా పదాలు ఉపయోగ పడతాయి. ఆధునిక భాషా పదజాలంలో తెలుగుకూ అన్యభాషా పదాలకూ భేదం సన్నగిల్లుతుంది.

**ఉదా :** కంప్యూటర్ విజ్ఞాన శాస్త్రంలో : కంప్యూటర్, సిస్టం, విండోస్, లేజర్ ప్రింటర్, ఆపరేటింగ్ సిస్టం, ఎంఎస్ ఆఫీస్ మొదలైనవి.

సినీ రంగంలో : హౌస్ ఫుల్, ప్లాప్, డబ్బింగ్, టాప్, హిట్, బాక్సాఫీస్ మొదలైనవి.

పత్రికా రంగంలో : వ్యాపార ప్రకటనలు – ధమాకామేల్, డిస్కౌంట్ సేల్, భారత్ మేరా మహాన్,బై వన్ ఫ్రీ వన్ మొదలైనవి.

- ఆధునికీకరణ సాంకేతిక విప్లవంతో ముడిపడి ఉంటుంది. సాంకేతికంగా సమాజం అభివృద్ధి చెందుతున్నప్పుడు సమాజ అవసరాలు మారుతుంటాయి. వాటికి అనుగుణంగా భాష ఆభివృద్ధి చెందుతుంది. భాషాభివృద్ధే ఆధునికీకరణ
- ప్రజల ప్రయోజనాలను కాపాడే పత్రికలు తమదైన భాషాశైలిని ఉపయోగిస్తాయి. పదజాలంలో సృజనాత్మకత ఉంటుంది. పత్రికలు ఉపయోగించే ఈ భాషే రాను రాను (ఆధునిక) ప్రమాణిక భాష అవుతుంది.
- ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని దిగుమతి చేసుకోడానికి వీలైన అనువాద విధానంలో అవసరమైన నూతన సాంకేతిక పద్ధతులు ఆధునికీకరణలో భాగం అవుతాయి. అందుకుగాను ఎలక్ట్రానిక్ మాధ్యమంలో నిఘంటువులు, పదకోశాలు రూపొందాలి, సాంకేతిక వనరులు పెరగాలి.
- భాషా బోధనలో ఆధునికీకరణ జరగాలి. ఎలక్ట్రానిక్ మాధ్యమంలో జరిగే బోధన భాష ఆధునికీకరణకు తోడ్పడుతుంది.
- ఆధునికీకరణలో పత్రికల పాత్ర, భాషా సంస్థల పాత్ర కీలకమైంది. భాషా సంస్థలకు దుస్థితి రాకుండా చూస్తే ఆధువంకీకరణను ఆహ్వానించినట్లవుతుంది. ఎన్నో సదస్సులు, చర్చాగోష్ఠులు జరగాలి. భాషలోని మౌలికత దెబ్బ తినకుండా తెలుగులో స్వతంత్ర రచనలు, పరిశోధనలు జరగాలి. అలా జరిగినప్పుడే ఆయా కాలాల్లోని ఆధునికత ఎంతో తెలుస్తుంది. అంతేగాక ఆధునికీకరణ రూపాల్లో ఏకరూపత, స్థిరత్వం ఉంటుంది.

**ప్రసార మాధ్యమాల్లో (పత్రికలు) తెలుగు భాష - ఆధునికీకరణ:**

తెలుగు భాష ఆధునికీకరణ సమాజ ఆధునికీకరణపై ఆధారపడి ఉంది. అభివృద్ధి చెందిన సమాజంలోని అన్ని అంశాలను ఆభివృద్ధి చెందుతున్న సమాజంలోని భాష వ్యక్తం చేయగలిగిన స్థతిని సాధిస్తే అది ఆధునికీకరణ అవుతుంది. భాష ఆధునికీకరణ, ప్రామాణికీకరణ, భాషాభివృద్ధి కొందరు వ్యక్తుల వల్లగాని, ప్రభుత్వ ఆదేశాల వల్లగాని అన్ని సందర్భాల్లోనూ సాధ్యంకాదు. అయితే ఈ ఆధునికీకరణలో ప్రసార మాధ్యమాల పాత్ర మాత్రం విశిష్టమైంది.

భాష ఆధునికీకరణలో సమాజంలోని ప్రయోగరంగాల్లో దైనందిన వ్యవహారం, విద్యారంగం, పరిపాలన రంగం, సాహిత్యం, కళాపోషణ, సృజనాత్మకం మొదలైన రంగాలు ఒక ఎత్తు, పత్రికలు, రేడియోలు, ఆడియోలు, వీడియోలు, టీవీ ఛానళ్ళు, సినిమాలు, వరల్డ్ వైడ్ వెబ్ లు మొదలైన ప్రసార సాధనాలు మరో ఎత్తు. ఈ రెండు పరస్పరం ప్రభావాన్ని చూపినా ప్రసార సాధనాల ప్రభావం శక్తివంతమైంది. ప్రసార సాధనాల్లో

పత్రికలు మొదలైనవి రాసే భాషను, టీవీలు, సినిమాలు మొదనైనవి మాట్లాడే భాషను ప్రభావితం చేస్తాయి. ఆధునికీకరణ విషయంలో  ప్రసార మాధ్యమాల ఫలితాలు వేగవంతంగా కనిపిస్తాయి.

ఆధునిక సమాజంలో పరిపాలన, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు విస్తృతమై సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చాయి. అయితే సమాజంలో వివిధ కుల, వర్గ, వృత్తివిద్య వంటి స్థాయీ భేదాల్లో వైవిధ్యం ఉన్నందువల్ల భాషలో ప్రామాణికత అవసరమైంది. ఈ ప్రామాణికతకు విస్తృత వ్యాప్తి కలిగించే వాటిలో ప్రసారమాధ్యమాలు చేస్తున్న కృషి కీలకమైంది. శాస్త్రవిజ్ఞానం పెరిగినప్పుడు దాన్ని ప్రజలకు అందించే కృషిలో ప్రసార మాధ్యమాలు అనుసరించే పద్ధతుల్లో ఆధునికత కనిపిస్తుంది. ఆధునికత అంటే అభివృద్ధి చెందిన సమాజంలోని శాస్త్ర సాంకేతిక అంశాలు అభివృద్ధి చెందుతున్న సమాజంలోకి తేవడమే అని చెప్పవచ్చు. భాష ఆధునికీకరణ కోసం ప్రసారమాధ్యమాలు అనుసరించే పద్ధతులలో కొత్త భావనలకు అనుగుణమైన కొత్త పదాలను సృష్టించడం, విస్తృత వ్యాప్తి కలిగించడం ముఖ్యమైంది.

శాస్త్ర సాంకేతిక రంగాల్లోనూ పరిశోధన రంగంలోనూ కొత్త భావనలు, ఆలోచనలు వచ్చినప్పుడు కొత్త పదాల సృష్టి ఏర్పడుతుంది. ఏ సమాజంలో ఈ సృష్టి జరుగుతుందో ఆ సమాజం ఆధునికీకరణ పొందుతుంది. తెలుగు భాషా సమాజంలో ఈ ఆధునికీకరణ ప్రక్రియ ఎన్నో పద్ధతుల ద్వారా జరుగుతుంది. ప్రసార మాధ్యమాలు ఈ ఆధునికీకరణ ప్రక్రియలో పదసృష్టికోసం ఎన్నో పద్ధతులను అనుసరించి నూతన పదాలను విస్తృత వ్యాప్తిలోకి తెస్తున్నాయి. ఈ ప్రయత్నంలోనే ఈనాడుపదకోశం, పత్రికాభాష నిఘంటువు, పత్రికా రచయితల పదకోశం మొదలైన నిఘంటువులే కాక ఆయా పత్రికలలో నూతన పదసృష్టికి సంబంధించిన అంశాలు/కాలమ్స్ ప్రచురించడం జరుగుతున్నది.

**పత్రికారంగంలో  తెలుగు భాషా పదాల ఆధునికీకరణ:**

ముఖ్యంగా పాత్రికేయులు పదసృష్టికి అనుసరించిన ఈ కింది వివిధ పద్ధతుల్లో ఆయా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య మొదలైన కారణాల వల్ల ఆధునికీకరణ పొంది కొన్ని కొన్ని పదాల అర్థాలలో మార్పులు రావడం కూడా మనం మనించవచ్చు. పత్రికలు సృష్టించిన పదాలు ప్రామాణికమయ్యాయి. వాటిల్లోని కొన్ని ఆధునికీకరణ పదాలు ఇలా ఉన్నాయి.

- ❖ ఆంగ్ల పదరూపాలు మారకపోయినప్పటికీ తెలుగు అనువాద పదాలు మారిపోయాయి. కొన్ని పదాలు పూర్తిగా నశించాయి. వాటి  స్థానంలో కొత్తపదాలు చోటు చేసుకున్నాయి. భాషకున్న అంతరరూపం మారనప్పటికీ బాహిర రూపంలో నవ్యత అనగా ఆధునికీకరణ కనబడుతుంది.

  **ఉదా :**

| ఆంగ్లపదం | పూర్వ తెలుగు పదం |
|---|---|
| **ఆధునికీకరణ తెలుగు పదం** | |
| Aero plane | వాయువిమానం |
| విమానం | |
| Cash | రొక్కము |
| నగదు | |
| Fire services | నీటియంత్రమునవారు |
| అగ్నిమాక దళం | |
| Foundation | పునాదివేయుట |
| శంకుస్థాపన | |

మరికొన్ని తెలుగు భాషా పదాలు ఆధునికీకరణ రూపంలో కనిపంస్తున్నాయి.

Summit Meeting – శిఖరాగ్ర సమావేశం, Five Year Plan – పంచవర్ష ప్రణాళిక, Emergency – అత్యయిక పరిస్థితి, Three Language Formula – త్రిభాషా సూత్రం, National Integration Council – జాతీయ సమగ్రతా మండలి, Fast unto death – ఆమరణ నిరాహార దీక్ష, Death Statement – మధ్యాహ్న భోజన పథకం, Tenancy Act – కౌలుదారీ చట్టం, Small Farmers – మరణ వాఙ్మూలం మొదలైనవి.

❖ **ఒక పదానికి ఉన్న అర్థాన్ని విస్తృత పరచడం.**

**ఉదా** : Release – ఖైదీలను విడుదల చేయడం, ప్రకటన విడుదల చేయడం, ప్రచురణలు విడుదల చేయడం, సరుకు విడుదల చేయడం

Reserves – నీటి నిలవలు, నిధి నిలవలు, సరుకు నిలవలు, ధాన్యం నిలవలు

Demand – కీరిక, గిరాకీ మొదలైనవి.

❖ **ప్రస్తుతం వ్యవహారంలోలేని అర్థాల స్థానంలో ఆధునిక అర్థాలను కల్పించడం.**

ఆకాశవాణి– Radio, ఇందనం – Fuel, క్షమాభిక్ష – Pardon, సచివాలయం – Secretariat, రాక్షస చర్యలు – Atrocities, ఆకాశకన్య – Air-hostess, భగీరథ ప్రయత్నం – Herculean task మొదలైనవి.

❖ **కొత్త భావాలకు పాతమాటలతో అర్థస్ఫూర్తి కలిగించడం.**

దీనినే అన్యభాషాగత పదానువాదం అంటారు. మూలభాషను అనుసరించి లక్ష్యభాషలోని నూతన పదాలను సృష్టించడాన్ని పదానువాదం అంటారు. ఇందులో కొన్ని భావాలు వ్యవహారంలో బాగా ప్రచారం పొందిన తర్వాత భావానువాదంగా రూపొందుతాయి.

Smuggled goods – దొంగ సరుకు, Black marketing – దొంగ వ్యాపారం – నల్లబజారు, Illegal Liquor – దొంగసారా, Magnifying glass – భూతద్దం, Dearness Allowance – కరువు బత్తెం, Cold war – ప్రచ్ఛన్న యుద్ధం, Space ship – రోదసీనౌక, Astronaut – వ్యోమగామి మొదలైనవి.

- **ఇంగ్లీషు, ఇతర భాషా పదాలను తెలుగు లిపిలో రాయడం.**

నూతన భావాలను తెలపాల్సినప్పుడు మూలభాషా పదాలను యదాతథంగా లిప్యంతరీ కరించుకొని తెలుగు భాషలోకి చేర్చుకోవడం తెలుగు భాషా ఆధునికీకరణలో భాగమే.

ఉదా : కాలమ్స్, బ్యానర్, హైకోర్టు, రాకెట్, రేడియో, స్టెతస్కోపు, బెయిల్, రోబోట్, బిల్లు, కంప్యూటర్, పే–బిల్, పర్స్, బ్రోకర్, పేపర్ మొదలైనవి.

- **ఇతర భాషా పదాలకు తెలుగు ప్రత్యయాలు, తెలుగు పదాలకు ఇతర భాషా ప్రత్యయాలు వాడి నూతనత్వాన్ని సాధించడం.**

దబాయించు, ఫిరాయించు, తమాయించు, దగాకోరు, బనాయించు, ఉడాయించు, అబద్దాలకోరు మొదలైనవి.

- **మిశ్రమ భాషాపదాలు (మిశ్రమ సమాసాలు) వాడటం**

అనువాదానికి వీలుకాని పదాలతో, సంజ్ఞావాచకాలతో కలిసి మిశ్రసమాస రచన జరుగుతుంది. బిల్లు చెల్లింపు, ఫైల్ చేయు, టైప్ చేయు, పార్టీ ప్రక్షాళన, నోట్ చేయు, అణుబాంబు, బ్యాంకురుణాలు, విద్యుత్ బోర్డు, పోలింగ్ కేంద్రం , దొంగనోటు , బయటి రోగులు, బహిరంగ రహస్యం మొదలైనవి.

- **పౌరాణిక భావాలకు నూతన భావాలను ఆపాదించి ఉపయోగించడం. ఉదా :**

అక్షయపాత్ర, కురుక్షేత్రం, శకుని పాచికలు, రావణకాష్టం, ఊర్మిళనిద్ర, రామబాణం, కృష్ణరాయబారం, శుక్రనీతి.

- **సమయం లేదా కాలాన్ని అనుసరించి కొన్ని పదాలు సృష్టించడం .ఉదా :**

ఆరుద్ర పురుగులు – ఆర్ద్రకార్తెలో పుట్టే పురుగులు, విశాఖ జొన్నలు – వైశాఖ మాసంలో పండే జొన్నలు, అంబటి పొద్దు – అంబలి తాగేవేళ, వేగుచుక్క– తెల్లవారు జామున ఉదయించే చుక్క, పొద్దు తిరుగుడు పువ్వు –సూర్యునితో పాటు తిరిగే పువ్వు, దీర్ఘనిద్ర– మరణం, శాశ్వత నిద్ర మొదలైనవి.

- తెలుగు పాత్రికేయులు ఆంగ్లంలోని నుడికారాన్ని కూడా యదాతథంగా అనువదిస్తున్నారు. ఆంగ్లంలోని నుడికారాన్ని తెలుగులోకి అనువదించి ఆధునికీకరణను చేకూరుస్తున్నాయి.

ఉదా Bonded labor – వెట్టిచేకిరి, Bride- లంచం, Constitution – రాజ్యాంగం, Crisis – సంక్షోభం, Draft – ముసాయిదా, Far from truth – సత్యదూరం, Terrorist–ఉగ్రవాది మొదలైనవి.

తెలుగు దినపత్రికలు కొన్ని సాహిత్యం కోసం, భాష కోసం ప్రత్యేకంగా శీర్షికలు ఏర్పాటు చేస్తున్నాయి. వార్తా పత్రికలు వారాకొకసారి ఒక పుటనిండా తెలుగు సాహిత్యానికి సంబంధించిన అంశాల్నే ప్రచురిస్తూ తెలుగుభాష పట్ల పాఠకులకు సరైన అవగాహన, మక్కువ కలిగేలా చేస్తున్నాయి. తెలుగు భాష తెలుగు నేలమీదనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు భాషను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న విషయం మనం చూస్తున్నాం. అమెరికా, సింగపూర్ లాంటి విదేశాలల్లో కూడా తెలుగు భాషా కార్యక్రమాలు, ప్రపంచ తెలుగు మహాసభలు ఏర్పాటు చేసి తెలుగు భాషను యావత్ ప్రపంచానికి పరిచయం చేయడం తెలుగు భాషా ఆధునికీకరణ అనగా తెలుగు భాషాభివృద్ధిలో భాగమే.

"భాషకు సంబంధించిన అన్నికోణాలను సమగ్రంగా చర్చించే దినంగా అంతర్జాతీయ మాతృభాషా ఉత్సవం వివిధ దేశాలలో జరుగుతుందీనాడు. యునెస్కో 1999లో నిర్ణయించిన ఫిబ్రవరి 21న ప్రతియేటా అనేక దేశాలు అంతర్జాతీయ భాషాదినోత్సవంగా నిర్వహిస్తున్నాయి. తెలుగు ఏ భాష? అన్న ప్రశ్నకు ఉన్న అనేక సమాధానాల్లో తెలుగు భాష 'అంతర్జాతీయ భాష' అన్నది కూడా గుర్తించదగిన, విలువైన సమాధానం. తెలుగు కేవలం ఒక సమూహానికి, సమాజానికి, రాష్ట్రానికి సంబంధించిన భాష కాదిప్పుడు. తెలుగు అంతర్జాతీయ భాషగా విస్తరిస్తున్న తీరును విశ్లేషిస్తే ఆసక్తికరమైన అంశాలెన్నో వెలుగు చూస్తాయి. తదుపరి కార్యాచరణకు అవసరమైన ముడిసరుకుతో వివిధ దేశాల అనుభవాలు కనిపిస్తాయి. భాషలపై అంతర్జాతీయ దృక్పథం స్పష్టపరుస్తున్న అంశాలు రెండు. ఒకటి – తమ తమ దేశాలలోని ప్రజలందరిని బహు భాషా వ్యవహర్తలుగా మార్చడం తద్వారా భవిష్యదవసరాలు తీర్చగల మానవ వనరులవు తయారుచేసుకోవడం. రెండు – ఇందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధి చేయటం" అని భాషాభూషణం అనే పుస్తకంలో డా.పమ్మి పవన్ కుమార్ గారు తమ అభిప్రాయాన్ని పేర్కొన్నారు.

**అంతర్జాలలో తెలుగు భాష అభివృద్ధి:**

నేడు ఎంతగానో వేగవంతంగా విస్తరిస్తున్న కంప్యూటర్, ఇంటర్నెట్ మొదలైన సదుపాయాలను వినియోగించుకొని ప్రాంతీయ భాషలను అభివృద్ధి చేసుకునే దిశగా కృషి జరుగుతున్నది. కంప్యూటర్లు , ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలు మన నిత్య జీవితంలో ఒక భాగమయ్యాయి. ఈ పరిస్థితుల్లో తెలుగు భాష అభివృద్ధి ఎలక్ట్రానిక్ గానూ వెలగాలంటే తెలుగు భాషను ప్రపంచ భాషగా అభివృద్ధి చేయగల శక్తి ఒక్క సాంకేతిక రంగానికే ఉంది. స్వచ్ఛందంగా తెలుగు భాషపట్ల అభిమానం కలిగిన గణనీయమైన కృషి చేయడం కృషి చేయడం వల్ల సాంకేతికంగా చాలా సమస్యలను అధిగమించి కంప్యూటర్లలోనికి తెలుగును

తీసుకురాబడం, తెలుగులోనే కంప్యూటర్ల నిర్వాహక వ్యవస్థలు, తెలుగులో టైపు చేయడానికి ఇతరులు పంపిన తెలుగు సమాచారాన్ని చూడడానికి అవసరమయ్యే కంప్యూటర్ ఉపకరణాలు, యంత్రానువాద వ్యవస్థలు, భావ వ్యక్తీకరణకు వేదికలైన బ్లాగులు సమాహార ఒఊపికలైన 'బ్లాగు సంకలినులు', అంతర్జాలమనే సాహితీ వనంలో విరబూసిన కుసుమాలుగా భావించదగిన ఇ-తెలుగు పత్రికలు, నిరంతర వార్తా ప్రసారపు గూళ్ళైన వెబ్ న్యూస్ మేగజైన్స్, ఆధ్యాత్మిక పత్రికలు, కవుల-రచయితల రచనలు, అనునిత్యం కంప్యూటర్లకు సంబంధించిన సాంకేతిక విషయాలను తెలుగు భాషలో అందిస్తున్న వెబ్సైట్స్, బ్లాగులు, ప్రజలకు చేరవలసిన డిజిటల్ లైబ్రరీలు, అంతర్జాల నిఘంటువులు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చి తెలుగు భాషాభిమానుల ఆదరణతో దినదినాభివృద్ధి చెందుతున్నాయని ఖచ్చితంగా చెప్పవచ్చు.

**ముగింపు:**

ప్రసార మాధ్యమాలు నూతన పదసృష్టికి అనుసరిస్తున్న పద్ధతులు ప్రధానంగా తత్కాల అవసరాలను తీర్చడమనే అంశంపైనే ఆధారపడి ఉంటాయి. అందుకే సృష్టించిన వాటిలో కొన్ని పదాలు ఆమోదయోగ్యంగా ఉంటాయి. కొన్ని తిరస్కృతమవగతాయి. ఆమోదం పొందినవే ప్రామాణికం అవుతాయి. పై పద్ధతుల ద్వారా సృష్టించబడిన పదాలు ప్రామాణికమైనవే. ఇవే ఇతర రచనల్లో ప్రయుక్తమవగతాయి. అనువాదాల ద్వారా కూడా తెలుగు భాష ఆధునికీకరణ చెందుతున్నది. ప్రసార మాధ్యమాలు ఉపయోగించే భాషాశైలిలో నూతన పోకడలు కనిపిస్తాయి. నూతనత్వంలో భాషలోని పదజాలంతో పాటు వాక్యాలను ఎన్నుకొనే పద్ధతి, ప్రయోగించే తీరు వేరువేరుగా ఉంటాయి. ఈ ప్రయోగాలను అనుసరించి భాషలోని శైలుభేదాలు కూడా కనబడతాయి. ఈ భేదాలు శీర్షికల్లో, వార్తల్లో, సంపాదకీయాల్లో నూతనత్వాన్నిసంతరించుకుంటున్నాయి. ఈ నూతనత్వం కోసం ఉపయోగించే పద్ధతుల్లో  పాఠకులకు వెంటనే అర్థమయ్యే లక్షణాలు, భాషా నియమాల్లో వెసులుబాటుతనం, కొత్త కొత్త అభివ్యక్తీకరణలు ఉంటాయి. తెలుగు వికీపీడియా, బ్లాగులు, లేఖిని వంటి పరికరాలు, తెలుగు బ్లాగుల సంకలినులు, తెలుగు చర్చా వేదికలు, జీమెయిల్, ట్విట్టర్, ఫేస్ బుక్ వంటి ప్రముఖమైన సైట్లలోను, మొబైళ్లలోనూ, స్మార్టుఫోన్లలోనూ తెలుగులో సంభాషించుకాడానికి అసరమైన ఉపకరణాలు లభ్యమవుతున్నాయి.

**ఉపయుక్త గ్రంథసూచి**


1. కృష్ణమూర్తి, భద్రిరాజు (సం.). 2010 **తెలుగు భాషా చరిత్ర**. హైదరాబాదు : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
2. కృష్ణమూర్తి, భద్రిరాజు (సం.). 2000. **భాష-సమాజం-సంస్కృతి**. హైదరాబాదు : నీల్ కమల్ పబ్లికేషన్స్.
3. చంద్రశేఖర్, పగడాల. 2011. **తెలుగు దినపత్రికల భాష ఆదునికీకరణ**. సికిందరాబాదు: పగడాల పబ్లికేషన్స్.

4. తెలుగు భారతి (పరిశోధన వ్యాస సంకలనం). 2015. **3వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు**. విజయవాడ : కృష్ణాజిల్లా రచయితల సంఘం.
5. **తెలుగు భాష, నిర్మాణం, శైలి**. హైదరాబాదు : దూరవిద్యా కేంద్రం. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2006.
6. దక్షిణామూర్తి, పోరంకి. 1992. **భాష–ఆధునిక దృక్పథం. (వ్యాస సంపుటి).** హైదరాబాదు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
7. పవన్ కుమార్, పమ్మి. 2009. **భాషాభూషణం (భాషా వ్యాస సంపుటి).** హైదరాబాదు : హైదరాబాదు విశ్వవిద్యాలయం.
8. మంగమ్మ,లింగాల. 2011. **ఎఫ్.ఎం.రేడియో భాషలో కోడ్ స్విచ్చింగ్**. విజయవాడ చాందిని సాహితీ పబ్లికేషన్స్.
9. రామారావు, చేకూరి(సం.). 1997. **ప్రసార మాధ్యమానకోసం రాయడం, ప్రసార సాధనాల్లో భారతీయ భాషల నవీకరణ సమస్యలు – తెలుగు**. హైదరాబాదు : డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.
10. హరీష్ (గౌ. సం.) 2003. **మన చేరా అభినందన సంచిక**. ఖమ్మం : సాహితీ స్రవంతి.

*****

# 15.ప్రసార మాధ్యమాలు – తెలుగు భాషాభివృద్ధి

డా. బదుగుల వనిత
పోస్ట్ డాక్టరల్ ఫెలో, తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
<tvanithakrishna@gmail.com>

పత్రికలు కేవలం సమాచారాన్ని ఇవ్వడమేగాకుండా ఆలోచనలను రేకెత్తిస్తాయి. భాషాపరమైన, విషయపరమైన విజ్ఞానాన్ని అందిస్తాయి. కాబట్టి పత్రికలు ప్రచారసాధనాలుగానే గాక సాంఘిక ప్రయోజనాన్ని కల్గించేవిగా పేర్కొనవచ్చు.

పత్రికాభాష సామాన్యులకు కూడా అర్థమైయ్యే విధంగా ఉండాలి. కాలానుగుణంగా భాష మారుతుంది. ఈ విధంగా మారుతున్నప్పుడు కొత్త అవసరాలతో కొత్త ధర్మాలతో కొత్త బాధ్యతలతో స్వయం సమృద్ధమవుతుంది. ఇదే భాషాభివృద్ధికి మూలం. దీనిలో భాగంగా నూతనపదకల్పన, నూతనశైలీవిధానం వంటివి ప్రవేశపెట్టవచ్చు. కొత్త అవసరాలు వచ్చినప్పుడు నూతనపదకల్పన అవసరం. ఇందులో భాగంగా పదాల ఆదానం, పదాల సృష్టి జరుగుతుంది. ఆదాన పద్ధతి సులభం. అన్యదేశ్యాలను కొన్ని సర్దుబాట్లతో తెలుగులో చేర్చుకోవడం అనువాదకుడ్ని భాషాపరమైన, సాంస్కృతికపరమైన సవాళ్లకు గురి చేస్తుంది. విషయపరిజ్ఞానం,భాషాపరిజ్ఞానం, సృజనశక్తి, కలిగిన పాత్రికీయులు నూతన పదసృష్టి చేస్తారు. పాత్రికీయత(జర్నలిజం) ఒకప్పుడు దీక్షగా ఉండేది. అక్కడి నుండి వృత్తిగా మారింది. ఇప్పుడది ఉపాధిమాత్రమే.

నిజానికి గ్రామీన ప్రజలు మాట్లడే మాండలిక భాషలో కూడా కొన్ని అపురూపమైన మాటలున్నాయి. వాటిని సందర్భానుసారంగా పదకల్పన సమయంలో పునఃప్రవేశ పెట్టడం ఉత్తమోత్తమం. తెలుగులో సంస్కృత, ఉర్దూ, హింది మొదలైన ఇతర భాషా పదాలు తెలుగు మాటలే అన్నంతగా స్థిరపడ్డాయి.

అన్యదేశ్యాలను యధాతథంగా స్వీకరించడంలో తప్పులేదు. ఇది ఆధునికీకరణ క్రమంకూడా. తెలుగులో పదాన్ని సృష్టించే కృషి లుప్తం కాకూడదు అనే విషయాన్ని గుర్తించవలసింది.

ఇతరదక్షిణాది రాష్ట్రాల్లో భాషాభిమానం ఎక్కువ. అంతర్జాతీయవేదికల నుంచి కూడా తమిళం మాట్లాడడానికి సంకోచించరు. కొత్తగా ప్రవేశిస్తున్న పదాలకు తమిళ సమానార్థకాలను తయారు చేసుకొని విరివిగా వాడుతున్నారు.

ఇంగ్లీషు నుంచి వచ్చి చేరుతున్న పదాలను యథాతథంగా ఉపయోగిస్తూ వెళితే కొంతకాలం తర్వాత మనభాష మనది కాకుండా పోయే ప్రమాదం ఉంది. మనమాట, పలుకుబడి, వ్యవహారాలకు విఘాతం కలుగుతుంది. ఇంగ్లీషులోని వివిధ శాస్త్రాలను, విషయాలను తెలుగులోకి తర్జుమా చేసుకోవలసి వచ్చినప్పుడు సమానపదం యొక్క అవసరం ఏర్పడుతుంది.

ప్రచారసాధనాల విస్తృతి కారణంగా ప్రజలపై పత్రికల, టీవీల భాషాప్రభావం చాల ఉంది. తెలుగు భాషను ఖూనీ చేయడంలోనూ, భ్రష్టుపట్టించడంలో టీవి యాంకర్లు అగ్రస్థానంలో ఉన్నారనడంలో సందేహంలేదు. కనక ఇక్కడ భాషను సవరిస్తే ప్రజల్లో కూడా సవరించినవాళ్లమౌతాం.

పత్రికలోని ఉపసంపాదకుడు అర్థరాత్రి వేళ వడివడిగా వార్తలను అనువదిస్తూ అప్పటికప్పుడు కొత్తపదాన్ని ఆ క్షణంలో బుద్ధికి తోచిన రీతిలో ప్రయోగించి ప్రజలమీదకు సంధిస్తాడు. ఆ మరునాడు తాపీగా కూచోని ఆలోచించినప్పుడు ఇతరులకు అంతకంటే మెరుగైన పదం స్ఫురించవచ్చు. కానీ పత్రికలో వచ్చేసింది కనక ఆ పదమే ప్రజల్లోకి చొచ్చుకు వెళుతుంది. నిజానికి ఏ కొత్తపదమైనా మొదటిసారి విన్నపుడు చెవికి ఇంపుగా అన్పించదు. ప్రయోగానికి వీలుకాదనో, వినసొంపుగా లేదనో ఆ పదాన్ని తిరస్కరించటం సరికాదు. ఉపయోగిస్తూ ఉంటే అలావాటవుతుంది. వివిధ పత్రికలు నూతన పదాలు ఉపయోగిస్తున్నాయి.

ఉదా – వైఫై – నిస్తంత్రీజాలం
స్క్రాఫ్ బుక్–ఖాళీపుస్తకం
ప్రోటోకాల్ – శిష్టాచారం
ఫుడ్ సప్లిమెంటు – సంపూరకాహారం
ఫైలు – దస్త్రం
కంట్రాక్టర్ – గుత్తేదారు.
ఇంటర్నెట్ – అంతర్జాలం
ఫేస్ బుక్ – ముఖపుస్తకం, గ్రంథముఖి
అవుటర్ రింగ్ రోడ్ – బాహ్యవలయ రహదారి

**నూతనపదసృష్టికన్నా ముఖ్యమైన విషయం**

అనవసరంగా ఆంగ్లపదాలను ఉపయోగిండం మానుకోవాలి. అవసరమున్నా లేకున్నా ఆంగ్లపదాలను విరివిగా ఉపయోగిస్తున్నారు. దీన్ని మానుకుంటే తెలుగుభాషాభివృద్ధికి తోడ్పడినవాళ్లమౌతాం. ఉన్నపదాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి అనేదే ఇక్కడి సారం.

విధిలేని పరిస్థితుల్లో తప్ప అన్యదేశ్యపదాలను, అన్యదేశ్యశీర్షికలను వాడకూడదు. వాటి తుల్యరూపాలను లేదా సమాన అర్థాలను నిఘంటువులను చూసి సాధించవచ్చు. అన్యదేశ్యాలకు తెలుగులో ఉండే తుల్యరూపాలతో చమత్కార పూర్వకమైన శీర్షికలను రాయడానికి ప్రయత్నించాలి.

ఉదాహరణకు కొన్ని శీర్షికలను పరిశీలిద్దాం – **"రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన విద్య"**(నమస్తే తెలంగాణ) – దీన్ని – 'ఆవాసపాఠశాలల్లో నాణ్యమైన విద్య' –అంటే సరిపోతుంది.

**"బ్యాడ్మింటన్ కు పెరుగుతున్న క్రేజ్....**"– దీన్ని– 'బ్యాడ్మింటన్ కు పెరుగుతున్న ఆదరణ' అనవచ్చు.

**"తెరుచుకొన్న రాజమహల్ ప్యాలెస్ గేట్లు" ...**"(4–9–2016, నమస్తే తెలంగాణ) అనే శీర్షికను – 'తెరుచుకొన్న రాజమహల్ ద్వారాలు'లేదా 'తెరుచుకొన్నరాజగృహపుద్వారాలు' అని గానీ రాస్తే బాగుంటుంది.

**"టూరిజం స్పాట్ గా గాంధారి వనం" ...**"(4–9–2016, నమస్తే తెలంగాణ) అనే శీర్షికను – 'పర్యాటక ప్రదేశంగా గాంధారి వనం' అంటే సరిపోతుంది.

**"సిబ్బంది, మౌలిక వసతుల కల్పనపై ఫోకస్" ...**"(4–9–2016, నమస్తే తెలంగాణ) – అనే శీర్షికను 'సిబ్బంది, మౌలిక వసతుల కల్పనపై దృష్టి' అని రాయొచ్చు.

**"నగల దుకాణాలు టార్గెట్ గా చోరీలు"** (1–9–2016, నమస్తే తెలంగాణ)అనే శీర్షికకు బదులు – 'నగల దుకాణాలు లక్ష్యంగా చోరీలు'అనవచ్చు.

**"వివాదాస్పద కేసుల పరిష్కారం ఇక ఈజీ ...**"(1–9–2016, నమస్తే తెలంగాణ) అనే శీర్షికను 'వివాదాస్పద కేసుల పరిష్కారం ఇక సులభం' అని రాయొచ్చు.

"**శోభాయాత్ర రూట్ క్లియర్**" (నమస్తే తెలంగాణ .14–9–2016) – దీన్ని 'శోభాయాత్ర మార్గం సుగమం' లేదా – 'శోభాయాత్రకు మార్గం సుగమం'

**"ఔటర్ పై ప్రమాదాలకు బ్రేక్"** (నమస్తేతెలంగాణ14–9–2016) అనేదాన్ని– 'బాహ్యవలయ(ఔటర్రింగు)ప్రమాదాలనిలుపు లేదా బాహ్యవలయ(ఔటర్రింగు)ప్రమాదాలకు నిలుపు' వంటి విధంగా పెట్టుకోవచ్చు.

**తెలుగు పదాలున్నా ఇంగ్లీషు పదాలనే వాడుకుంటున్నాం.**

ఉదాహరణకు – "జలమండలిలో గురువారం పలువురు **ఎంప్లాయీస్** ఉద్యోగ విరమణ చేశారు". ఇక్కడ '**ఎంప్లాయీస్**' అనే పదం అనవసరం. 'ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేశారు'. అంటే తెలుగు భాషలో రాసినట్టుంటుంది.

**క్రియాపదాలను ప్రయోగించేటప్పుడు కొంత అవధానం అవసరం.**

ఉదాహరణకు – "తెలుగుయూనివర్సిటి, జూన్ 27: ....................దేశవ్యాప్తంగా జులై 11 వ తేదీన రైల్వే కార్మికులు **చేపట్టిన** ఒకరోజు సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ...."(27–6–16 నమస్తే తెలంగాణ)

ఇది జూన్ 27 న వచ్చిన వార్త. సమ్మె ఇంకా చేపట్టలేదు. '**చేపట్టిన**' అనడం వల్ల పాఠకులు కొంత తికమకకు గురౌతాడు. కనక '**చేపట్టనున్న/ చేపట్టబోయే**' అంటే సుఖంగా ఉంటుంది.

**పదాలను, పదబంధాలను నిర్మించేటప్పుడు కొంత జాగ్రత్త వహించాలి.**

మనం ఏ భాషనుండి పదాలను దిగుమతి చేసుకుంటున్నామో ఆ భాషాలక్షణాలను అనుసరించే దిగుమతి చేసుకోవాలి తప్ప మన ఇష్టం వచ్చినట్లుకాదు.

ఉదా– "భారత్ లో భవిష్యత్ కాలుష్య**భూతం దృశ్యం** ఇది"(నమస్తే తెలంగాణ– 27–6–2016)

'కాలుష్యభూతదృశ్యం' అనాల్సే తప్ప 'కాలుష్యభూతం దృశ్యం' అనకూడదు. ఎందుకంటే – ఇది సిద్ధసమాసం(సంస్కృత సమాసం). 'భూతస్యదృశ్యం' అనేది విగ్రహవాక్యం.ఇక్కడ విభక్తిప్రత్యయాలు లోపించి– 'భూతదృశ్యం' అనే సమస్తపదమౌతుంది(compound word).

"తెలుగు వర్సిటీ ఇన్ చార్జి రిజిస్ట్రార్ గా ప్రొఫెసర్ వీ సత్తిరెడ్డి నియామకం"(1–6–16. నమస్తే తెలంగాణ) అనే శీర్షిక కింద –

" ......................ప్రస్తుతం అదే యూనివర్సిటీ జర్నలిజం **విభాగం అధిపతిగా,** ఐక్యూఏసి డైరెక్టర్గా కొనసాగడంతోపాటు......... గతంలో ఆయన సామాజిక తదితర శాస్త్రాల **పీఠం అధిపతిగా**, దూరవిద్యా **కేంద్రం సంచాలకునిగా** కూడా సేవలందించారు". అని రాశారు. కానీ ఇక్కడ – **విభాగాధిపతిగా, పీఠాధిపతిగా, కేంద్రసంచాలకునిగా** రాయవలసింది. ఎందుకంటే ఇవన్నీ కూడా సిద్ధసమాసాలు అంటే సంస్కృతభాషలో తయారైన పదబంధాలు. కనక ఆ భాషానియమాలను అతిక్రమించకుండా తెచ్చుకోవాలి.

విభాగస్యఅధిపతి – అని విగ్రహవాక్యం(షష్ఠీతత్పురుష సమాసం) – విభాగ అధిపతి (విభక్తిలోపం) – **విభాగాధిపతి** (సంధి జరిగిన రూపం) అనే సమస్తపదం ఏర్పడుతుంది.

లేదా – 'విభాగము' అని తెలుగులోకి తెచ్చుకొని ఆతరువాత –'విభాగము అధిపతి' – '**విభాగపు అధిపతి'** అని సాధ్యసమాసంగానైన రాసుకోవచ్చు.

పీఠస్యఅధిపతి – అని విగ్రహవాక్యం (షష్ఠీతత్పురుష సమాసం) – పీఠ అధిపతి (విభక్తిలోపం) – పీఠాధిపతి(సంధి జరిగిన రూపం) అనే సమస్తపదం ఏర్పడుతుంది.

కేంద్రస్య సంచాలకః – అని విగ్రహవాక్యం(షష్ఠీతత్పురుష సమాసం)– కేంద్ర సంచాలకః – అనే రూపం ఏర్పడుతుంది.

**విభక్తుల విషయంలో కూడా కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి .**

ఉదా – '**.......సాంస్కృతిక శాఖ సహా** పలు ప్రభుత్వవిభాగాల సంయుక్తాధ్వర్యంలో ....'

(8–10–16.నమస్తే తెలంగాణ)

ఇక్కడ – '**సాంస్కృతికశాఖతో సహా** పలు ప్రభుత్వవిభాగాల సంయుక్తాధ్వర్యంలో .....' అనాలి.

'జిల్లాల **విభజన సహా** పలు కీలక అంశాలపై చర్చ' – తృతీయావిభక్తిలోనే '**సహా**' ప్రయోగం జరుగుతుంది.'విభజన**తో**సహా' అని 'విభజన'శబ్దానికి '**తో**' అనే తృతీయావిభక్తి ప్రత్యయాన్ని చేర్చాలి . 'ఐదుగురు **పిల్లలు సహా** 9 మంది దుర్మరణం' – వంటివి.

**వాక్యనిర్మాణం**

వాక్యంలో వాక్యాంశాల క్రమం తప్పకుండా చూసుకోవడం ముఖ్యం. కర్త, కర్మ, క్రియలు వాక్యాంశాలు. వీటి క్రమం సందర్భానుసారంగా మాత్రమే మారుతుంది కానీ అక్కరలేని చోట వ్యత్యయమైతే ఆ వాక్యం అపార్థానికి దారితీస్తుంది.

ఉదా–'జోరుగా వర్షంపడటంతో భవనం, ప్రాంగణం, **అక్కడికి దారితీసే దారులు చిత్తడిగా మారాయి.** దీంతో ఉద్యోగులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు'(నమస్తేతెలంగాణ29–6–16).

–పత్రికారచయితలు సామాన్య ప్రజలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి కాబట్టి .వీలైనంత వరకు వాక్య నిర్మాణంలో సందిగ్ధతకు తావివ్వరాదు .

**'అక్కడికి దారితీసే దారులు చిత్తడిగా మారాయి'** అనే వాక్యం ఆలంకారికంగా బాగానే ఉంది. కానీ సామాన్య పాఠకుడికి కొంత ఇబ్బంది కలుగుతుంది. 'దారితీయడం' అనే పదబంధాన్ని సాధారణంగా భవిష్యత్పరిస్థితిని చెప్పేటప్పుడు ఉపయోగిస్తాం.

'పదివేలమందితో వేడుకలు నిర్వహించేందుకు **ప్రణాళికలు** రూపొందించారు.'(8–10–16.నమస్తే తెలంగాణ) — ఇక్కడ 'ప్రణాళిక / ప్రణాళికను' అంటే సరిపోతుంది.

**విరామ చిహ్నాలను వాడేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి. లేదంటే అపార్థాలకు దారితీస్తుంది.**

ఉదా –**'డూప్లికేట్ కీతో పార్కుచేసిన వాహనాలు చోరీ' ఇది ఒక శీర్షిక.** ఇందులో రెండు అంశాలను గూర్చి చెప్పుకోవాలి.

ఒకటి — డూప్లికేట్ కీతో పార్కు చేసిన వాహనాలుచోరీ — అన్నప్పుడు డూప్లికేట్ కీని ఉపయోగించి పార్కుచేస్తే ఆ వాహనాలను చోరీ చేస్తున్నారు అనే అర్థమే ఝటితి స్ఫురిస్తుంది. పత్రికారచయిత చెప్పదలచిన భావం బోధపడక విపరీతార్థాన్ని స్ఫురింపజేస్తుంది. కాబట్టి –**'పార్కు చేసిన వాహనాలను డూప్లికేట్ కీతో చోరీ'** అని తెలుగు వాక్యనిర్మాణ పద్ధతిని అనుసరించి రాస్తే ఎంతో స్పష్టంగా ఉంటుంది.

రెండవ విషయం– 'వాహనాలు చోరీ' అనడం కంటే 'వాహనాల చోరీ' అంటే బాగుంటుంది. ఎందుకంటే – వాహనం యొక్క చోరీ – వాహనచోరీ. వాహనాల యొక్క చోరీ – వాహనాల చోరీ(సమాసవిభక్తికి లోపంబగు లట్టునకుగాదు).

కాబట్టి పత్రికల కృషి మరింత సార్థకం కావాలంటే ఈ దిగువ అంశాలపై భాషా విభాగాన్ని నెలకొల్పాలి.

1. కొత్త పదాలను సృష్టించి మెరుగైన రూపాన్ని ఖాయపరచడానికి ప్రతి పత్రికలో భాషా విభాగాన్ని నెలకొల్పాలి.
2. ఖాయం చేసిన పదాలను తమ పత్రికలోని వివిధ ప్రచురణ కేంద్రాలలోని సిబ్బంది అదే రూపం వాడేందుకు చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం నిర్ణీత కాలవ్యవధుల్లో భాషా సమాచార లేఖలను పంపవచ్చు. శైలీ పత్రాలను రూపొందించుకోవచ్చు.
3. ప్రజల్లో ఇప్పటికే వాడుకలో ఉన్న రూపాలను స్వీకరించి విరివిగా ప్రచారంలోకి తేవచ్చు. అది మాండలిక పదమైనా సరే,బాగుందనుకున్నపుడు వాడవచ్చు.
4. వృత్తి,కుల మాండలికాల నుంచి కూడా పదాలను ఎంచుకోవచ్చు.

5. అనవసరమైన చోట్ల ఆంగ్లపదాలను ఉపయోగించరాదు.
6. భాషా విద్యార్థులుగా మనవంతు – పత్రికల్లో వాడుతున్న పదాలకు మరింత మెరుగైన పదాలను సూచిస్తూ ఆయాపత్రికలవారికి అందించాలి. వారు కూడా వాటిని సాదరంగా స్వీకరించి వాళ్ళ భాషావిభాగంలో చర్చించి నిర్ణయించాలి.
7. ప్రాచీన తెలుగుభాషను సంస్కృతాన్ని వేరు చేసి చూడలేం. ఆధునిక పత్రికల్లో తెలుగును ఆంగ్లభాషను వేరుగా చూడలేం. లెక్కకు మించిన ఆంగ్లపదాలు తెలుగు దినపత్రికల్లో కనిపిస్తున్నాయి. వీటితోపాటు అన్యభాషాపదాలు తెలుగువార్తా పత్రికల్లో నిత్యం పలకరిస్తూనే ఉంటాయి. అనవసరంగా అన్యభాషాదరణతో శీర్షికలు పెట్టడం, వార్తలను వివరించే పద్ధతిని తగ్గించుకోవాలి.
8. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆధునిక సమాచార, సాంకేతికరంగాలు ప్రాంతీయభాషలకు కొత్త సవాళ్ళు విసురుతున్నాయి. తెలుగు దినపత్రికలు వీటిని ఎదుర్కోవడానికి నిత్యం ఓ యుద్ధమే చేస్తున్నాయి.

**ముగింపు**

తెలుగు నుడికారం ఉట్టిపడేలా పదసృజన ఇతోధికంగా జరగాలని, ఆదరణ పొందాలని ఆక్షాంక్షిద్దాం.

**ఉపయోగపడిన గ్రంథాలు**


1. **తెలుగు పత్రికలు, ప్రసారమాధ్యమాల భాషా స్వరూపం**. తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాదు.
2. **తెలుగు దినపత్రికలు ప్రసారమాధ్యమాల భాషాస్వరూపం**. డా. చెన్నయ్య. తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాదు.
3. **ప్రసారమాధ్యమాలు భాషానైపుణ్యాలు**. డా. పమ్మి పవన్ కుమార్.
4. **వివిధ దినపత్రికలు.**


*****

# 16. జీవశాస్త్రభాషాను వాదాలు –పాఠ్యాంశ బోధనా సమస్యలు

డా. కె. గౌరీశ్వరరావు
పోస్ట్ డాక్టరల్ ఫెలో, తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం. హైదరాబాదు.

ఆధునిక ప్రపంచీకరణ నేపథ్యంలోవస్తున్న మార్పులుకు అనుగుణంగా శాస్త్రసాంకేతిక రంగాలలో ఆయాదేశాల మాతృభాషలలో అనువాదాలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి.

వివిధ దేశాల శాస్త్ర సాంకేతిక రంగాలు,నూతన సాహిత్య ప్రక్రియలు అభివృద్ధించందుతున్న దేశాల పై ఎంతోగానో ప్రభావితం చూపుతున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు భాషాభివృద్ధిని సాధించడానికి అనువాదాలు దోహతం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇతర భాషలలో వస్తున సాంకేతిక మైన మార్పులను సమాచారాని ఒడిసిపట్టడానికి బలమైన సాధనం అనువాదం . ప్రపంచీకరణంలో అనువాద ప్రక్రియ ప్రదాన పాత్ర పోషిస్తోంది. విజ్ఞాన శాస్త్రపరంగా వెలువడే నూతన సిద్ధాంతాలు ,విజ్ఞాన పశోధనల ఫలితాలు మొదలైన వాటిని ప్రపంచ మంతాట తెలుసుకోవటానికి అనువాదమే ఏకైక మార్గం. ప్రపంచ నలుమూలలో జరుగుతున్న శాస్త్రాభివృద్ధిని అనుకూలంగా తెచ్చుకుని మన మాతృభాషలో మనం చదివేందుకు అనుకులంగా అందించేదే అనువాదం.

అనువాదం ఒక భాష నుండి వేరొక భాషలోకి జరిగే ప్రక్రియ.అనువాదానికి రెండు భాషలు అవసరమౌతాయి.అభిరుచివల్ల కాని ,అవసరం వల్ల కాని ,ఒక భాషలోని విషయాన్ని మరొక భాషలోకి మార్చిరాయటం అనువాదంలో జరుగుతుంది.ఈ ప్రక్రియలో మొదటగా అనువదించవలసిన విషయం ఏ భాషలో ఉందో దానిని మూల భాష (source Language) అంటాం .స్థూలంగా మూలభాషలోని విషయాన్నిమూలం అని వ్యవహరించటం కూడా ఉంది. ఇక మూలభాషలోని విషయాన్ని ఏభాషలోకి అనువదించాలని సంకల్పిస్తారో ఆ భాషను లక్ష్య భాష (Target Language) అంటాం అంటే ఒక విషయ అనువాద రూపం లక్ష్య భాషలో ఉంటుంది.(పుట...7సాహిత్య అనువాదం ఒక పరిశీలన )ఈ అనువాదాలు వివిధ రకాలున్నాయి.

అత్యంతవేగవంగా అభివృద్ది చెందుతున్న శాస్త్రాలలో జీవశాస్త్రం ఒకటి. మానావాళి పరిపుష్టికి జీవశాస్త్రం ప్రదాన భూమిక వహిస్తుంది. ఈ విజ్ఞాన శాస్త్రం విద్యార్థులను శాస్త్రీయ పద్ధతిలో ఆలోచించడానికి ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించడానికి దోహదపడుతుంది. ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థులు తమ చుట్టూ ఉన్న ప్రపంచ స్వరూప స్వభావాలను అవగాహన చేసుకుంటాడు ఈ దశలో మానకస్థాయిని కలిగి

ఉంటాడు. మూర్త అమూర్త భావనలు విశ్లేశించుకునే విజ్ఞత కలిగి ఉంటాడు. చురుకైన ఆలోచన శక్తిని కలిగి ఉంటాడు. ఈ దశలో విద్యార్థులకు సమగ్రమైన బోధన పద్ధతులను పాటించి విద్యార్థికి విజ్ఞానాన్ని అందిచే ప్రయత్నంచేయ వలసిన భాద్యత ఉపాధ్యాయుల పై ఉంటుంది. ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు బహుళ ప్రత్యామ్నాయాలు అన్వేశించాలి. విద్యార్థులుకు సన్నిహితంగా సరికొత్త సంబంధాలు నెలకొల్పి అనువైన తరగతి గదిని రూపొందించుకోవాలి. విజ్ఞాల శాస్త్ర అధ్యయనం నాలుగు గోడలకు పరిమితం కాకూడదు. అనువైన బోధనావ్యూహాలను ఉపాధ్యాయులు రూపొందించుకోవాలి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని సమర్ధవంతంగా అమలుచేయాలి. విద్యార్థుల ప్రగతిని నిర్మాణాత్మకంగా వివిధ పద్ధతుల ద్వారా మూల్యాంకనం చేయాలి. అయితే ఈ శాస్త్ర బోధనలో మాతృ భాషలో బోధించాలంటే అనువాద సమస్యలు తప్పటం లేదు.

ఈ శాస్త్రాని మాతృభాషలో బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు అనువాద సమస్యలు ఎదుర్కోన వలసి వస్తోంది.మూల భాషకు నుండి లక్ష్య భాషలలో అనువాదం చేసే క్రమంలో లక్ష్యభాషకు సంబంధించిన తుల్యమైన భాష పదాలు లేకపోవడం ఉపాధ్యాయుడు బోధించే పాఠ్యాంశంలో విద్యార్థి అర్ధంచేసుకోలేక పోవటం వల్ల సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి.

ఈ పత్రం ముఖ్యోద్దేశం– జీవశాస్త్రం భాషానువాదాలలో పాఠ్యాంశ బోధనా సమస్యలలకు పరిష్కార మార్గాలను సూచించడం. భవిష్యతు వ్యూహాలను అందించటం . 1966 రూపొందించిన కొఠారీ కమీషన్ ప్రకారం దేశభవిష్యత్తు తరగతిగదిలో రూపుదిద్దుకుందని అభిప్రాయపడ్డారు.

**అనువాద నిర్వచనం:**

అనువాదం అంటే ఒక భాషలో ఉన్న రచనను మరో భాషలోకి మార్చి రాయడం, ఈ మర్చిరాసే ప్రయత్నంలో ఎటువంటి మార్పులు లేకుండా వాటిని ఉన్నది ఉన్నట్లుగా ఏ పదానికి ఆ పదం మార్చి రాయడం ఒక పద్ధతి. మరకొక పద్ధతి ఒక రచనను తీసుకుని ఆ రచన ఉద్దేశ్యంమూ,అర్ధం దెబ్బతినకుండా గ్రహించి ఏ భాషలో కైతే అనువాదిస్తున్నామో, ఆ భాష సంప్రదాయాలును దృష్టిలో ఉంచుకుని వాటికి అనుగుణంగా అనువదించడం దీనిని స్వేచ్చానువాదం అంటారు. ఏ భాషనైతే అనువదిస్తామో దానిని మూల భాష అనీ, ఏ భాషలో కైతే అనువదిస్తామో లక్ష్యభాష లేదా స్వీయకర్త భాష అంటారు. యితర శాస్త్రసాంకేతికాలకు సంబందించిన భాషను మాతృభాషలలోకి అనువదించటం చాల సంక్లిష్టమైన ప్రక్రియ.

మూలభాష నుండి లక్ష్య భాషకు అనువాదం చేసినప్పుడు కొన్ని సాంకేతిక పదాలను లక్ష్యభాషలలో కి మార్చినప్పుడు ఆ భాష పదాలకు సమాన లేదా తుల్యమైన పదాలు లక్ష్యభాషలో లభించకపోతే ప్రత్యామ్నాయ పదాలను సృష్టించాలేం కనుక అదే పదాని యథాతందా స్వీకరించ వలసివస్తోంది. ఉంటుంది...ఉదా..ట్యూబ్ (పరీక్ష నాలుక )సందర్భాన్ని బట్టి పదప్రయోగం చేయవలసివస్తోంది.అర్ధబోధలో మార్పులు ఉండవచ్చును.

యిటువంటి సందర్భంలో  ఉపాధ్యాయుడు పాఠ్యాంశం బోధన సమయంలో సమస్య ఎదుర్కోనక తప్పదు. జీర్ణవ్యవస్థ  అనే పాఠ్యాంశం బోధించినప్పుడు చిత్రపటంలో వివిధ భాగాలను గుర్తించి ఆ వ్యవస్థ ఎలా పని చేస్తోందో వివరించే క్రమంలో జీవశాస్త్ర సాంకేతిక పదాలను వాడేటప్పుడు  వందకి వంద శాతం మాకు అర్థం బోధపడడం లేదని విద్యార్థిలు పేర్కోన్నారు.

★దీనికి ప్రదాన కారణం మాతృ భాషలో బోధన చేసే ఉపాధ్యాయుడు కొన్ని సందర్భాలలో అన్యభాపాపదజాలని ఉపయోగించి పాఠ్యాంశాలను బోధించవలసి ఉంటుంది.ఈ క్రమంలో ఆయాపదాలతో బోధించిన సందర్భంలో విషయ స్పష్టత లోపిస్తోంది. ద్వితీయ భాషలో పద ఆర్జనకు సాధన అవసరం .కనుక అనువాద పదాలను పట్టిక రూపంలో యిస్తే విద్యర్థులు ముందుగా నేర్చుకుంటారు.

★విద్యార్థులు క్రింది స్థాయి నుంచి పై స్థాయికి అనువాదాలను చేర్చుకుంటా వెళ్లాలి ఒకే సారి పద అనువాదాలు పరియచం చేయటం వలన ఒకే సారి సమూపార్జన చేయలేరు.

★ఉపాధ్యాయులు ఉపన్యాస పద్దతిలో బోధిస్తే విషయం అర్ధం కాదు.

★పట సహాయంలోనూ మరియు ఎల్ సిడి, ఒవర్ హెడ్ ప్రొజెక్టర్ వంటి సాధనలపై  బోధిస్తే విషయ అర్థమౌతుంది. అనువాద పదాలు గుర్తించే సమయంలోనూ జాగ్రత్తలు పాటించవసి ఉంటుంది.

★సాంకేతిక పదాలను ప్రయోగించినప్పుడు చాలా జాగ్రత్తగా ప్రయోగించాలి. అర్ధబోధలో వివిధ పదాల అర్థాలను చూచిస్తాయి. ఉదా.. మూత్ర విసర్జన 1, 2 కావచ్చును .

మానవని జీర్ణవ్యవస్తం (abdomen-పోట్ట/ఉదరం/జీర్ణకోసం ) పుట..14, 10వ, తరగతి  పాఠ్యపుస్తకం చిత్రం.



ఈ పదాలు అర్థాలు తెలిసినప్పటికి ఆంగ్లపదాలను తెలుగులో సాంకేతిక పదాలుగా అనువాదం చేయినప్పుడు. అనుక్రమం లోపం ఉండవచ్చును .

భాషానువాదంలో పదజాలం –సహజ సంబంధాలను చూచినప్పటికీని విడివిడిగా వస్తువులును చూపించినప్పుడు పదానికి అర్థం చెప్పలేనివారు. పదాజాలని నేర్చుకుని వినియోగించుకుంటారు.

Diaphragm–శరీరంలో రొమ్ముభాగీన్ని ఉదర భాగం నుంచి వేరుచేసే కండరం.(లేదా) యోని ద్వారం మూయటానికి ఉపయోగించే సంతాన నిరోధక పరికరం.

Kidney–మూత్ర పిండం

Liver –కాలేయం

Gallbladder– పిత్తం చేరే సంచి

Pancreas– జీర్ణరసాలను తయారుచేయు గ్రంధి

Small Intestine –చిన్నప్రేగులు

Large Intestine _ పెద్ద ప్రేగులు

Stomach– ఉదరం/పొట్ట/జీర్ణకోసం/కడుపు

Spleen–కోపము/ప్లీహము

Aorta–బృద్దమని/ పెద్ద దమని

Inferior vena cava–తక్కువ స్థాయి

“ఆహారంలో ఉండే పోటీన్లుమరియు కార్బోహైడ్రేట్ అనువులు చిన్నముక్కలుగా విడకొట్టబడి మొత్తంగా చిక్కటి రూపంలోకి మారుతుంది.దీనినే కైమ్ (chyme) అంటారు.జీర్ణాశయం చివర ఉండే వలయాకార సంవరిణి కండరాలు( Phyloric spinctors) వ్యాకోచం చెందడం వలన ఆహారం జీర్ణంలో నుంచి చిన్న పేగులోకి పంపబడుతుంది.’’పుట..16, 10 వ తరగతి, జీవశాస్త్ర వాచకం.

వలయా కార సంవరయణి కండరాలు అంటే ఏమిటి......ప్రశ్న వేస్తే విద్యార్ధి...ఉపాధ్యాయుడు జవాబు చెప్పాలి...

ఈ వాక్య సంపుటిని పరిశీలిస్తే... పోటీన్లు––. కార్బోహైడ్రేట్——ఆంగ్లం తెలుగులో రాయడం గమనించవచ్చును.ఆంగ్ల పదాలకు పక్కన కుండలీకరణంలో ఉంచి తెలుగు (లోఅనువదించి) చేత చేసి యివ్వడం జరిగింది.

★అర్ధాలలో రకాలను గమనించ వచ్చును.

మనం వ్యవహారంలో పదాలని అవి సూచించే ముఖ్యార్ధాలలోనే కాక అముఖ్యమైన లేక గౌణ మైన అర్ధాలలో కూడా వాడుతూ ఉంటాం ..ఉదాహారణకు –పోట్టవ్యాధులు ,ఉదరవ్యాధురులు అనలేం/జీర్ణకోస వ్యాధులుగా మనం వాడతాం. ఇటువంటి పదాలు వాడినప్పుడు ఈ పదాల లక్షణార్ధాలే మనం గ్రహిస్తాం కొన్ని సందర్భాలలో పదాల లక్షణార్ధం దేశకాలాలని బట్టి మారుతూ ఉంటుంది. అంతేకాక ఒక భాషలో ఉన్నలక్షణార్ధం మరొక భాషలో దానితో సమానమైన పదాలుకు ఉండకపోవచ్చును.

★ఈ పదాలను ఆగ్లం నుంచి తెలుగులోకి అనువదించినప్పుడు నానార్ధాలను ,అనుబంధ పదాలను చేర్చవలసి ఉంటుంది. అచ్చు పుస్తకంలో కుండలీకరణంలో యిచ్చిన పర్వలేదు,(లేదా)పుస్తకం చివర పేజీలో అకారాధి క్రమంలో ఆ పదాలకు అర్ధాలు యివ్వడం మంచిది

తెలుగు /ఇంగ్లీషు విద్యార్ధుల సంభాషణలలో భేధాలు గమనించవచ్చును.

Stomach– ఉదరం/పోట్ట/జీర్ణకోసం/కడుపు

★రావుకి పొట్ట(కడుపు)జబ్బు వచ్చింది.(ఇ.మీ)

★రావుకి పొట్టవ్యాధి వచ్చింది.(ఇ.మీ)

★రావుకి జీర్ణకోస వ్యాధి వచ్చింది.(తె.మీ)

★రావు ఉదర జబ్బుతో బాధపడుతున్నాడు.(ఇ)

★రావు జీర్ణకోస వ్యాధితో బాధపడుతున్నాడు.(తె)

★రావుకి stomch problem బాధపడుతున్నాడు.(ఇ)

★విద్యార్ధులు పరీక్షలో రాసే సమయంలో వారుకి తోచిన విధంగా రాయడం కనిపిస్తోంది. సైన్సు విద్యార్ధులకు విషయ వ్యక్తీకణే ముఖ్యం కానీ వాక్య నిర్మాణంతో పని లేదు అంటారు.

వాక్య నిర్మాణంలోనూ, సంభాషణలోనా తప్పు ఒప్పు సవరించవలసి భాధ్యత ఉపాధ్యాయుడు వహించవలసి ఉంటుంది.(లేదా)కుటుంబంలో వక్తులు సవరించవలసి ఉంటుంది.

- ఆంగ్ల పదాలను తెలుగులో అనువదించినప్పుడు సమానార్ధక పదాలు, నానార్ధ పదాలు, పదబందాలు పాఠ్య పుస్తకం చివర పేజీలో యివ్వవలసి ఉంటుంది. కానీ 2014సం. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యాప్రణాళిక–పాఠ్యపుస్తక విభాగం (ఎస్ సి ఇ ఆర్ టి ) హైదరాబాదు. యివ్వలేదు.
- ఆంగ్ల పదాలను మాతృభాషలో బోధించవలసినప్పుడు పటం సహాయంతో బోధించటం ఉపయుక్తం, లేదా ఎల్. సి. డి, ఓవర్ హేడ్ ప్రొజెక్టర్ ద్వారా లేదా ఇంటర్ నెట్ (యూట్యూబ్) ద్వారా బోధించటం ద్వారా విద్యార్ధులు మంచి ఫలితాలను పొందుతారు.

- ప్రపంచీకరణ నేపథ్యంలో ఎలక్ట్రానిక్ సాధనాలను తప్పని సరిగా ఉపయోగించుకోవాలి ఉదా. టాబ్, మొబైల్. ఐఫాడ్, లాఫ్ టాఫ్ వంటి సాధనలను ఉపయోగించాలి.
- ఉపాధ్యాయుడు సమక్షంలో విద్యార్థులతో చర్చవేదిక నిర్వహణ, విద్యార్థుల సమూహిక చర్చ, ప్రయోగ శాలలో విద్యార్థుల అనుభవం, ఉపాధ్యాయుడు బోధనలో విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలి.
- జీవశాస్త్ర పదాజాలాన్ని విద్యార్థికి బోధించవలసినప్పుడు సమానార్థక పదాలు దొరకనప్పుడు యంత్రానువాదాలను (mission Translation),కొంత ఉపయుక్తంగా ఉంటుంది. కనీసం విద్యార్థికి ఆ వ్యవస్థ పనిచేసే తీరును అవగాన కల్పించవచ్చును.
- జీవశాస్త్ర పదాజాలం భిన్నంగా ఉంటుంది. ఈ పదాల అనువాదంలో ను సమస్యలు ఉన్నాయి. జీవశాస్త్ర సాంకేతిక పదాలను అనువాద చేయడంలో సమస్యాలు లేక పోలేదు. కొన్ని పదాలను అనువదించేటప్పుడు మూల భాష పదాలను లక్ష్య భాషలోకి స్వీకరించక తప్పదు.
- జీవశాస్త్రోపధ్యాయుడుకి పాఠ్యాంశ బోధనలో శిక్షణ అవసరం, దీనితో నైపుణ్యాన్నిసంపాధిస్తాడు.
- జీవశాస్త్ర సంబందించిన పదకోశాలు పాఠశాల దశలో అవసరం అయితే మనకు ప్రత్యేక జీవశాస్త్ర సంబంధ పదకోశాలు రూపొందించుకోవలసి ఉంది.
- తెలుగు– ఆంగ్ల పదాకోశాలు కనీసం ఉపాధ్యాయుకు ఆధారా గ్రంథాలగా అందుబాటులో లేవు
- NCRT, SCRT, తెలుగు అకాడమీ వారు.లేదా విశ్వవిద్యాయస్థాయివారు పదకోశాలను రూపొందించవచ్చును.
- ఇతర దేశాలలో అయితే పాఠశాలనుంచి స్నాతకోత్తర స్థాయివరుకు పదకోశాల కొరత లేదు.
- ఫ్రాన్స్, జర్మన్, జపాన్, బ్రిటన్ వంటి దేశాలలో కొరత లేదు. ఆయాదేశాలలో ఇతర భాష లలో నుంచి వచ్చి చేరిన రోజువారి వేలాది పదజాన్ని ఒడిసి పట్టి నిఘుంటువులను తయారుచేసుకుంటున్నారు.
- ఫ్రాన్స్, జర్మన్, జపాన్, బ్రిటన్, అమెరికా, చైనా వంటి దేశాలలో నిఘుంటు నిర్మాణా శాఖలు మరియు అనువాద శాఖలు పని చేస్తున్నాయి.
- మన దేశంలోభాషా నిఘంటు నిర్మాణలు,భాషానువాదాలు వ్యక్తిగత ప్రోజ్జెట్స్ కి పరిమితం అయ్యాయి.
- ఈ వ్యస్టీకృత లోపాలు క్షేత్రస్థాయి లో ప్రభావం చూపుతున్నాయి.ఈ అనువాద సమస్యలే తార్కాణం
- విద్యాప్రమాణాలు
- ఉపాధ్యాయుడు బోధించే పాఠ్యాంశాని విద్యార్థులు గ్రహించటం లేదు అనే ఇక్కడ ప్రశ్న కాదు. ఉపాధ్యాయుడు పాఠ్యాంశ బోధన లోపంగానే భావిస్తారు. ఉపాధ్యాయుడు నిత్యవిద్యార్థగా ఉండవలసనదే.
- 1. విషయావగహన 2. ప్రశ్నించటం పరికల్పన చేయటం 3. ప్రయోగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించటం 4. సమాచార సేకరణ నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు 5. బొమ్మలు గీచి నమూనాలు

తయారుచేయడం. 6. అభినంతో పాటు శాస్త్ర, రాజ్యాంగ ,విలువులను పాటించటం, జీవవైవిధ్య ప్రాధాన్యతకు కృషి చేయటం వంటి విద్యాప్రమాణాలను విద్యార్థులు తమ జీవితం పొందుతారు.

- ఉపాధ్యాయ వృత్తి బాధ్యయుతమైంది. అంకిత భావంతో పనిచేయవలసి ఉ:టుంది.
- ఈ మానవజీవితంలో కీలకమైన పాత్ర పోషించే జీవశాస్త్రాన్ని అధ్యయనం చేసే నేపథ్యంలో మాతృభాషానువాదంలో సమగ్రమైన అవగహాన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఎంతైన అవసరం.
- విద్యార్థులుకు ఉపాధ్యాయులకు పూర్తి సహాసకారాలు అందించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.
- NCTE/SCET కచ్చితమైన నింధనలు పాటించాలి /అమలుచేయాలి
- ఆధునిక ప్రపంచంలో సామాజిక, రాజకీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు పాత్రను. విధులను రూపోందించి అమలు పర్చడం చేయాలి. ఉపాధ్యాయుడి పాత్ర కేవలం విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడం మాత్రమే కాదు. వృత్తి పరమైన బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా నిర్వహించవలసి ఉమటుంది.
- కొఠారి కమీషన్ అభిప్రాయం ప్రకారం... ప్రస్తుత ఉపాధ్యాయ విద్య పాఠసాలల నుంచి వేరు చేయబడి ఉందని, ఉపాద్యాయ విద్యా సంస్థలు ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా వేరు వేరు స్థాయిలో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నాయన్ని పేర్కోన్నారు.
- ఈ నేపథ్యంలో మానవాత విలువులుతో కూడిన విజ్ఞాన్ని పెంపొందించవలసిన అవసరం ఉంది కొఠారి కమీషన్ అభిప్రాయపడింది.

**ఆధార గ్రంథాలు**


1. **10 వ తరగతి పాఠ్య పుస్తకం 2014 సంవత్సరం**. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యాప్రణాళిక-పాఠ్యపుస్తక విభాగం (ఎస్ సి ఇ ఆర్ టి ) హైదరాబాదు.
2. **జీవశాస్త్ర/తెలుగు బోధన పద్ధతులు**. 2014. హైదరాబాదు: తెలుగు అకాడమి-ఆం. ప్ర.
3. రామచంద్రారెడ్డి, రాచమల్లు. 1987. **అనువాద సమస్యలు** హైదరాబాదు: విశాలాంధ్ర.


*****

# 17. భాషాభివృద్ధి వ్యూహంగా పద్య గణితం

డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
ఆంధ్రోపన్యాసకులు, ఎస్. ఆర్. ఆర్. ఎస్. వి. కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, విజయవాడ.

గణితంలో భాషకు ప్రాధాన్యత ఉండదనే వాదన సాధారణంగా అన్నిచోట్లా వినిపిస్తుంది. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు తరగతుల్లో ఎవరైన గణిత అధ్యాపకుడు భాష గురించి మాట్లాడినా, చేస్తున్న లెక్కల్లో భాషాదోషాలు పట్టుకున్నా విద్యార్థులే మ్యాథ్స్‌లో లాంగ్వేజ్ ఏంటి సార్? అంటూ సన్నాని నొక్కులు నొక్కుతారు. ఇది చాలా చోట్ల కనిపించే సన్నివేశం. ఎందరో ఉపాధ్యాయులు / అధ్యాపకులకు అనుభవంలోకి వచ్చిన సందర్భం కూడా. భాషకు, గణితానికి సంబంధం ఏమిటనేది అర్థం లేని ప్రశ్న అనేది చాలా మంది వాదన లేదా భావన. ఇంకా మాట్లాడితే, గణితానికి, భాషకు మధ్య సంబంధం గురించి మాట్లాడటం అనేది ఓ పిచ్చివాడి ప్రేలాపన. బాహ్య పరిశీలనలో ఈ రెండు అంశాలకు మధ్య లంకె ఏమీ ఉండదనే అనిపిస్తుంది. కానీ, కొద్దిగా పరిశీలన చేస్తే గణితం, భాష – ఈ రెండు ఒకదానితో ఒకటి అంతర్గత సంబంధం కలిగి ఉన్నాయనే విషయం స్పష్టమవుతుంది. అంతేకాదు... భాషను అభివృద్ధి చేయటానికి మనకు ఉన్న అత్యుత్తమమైన మార్గాల్లో గణితం ఒకటనే విషయం స్పష్టమవుతుంది.

వర్తమాన సమాజ పరిస్థితులు, విద్యారంగాన్ని పరిశీలిస్తే తల్లిదండ్రులతో సహా మొత్తం సమాజం భాషకు అతి తక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. గణితం, విజ్ఞానశాస్త్రాల అధ్యయనం పైనే అందరికీ ఆసక్తి ఉంది. ఈ క్రమంలో భాషాభివృద్ధి కుంటుపడుతోందనేది భాషావేత్తల ఆందోళన. అయితే, కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటూ, భాషాబోధనలో వినూత్నత తీసుకున్న వస్తే సమాజం కోరుకున్న విజ్ఞానశాస్త్రాలను వారికి నేర్పిస్తూనే భాషను అభివృద్ధి చేయవచ్చు. విద్యార్థుల్లో భాషాధ్యయనం పట్ల ఆసక్తి కలగజేయవచ్చు.

ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో అధ్యాపకుడిగా ఉన్న ఈ పత్ర సమర్పకుడు తన ఛాత్రోపాధ్యాయుల సహకారంతో చేసిన కొన్ని ప్రయోగాలు 'భాషాభివృద్ధి వ్యూహంగా పద్యగణితా'న్ని ఎంచుకుంటే చక్కని ఫలితాలు వస్తాయని నిరూపించాయి. వాటిలో కొన్నిటిని ఈ పత్రంలో ప్రస్తావిస్తాను.

(సందర్భానుగుణంగా కొన్ని శ్లోకాలను కూడా ప్రయోగానికి తీసుకోవటం జరిగింది. పద్యాలతో పాటు వాటిని కూడా ఈ పత్రంలో ప్రస్తావించటం జరిగింది)

**భాస్కరాచార్యుడి లీలావతి గణితం:**

ఉన్నత పాఠశాల స్థాయికి వచ్చేసరికి విద్యార్థుల్లో అవగాహన, వినియోగ నైపుణ్యాలు బాగా ఎక్కువగా ఉంటాయి. వీరికి గణితాన్నిబోధించే సందర్భంలో ఉపాధ్యాయుడు భాషా పరమైన కొన్ని ప్రయోగాలు చేయాలి. ఎలాగంటే, ఎనిమిది నుంచి పదో తరగతి వరకు ఉన్న గణితశాస్త్ర పాఠ్యగ్రంథాల్లో ఆల్జీబ్రా అంశాలు బోధించేసమయంలో మన ప్రాచీన గణిత గ్రంథాల గురించి సందర్భానుగుణంగా ప్రస్తావన తీసుకురావాలి. ఉదాహరణకు... లీలావతి గణితంలో ఉన్న అంశాలను ప్రస్తావన చేసి, అందులోని కొన్ని శ్లోకాలను విద్యార్థులకు నేర్పించాలి. అంతిమంగా శ్లోకరూపంలో ఉన్న గణిత సమస్యలను విద్యార్థుల చేత సాధన చేయించాలి. ఇందుకు ఒక ఉదాహరణ చూద్దాం.

బాలే! మరాలకుల మూల దలాని సప్త / తీరే విలాస భర మంధర గాణ్య పశ్యమ్

కుర్వచ్చ కేలి కలహం కలహంస యుగ్మం / శేషం జలే వద మరాలకుల ప్రమాణమ్!!

ఈ శ్లోకానికి భావం ఏమిటంటే.. ఓ అందమైన సరస్సులో కొన్ని హంసలు విహరిస్తున్నాయి. అక్కడ ఎన్ని హంసలు ఉన్నాయో వాటి సంఖ్యామూలంలో 7/2 వంతు కేళీవిలాసంతో నెమ్మదిగా సరస్సు ఒడ్డుకు చేరుకున్నాయి. మిగిలిన రెండు హంసలు హాయిగా జలక్రీడలాడుతూ ఉంటే మొత్తం హంసల సంఖ్య ఎంత?

ఇదీ భాస్కరాచార్యుడు మనల్ని లీలావతి పేరుతో అడిగిన ప్రశ్న. సాధారణ గణితభాషలో చెప్పాలంటే ఈ లెక్కను ఎక్స్ మైనస్ సెవెన్ బై టు ఎక్స్ అనే సమీకరణాన్ని సాధన చేయమని అడగాలి.

ఇలా అడగటం కన్నా కవిత్వఛాయలో ఓ అందమైన ప్రకృతి దృశ్యం, దూరంగా ఒక సరస్సు, అందులో హంసలు ఆడుకోవటం, కొన్ని హంసలు అలా ఆడుకుంటూ ఆడుకుంటూ ఒడ్డుకు రావటం... ఇలా ఓ మధురమైన భావనను పరిచయం చేస్తూ విద్యార్థిని లెక్క అడగటం అతడికి ఏదో తెలియని ఉత్సాహాన్ని తీసుకువస్తుంది. లెక్క చేయాలని ప్రయత్నించే క్రమంలో విద్యార్థి శ్లోకాన్ని అనేకసార్లు ఎంతో శ్రద్ధగా చదువుతాడు. ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటాడు. సమస్యకు సాధన కనుగొనే సమయానికి శ్లోకం కూడా విద్యార్థికి కంఠతా వచ్చేస్తుంది.

ఈ క్రమంలో విద్యార్థి అతనికి తెలియకుండానే నూతన పదాలకు అర్థం నేర్చుకుంటాడు. నేర్చుకున్న కొత్త పదాలను నూతన సందర్భాల్లో వినియోగిస్తాడు. తానూ అలాంటి శ్లోకాన్ని రాయాలని ప్రయత్నిస్తాడు. ప్రస్తుతం విద్యారంగంలో అనుసరిస్తున్న నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) ప్రకారం విద్యార్థులు సాధించాల్సిన విద్యాప్రమాణాలైన 'అవగాహన, ప్రతిస్పందన, ప్రశంస, నూతన సందర్భాల్లో వినియోగించటం' అనే సామర్థ్యాలు కూడా విద్యార్థిలో పెరుగుతాయి. గణితంతో పాటు భాషాధ్యయనం పట్ల కుతూహలం కూడా విద్యార్థిలో వృద్ధి చెందుతుంది.

**ఆర్యభట్ట రూపొందించిన కటపయాది పద్ధతి:**

మన ప్రాచీన గణితశాస్త్రవేత్తల్లో ప్రసిద్ధి పొందిన మరొక వ్యక్తి ఆర్యభట్ట. ఈయన ప్రకటించిన కటపయాది పద్ధతి అత్యంత మనో వైజ్ఞానికమైందిగా పాశ్చాత్యులు సైతం అంగీకరించారు. అక్షరాలకు, అంకెలకు మధ్య సంబంధాన్ని ఏర్పరచి, అతి పెద్ద సంఖ్యలను సైతం అతి తేలికగా గుర్తుంచుకునే విధానం ఇది. దీని ద్వారా సాధారణంగా అందరూ గణిత పరిభాషలో చెప్పుకునే 'పై' విలువను 22 స్థానాల వరకు అతి తేలికగా గుర్తుపెట్టుకోవచ్చు. ఆర్యభట్ట ఇచ్చిన అక్షరాలు, అంకెల సంబంధాన్ని ఈ పట్టిక ద్వారా ప్రకటించవచ్చు.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | చ | ఛ | జ | ఝ | ఞ |
| ట | ఠ | డ | ఢ | ణ | త | థ | ద | ధ | న |
| ప | ఫ | బ | భ | మ | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 0 |

కేవలం 'పై' విలువ మాత్రమే కాదు... సాంఘికశాస్త్రం విషయంలో విద్యార్థులు సాధారణంగా ఎదుర్కొనే సమస్య – 'సంవత్సరాలు గుర్తుపెట్టుకోవటం' కూడా ఆర్యభట్ట పద్ధతి ద్వారా నివారించవచ్చు. ఈ విధానం విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తించి, భాషాధ్యయనం పట్ల వారికి ప్రేరణ కలిగిస్తుంది.

**పావులూరి మల్లన రచించిన గణితసార సంగ్రహం:**

మల్లన గణితంలోని సీస పద్యం బాగా వ్యాప్తిలో ఉంది. 'ఖర్జూర ఫలములు గణకుండు కొని తెచ్చి సగపాలు మోహంపు సతికినిచ్చె...' అంటూ ఆ పద్యం సాగుతుంది. చివరగా ఈ పద్యంలో పేర్కొన్న వ్యక్తి ఎన్ని ఖర్జూర ఫలాలు కొనుగోలు చేశాడు? ఎవరెవరికి ఎన్నెన్ని ఫలాలు ఇచ్చాడు? అనే ప్రశ్న ఉంటుంది.

భాగాహారాలు, శాతాలకు సంబంధించిన ఈ ప్రశ్నను ఇలా పద్యరూపంలో అడగటం వల్ల ఏ మాత్రం కష్టంలేకుండానే సాధకుడు ఫలితాన్ని కనుగొనటం ప్రారంభిస్తాడు. పద్యం కూడా కేవలం ప్రశ్నగా కాకుండా 'ఒక వ్యక్తి ఇంటికి వెళ్తూ ఖర్జూర పండ్లు కొనుక్కోవటం, అందులో సగం భార్యకు ఇవ్వటం, మిగిలినవాటిలో సగం తమ్ముడి భార్యకు ఇవ్వటం...' ఇలా సాగటం వల్ల మన ఇంట్లో జరిగిన సన్నివేశమే అనే భావన విద్యార్థికి కలుగుతుంది. పనిలో పనిగా సీస పద్యం అంటే ఏమిటి? కవి ప్రయోగించిన భాషలోని సౌందర్యం మొదలైన భాషాంశాలూ విద్యార్థి నేర్చుకుంటాడు.

అంటే పద్య రూపంలో ఉన్న గణిత ప్రశ్నల్ని సాధన చేయించటం వల్ల గణితం, భాష – రెండిటి అభివృద్ధి ఏకకాలంలో సాధ్యమవుతుంది.

**తడకమళ్ళ కృష్ణారావు రచించిన ఆంధ్ర లీలావతి:**

పావులూరి మల్లన బాణీలో ఆంధ్ర లీలావతి పేరుతో తడకమళ్ళ కృష్ణారావు పద్యరూపంలో గణిత గ్రంథం రచించారు. అందులోంచి తీసుకున్న ఉదాహరణ.

సౌధతలమున విహరించె సప్తమాంశ / మష్టమూలంబు శయన గృహాంతరమున

జనగ యేబది యారుండె జాలకముల / గృహ కపోత గణమ్మెంత మహత కీర్తి!

ఈ పద్యం భావం ఏమిటంటే మొత్తం పావురాల్లో ఏడో వంతు మేడ మీద ఉన్నాయట. వాటిలో అష్టమూలం అంటే ఎయిత్‌రూట్ పడకగదిలో ఉన్నాయట. మిగిలిన 56 పావురాలు వలలో చిక్కుకున్నాయట. అయితే మొత్తం పావురాలు ఎన్ని అనేది సమస్య. దీన్ని గణితాత్మకంగా ఓ సమీకరణంగా రాయటం కన్నా ఓ ఇంట్లో పావురాలు ఉన్నాయి, వాటిలో కొన్ని పడకగదిలో ఉన్నాయంటూ చెప్పటం వల్ల విద్యార్థికి లెక్క చేయాలనే ఉత్సాహం కలుగుతుంది. పావురాలంటే పిల్లలకు చాలా ఇష్టం. రోజువారీ మాట్లాడుకునే ఇల్లు, పడకగది, వల.. అన్నీ మన చుట్టూ ఉన్న విషయాలే కదా? ఇందులో కష్టం ఏముందనే భావం పిల్లాడికి కలుగుతుంది. తేలికగా లెక్క చేసేస్తారు. అంటే విద్యార్థికి గణితం అంటే ఏదో కష్టమైన విషయం అని భయం కలగకుండా మన చుట్టూ ఉన్నవే... మనకు తెలిసినవే అనే భావం కలిగించి వారిని గణిత సమస్యల సాధన పట్ల ఉద్యుక్తులను చేయటంలో భాష ప్రధానమైన పాత్ర పోషిస్తుంది.

ఇక్కడ భాష, గణితం – రెండూ ఒకదాన్ని మరొకటి ప్రభావితం చేస్తున్నాయి. గణితాన్ని తేలికచేయటానికి భాష ఉపయోగిస్తే, భాషాధ్యయనానికి గణిత విద్యార్థిని పద్యరూప గణితం ప్రేరేపిస్తుంది.

**ఆధునిక కవిత్వం:**

ఆధునిక కవిత్వాన్ని పరిశీలన చేస్తే, ఆరుద్ర వంటి మహానుభావులు సైతం తమ కవిత్వంలో గణితాంశాల్ని ప్రస్తావించిన సందర్భాలు కనిపిస్తాయి.

తొమ్మిది, పది తరగతుల్లో విద్యార్థికి పైథాగరస్ సిద్ధాంతం చెప్పాలి. ఉపాధ్యాయులకు ఇదొక పెద్ద సమస్య. ఇందుకు పాఠ్యపుస్తకాల్లోనే నాలుగైదు రకాల నిరూపణలు ఉన్నాయి. ఉపాధ్యాయులు వీటిల్ని విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పటానికి చాలా కష్టపడుతుంటారనేది అందరికీ తెలిసిన విషయమే.

ఆరుద్ర రాసిన 'త్వమేవాహం'లో 'పెద్దముల్లు' అనే కవిత ఆధారంగా పైథాగరస్ సిద్ధాంతాన్ని తేలికగా చెప్పొచ్చు. ఎలాగంటే...

చిన్న చిన్న చీమలు వగైరా – అడుగు భుజం
ఉత్పత్తి చేసే ఆహారం మీద ఆధారపడ్డ వారు – అడుగు బలం
ఈ భుజాల పరస్పర సంఘర్షణల ఫలితం
ఈ భుజాల కర్ణం మీది చతురస్రం
ఈ చతురస్రపు వైశాల్యం ఈజిక్వల్టు
రెండు విభిన్న భుజాలపై గల చతురస్రాల్లోని తమిస్రం

శ్రామికవర్గపు శ్రమను పెట్టుబడి దారులు దోచుకుతింటున్నారనే భావాన్ని గణితం ఉపయోగించి ఆరుద్ర ఎంతో తేలికగా చెప్పారు. విద్యార్థికి ఈ ఉదాహరణ ఇస్తే, ఇలాంటి కవితారూప గణితం కోసం అధ్యయనం ప్రారంభిస్తాడు. ఇందులో అంతర్లీనంగా భాషాధ్యయనం కూడా జరుగుతుంది.

**సామెతల ద్వారా భాషాధ్యయనం:**

తెలుగు సాహిత్యంలో జనసామాన్యానికి అతి చేరువైన సాహితీ ప్రక్రియ 'సామెతలు'. మొత్తం జీవితకాలంలో కనీసం ఒక్క సామెత కూడా ఉపయోగించని మనిషి ఈ భూమ్మీద ఉండడనేది శాశ్వత సత్యం. కనీసం మాటల్లో అయినా అదేదో సామెత చెప్పినట్లు అంటారు. అంతగా మానవ జీవితంలో పెనవేసుకున్నాయి సామెతలు.

ఈ సామెతల్లో గణిత సంబంధమైనవి అనేకం ఉన్నాయి. ఆరు నూరైనా నేనాపని చేసి తీరతానంటాడు ఓ పెద్దమనిషి. అసలు ఆరు నూరు ఎందుకవుతుందనేని ఆయనకు అనవసరం. అలాగే, అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అని వాపోతాడు ఓ వ్యాపారి. అమ్మటం, కొనటం.. అందులో ఉన్న లాభనష్టాలు ఆయనకే వదిలేద్దాం. పదహారణాల తెలుగింటి ఆడపిల్లలా ఉందంటారు బొంబాయి నుంచి వచ్చిన తెలుగు రాని కథానాయిక. రూపాయికే దిక్కులేని ఈ రోజుల్లో ఇంకా ఈ అణాలు... అందులోను ఏదో లెక్కపెట్టినట్లు ఈ పదహారు అణాలేమిటంటే.. పదహారు అణాలు సుమారుగా ఈ నాటి రూపాయి – అంటే 100 పైసలుకు సమానం. అంటే నూరుశాతం తెలుగింటి ఆడపిల్లలా ఉందని ఆ సామెతకు అర్థం. దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా ఉంది నా పరిస్థితి అంటాడు ఒకాయన. క్షణం తీరిక లేదు దమ్మిడీ ఆదాయం లేదంటాడు మరొకాయన. ఇలా ఎవరెన్ని చెప్పినా వారందరి సాదకబాధకాలు వ్యక్తం చేస్తున్నది గణితాంశాల్లో అనేది సుస్పష్టం. ఇలా, గణితరూపంలో ఉన్న సామెతల్ని విద్యార్థుల చేత సేకరింపజేయిస్తే, తెలుగు విద్యార్థుల కన్నా గణిత విద్యార్థులే భాషాధ్యయనంలో ముందుంటారు.

**పోటీల ద్వారా భాషాధ్యయనం:**

గత ఏడాది వాలెంటైన్స్ డే సమయంలో ఓ అజ్ఞాత యువకవి రాసిన కవిత వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లో చాలా ప్రసిద్ధి పొందింది. ఓ పత్రిక నిర్వహించిన పోటీ కోసం అతడు ఈ కవిత రాసినట్లు అందులో ఉంది. ఆ కవిత ఏమిటంటే...

ప్రేమ + మనసు మనసు కలపాలి
ప్రేమ – ఈర్ష్యా ద్వేషాలు తీసేయాలి
ప్రేమ x అమ్మానాన్నలను గౌరవించాలి
ప్రేమ – కష్టాలను భాగించాలి
ప్రేమ = ఇష్టాలను మిగుల్చుకోవాలి
ఇదే ప్రేమ గణితం.. ఇదే ప్రేమ జీవితం

ఇలాంటి సరదా ప్రయోగాలు (సాహిత్యం వరకేనని మనవి) విద్యార్థులతో చేయిస్తే, సాహితీ ప్రక్రియల పట్ల ఆసక్తి పెంచుకుని, వాటిని అధ్యయనం చేస్తారు. అంతిమంగా మన లక్ష్యమైన భాషాధ్యయనం నెరవేరుతుంది. ఇలాంటిదే మరో ప్రయోగం...

**లెక్కల కుర్రాడి వలపు లేఖ**

డియర్ రేఖ,

'వాస్తవ సంఖ్యా సమితి' లాంటి నా జీవితంలోకి 'కల్పిత సంఖ్య'లా చొరబడ్డావు. అప్పటినుంచి 'క్రమభిన్నం'లా సాఫీగా నా జీవితం 'అపక్రమభిన్నా'నికి ఎక్కువ, 'మిశ్రమ భిన్నా'నికి తక్కువగా మారింది. మనిద్దరి వయసులూ 'సామాన్య నిష్పత్తి'లో ఉన్నాయనుకున్నా గానీ మన భావాలు 'విలోమానుపాతం' అని తెలుసుకోలేకపోయా. నువ్వు దక్కవని తెలిసాక నా కన్నీళ్ళ 'ఘన పరిమాణం' కొలిచే పాత్ర లేదు. నా హృదయ వేదన 'వైశాల్యా'నికి సూత్రం లేదు. నీతో 'సంకలనం' ఇష్టాల 'వ్యవకలనమ'ని, కష్టాల 'గుణకారమ'ని అంతంలేని 'ఆవర్తనం కాని భాగాహారం' అని, తెలుసుకోలేకపోయా. కానీ, మన ప్రేమకు 'సమీకరణాలన్నీ' సాధన లేని 'అసమీకరణాలు' అవుతాయని కలలో కూడా ఊహించలేదు. 'నిరూపణ'లేని 'సిద్ధాంతా'నికి 'దత్తాంశం' నువ్వయితే 'సారాంశం' నేనయ్యా. నా 'ప్రమేయం' లేకుండానే నీతో ఏర్పడ్డ ఈ సంబంధం 'తుల్య సంబంధం' కాకపోయినా కనీసం స్నేహబంధమైనా కాలేదు. ఇంతకాలం 'సమైక్యరేఖ'లా ఉన్న నువ్వు ఒక్కసారిగా 'సమాంతర రేఖ'గా ఎందుకుమారావో తెలియదు. ఏది ఏమైనా, అమ్మాయితో వ్యవహారం 'సున్నా'తో భాగహారం నిర్వచితం కాద'ని ఇన్నాళ్ళకు తెలుసుకున్నా.

ఇట్లు

నీ విఫలప్రేమ గణిత విద్యార్థి

ఎంతో ఆసక్తిగా ఉన్న ఈ గణిత విద్యార్థి ప్రయోగం సాధారణ సాహితీ విద్యార్థి కన్నా ఎంతో ఉన్నతంగా ఉందని మెచ్చుకోక తప్పదు. ఇలా మరెన్నో ప్రయోగాలు విద్యార్థులతో చేయించవచ్చు. అంతిమంగా భాషాధ్యయనానికి పద్య / కవిత రూప గణితాన్ని సాధనంగా చేసుకోవచ్చు.

## సంప్రదించిన గ్రంథాలు:


1. సత్యనారాయణ శర్మ, ప్రఖ్య. 1998. **గణిత భారతం**. విజయవాడ: ఎమెస్కో పబ్లికేషన్స్.
2. సత్యనారాయణ శర్మ ప్రఖ్య. 2003. **గణిత విజ్ఞాన సర్వస్వం**. విజయవాడ: ఎమెస్కో పబ్లికేషన్స్.
3. శాస్త్రి. డివిఎస్.ఎన్. 2005. **గణితం సహపాఠ్య కార్యక్రమాలు**. మచిలీపట్నం: దువ్వూరి పబ్లికేషన్స్.
4. పిల్లల భాషాభివృద్ధి కార్యక్రమం, ఉపాధ్యాయుల కరదీపిక, సర్వశిక్షా అభియాన్. 2005.
5. పిల్లల అభ్యసనాభివృద్ధి కార్యక్రమం, ఉపాధ్యాయుల కరదీపిక, సర్వశిక్షా అభియాన్. 2006.
6. భాషాభివృద్ధి కార్యక్రమం, ప్రాథమికోన్నతస్థాయి, ఉపాధ్యాయుల కరదీపిక, సర్వశిక్షా అభియాన్. 2008.


*****

# 18. న్యాయస్థానాల్లో తెలుగు అమలు అవరోధాలు – సూచనలు

డా॥ ఎ. రవీంద్రబాబు

నేటికీ సామాన్యుడికి న్యాయం అందని ద్రాక్షలాగే మిగిలి ఉంది. వాదికిగానీ, ప్రతి వాదికిగానీ న్యాయస్థానంలో ఏం జరుగుతుందో, న్యాయవాది ఏం మాట్లాడుతున్నాడో, న్యాయమూర్తి ఎలాంటి తీర్పు ఇస్తున్నాడో తెలియదు. వాది, ప్రతి వాదులిద్దరూ జరిగే చర్చనంతా ప్రేక్షకుల్లా చూస్తారే తప్ప అర్థం చేసుకోలేరు. తమకు తెలియని చట్టాలు, తమకు తెలియని భాషలో తమ జీవితాలను నిర్ణయిస్తుంటే నిర్ఘాంతపోయి చూస్తుంటారు. స్వాతంత్ర్యం లభించి 70 ఏళ్లు కావస్తున్నా న్యాయస్థానాల్లో మాతృభాష న్యాయం కోసం ఎదురుచూస్తూనే ఉంది.

"ఏ దేశమూ తన సొంత మాతృభాషలను విడిచిపెట్టి నిజమైన అభివృద్ధిని సాధించలేదు. ఒక భాషగా ఇంగ్లీషు భాషను నేను వ్యతిరేకించడం లేదు. కాని, మాతృభాషలైన దేశీయ భాషలను చంపి, వాటి సమాధిపైన ఇంగ్లీషును పెంచి పోషిస్తే స్వదేశీ పదంలోని అర్థస్ఫూర్తిని మనం గౌరవించనట్టే లెక్క!...విద్యాలయాలలో, పరిపాలనలో, న్యాయస్థానాలలో మాతృభాషలోనే వ్యవహారాలు నడవాలి. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది అనివార్యం" అని స్థానిక భాషల్లోనే విద్య, పాలన, న్యాయం అందాలని స్వాతంత్ర్యానికి పూర్వమే మహాత్మాగాంధీ అన్నారు. కానీ ఈనాటికీ మాహాత్ముని మాట నీటి మూటలాగే మిగిలిపోయింది. తెలుగుభాష న్యాయస్థానాల్లో వినిపించడమే పాపంగా ఉంది. ఎక్కడో ఓ చోట మెరుపులా మెరిసి తక్షణం మాయమై పోయి, కోర్టుకెళ్లిన సామాన్యుణ్ణి వెక్కిరిస్తుంది. భారతంలో కర్ణుని చావుకు కారణాలు అనేకం అన్నట్లు ఈ పరిస్థితికీ అనేక కారణాలున్నాయి.

**అమలుకు నోచుకోని చట్టాలు**

న్యాయస్థానాల్లో ఆయా ప్రాంతీయ భాషలకు స్థానం కలిపించే చట్టాలు ఏనాడో వచ్చాయి. స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి న్యాయాలయాలలో తెలుగు తీర్పులు వెలువడిన దాఖలాలున్నాయి. 1874లోనే అప్పటి న్యాయస్థానాలు తెలుగులో తీర్పులు ఇచ్చాయి. తెలుగు భాషాభిమాని, తెలుగు భాషకు ఎనలేని సేవ చేసిన కలెక్టర్ సి.పి. బ్రౌన్ స్వయంగా తెలుగులో తీర్పులు చెప్పారు. ఒకప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో న్యాయస్థానాలలో తెలుగు ఉపయోగించాలని మద్రాసు కోర్టు సూచించింది. కానీ కాలక్రమేణా అన్ని గంగంలో కొట్టుకుపోయాయి.

న్యాయవాది, గోల్కొండ పత్రిక సంపాదకులు, సాహితీవేత్త సురవరం ప్రతాపరెడ్డి 1931 ఫిబ్రవరి21న గోల్కొండ పత్రిక సంపాదకీయంలో న్యాయస్థానాల్లో ఉపయోగించవలసిన భాష గురించి వివరించారు.

ప్రథమాంధ్ర మహాసభ 1930లో చేసిన తీర్మానాలలోని 17వ నిబంధనలో న్యాయస్థానాలలో మాతృభాషల అవసరం గురించి ప్రస్తావించడాన్ని గుర్తు చేసారు. "గ్రామస్థులకు అనుకూలముగా నుండటకై మున్సిఫ్ అదాలతులలోనూ, సబ్ – రిజిస్ట్రారు కచ్చేరీలలోను వ్యవహార మంతయూ ఇంగ్లీషు ఇలాకాలో వలె జనుల దేశభాషయందే జరుపుట అత్యవసరము". అంటే ఆంగ్లేయులు వ్యవహారాలను తమ భాషలో జరుపుకుంటుంటే మనం మాత్రం, మన భాషను కాదని, వారి భాషలో వ్యవహారాలు జరుపుకుంటున్నాం. భాషా దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నామన్నమాట.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వం 1974 మార్చి 29న జి.ఓ. 485ని జారీ చేసింది. రాజ్యాంగంలోని 348 అధికరణ ప్రకారం దేశ అత్యున్నత న్యాయస్థానంలో, రాష్ట్రాల ఉన్నత న్యాయస్థానాల్లో వాడదిగిన భాషను నిర్ధారించే అధికారం పార్లమెంటుకు ఉంది. కానీ జిల్లా స్థాయి నుంచి కింది అన్ని న్యాయస్థానాలలో వాదప్రతివాదాలు మాతృభాషల్లో జరగాలని, తీర్పులు ఇవ్వాలని ఈ జి.ఓ. ఆదేశిస్తుంది. కొన్ని ఉత్తరాది రాష్ట్రాల్లోని న్యాయస్థానాలు హిందీభాషలో తీర్పులు ఇచ్చే విధంగా చట్టాన్ని సవరించుకున్నాయి. హిందీలో న్యాయపాలనకు అనుగుణంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 1970లో, రాజస్థాన్ ప్రభుత్వం 1983లో చట్ట సవరణలు చేసుకున్నాయి. ఇక ఇరుగు పొరుగు రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటకలు కూడా ఈ విషయంలో వారివారి మాతృభాషలకు పట్టం గట్టాయి. కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాళ్ల రాష్ట్రంలోని అత్యున్నత న్యాయస్థానంలో తమిళం అమలుకు అనుమతి కోరుతూ కేంద్రానికి అనేకసార్లు లేఖలు కూడా రాశారు.

అసలు రాజ్యాంగంలోని 343,345,348 అధికరణలు ప్రాంతీయ భాషల ప్రాధన్యాతను వివరిస్తున్నాయి. 1974 ఏప్రిల్ నుంచి అమలులోకి వచ్చిన నేర శిక్షాస్మృతి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) ప్రకారం, 137వ నిబంధన పౌరశిక్షాస్మృతి (సివిల్ ప్రొసీజర్ కోడ్) ప్రకారం తెలుగును జిల్లా నుంచి అన్ని కింది న్యాయస్థానాలలోనూ రాజ్యాంగ బద్ధంగా అమలు చేయవచ్చు. కానీ ఏమాత్రం మన మాతృభాష అమలుకు నోచుకోలేదు. న్యాయధికారులలకూ కనికరం కలగలేదు. ఆ తర్వాత ప్రభుత్వం 1962లో ఒక జి.ఓ.ను, 1965లో మరో జి.ఓ. తీసుకొచ్చింది. కానీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లయింది. 1974,1980లలో మళ్లీ ఉత్తర్వులు వెలువడ్డాయి. దాంతో 1980ల నుంచి తెలుగు నేలపై అక్కడక్కడా మిణుకుమిణుకు మంటూ న్యాయస్థానాల్లో తెలుగు కనిపిస్తుంది. ఆ భాషా వెలుగు ఆరిపోకుండా కాపాడాల్సిన బాధ్యత న్యాయనిపుణుల మీద, ప్రభుత్వాల మీద ఉంది.

**ఆశలు రేపని తీర్పులు!**

బ్రిటీషు పాలనలోనే తెలుగులో తీర్పులు వెలువడినా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రాంతీయభాషలకు న్యాయస్థానాలు పట్టం కట్టాలని జి.ఓ.లు వచ్చినా, రాజ్యాంగంలోని అధికరణలు సూచించినా తెలుగులో

మాత్రం అది జరగలేదు. అన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయి. అయితే తొలిసారిగా 1979లో నంద్యాల మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఖాదర్ మొహియుద్దీన్ తెలుగులో తీర్పు ఇచ్చారు. 1980వ దశకంలో కొన్నిచోట్ల కొందరు న్యాయవాదులు తెలుగులో వాదించిన దాఖలాలూ ఉన్నాయి 1981లో న్యాయస్థానాల్లో తెలుగు ఎందుకు అమలు కావడం లేదని ప్రభుత్వం సమీక్ష నిర్వహించింది. 1982లో మునిసిపల్ మేజిస్ట్రేటు కోర్టుల్లో తెలుగు వాడాలని శాసించింది. ఆ తర్వాత న్యాయమూర్తులు తెలుగులో తీర్పులు ఇవ్వడం ప్రారంభించారు.

1984, డిసెంబరు 20న హైదరాబాదు, లోకాయుక్త సముఖంలో న్యాయమూర్తి ఆవుల సాంబశివరావు ముగ్గురు విద్యుత్ ఉద్యోగుల మీద ఆరోపించబడిన అభియోగాలను త్రోసిపుచ్చుతూ తెలుగులో తీర్పు ఇచ్చారు. ఆవుల సాంబశివరావు తెలుగు భాషాభిమాని. తెలుగు భాషావ్యాప్తికై కృషి చేసిన మాతృ భాషా సమితి వంటి సంస్థలతో కలిసి పనిచేశారు. 1993, సెప్టెంబరు 20న రాజమండ్రి, అదనపు మునిసిపల్ మెజిస్ట్రేట్ ఎస్.ఆనందరావు కొడుకు నుంచి తల్లికి భరణం ఇప్పిస్తూ తీర్పును తెలుగులో టైపు చేయించారు. 2006, ఆగస్టు 9న కర్నూలు, ప్రత్యేక మొదటి శ్రేణి న్యాయస్థానం (ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్)లోని న్యాయమూర్తి జి. రవీందర్ పోలీసు కానిస్టేబుల్ చేసిన నేరానికి శిక్షవిధిస్తూ తెలుగులో తీర్పు చెప్పారు.

2006, జులై19న నిజామాబాద్ లోని సీనియర్ సివిల్ జడ్జి మంగారి రాజేందర్ విడాకులకోసం కోరుకున్న వ్యక్తి దరఖాస్తును కొట్టివేస్తూ తెలుగులో తీర్పు ఇచ్చారు. మంగారి రాజేందర్ కవి, కథకుడు. తెలుగు భాషాభిమాని పలు పుస్తకాలు కూడా వెలువరించారు. 2007, అక్టోబరు 5న విజయవాడలోని మహారాజశ్రీ మూడవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి జి.వి. సుబ్రహ్మణ్యం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీల విషయంలో తీర్పును తెలుగులో ఇచ్చారు. 2008, జూన్ 30న ఒంగోలు, ద్వితీయ శ్రేణి న్యాయస్థానంలో న్యాయమూర్తి కె. బాలకృష్ణారెడ్డి బెట్టింగ్ కు సంబంధించిన అభియోగంలో ముద్దాయిలు శిక్షార్హులు కారని తెలుగులో తీర్పు చెప్పారు. ఇప్పటి వరకు సుమారు 14 మంది న్యాయమూర్తులు 30కి పైగా తెలుగులో తీర్పులు ఇచ్చినట్లు తెలుస్తుంది.

ఈ విధంగా కొందరు న్యాయమూర్తులు తెలుగులో తీర్పులు ఇవ్వడాన్ని చూస్తే న్యాయస్థానాల్లో తెలుగుకు మంచి రోజులు వస్తున్నాయన్న ఆశ కలుగుతుంది. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో 700 లకు పైగా ఉన్న న్యాయస్థానాలు, వాటిలో వాద ప్రతివాదాలు జరుగుతున్న ఫిర్యాదులు, వస్తున్న తీర్పుల సంఖ్యలో ఇవి కేవలం లెక్కకు కూడా రావు అన్నది నిజం. కేవలం పది మంది న్యాయమూర్తులు తెలుగులో తీర్పు ఇవ్వడం వల్ల పెద్దగా తెలుగు భాషకు వొరిగేదేమీ లేదు. అందుకే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న ప్రతి న్యాయస్థానంలో తెలుగులోనే చర్చ జరగాలి. వాది, ప్రతివాదులిద్దరికి న్యాయస్థానంలో ఏం జరుగుతుందో తెలియాలి. అప్పుడే న్యాయస్థానాల్లో తెలుగుకు మంచి రోజులు వచ్చినట్టు లెక్క.

**అవరోధాలు కాని అడ్డంకులు**

నిజంగా తెలుగు భాషను న్యాయస్థానాల్లో అమలు పరచడానికి అడ్డంకులు ఉన్నాయా అంటే ఉన్నాయి లేవా అంటే లేవు. ఇప్పటికీ న్యాయస్థానం అంటే ప్రజలలో భయం ఉంది. సామాన్యులకు కోర్టు అనేది బ్రహ్మపదార్థంలా కనిపిస్తుంది. ఎందుకంటే... అక్కడ జరిగే విషయాలేవీ వారికి తెలియవు. వారికి తెలియని భాషలో వారి జీవితాన్ని నిర్దేశిస్తాయి. జీవోలు తెలుగులో తీర్పులు ఇవ్వాలని సూచిస్తున్నా, న్యాయవాదులు, న్యాయమూర్తులు మాత్రం ఆంగ్లభాషనే ముద్దుగా వల్లిస్తున్నారు. అదేమంటే...?! మన చట్టాలు, నిబంధనలు అన్నీ తెలుగు భాషలో లభ్యం కావడం లేదు. అవి ఆంగ్లేయుల పాలన నుంచి తీసుకున్నవి. న్యాయశాస్త్రానికి సంబంధించిన అన్ని చట్టాలు, వాటి నిబంధనలు ఇంకా పూర్తిగా తెలుగులో అనువాదం కాలేదు... అనేది న్యాయమూర్తులు, న్యాయవాదుల వాదన.

తెలుగులో అరకొరగా అనువాదాలు ఉన్నా, వాటిని నమ్మకోలేం. కావల్సినంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మనభాషలో అందుబాటులో లేదు. మాకు వచ్చే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆంగ్లంలోనే ఉంటున్నాయి. న్యాయశాస్త్రంలోని అన్ని పదాలకు సరైనా తెలుగును భావార్థ రూపంలో వాడడం అంత సులభం కాదు. అందుకే ఒక్కోసారి కక్షదారుడు తెలుగులో ఇచ్చిన ఫిర్యాదును కూడా ఇంగ్లీషులోకి కష్టపడి మార్చుకోవాల్సి వస్తుంది అని చెప్తున్నారు. వారి వాదనల్లో కొంత నిజం లేకపోలేదు. మన తెలుగు రాష్ట్రాల్లోని న్యాయవాదుల్లో, న్యాయవాదుల్లో 90శాతం మంది తెలుగు వాళ్లే. వారి మాతృభాష తెలుగే. స్వభాషపై అపారమైన పట్టు ఉన్న వాళ్లే. కావల్సిందల్లా చిత్తశుద్ధి. తెలుగు భాషపై అభిమానం ఉంటే ఇప్పటి వరకు తెలుగులో వెలువడిన తీర్పులను దృష్టిలో పెట్టుకుని, వాటిని పరిశీలించి తెలుగులో తీర్పులు చెప్పడం, వాదప్రతివాదాలు తెలుగులో జరిగేలా చూడడం పెద్ద కష్టమేమీ కాదు. అలాగే ప్రభుత్వాలకు ఈ చట్టాన్ని అమలు పరడంలో అశ్రద్ధ ఉండకూడదు.

**ప్రయత్నించినా అందని ఫలితాలు**

తెలుగు భాషను న్యాయస్థానాలలో అమలు చేయడానికి ప్రభుత్వ పరంగా చట్టాలు చేయడం తప్ప ఎలాంటి చర్యలు చేపట్టటం జరగలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి భాషాప్రయుక్త రాష్ట్రం. కానీ స్వభాష అమలులో మిగిలిన దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే చివరనే ఉంది. 1966లోనే తెలుగును అధికార భాషగా ప్రకటించారు. 1968లో ప్రభుత్వానికి బాషా పరంగా సలహాలు, సూచనలు ఇవ్వటానికి, పారిభాషిక పదకోశాలు తయారు చేయడానికి, విద్యావిధానానికి అవసరమైన పుస్తకాల తయారీకి తెలుగు అకాడమిని ఏర్పాటు చేశారు. 1971లో పరిపాలనా పరంగా తెలుగును అమలు చేయడానికి అధికార భాషా సంఘం కూడా ఏర్పడింది. కానీ పాలనలో, బోధనలో, న్యాయస్థానాలలో తెలుగు భాష ఏనాడూ పూర్తిగా అమలు కాలేదు.

2009లో అధికార భాషా సంఘం న్యాయస్థానాలలో వచ్చిన తెలుగు తీర్పులు కొన్నింటిని సేకరించి పుస్తక రూపంగా తెచ్చింది. విజ్ఞాపన పత్రం, పిటీషను, సాక్ష్యం వంటి వాటిని తెలుగులో ఎలా రాయాలో తెలిసేందుకు ఉదాహరణలుగా ఇచ్చింది. ఈ పుస్తకం న్యాయవాదులకు, న్యాయమూర్తులకు కరదీపికగా ఉండాలని, ఈ స్ఫూర్తితో తెలుగులో తీర్పులు ఇవ్వడానికి న్యాయమూర్తులు ముందుకొస్తారని ఆశించింది. కాని అధికార భాషా సంఘం ఆశించిన రీతిలో ఫలితాలు రాలేదు. 2013 ఫిబ్రవరిలో అధికార భాషా సంఘం, ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ అకాడమి సంయుక్తంగా ఓ సదస్సు నిర్వహించారు. "తెలుగులో న్యాయపాలన" పుస్తకాన్ని ఆవిష్కరించారు. న్యాయస్థానాల్లో తెలుగు అమలుకై పలు తీర్మానాలు చేశారు. తెలుగులో న్యాయశాస్త్ర గ్రంథాలు, పదకోశాలు రావాలి. తెలుగు చట్టాల అనువాద సమస్యలు తీర్చాలి. న్యాయస్థానాల్లో తెలుగులో కంప్యూటర్ల వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం తీసుకురావాలి. తెలుగు న్యాయస్థానాల్లో తెలుగులోనే తీర్పులు రావాలి. కానీ అవి అలాగే మిగిలిపోయాయి.

ఇప్పటికే పెండ్యాల నాగేశ్వరరావు, నలదోగం కృష్ణారావు వంటి కొందరు కొన్ని న్యాయశాస్త్ర గ్రంథాలను తెలుగు చేశారు. మరికొందరు అనువాదాలపై దృష్టి పెడుతున్నారు. ప్రభుత్వం 18 రకాల ఖతులతో కూడిన సాఫ్ట్ వేర్ ను అన్ని న్యాయస్థానాలకు అందజేసింది. కానీ ఫలితాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయాక, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అధికార భాషా సంఘాలను ఆలశ్యంగా ఏర్పాటు చేశాయి. సభలు, సమావేశాలు జరిపి తెలుగు ఉన్నతికి, వ్యాప్తికి కృషి చేస్తామని చెప్తున్నాయి. కానీ న్యాయస్థానాలలో తెలుగును కచ్చితంగా అమలు చేస్తామని చెప్పడం లేదు. ఇటీవలే ప్రాచీన భాష హోదాకున్న అడ్డంకి తొలిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు అధికార భాషగా అమలు చేయడానికి తగిన సూచనలు ఇచ్చేందుకు ఒక సంఘాన్ని నియమించింది. మరి న్యాయ వ్యవస్థలో తెలుగు గురించి ఎప్పుడు ఆలోచిస్తుందో...!

**ఆశలతో సూచనలు**

న్యాయమూర్తులు, న్యాయవాదుల్లో వస్తున్న మార్పులు ఆశలు రేకెత్తిస్తున్నాయి. అధికారభాషా సంఘాలు, భాషాపండితులు, మేధావులు, న్యాయవిద్యా పరిషత్ కలిసి తెలుగు అమలుకు కృషి చేయాలి. ముందుగా పాలనలోని కార్యనిర్వాహక వర్గంలో మార్పురావాలి. నల్గొండ జిల్లా వందకు వందశాతం పాలనలో తెలుగు అమలు చేసి ఆదర్శంగా నిలిచింది. ఆ విధానాలను మిగిలిన జిల్లాలలు, న్యాయస్థానాలు ఉపయోగించుకోవాలి. అక్షరజ్ఞానం లేని వాళ్లకు కూడా న్యాయస్థానంలో జరిగే అన్ని వ్యవహారాలు బోధపడాలి. చట్టాలు తెలుగులో అనువాదం కావాలి. ఇందుకోసం ఒకరో ఇద్దరో కృషి చేస్తే సరిపోదు. న్యాయ శాస్త్ర గ్రంథాలను తెలుగు చేయడానికి న్యాయ విధాన పరిషత్, అకాడమీలు, నిపుణులు, భాషా పండితులను ప్రభుత్వం ఒకచోట చేర్చి అనువాదాలు చేయించాలి. ఆంగ్లపదాలకు సమానార్థకాలుగా నిర్ధారించిన తెలుగు పదాలను అన్ని న్యాయస్థానాలు వాడేందుకు వీలుగా వాటిని బట్వాడా చేయాలి.

తెలుగు అకాడమీ ఇప్పటికే న్యాయపదకోశాన్ని తయారు చేసినా అది అంతంత మాత్రమే. సాక్షుల వాఙ్మూలాన్ని తెలుగు నుంచి ఆంగ్లంలోకి అనువాదం చేస్తున్నప్పుడు తీర్పులు తెలుగులో ఇవ్వడం పెద్ద కష్టం కాదు. ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తే సరిపోతుంది. తెలుగులో తీర్పులు ఇచ్చిన న్యాయమూర్తులను, వాదించిన న్యాయవాదులను గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. తెలుగు అంతర్జాల భాషగా అభివృద్ధి చెందింది. కావాల్సిన ఖతులు లభ్యమవుతున్నాయి. ఆ పరిజ్ఞానంలో తర్ఫీదు పొందిన వారిని న్యాయస్థానాలలో నియమించడం వల్ల తెలుదు తీర్పులను నమోదు చేస్తారు.

న్యాయాన్ని ప్రతి తెలుగు గడపకు చేరువచేయడానికి ప్రతి న్యాయవాది, న్యాయమూర్తి పట్టుదలతో పూనుకుంటే తెలుగులో తీర్పులు వెలువడడం కష్టసాధ్యమేమీ కాదు. దేశ అత్యన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా ఉన్న ఎన్.వి.రమణ అవసరమైతే తప్ప ఇంగ్లీషులో మాట్టాడరు. న్యాయవాదిగా, న్యాయమూర్తిగా తెలుగులోనే పలకరిస్తారు. మన యాస, మన భాషలో మాట్లాడడానికి, కేసుల్లో వాదించడానికి సిగ్గు పడాల్సిన పనిలేదని నిక్కచ్చిగా చెప్తారు. ఆచరిస్తారు కూడా... అలాంటి వాళ్లు భాష విషయంలో న్యాయవాదులకు, న్యాయమూర్తులకు ఆదర్శం. రెండు తెలుగు రాష్ట్రాల్లోని న్యాయవాదులు, న్యాయమూర్తులు మాతృభాషపై అభిమానంతో, న్యాయస్థానానికి వచ్చే ప్రజలతో, న్యాయస్థానంలో స్వభాషలో మాట్లాడితే, వారికి న్యాయవ్యవస్థపై నమ్మకం కలుగుతుంది. అందుకే... తెలుగులో సాగాలని కోరుకుందాం. ఎందుకంటే...? మనం తెలుగు భాషాభిమానులం... పైగా ఆశావాదులం కూడా...

**ఉపయుక్త రచనలు**


1. ప్రసాద్, ఎ.బి.కె. 2009. **తెలుగులో న్యాయస్థానాల తీర్పులు.** ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం, హైదరాబాదు.
2. మల్లయ్య, కాలువ. జనవరి 28, 2012. **"న్యాయస్థానాల్లో న్యాయం జరిగేనా"**. ఆంధ్రభూమి డైలీ.
3. రాజు, ఎన్.ఎస్. (సం.) జులై, 2016. **తెలుగు భాషా చైతన్యోద్యమం.** తెలుగు భాషా చైతన్య సమితి, హైదరాబాదు.
4. సురేష్ బాబు, పొత్తూరి. ఏప్రిల్, 2011. **అరచేతిలో న్యాయం.** భాను పబ్లికేషన్స్, హైదరాబాదు.
5. వరదాచారి, జి.ఎస్.,2012. **తెలుగు పత్రికలు – తీరు తెన్నులు.** వయోధిక పాత్రికేయ సంఘ. ఆంధ్రప్రదేశ్.
6. హనుమారెడ్డి, బి. మే 20, 2013. **న్యాయస్థానాల్లో తెలుగు వాడకం**. ఆంధ్రభూమి డైలీ.
7. --------------. ఫిబ్రవరి, 2013. **తెలుగు న్యాయస్థానాల్లో తెలుగు తీర్పులు**. తెలుగు మిర్చి డాట్ కమ్.


*****

# 19. ప్రపంచీకరణ నేపథ్యంలో తెలంగాణ భాష- అభివృద్ధి- కొన్ని వ్యూహాలు

డి. ప్రకాశ్

అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు.

<nagaramdprakash@gmail.com>

**1. ఉపోద్ఘాతం:**

వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం కారణంగా ప్రపంచం ఒక కుగ్రామంగా మారిన క్రమంలో భాష ఉనికి ప్రమాదంలో పడింది. ప్రపంచవ్యాప్తంగా 6,500కు పైగా భాషలుండగా, వాటిలో 2,500కు మించిన భాషలు కనుమరుగయ్యాయి. వీటిలో 196 భాషలు భారతీయ భాషలు కావడం గమనార్హం. ఇప్పుడున్న భాషలలో పదిశాతం రానున్న శతాబ్ద కాలంలో అంతరించిపోయే ప్రమాదముందని యునెస్కో డైరెక్టర్ జనరల్ కొచిరో మత్సురా అన్నారు. పరాయి భాష మోజులోపడి నేడు అనేకమంది మాతృభాషను విస్మరిస్తున్నారని ఒక సందర్భంలో ఆయన గుర్తు చేశారు. ఆర్థిక ప్రపంచకీరణతోపాటు జరుతున్న సాంస్కృతిక ప్రపంచీకరణ వల్లే అనేక భాషలు అంతరించిపోతున్నాయని కొచిరో పేర్కొన్నారు. (ఆ మరుగౌతున్న భాషల్లో తెలంగాణ మాండలికం ఉండే అవకాశం లేకపోలేదు. ఉదాహరణకు అంబలి(జొన్నతో చేసిన జావా) జొన్నతో లేదా మక్క (మొక్కజొన్న)తో చేసిన ద్రవ పదార్థం. దీని స్థానాన్ని "టీ"(చాయ్) ఆక్రమించింది. దానివల్ల అంబటాల్ల (అంబలి తాగే వేళ అనగా ఉదయం 9లేదా 10) అనే పదం మరుగయ్యే అవకాశం ఉంది. అలాగే "నీ కడుపునంబలి" అనే ఆశీర్వాద పూర్వక తిట్టు అంటే ఇది తిట్టు లాగే ఉన్నా, అంబలి హాని చేయదు కాబట్టి, చిన్న పిల్లలు చేసిన పొరపాటును చూసి పెద్దలు తమకోపాన్ని ఈ తిట్టు ద్వారా తీర్చుకుంటారు. ఇది తెలంగాణ నుడికారం.)

**2. తెలంగాణ భాష తన అస్తిత్వాన్ని కోల్పోవడానికి కారణాలు:**

తెలంగాణ భాష తన అస్తిత్వాన్ని కోల్పోవడానికి చారిత్రక కారణం నైజాం పాలన ఒకటైతే, వ్యవహారిక భాషకై వచ్చిన భాషోద్యమం మరొక కారణం.

**2.1. నైజాం పాలన:**

శాతవాహనుల పాలనాకాలం నుండి అసఫ్జాహీల కాలం వరకు తెలంగాణ భాష రూపొందింది. కాని1724 నుంచి 1948 వరకూ తెలంగాణ ప్రాంతాన్ని అసఫ్‌జాహీ నిజాం రాజులు పాలించడం వల్లనూ, అంతకు ముందు కుతుబ్‌షా వంశస్థులు పాలించడం వల్లనూ తెలంగాణ ప్రాంతంలో ఇస్లామ్ జీవన శైలి తరతరాలుగా వేళ్ళూనుకొని ఉంది. నైజాం పాలనలో ఉర్దూ అధికార భాషగా దక్కనీ రూపొందింది. తెలంగాణ భాష తన అస్తిత్వాన్ని కోల్పోయి మాండలికంగా మిగిలిపోయింది.

### 2.2. వ్యవహారిక భాషోద్యమం:

20వ శతాబ్ది ఆరంభపు గిడుగు, గురజాడ, కందుకూరి వ్యవహారిక భాషోద్యమంలోని "మద్యకోస్తా తెలుగు భాష" పత్రికలలో, రేడియోలో, సినిమాల్లో వాడబడి ప్రామాణికమై భాషగా రూపొందింది. తెలంగాణ మాండలిక భాషగా మిగిలిపోయింది.

## 3. తెలంగాణ మాండలిక ప్రామాణిక భాషగా మారటం:

తెలంగాణలో వివక్షకు గురవుతున్న అంశాల్లో భాష కూడా ఒకటి. తెలంగాణ ఏర్పడిన తరువాత తెలంగాణ మాండలికం భాషగా గుర్తింపు పొందాల్సిన అవసరం ఉంది.

### 3.1. ఉత్తర భారతదేశ భాషలు- తెలంగాణ భాష:

హిందీకి దగ్గరగా ఉండే అనేక భాషలు అతిచిన్న భేదంతో ఉన్నాయి. తమ భాషా సౌకర్యం కాపాడుకున్నాయి. ఉదా: భోజ్ పురి. హిందీలో కహతాహూ (చెప్పుతున్నాను) అంటారు. భోజ్‌పురిలో కహేల్బా అంటారు. హిందీలో రహతాహూ అంటారు. భోజ్‌పురిలో రహేల్బా అంటారు. హిందిలో కుచ్ (ఏమి, కొన్ని)అంటారు. భోజ్‌పురిలో కచ్చా అంటారు. ఇలా అతితక్కువ భేదాలతో భోజ్‌పురి ఒక ప్రత్యేక భాషగా గుర్తింపు పొందింది. సినిమాలు, పత్రికలు కూడా ఉన్నాయి. భోజ్‌పురి లాగే తెలంగాణ భాషలో కూడా తెలుగుతో సమానమైన సౌందర్యం ఉంది. ఉదాహరణకు "ఉల్ల". "అండి" లాగా ఇది తెలంగాణభాషలో ఉపయోగంలో ఉంది. "ఔనుల్ల" "వచ్చినారుల్ల"లో "ఉల్ల" ప్రేమ, ఆప్యాయతలకు వాడతారు. మరో ఉదాహరణ కోడి. కోడి అంటే కారణం అని మాండలిక అర్థం. పెయిలకోడి అంటే శారీరికరోగం అని మాండలిక అర్థం. మనిషికోడి అంటే చేతవడి కారణం అని మాండలిక అర్థం. ఇలా జనజీవనంలో చాలా పదాలు ప్రాంతీయంగా ఉన్నాయి.

### 3.2. తెలుగు-మూడు మాండలికాలు-ఉత్తర భారతదేశ భాషలు:

ప్రామాణిక పదం మాండలికాలుగా వేరువేరుగా ఉండుట అనేది మన తెలుగులో కనిపిస్తుంది. కాని ఇదే ఉత్తరభారత దేశంలో భాషలుగా ఉన్నాయి. ఉదా: తెలుగులో "ఏమిటి" అనే ప్రశ్నార్థక పదం. ఆంధ్ర ప్రాంతంలో "ఏటి" అని వాడతారు. తెలంగాణలో "ఏంది" అని వాడతారు. రాయలసీమలో "ఏమి" అని వాడతారు. ఉత్తరభారత దేశంలో ఏమిటి అనే అర్థంలో హిందిలో "క్యా" అని వాడతారు. మరాఠిలో "కాయ్" అని వాడతారు. భోజ్‌పురిలో "కచ్చు" అని వాడతారు.

### 3.3. తెలుగు-మూడు ప్రాంతీయ మాండలికాలు-మూడు భాషలు:

ఏ భాషా సౌందర్యం ఆ భాషదే. ఏ భాషను కించపరచడానికి వీలులేదు. ఇంకా చెప్పాలంటే తెలుగు ప్రామాణిక భాషనే అందంగా లేదు అనాలి. " ఏమిటి?" అంటే ప్రశ్నలాగే ఉంది. కాని మాండలిక భాషను గమనిస్తే... "ఏటి ఏటేటో అంటున్నారు" అని ఆంధ్ర ప్రాంతంలో అంటారు. "ఏంది ఏందేందో అంటున్నరు" అని తెలంగాణ ప్రాంతంలో అంటారు. "ఏమి ఏమేమో అంటున్యారు" అని రాయలసీమ ప్రాంతంలో అంటారు. (ఇలా మూడు ప్రాంతీయ మాండలిక భాషల్లో ఉన్న సౌందర్యం ప్రామాణిక భాషలో కనిపించదు.

కాని భాష వ్యవహారం కోసం కదా అంటే వ్యవహారం మాండలికంలోనూ జరుగుతుంది. దానితోపాటు సౌందర్యం కూడా ఉంది. పైగా ప్రామాణిక భాషలో అధికారం ఉంటే మాండలిక భాషలో ఆత్మీయత ఉంటుంది. ప్రామాణిక భాషలో వ్యవహారంతోపాటు పరాయికరణ కనిపిస్తే మాండలిక భాషలో ఆత్మీయతతోపాటు సౌందర్యంవల్ల ఆనందం కలుగుతుంది. ఈ రకంగా చూసినప్పుడు తెలంగాణ భాషగా ఎదగాల్సిన చారిత్రక అవసరం ఉంది.)

**3.4. తెలంగాణ మాండలికం ఒక ప్రామాణిక భాషగా ఎదగాలి:**

ఉత్తర భారత దేశంలోని భాషలతో పోల్చి చూసినప్పుడు హిందీ ప్రమాణ భాషగా కనిపిస్తుంది. మిగిలిన మరాఠి, భోజ్‌పురి మొదలైన భాషలు మాండలికాల నుండి భాషాస్థాయికి ఎదిగినవి. తెలుగు మాత్రం చారిత్రక పరిణామాలవల్ల ఈ మూడు మాండలికాలనుండి ఒక ప్రమాణ భాషను ఏర్పరుచుకుంది. (ప్రమాణ భాషకు ప్రత్యేకమైన ప్రాంతం లేదు.) కాని మూడు మాండలికాలకు మూడు ప్రాంతాలు ఉన్నాయి. అందులో ఒక ప్రాంతమైన తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడ్డ చారిత్రక సందర్భంలో "తెలుగు" అని పిలవబడే ప్రామాణిక భాషనుండి బయటకు వచ్చి తెలంగాణ మాండలికం ఒక ప్రామాణిక భాషగా ఎదగాల్సిన అవసరం ఉంది. "తెలుగు" ప్రామాణిక భాషనుండి తెలంగాణ మాండలికం ఒక ప్రామాణిక భాషగా ఎదగాలి అంటే తెలుగు ప్రామాణిక భాషలో ఉన్న పదాలు తెలంగాణ ప్రామాణిక భాషలో ఉండకూడదని కాదు. కాని తెలంగాణ మాండలికంలో ఉన్న పదాలు అన్ని తప్పనిసరిగా తెలంగాణ ప్రామాణిక భాషలో ఉండాలి.

**4. ప్రపంచీకరణ-తెలంగాణ భాష అభివృద్ధి కొన్ని వ్యూహాలు:**

ప్రపంచీకరణ నేపథ్యంలో తెలంగాణ భాష ఎలా రూపొందించాలి? తెలంగాణ భాష అభివృద్ధి ఎలా జరగాలి? బోధన, పరిశోధన, పాలన, న్యాయ పాలన, సినిమా, టీ.వి.లలో, సాహిత్య రంగాలలో ఇప్పుడు తెలంగాణ భాష అభివృద్ధి గురించి చర్చ జరగాలి. వీటన్నిటిలో పత్రికారంగం చాలా కీలకమైనది. ప్రభుత్వానికి ప్రజలకు ప్రపంచానికి అందరికి మధ్య అనుసంధాన్ని అవగాహనను కలిగించేది పత్రికలే. ప్రామాణిక భాషను ఏర్పరచడంలో పత్రికలది ప్రధాన పాత్ర. కావున పత్రిక భాషను దృష్టిలో పెట్టుకొని వ్యాస విస్తరణ పరిధిని దాటకుండా కొన్ని వ్యూహాలు ఇక్కడ చర్చించడం జరుగుతుంది.

**4.1. ప్రపంచీకరణ-తెలుగు-ప్రామాణిక తెలంగాణ భాష:**

తెలంగాణ ప్రామాణిక భాషగా మారాలంటే ప్రపంచీకరణను ఎదుర్కోవడం ఒక సమస్య ఐతే తెలంగాణలోని మాండలిక భాషావైవిధ్యాన్ని ఎదుర్కోవడం మరోసమస్య. ప్రపంచీకరణవల్ల ఎంతలాభం ఉందో అంత నష్టం కూడా ఉంది. (ప్రపంచీకరణవల్ల వైవిధ్య సంస్కృతుల సమ్మేళనం జరుగుతుంది. అనేక భాషలు ఒకచోట చేరడంవల్ల భాషల్లో ఆదాన ప్రదానాలు జరిగి భాషలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. అదే సమయంలో ఇతర భాషలనుండి వచ్చిన పదాల ఆధిపత్యంవల్ల, ప్రాచుర్యంవల్ల భాష నష్టపోయే అవకాశం కూడా పుష్కలంగా ఉంది. అలాంటి పరిస్థితే తెలుగుకు ఏర్పడింది. ఈ సందర్భంలో తెలంగాణ మాండలికం

భాషగా ఎదగాలంటే ముందే ప్రామాణిక భాషగా మారిన తెలుగును ఎదుర్కోవడంతోపాటు ప్రపంచీకరణను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది.

**4.2. తెలంగాణ మాండలికం- అంతర్గత సమస్యలు-బహిర్గత సమస్యలు:**

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు ప్రామాణిక భాషగా ఏర్పడే క్రమంలో తెలంగాణకు ఎలాగైతే అన్యాయం జరిగింది అని అనుకుంటున్నారో అదే పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో ఎదురయ్యే అవకాశం ఉంది. తెలంగాణ మాండాలికం ప్రామాణిక భాషగా ఏర్పడే సమయంలో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల మాండలిక వైవిధ్య పదాలకు అన్యాయం జరిగే అవకాశం పుష్కలంగా ఉంది. అంటే తెలంగాణ ప్రామాణిక భాషకు తెలంగాణ "ఏడు" అనే సంఖ్యావాచక పదాన్ని మెట్పల్లి, కోరుట్ల ప్రాంతంలో "యోడు" అని అంటారు. తెలంగాణ మాండలికం ప్రామాణిక భాషగా మారే క్రమంలో ఏడు గ్రహించాలా? యోడు గ్రహించాలా? అంటే ఏడును గ్రహించాల్సి వస్తుంది. ఎందుకంటే "ఏడు" అనే పదమే మిగతా చోట్లో కూడా ఉంది కాబట్టి. యోడు పదం మాండలికంగానే మిగిలిపోతుంది. కరీంనగర్ జిల్లాలో ధర్మపురి, జగిత్యాల ప్రాంతంలో "చెయ్యలేదు" అని అంటే అదే అర్థంలో మెట్పల్లి, కోరుట్ల ప్రాంతంలో "చెయ్యలేను" అని అంటారు. "చెయ్యలేదు" అనేదే ప్రామాణిక భాష అవుతుంది. "చెయ్యలేను" అనేది మాండలిక అభివ్యక్తీకరణగా మిగిలిపోతుంది. ఇలా తెలంగాణ మాండలికం ప్రామాణిక భాషగా మారాలంటే మొదట అంతర్గత సమస్యను, ఆ తరువాత ("తెలుగు" ప్రామాణిక భాషనుండి తెలంగాణ మాండలికం ఒక ప్రామాణిక భాషగా ఎదగడం అనే) బహిర్గత సమస్యను ఎదుర్కుంటూ ప్రపంచీకరణ సమస్యను ఎదుర్కోవాలి. అనగా ప్రపంచీకరణ పుణ్యమా అని ఆంగ్ల భాష ఆధిపత్యం ముందు తెలుగు నిలబడలేకపోతుంది అనుకునే సమయంలో తెలంగాణ మాండలికం ప్రామాణీక భాషగా ఎలా ఎదుగుతుంది అనేది ప్రధానమైన ప్రశ్న.

**5. పత్రికలలో తెలంగాణ భాష ఉపయోగించే విధానం-కొన్ని వ్యూహాలు:**

తెలంగాణ తొలి పత్రిక "సేద్య చంద్రిక" ఇది 1885లో వెలువడిన ప్రభుత్వ పత్రిక. దాని నిర్వాహకులు మున్షీ మహమ్మద్ మఖ్తాక్ అహమద్ మాలిక్‌గారు దానిలో "మామిడి చెట్లకు ఆశించే పురుగులను చంపుట" అనే విషయం ఇలా సాగింది. "వక వ్యాళ చింన్న చింన్న మామిడి చెట్లమీద వంన్నె పురుగులు చేరినట్లైతే... ...ఇందుకు శికిచ్చ యిది గదా వక్క శేరు మెత్తటి సబ్బును నాలుగు శేరుల నీళ్ళలో వుడక బెట్టి... ...వక్క శేరు కిరోసిన్ ఆయుల్ అనగా హైద్రాబాద్ దేశస్తులు గ్యాసు నూనె అని హిందుస్తాన్ దేశస్తులు మంటి నూనె అని అంటారు. మరీంన్ని దీపం నిమిత్యం విశేషించి వాడుకుంటారు. యిది కలిపి చెట్ల మొదళ్ళలో, పైనా చల్లాలి." (దక్కన్ ల్యాండ్. జూన్, 2014. డా. జి.ఎస్.వరదాచారి రాసిన వ్యాసం "తెలంగాణ పత్రికా వికాసం" నుండి) ఇందులో కొన్ని అంశాలు చూడండి.

1. అక్షరాల్లో మార్పులు: ఒకవేళ>వకవ్యాళ, నిమిత్తం>నిమిత్యం, ఒక> వక లేదా వక్క. ఒ బదులు వ రాయడం కనిపిస్తుంది. "వే" అనేది "వ్యా" అయ్యింది. వ్యవహారంలో ఉన్నట్టుగా రాసే ప్రయత్నం చేసినట్టు గమనించవచ్చు.

2. పూర్ణ బిందువు అధికంగా చేరడం: చిన్న్న, మరీంన్ని . పూర్ణ బిందువు అనవసరంగా చేరినది. ఉచ్చారణలో అలా అనిపించేది కావచ్చు. ఉచ్చారణలో ఉన్నట్టుగా రాసే ప్రయత్నం చేయడం వల్ల ఈ తప్పు దొర్లింది.

3. ఒక పదానికి మూడుచోట్ల పదప్రయోగాలను చూపుట: క్రిరోసిన్ ఆయిల్...> హైద్రాబాద్ దేశస్తులు గ్యాసు నూనె అని అంటారు. ఇప్పుడు తెలంగాణలో "గాంచు నూనె" అని అంటున్నారు. ఈ పదం నలిమెల భాస్కర్‌గారు రూపొందించిన తెలంగాణ నిఘంటువులో చోటు చేసుకుంది. క్రిరోసిన్ ఆయిల్> "హిందుస్తాన్ దేశస్తులు మంటి నూనె అని అంటారు. హిందిలో "మిట్టీకా తేల్" అనే పదం మంటి నూనె (మిట్టీ=మంటి) అని అయ్యింది. ఇలా తొలినాళ్ళలో ఉన్న సమస్యలే ఇప్పుడూ ఉన్నాయి. జిల్లా జిల్లాకు మారుతున్న మాండాలికాన్ని బట్టి దినపత్రికల్లో ప్రత్యేక జిల్లా ఎడిషన్‌లలో మాండలికాన్ని వాడితే ప్రామాణిక భాష ఏర్పడక పోగా లేని గందరగోళాన్ని, అస్పష్టతను సృష్టించడం జరుగుతుంది. కావున వీటిని అధిగమించడానికి కొన్ని వ్యూహాలు ఇవ్వడం జరుగుతున్నది.

### 5.1. కృత్రిమంగా మాట్లాడడం తెలంగాణ ప్రామాణిక భాష కాదు:

ప్రస్తుతం తెలుగులో వెలువడే ఏ పత్రికను చూసినా తెలంగాణ మాండలికం ఇంకా ప్రామాణిక భాషగా మారలేదు అని అర్థం ఔతుంది. కేవలం ఉర్దు పదాలను వాడడం, గకార ఆగమ, పదాది వకారలోప పదాలను వాడడం వల్ల తెలంగాణ మాండలికం ప్రామాణిక  భాషగా మారినట్టు కాదు. తెలంగాణ నుడికారం ఉంటేనే తెలంగాణ మాండలికం ప్రామాణిక భాషగా మారినట్టు. అప్పుడే తెలంగాణ మాండలికం తన అస్తిత్వాన్ని కాపాడుకోవడంతోపాటు ప్రత్యేక గుర్తింపును పొందుతుంది. ఇతరులకు అర్థం కాకూడదు అని కృత్రిమంగా మాట్లాడడం తెలంగాణ ప్రామాణిక భాష కాదు. తెలంగాణ సహజ వ్యవహార శైలికి ఆటంకం కలుగకుండా ఇతరులకు సాధ్యమైనంత వరకు అర్థమయ్యే విధంగా మాట్లాడడం ప్రామాణికిఅ తెలంగాణ భాష అనిపించుకుంటుంది. ఇతరులకు అర్థం కాకూడదు అనేదే లక్ష్యంగా పెట్టుకుంటే ప్రామాణిక తెలంగాణ భాష అభివృద్ధి జరుగుతుందే కాని తెలంగాణ భాష విస్తరించదు, ఆదరణను పొందదు.

### 5.2. పాఠకుల, పాలితుల కోసం ప్రామాణిక భాష:

ఏ ప్రాంతం నుండి రచయితలు ఎక్కువగా ఉండి, సాహిత్యాన్ని ప్రభావితం చేస్తారో వారి భాషా ప్రయోగాలు ప్రామాణికతను పొందుతాయి. పాలకుల ఆదరణ పొందిన భాషనే ప్రామాణిక భాషగా మారుతుందని చరిత్ర చెప్పుతున్నది. కాని రచయితల, పాలకుల కోసం ప్రామాణిక భాష కాదు. పాఠకుల, పాలితుల కోసం ప్రామాణిక భాష ఏర్పడాలి. కావున నూతనంగా ఏర్పడిన తెలంగాణలో జిల్లాల వారిగా మాండలిక పదాలపై పరిశోధన జరగాలి. అత్యధిక సంఖ్యాకులు వాడే పదాలనే ప్రామాణిక భాషలో ఉండేటట్టు చూడాలి.

**5.3. ప్రామాణిక తెలంగాణ భాష-కావ్య గౌరవం:**

పూర్వం కావ్యాలలో వాడిన పదాలు ఇంకా తెలంగాణ పామర జనంలో వ్యవహారంలో ఉండడాన్ని గమనించవచ్చు. వాటిని గుర్తించి ప్రామాణిక భాషలో చేర్చాల్సిన బాధ్యత రచయితల, పాలకుల, పత్రికల, టి.వి., సినిమాల వంటి ప్రసార సాధనాలపై ఉంది. దానివల్ల ప్రాచీన సాహిత్యానికి గౌరవం లభించడంతోపాటు ప్రామాణిక తెలంగాణ భాషకు ఔన్నత్యం పెరుగుతుంది. ఆచార్య రవ్వా శ్రీహరిగారు రాసిన "ఉదయ భారతి" గ్రంథంలో నుండి "తెలంగాణ తెలుగు పలుకుబళ్ళు" వ్యాసం నుండి కొన్ని ఉదాహరణలు చూడండి.

1. **ఎరుక:** తెలంగాణ మాండలికంలో పండిత పామర జనుల్లో మరియు ప్రాచీన కావ్యాలలో ప్రచారంలో ఉన్న పదం. దీని స్థానాన్ని ప్రామాణిక తెలుగులో "తెలుసు" అనే పదం ఆక్రమించింది. "ఎరుక" పదమధ్య "రు" లోని ఉ కారం లోపించి "ఎర్క" అనే రూపాంతరం కూడా ప్రచారంలో ఉంది. ఇలాంటి పదాలే **అంగలార్చు**=దుఃఖించు (శ్రీనాథుని ప్రయోగం), **కర్రె**=నల్లని (భారతంలో ప్రయోగం) కరివేపాకులో "కరి" అంటే నల్లనిది అని అర్థం. **కొంచపోవు** (కొనుచుపోవు>కొన్చు పోవు>కొంచ పోవు) **తాన**=తావున (వద్ద) వు లోపించింది. ఇలా చాలా పదాలు ఉన్నాయి.

**5.4. గ కారం ఆగమం:**

తెలంగాణలో అచ్చుతో మొదలయ్యే పదాలకు గ కారం ఆగమంగా చేర్చడం జరుగుతుంది కాని ఇది వైకల్పికమే. గ కారం లేకుండా కూడా ప్రయోగం ఉంటుంది. అది-గది. ఐతే ప్రామాణిక భాషలో గది అంటే ఒక ఇంటిలో ఒక గది అని అర్థం ఉంది. గది అన్నప్పుడు తెలంగాణలోని అదియా? లేక ప్రామాణిక భాషకు లోని గదియా? అనే అనుమానం కలుగుతుంది. సందర్భాన్ని బట్టి అర్థం స్ఫురించినా అది తొందరగా జరుగక శ్రోతకు అసౌకర్యం కలుగుతుంది. గది అనే అర్థంలో తెలంగాణలో అఱ అనే పదం ఉంది. కాని ఈ గ కారం ఆగమం 'గది' విషయంలోనే కాక ఇంకా చాలా పదాలు ఇలా ఏర్పడడం వల్ల తెలంగాణ భాష అంతా గకారమయంగా కనిపిస్తుంది. ఉదా: అది-గది, ఇది-గిది, అక్కడ-గక్కడ, ఇక్కడ-గిక్కడ, ఎక్కడ ★గెక్కడ (అసాదు రూపం), ఇసొంటి (ఇటువంటి)-గిసొంటి, అసొంటి-గసొంటి, అప్పుడు-గప్పుడు, ఇప్పుడు-గిప్పుడు

**5.4.1. "గ"కార ఆగమం-సమస్య-పరిష్కార వ్యూహాలు:**

ప్రామాణిక తెలంగాణ భాషకులో "గ" కార ఆగమం ఉండాలా? వద్దా? అనేది సమస్య. పరిష్కార మార్గానికి వ్యూహాలు చూడండి.

1. ఇది వైకల్పికమే కనుక పత్రిక భాషలో వాడకున్నా నష్టమేమి లేదు.
2. ఇది వ్యవహార భాషకే పరిమితమై ఉంటే సరిపోతుంది. ఎందుకంటే వ్యవహర్తలను ఇప్పటికిప్పుడు మార్చడం సాధ్యం కాదు. అక్షరాస్యులు అయ్యేకొద్ది వారిలో మార్పు వస్తుంది. రాకున్నా నష్టమేమి లేదు.
3. 'గ' కార ఆగమం పత్రిక భాషలో చేర్చినా నష్టమేమి లేదు. కాని గ్రాంథిక భాషలోని యడాగమంలా ఇది కూడా గ్రామ్య భాషగా గుర్తింపు పొందుతుంది.

4. పత్రికల్లో గ్రామీణ భాష రాయాలనుకుంటే "గ" కార ఆగమంతో రాయవచ్చు. గ్రాంథిక భాష రాయాలనుకుంటే "య"కార ఆగమంతో రాయవచ్చు. అది పత్రికల ప్రయోజనం మీద ఆధారపడి ఉంటుంది. ఎవరికోసం ఏ ఉద్దేశంతో రాస్తున్నారన్న దాన్ని బట్టి పత్రికలకు ఆ స్వాతంత్ర్యం ఉంది. కాని ప్రామాణిక తెలంగాణ భాషలో రాయాలంటే "గ" కార ఆగమం, "య" కార ఆగమం లేకుండా అచ్చులను అచ్చులుగా రాస్తే సరిపోతుంది.

5. ఒకవాక్యంలోని మొదటి పదం అచ్చుతో మొదలైతే దాన్ని అచ్చుతోనే వాడి ఆ తరువాత వచ్చే పదాలలో అచ్చు మొదట ఉంటే హల్లుల మధ్య అచ్చు ఉచ్చరించడం అసౌకర్యంగా ఉండడంచేత సౌకర్యం కోసం య కారం అగమం చేసుకొని అచ్చును హల్లుగా ఉచ్చరించే లక్షణం తెలుగు వారికి ఉంది. అదే యడాగమ సంధి. అలాంటిదే తెలంగాణ భాషలో గకార ఆగమం ఉంది. "య"కార ఆగమం గ్రాంథికమైతే "గ"కార ఆగమం గ్రామ్యం. గ్రాంథిక య కారం ప్రామాణిక భాషలో పోయింది కావున గ్రామ్యమైన "గ" కార ఆగమం పోవలసిన అవసరం ఉంది. కాని అది వ్యవహర్తల ఇష్టం.

### 5.4.2. "వ"కారం లోపం-సమస్య-పరిష్కార వ్యూహాలు:

తెలంగాణలో వకారంతో మొదలయ్యే పదాలలో "వ"కారం లోపించిన ప్రయోగం ప్రత్యేకం. చదువుకున్నవాళ్ళు వకారాన్ని లోపించనివ్వరు చదువుకోనివాళ్ళు వకారాన్ని వైకల్పికంగా లోపించ చేస్తారు. అచ్చిండు, వచ్చిండు రెండు ప్రయోగిస్తారు. "వ"కార లోపం తెలంగాణలో ఉండాలా? వద్దా? అనేది సమస్య. "వస్తున్నాడు" అన్నప్పుడు అందులోని ధాతువు వచ్. తెలుగులో వచ్ ధాతువు ఉంది కాని అచ్ ధాతువులేదు. కావున ప్రామాణిక తెలంగాణ భాషలో "వ"కారం లోపించడం అనే లక్షణం ఉండకూడదు. దానివల్ల పెద్ద ప్రయోజనంగాని, ప్రమాదంగాని లేదు. పత్రిక భాషలో వ కారంతో, వ్యవహారిక భాషలో వకారంతోగాని వకారం లోపించిగాని ప్రయోగాలు ఉండవచ్చు. అనగా "వ" కారం లోపించడం అనే లక్షణం వ్యవహారానికే పరిమితం చేయాలి.

### 5.4.3. తెలంగాణ భాషలో పూర్ణానుస్వారం:

గ్రాంథిక భాషలో అరసున్నతో ఉన్నపదాలు తెలంగాణ భాషలో పూర్ణానుస్వారంతో ఉన్నాయి. ఉదా: ఇంక–ఇంక, రాగ–రాంగ, పోగ–పోంగ, అనగ–అనంగ, తినగ–తినంగ పండుకున్నాడు–పండుకున్నాడు.

1. పూర్ణానుస్వారం తెలంగాణ ప్రజలు తమ భాషలో నిలుపుకున్నారు. కావున "వచ్చిండు" లాంటి ప్రయోగాలు ప్రామాణిక తెలంగాణ భాషలో ఉండాలి.

2. పూర్ణానుస్వారం ప్రాచీన తెలుగు శాసన భాషలో ఉండి తన అస్తిత్వాన్ని కోల్పోయి, అరసున్నగా గ్రాంథిక భాషలో మిగిలి ప్రామాణిక భాషలో కనుమరుగైంది. తెలంగాణ మాండలికంలో నిలిచి ఉంది. దీనికి కారణం తెలంగాణేతర ప్రాంతీయ భాష ప్రామాణికంగా మారడం. కాబట్టి ప్రామాణిక తెలుగులో పూర్ణానుస్వారం కనిపించదు. కావున తెలంగాణ మాండలికం ప్రామాణిక భాషగా మారే ఈ శుభ సందర్భంలో పూర్ణానుస్వారంతో కూడిన పదాలు ప్రామాణిక తెలంగాణ భాషలో ఉండాలి.

3. తెలంగాణ మాండలికంలో పూర్ణానుస్వారంతో కూడిన పదాలు వాడడం సహజం. ఉదా: పేడ-పెండ

4. పూర్ణానుస్వారంతో కూడిన పదాలవల్ల తెలంగాణ భాషకు అదనంగా నాదగుణం కలుగుతుంది. కావున సంగీతానికి అజంత భాష ఎంత సౌలభ్యంగా ఉంటుందో నాదగుణం దానికి అదనపు సౌందర్యాన్ని చేకూరుస్తుంది. కావున పూర్ణానుస్వారం తెలంగాణ భాషలో నిలిచి ఉండాలి. వచ్చిందు, పోయిందు లాంటి తెలంగాణ మాండలిక పదాలు ప్రామాణిక తెలంగాణ భాషలో ఉండాలి.

### 5.4.4. ప్రమాణ భాష లక్షణాలు-తెలంగాణ భాష:

"భాష-సమాజం సంస్కృతి" అనే గ్రంథంలో "తెలుగు భాష నాడు, నేడు, రేపు" అనే వ్యాసంలో భద్రిరాజు కృష్ణమూర్తిగారు ప్రమాణ భాషకు లక్షణాలు చెప్పారు. తెలంగాణ మాండలికం ఆ లక్షణాలు అలవర్చుకుంటే ప్రామాణిక భాషగా మారే అవకాశం ఉంది.

1. ఎక్కువ మంది వ్యవహర్తలకు సమ్మతం కావటం: తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడింది కాబట్టి ఈ లక్షణం చేకూర్చవచ్చు.
2. వివిధ రంగాలలో ఉపయోగించడం: బోధన, పరిశోధన, పాలన, న్యాయ పాలన, పత్రిక, సినిమా, టీ.వి.లలో, సాహిత్య రంగాలలో తెలంగాణ మాండలికం ఉపయోగించడంవల్ల ఈ లక్షణం అలవడుతుంది.
3. ప్రమాణ భాషను నేర్చుకోవటమే విద్యావంతులుగా గుర్తించబడటానికి లక్షణం కావటం: విద్యా బోధనలో తెలంగాణ మాండలికం చేరితే ఈ లక్షణం చేకూరుతుంది.
4. ఆధునిక వచన సాహిత్యం ఆ భాషలోనే ఉండటం: కథ నవల మొదలైన వచన సాహిత్య ప్రక్రియల్లో తెలంగాణ మాండలికం చేరితే ఈ లక్షణం చేకూరుతుంది.
5. ఒక భాష మాట్లాడే వాళ్ళ సంస్కృతి వికాసానికి అది సంకేతం కావటం: అంబటాల్ల లాంటి పదాలు ఉపయేగిస్తే అవి తెలంగాణ సంస్కృతి వికాసానికి సంకేతం అవుతాయి.

## 6. ముగింపు:

ప్రపంచీకరణ ప్రభావాన్ని తప్పించుకోవడం ఎవరివల్ల కాదు. కాని దానికి అస్థిత్వ ఉద్యమాలు ఎదురు వెళ్తున్నాయి. ప్రాంతీయ, భాషా అస్థిత్వ ఉద్యమాలు తమ ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రపంచీకరణలో భాగంగా వచ్చిన సరళీకరించిన ఆర్థిక విధానాలు మానవ జీవన విధానాన్ని పెనుమార్పులకు గురిచేస్తున్న సందర్భంలో భాషలో కూడా అనేక మార్పులు చోటు చెసుకున్నాయి. ఆ మార్పులు మౌళికాంశాలను తాకినప్పుడు అస్థిత్వం దెబ్బ తింటున్నదని భావించి ఎదురించడం ముదలౌతుంది. విద్య, ఉపాధి, వ్యాపారం, కొరకు వివిధ ప్రాంతీయులు ఒక ప్రాంతంలో చేరినప్పుడు వారి వారి భాషలను పరస్పరం పోల్చుకోవడం ద్వారా వ్యత్యాసాన్ని గుర్తించడం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో ఒకరినొకరు ఎగతాళి చేసుకోవడం జరగవచ్చు. అదే తెలంగాణ మాండలికానికి జరిగింది. బేత్రారం(గురువారం), ఎర్క(తెలుసు), తోలుకొనిపోవు(తీసుకొనిపోవు), అచ్చిందు(వచ్చాడు), పోయిందు(వెళ్ళాడు) లాంటి ఎన్నో పదాలు తెలియని

వారికి వింతగానే అనిపిస్తాయి. అది సహజం. కాని ఈ ఒక్క భాష అంశమే కాక  మిగతా అర్థిక, చారిత్రక, సాంస్కృతిక  మొదలైన అంశాలు తెలంగాణ వేరు కావడానికి కారణమయ్యాయి. కాని తెలంగాణలో మాండలిక వైవిధ్యం విషయంలో ఏ వైవిధ్య రూపం అన్యాయానికి గురి కాకుండా చూసుకోవలిసిన అవసరం ఉంది. లేదంటే సమస్య మళ్ళీ మొదటికి వస్తుంది. దానితో పాటు తెలుగును సుసంపన్నం చేసిన భాషల్లో సంస్కృతం, ప్రాకృతం, ఆంగ్లం, హిందీ, ఉర్దూ భాషలను గుర్తించాలి. కాలక్రమంలో ఆయా భాషా పదాలు తెలుగుగానే మారిపోయాయి. తెలంగాణలో కూడా అలానే జరిగింది. అన్నం(సంస్కృతం), తువ్వాల(ఆంగ్లం), దంద(ఉర్దూ) లాంటి పదాలు తెలంగాణీకరించబడ్డాయి. వాటిని తొలగించకుండా తెలంగాణ వ్యవహర్తలకు సహజ శైలికి అనువైన పదజాలాన్ని, అభివ్యక్తీకరణ విధానాలతో తెలంగాణ ప్రామాణిక భాషను రూపొందించుకోవల్సిన అవసరం ఉంది.

*****

# 20. ప్రపంచీకరణ యుగం: ప్రభుత్వ పాలనారంగంలో తెలుగు భాష అమలు, అభివృద్ధి వ్యూహాలు

ఎస్. చంద్రయ్య
పిహెచ్. డి. పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం.
<shivachandu4u@gmail.com>

## 0 సంక్షిప్తి

పాలన, ప్రభుత్వ పాలనల ప్రాధాన్యత ఏమిటి?, ఉత్తరప్రత్యుత్తరాల విషయంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో తెలుగు భాష అమలుకు సంబంధించిన భాషాపరమైన సమస్యలను ఎదుర్కోడానికై ఏర్పర్చుకోవాల్సిన వ్యూహాలు ఏమిటి? మొదలైన విషయాలు ఈ పత్రంలో చర్చించబడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికే తెలుగులో జరుగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన పత్రాల భాష, శైలి ఉద్ధరణావశ్యకతను కూడా ఈ పత్రం చర్చించింది. ఈ పత్రం రచన క్షేత్ర పర్యటనలో సేకరించిన వివిధ రకాల పత్రాల్లో వినియోగించిన భాష ఆధారంగా రచించడమైంది. ఖుత్బుల్లాపూర్ 'మండల ప్రజాపరిషత్తు కార్యాలయం', కూకట్‌పల్లి 'తహసీల్దార్ మరియు డిప్యూటీ కలెక్టర్ కార్యాలయాల'లో సేకరించిన వివిధ రకాలైన పత్రాలు ఈ పత్ర రచనకు ప్రధాన ఆకరాలు.

## 1 పరిశోధన పత్ర నేపథ్యం

ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చే లక్ష్యంతో బయలుదేరిన ప్రపంచీకరణ– వివిధ దేశాల, జాతుల భాషాసంస్కృతులమీద, వాటి జీవన విధానం మీద గణనీయమైన ప్రభావాల్ని వేసింది. అనేక భాషల, జాతుల సంపుటి అయిన భారతదేశంలోకి ప్రపంచీకరణ ప్రవేశించిన తరువాత, స్థానికంగా ఉన్న అనేక మాతృభాషలు తమ ఉనికిని కోల్పోతున్నాయి. కొన్ని అంతరించిపోతున్న భాషల జాబితాలో చేరాయి. స్థానిక సంస్కృతులమీద, విలువలమీద ఆంగ్ల భాషాసంస్కృతులను అమలుచేసి, మన దేశంలోనే ఉంటూ మనదికాని సంస్కృతిలో జీవించవలసిన అగత్యాన్ని ప్రపంచీకరణ మనకు కల్పించింది. ఈ నేపథ్యంలో మొత్తంగా మాతృభాషలను అందులో భాగంగా తెలుగును పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని ఈ పత్రం చర్చిస్తుంది. తెలుగు భాషాపరిరక్షణకు, అమలుకు సంబంధించిన ఈ చర్చ ప్రధానంగా ప్రభుత్వ పాలనారంగంలో తెలుగు అమలు జరగవలసిన అవసరాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు మరింత చేరువచేయటానికి తెలుగు భాష నిర్వహించే పాత్రను, క్షేత్ర పర్యటనలో సేకరించిన సమాచారం ఆధారంగా విశ్లేషిస్తుంది.

## 2 ప్రభుత్వ పాలన ప్రాధాన్యత

పుట్టిన మనిషికి జనన ధృవీకరణ పత్రం ఇవ్వడంతో మొదలై ఆ మనిషి మరణించిన తరువాత మరణ ధృవీకరణ పత్రం ఇవ్వడం వరకు ప్రభుత్వ పాలనతో వివిధ ప్రజాసమూహాలకు గల సంబంధం అవిభాజ్యమైంది. అంతటి ప్రాధాన్యాన్ని సంతరించుకొన్న పాలనారంగం ప్రజలపై అధికమైన ప్రభావాన్ని

వేస్తుంది. "ప్రజల సంక్షేమం పూర్తిగా దక్షత ఉన్న ప్రభుత్వ నిర్వహణ మీదనే ఆధారపడి ఉంది. అంటే వ్యక్తిపరమైన ప్రయత్నాలుకాక, ప్రభుత్వపాలన మీదనే ఆధారపడి ఉన్నదన్నమాట. ఒకవేళ ప్రభుత్వ పాలన విఫలమయితే ఆధునిక సమాజ నిర్మాణము, నాగరికత పూర్తిగా పేక మేడవలె కూలిపోతుంది" (శర్మ, ఎమ్.పి. (ఆంగ్లమూలం). మురళీధర రావు, ఆవంచ., ఇతరులు (తెలుగు అనువాదం) 2004: 63)

'మానవ జీవితంలో ఇంతటి ప్రధాన పాత్రను పోషించే పాలనలో ఉండాల్సిన అంశాలను పాలనాశాస్త్రవేత్తలు ఈ విధంగా పేర్కొన్నారు. 1. ప్రజాభిమతాలను, కోరికలను గురించి తెలుసుకోవడం, 2. ప్రజానీకం ఆలోచించవలసినదేమిటో, వాంచించవలసినదేమిటో, చేయవలసిన నిర్దిష్టమైన కార్యకలాపం ఏమిటో దానికి సలహా ఇవ్వడం, 3. ఉద్యోగులకు, ప్రజలకు మధ్య సంతృప్తికరమైన సంబంధాలను పెంపొందించడం. 4. పాలక సంస్థ చేస్తున్న పనిని ప్రజలకు తెలియజేయడం'. (శర్మ, ఎమ్.పి. (ఆంగ్లమూలం). మురళీధర రావు, ఆవంచ., ఇతరులు (తెలుగు అనువాదం). 2004: 63)

**3 పాలనాభాషగా మాతృభాషల ప్రాధ్యాన్యత- తెలుగు**

ఒక ప్రాంతంలో అధిక శాతం ప్రజలు మాట్లాడే భాషను అనుసరించి ప్రభుత్వాలు ఆ భాషను ఆ ప్రాంతానికి అధికార భాషగా నిర్ణయిస్తాయి. మన దేశానికి హిందీ అధికార భాష. మన రెండు రాష్ట్రాలకు తెలుగు అధికార భాష. ఒక భాషని అధికార భాషగా నిర్ణయించిన తర్వాత ఆయా ప్రభుత్వాలు అన్ని విధాలా ఆ భాషను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. అన్ని ప్రభుత్వ కార్యకలాపాల్లో సాధ్యమైనంతవరకూ ఆ భాషనే ఉపయోగించాలి.

ప్రభుత్వ పాలన సామాన్యంగా దేశీయ, రాష్ట్రీయ, స్థానిక ప్రభుత్వాల కార్యనిర్వాహక శాఖల కార్యకలాపాలకు సంబంధించి మాతృభాషను కాపాడుకోవటానికి ఉత్తర ప్రదేశ్, ఒడిషా, తమిళనాడు, అస్సాం, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ (1966)లో తమ తమ భాషల్ని అధికార భాషగా చట్టాలను చేసుకున్నాయి. 1974లో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ఏర్పాటయింది. ఇది ప్రభుత్వ అవసరాలకు తెలుగు వాడటానికి సంబంధించిన ప్రగతిని సమీక్షించి, తెలుగు భాష వినియోగానికి సిఫారసులు చేస్తుంది. 1974 నుండి 1979 వరకు రాష్ట్ర స్థాయిలో తెలుగు అమలు విషయమై ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వులు ఈ విధంగా ఉన్నాయి. "మెమో నం...167, (19-3-1988), జీవో ఎమ్.ఎస్. నం. 587 (28-10-1988), జీవో ఎమ్.ఎస్. నం. 218 (22-3-1990), జీవో ఎమ్.ఎస్. నం. 420 (13-9-2005). ఈ ప్రభుత్వ ఉత్తర్వుల్లోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

"ఆంగ్లంలో వచ్చిన ఏ ఉత్తరం, ప్రతిపాదనైనా చర్యతీసుకోకుండా... తిప్పి పంపేసే అధికారం రాష్ట్రంలోని ప్రతి గెజిటెడ్ అధికారికీ ఉంది. తమకంటే పై కార్యాలయాలనుంచి ఆంగ్లంలో వచ్చిన వాటి పట్లా

ఇలాగే చేయొచ్చు. మెమో నం...167, (19-3-1988). నవంబర్ 1, 1988 నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే జరపడంతో పాటు, అన్ని ప్రభుత్వ ఉత్తర్వులను తెలుగులోనే జారీ చేయాలి. ఆంగ్లం వాడకూడదు. జీవో ఎమ్.ఎస్. నం. 587 (28-10-1988)" (ఈనాడు దినపత్రిక.17-12-2012)

**4 ప్రభుత్వ పాలనారంగంలో పని విధానం: తెలుగు భాష అమలు**

ప్రభుత్వ పాలనారంగంలో పని విధానం గురించి మాట్లాడుతున్నామంటే, ఆయా పనుల్లో తెలుగు భాష అమలుకు గల అవకాశాల్ని అన్వేషించడమే అవుతుంది. ఈ పత్ర రచనకు ముఖ్య ఆకర ప్రభుత్వ కార్యాలయాలైన ఖుత్బుల్లాపూర్ 'మండల ప్రజాపరిషత్తు అభివృద్ధి కార్యాలయం', కూకట్‌పల్లి 'తహసీల్దార్ మరియు డిప్యూటీ కలెక్టర్ కార్యాలయాలలో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలను కాస్త విస్తరించి ఇతర కార్యాలయాలను కూడా కలుపుకొని, వాటిల్లో జరిగే పని విధానాలను ఈ కింది విధంగా క్రోఢీకరించవచ్చు.

1. ప్రభుత్వ ఉత్తర్వుల జారీ (జి.ఓ.), 2. గవర్నమెంట్ మెమోలు, 3. వివిధ శాఖల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు, 4. వివిధ ధృవపత్రాల జారీ, 5.చట్టాలు, 6. నిబంధనలు, 7. రిజిస్టర్లు, 7.1 పంపిణీ రిజిస్టర్, 7.2 వ్యక్తిగత రిజిస్టర్

ఏ కార్యాలయమైనా తమ వద్దకు వచ్చిన లేదా తాము ఇచ్చే ధృవపత్రాలు మొదలైనవాటిని మూడు కేటగిరీలుగా చేసి భద్రపరుస్తుంటుంది.1 ఎల్డిస్ (ఒక సంవత్సరం పాటు), 2. డీడిస్ (పదేళ్లపాటు), 3. ఆర్డిస్ (ఎల్లకాలం), అర్ధాధికార లేఖలు (Deny official letters) (do), అనధికార లేఖలు (unofficial letters) (uo) అని ఆధికారిక లేఖలు రెండు రకాలుగా ఉంటాయి.

**5 ప్రభుత్వ పాలనారంగంలో తెలుగు భాష అమలు : అభివృద్ధి వ్యూహాలు**

4వ ఉపవిభాగంలో వివరించిన పని విధానంలో వినియోగించే దాదాపు వంద ధృవపత్రాలను, దస్త్రాలను సేకరించడమైంది. వీటిని భాషా విషయకంగా అధ్యయనం చేసిన తరువాత ఈ కింది విధంగా వింగడించుకునే అవకాశం ఉంది.

5.1 పూర్తిగా ఆంగ్లంలో ఉన్న పత్రాల సంస్కరణ

5.2 ఆంగ్ల పద ప్రయోగ తెలుగు పత్రాల సంస్కరణ

5.3 గ్రాంథిక పద ప్రయోగ పత్రాల సంస్కరణ

5.4 ఉత్తర ప్రత్యుత్తరాల్లోని తెలుగు రచనాశైలి

5.5 పాలనారంగంలో వాడే కొన్ని రకాల పదబంధాలకు సంక్షిప్తుల తయారీ

**5.1 పూర్తిగా ఆంగ్లంలో ఉన్న పత్రాల సంస్కరణ**

ఈ పత్ర రచనకు సేకరించిన పత్రాల్లోని సమాచారం చాలావరకు ఆంగ్ల భాషలోనే ఉంది. ఈ పత్ర రచన ప్రధాన ఆకర కార్యాలయాలైన తహసీల్దార్, కూకటిపల్లి వారి కార్యాలయంలో మొత్తం ఆంగ్లంలోనే ఉన్నాయి. మండల ప్రజాపరిషత్తు అభివృద్ధి కార్యాలయం, కుత్బుల్లాపూర్‌లో మాత్రం అత్యధికంగా తెలుగు భాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. జిల్లా ప్రజాపరిషత్తునుంచి వచ్చే కొన్ని దరఖాస్తు నమూనాలు ఆంగ్లంలోనే ఉండటంవల్ల వాటిలో అభ్యర్థి/లబ్ధిదారు వివరాలను పొందుపరిచి మరలా అక్కడికే తిరిగి పంపించాల్సిన సందర్భంలో ఆంగ్లంలోని దరఖాస్తులనే యధాతథంగా స్వీకరించవలసి వస్తోంది. అంతేకాక పైస్థాయి అధికారులనుంచి ఆంగ్లంలో వచ్చే వివిధాలైన పత్రాలకు తిరిగి ఆంగ్లంలోనే సమాధానాన్ని చెప్పాల్సి ఉంటుంది. పై స్థాయి అధికారులనుంచి వచ్చే ఆంగ్ల సమాచారాన్ని కిందిస్థాయి వారికి, ప్రజలకు తెలుగులో అనువదించి అందించే అనువాద వ్యవస్థ ఆ కార్యాలయాల్లో లేకపోవడంవల్లా, అందుకు అనుకూలమైన పారిభాషిక పదకోశాలు అందుబాటులో లేకపోవడంవల్ల కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యవహారాలన్నీ ఆంగ్లంలోనే జరుగుతున్నాయి అని ఆ కార్యాలయ ఉద్యోగులతో మాట్లాడిన తరువాత అర్థమవుతోన్న విషయం. ఈ కింద పొందుపరిచిన పించను దరఖాస్తును తెలుగులో అనువదించుకునే అవకాశం ఉన్నా చేయలేకపోతున్నామనే విషయం అర్థమవుతోంది.

క్షేత్రపర్యటనలో సేకరించిన పించను దరఖాస్తు పత్రం పూర్తిగా ఆంగ్లంలో ఉంది. ప్రయత్నిస్తే దానిలోని 95% పదాలను తెలుగు చేయవచ్చు. Application form for Pension అనేది ఆ దరఖాస్తు శీర్షిక. దీన్ని 'పించను దరఖాస్తు పత్రం' అనీ, అలాగే "Name of the Applicant" 'దరఖాస్తుదారుని/రాలు పేరు' అనీ, 'Old age Pension'ను 'వృద్ధాప్య పించను' అనీ తెలుగు చేసుకునే అవకాశం ఉన్నా దాన్ని అమలు చేయడంలో ఇదే ఉపవిభాగంలో పైన పేర్కొన్న అనేక కారణాలు అడ్డంకులుగా ఉన్నాయి. ఇలా అనేక దరఖాస్తులను, మండల కార్యాలయాల్లో అయితే 'కులం, ఆదాయం, స్థానికం, ఇతర వెనుకబడిన కులం' మొదలైన అనేక ధృవపత్రాలకు సంబంధించిన దరఖాస్తు పత్రాల నమూనాలను తెలుగులో రూపొందించుకునే అవకాశం ఉన్నా అటువైపుగా మొగ్గుచూపడంలేదు. కనుక అన్ని రకాల దరఖాస్తు నమూనాలను ఆధునిక తెలుగులో రూపొందించే వ్యవస్థను ప్రభుత్వం నిర్మించాల్సిన అవసరముంది.

## 5.2 ఆంగ్ల పద ప్రయోగ తెలుగు పత్రాల సంస్కరణ

తెలుగులో ఉన్న కొన్ని పత్రాల్లో అవసరంలేకున్నా అనేక ఆంగ్ల పదాలను వాడటం కనిపిస్తుంది. అలాంటి పత్రాల్లో కొన్ని అనువాదం సాధ్యమయ్యే పదాలు, మరికొన్ని ఇప్పటికిప్పుడు అనువాదం సాధ్యంకాని పదాలు ఉంటున్నాయి.

క్షేత్ర పర్యటనలో సేకరించిన 'శవ పంచనామా నివేదిక, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రముకై దరఖాస్తు' అనే రెండు పత్రాల్లో 'Report section (నివేదన విభాగం), crime number, (నేరము సంఖ్య),

criminal processor code (నేర విచారణ కోడ్/స్మృతి, సంహిత), property (ఆస్తి), finger prints beauro, (వేలిముద్రల పరీక్షాకేంద్రం) మొదలైన అనేక పదాలను తెలుగులోకి అనువదించుకునే అవకాశం ఉంది.

అదే విధంగా కొన్ని పత్రాల్లో ఉపయోగించిన ఆంగ్ల పదాలను ఇప్పటికిప్పుడు అనువదించుకొని వినియోగించుకోవడం సాధ్యంకాని పనిలా అనిపిస్తోంది. ఒకవేళ అనువదించుకున్నా వీటికన్నా ఆంగ్ల పదాలే సులభంగా ఉంటాయి అనే అభిప్రాయం ఉంది. కనుక ఆ ఆంగ్ల పదాలనే యధాతథంగా వాడుకోవడం ఉచితంగా తోస్తుంది. ఇవి చూడండి. 'Locality/land mark, ration, land number, e mail I D' మొదలైనవి కష్ట సాధ్యాలు. తెలుగు అకాడమి ముద్రించిన 'పాలన, న్యాయ పదకోశం' 'Land mark' అనే పదానికి 1. 'హద్దురాయి, సంకేత హద్దు, మైలురాయి 2. ప్రసిద్ధ విషయం అనే పదాలను సమాన అర్థాలుగా ఇచ్చింది. అదేవిధంగా 'Ration' అనే పదానికి సమానార్థకంగా 'దినవెచ్చం' అని ఇచ్చింది. ఈ సమానార్థకాలు పలకడానికి కష్టంగా ఉండటంవల్లనో ఏమో ప్రజలు, ఉద్యోగులు వాటి స్థానంలో ఆంగ్ల పదాలనే వాడుతున్నారు.

### 5.3 గ్రాంథిక పద ప్రయోగ పత్రాల సంస్కరణ

ఈ పత్ర రచన ప్రధాన ఆకరాలైన తహసీల్దార్ కార్యాలయం, కూకటిపల్లి , మండల ప్రజాపరిషత్తు అభివృద్ధి కార్యాలయం, కుత్బుల్లాపూర్‌లోనూ కొన్ని పత్రాలు పూర్తిగా తెలుగులో ఉన్నప్పటికీ, వాటిలో చాలావరకు గ్రాంథిక పదజాలం కనిపిస్తుంటుంది. ఈ కింది వాక్యాలను పరిశీలిస్తే, గ్రాంథిక పదజాలాన్ని ఏ స్థాయిలో వాడుతున్నారో అర్థమవుతుంది. వాటిలో కొన్ని వాక్య నిర్మాణాలు కూడా చాలా సంక్లిష్టంగా ఉండి, అర్థావగాహనకు ఆటంకం కలిగించే విధంగా ఉన్నాయి. ఈ కింది వాక్యాలన్నీ 'శవ పంచనామా నివేదిక", కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం దరఖాస్తు' నుంచి యధాతథంగా ఉటంకింపబడ్డాయి.

"ఎవరి వల్ల ఎప్పుడు ఎక్కడ మొట్టమొదటి సారిగా చనిపోయి ఉండగా కనుగోనబడినది?"
"ఎవరి వల్ల ఎప్పుడు ఎవరితో నుండగా అఖరి సారి బ్రతికి యుండగా కనుగొనబడెను?"
"వివాహమైనదా స్త్రీ అయినచో ఆమె భర్తకు ఆమె ఒక్కతే భార్యయా?"
"శవం కనుగొనబడిన చోటు యొక్క వివరములు, నీటిలో ఉన్న యెడల బావి యొక్క లోతు ఎంత బావిలో యుండిన యెడల"

"చనిపోయిన నా .................. గారికి ప్రభుత్వము నుండి రావలసిన.........................పొందు నిమిత్తం మమ్ములను కుటుంబ సభ్యులుగా నిర్ధారించుచూ కుటుంబ సభ్యత్వ ధృవీకరణ ధృవపత్రము మంజూరు చేయవలసినదిగా కోరుచున్నాను."

"ఇందుతో పాటు నా .....................లేటు శ్రీ/శ్రీమతి ...................................గారి యొక్క మరణ ధృవపత్రము జతపరుచుచున్నాను."

పై ఉటంకిపు వాక్యాల్లో కిందగీత గీసిన పదజాలమంతా గ్రాంథికమే. వాటిని ఆధునిక వ్యవహార తెలుగులో ఇలా రాసే అవకాశం ఉంది. 'కనుగొన్నారు?, ఎవరితో ఉన్నప్పుడు, బతికి ఉన్నప్పుడు, స్త్రీ అయితే, భార్యా?, వివరాలు, ఉంటే (ఉన్న యెడల), బావిలోతు, ఉంటే (ఉన్న యెడల), పొందడానికి, మమ్మల్ని, నిర్ధారిస్తూ, చేయమని కోరుతున్నాను, దీనితోపాటు, గారి మరణ, జతపరుస్తున్నాను.

పై దరఖాస్తు పత్రాల విశ్లేషణ– దరఖాస్తు పత్రాలను రూపొందించే ఉద్యోగులకు ఆధునిక తెలుగు పదజాలంపై అవగాహన తక్కువ ఉన్న విషయాన్ని తెలుపుతోంది. అదే విధంగా ఆధునిక తెలుగు వాక్య నిర్మాణాలపై కూడా అవగాహన తక్కువ ఉన్నట్టు తెలుస్తోంది. పాలనారంగంలో అత్యంత ముఖ్యమైన పాత్రను పోషించే దరఖాస్తు పత్రాల రూప కల్పన విషయంలో ఆధునిక తెలుగు పదజాలంపై, దాని వ్యాకరణంపై అవగాహన ఉన్న భాషాశాస్త్రవేత్తలతో ప్రభుత్వ ఉద్యోగులకు అవగాహనా తరగతులను పెట్టించడమో, లేక అటువంటి వారినే వీటి రూపకల్పనకు ఉద్యోగులుగా నియమించడమో చేయటంవల్ల ఈ గ్రాంథిక పద ప్రయోగ భాషాసమస్యను అధిగమించవచ్చు.

### 5.4 ఉత్తర ప్రత్యుత్తరాల్లోని తెలుగు రచనాశైలి

5.3.లో చెప్పినట్టు వివిధ దరఖాస్తుల రచనలో, వివిధ నియమావళి పత్రాల రచనలో గ్రాంథిక పదజాలాన్ని వాడటం మాత్రమే కాకుండా, గ్రాంథిక భాషావ్యాకరణ పద్ధతిలో చేసిన క్రియా రూపాల నిష్పాదన కూడా కనిపిస్తుంది. గ్రాంథిక రచనాశైలిలోనూ పత్రాల రచన జరగటాన్ని మనం గమనించవచ్చు. అంతేకాక అవసరంలేకపోయినా కఠిన పదాలను, మౌఖిక వ్యవహారానికి దూరమైన పదాలను వాడటం కూడా గమనించవచ్చు. ఈ విషయాలను నిరూపించే కొన్ని ఉదాహరణలను ఈ కింద చర్చించడమైంది.

#### 5.4.1 ఆధునిక వ్యాకరణ పద్ధతిలో క్రియా రూపాలను నిష్పన్నం చేసి వాడటం

ఆధునిక తెలుగులో భావార్థక క్రియానిష్పాదనం క్రియాధాతువుకు అటం/అడం అనే భావార్థక ప్రత్యయం చేరటంవల్ల జరుగుతుంది. కానీ ఈ పత్ర రచనకు సేకరించిన కొన్ని పత్రాల్లో 'ట' అనే భావార్థక ప్రత్యయాన్ని చేర్చి భావార్థక క్రియలను సాధించుకునే విధానాన్నే అనుసరిస్తున్నట్టు కనిపిస్తుంది. దీనికోసం ఈ కింది ఉదాహరణలను చూడండి. వాటిని ఆధునిక తెలుగులోకి మార్చగా ఏర్పడిన రూపాలు కూడా వాటి పక్కనే ఇవ్వబడ్డాయి.

ప్రారంభించు+ట=ప్రారంభించుట> ప్రారంభించటం (ఆధునిక తెలుగు వ్యవహారం)

తీస్+కొను+ట=తీసుకొనుట>తీసుకోవటం (ఆధునిక తెలుగు వ్యవహారం)
చర్చించు+ట=చర్చించుట> చర్చించటం (ఆధునిక తెలుగు వ్యవహారం)
చదివించు+ట=చదివించుట>చదివించటం (ఆధునిక తెలుగు వ్యవహారం)

అదే విధంగా వివిధ భావార్థక క్రియాంతాలమీద కు/కై ప్రత్యయం చేరినప్పుడు ఎలాంటి మార్పులు జరగని రూపాలు కొన్ని పత్రాల్లో కనిపిస్తున్నాయి. ఉదాహరణకు ఈ కింది ప్రయోగాలు చూడండి. ఆధునిక తెలుగులో భావార్థక క్రియాంతాలమీద 'కు/కై' ప్రత్యయం చేరినపుడు 'ఆనికి' అనే ప్రత్యయం వచ్చి భావార్థక ప్రత్యయం 'ట'మీద చేరి 'చేయడానికి, సాధించడానికి, తెలియజేయడానికి' వంటి రూపాలు ఏర్పడటాన్ని మనం గమనించవచ్చు.

చేయుట+కు=చేయుటకు> చేయడానికి (ఆధునిక తెలుగు వ్యవహారం)
సాధించుట+కు=సాధించుటకు> సాధించటానికి (ఆధునిక తెలుగు వ్యవహారం)
తెలియజేయుట+కై=తెలియజేయుటకై> తెలియజేయడానికి (ఆధునిక తెలుగు వ్యవహారం)

పై చర్చ ఉద్దేశాన్ని సంక్షిప్తంగా ఇలా క్రోఢీకరించవచ్చు. గ్రాంథిక భాషావ్యాకరణానికి భిన్నమైన క్రియా నిష్పాదనలు ఆధునిక తెలుగులో జరుగుతున్నాయి. పాలనారంగంలో ఆధునిక తెలుగు వ్యాకరణ పద్ధతులను అనుసరించి వివిధ పత్రాల రచన జరగాలి. అందుకు ఆధునిక భాషాశాస్త్రాన్ని అధ్యయనం చేసినవారిని నియమించాలి.

### 5.4.2. గ్రాంథిక రచనాశైలి స్థానంలో ఆధునిక తెలుగు రచనాశైలిని ప్రతిస్థాపించడం

కొన్ని పత్రాల రూపకల్పనలో గ్రాంథిక పదజాలంతోపాటు గ్రాంథిక రచనాశైలి కూడా అనుసరించబడింది. గ్రాంథిక రచనాశైలిని ఈ కింది ఉదాహరణల్లో చూడవచ్చు.

"..........అనుసరించి జారి చెయబడిన ఈ క్రింది ప్రకటనను రంగారెడ్డి జిల్లా గెజిట్ నందు ప్రచురణ గావించడమైనది."

"విషయము: గాగిల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం.214 నందు ప్రభుత్వ స్థలం కలదు. దాని యందు డంపింగ్ యార్డు నిమిత్తము 5 ఎకరాల స్థలం కేటాయించగలరని కోరుట గురించి."

పై వాక్యాలను ఆధునిక తెలుగు రచనాశైలిలో సులభగ్రాహ్యంగా ఈ కింది విధంగా అందించే వీలుంది. ఈ రకమైన ఆధునిక తెలుగు రచనాశైలిని పాలనారంగంలో అనుసరిస్తే తెలుగు బాష అమలు మరింత వేగవంతంకావడంతోపాటు, సులభతరం కూడా అవుతుంది.

“.......ప్రకారం జారీచేసిన ఈ కింది ప్రకటన రంగారెడ్డి జిల్లా గెజిట్‌లో ప్రచురించబడింది.”

“విషయం: గాగిల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం.214 లో ఉన్న ప్రభుత్వ భూమిలోని 5 ఎకరాలను డంపింగ్ యార్డ్‌కు కేటాయించగలరని కోరే విషయమై.”

### 5.4.3 కఠిన పదాల లేదా మౌఖిక వ్యవహారానికి దూరమైన పదాల వాడకాన్ని తగ్గించడం

పాలనారంగంలో వాడే కొన్ని పత్రాలలోని తెలుగులో కఠినమైన లేదా మౌఖిక వ్యవహారానికి దూరమైన పదాల వాడకాన్ని మనం గమనించవచ్చు. ఈ కింది ఉదాహరణ వాక్యాలను దీనికి ఉదాహరణగా చూడవచ్చు.

“చదువు ప్రాముఖ్యతను విశదపర్చడం.”

“ఇప్పుడు నేను పొందబోవు LPG కనెక్షన్ నేను నా కుటుంబం అవసరాలకు మాత్రమే ఉపయోగించగలనని, మరియు ఇట్టి కనెక్షన్‌ను ఇతరులకు విక్రయించనని ప్రమాణము చేయుచున్నాను. ఒకవేళ నేను ఇట్టి కనెక్షన్‌ను ఇతరులకు ఇచ్చినట్లయితే ఇట్టి కనెక్షన్‌ను నా నుండి నా సమ్మతి లేకుండానే తీసుకొని వేరే లాభోక్తులకు ఇవ్వవచ్చును.”

పైన ఉదహరించిన ఉటంకింపుల్లో కిందగీత గీసిన పదజాలం “విశదపర్చటం, చేయుచున్నాను, ఇట్టి, విక్రయించటం, లాభోక్తులు” మొదలైనవి ఉపయోగించకుండానే ఆ ‘ప్రమాణ పత్రాన్ని’ పూర్తి చేయవచ్చు. వాటికి వరుసగా “వివరంగా చెప్పటం, ఈ, అమ్మడం, లబ్ధిదారులు” మొదలైన పదాలు ప్రజల వ్యవహారంలో విరివిగా ఉన్నాయి. కనుక కఠిన పదాలను సాధ్యమైనంత వరకు వాడకపోవడమే మంచిది.

### 5.5 పాలనారంగంలో వాడే పదబంధాలకు సంక్షిప్తుల తయారీ- తెలుగు అభివృద్ధి వ్యూహాలు

పాలనారంగంలో వాడే తెలుగులో వివిధ రకాలైన సంక్షిప్తులను (abbreviations) తయారుచేసుకోవడంవల్ల ప్రభుత్వ ఉద్యోగుల, ప్రజల సమయాన్ని, పత్రాలలోని స్థలాన్ని ఆదా చేయవచ్చు. ప్రభుత్వ ఉద్యోగి పడే శ్రమను తగ్గించే అవకాశం కూడా ఉంటుంది. ఉదాహరణకు తహసీల్‌దారు కార్యాలయం (MRO), మండల ప్రజాపరిషత్తు అభివృద్ధి అధికారి (MPDO), ఆర్థికంగా వెనుకబడిన కులాలు (EBC), ఇతర వెనుకబడిన కులాలు (OBC) లాంటి అనేక పాలనాసంబంధమైన పదాలకు తెలుగులో ‘త. కా., మం. ప్ర. అ. అ., ఆ. వె. కు., ఇ. వె. కు.’ వంటి సంక్షిప్తులను తయారుచేయించాలి. ఇటువంటి వాటిని శాస్త్రీయమైన పద్ధతిలో పదకోశాలుగా నిర్మించి, ఆయా ప్రభుత్వ కార్యాలయాలకు పంపిణీ చేయాలి. వాటి వాడకంలో ఉద్యోగులకు అవగాహన కల్పించాలి. ఆంగ్ల పదాల సంక్షిప్తులలా ఉద్యోగికి ఎల్లవేలలా అందుబాటులో ఉండే విధంగా వీటిని కూడా అంతర్జాలంలో నిక్షిప్తం చేయాలి. సంక్షిప్తులలో ఏకరూపతను సాధించేలా జాగ్రత్తలు

తీసుకోవాలి. ఆంగ్ల పదాల సంక్షిప్తుల మాదిరిగా వీటిని ఉచ్ఛరించడంలో వెసులుబాటు లేకపోవచ్చు కానీ, లేఖనంలో అసాధ్యం మాత్రం కాదు.

**6 ప్రభుత్వ పాలనారంగంలో తెలుగు భాష అమలుకు కొన్ని వ్యూహాలు**

పైన తెలిపిన ఐదు స్థాయుల్లో వినియోగించే వివిధ పత్రాలను మూల్యాంకనం చేసిన తరువాత పాలనారంగంలో తెలుగు భాష అమలు, అభివృద్ధులకు సంబంధించిన వ్యూహాలను ఈ కింది విధంగా క్రోడీకరించవచ్చు.

1. ప్రభుత్వ, ప్రభుత్వేతర అన్ని శాఖల్లోని సంగణకాల్లో తెలుగు వాడటానికి అనుకూలమైన సాఫ్ట్ వేర్లను రూపొందించుకోవాలి. అది అన్ని శాఖల్లో ఒకేలా ఉండేలా యూనికోడ్ వ్యవస్థను ప్రారంభించాలి. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం సిద్ధంచేసిన ఖతులను, అక్షర దోశ దిద్దరులను (స్పెల్ చెకర్) వాడేలా చేయాలి.

2. పాలనాసంబంధమైన అనేక పదాలకు, పదబంధాలకు సంక్షిప్తులను తయారుచేయాలి. వాటిని 'పరిపాలనా సంక్షిప్త పదకోశాలు'గా రూపొందించి, ఆయా ప్రభుత్వ శాఖలకు పంపిణీ చేయాలి. భాషాశాస్త్ర నిపుణలచేత ఆ కోశాల వాడకంలో ఉండే కష్ట, నష్టాలపై ఉద్యోగులకు అవగాహనా తరగతులను చెప్పించాలి. ఎల్లవేళలా అందుబాటులో ఉండేట్టు అంతర్జాలంలో వాటిని నిక్షప్తం చేయాలి.

3. యంత్రానువాద రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, దాని వాడకం తెలిసిన వారిని ఉద్యోగులుగా నియమించాలి.

4. ప్రభుత్వ ఉద్యోగులకు అవసరమైన మేరకు ఆధునిక తెలుగు భాషా వాడకంపై తగినంత అవగాహన కల్పించాలి. ముఖ్యంగా ఆయా శాఖాధిపతులు తాము రాసే ఉత్తరప్రత్యుత్తరాల్లో తెలుగును వాడితేనే తమ కిందిస్థాయి అధికారులు, ఉద్యోగులు కూడా తెలుగును వాడుతారనే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి.

5. ప్రపంచీకరణ యుగంలో పెరిగిన భాషావసరాలకు అనుగుణంగా వివిధ నమూనా పత్రాలను ఆధునిక భాషాజ్ఞానం ఉన్న భాషావేత్తల ఆద్వర్యంలో తెలుగులో పునఃముద్రించాలి.

6. ప్రభుత్వం ఇప్పటికే రూపొందించిన పదకోశాలతోపాటు, ఆధునిక భాషావసరాలను తీర్చగల మరిన్ని పదకోశాలను నిర్మించి, వాటి వాడకంలోనూ, వాటికున్న పరిమితులపట్ల అవగాహన కల్పించే సదస్సులను ప్రభుత్వ ఉద్యోగులకు తరుచుగా ఏర్పాటుచేయిస్తూ ఉండాలి.

7. తెలుగు భాషలో లెక్కకు మిక్కిలిగా వచ్చిచేరుతున్న అన్యభాషా పదాలను గుర్తించి, వాటికి సాధ్యమైనంతవరకు అనువాదాలను చేసే బలమైన అనువాద యంత్రాంగాన్ని భాషావేత్తలతో నెలకొల్పాలి. ఈ అనువాద యంత్రాంగం నిరంతరం చలనశీలంగా ఉండేట్టు చూడాలి.

8. ప్రభుత్వ, ప్రభుత్వేతర పాలనారంగాల్లో తెలుగును అమలుచేస్తున్న వారి కృషిని గుర్తించి, వారికి తెలుగు భాషా దినోత్సవాల్లో సత్కారాలను చేయాలి.

9. పైన తెలిపిన వ్యూహాలన్నిటికంటే ముఖ్యంగా తెలుగును అమలుచేసే విషయంలో ఉద్యోగుల మనస్తత్వంలో సమూల మార్పును తీసుకొచ్చే పనిని చేయాల్సి ఉంది. పాలనారంగంలో తెలుగు వాడకానికి సంబంధించి వెలువడిన అనేక ఉత్తర్వుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పించాల్సి ఉంది.

**ఉపయుక్త గ్రంథసూచి:**


1. ఈనాడు దినపత్రిక. 17-12-2012.
2. రవీంద్ర ప్రసాద్, డి., ఇతరులు (సంపా.). 2004. పాలనా తత్త్వవేత్తలు. విజయవాడ: స్టెర్లింగ్ పబ్లిషర్స్ ప్రైవేట్ లిమెటెడ్. మూడవ ముద్రణ.
3. రామారెడ్డి, ముకురాల..., (సంపా.). 2013. "పరిపాలన, న్యాయ పదకోశం". హైదరాబాదు: తెలుగు అకాడమి. ఏడవ ముద్రణ.
4. శర్మ, ఎమ్.పి. (ఆంగ్లమూలం). మురళీధరరావు, ఆవంచ.,...(అనువాదక బృందం). 2004. "ప్రభుత్వ పాలన – సిద్ధాంతం, ఆచరణ". హైదరాబాదు: తెలుగు అకాడమి. ఐదవ ముద్రణ.


*****

# 21. తెలుగు బోధనలో మాండలికాల వాడుక : అభివృద్ధి వ్యూహాలు

మల్లేశ్ మంత్రి
పిహెచ్. డి. పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
<manthrimallesh@gmail.com>

## 0. సంక్షిప్తి

భాష పరిణామ క్రమం, ప్రపంచీకరణ యుగంలో తెలుగు భాష ఎలా మనుగడ సాగిస్తుంది, అందుకు గల ఉపాయాలలో ఒకటైన తెలుగు బోధనలో మాండలికాల వాడకం తెలుగు భాషాభివృద్ధికి ఎలా దోహదపడుతుంది. ఈ అంశాన్ని సమర్థిస్తూ తెలంగాణ రాష్ట్ర (ఉత్తర మండల) పాఠశాల తెలుగు వాచకాల ఆధారంగా ఉదాహరణలతో నిరూపించే ప్రయత్నం చేసాను. మాండలిక రచనలు, నిఘంటువుల ఆవశ్యకత మొదలైన విషయాలను ఈ పత్రంలో వివరించాను.

## 1. పరిచయం

మానవులు మొదట భావప్రసార సాధనంగా అనేక రకాలైన ఆంగిక చేష్టలను, ధ్వనులను ఉపయోగించుకొని జీవించేవారు. తదనంతర కాలంలో ఈ విధానం వారి జీవితంలోని వివిధాలైన భావోద్వేగాలను, కోరికలను పంచుకోవడానికి అసమర్థంగా తయారైంది. ఈ లోటును పూరించుకొనే క్రమంలో వారు పరస్పర ఒప్పందంతో ఒక రకమైన భావప్రసార సాధనాన్ని ధ్వనుల రూపంలో సాధించారు. ఈ ధ్వనుల సంపుటియే అర్థవంతమైన 'భాష'గా పరిణతి చెందింది. అంటే భాష శ్రామిక సంస్కృతి, ఉత్పత్తిలో భాగంగానే సామూహిక వాగ్వ్యవహార శక్తిని సంపాదించింది. భాష భావ వినిమయ సాధనమేగాక, సాంస్కృతిక ప్రసరిణి కూడా. అటువంటి భాషను (ముఖ్యంగా స్థానిక భాషలు) ప్రపంచీకరణ యుగానికి అవసరమైన విధంగా ఎలా అభివృద్ధి చేసుకోవాలో మనం అంచనా వేసుకోవాల్సిన అవసరముంది. ప్రపంచీకరణలో ఆంగ్ల భాషాధిపత్యం వల్ల స్థానిక భాషలకు మనుగడ కష్టసాధ్యమైతుంది. కనుక ప్రపంచీకరణ యుగంలో మన స్థానిక భాష తెలుగును సంస్కరించుకొని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించే అవసరం నేడు ఏర్పడింది. ప్రస్తుతం "ప్రపంచీకరణ యుగంలో భాషాభివృద్ధి వ్యూహాలు : తెలుగు" సదస్సులో 'తెలుగు బోధనలో మాండలికాల వాడుక : అభివృద్ధి వ్యూహాలు.' అనే అంశంపై పత్ర సమర్పణ చేస్తున్నాను.

## 2. పత్ర నేపథ్యం

ప్రాచీన కాలంలో తెలుగు భాష గ్రాంథికంలో ఉండేది. గిడుగు రామ్మూర్తి పంతులు మొదలైనవారి ఉద్యమాల వల్ల 20 వ శతాబ్ది ప్రథమార్ధంలో తెలుగు గ్రాంథిక భాష నుంచి వ్యావహారిక భాషగా మారింది. దీనివల్ల తెలుగు భాష గొప్ప పరిణామం చెందింది. సాహిత్యంలో మాండలిక పదజాలాన్ని గ్రామ్య పదజాలంగా/హాస్య పదజాలంగా నీచంగా చూడబడ్డా, తర్వాతి కాలంలో క్రమక్రమంగా సాహిత్యంలో మాండలిక రచనలు వచ్చాయి. ప్రథమ భాషలో బాషాబోధన అనే లక్ష్యానికి మాండలికాలతో పాఠ్యాంశాల

రచన అనే పద్ధతి చాలా బలాన్ని చేకూరుస్తుంది. విద్యార్థుల్లో విషయ వ్యక్తీకరణ సామర్థ్యాన్ని ద్విగుణీకృతం చేస్తుంది. మాండలిక పదజాలం సాహిత్యంలోకి రావడం, తెలుగు భాషా బోధనలో మాండలిక పదజాలం వాడుక వలన తెలుగు భాషా పదజాలాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవచ్చో ఈ పత్రం ద్వారా తెలియజేస్తాను.

**3. పత్ర పరిధి**

ప్రపంచ భాషలన్నింటికి మాండలికాలు దాదాపుగా ఉంటాయి. మన తెలుగు కూడా మాండలికాల సమాహారమే. అటువంటి మాండలికాలు తెలుగు భాష అభివృద్ధికి ఎలా తోడ్పడుతాయి. తెలుగు బోధనలో వాటి అవసరం ఏమిటి? బోధనలో మాండలిక పదజాల ప్రవేశం సాధ్యాసాధ్యాలు–ఫలితాలు, మాండలికాల మధ్య అంతరం తగ్గించి పదకోశాల నిర్మాణాలు చేపట్టి బోధన/వివిధ రంగాలకు అందివ్వడం లాంటి విషయాలను ఈ పత్రం చర్చిస్తుంది.

భద్రిరాజు కృష్ణమూర్తిగారు వృత్తిపరిశోధన ఆధారంగా తెలుగునాడును (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) నాలుగు భాషామండలాలుగా విభజించారు. 1. పూర్వ మండలం (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలు), 2. దక్షిణ మండలం (రాయలసీమ జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు), 3. ఉత్తర మండలం (తెలంగాణ ప్రాంత జిల్లాలు). ఈ ఉత్తర మండల పరిధి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంగా విభజించబడింది. ఈ రాష్ట్రంలో పాఠశాల పరిధిలో తెలుగు భాషా బోధనలో మాండలిక పదాలను (తెలంగాణ) ఏ విధంగా వాడితే తెలుగును అభివృద్ధి చేసుకోవచ్చో చెప్పడం నా పరిశోధన పత్ర పరిధి. పరిమితీనూ. ఈ తెలంగాణ రాష్ట్రంలోనూ ఒక్కో జిల్లాకు ఒక్కో రకమైన మాండలికం ఉంది. కనుక, ఏక మొత్తంగా పరిశీలించినపుడు ఉత్తర మండల మాండలికంగా పిలవబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని మాండలికంలో మిగతా మూడు మండలాల భాషతో పోలిస్తే వైవిధ్యం కనిపిస్తుంది. అదే సమయంలో ఈ ఉత్తరమండలంలోని వివిధ జిల్లాల మాండలికాల మధ్య అనేక సారూప్యతలున్నాయి. కనుక, ఈ పత్రంలో ఉదహరించిన మాండలిక ప్రయోగాలు పలానా జిల్లాకు చెందినవి అని కాకుండా 'ఉత్తర మండలం' మాండలికం అనే స్థూల అవగాహనతో చర్చించడమైంది. ఈ విషయాలను చర్చించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తయారుచేయించిన పాఠ్య పుస్తకాలను ముఖ్యమైన ఆధారాలుగా గ్రహించాను.

**4. తెలుగు పాఠ్యాంశాల బోధనలో మాండలికాల వాడుక**

ఈ పాఠ్యపుస్తకాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొంత మేరకు మాండలిక పదాలను పరిచయం చేసింది. వీటిని రెండు విభాగాలుగా చేసాను. 1. పాఠ్యపుస్తకాలలో చేర్చిన మాండలిక పదాలు ఎలా ఉన్నాయి వాటి అర్థాలు, ప్రయోగ వాక్యాలు. 2. పాఠ్యపుస్తకాలలో చేర్చాల్సిన మాండలిక పదాలు. వాటి అర్థాలు ప్రయోగ వాక్యాలు.

గమనిక: పు: = పుట సంఖ్య, 1వ, 2వ,...... = తెలుగు వాచకాలు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు.

**4. 1. పాఠ్యపుస్తకాలలో చేర్చిన మాండలిక పదాలు**

మూకుడు = కడాయి (పు: 15. 1వ)

మైదాకు = గోరింటాకు (పుట: 15. 1వ)

తొవ్వల = దారిలో. “నువు పోయే తొవ్వల్ల శనగ పోయింతు” (పు: 38. 1వ )

గుడాలు = ఉడకబెట్టిన ధాన్యపు గింజలు. “అమ్మ అనప గింజలతో గుడాలు చేస్తున్నది” (పు: 43. 1వ)

నాయన = నాన్న. “నాయన ఇంటికి వచ్చిండు” (పు: 47. 1వ)

దుంకుదాం = దూకుదాం (పు: 53. 1వ)

గీతల అంగి = గీతల చొక్క. “చిన్నోడమ్మా చిన్నోడు
అల్లరి చేసే చిన్నోడు
కొయ్యకు ఉన్న గీతల అంగిని
కోరిక తోని తొడిగిండు” (పు: 81. 1వ)

తొడిగిండు = తొడిగాడు/ధరించాడు. “చిన్నోడమ్మా చిన్నోడు
అల్లరి చేసే చిన్నోడు
కొయ్యకు ఉన్న గీతల అంగిని
కోరిక తోని తొడిగిండు” (పు: 81. 1వ)

బువ్వ = అన్నం
“సిక్కుడూ బువ్వేసి సిరిపల్లెం తోమి
కాకరా పువ్వేసి గంగాళం తోమి.” (పు: 63. 2వ)

గుమ్మి = ధాన్యం నిలువ ఉంచుకోవటానికి ఉపయోగించుకొనే పెద్ద మట్టికుండ. (పు: 69. 2వ)

దిమ్మిస = కంకర, మన్ను మొదలైన వానిని గట్టిపఱచుటకు ఉపయోగించు సాధనము. (పు: 69. 2వ)

దోస్తులు = స్నేహితులు. “రాము తన దోస్తులతో చెండాట
ఆడుతున్నాడు. ఇంతలో చెండు
ఎగిరిపోయి చెట్టుతొర్రలో పడ్డది (పు: 73. 2వ)

చెండు = బంతి. “చెండు కోసం రాము
చెట్టు తొర్రలో చెప్పు పెట్టాడు
చీమలు కుట్టాయి.” (పు: 73. 2వ)

పబ్బతి = వేడుకోవడం (పు: 75. 2వ)

మత్తడి = చెరువులో ఎక్కువైన నీరు పొరలి పోవుటకు కట్టకు పల్లముగా నున్న చివర ఏర్పఱచిన రాతి కట్టడము. (పు: 81. 2వ)

ఎక్కబుడ్డి = దీపం  (పు: 81. 2వ)

అగ్గువ = చవక, తక్కువ ధర (పు: 82. 2వ)

గట్క = జొన్నలతో చేసే సంగటి వంటిది (పు: 92. 2వ)

పైలంగ = జాగ్రత్తగ. "పడగ విప్పిన బాటసారి పైలంగ పోతాడు."  (పు: 96. 2వ)

కీస = జేబు. (పు: 127. 2వ)

బిరాన = తొందరగా. "బీడు భూములన్నీ వానదేవుడా
బిరాన తడ్వాలె వానదేవుడా." (పు: 25. 3వ)

ఉరికురికి = పరుగెత్తుకుంట. "ఊసులాడే మూగ
లేగదూడను పిలువ
ఉరికురికి వచ్చింది
దరిజేరి నిలిచింది." (పు: 67. 3వ)

పతంగి = గాలిపటం. (పు: 71. 3వ)

కొర్రమట్ట = కొరమేను (ఒక రకమైన చేప). (పు: 99. 3వ)

గుంజిరి = లాగిరి. "చిన్నపిల్లలు ఎక్కగా గుంజిరి" (పు: 122. 3వ)

దూప = దప్పిక. "తొవ్వలో దానికి బాగా దూపైంది." (పు: 126. 3వ)

ఆసరా = తోడు. (పు: 132. 3వ)

జాగా = స్థలం. (పు: 46. 4వ)

"ఎనుకట = పూర్వం, "బావులల్ల నీళ్ళ కొరకు పీట్లకు ఫీట్లు మిషన్లను భూమిలోకి దించవట్టిరి" (పు: 124. 6వ)

దేవులాడు = వెతుకు. (పు: 41. 7వ)

సొక్కం = దోషంలేని/కల్తీలేని (పు: 41. 7వ)

### 4.1.1. సామెతలు/జాతీయాలు

"దంచిందానికి బుక్కిందే కూలి." (పు: 41. 7వ)

ఏవైన ధాన్యాలు దంచడానికి కూలికి వెళ్ళినప్పుడు, కూలి ఎక్కువగా ఇవ్వకపోతే ఆ సమయంలో తిన్న ధాన్యేలే కూలిగా భావించడం.

"ఉపవాసముంటె అప్పుదీరది. ఊపిరితో బొర్ర పెరగది." (పు: 41. 7వ)

అప్పు ఉన్నదని ఉపాసముండి ఖర్చు తగ్గిస్తే అప్పు తీరదు. గాలి పీల్చుకున్నంత మాత్రాన పొట్ట పెంచలేం

"పొత్తులపని సుఖం ఒంటిగ తిండిసుఖం" (పు: 41. 7వ)

పని చేసేటప్పుడు ఉమ్మడిగా ఇతరులతో కలిసి చేస్తే సుఖంగా ఉంటుంది. తిండి విషయానికొస్తే ఒంటరిగ తినటమే మందిదంటారు.

"గుమ్మినిండ గింజలుండాలె గూటాలోలె బిడ్డలుండాలె." (పు: 13. 9వ)

పెద్ద మట్టికుండ నిండా గింజలుండాలె. గట్టిగా బిడ్డలుండాలె

"ఎనుగఱ్ఱ (వెన్నుకఱ్ఱ) బలముండె ఎన్ని వాసాలైన ఎక్కియ్యచ్చు." (పు: 13. 9వ)

ఇంటికి వెన్నుకఱ్ఱ బలంగా ఉంటె ఎన్ని వాసాలైనా పెట్టవచ్చు. ఈ విధంగా మిగతా వాటికి కూడా అన్వయించుకోవచ్చు.

కడుపు కుటకుట = ఓర్వలేనితనం (పు: 13. 9వ)

నల్లికుట్లోడు = బయటికి కనిపించకుండా హానిచేసేవాడు." (పు: 13. 9వ)

ఎన్నేషాలేసినా కూటికే ఎన్నేండ్లు బతికినా కాటికే (పు: 13. 9వ)

కూటికోసం కోటి విద్యలు అన్నట్టు. ఎన్ని రకాలుగా బతికినా తినడం కోసమే. ఎన్ని రోజులు బతికినా మరణించక తప్పదు.

**4. 2. పాఠ్యపుస్తకాలలో చేర్చాల్సిన మాండలిక పదాలు**

పాఠశాల = బడి (పు: 31. 1వ)

పెండ్లి కూతురు = పెండ్లి పిల్ల . "పెండ్లి కూతురు వేలికి ఉంగరం ఉంది." (పు: 33. 1వ)

గుడాలు = = ఉడకబెట్టిన గింజలు. "అమ్మ అనప గింజలతో గుడాలు చేస్తున్నది" (పు: 43. 1వ)

వంద= నూరు (పు: 59. 1వ)

టౌను = పట్టణం/పట్నం. "టౌనుకు పోదాం రండి." (పు: 114. 1వ)

పొట్టేలు = మేకపోతు/గొర్రెపోతు (పు: 92. 2వ)

మేఘాలు = మబ్బులు (పు: 27. 3వ)

వర్షాలు = అనలు (పు: 78. 3వ)

భారతదేశంలో ఇతర ప్రాంతాలలో ఇట్లా పూలతోని పండుగ చేసుకొనే సందర్భాలు తక్కువ (పు: 103. 3వ)

వెళ్ళాలి = పోవాలి. "తమ్ములారా మనమంతా
తప్పక వెళ్ళాలిరా" (పు: 109. 3వ)

మధ్య = నడుమ. "రోడ్డు మధ్యలో నడుస్తున్న చెట్టును
చూసి అందరు తికమక పడ్డారు" (పు: 126. 3వ)

గుమ్మం = గలుమ/గనుమ (పు: 45. 4వ)

ప్రవేశిస్త = జొర్రుత. "నేను నిజామాబాద్ జిల్లాలోని కందుకుర్తి దగ్గర తెలంగాణలో ప్రవేశిస్త" (పు: 93. 4వ)

గదులు = అర్రలు. "గదులలోన రంగైన బొమ్మలున్నవీ కుర్చీలు మంచాలు బల్లలున్నవి" (పు: 102. 4వ) ఎదుట =ఎదురుంగ. "అన్నిటికన్నా పిల్లికి ఎదుటనున్న ఎలుకపిల్ల రుచిగా నున్నట్లుతోచె దానినె తినుటకు చూచె. (పు: 103. 4వ)

**పైన పేర్కొన్న (4.1, 4.2 లో) మాండలిక పదాలను పరిశీలిస్తున్న క్రమంలో నేను గమనించిన విషయాలు:**

1. తెలుగు ప్రాంతంలోని ఉత్తర మండలం (తెలంగాణ రాష్ట్రం) లోని పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలలో కొంతమేరకు మాండలిక పదజాలాన్ని చేర్చారు. 1వ తరగతి నుంచి 5 వ తరగతులలో కాస్త ఎక్కువగాను, ఆపై తరగతులలో తక్కువగానూ చేర్చారు. 2. కొన్ని పాఠ్యాంశాలలో పద్య భాగం మాండలిక పదాలతో ఉండి తాత్పర్యాలు/భావాలు మాత్రం ప్రామాణికంలో ఉండడం కన్పిస్తుంది. అలా కాకుండ పద్యానికి భావం కూడా మాండలికంలో చెప్పి, అవసరమైతే ఆ పదాలకు అర్థాన్నిస్తే బాగుంటుంది. 3. మరికొన్ని పాఠ్యాంశాలలో క్రియలు మాత్రమే మాండలికంలో ఉన్నాయి. 4. తెలుగు వాచకాలలో వివిధ ప్రక్రియలను పరిచయం చేయాల్సి ఉంటుంది కాబట్టి అన్ని చోట్ల మాండలిక పదాలను చేర్చే అవకాశం కలగదు. ఉపవాచకాలలో మాత్రం అవసరం ఉండదు కాబట్టి ప్రామాణికంలో ఉన్న పాఠ్యాంశాల కంటే మాండలికంలో ఉండే వాటిని పరిచయం చేస్తే మంచిది. ఇలా చేయడం వల్ల తెలుగుకు అదనంగా నూతన పదజాలం చేరి వృద్ధి పొందుతుంది.

## 5. మాండలిక రచనలు, నిఘంటువుల ఆవశ్యకత

తెలుగు వ్యవహార ప్రాంతంలో వివిధ మండలాల్లో వస్తున్న రచనలను ఆయా ప్రాంత వాసులు మాత్రమే పూర్తిగా అవగతం చేసుకోగల్గుతున్నారు. వీటిలోని మాండలిక పదజాలాన్ని, వ్యాకరణ నియమాలను కోశాలుగా, వ్యాకరణ గ్రంథాలుగా (మూడవ విభాగంలో పేర్కొన్న విధంగా) నిర్మించినప్పుడు ఆయా మండలాల వారికి మాండలిక పదజాలం సులభంగా అర్థం అవుతుంది. ప్రసార మాధ్యమాలైన ఎలక్ట్రానిక్, ముద్రణా వ్యవస్థల ద్వారా మాండలిక పదజాలాన్ని వ్యాప్తిలోకి తీసుకరావచ్చు. "కావ్యాలు లేదా రచనలు, అటు సమాచార నిధి రూపంలోనూ, వాటిని వినగలిగే సౌకర్యం ఉన్న పద్ధతులలోనూ సంగణకాలపై నమోదు చేయాలి. చదివిన పాఠాన్ని లేదా సమాచారాన్ని నమోదు చేసి అటు రాతలో చూపుతూ, ఇటు వినగలిగే వెసులుబాటును ఇచ్చే పద్ధతిలో తెలుగు సమాచార నిధులు రూపొందించాలి. సంప్రదాయ ముద్రణ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులకు అనుగుణంగా ఉండేట్టుగా చలనశీల సమాచార నిధులుగా, నిఘంటువులుగా వీటిని రూపొందించుకోవాలి." (పవన్‌కుమార్, పమ్మి (రచయిత) ఉమామహేశ్వరరావు, గారపాటి. (సంపా). 2012: 195) అంతర్జాలం సహాయంతో విటిని జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళవచ్చు. తద్వారా మాండలిక పదజాలంతో కూడిన తెలుగు బృహత్ నిఘంటువు, వ్యాకరణ గ్రంథాలను నిర్మించవచ్చు. అందుకొరకు మనం మాండలిక రచనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. "మాండలిక భాషని ప్రోత్సహించకపోతే ప్రజా సాహిత్యం రూపొందదు. ప్రజలే రచయితలు కావాలి. ప్రజలకోసం రచయితలు సాహిత్యాన్ని సృష్టించడం కన్నా వారినే రచయితలుగా చేయడం క్లిష్టమైనా అనివార్యమే." (తిరుమలరావు,

జయధీర్ (ముందుమాట), ప్రభాకర్, ఎ.కె. 2002: xiii). ఇలా చేయడం వల్ల ప్రజా సాహిత్యంతోపాటు మాండలిక పద సంపద వస్తుంది. తద్వారా బోధనలో ప్రవేశపెట్టి తెలుగు అభివృద్ధికి తోడ్పాటును అందివ్వవచ్చు.

## 6. ముగింపు

తెలుగు పాఠ్యాంశాల బోధనలో మాండలికాల వాడకం అనివార్యం. కాని మనం బోధనలో వాడే పదజాలం విద్యార్థులకు తొందరగా అర్థం కాకపోవచ్చు. అదేవిధంగా ఇన్నాళ్ళుగా ప్రామాణికంలో వాడుతున్న పదాలను, అన్యదేశ్య పదాలు తెలుగులో ఇమిడి సహజత్వాన్ని పొందినవాటి స్థానంలో మాండలిక పదజాలం ఇబ్బందిగా అనిపించవచ్చు. కారణం సహజత్వాన్ని పొందిన అన్యదేశ్యాలే పలకడం, గుర్తు పెట్టుకోవడం సులభంగా ఉంటుంది. అయినా మనం చేసే ప్రయత్నం విరమించకూడదు. మనం 100 పదాలను చేర్చినపుడు 10 పదాలు వాడకంలోకి వచ్చినా మనం విజయం సాధించవచ్చు. క్రమక్రమంగా అనేక మాండలిక పదాలు చేరి ప్రపంచీకరణ యుగంలో తెలుగు అభివృద్ధివైపు అడుగులు వేసే అవకాశం ఏర్పడుతుంది.

తెలంగాణ రాష్ట్ర పాఠ్య పుస్తకాల్లో ఆంధ్రప్రదేశ్ మాండలికాలను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ మాండలికాలను ప్రవేశపెట్టడంవల్ల తెలుగు భాష మరింత అభివృద్ధి చెందుతుంది.

## 7. ఉపయుక్త గ్రంథసూచి


1. ఉమామహేశ్వరరావు, గారపాటి (సంపా). 2012. *అంతర్జాలంలో తెలుగు.* హైదరాబాదు: సమాచార సాంకేతిక శాఖ (ఆం.ప్ర), సిలికానాంధ్ర విశ్వ తెలుగు అంతర్జాల వేదిక.
2. కృష్ణమూర్తి, భద్రిరాజు (సంపా). 2010. తెలుగు భాషాచరిత్ర. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. ఎనిమిదవ ముద్రణ.
3. దక్షిణామూర్తి, పోరంకి. 1992. *భాష ఆధునిక దృక్పథం.* హైదరాబాదు: వరలక్ష్మి పబ్లిషర్స్.
4. ప్రభాకర్, ఎ.కె. 2002. తెలుగులో మాండలిక కథా సాహిత్యం. హైదరాబాదు: సాహితీ సర్కిల్.
5. భాస్కర్, నలిమెల. 2010. *తెలంగాణ పదకోశం.* హైదరాబాదు: తెలంగాణ రచయితల వేదిక.
6. వెంకటేశ్వరరావు, ఆర్ (సంపా). 2016. తెలుగు బోధన అభ్యసన శాస్త్రం. హైదరాబాదు: తెలుగు అకాడమి.
7. తెలుగు వాచకాలు– 1 నుంచి 10 వరకు: 2015. హైదరాబాదు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ.
8. http://www.andhrabharati.com


*****

# 22. అర్థశాస్త్ర బోధన, తెలుగు అభివృద్ధి వ్యూహాలు

మల్లిపూడి రవిచంద్ర
పిహెచ్. డి. పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం.
<ravi.hcu32@gmail.com>

## 0. సంక్షిప్తి

తెలుగు భాషాభివృద్ధిలో భాగంగా తెలుగు మాధ్యమంలో అర్థశాస్త్ర బోధన ఆవశ్యకతను ఈ పత్రం వివరిస్తుంది. అర్థశాస్త్రాన్ని తెలుగు మాధ్యమంలో బోధించవలసిన అవసరం ఏమిటి? దానివల్ల కలిగే ప్రయోజానాలు ఏమిటి? అందుకు చేయవలసిన కర్తవ్యం ఏమిటి? అనేవి ఈ పత్రంలోని ప్రధానాంశాలు. తెలుగులో అర్థశాస్త్రాన్ని బోధిస్తున్న తరుణంలో కలిగే భాషాపరమైన సమస్యలు ఏంటి? వాటిని ఏ విధంగా అధిగమించాలి? వంటి విషయాలు కూడా ఈ పత్రంలో చర్చించబడ్డాయి.

## 1. పరిచయం

సామాజిక శాస్త్రాలలో ఎక్కువ ఆదరణ ఉన్నశాస్త్రం అర్థశాస్త్రం. ఇది కేవలం సామాజిక శాస్త్రాలలోనే కాక, ప్రపంచ వ్యాప్తంగానే ఎక్కువ ఆదరణ ఉన్న శాస్త్రంగా పేరు గణించింది. మానవుని దైనందిన జీవితమంతా ఏదో రకమైన ఆర్థికవిషయాలతోనే ముడిపడి ఉంటుంది. అలాంటి ప్రతి విషయమూ అర్థశాస్త్రంలో భాగమే. అందుకే అర్థశాస్త్రానికి సమాజంతో చాలా దగ్గర సంబంధం ఉంది.

ప్రపంచీకరణ ప్రభావం వల్ల తెలుగు మనుగడ ప్రశ్నార్థకంగా తరుణంలో తెలుగును కాపాడటానికి చేయవలసిన కార్యక్రమాల్లో మొట్టమొదటిది 'తెలుగు మాధ్యమంలో విద్యాబోధన' చేయడం. అది ఒక ఉత్కృష్టమైన విధానం. అన్ని శాస్త్రాలను తెలుగు మాధ్యమంలో బోధించడం, తెలుగులో అందించడం ప్రప్రథమ విధి. అయితే, భౌతిక, రసాయన, జీవశాస్త్రాల వంటి శాస్త్ర విషయాలను, సాంకేతిక రంగాలకు సంబంధించిన అంశాలను తెలుగు భాషలో అందించడం ఎంత అవసరమో, సామాజిక శాస్త్రాలను తెలుగులో అందించడం అంతకంటే ఎక్కువ అవసరం. అలా చెయ్యడం మూలంగా ఇటు తెలుగు భాషకు, అటు ఆయాశాస్త్రాలకు మొత్తంగా సమాజానికి ఎంతో ఉపకరిస్తుంది.

## 2. అర్థశాస్త్రం ఆవశ్యకత

తెలుగు మాధ్యమంలో బోధన కొనసాగించే సందర్భంలో సమాజ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ప్రపంచీకరణ యుగంలో తెలుగు భాషాసాహిత్యాలను చదవడంతోపాటు తెలుగు మాధ్యమంలో

చదవడం వల్ల కూడా ఉద్యోగ అవకాశాలు రావడం లేదు అనే అనుమానం సమాజంలో బలంగా నాటుకుపోయింది. అది అపోహ అని నిరూపించాలి. తెలుగు మాధ్యమంలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా తెలియజేయాలి.

విద్యారంగంలో ఉన్న ప్రధానమైన అవసరం ఉద్యోగం. దానిని దృష్టిలో పెట్టుకొని ఏయే శాస్త్రాలలో ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో గుర్తించాలి. వాటికి ఎలాగూ ఆదరణ ఉంటుంది కాబట్టి ఆ శాస్త్రాలను తెలుగు మాధ్యమంలో అందించడం మీద ఎక్కువ దృష్టి పెడితే ఫలితం కూడా ఎక్కువగానే ఉంటుంది. అందుకే శాస్త్ర, సాంకేతిక రంగాలను మినహాయిస్తే అంతే స్థాయిలో ఆదరణ ఉన్న శాస్త్రం, పైగా ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువ ఉన్న శాస్త్రం అర్థశాస్త్రం. మానవీయ, సామాజికశాస్త్ర పట్ల నానాటికీ ఆసక్తి, ఆదరణ సన్నగిల్లుతుంటే అర్థశాస్త్రంలో మాత్రం అధ్యయనం, ఆదరణ పెరుగుతున్నాయి. కాబట్టి దానిని విశ్లేషించడం ఈ పత్రం యొక్క ప్రధానోద్దేశ్యం.

అర్థశాస్త్రం అని స్థూలంగా చెప్పుకొన్నప్పటికీ అందులో 1. ఆర్థిక అర్థశాస్త్రం (Financial Economics), 2. వ్యవసాయ అర్థశాస్త్రం (Agricultural Economics), 3. ప్రజా అర్థశాస్త్రం (Public Economics) వంటివి ప్రధాన విభాగాలు. ఈ మూడు విభాగాలు నేరుగా సమాజాన్ని ప్రభావితం చేస్తున్నాయి. స్థూలంగా ఈ మూడిటిని కలిపి సంక్షేమ అర్థశాస్త్రం (welfare economics)లో భాగంగా చెప్పవచ్చు. ఏ సమాజమైనా సంక్షేమం అనే సూత్రంతో ముడిపడి నడుస్తోంది కాబట్టి కేవలం మన సమాజాలలోనే కాక ప్రపంచం మొత్తాన్ని ఈ మూడు విభాగాలు ప్రభావితం చేస్తున్నాయి. కాబట్టి రోజురోజుకీ వీటికి ఆదరణ పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు.

### 2.1 ఆర్థిక అర్థశాస్త్రం(Financial Economics)

అర్థశాస్త్రంలోనే ఎక్కువ అధ్యయనం, అవకాశాలు ఉన్న విభాగం ఇది. వర్తక వాణిజ్య విషయాలు, పెట్టుబడి, స్టాక్ మార్కెట్, బీమా (insurance)... మొదలైనవన్నీ ఇందులో భాగం. ప్రపంచీకరణ యుగంలో, ప్రైవేటు సంస్థలు ఎక్కువవుతున్న దశలో దేశ ఆర్థిక వ్యవస్థ అంతా కూడా వీటి ఆధారంగానే నడుస్తోంది. అందుకే ఈ విభాగానికి ఎక్కువ ఆదరణ లభిస్తోంది. అయితే, ఆర్థిక అర్థశాస్త్ర బోధన ప్రస్తుతం విశ్వవిద్యాలయ స్థాయిలోనే కొనసాగుతోంది. దిగువ తరగతుల్లో ఈ శాస్త్ర అధ్యయనం ఇంకా ప్రవేశపెట్టలేదు.

### 2. 2 వ్యవసాయ అర్థశాస్త్రం (Agricultural Economics)

వ్యవసాయ ఆధారితమైన భారతదేశం వంటి దేశాలకు ఎక్కువ ఉపకరించే అర్థశాస్త్ర విభాగం ఇది. వ్యవసాయ పర్యావరణం– సహజ వనరులు, ఆహార ఉత్పత్తి– వినియోగం, సాగు... వంటి విషయాలు ఇందులో ప్రధానం. కేవలం సిద్ధాంతాలకే పరితమం కాక, అనువర్తనకు ఇందులో అవకాశం ఎక్కువ. ఇది కొంత వరకు డిగ్రీ, ఇంటర్ స్థాయిలో బోధించబడుతోంది.

### 2. 3 ప్రజా అర్థశాస్త్రం (Public Economics)

ప్రతి దేశానికీ అవసరమైన విభాగం ఇది. ఇది శాస్త్రంగా అంతగా అభివృద్ధి చెందకపోయినా, ఇందులోని విషయాలతో ప్రజలకు నేరుగా సంబంధం ఉంటుంది. ప్రభుత్వపు ఖర్చులు, పన్నులు, ప్రభుత్వ పథకాలు, విధానాలు... మొదలైనవన్నీ ఇందులో భాగం. దీనిని అడపాదడపా బోధిస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలో లేదు. ప్రధానంగా ఈ మూడు విభాగాలు సమాజంతో ముడిపడి ఉండడం వల్ల, సమాజానికి వాటితో అవసరం ఎక్కువ ఉండడంవల్ల విద్యార్థులు వీటిపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఈ మూడు విభాగాలు విశ్వవిద్యాలయ (పి. జి.) స్థాయిలో మాత్రమే బోధించబడుతున్నాయి. ఇంతటి ఆదరణ ఉన్న విభాగాలను నేటి అవసరాలకు అనుగుణంగా డిగ్రీ స్థాయిలో, ఆ దిగువస్థాయిలో పాఠ్యాంశాలుగా అందించాలి. వాటి పట్ల ఆవగాహన కలిగించి, వాటిని అధ్యయనం చేస్తే కలిగే ప్రయోజనాలను వివరించాలి.

మన పొరుగురాష్ట్రమైన ఒడిశాలో డిగ్రీస్థాయిలోనే స్నాతకోత్తర స్థాయి అర్థశాస్త్ర పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. అది కూడా మాతృభాషలో. దాని వల్ల ఆ విద్యార్థులు సులభంగా విషయంపై పట్టు సాధించగలుగుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందగలుతున్నారు. తరువాత వారు డిగ్రీలో మాతృభాషలో నేర్చుకొన్న విషయాలనే పి. జి. స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో మళ్ళీ చదవడంవల్ల అటు చదువులోనూ, ఇటు ఉద్యోగ అవకాశాలను పొందడంలోనూ ముందుంటున్నారు.

ఇప్పటికీ తమిళనాడులో ప్రాథమిక విద్య అంతా తమిళ మాధ్యమంలోనే కొనసాగుతోంది. అది ఒక తప్పనిసరి విధి. ఉన్నత విద్యను కూడా తమిళమాధ్యమంలో అధ్యయనం చేసే వారే అక్కడ ఎక్కువ. పైగా కొన్ని విశ్వవిద్యాలయాలు ఆంగ్లమాధ్యమంతోపాటు, తమిళమాధ్యమంలో కూడా బోధిస్తున్నాయి. తమిళ భాషాసాహిత్యాలను, వివిధ శాస్త్రాలను తమిళ మాధ్యమంలోనూ అధ్యయనం చేస్తోన్న విద్యార్థులకు తమిళనాడు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తోంది. అందుకే 2011 జనాభా లెక్కల ప్రకారం తమిళనాడు 80.33% అక్షరాస్యను సాధించగలిగింది. తమిళ మాధ్యమంలో అర్థశాస్త్రాన్ని అధ్యయనం చేసినవారికి అవకాశాలేమీ తగ్గిపోలేదు. ప్రస్తుత గవర్నర్‌తో కలిపి భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్లు 24 మంది. అందులో మొదటి ఇద్దరు విదేశీయులను మినహాయిస్తే, 22 మందిలో ఏడుగురు తమిళనాడుకు చెందినవారు కాగా, అందులో ఆరుగురు తమిళమాధ్యమంలో అర్థశాస్త్రాన్ని అధ్యయనం చేసినవారే. అలాగే ఇప్పటివరకూ తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు (మైదవోలు నరసింహం, వై. వి. రెడ్డి, దువ్వూరి సుబ్బారావు ఆర్. బి. ఐ. గవర్నర్లుగా చేశారు. వారు ముగ్గురూ ప్రాథమిక విద్యనంతా తెలుగు మాధ్యమంలోనే కొనసాగించారు.

పైన పేర్కొనట్టుగా ఒడిశా, తమిళ రాష్ట్రాలను ప్రేరణగా తీసుకొని మన రెండు తెలుగు రాష్ట్రాలలో అన్నిశాస్త్రాలను తెలుగు మాధ్యమంలో బోధించడంతోపాటు, ఆదరణ ఉన్న అన్ని శాస్త్రాలను తప్పనిసరిగా

తెలుగులోనే బోధించాలి. అలాగే పైన పేర్కొన్న మూడు అర్థశాస్త్ర విభాగాలను డిగ్రీస్థాయిలో పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలి. దానిని మొత్తం తెలుగు మాధ్యమంలోనే బోధించాలి.

**3. తెలుగుమాధ్యమంలో అర్థశాస్త్ర బోధన, తెలుగు అభివృద్ధి వ్యూహాలు**

తెలుగు మాధ్యమంలో విద్యాబోధన అంటేనే అనేక సమస్యలు తలెత్తుతాయి. అటువంటిది అర్థశాస్త్ర బోధన మరింత కష్టం.

1. తెలుగు మాధ్యమంలో అర్థశాస్త్రం అనేసరికి తల్లిదండ్రులు, విద్యార్థులు సుముఖత చూపించరు. అలాంటివారికి ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలను ఉదాహరణగా చూపించాలి. మాతృభాషలోనే చదివి ఆర్. బి. ఐ. గవర్నర్ల స్థాయికి చేరుకొన్నవారిని, అనేక ఆర్థిక శాఖల్లో పెద్ద పెద్ద అధికారులుగా కొనసాగుతున్నవారిని ఆదర్శంగా చూపించాలి.

2. ఈ అర్థశాస్త్రానికి ఉన్న ఆదరణను బట్టి విద్యార్థులు తెలుగు మాధ్యమంలో చదవడానికి సుముఖంగా ఉన్నా, సంబంధిత సమాచారం, ముఖ్యంగా ఆర్థిక అర్థశాస్త్ర విషయం అంతా ఆంగ్లంలోనే అందుబాటులో ఉంది తప్ప తెలుగులో లేదు. మొట్టమొదట భారతీయ భాషల్లోనూ, ఆంగ్లంలోనూ అందుబాటులో ఉన్న అర్థశాస్త్ర సమాచారన్నంతా తెలుగులోకి అనువాదం చెయ్యాలి.

3. అలా తెలుగులోకి అనువాదం చేస్తోన్న తరుణంలో కొన్ని అనువాద సమస్యలు ఎదురవుతాయి. అవి;ఎ. పారిభాషిక పదాల కొరత. Financial economicsని తెలుగులోకి అనువాదం చేసేటప్పుడు Financial economics అనే పదానికి తుల్యమైన తెలుగు పదం ఏంటి? అనేది ప్రధానమైన సమస్య. దానిని ఈ పత్రంలో ఆర్థిక అర్థశాస్త్రంగా పరగణించడం జరిగింది. తెలుగు భాష నానాటికీ విస్తరిస్తున్నప్పటీ పారిభాషిక పదాల కొరత మాత్రం తీరడంలేదు. ఈ సమస్యను అధిగమించడానికి తెలుగు అనువాదకులు సంస్కృతభాష సహకారంతోపాటు, నాలుగు మండలాల తెలుగు మాండలిక పదాల సహాయం తీసుకోవడం చాలా అవసరం. బి. వ్యవసాయ అర్థశాస్త్ర విషయాలు ఆయా దేశాల పరిస్థితులకు తగినట్టుగా ఉంటాయి. వాటిని మన దేశ పరిస్థితులకు, వ్యవసాయ విధానాలకు తగినట్టుగా మార్చుకోవాలి. అంతేకాకుండా ఆయా దేశాలు వ్యవసాయ రంగంలో సాధించిన పురోగతిని, వినూత్న విధానాలను తప్పకుండా అనువదించాలి.సి. ప్రజా అర్థశాస్త్రం పూర్తిగా ఏ దేశానికి ఆ దేశానికి పరిమితం. ఒక దేశ ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, పన్నులు, ఖర్చులు ఇతర దేశాలతో పోల్చడానికి సరిపోవు. భారతదేశ ప్రజా అర్థశాస్త్రం భారతదేశానికే పరిమితం కాబట్టి దానిని మనమే అభివృద్ధి చేసుకోవాలి. అవి ఆంగ్ల, హిందీ భాషలలో ఉంటే వాటిని జాగ్రత్తగా అనువాదం చెయ్యాలి.

ఒకప్పుడు డిగ్రీస్థాయి వరకు అర్థశాస్త్ర బోధన తెలుగు మాధ్యమంలోనే ఉండేది. కానీ అప్పుడు అర్థశాస్త్ర అధ్యయనం తక్కువ. విషయం కూడా తెలుగులో చాలా తక్కువ అందుబాటులో ఉండేది. అయినా అధ్యయనం తక్కువ కావడం వల్ల ఉన్న సమాచారం సరిపోయేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రపంచీకరణ ప్రభావంతో ఈ సాంకేతిక యుగంలో బహుళజాతి సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ దేశదేశాల విస్తరిస్తున్నాయి. ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం చూపుతున్నాయి. ఇటువంటి తరుణంలో అర్థశాస్త్రం చిలవలుపలవలుగా విస్తరిస్తోంది. దాని అవసరం ప్రతి దేశంలోనూ పెరుగుతోంది. అందుకే తెలుగు రాష్ట్రాలలో మునుపటితో పోలిస్తే అధ్యయనం పెరిగింది. సమాచారం కొరత మాత్రం తెలుగులో చాలా ఉంది.

అర్థశాస్త్రానికి సంబంధించిన సర్వ విషయాలను తెలుగులోకి అనువాదం చేయాలి. ఇతర దేశాల ఆర్థికాభివృద్ధి విధానాలను, వ్యవసాయ అర్థశాస్త్ర విషయాలలో వినూత్నమైన వాటిని తెలుగులో విద్యార్థులకు తప్పకుండా బోధించాలి. వారి ద్వారా సమాజానికి అందించాలి. వ్యవసాయ ఆధారమైన ప్రాంతంలో, ఆ ప్రాంత వ్యవసాయ విషయాలు గానీ, ఆర్థికాభివృద్ధి విషయాలు కానీ, ప్రభుత్వ విధానాలు కానీ మొత్తం తెలుగులోనే అందుబాటులో ఉంటే విద్యార్థులు, ప్రజలు ఆంగ్లమాధ్యమం వైపు దృష్టి పెట్టరు. తెలుగులో ఎప్పుడైతే సమాచారం అందుబాటులో లేదో సమాచారం దొరికే వైపు మొగ్గు చూపుతారు.

అర్థశాస్త్రానికి సంబంధించిన ప్రతి విషయం తెలుగులోనే అందుబాటులో ఉన్నంతకాలం అర్థశాస్త్ర బోధన తెలుగులోనే సాగుతుంది. Financial, agricultural, public economicsకు సంబంధించి సమాచారం తెలుగులోనే దొరుకుతున్నంత కాలం సమాజం నేరుగా వినియోగించుకొంటుంది. అలా వినియోగించుకొన్నంతకాలం తెలుగు మనుగడ కొనసాగుతుంది. ఇది అటు అర్థశాస్త్రానికి, ఇటు తెలుగుభాషకు బలాన్ని చేకూర్చే విషయం. తద్వారా సమాజం ఆర్థికపరంగానూ, భాషపరంగానూ పరిపుష్టమవుతుంది. ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుపడతాయి.

## 4. ఉపయుక్త గ్రంథాలు

### తెలుగు గ్రంథాలు


1. కృష్ణమూర్తి, భద్రిరాజు (ప్రధాన సంపాదకులు). 2010. **తెలుగు భాషాచరిత్ర**. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
2. శివారెడ్డి, ఎల్లూరి (ప్రధాన సంపాదకులు). 2012. **తెలుగు వాణి (నాల్గవ ప్రపంచ తెలుగు మహా సభల ప్రత్యేక సంచిక)**. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

**URLs**


1. https://en.wikipedia.org/wiki/Financial_economics
2. https://en.wikipedia.org/wiki/Agricultural_economics
3. https://en.wikipedia.org/wiki/Public_economics
4. https://www.coursera.org/learn/public-economics
5. https://www.rbi.org.in/scripts/governors.aspx
6. http://www.tndce.in/aboutus.htm


*****

# 23. అంతర్జాలంలో సమగ్ర తెలుగు భాషా నిఘంటువు, ఆవశ్యకత

టి. సతీశ్
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం.
<sathyakal2004@gmail.com>

తెలుగు భాషా వ్యవహర్తలు పెరగడం, మౌఖిక, లిఖిత భాషా ప్రయోగం పెరగడం, కావాల్సిన విజ్ఞానం మన సొంతభాషలోనే లభించడం, తెలుగు భాష వినియోగం, వినిమయం, వ్యవహార నిష్పత్తి విస్తృతమవడాన్ని భాషాభివృద్ధి అనవచ్చు.

ఎవరు అవునన్నా, కాదన్నా తెలుగు భాషా వ్యవహార నిష్పత్తి తగ్గుతోంది. ప్రపంచం అభివృద్ధి చెందుతున్నంత వేగంగా తెలుగుభాషను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి చేసుకోలేకపోతున్నాం. ఏ రంగంలో అయినా భాషాభివృద్ధి భాషాప్రయోగం మీదే ఆధారపడి ఉంటుంది. మానవీయ, సామాజిక, ఇతర శాస్త్ర రంగాల్లోనేకాక భావాన్ని ఇతరులకు తెలియజేసే ఏ సందర్భంలో అయినా స్థానిక భాషను ఉపయోగిస్తేనే భాషాభివృద్ధి సాధ్యం.

ఇవాళ ఎక్కువమంది తెలుగు భాషా వ్యవహర్తలు ఎదుర్కొంటున్నది తెలుగు భాషాసంపద సమస్య. సమాజంలో సాధారణ ప్రజల వ్యవహారంలోనేకాక తెలుగు బోధన, పరిశోధన, ప్రచురణ రంగాల్లో తెలుగు భాషా వినియోగం తగ్గుతోంది. దీనిక్కారణం అన్ని రంగాలకు సరిపడినట్టు తెలుగును అభివృద్ధి చేసుకోకపోవడం ఒకటైతే, కనీసం తక్కువ స్థాయిలో అయినా తెలుగు భాషాభివృద్ధికి పూర్వ పరిశోధకులు చేసిన కృషి ప్రజలకు అందకపోవడం మరో పెద్ద సమస్య. ఇవాళ ఈ సమస్యను కొంచెం కష్టపడైనా పరిష్కరించుకోవచ్చు. దీనికి నాకు తోచిన మొదటి మెట్టు అంతర్జాలంలో 'సమగ్ర తెలుగు భాషా నిఘంటువు'ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం.

ప్రపంచ వ్యాప్తంగా అనేక శాస్త్రాలు (Sciences), సిద్ధాంతాలు (Theories), భావనలు (Concepts) కొత్తకొత్తగా పుట్టుకొస్తున్నాయ్. దానికనుగుణంగా కొత్త తరాన్ని తయారుచేయాలి. వారికి అవసరమైనట్టు తెలుగు భాష ఏమేరకు అభివృద్ధి చెందిందన్నదే ఇప్పుడు ప్రధానాంశం. వారికవసరమైన భాషాసంపదను పెంచడానికి కొత్త పదజాలం మన భాషలో సృష్టించుకోవడమేకాక తర్వాతి తరాలవారికి ఆ పరిశోధన ఫలితాలు అందాల్సిన అవసరం అంతకంటే ఎక్కువగా ఉంది.

తెలుగువారి భాషా సంపద, వినియోగం, వ్యవహారం పెరగడానికి వెంటనే చేపట్టవలసిన కార్యం తెలుగు నిఘంటువును అంతర్జాలంలో అందుబాటులోకి తీసుకురావడం. ఇప్పుడు అందుబాటులో ఉన్న తెలుగు భాషా పరిశోధన ఫలితాలు ఎలా ఉన్నాయ్? వాటి పరిమితి ఎంత? దాన్ని గుర్తిస్తూనే ఆ ఫలితాలను వాడుకుంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈపని (అంతర్జాలంలో సమగ్ర తెలుగు భాషా నిఘంటువు) ఎలా చేయాలో తెలియజేయడమే ఈ పత్ర ప్రధానోద్దేశ్యం.

వైయక్తిక, సామూహిక, సంస్థాగత స్థాయుల్లో తెలుగు నిఘంటు నిర్మాణం సాగింది. వాటికి నిర్దేశిత లక్ష్యాలూ, పరిమితులూ ఉన్నాయ్. అప్పటివారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలు తక్కువ. కాబట్టి ఆ నిఘంటువులు బహుళ ప్రయోజనాలు అందించలేవు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య (తెలుగు) అకాడమీ ప్రత్యేక పదకోశాలమీద పెట్టిన శ్రద్ధ, సమగ్ర నిఘంటు నిర్మాణం మీద పెట్టలేదు. ప్రత్యేక పదకోశాలు అవసరాలను బాగా తీరుస్తాయని పొరబడ్డారు. అవి తాత్కాలికంగా పరిమిత ప్రయోజనాలే అందిస్తాయ్. ఇప్పటి వరకూ తెలుగుభాషకు సమగ్ర నిఘంటువును నిర్మించాలన్న ఆలోచనలు ఎందరో చేశారు. వ్యాసాలు రాశారు. కానీ సమగ్ర నిఘంటువును తయారు చెయ్యడానికి 'శబ్దసాగరం' రూపంలో ఒక్క ప్రయత్నం తప్పా ఎవరూ ఆ పనికి పూనుకోలేదు. ఈ శబ్దసాగరం ఏమయ్యిందో చెప్పే నాథుడు లేడు. బూదరాజు రాధాకృష్ణ తన ఆత్మకథలో – "పూర్తికావస్తున్న తెలుగు శబ్దసాగరాన్ని సిబ్బందిని తగ్గించీ, తొలగించీ మూసివేశామని ప్రకటించకుండా అంతర్ధానం చేసి పారేశాం. ఇంతటి దౌర్భాగ్య జాతి మరొకటి ఉండదని నిరూపించుకున్నాం." (విన్నంత కన్నంత – 152)

"నేను బెంగుళూరు నుంచి తిరిగి వచ్చేసరికి తెలుగు శబ్దసాగరం బీరువాలే అంతర్ధానమైనాయి. ఎవరూ ఏమీ చెప్పలేదు – ఎంత తరచి అడిగినా." (విన్నంత కన్నంత – 175)
అని తెలియజేసే పరిస్థితి రావడం బాధాకరం. ఇది అప్పటి పరిస్థతి తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. తెలుగు సంబంధిత నిఘంటువులు ఇప్పటికి ఐదువందలకు పైగానే వచ్చాయ్. అవి నిఘంటువులు, కోశాలుగా ముద్రితాముద్రితాలుగా ఉన్నాయ్. తెలుగు కావ్యభాషకు విస్తృత నిఘంటువుగా చెప్పుకునే సూర్యరాయాంధ్ర నిఘంటువు ముద్రితమైనా ఇప్పటి వారు కొని, ఉపయోగించుకోడానికి అందుబాటులో లేవు. ముద్రితమైన చాలా తెలుగు నిఘంటువుల పరిస్థితీ ఇంతే. తెలుగు నిఘంటువులు అన్నిటినీ ఇప్పుడు ముద్రించడం అనవసరం. ఒకవేళ అన్నీ ముద్రించాలన్నా అవి ఎవరికి ఏమేరకు ప్రయోజనం అన్నది పెద్దప్రశ్న. శ్రమ, ఖర్చు ఎక్కువ. ప్రతిఫలం తక్కువ. పూర్వం తెలుగులో వచ్చిన బృహన్నింఘటువులన్నీ గ్రంథ విస్తృతి (size), ఖర్చు, ధర (price), కాలం, కావ్య ప్రయోగాల ఎంపిక వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నవే (నిఘంటువుల పీఠికలు చూడండి). ఇలా ముద్రంచినా ప్రజల (విద్య, పరిశోధనలన్నీ కలిపి) అవసరాలకు అనుగుణంగా అందరికీ అందుబాటులోకి తీసుకురాలేం. ఇప్పుడు మనకు అందుబాటులోని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఈ సమస్యలన్నిటినీ సులభంగా పరిష్కరించవచ్చు.

తొలితరం తెలుగు భాషా శాస్త్రవేత్తలకు అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోయింది. ఆ సాంకేతికత అందివచ్చినా చాలామంది దాన్ని అందుకోలేకపోయారు. సాంకేతికతను అందుకుని సమర్థంగా తెలుగులో ఇప్పటి వరకూ వ్యక్తులుగానీ, సంస్థలుగానీ నిఘంటువును నిర్మించలేదు. ఇటీవలి కాలం వరకూ భాషాభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకున్న తెలుగువాళ్ళు తక్కువే.

అంతర్జాలంలో సమగ్ర నిఘంటువును నిర్మించడంలో ప్రస్తుత అవసరాలకంటే భవిష్యత్ అవసరాలను ఎక్కువగా దృష్టిలో ఉంచుకోవాలి. బహుళ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకోవాలి. రాబోయే తరాలకు అందుబాటులో ఉంచాలి. ఇవాళ నిఘంటు నిర్మాణానికి ప్రత్యేక సూత్రీకరణలు పెద్దగా అవసరంలేదు. ఇప్పటి వరకూ ఉన్న నిఘంటు నిర్మాణ చరిత్ర మనకు ఎన్నో పాఠాల్ని నేర్పుతోంది. సాంకేతికతకు సంబంధించిన సమస్యల్ని, పరిష్కారాల్ని ఆయా నిపుణులనుండి అవగాహనకు తెచ్చుకోవాలి. సాంకేతిక నిపుణుల సాయం ఉంటే పూర్వం బృహన్నిఘంటువుల నిర్మాణ సమయంకన్నా తక్కువ సమయంలోనే సమగ్ర నిఘంటువును నిర్మించవచ్చు. దీని నిర్మాణం కోసం ఒకపని తర్వాత ఒకపనిలా కాక , ఏకకాలంలో వివిధ స్థాయుల్లో నిఘంటు నిర్మాణం చేపట్టాలి. ఇప్పటి సౌకర్యాల వల్ల ఇప్పుడది కుదురుతుంది.

**1. పద ప్రయోగ సూచికలు:**

ప్రాచీన తెలుగు సాహిత్యంలోని పదజాలమంతా ఇంకా నిఘంటువులకెక్కలేదు. ప్రాచీన కవులు వాడిన కొన్ని పదాలకు సైతం ఇప్పటివారు అర్థాలు చెప్పలేకపోతున్నారు. అందువల్ల వాళ్ళు వాడిన పదాలను ఇప్పటి అవసరాలకు వాడుకోలేకపోతున్నాం. సి.పి. బ్రౌన్ తయారు చేయించిన ప్రాచీన కావ్యాల పదపట్టికలను ఉపయోగించలేకపోతున్నాం. పైగా బ్రౌన్ చేయించిన పరిశోధనల్ని వాడుకోక విశ్వవిద్యాలయాల్లోనూ, వాటి బయటా జరిగిన పరిశోధనల మీదే పరిశోధనలు చేస్తూ ధనం, కాలం, శ్రమ వృథా చేస్తున్నారు. పరిశోధన దేనిమీద ఎంత జరిగిందన్నది తెలియడంలేదు. దీనిక్కారణం పూర్వ పరిశోధనలు అందుబాటులో లేకపోవడం ఒకటైతే, పరిశోధకుల నిర్లక్ష్యం మరొకటి. సంగణకాన్ని ఉపయోగించి పదప్రయోగకోశాల్ని తక్కువకాలంలోనే నిర్మించవచ్చు. ఇప్పుడీ పదప్రయోగకోశాలు అచ్చెయ్యాల్సిన అవసరంలేదు. అవన్నీ అంతర్జాలంలో అందుబాటులోకి తీసుకొస్తే చాలు.

**2. వివరణాత్మకం:**

నిఘంటువులో ఆరోపానికి సమానార్థక పదాలేకాక, అర్థాన్ని వివరణాత్మకంగా అందించాలి. ద్వితీయభాషగా తెలుగును నేర్చుకునే వ్యవహర్తకు ఇది చాలా ప్రయోజనం.

**3. మాండలికాల సేకరణ:**

మాండలికాలపై పరిశోధనలు చేస్తున్నవారు పూర్వ పరిశోధనల్ని పరిశీలించడంలేదు. ఇవాళ తెలుగు ప్రాంతంలో మాండలికాలు విద్వేషస్థాయిని పెంచేవిగా ఉన్నాయ్. నిజానికి ఇప్పటి వరకూ మాండలికాల పేరుతో

తీసుకొచ్చిన పుస్తకాల్లో సగభాగం మాండలికాలు కావు ('ఆంధ్రభారతి'ని చూడండి). మాండలిక పరిశోధకులకు భాషాజ్ఞానం, భాషా విస్తృతిపై అవగాహనలేదు. అంతర్జాలంలో సాంకేతికతను ఉపయోగించుకుంటే అసలైన మాండలిక పదజాలం బయటపడుతుంది.

**4. నిఘంటువులకెక్కని పదజాలం:**

తెలుగు ప్రజల వ్యవహారంలో ఉండి నిఘంటువుల్లో కనిపించని పదాలన్నింటినీ సేకరించాలి. అంతర్జాలాన్ని ఉపయోగించుకుంటే ఎప్పటికప్పుడు నిఘంటువులకెక్కని కొత్త పదజాలాన్ని చేర్చుకుంటూ వెళ్ళవచ్చు.

**5. వివరణాత్మక పారిభాషిక పదకోశాలు:**

తెలుగులో వివరణాత్మక పదకోశాలు చాలా పరిమితం. పారిభాషిక పద కోశాల రూపంలో శాస్త్ర నిఘంటువులు వ్యక్తులు, సంస్థలు తయారుచేసి అచ్చేశారు. అందులో మక్కికి మక్కి అన్నట్టు పదానికి పదం (పదానువాదం) లేదా తెలుగులో కొత్తపదబంధాలు సృష్టించి సమానార్థకాలుగా చూపించారు. ఇవి తెలుగు అనువాదకులకు పనికి వచ్చినంతగా విద్యార్థులు, పరిశోధకులు, ఔత్సాహికుల అవసరాలను తీర్చలేవు.

ఉదాహరణ : s(c)hwa – ష్వా (పారిభాషిక పదకోశం, భాషాశాస్త్రం – 49)

వీటివల్ల ఆంగ్లపదానికి తెలుగుపదం దొరుకుతుందిగానీ ఆ తెలుగు పదాన్ని అర్థం చేసుకోవాలంటే ఆంగ్ల నిఘంటువుల్ని చూడాల్సి వస్తోంది. కొన్ని తెలుగు పదాలు ఏ తెలుగు నిఘంటువుల్లోనూ కనిపించవు. ఇలాంటి కోశాల వల్ల భాషాభివృద్ధి చాలా పరిమితంగానే జరుగుతుంది.

**6. ధ్వని రూప ఉచ్చారణ (Audio):**

ఇప్పుడు కొత్తతరం పిల్లలు తెలుగు సరిగ్గా పలకడంలేదు. తెలుగును ద్వితీయభాషగా బోధించే దుస్థితి వచ్చింది. ఆంగ్లం నుండి తెలుగు పదాలను పట్టుకున్నా వాటిని పలకడంలో ఇబ్బంది పడుతున్నారు. పదం పక్కనే ఉచ్చారణను శబ్ద నిక్షిప్తి (Audio) రూపంలో ఇవ్వాలి. తెలుగు భాషకు 'శబ్దకోశ్.కామ్' లో పాక్షికంగా ఇలాంటి సౌకర్యం కనిపిస్తోంది. ఇలా చేయడంవల్ల తెలుగును ద్వితీయభాషగా నేర్చుకునే తెలుగేతరులకు కూడా బాగా ఉపయోగపడుతుంది.

**7. ఛాయా చిత్రాలు (Image):**

సమానార్థకాలు ఇచ్చినా అర్థంకాని వాటికి వివరణ ఇస్తే సరిపోతుంది. కానీ వివరణ వల్ల కూడా స్పష్టత వచ్చే అవకాశం లేనపుడు, చిత్రాన్ని గీయించి అనుబంధంలో ఇచ్చి మాండలిక వృత్తిపద కోశాలు లాంటివి నిర్మించారు. ఇప్పుడు ఆరోపం పక్కనే ఛాయాచిత్రాల్ని చూపించవచ్చు. చింతచెట్టుకు ఎంత వివరణ ఇచ్చినా దాని ఛాయాచిత్రం అందుబాటులో ఉంటే తిరుగులేని స్పష్టత వస్తుంది.

**8. దృశ్యరూపాలు (Video):**

ఛాయా చిత్రాల రూపంలో అందించలేని వివరణను దశ్యరూపంగా అందించవచ్చు. ఇప్పటి వరకూ తెలుగు భాషకు ఇలాంటి సౌకర్యం లేదు (ఇతరభాషల్లోనూ ఇలాంటి ప్రయత్నం జరిగినట్టులేదు). అగ్ని పర్వతం

పేలడం, సునామీలు వంటి ప్రకృతి బీభత్సాలేకాక, మాటలు, ఛాయాచిత్రాల ద్వారా భావాన్ని సూటిగా తెలియజేయలేనప్పుడు దృశ్యరూపంకంటే ఉత్తమ మార్గం లేదు. కపిల తోలడం, పొలం గట్లు చెక్కడంలాంటివి వివరణలు ఎంత ఉన్నా చూసి తెలుసుకోవాలి/నేర్చుకోవాలి. భవిష్యత్ లో కొన్ని అంతరించిపోయే వాటిని చిత్ర, దృశ్య రూపాల్లో చూపితే తప్పా స్పష్టత రాదు.

**ప్రయోజనాలు:**

ఇప్పటి వరకూ ఉన్న అన్ని నిఘంటువుల కంటే అంతర్జాలంలోని నిఘంటువు అందుబాటులోకి వస్తే, ఎక్కువ లాభాలతోబాటు ఖచ్చితమైన ఫలితాలను అందుకోవచ్చు. అనేక ఇతర సౌకర్యాల్నీ ఇస్తుంది.

1. స్థలాభావం, గ్రంథ విస్తరణ భీతి, ముద్రణ, ధనవ్యయం, భౌతికరూపంలో భద్రపరచడం, ఒకరిదగ్గరున్న పుస్తకం దాచేయడం లాంటి పరిమితులు దీనికి లేవు.

2. రూపాంతరాల్లో ప్రధాన ఆరోపం తెలియకపోయినా పదాన్ని వెతకవచ్చు.

3. ఆరోప రూపం పూర్తిగా తెలియకపోయినా, పాక్షిక సమాచారం ఉన్నా ఇందులో సులభంగా వెతకవచ్చు.

4. ఒక్కో విషయానికి ఒక్కటి చొప్పున ప్రత్యేకంగా నిఘంటువులను తయారు చేయాల్సిన అవసరం ఉండదు. ప్రత్యేక అంశాలపై నిపుణులనుండి సమాచారం ఎక్కడి నుండైనా తీసుకోవచ్చు.

5. ఆయా ప్రత్యేక నిఘంటువులను వెతుక్కునే శ్రమ తగ్గుతుంది.

6. ఒకసారి నిర్మాణం పూర్తయిన తర్వాత కొత్త పదాల్ని చేర్చాలంటే మలి ముద్రణ వరకూ వేచి ఉండాలన్న ప్రశ్నే ఇక్కడ ఉండదు. ఎప్పటికప్పుడు భాషలో చేరే కొత్త పదజాలాన్ని నిఘంటువుల్లో వెంటనే చేర్చవచ్చు.

కేవలం తెలుగు నిఘంటువుతో సమస్య తీరిపోదు. తెలుగు తెలిస్తే ఈ నిఘంటువుకి సరిపోతుంది. కానీ తెలుగు తెలియని తెలుగు, తెలుగేతర ఔత్సాహికులకు ఇది నిష్ప్రయోజనం. ఇంత కష్టపడినా మరో పని చెయ్యాలి. తెలుగు ఆరోపాలన్నిటికీ ఆంగ్ల సమానార్థక పదాలు ఇవ్వాలి. అలా ఇవ్వలేని వాటికి ఛాయాచిత్ర, దృశ్యరూపాలు ఎలాగూ ఉంటాయ్.

చేకూరి రామారావు సమగ్ర నిఘంటువు (శబ్దసాగరం)పై తన అభిప్రాయం చెబుతూ – "ఇటువంటి సమగ్ర నిఘంటువు తయారయిన తరువాత అది ఎవరికి ఉపయోగిస్తుంది? ఎంతమంది కొనగలుగుతారు? ఒకవేళ అప్పోసొప్పోచేసి కొన్నా దానికి ఇంట్లో ఎంతచోటు కావాలి. ఇంతాచేస్తే ఒక్కోవ్యక్తి అవసరాల దృష్ట్యా దీని ప్రయోజనం ఎంత? ...లైబ్రరీలో పెట్టినా వీటిని ఉపయోగించుకోవటం కష్టం. ఈనాటి ఇబ్బందుల దృష్ట్యా, ప్రయోజనాల దృష్ట్యా పదుల కొద్దీ సంపుటాలకు విస్తరించే నిఘంటువులు అచ్చువేయటం దండగమారి పని. తెలుగు అకాడమీ చేస్తున్న శబ్దసాగరానికి ఇవే ఇబ్బందులున్నాయి. మనకు ఇప్పుడు కావాల్సింది శబ్దసాగరాలుకావు. ఆయా అవసరాలకు అనువైన కాలవలూ, నదులూ." (భాషా పరివేషం – 113). ఇది పాత(17.05.1987)మాట. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటే చేరాగారు చెప్పిన సమస్యలు

ఇప్పుడు సమస్యలేకావు. అంతర్జాలంలో ఆంధ్రభారతి, శబ్దకోశ్ వంటి రూపాల్లోనే కాక కొంతమంది భాషాభిమానులు, ఔత్సాహికులు నిఘంటువుల్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. చరవాణి (Cell phone) లో కొంతమంది కొన్ని ఆంగ్లం –తెలుగు, తెలుగు – ఆంగ్లం నిఘంటువుల్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటన్నింటిలో 'ఆంధ్రభారతి', తెలుగు సంబంధిత నిఘంటువులు విస్తృతస్థాయిలో అందిస్తున్న మేలైన వేదిక. సమీప భవిష్యత్ లో వ్యక్తులుగానీ, సంస్థలుగానీ, ప్రభుత్వంగానీ అంతర్జాలంలో సమగ్ర నిఘంటువును అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం కనిపించడంలేదు. ఇటీవలి కాలం(2015-2016)లో విశాఖపట్నంలో తెలుగుకు బృహన్నిఘంటువు, నిర్మాణ ప్రయత్నం మొదలుకాకండానే చర్చలస్థాయిలోనే ముగిసిపోయింది.

ఇలాంటి పరిస్థితుల్లో తెలుగు సమగ్ర నిఘంటు నిర్మాణానికి "ఆంధ్రభారతి.కామ్" ఒక మంచి వేదిక. దీనికి కావాల్సింది అభిరుచి, భాషాభిమానం కలిగి స్వచ్ఛందంగా సహాయపడగల ఔత్సాహికులు. అంతర్జాలంలో సమగ్ర తెలుగు భాషా నిఘంటువు అందుబాటులోకి వస్తే, అంతర్జాలం నుండి ఒకసారి దిగుమతి చేసుకుని చరవాణిలో "యాప్" (aap) రూపంలో మరింత సులభంగా, సౌకర్యంగా నిఘంటువును ఉపయోగించుకోవచ్చు. కాబట్టి మనందరం అంతర్జాలంలో సమగ్ర తెలుగుభాషా నిఘంటు (శబ్దసాగరం) నిర్మాణంలో భాగస్వాములవుదాం.

(తెలుగు సంబంధిత నిఘంటువులు, ప్రత్యేక కోశాలు వందకుపైగా ఇచ్చిన 'ఆంధ్రభారతి సాయి' గారికి కృతజ్ఞతలు.)

**ఆకరాలు:**


1. పారిభాషిక పదకోశం, భాషాశాస్త్రం. 2005 (1994). హైదరాబాదు: తెలుగు అకాడమి.
2. రాధాకృష్ణ, బూదరాజు. 1990. భాషాశాస్త్ర వ్యాసాలు. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
3. ---------------. 2001. విన్నంత కన్నంత. మీడియా హౌస్ పబ్లికేషన్స్, హైదరాబాద్.
4. రామారావు, చేకూరి. 2003. భాషా పరివేషం. ఖమ్మం: సాహితీ స్రవంతి. ఖమ్మం.
5. రెడ్డి శ్యామల, వై. 2007. 'ప్రసిద్ధ తెలుగు నిఘంటువులు-లక్షిత ప్రయోజనాలు' హైదరాబాదు: భార్గవ్ పబ్లికేషన్స్.
6. వెంకటప్పయ్య, వెలగా. 1975. తెలుగు నిఘంటు వికాసం. హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.
7. 'శబ్దకోశ్. కామ్' (www.shabdkosh.com) – మనీశ్ సోని (2003 నుండి అంతర్జాలంలో మొదలైంది).
9. శేషతల్పశాయి, వాడపల్లి. నాగభూషణరావు, కాలెపు. 'ఆంధ్రభారతి.కామ్' (<www.andhrabharati.com>) హైదరాబాద్. (06. 09. 2001 Arlington, Virginia, USA నుండి ప్రారంభం. ప్రస్తుత కార్యస్థానం – హైదరాబాద్).


*****

# 24. అభివృద్ధి వ్యూహంగా భాష

డా. పమ్మి పవన్ కుమార్
సహాయ ఆచార్యులు, తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం.
<ppksh@uohyd.ernet.in>, <pavankpammi@gmail.com>

## 0. పరిచయం:

భావ వ్యక్తీకరణకు, భావ గ్రహణానికి సాధనం భాష అన్న సంగతి మనందరికి తెలిసిందే. తమకు అనిపించిన భావాలను ఎదుటివారికి చెప్పడానికి నోటి ద్వారా చేసే చప్పుళ్ళే భాష అని చెబుతుంటారు. భాష అంటే ఏమిటి? అనే అంశాన్ని తెలుసుకోవడానికి పనికి వచ్చే నిర్వచనాలు ఇవి. భాషను 'శాస్త్రం'గా అధ్యయనం చేసేటప్పుడు ఈ నిర్వచనాల పరిధిని దాటి మరింత ముందుకు వెళ్ళవలసి ఉంటుంది. ఏ విషయాన్నైనా, అంశాన్నైనా, తెలుసుకోగోరినప్పుడు సాధారణ అవగాహన కోసం చెప్పుకునే నిర్వచనాలకు, శాస్త్ర పరిధిలో చెప్పుకునే నిర్వచనాలకు తేడా ఉంటుంది. ఈ రెండు చెప్పేది ఒకే సత్యాన్ని అయినా– మొదటి పద్ధతి సాధారణ మౌఖిక వ్యవహారంలో ఎక్కువగా ఉపయోగపడుతుంది. రెండవ పద్ధతిని గురించి తెలుసుకోవడం అధ్యయన, పరిశోధనల్లో ఉన్నవారికి విధి అవుతుంది. రెండవ పద్ధతిలోని నిర్వచనాలకు మౌఖిక వ్యవహారంలో, కొన్ని వ్యాఖ్యలు, వివరణలు కులుపుకునే అవకాశం ఉంటుంది. ఈ చర్చల సారాన్ని సంక్షిప్తీకరించుకొని సూత్రాలుగా మార్చుకోవడం అధ్యయనంలో ఒక సౌలభ్యం. దీనినే కాస్త విస్తృతార్థంలో చెప్పాలంటే 'శాస్త్ర సంక్షిప్తత' అనవచ్చు. ఒక సమాజంలోని సభ్యులకు ఈ రెండిటితోనూ ప్రమేయం ఉండి తీరుతుంది. అయితే, దేన్ని ఎంచుకోవాలన్నది సమాజంలోని సభ్యులకు ఐచ్ఛికం!

## 1. మానవ, భాషావికాసాలు:

మానవ వికాసాన్ని నృశాస్త్రవేత్తలు (ఆంత్రొపాలజిస్టులు), భాషావికాసాన్ని భాషాశాస్త్రవేత్తలు (లింగ్విస్టులు) అధ్యయనం చేస్తుంటారు. ఈ రెంటికీ దగ్గర సంబంధం ఉంది. అందుకే తొలుత, నృశాస్త్రవేత్తలు భాషను, భాశాశాస్త్రవేత్తలు నృశాస్త్రాన్నికూడా అధ్యయనం చేసేవారు. ఈ రెండుపాయలలోనూ చర్చించిన విషయాలన్ని మానవ ప్రగతికి ఎంతో దోహదకారులయ్యాయి. వీటన్నింటిలోనూ భాష ప్రమేయం ఉంది. భాష లేకుండా మానవ ప్రగతిని ఊహించడం కష్టం. ఇదీ భాష– అని నిర్వచించుకొని ఉండకపోవచ్చుగాని, ప్రాక్తన మానవులు నోటి ద్వారా చప్పుళ్ళు చేస్తూ, ఏర్పరుచుకున్న సంకేతాల (గుర్తుల)ద్వారా తమ జీవితాలలో ఒక సౌలభ్యాన్ని సాధించారు. వీటి సహాయంతో ముందుకు సాగడంలోని సౌలభ్యాన్ని నాడే వారు పొందారు. భౌతికంగా 'భద్రపరచుకొని తిరిగి వాడుకొంటూ' సంభాషించి ఉండకపోవచ్చు గాని, బౌద్ధికంగా 'భాషను

పదిలపరచుకొని' వారు సాధించిన ఫలితాలు ఎక్కువ. శతాబ్దాల క్రితమే భాషాభివృద్ధిలో వారు సాధించిన విజయం ఇది. – మరోమాటలో, వారి భాషాభివృద్ధి వ్యూహం ఇది.

కాల క్రమంలో అధ్యయనశీలత పెరిగింది. తమ తల్లిదండ్రులు, పెద్దల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తర్వాతి తరాలకు నేర్పడం మానవుల జీవితాలలో ఒక భాగం అయింది. మనుషులు గుంపుల దశనుంచి, సమూహాలుగా, సమాజాలుగా పరివర్తన చెందారు. రుచులు, అభిరుచులు దైనందిన జీవితాలకు సంబంధించిన సంగతుల్ని నోటి చప్పుళ్ళ ద్వారా, వాటికి ఏర్పర్చుకున్న (లిపి) సంకేతాల ద్వారా తర్వాతి తరాలకు అందించడం ప్రారంభించారు. ఇదమిత్థంగా చెప్పడానికి చారిత్రక ఆధారాలను సమగ్రంగా చూపలేకపోవచ్చు గాని, సమస్త మానవాళి మౌలిక భావనలకు సంబంధించిన ప్రగతిని వేల సంవత్సరాల క్రితమే మన పూర్వులు సాధించారని లభిస్తున్న ఆధారాల వల్ల గ్రహించగలం.

మానవ పరిణామ క్రమంలో సాధించిన ప్రగతి తర్వాతి కాలంలో వివిధ శాస్త్రాలను అధ్యయనం చేసే పండితులను ఆకర్షించింది. అన్నిటికి మూలమైన భాషకు సంబంధించిన విషయాలను తెలుసుకోవడంపై భాషాశాస్త్రవేత్తలు ఎక్కువగా దృష్టి సారించారు. తమకన్నా ఎన్నో వేల సంవత్సరాల క్రితమే 'భాష అంటే ఏమిటి?' 'అది ఎలా పుట్టింది?' వంటి మౌలిక అంశాలపై కొన్ని చర్చలు చేశారు. ఆధునిక భాషాశాస్త్రవేత్తలు వీటిని కొన్ని సిద్ధాంతాలుగా పరిచయం చేసే ప్రయత్నం చేశారు. 'ఆది మానవులు పశుపక్ష్యాదుల అరుపులు విని, వాటికి పేర్లు పెట్టుకొని, తాము కూడా అలా సంకేతాలను ఏర్పరుచుకున్నార'ని 'బౌ బౌ సిద్ధాంతం' చెబుతుంది. 'మానవుడికి కలిగిన మనోభావాలు వ్యక్తం చేయడానికి నోటి ద్వారా ధ్వనులను పుట్టించి వెల్లడించాడ'ని 'పూ పూ సిద్ధాంతం' తెలియజేస్తుంది. 'మానవుడు నోటి ద్వారా చేసే ధ్వనికి, దాని అర్థానికి మనకు తెలియని సంబంధం ఉందని, అతడి మనసుపై చుట్టూ ఉన్నవి ఏర్పర్చిన అభిప్రాయమే అతని నోటి ద్వారా వెలువడుతుంద'ని మాక్స్ ముల్లర్ అనే శాస్త్రజ్ఞుడు ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. భాషాశాస్త్రంలో దీనిని 'డింగ్ డాంగ్ సిద్ధాంతం'గా వ్యవహరిస్తారు. 'మనుషులు శ్రమించేటప్పుడు నోటి ద్వారా చేసే ధ్వనుల వల్ల భాష అభివృద్ధి చెందింద'ని మరొక సిద్ధాంతాన్ని నార్వే అనే పండితుడు ప్రతిపాదించాడు. దీని 'యో–హె–హో సిద్ధాంతం' అంటారు.

పైన చర్చించినవన్నీ భాష ఎలా పుట్టిందన్న అంశంపై 20వ శతాబ్ది పండితులు చేసిన, ప్రతిపాదించిన సూత్రీకరణలూ, సిద్ధాంతాలూ. మునుపటి శతాబ్దులలో సాధించిన ప్రగతితో పోల్చినప్పుడు మానవ క్రమ వికాసంలో 20, 21వ శతాబ్దులలో సాధించిన ప్రగతిలో వేగం హెచ్చుగా కనిపిస్తుంది. ప్రతిపాదనలు, సూత్రీకరణలు, సిద్ధాంతాలు మొదలైనవన్నీ ఒక దశను దాటి మరో దశకు చేరడమూ, వెంటవెంటనే వాటి వాటి ప్రభావాలను చూపడమూ, ఈ శతాబ్దులలో కనిపించే ఒక విలక్షణమైన అంశం!

భాషకు సంబంధించి పూర్వ పండితులు చేసిన సిద్ధాంతాలు ఏవీ నిలవలేదు. 21వ శతాబ్ది భాషాశాస్త్రవేత్తలు 'భాష' అనేది ముఖ్యంగా భావప్రసార సాధనంగా గుర్తించారు. మునుపటి పండితులు చేసిన ప్రతిపాదనల్లో ఈ అంశం లేకపోవడం వల్ల అవి సమగ్రమైన భాషోత్పత్తి చర్చను చేసినట్టు కాదని వీరు భావించారు. ఆధునిక పండితులు 'అసమగ్రాల'ని ఈ సిద్ధాంతాలను నిరసించినప్పటికీ, సమగ్ర సిద్ధాంతాలు వెలువరించడానికి ఇవి దారి చూపుతాయి అనడంలో సందేహించవలసిన అవసరం లేదు. అసలు సిద్ధాంతాల ప్రమేయం లేకుండానే, మానవులు ఒక భాషను ఏర్పరుచుకొని వేల సంవత్సరాలుగా తమ దైనందిన కార్యకలాపాలను నిర్వహించుకోగలిగారు. పరిమితమైన సంకేతాల వ్యవస్థతోనే సంభాషించి ప్రగతి సాధించగలిగారన్న సత్యాన్ని మనం విస్మరించకూడదు.

## 2. భాష: ప్రయోగవ్యూహాలు:

కాలక్రమంలో వ్యవహర్తల సంఖ్య పెరిగింది. సమాజాలు పెద్దవయ్యాయి. సమాజాల అవసరాలు విస్తృతం అయ్యాయి. వీటన్నింటిని తీర్చడానికి అనుగుణంగా భాషావ్యవస్థలో కూడా అనేకమైన మార్పులు చోటుచేసుకున్నాయి. అంటే కాలక్రమంలో అనేకమైన భాషాప్రయోగ వ్యూహాలను వ్యవహర్తలు అమలు చేసారని అర్థం. భాష, దాని అభివృద్ధి, స్వీయ చాలన పద్ధతిలో జరిగేది కాదు. అది వ్యక్తులను ఆశ్రయించి ఉంటుంది. అదీ ఒక క్రమ పద్ధతిని అనుసరించి భాషాభివృద్ధి జరుగుతుంది. మొదట మనం చర్చించినట్టుగా ఒక క్రమ పద్ధతిని అనుసరించి అధ్యయనం చేసి, ఫలితాలను సమకాలీన భాషావ్యవహర్తలకు, భాషావ్యవహార రంగాలకు, సమాజానికి అందించాలనే 'ప్రయత్నం' నుంచి వీటి ఫలితాంశాలు వెలుగు చూస్తాయి తప్ప, ఉన్న భాషావనరులను దైనందిన అవసరాలకు వాడుకోడంవల్లగానీ, ఆలంకారికవినియోగంవల్లగానీ వెలుగుచూసే అవకాశంలేదు.

'సమాచారం గ్రహించటానికే భాష' అన్న పద్ధతిలో చూసినంతకాలం ఈ విషయం అర్థంకాదు. అలాగే విషయాన్ని వినడం లేదా చదవడం, అవగాహనకు తెచ్చుకోవడం వల్ల కూడా భాషాభివృద్ధి జరగదు. దీనివల్ల కేవలం వ్యక్తుల అవసరాలు తీరుతాయి–అంతే! అలాగే, కేవలం సిద్ధాంతాల, సూత్రీకరణలవల్ల కూడా భాషాభివృద్ధి సాధ్యం కాదు. 'వాడుక, ప్రయోగాల' ఫలితాంశాలు భాషాభివృద్ధికి ఏ విధంగా దోహదకారులవుతాయో గమనించి ఆ సమన్వయాన్ని సాధించవలసి ఉంటుంది. ఇది జరగనంత కాలం భాషను గురించి ఎంత ఆక్రోశించినా, అదంతా కేవలం 'వ్యవహర్తల', 'భాషావినియోగదారు'ల సమస్యగానే పరిగణించబడుతుంది తప్ప, మరొకటి కాదు.

## 3. భాషేతర కారణాలు: భాషాప్రయోగ వ్యూహాలు:

భాషాభివృద్ధి, ప్రయోగవ్యూహాలకు సంబంధించిన చర్చలో భాషేతరమైన విషయాలు కూడా కీలకమైన పాత్ర పోషిస్తాయి. మధ్య యుగాలనుంచి 20వ శతాబ్ది పూర్వార్థం దాకా, భారతదేశంలో అనేక

జాతుల మిశ్రమం జరిగింది. వీరందరిది ఒక భాషకాదు. వేషం ఒకటి కాదు. ఒకే సంస్కృతి మూలకందంగా పుట్టి పెరిగిన వారు కాదు. ఇటువంటి అనేక జాతుల భిన్న సంస్కృతుల సమ్మేళనం అంతకు పూర్వమే ఈ దేశంలో ఉన్న విభిన్నతలను మరింత సంక్లిష్టం చేసింది. ఈ సంక్లిష్టతలు, సంఘర్షణలు కొన్ని వందల సంవత్సరాలు కొనసాగాయి. కొనసాగుతున్నాయి. అయినా, భారతదేశంలోని భిన్న భాషలు, సంస్కృతులు ప్రపంచంలో మరే ప్రాంతంతోనూ పోల్చుకోలేని విధంగా మనగలుగుతున్నాయి. అభివృద్ధి సాధించగలుగుతున్నాయి. అంటే, 'భిన్నత్వంలో ఏకత్వాన్ని' భారతీయులు ఆచరించి చూపుతున్నారన్నమాట – వేలయేళ్ళుగా!

### 4. భాషాప్రయోగ వ్యూహాలు-సంస్కృతి:

'సంక్లిష్టత' అన్నది భారతీయ జీవన వ్యవస్థలో ఒక భాగం. దీనితో సంఘర్షిస్తే సాధారణంగా – కొన్ని జాతులు, సంస్కృతులు అంతరించి పోవాలి. కాని ఈ దేశంలో అలా జరగలేదు. సంఘర్షణ పెరిగిన ప్రతి సందర్భంలోనూ సంస్కృతులలో విభిన్నత పెరిగింది. మిశ్ర సంస్కృతులు ఏర్పడ్డాయి. అటువంటి అన్ని సంస్కృతులలోని మూలభావనే సాంస్కృతిక ఐక్యమత్యంగా నిలిచి వెలిగింది. మనకు 'సాధారణం'గా కనిపించే ఈ 'విశేషం' ప్రపంచం మొత్తానికి వందల సంవత్సరాలుగా ఒక చర్చనీయాంశం. అందుబాటులో ఉన్న చరిత్ర గ్రంథాలు ఈ విషయాన్ని అనేక కోణాల్లో నిరూపిస్తున్నాయి.

పైన చర్చించిన భాషేతర విషయాలు భాషల అభివృద్ధికి దోహదకారులయ్యాయి అన్నది ఈ పత్రంలో చర్చిస్తున్న ఒక ప్రధానమైన విషయం. ఈ అంశాలను ప్రపంచానికి ఆధునిక భావనగా కనిపించే ప్రపంచీకరణతో పోల్చి చూసినప్పుడు మనకు మరిన్ని విషయాలు స్పష్టమవుతాయి.

ప్రపంచీకరణ(globalization) అన్న భావన తక్కిన ప్రపంచానికి కొత్త కావచ్చు కాని, భారతదేశానికి కాదు. 'వసుధైక కుటుంబ' భావనకు 'గుత్తదారు' భారతదేశమే! విద్యను నేర్పించడానికి, జ్ఞాన వికాసానికి ఉద్దేశించి, నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలద్వారా ప్రపంచానికి జ్ఞాన కాంతులు అందించిన నాటి భారతీయుల మదిలో ఉన్నది నేటి ప్రపంచీకరణ భావన కన్నా ఎన్నో రెట్లు మేలైన, సురక్షితమైన భావన. అది 'ఎల్లలు లేని సర్వమానవ సౌభ్రాతృత్వా'నికి సంబంధించినది. ఆశ్చర్యకరంగా, పాశ్చాత్య ప్రపంచం కూడా ప్రపంచీకరణ తొలి అడుగులు విద్యారంగాన్ని ఆశ్రయించే వేసింది. తరువాత, అది ఆర్థిక వ్యవస్థలను చుట్టుముట్టేసింది. ఇప్పుడది, మార్కెట్ కేంద్రీకృత వ్యవస్థగా మారిపోయింది. ఇటువంటి సంకటమైన పరిస్థితులకు వేల సంవత్సరాల క్రితమే పరిష్కారం చూపిన మనదేశం ఇప్పటి ప్రపంచీకరణ ప్రభావాలకు, ఒడిదుడుకులకు లోనవుతుండటం సంభ్రమను కలిగించే విషయం.

**5. భాషాప్రయోగ వ్యూహాలు-సంస్కృతి- ప్రపంచ సంస్కృతి భావనలు:**

భారతదేశంలో భిన్న భాషాసమాజాలు ఉన్నాయి. పాశ్చాత్య ప్రభావంతో వచ్చిన ఆర్థిక రంగ కేంద్రీకృత ప్రపంచీకరణ ప్రభావానికి, ప్రపంచంలోని చాలా దేశాలు, వాటితో పాటు భారతదేశం తొలి దశాబ్దంలో కుదుపులకు లోనయ్యాయి. తరువాతి కాలంలో కాస్త తేరుకొని, విరుగుడు సూత్రాలను రచించడం ప్రారంభించాయి. అదే– స్థానికీకరణ (localization).

ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేసేదిగా దేశాలన్నిటా ప్రవేశించిన 'ప్రపంచీకరణ'కు అడ్డుకట్ట వేసేందుకు దొరికిన ఏకైక ఆయుధం 'స్థానికీకరణ'. వస్తు సంచయాన్ని సమకూర్చుకోవడానికి, తమ తమ ఆర్థిక వనరులను వినియోగించడంలో ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడా వ్యతిరేకత ఎదురుకాలేదు. కాని, వాటిని ఆశ్రయించి ప్రపంచ దేశాలలోకి చొరబడుతున్న భాషల విషయంలో అనేక దేశాలలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. వస్తువుల తయారీ, అమ్మకాలు, కొనుగోళ్ళు, వాటి వినియోగం ఇదంతా వస్తు సంస్కృతి. వీటిని భౌతికంగా వినియోగించడం ఎలాగో తెలుసుకుంటే సరిపోతుంది. కాని, ఆ తెలుసుకోవడానికి పనికి వచ్చే 'పనిముట్టు' – భాష. – అది తమ సంస్కృతిలోది కాకపోవడమే ప్రపంచ దేశాల్లో నిరసనలు పెరగడానికి కారణమయ్యింది. అంటే, వస్తు సంస్కృతికి సుముఖంగా ఉంటూ తమ దైనందిన జీవితాలలో మార్పులు, చేర్పులు చేసుకుంటున్న ప్రజలు, తమ భాషాసంస్కృతిని మార్చుకోడానికి సిద్ధంగా లేరని దీనివల్ల అర్థమవుతుంది.

'భాష' సంస్కృతిలో భాగం. అది తరాలతో సంబంధాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి భాషాసంస్కృతిని విడిచిపెట్టడం అంత సులభం కాదు. పైగా, నచ్చకపోతే బయట పారేయడానికి వీలైన వస్తువులాంటిది కాదు. ఇది ప్రజల బుద్ధిని ఆశ్రయించి ఉంటుంది. ఆచారాలు, సంప్రదాయాలు, అలవాట్లు మొదలైన వాటితో కలగలిసి చిన్ననాటి నుంచి వివిధ దశలలో– వ్యక్తులు ప్రయత్నించడం వల్ల, వారి శక్తి మేరకు భాషను 'సొంతం చేసుకోగలుగుతారు' లేదా 'నేర్చుకోగలుగుతారు'. ప్రపంచదేశాలన్నీ, దీన్ని సముచితమైన సందర్భంలో గుర్తించిన కాలంగా 21శతాబ్ది ప్రథమార్థాన్ని గురించి భవిష్యత్తు తరాలవారు అధ్యయనం చేస్తారు. ఇంతటి సంక్లిష్టమైన నిర్మాణాన్ని కలిగి, స్వశక్తితో ప్రయత్నిస్తే తప్ప– మనది కాని, మనకు రాని, భాషను ఒదులుకోలేకపోవడం ఈ కారణం వల్లనే! హృదయగతమైన, బుద్ధిగతమైన విషయాలలో మార్పులకు చోటు ఉంటుందేమో గాని, పూర్తిగా వాటిని తొలగించడం మనుషులకు దాదాపు అసాధ్యం. ఒక్క ముక్కలో భాషను, 'ప్రయత్నించి నేర్చుకోగలం' గాని, 'ప్రయత్నించి ఒదిలించుకోలేం'.

**6. భాషాసంస్కృతి-ప్రపంచస్థానికీకరణ:**

ఇప్పుడు కాస్త వెనక్కి వెళ్ళి ప్రపంచీకరణ, స్థానికీకరణలను ఒకటి రెండు వాక్యాల్లో పునఃసమీక్షించుకుందాం. ప్రపంచీకరణవల్ల అత్యధికంగా లాభపడుతున్న దేశాలు, తాము ఏ దేశాలవల్ల లాభపడుతున్నాయో, ఆ దేశాలలో అలజడికి కారణమవుతున్న అంశాలు ఏవో జాగ్రత్తగా గమనించాయి. స్థానికీకరణ ఒక ఉద్యమ రూపం దాల్చి, ప్రపంచీకరణను మింగేసే ప్రమాదం ఉందని ప్రపంచీకరణ సూత్రాలను ప్రవచించిన పాశ్చాత్య పండితులు గమనించారు. తమ పునాదులు కదిలిపోయేలోపు 'ప్రపంచ స్థానికీకరణ' (glocalization) అనే కొత్త భావాన్ని మళ్ళీ ప్రపంచ వ్యాప్తం చేసారు. ఫలితాలు ఊహించకుండా ప్రపంచీకరణ బాట పట్టిన అనేక దేశాలకు ఇది కొంత ఊరటను ఇచ్చింది. అంటే ప్రపంచంలోని ప్రజలంతా వస్తు సంస్కృతిలో ప్రపంచ పౌరులుగా పరివర్తన చెందడం, భాషా సంస్కృతిలో తమతమ మూలాలను మదించుకొంటూ, కాలక్రమంలో ప్రపంచ పౌరులుగా, – అంటే – ఒకే వేషం, ఒకే భాషగా మారిపోడానికి కొంత వెలుగుబాటు దొరకటం.

ఇటువంటి సందర్భాలలో — అంటే, మనమంతా ఇప్పుడున్న ప్రపంచ స్థానికీకరణ సందర్భంలో మన సర్వతోముఖాభివృద్ధికి వ్యూహాలు ఎలా ఉండాలన్నది మనకు ఎదురయ్యే ప్రశ్న.

ఒక సంక్లిష్ట సామాజిక నిర్మాణం ఏర్పడుతున్నప్పుడు లేదా ఏర్పడినప్పుడు ఒడిదుడుకులు రావడం, ఆ కాలపు ప్రజలు సంఘర్షణలకు గురి అవ్వడం కొత్తేమీ కాదు. మనదేశ చరిత్రలోనే ఇటువంటి ఉదాహరణలు కొల్లలుగా కనిపిస్తాయి. సంక్లిష్టతలకు గల కారణాలను గమనించడం సామాన్య వ్యవహర్తలు అందరికి సాధ్యం కాకపోవచ్చు. కాని, క్రమపద్ధతిలో, శాస్త్ర నిబద్ధతతో ఆ అంశాలను అధ్యయనం చేసి ఫలితాలను ప్రకటిస్తున్న శాస్త్రజ్ఞుల సూచనలే ఆ సమాజాలకు శిరోధార్యమవుతాయి. లక్ష్య పెట్టిన సమాజాలు పురోగమిస్తాయి లేదా, అనుకరణ సమాజాలుగా మారిపోతుంటాయి.

ఎక్కువ జాతులు, ఎన్నో భాషలు, మరెన్నో సంస్కృతులు కలిగి ఉండటం మన దేశం బలం. మనందరి బలం. ఈ బలాన్ని సహేతుకంగా వినియోగించుకుంటే, అందివస్తున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని సార్థకంగా ఉపయోగిస్తే, మనమంతా ప్రపంచానికి మార్గదర్శకం చేయగలుగుతాం. ఇందుకోసం ప్రతి భాషావ్యవహర్తలోనూ మార్పు రావాలి. వ్యక్తిగతమైన చైతన్యం ఇక్కడ కీలకమైన భూమిక పోషిస్తుంది.

దేశాలు, వాటి బలాబలాలు వాటి ఆర్థిక పరిపుష్టిపై ఆధారపడి నిర్ణయించబడుతుంటాయి. ఇదంతా కేవలం భౌతికవాదం. రాజకీయ కారణాల వల్ల వీటిలో అనేకమైన మార్పులు అతివేగంగా సంభవించే అవకాశం ఉంది అని నేడు అందరం సులభంగా గుర్తించగలుగుతున్నాం – క్షణాలలో తెలియజెప్పే సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో. ఈ మార్పులు ఊహించని పరిణామాలకు దారితీస్తున్నప్పుడు వాటినుంచి ఉద్ధరింపబడే శక్తి భాషాసంస్కృతికే ఉంటుంది. దేశాలతో సంబంధం లేకుండా ఈ యుగంలోని

మానవులందరూ దీనిని కాపాడుకోవలసిన బాధ్యత ఉంది. మరోమాటలో చెప్పాలంటే, మనమంతా మన మాతృభాషాసంస్కృతిని కాపాడుకోవడం ఒక విధిగా భావించవలసిన అవసరం ఉంది. అభివృద్ధి కొలమానాలు ఎల్లవేళలా ఒకేలా ఉండవు. కొంతకాలం వస్తు సంస్కృతి ప్రాధాన్యం వహించినట్టే, మానవ వికాసానికి సూచికగా నిలిచినట్టే, భవిష్యత్తులో భాషాసంస్కృతులు ప్రాధాన్యం వహించే అవకాశాన్ని కొట్టి పారేయలేం. అందుకు తగిన వ్యూహాలను మన భాషలలో మనం రచించుకోవడం నేడు అవసరం. దీనిని అభివృద్ధి వ్యూహంగా చేసుకొని, మన తరాలకోసం మన భాషలను సంస్కరించుకొనే ఆచరణను ఇప్పటి నుంచి ప్రారంభిద్దాం.

**7. ఉపయుక్త గ్రంథసూచి:**

7.1 తెలుగు:


1. పవన్ కుమార్, పమ్మి. 2009. *భాషాభూషణం* (భాషావ్యాస సంపుటి) హైదరాబాదు:హైదరాబాదు విశ్వవిద్యాలయం.

2. సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 1997. *ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు*. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.


7.2 English:


1. Bastrardas-Boada, Albert. 2002. *World Language Policy in the era of Globalization: Diversity and Intercommunication from the Perspective of Complexity*. Noves SL, Revista de Sociolinguistics: Barcelona.

2. Bhagwati, Jagdish. 2004. *In Defense of Globalization*. Oxford. New York: Oxford University Press.

3. Fernando, Salvetti (ed). 2010. *Glocal Working-Living and Working across the world with Cultural Intelligence.* Milan: Franco Angeli.

4. Sheila L. Corcucher. 2004. *Globalization and belonging: The Politics of Identity in a Changing World.* Rowman & Litlefield.


*****

# 25. Strategies for Development of Machine Translation Systems

Ch. Ram Anirudh
Prof. Kavi Narayana Murthy
School of Computer and Information Sciences, University of Hyderabad, Hyderabad.
<ramanirudh28@gmail.com, knmuh@yahoo.com>

## Abstract

In this paper we describe the state of the art in Machine Translation. We include a critical review of the challenges faced in MT and the possible reasons behind the failures. We give a number of suggestions for overcoming these limitations and challenges. We support our claims by describing several MT systems we are currently developing. Our approaches hold promise and raise hopes. We believe that the strategies suggested here are applicable to other Indian languages as well. We can develop usable MT system within a very short time and gradually improve the systems as we keep using them.

## 1 Introduction

Translation is a meaning preserving transformation from one language to another. Machine Translation (MT) or Automatic Translation deals with the design of computational models for translation between human languages. MT systems usually do not attempt to directly capture and preserve meanings, instead, they try to capture and transfer structure, in the hope that structure captures meaning. Thus a natural model for MT is to do analysis of source language (SL) text, and generate the corresponding target language (TL) text, preserving the structure. MT systems normally work sentence by sentence. Morphological analysis and generation to take care of word-internal structure and syntactic analysis and generation to take care of sentence-internal structure are thus natural considerations. A transfer module may be incorporated between the analysis and generation phases to take care of divergences between the two languages.

An alternative view that has become popular in recent times is the Statistical Machine Translation (SMT) view point [5]. Translation involves finding TL words corresponding to the SL words in a given sentence, and re-ordering the words if required to take care of syntactic divergences. SMT models these aspects in a probabilistic fashion. During the Training phase, these probabilities are estimated from a Training Corpus. Then the system can apply the learned models to translate given texts. A large and relatively high quality training corpus is essential for SMT. There is no need for any dictionary, morph analyzer or a parser, nor do we need to explicitly model any divergences.

Of late highly successful MT systems have been built using Deep Learning Neural Networks. These are similar to SMT systems in that they are trained on a large training data set and linguistics is not explicitly used.

In the next few sections, we shall review the state of the art in MT, identify the weak points and suggest strategies to overcome these weaknesses. We shall then mention our own work in MT where we have fruitfully applied some of these suggested strategies.

## 2 Machine Translation: The State of the Art

Machine Translation is at least 60 years old. Until about 1990, most of research and development effort in MT was in the Rule-Based approach. Included in the Rule-Based Approach are the Direct, Transfer and Interlingua approaches. In hind sight, it would not be wrong to say that MT in general has not been very successful, for any language pair, anywhere in the world. Truely successful systems, which are able to capture and preserve meanings and produce publishable quality translations, are very few and limited in domain and applicability.

End-user expectations are very high and it looks next to impossible to achieve the expected degree of perfection by fully automatic means. In the initial stages, it was felt that the translations produced by the machine can be post-edited by humans to produce high quality translations. However, unless the quality of outputs produced by machines are very good, humans will prefer to translate on their own rather than checking and correcting all the mistakes the machine has made. Psychologically, post-editing is not a very pleasant task [5]. As a result, MT systems rarely came to fully usable level. MT could only be used in those situations where rough translations suffice, and publishable quality translations are not required.

There are many reasons for this failure. Firstly, adequate linguistic resources are not available in many languages. Large, representative, and clean corpora, good dictionaries, good grammar books etc. are not easy to find in all languages of the world. A dictionary meant for human use is very different from the dictionary we need for automatic use by machines and many ’good’ dictionaries may still not be good enough for use in MT. Similarly, many works on grammar are not sufficiently detailed and sufficiently precise for implementation on a computing framework. As a result, MT developers end up also doing a good deal of original lexicographic work and grammar discovery. Needless to say, these are hard tasks requiring decades of research work. Also, good linguists are not always available for consultation. More importantly, linguistics is not a finished science, we cannot expect ready-made answers to all the questions we get while developing MT systems. There are many competing theories, theories are constantly undergoing developments and refinements, many problems of critical importance in MT have still not been solved fully and satisfactorily. Divergences between different languages or language families have not been fully worked out, making the transfer stage a big challenge. MT developers start with great hopes, assuming that languages are rule-governed and the rules can be easily discovered. They encounter harder and harder problems down the line, which can be quite frustrating. A point of saturation is reached and further improvements become very difficult.

Statistical approaches to MT, on the other hand, require large, high quality parallel corpora. Such corpora are available for some language pairs in the world today - English-French, English-German, English-Chinese, for example [4]. A lot of progress has been made in SMT taking such language pairs for study. However, for languages where such large scale parallel corpora are not yet available, these theoretical results are only of

academic curiosity, not useful in actually developing usable MT systems. The same observations are also valid for the Deep Learning approaches.

Unless the quality of translations produced by a machine is very good, the outputs cannot be post-edited to produce large scale, high quality parallel corpora. Thus we are left in a chicken-and-egg kind of a situation.

## 3 MT in India

Interest in MT started in India as early as 1986. [6] MAT [8], MATRA and MANTRA are some of the noteworthy MT systems developed during the 1990s. [3] During the year 1990-91 DIT (Department of IT), Govt. of India initiated the TDIL (Technology Development for Indian Languages) programme. [3] Several major projects have been funded by TDIL since then in MT and related areas. IL-IL-MT, E-IL-MT, Anglabharti-E-IL MT [1] are some of the major projects funded by TDIL in recent times in consortium mode. All these projects generally use rule-based approaches. Shatanuvadak [5] by IIT-Mumbai in 2014 is a notable deviation, it uses SMT in a big way for Indian languages.

Third party evaluations have shown that none of these MT systems have reached a level of performance adequate for deployment and large scale regular use. People are hesitating to come forward to post-edit the translations produced by these MT systems. We do not hear of any big success story.

It appears that everybody is interested in cooking and nobody wants to eat what is cooked. In the next section, we propose a set of ideas to overcome this unpleasant situation.

## 4 Strategies for Development of MT systems

In this section we analyze the main reasons for not being able to reach the final goal of high quality translations, and our own suggestions for overcoming these challenges. In the next section, we shall describe 'The saara Translator', a set of MT systems being developed by us, that actually try to put these ideas into practice.

Two main tasks an MT system has to do is lexical substitution and re-ordering. SL words need to be substituted with equivalent TL words. We may then need to reorder the words as dictated by the syntactic divergences between the SL and the TL.

Since parallel corpora are not available for many language pairs of interest, we shall restrict our attention to rule-based approaches here. A common belief is that morphology is absolutely essential, especially in Indian languages, which are considered to exhibit rich morphology. That is, a single root word can give rise to a very large number of word forms, through processes such as inflection, derivation, sandhi and compounding. However, developing high performance morph systems has not been easy. Can we bypass morphology?

Generally speaking, it is not an intelligent decision to throw away morphology and try to keep all forms of all words directly in a dictionary. Morphology has its due

share of relevance and importance. However, developing proper systems for morphological analysis and generation is a hard task, requiring many years of labour. There are theoretical problems, there is the challenge of finding good linguists, even good books on grammar may not be available, and practical experience shows that approaches to MT which critically depend on morphological analysis, transfer and generation have not worked very well in India. Therefore, while development of complete morphology in a computational framework should remain an important goal, we should keep that on the back burner as a long term strategy and think of developing MT systems that bypass morphology. Our own experiments show that equal or higher performance in translation can be obtained much faster by bypassing morphology. MT systems can be built within a matter of months, taking advantage of ordinary people who are bilinguals, instead of waiting for linguists or try on our own to develop computational systems of morphology. We find that bypassing morphology actually works even for Dravidian languages, which are considered to exhibit exceptional levels of morphological complexity.

Of course we must take good advantage of a system for morphological analysis and generation if we already have one. We can build hybrid MT systems which combine the best of rule-based and statistical approaches. Performance of a hybrid MT system will improve not only with larger and better training corpora that may become available over time, but also as morphology improves over time.

In the simplest statistical MT model, we start with the assumption that all lexical substitutions are equally likely. To give an example, any word in English can map to any word in Hindi. The English word ’table’ may mean ’maa’, ’khaaya’, ’us’, ’mej’, ’idhar’, ’kutta’ or any other word in Hindi, all of these are equally probable. SMT systems then try to adjust these probabilities based on a large training corpus of English-Hindi sentence pairs. In other words, pure SMT systems do not take any advantage of the linguistic knowledge we may have. Pure SMT systems do not use dictionaries, morph, syntax or any other aspect of language and linguistics, even if we have access to such knowledge. That is why they need a very large training corpus. Instead of waiting for a large training corpus of parallel sentences, we can get started off if we make good use of available resources such as bilingual dictionaries. Lexical substitution possibilities are greatly reduced and so we can start seeing good MT performance even before we have any training corpora.

Thus the use of a word-for-word substitution dictionary makes sense both from the rule-based view-point and the SMT view-point. Development of such dictionaries should therefore be given the highest priority.

Traditional SMT systems combine lexical substitution and re-ordering, both of which are learned together from the training corpus. This makes SMT a lot more complex than it needs be. By separating the lexical substitution task from the reordering task, we can greatly simplify the system, both in terms of training corpus requirements and overall simplicity and efficiency. Syntactic divergences can be handled through a transfer grammar if the divergences are already clearly known. Otherwise, while such divergence studies can go in the background, we can develop and use pattern-matching ideas to discover and apply rules of re-ordering. Purely statistical methods will become feasible only after large scale parallel corpora have been developed.

We need to collect large, representative and clean corpora. We need to perform quantitative analysis at each stage, always trying to exploit the exponential nature of distributions we find in the statistics of linguistic material. We need to adapt sound engineering principles. We must base our work on solid theoretical foundations and avoid the tendency to take short cuts. See [7] for more on the theoretical foundations of language engineering.

To build an MT system quickly, we just need to develop a large database of word-for-word substitutions. We do not need any morph, nor do we need a POS tagger, local word grouper or a chunker to start with. We can start getting promising performance in translation very quickly. We can translate at great speed too. We need to carefully observe the outputs and enhance and improve the databases. Once we have sufficient data and sufficient experience, we can then start addressing the remaining research issues one by one.

One of the most widely held beliefs not only in MT but also in the whole field of Natural Language Processing (NLP) is that human languages are highly ambiguous. In fact, disambiguation is considered to be the main focus and priority. Words have multiple senses, they even belong to multiple grammatical categories, there are multiple ways of grouping words to form higher level structures. The degree of ambiguity is claimed to be very high, researchers have talked of hundreds, thousands, Millions, even Trillions of possibilities. The claim is that simply using a dictionary of equivalents will not work.

Upon careful analysis, we find that this is not true. Human languages cannot be so very ambiguous, otherwise, seven and a half Billion people would not be doing their daily business in natural languages. The exponential nature of ambiguities in natural languages is a result of lack of proper understanding of what a word is. We take the written form of language too seriously and we simply go by what we see in a piece of text. Words are taken to be sequences of characters (letters of the alphabet, punctuation marks, special symbols etc.) separated by white spaces. This is not right.

Of critical importance in our approach is the notion of a word. What exactly is a word? We have shown [9] that there is a much better way of defining words, starting from meanings, rather than from spellings. By re-defining words in a proper way, a great deal of ambiguities in languages melt away automatically. Computational complexity is also reduced significantly. In our own work, we find that most words are not ambiguous at all. In the case of ambiguous words, the degree of ambiguity is small. There are also simple ways of disambiguating the real cases of ambiguity.

MT is often projected as a product. This is the big problem. We may never be able to bring MT to a level where end users can directly use it as a ready-to-use product. We have not been able to reach that stage in the last 30 years in India. Instead, MT should be considered as a service. The user submits his translation requirements to a service provider. The service provider runs an MT system and looks at the machine generated output carefully. He may add more entries to the MT databases, he may correct the errors found in the databases if any, he may even edit and clean the input SL texts for the purposes of translation. He may run the MT system several times, each time improving

the quality of translations produced as also the MT system itself. Finally, he may proof-read and manually post-edit the machine generated outputs to produce publishable quality translations. We can take good advantage of a synergy between the man and the machine, and semi-automatically produce high quality translations. Our experiments show that this is economically viable and practically feasible too.

Some people argue that high quality is not always essential in translation. Instead of taking this 'sour grape' attitude, we can actually start producing high quality translations by giving up the claim of making it fully automatic. Most successful engineering systems in the world use the best of both the man and the machine. People are ready to do their bit, if only we can guarantee high quality and economic viability. Reasonably good translation performance is possible by using a dictionary of word-to-word mappings, and re-ordering the TL words as required. After reaching this milestone, further improvements can be made through disambiguation rules etc.

Reasonably good translation performance is possible by using a dictionary of word-to-word mappings, and re-ordering the TL words as required. After reaching this milestone, further improvements can be made through disambiguation rules etc.

## 5 The saara Translator

Based on the saara theory [7] and the ideas and strategies discussed above, three different MT systems are being developed at the School of Computer and Information Sciences, University of Hyderabad, known as MT1, MT2 and MT3 respectively. A brief description of each, along with the current levels of performance, is given below. All the three MT systems are for translating Modern Kannada Prose, written in the so called Standard Dialect, into Modern Telugu Prose.

Quality of translation is measured in terms of Comprehensibility[2], that is, whether the meaning of the sentence can be understood by the reader. Comprehensibility is measured by manual evaluation, on a scale of 0-4, 4 being perfect and 0 indicating total failure. A score of 3 indicates almost perfect translation and a score of 2 indicates that the meaning of the sentence can be fully comprehended, albeit with some difficulty. A sentence is considered to be successfully translated if the score is 2 or more. The performance of the MT system is indicated in terms of the percentage of sentences that are successfully translated. This method of evaluation and scoring has become the defacto standard in India in recent times. We report here the translation performances obtained on a corpus of 4.6 lakh sentences, based on sample studies on several sets of 100 sentences each.

The MT2 system is a dictionary based SMT system. It does not use morphology, syntax or any other linguistic modules, nor does it use a parallel corpus. Its main focus as of now is lexical substitution. This system is very fast - it can translate 1,00,000 sentences per second on an ordinary Desktop PC or a Laptop. The database has about 1.2 lakh entries. Translation performance varies from about 45% to about 55% on first run. Once the outputs are checked and the databases updated as required, translation performance jumps to the range of 85% to 95%. Experiments have shown that the quality of translations so produced is acceptable for the purposes of final proof-reading and post-editing. Also, the time and cost of the entire process is comparable to that of manual translation, actually somewhat more economical as on date. The system improves with

time and we believe that it will become a strong competitor to manual translation very soon.

The MT1 system, is an Analysis-Transfer-Generation based MT system. A comprehensive computational grammar of Kannada is used to perform morph analysis of Kannada words. Inflection, derivation and sandhi are all handled. Spelling variations are normalized automatically to a large extent. More than 90% of words are analyzed, with less than 10% error. The morph analyzer produces a fine-grained hierarchical tag for each input word. This tag includes all the necessary lexical, morphological, syntactic and semantic information required for further processing. The MT1 system currently uses a simple tag-for-tag transfer grammar. Telugu word forms are generated using a morph generator. Translation performance varies from about 35% to about 55%. It may be recalled that this same or better performance is achieved by the MT2 system without using any morphology. This shows that morphology can be bypassed, even for morphologically rich languages, as a practical strategy to start with.

The MT3 system combines the best of the above two MT systems and achieves a performance of 55% to 72% on the first run. As already indicated, we can cross 90% performance using the man-machine synergy.

These MT systems are already much better than the Google Translator. We are in fact ready to take up small translation jobs. Further work is on to improve the databases in the MT2 system and to improve the linguistic modules in the MT1 system. Automatic post-editing modules are being designed to automatically improve the quality of translations, thereby reducing the time and effort required in final proof-reading.

## 6 Conclusions

In this paper we have described the state of the art in Machine Translation, we have included a critical review of the challenges faced in MT and the possible reasons behind the failures. We have given a number of suggestions for overcoming these limitations and challenges.

We have supported our claims by describing several MT systems we are currently developing. Our approaches, generally labelled ’The saara Translator’, hold promise and raise hopes. We believe that the strategies followed in the development of ’The saara Translator’ are applicable to other Indian languages as well. We can develop usable MT system within a very short time and gradually improve the systems as we keep using them.

## References

[1] Paradigm shift of language technology initiatives under tdil programme. Vishwabharat, Apr - jan 2007.

[2] Akshar Bharati, Rajni Moona, Smriti Singh, Rajeev Sangal, and Dipti Mishra Sharma. Mteval: An evaluation methodology for machine translation systems. In *Proceedings of SIMPLE-Symposium on Indian Morphology, Phonology and Language Engineering*, IIT Kharagpur, India, 2004.

[3] Hemant Darbari, Anuradha Lele, Aparupa Dasgupta, Ranjan Das, Debasri Dubey, Shraddha Kalele, Shahzad Alam, Priyanka Jain, and Pavan Kurariya. Enabling linguistic idiosyncrasy in anuvadaksh. Vishwabharat, July - Dec 2013.
[4] Philipp Koehn. Europarl: A parallel corpus for statistical machine translation. MT Summit, 2005.
[5] Philipp Koehn. *Statistical Machine Translation*. Cambridge Univeristy Press, 2009.
[6] R.Mahesh K.Sinha. Man-machine integration in translation processes: an Indian scenario. In Bernadette Sharp, Michael Zock, Michael Carl, and Arnt Lykke Jakobsen, editors, *Proceedings of the 8th international NLPSC workshop*, *Special theme: Human-machine interaction in translation*, Copenhagen Studies in Language 41, pages 9–20, Copenhagen Business School, 20-21 August 2011. Samfundslitteratur.
[7] Kavi Narayana Murthy. The saara approach to language engineering. Forthcoming.
[8] Kavi Narayana Murthy. Mat: A machine assisted translation system. In *Proc. of 5th Natural Language Pacific Rim Symposium*, Beijing, China, 5-7 Nov 1999.
[9] Kavi Narayana Murthy. On defining word. *IJDL*, XLIV(1):129–161, Jan 2015.

*****

# 26. Development of ILCI-Telugu Corpus

Dr. S. Arulmozi, CALTS, UoH
<arulmozi@uohyd.ac.in>

Powerpoint Presentation:

1

## ILCI

- The Indian Languages Corpora Initiative (ILCI) is a research project funded by Technology Development for Indian Languages TDIL [DeiTY)
- ILCI has just completed two Phases of the Project
  ILCI-Phase I and ILCI Phase II

2

## Few Consortium Partners

- Dravidian University for Telugu
- UoH for Odia
- JNU for Hindi, English and Urdu
  Each consortium member will develop parallel corpora and standards in their respective languages.

3

## Objectives (1/2)

- **To build an annotated parallel corpora** (Hindi to 16 Indian languages along with English) **with standards** for 16 major Indian languages in the
  - **domains of tourism and health**. (Phase I)
  - **Agriculture and Entertainment** (Phase II)
- Major aims of the project are
  - to evolve draft standards (for corpus collection)
  - build parallel corpora in the domains of tourism, health, agriculture and entertainment (Hindi-English and Hindi-Indian languages) and manually annotate (label) the parallel (translated) corpora.

4

## Objectives (2/2)

- Evolving Draft Standards includes evaluation of existing corpora and tools that have been developed as part of various projects under TDIL,
- Standards for corpora collection, for corpora encoding (keying-in) and for corpora validation (correcting the translated corpora)
- The task of Corpora development includes
  - corpora collection in Hindi,
  - parallel corpora in 16 Indian languages (plus English) and
    parallel (translated) corpora in English.

## 5
## Details of the Project

- The basic starting point for this project is a list of 50k (Phase I) + 50k (Phase II) Hindi sentences used in the Tourism, Health, Agriculture and Entertainment domains.
- A list of data source institutions including Tourism, Health, Agriculture and Culture departments was made to collect data for Hindi.
- Manual translation of developing parallel (aligned – keeping the source sentence structure intact) corpora with the given 16 target (Indian) languages and English has been created as per the standards evolved.
  Manual Annotation (POS annotation) of translated corpora in these 16 Indian languages and English are done as per the BIS standards.

## 6
## Telugu ILCI Corpus

- 100 K sentences from Hindi into Telugu were manually translated
  - Validation (of translated sentences) is being done
- 25 k each in tourism, health, agriculture and entertainment domains
- Manual Annotation based on BIS-POS Tagset (for Telugu) is already available.

Using a web-interface tool

## 7
## Telugu Tagset – Noun

Common – N_NN abbAyi, puswakaM
Proper – N_NNP kqRNudu, rAvu,
Nloc – N_NST munupu, kiMxata,
moVxata, akkada

## 8
## Verb

- Main - V__VM ammAnu, koVttanu, le,
- Finite - V__VM__VF ammAnu, koVttanu, le,
- Non-finite - V__VM__VNF wini, wine winaka
- Infinitive - V__VM__VINF wina, vina, ceVppa
- Gerund - V__VM__VNG winadaM, vinadaM

Auxiliary - V__VAUX uMxi, kAxu, lexu,

## 9

Adjective – JJ cakkani, maMci, peVxxa

- Adverb – RB veVMtane, wvaragA

Postposition - PSP ku, cewa, lona,bayata

## 9
## Residuals

- Foreign word RD__RDF A word written in a script other than the script of the current text
- Symbol RD__SYM
- Punctuation RD__PUNC
- Unknown RD__UNK

Echowords RD__ECH

## 10
## Corpus Collection methodology
## Data Source(s)

- Data in original Hindi has been collected from hospitals of at the national, state, and district levels, Ministry of Health, special issues of magazines, newspapers supplements and columns, and relevant websites.
    - Newspaper
    - E-papers
    - Magazines
    - Pamphlet
    - Brochures
    - Other sources (relevant books, sundry articles etc.)
- Examples:
    - *Sarita* (special issues of tourism and health)
    - *Swagat* (Indian Airlines publication),

  Pamphlet and brochures (from hospitals, tourism professional bodies, museums , ministry of health and the ministry of tourism etc.)

### 11
## Data Encoding Standards

- Data is encoded in spread sheet form using MS-excel.
- Character encoding in Unicode UTF-8.
- Parallel text aligned side by side of the Hindi text.
- One sentence contained in each cell.
- Each string, including punctuation marks, within a sentence is delimited by a space

  Each sentence is given a unique identification (ID) number

### 12
## Copyright and consent form-

- The text we collect is often than not copyrighted material, except for some cases of pamphlet, brochures etc.
- For copyrighted texts such as articles in a magazine, book extracts etc., we have sought permission from the copyright holder of the text
- Most of the time we insist on written permission, using the copyright permission form

- For small text or extracts from articles or books, we also seek oral permission or written permission using the electronic mail
- An informed consent form or copyright permission form has been created particularly for this purpose.
  We also seek the metadata information of the text we seek the permission of using the (meta-)data information sheet.

## 13
## Metadata Labelling

- Metadata for all the texts included in the corpora is being documented in a separate sheet
  Metadata information records details about the texts included in the corpora such as: domain, sub-domain, bibliographical details, number of sentences and words, location in the archive etc.

## Metadata
## Description of Health Subdomain

| **Sub domain** | **Code** |
|---|---|
| Blood, Heart and Circulation | H1 |
| Bones, Joints and Muscles | H2 |
| Brain and Nerves | H3 |
| Digestive System | H4 |
| Ear, Nose and Throat | H5 |
| Endocrine System | H6 |
| Eyes and Vision | H7 |
| Immune System | H8 |
| Kidneys and Urinary System | H9 |
| Lungs and Breathing | H10 |

| | |
|---|---|
| Mouth and Teeth | H11 |
| Skin, Hair and Nails | H12 |
| Female Reproductive System | H13 |
| Male Reproductive System | H14 |
| Misc | h15 |

## Description of Tourism domain analysis

| Sub-Domain | Code |
|---|---|
| **Pilgrimage** | **T1** |
| **Ecotourism** | **T2** |
| **Heritage Tourism** | **T3** |
| **Adventure Tourism** | **T4** |
| **Mass Travel and Tour** | **T5** |
| **Leisure Tour** | **T6** |
| **Medical Tourism** | **T7** |
| **Nautical Tourism** | **T8** |
| **Culinary Tourism** | **T9** |
| **Disaster Tourism (involves visiting the disaster affected areas** | **T10** |
| **Dark Tourism(Tourism involving travel to sites associated with death and suffering** | **T11** |

| | |
|---|---|
| **Space Tourism** | **T12** |
| **War Tourism** | **T13** |
| **Shopping Tourism** | **T14** |
| **Misc** | **T15** |

| **Health Sub-domain** | **Code** | **Occurrence in a Set** | **Tourism Sub-domain** | **Code** | **Occurrence in a Set** |
|---|---|---|---|---|---|
| Blood, Heart and Circulation | H1 | | Pilgrimage | T1 | 427/T1.1 |
| Bones, Joints and Muscles | H2 | 21 | Ecotourism | T2 | 43/T2.4 |
| Brain and Nerves | H3 | 11 | Heritage Tourism | T3 | 157/T3.1 |
| Digestive System | H4 | 33 | Adventure Tourism | T4 | |
| Ear, Nose and Throat | H5 | | Mass Travel and Tour | T5 | 214 |
| Endocrine System | H6 | | Leisure Tourism | T6 | 131 |
| Eyes and Vision | H7 | 152 | Medical Tourism | T7 | |
| Immune System | H8 | 323 | Nautical Tourism | T8 | |
| Kidneys and Urinary System | H9 | | Culinary Tourism | T9 | |
| Lungs and Breathing | H10 | | Disaster Tourism | T10 | |
| Mouth and Teeth | H11 | 210 | Dark Tourism | T11 | |
| Skin, Hair and Nails | H12 | 32 | Space Tourism | T12 | |
| Female Reproductive System | H13 | | War Tourism | T13 | |
| Male Reproductive System | H14 | | Shopping Tourism | T14 | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| Miscellaneous | H15 | 210 | Miscellaneous | T15 | 28 |

Data collected in each Sub-domain

## Some statistics

- In Phase-1, parallel annotated corpora in 12 major Indian Languages including English in India's national standard in POS annotation was carried out.
- The size of Phase I corpora is 600,000 manually annotated sentences
  - Each sentence has an average of 16 words (9600,000 annotated words).
- In Phase-II , (17 languages) it is estimated to be approximately 27 million parallel annotated and chunked words in the domain of Health and Tourism (HT), AGriculture and ENTertainment (AGENT)
  500,000 sentences in 5 additional languages and 600,000 sentences from Phase I.

## Acknowledgements


- **ILCI Consortia, DèiTY**
  **BIS Tagset – Prof. G. Uma Maheswar Rao.**


*****

# 27. A note on developing Telugu as a technical language

Anuradha, Kanniganti*, and Dr. Rajyarama, Ch.**
*National Institute of Oriental Languages, Paris, France.
**CALTS, University of Hyderabad, Hyderabad.

**Make in India: A window of opportunity for *bhasha*s**

In 'The Otherness of English', Dasgupta talks about the idea of a 'third stage' of emergence of the vernacular languages. If the effervescence of vernacular literatures roughly corresponding to the medieval *Bhakti* devotional movements all over India was a first stage, and the modernization brought by European languages in the last two centuries was the second, the third was to be the blossoming of the *bhasha*s in post-Independence India as fully autonomous languages assuming all functions in their respective regions.

Speaking of language development, after the very creative 'nationalist' phase we had that of the developmental state which took us a certain distance but left much to be desired (leaving Indian languages as still the poor sisters of English); now we are in the phase of the market economy and globalization along with new technologies which have opened up several new vistas.

In this 'market phase', we have perhaps arrived at a real opportunity for that third stage of emergence to come about, that is a significant expansion of functional roles of Telugu and other *bhasha*s, notwithstanding the Damocles Sword of Englishization.

In particular I propose that the government's focus today on manufacturing - 'Make in India' - within a strategy of high growth, defines a window of opportunity for Indian languages - a kind of 'Overton window', defined as the range of ideas the system will accept at a given time. That is, the system may take on significant investments in languages, which it was not willing to do before, if we can convince it of the benefits of the investment for the objectives of employment and economic growth.

**1. It's the livelihoods?**

We have a lot of talk and hand-wringing about language defense and renewal, but language advocacy needs to go beyond cultural arguments and be pragmatically linked to fulfilling social needs. Today, the principal preoccupation of 'aspirational' India is economic opportunity and access to knowledge resources, and this has driven the rush for English.

I propose the alternative view that Indian languages can also evolve as vehicles for socio-economic mobility, by becoming skill languages. This is not as 'high' as wishing for STEM fields in the *bhasha*s, but it is pragmatic and will touch the largest number of people. It could also lay the groundwork for the spread of Telugu to higher professional spheres later on.

I wish to highlight four inter-related arguments in arriving at a strategy to achieve this promising prospect.

## 2. Tying skill development to language development

Today the Indian government is giving primary importance to skill development in view of boosting the manufacturing sectors and creating employment for hundreds of millions of young people. The Telugu-speaking states should take advantage of this moment to link 'skilling' to language development - that is, creating a comprehensive technical environment in the local language along with the de facto presence of English (with judicious use of English for terminology, for purposes of national and international communication).

If we establish that this development will be not only be beneficial for individual mobility also contribute to the state's economic growth in the long term, it would be an argument that both citizens and policy makers would listen to.

## 3. Human capital formation (HCF) and the mother tongue

The formation of human resources necessary for the industrial and economic development of the Telugu-speaking states is likely to be more efficiently achieved through the mother tongue rather than through English, contrary to current thinking in government circles. This is supported by well-established superiority of learning through the mother tongue, and the sheer fact that English proficiency remains restricted to a small percentage of the population.

The mother tongue advantage for HCF can be demonstrated through a cost-benefit analysis of investments (in teacher training and 'language infrastructure') and outcomes (efficacity of production of trained workforce).

## 4. Technical literature and learning resources in *bhasha*s

For the purpose of 'skilling' in Telugu, we need 'language infrastructure' on a large scale – that is, for trades like electrician, fitter, plumber, medical technician and so on, the manuals, reference books, dictionaries, e-learning platforms and other resources required for training and learning. Such resources should be developed not only for the post-secondary education levels, but even at the level of those might have studied only till the 5th or 8th class, for semi-skilled workers and for those in the informal sectors with limited literacy – we can imagine appropriately developed materials, even for lower level trades.

As we are aware, the availability of learning and reference materials only in English is a significant barrier to acquiring the skills necessary for socio-economic mobility. The wide availability of knowledge resources in the mother tongue would foster general technical literacy, with positive effects such as the spread of standards for

technical skills, which is sorely lacking in India (as anyone who hires an electrician or plumber can attest).

## 5. Understanding the Language-Economy link for policy making

Notwithstanding the dreams of politicians and ideologues pushing for 'English for all', there is no certainty the day will arrive when everyone in our country of 1.3 billion people will acquire English. On the other hand, developing the above -mentioned resources in Telugu is very much in our hands – it is linked to policies and investments, but primarily it is a question of understanding.

Policy-making in this regard has to be informed by an appreciation of the linkages between language, productive activity, and economic organization in a multilingual society like ours. We need a scientific understanding of communication processes in work and livelihoods, and how education and training needs to be designed in accordance to this. For example, how is Telugu used in different contexts of production (or services) and what does this imply for language requirements of different kinds of work? How does this mobilize inbuilt knowledge structures in the language?

On the basis of such studies, we can demonstrate the measurable productive potential of our languages in the workplace, which can be enhanced through proper investment - and re-examine the justification of 'English medium for all' policies coming up all over India. Not the least, a cursory examination of livelihood and employment patterns reveal the limits of the 'English job market', and the fantasy of imagining 'IT jobs for all'.

## 6. Conclusion: Skills and creativity in the mother tongue

As mentioned above, the development of a complete technical environment in Telugu can have many ramifications. It can be not only an important input in the formation of human resources for the industrial progress of the Telugu-speaking states, and enhance access to socio-economic opportunities for the mass of the population, but also favor the creativity of the workforce functioning in the mother tongue.

In this regard, it is interesting to recall that the Industrial Revolution in Europe in the 18th century was spurred by the inventivity and technological innovations of the working classes and not from those with college degrees.

Since such workers constitute the large part of the population, it is only in enabling their economic well-being that our languages are guaranteed to have a long life!

1. Probal Dasgupta, The Otherness of English: India's Aunty Tongue
2. Make in India, http://www.makeinindia.com/home
3. "It's the Economy, Stupid!" was a slogan of Bill Clinton's presidential campaign in 1992.
4. Skill Development, http://msde.gov.in/

5. From Englishization to Imposed Multilingualism: Globalization, the Internet, and the Political Economy of the Linguistic Code, D. Dor, Public Culture, Volume 16, Number 1, Winter 2004, pp. 97 – 118
6. How can language be linked to economics? A survey of two strands of research, W. Zhang and B.Grenier, Working Paper, Department of Economics, University of Ottawa, March 2012.
7. http://www.tradingeconomics.com/india/employed-persons.

*****

# 28. Translating from global to glocal: vernacular turn on the internet

Mr. Arnav Keyur Anjaria
Mr. Aditya Sudhesh Raghuvamsi and Mr. Rachagorla Balaji
Research Scholars, Dept. of History, University of Hyderabad.

## Abstract:

The paper seeks to argue for the translation of the proceedings and the agendas of the global internet policy making framework forums into the vernacular and regional languages. Several key objectives and resolutions of these forums are adapted by governments worldwide as part their on cyberspace policies, thus the translation into the vernacular would make the process and the deliberation more inclusive and democratic in nature.

Ever since the birth of the internet it had largely been a loose network of digital nodes and edges that brought together small and large network of individuals and groups in a cohesive technically mediated arena.

In a world largely dominated by state centrist forces, internet remained a free avenue of expression and exploration. Rather internet over time became a hallmark of the new wave of globalization and the custodian of the information age.

Yet more prominently, internet remained a fluid space which was an open space, an open network where individuals and groups ushered into an era of unbridled freedom which remained away from the boundaries and the contours of the control of the statist forces and the nation state boundaries.

Therefore Internet which is a part of the larger cyberspace was emerging as a free space in an era where the real space was witnessing emergence of greater role and influence of the nation in the lives of the people, almost in every part of the world.

In such a scenario internet emerged as a pivotal arena which brought together the sensibilities and the aspirations of the people, devoid of the zeal for any prominent materialist gain or interest. Small websites and forums had already started to emerge with bulletin boards catering to the people and their curiosities.

All in all it remained a hermit of Hope where people freely expressed and also empowered the fellow netizens in a nuanced manner.

As Barlowe's words echo[3] immediately after the World Economic Forum in 1996 that it remained a free space and the governors of the physical world had little influence on this medium.

---

[3] https://www.wired.com/2016/02/its-been-20-years-since-this-man-declared-cyberspace-independence/

Yet the nature of internet has gradually changed over time and so has also the nature of globalization.

In the present era there is increased intervention and monitoring on the internet by the state and the governments worldwide. World over several forums[4] and conferences have asked for greater involvement of the governments to chart out the code of conduct on the internet. There is a certain transition in place as far as internet is concerned.

Several policy frameworks at the global level[5] are today emerging that are adopting resolutions on the nature and purpose of the internet in the present era. Yet, much of the deliberation that happens on the internet is in the English language, even the proceedings and the policy guidelines of the governance of the internet are being published in English or the European languages or say in Chinese[6][7].

While there is a broad stream of academic deliberation known as linguistics of the internet developed by David Chrystal, which seeks to look into the nature of the language on the internet, especially through the larger analytical tools such as Multilinguism on the internet yet the regional languages have been largely ignored as far as the publishing of the key policy guidelines are concerned.

For example the United Nations 'Internet Governance Forum[8]' has been actively engaged in bringing together the policymakers, politicians, corporate leaders, NGOs, global civil servants and several other influential people from across the globe on a single platform to discuss and define the nature of the internet in the new era. Infact it has the vision now to connect the next Billion people to the internet. Its concerns reflect a mass based agenda, but its language doesn't!

By primarily focussing on the English language, there is a larger risk of certain neglect of those audiences that use the internet primarily in the regional language. A report published by the Internet and Mobile Association of India and market research firm IMRB International in June 2015 asserts that about 127 million, or close to half of the 269 million Internet users in India, consume content in local languages. This was a 47% jump year-on-year[9] the same report estimated that digital ad spending in regional languages is expected to touch Rs179 crore.

**Urgency of the Issue[10]**

---

[4] https://www.thegfce.com/about/contents/gccs
[5] http://www.unidir.org/programmes/emerging-security-issues/the-un-cyberspace-and-international-peace-and-security
[6]
[7] http://www.gccs2015.com/
[8] http://www.intgovforum.org/cms/
[9] http://www.livemint.com/Industry/XqkuJtJzrsLNT4Yp6eNGJN/About-127-million-internet-users-in-India-consume-content-in.html
[10] agarwal, vibhuti. (2012, June 19). dangers of india's internet policy. Retrieved from

http://blogs.wsj.com/indiarealtime/2012/06/19/the-dangers-of-indias-internet-policy/

The need for publishing the proceedings of the global internet policy framework conferences need to be urgently translated into regional languages as many of the guidelines are closely related to legality and criminality. What could not seem to be a crime in normal parlance to a person using the internet, such as the downloading of a book or a ‘bhajan’ on the internet is now seen as a crime by various government, owing to tougher intellectual property laws, under the new guidelines governing the internet worldwide, downloading of much of the material available on the internet for free is considered as illegal and invites punishments leading to large amounts of fines or even imprisonment.

In such a scenario, the global forums need to reach out to the regional language users and translate their guidelines in a manner that those not acquainted with the English language or any other European language also have a say and also remain informed in the working of the internet and its code of conduct. It is also upon the linguists in the regional language and especially telugu language to also work towards a coalition of terminologies in the internet that suit the needs of the internet of the present era.

There already are innovations such as babble or Google translate[11][12] which are in place, but there also cases of their ineffectiveness in translating accurately. Infact the world is still not well aware that 17th May is celebrated as the World Information Society Day.

Even some of the formative policy proceedings on the global governance of the internet have failed to reach out to the regional language readers. The world summit on information society held in two phases first in Geneva in 2003 and then in Tunis in 2005 has the proceedings and the resolutions that are published in English and other European languages.

The rationale of calling for the publication and translation of the global resolutions on the internet in regional languages including Telugu is for the fact that many of these global forums on the internet are a result of the representations of several governments worldwide.

A government in a democracy is a representative of the people, and it articulates the concerns of its own people in the global policy making process. The nature of the language of the global internet conferences and forums is such that it leads to a certain void as far as a holistic feedback mechanism is concerned. While people are more aware of several issues related to health and hygiene as a result of a concerted effort by the national and the state governments in translating the guidelines in the regional languages, the internet of things and the policy frameworks of the internet as also as important as any other issues for the people, in the present era. And essentially the task of reaching out to people far and wide is on the global forums such as the United Nations to keep the

---

[11] http://italiantranslation-teaching.com/translation/google-translate-really-effective/
[12] http://blog.commlabindia.com/elearning-translations/google-translate-for-elearning-translations

attires of the internet and the new making and creation of the internet more inclusive and linguistically diverse in nature.

Recently the Global conference on Cyberspace took place in Hague on 16-17 April 2015. Several important resolutions were adopted as a part of the conference and its concern for the internet and the cyberspace at large. One of the key aspect of the agenda was the governance of the cyberspace, a key feature of the conference was its stress on the Global Public Good, and called for governments to mediate between the national interest and the global public good that both do not violate the concerns of each other[13]. In such a scenario the term global public is inclusive of all but the language of the discourse should also adapt to globality in the true sense of the term!

## Language Development as a supportive tool:

While the paper seeks to argue upon the translation of the global norms into the vernacular languages such as Telugu or Kannada or Ladakhi in order to increase the first hand reach of the ideas and of the discourse taking place, it also argues for a rather larger innovation within those engaged in developing the language to suit the needs of the new discourses taking place as a result of the direct impact and influence of the internet.

The language development strategies can be centred on innovating with the vernacular vocabulary that could accommodate words and terminologies that suit the needs of the present era, especially in the context of the internet and globalization. Much of the language used by the vernacular news media are English words but a Telugu word for cyberspace, or cybercrime or hacking or virtuality would greatly help the global policy makers in the field of the internet to let the discourse adapt to the needs of the audience as well.

Therefore this paper offers a mere suggestion and draws the attention of the exponents of the Telugu language, to highlight these key issues and also understand the nature and role of the governance of the internet in the everyday life of common internet users.

Global policy frameworks at the international level are clearly ignorant of the diversity of the internet users, and by not translating the global policy recommendations into the regional languages they are also facilitating efforts to marginalise a large population of those who could be their best allies in the ensuring that the internet remains a free and safe space.

In the west there is also greater awareness on the usage of the internet and the rights of the children, this awareness is a result of the efforts of their own governments and also their access and acquaintance with the global standards and guidelines concerning the code of conduct on the internet, whereas in non western regions where the internet is accessed by a large number of people who primarily use it in regional language, there could be the danger of violation of several rights of women and children because of the lack of information.

---

[13] https://www.thegfce.com/about/documents

Therefore it is imperative for the global policy makers of the internet to understand the relevance of the vernacular medium and the importance of the regional languages in strengthening the ethos of the internet.

The translation of the agendas of the policy forums may just be the start of a newer inclusive deliberation on the governance of the internet, and may contribute towards greater democratization of the cyberspace, or atleast pave the way for alternative opinions and voices to be heard. Yet it also depends largely on the exponents of the vernacular languages, regional print media journalists and writers on how to understand the urgency of adapting to the newer technological reality which is so very omnipresent, not just as consumers within these virtual geographies of consumption as stakeholders having a say in its framework for moderation.

**Conclusion:**

The internet today concerns and united the humanity at large, and every individual who has logged onto the internet has a stake in the working and governance of the internet, the guidelines for the formulation of the framework of the new internet regime ought to be democratic in nature and the democratic nature of the internet can be assured only when its attire and the language suits the needs of each of its stakeholders.

The vernacular enclaves of the internet cannot be ignored in the present era, with larger thrust upon the internet by national government; it has become an ally in the larger democratic establishment and therefore marginalizing the vernacular medium from the formative phase that is seeking to shape the new internet for the future would be incomplete without the glocal translation.

*****